# సాహిత్య తరంగిణి

అంతర్జాతీయ తెలుగు పరిశోధన పత్రిక

**Vollume – 3** **ISSN No. 3048-5908**

**Special Issue – 7** **Impact Factor: 6.673**


## అంతర్జాతీయ సదస్సు

## ఆధునిక సాహిత్య ప్రక్రియలు – సామాజిక ప్రయోజనాలు

## (ప్రత్యేక సంచిక-III)

**తేదీ 30-09-2026**

నిర్వహణ

## తెలుగు శాఖ

ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్, భారతదేశం – **533101**

| | | |
|---|---|---|
| Book Title | : | **Adhunika Sahitya Prakriyalu – Samajika Prayojanalu** |
| Editor. | : | **Department of Telugu** |
| Book Subject | : | Telugu |
| Book Category | : | Edited book |
| Copy Right | : | Editor |
| First Edition | : | September, 2026, Volume-3 |
| Book Size | : | B5(Double Crown) |
| Paper | : | 21kg, Maplitho NS |
| Price | : | Rs.700/- |
| Published by | : | Published by: **Sahithyatharangini Telugu Journal** |
| | | **ISSN:3048-5908** |
| | | Impact Factor : 6.673(SJIF), Andhra Pradesh, India |
| Contact | : | 91 21 03 98 99 |
| E-Mail | : | sahithyatharangini@gmail.com |

ISSN Issued by

ISSN National Centre,
National Science Library
CSIR-NISCPR, 14 Satsang Vihar Marg,
New Delhi – 110067

First Edition September, 2026

**Disclaimer:** The Publisher and editor cannot be held responsible for errors or any consequences arising from the use of information in this Book; the views and opinions expressed herein are of the authors and do not necessarily reflect those of the publisher and editors. © All rights reserved. No part of the book may be reproduced, in any form or any means, without permission in writing from the publisher ,Editor, and the author.

అంతర్జాతీయ సదస్సు

# ఆధునిక సాహిత్య ప్రక్రియలు – సామాజిక ప్రయోజనాలు

(ప్రత్యేక సంచిక)

## సంపాదక మండలి వర్గం

1. డా. మోగంటి సుధామయి, తెలుగు శాఖ అధ్యక్షురాలు
2. డా. అల్లు పుష్పలత, తెలుగు ఉపన్యాసకురాలు
3. శ్రీమతి షేక్ జరీన బేగం, తెలుగు ఉపన్యాసకురాలు
4. డా. బి. సుబ్బలక్ష్మి, తెలుగు ఉపన్యాసకురాలు
5. డా. ఆతుకూరి వెంకటేశ్వర్లు (యోగి), తెలుగు ఉపన్యాసకులు
6. డా. జి. వెంకట లాల్, తెలుగు ఉపన్యాసకులు
7. డా. పి. శివాజీ, తెలుగు ఉపన్యాసకులు
8. శ్రీమతి కె. ఎం. సౌందర్యవతి తెలుగు ఉపన్యాసకురాలు
9. శ్రీ దాసరి రాజు, తెలుగు ఉపన్యాసకులు
10. డా. కె. ప్రేమ కుమారి, తెలుగు ఉపన్యాసకురాలు

(అతిథి ఉపాధ్యాయుల సహాయ సహకారాలతో)

నిర్వహణ

**తెలుగు శాఖ**

ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్, భారతదేశం – 533101

# మన ఆత్మగౌరవానికి ప్రతీక – తెలుగు భాష, సాహిత్యం, సంస్కృతి



**డా. రామచంద్ర ఆర్.కె.**
ప్రిన్సిపాల్
ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి),
రాజమహేంద్రవరం.

ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి), రాజమహేంద్రవరం విద్య, సంస్కృతి, సాహిత్య రంగాలలో రాష్ట్రంలో తనదైన విశిష్ట స్థానాన్ని సంపాదించుకున్న విద్యాసంస్థ. చారిత్రక, సాంస్కృతిక వైభవానికి నిలయమైన రాజమహేంద్రవరం నగరంలో ఈ కళాశాల అనేక దశాబ్దాలుగా విద్యార్థులలో జ్ఞానదాహాన్ని, సృజనాత్మకతను, సామాజిక బాధ్యతను పెంపొందిస్తున్నది. అనేక మంది విద్యావేత్తలు, సాహితీవేత్తలు, పరిశోధకులు, ప్రజ్ఞావంతులను సమాజానికి అందించిన ఘనత ఈ కళాశాలకు ఉంది. అధ్యాపక వర్గానికి, భారతీయ తత్వ శాస్త్రానికి తలమానికంగా చెప్పుకునే భారత రెండవ ప్రథమ పౌరుడైన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు ఈ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేయటం ఈ కళాశాల కీర్తి కిరీటంలో కలికితురాయి.

ఈ కళాశాల వైభవంలో తెలుగు శాఖకు ఒక ప్రత్యేకమైన చారిత్రక, సాహిత్య, సాంస్కృతిక ప్రాధాన్యం ఉంది. తెలుగు భాషా సాహిత్య వికాసానికి కృషి చేసిన మహనీయుల అడుగుజాడలను మోసుకొస్తున్న ఈ శాఖ తన వారసత్వాన్ని నేటికీ కొనసాగిస్తోంది. ఆధునిక తెలుగు సాహిత్య యుగకర్తగా ప్రసిద్ధి చెందిన కందుకూరి వీరేశలింగం పంతులు ఈ విభాగంలో పనిచేయడం ఈ శాఖ చరిత్రలో ఒక అపూర్వమైన గౌరవం. అలాగే శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, సంపత్ రాఘవాచారి, పి.వి. రాజమన్నార్, వి.వి.ఎల్. నరసింహారావు, కొర్లపాటి రామమూర్తి వంటి ప్రముఖులు ఈ శాఖతో అనుబంధం కలిగి ఉండటం దీని సాహిత్య వైభవాన్ని మరింత ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టింది.

గత వైభవాన్ని గౌరవిస్తూ, వర్తమాన సవాళ్లను స్వీకరిస్తూ, భవిష్యత్తు తరాలకు తెలుగు భాషా సాహిత్య సంపదను అందించడం తెలుగు శాఖ ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతోంది. ప్రస్తుతం అనుభవజ్ఞులైన అధ్యాపకులు, పరిశోధక దృక్పథం కలిగిన సాహిత్యాభిమానులతో శాఖ తన కార్యకలాపాలను విస్తరిస్తోంది. తెలుగు భాష, సాహిత్యంపై ఆసక్తి కలిగిన విద్యార్థులకు ఉన్నత విద్యకు, పరిశోధనకు, సృజనాత్మక అభివ్యక్తికి ఈ శాఖ ఒక చక్కని వేదికగా నిలుస్తోంది.

తెలుగు కేవలం ఒక భాష మాత్రమే కాదు; అది మన చరిత్ర, మన సంస్కృతి, మన జ్ఞాపకాలు, మన జీవన విధానం, మన సామూహిక చైతన్యానికి వాహిక. కాలం మారుతున్న కొద్దీ భాషా ప్రయోగాలు, సాహిత్య ప్రక్రియలు, భావ వ్యక్తీకరణ పద్ధతులు మారుతున్నప్పటికీ, మానవ జీవితాన్ని అర్థం చేసుకోవడంలో సాహిత్య ప్రాధాన్యం ఎప్పటికీ తగ్గదు.

ఈ నేపథ్యంలో "ఆధునిక సాహిత్య ప్రక్రియలు — సామాజిక ప్రయోజనాలు " అనే అంశంపై నిర్వహిస్తున్న ఈ అంతర్జాతీయ స్థాయి సదస్సు ఎంతో సముచితమైనది. ఆధునిక కవిత్వం, కథ, నవల, నాటకం, వ్యాసం, ఆత్మకథ, జీవితచరిత్ర, స్మృతిరచనలు, దళిత సాహిత్యం, స్త్రీవాద సాహిత్యం, మైనారిటీ సాహిత్యం, పర్యావరణ సాహిత్యం, డిజిటల్ సాహిత్యం వంటి విభిన్న ప్రక్రియలు సమాజంలోని మార్పులను, వివిధ వర్గాల అనుభవాలను, సమకాలీన జీవన సంక్లిష్టతలను ప్రతిబింబిస్తున్నాయి.

సాహిత్యం సమాజానికి కేవలం అద్దం మాత్రమే కాదు; సమాజాన్ని ఆలోచింపజేసే శక్తి, ప్రశ్నించే చైతన్యం, మార్పును కోరే ప్రేరణ కూడా. సామాజిక అసమానతలను

ప్రశ్నించడం, మానవ విలువలను పరిరక్షించడం, సాంస్కృతిక వైవిధ్యాన్ని గౌరవించడం, సామాజిక చైతన్యాన్ని పెంపొందించడం వంటి అంశాలలో సాహిత్యం నిరంతరం కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సదస్సు సాహిత్యం—సమాజం మధ్య ఉన్న ఈ సజీవ సంబంధంపై విద్యావేత్తలు, పరిశోధకులు, రచయితలు, విద్యార్థులు పరస్పరం తమ ఆలోచనలను పంచుకునే విలువైన వేదికగా నిలిచిందని భావిస్తున్నాను.

ఈ సదస్సు ద్వారా వెలువడిన పరిశోధన పత్రాలను పుస్తక రూపంలో తీసుకువచ్చి ఒక ప్రత్యేక సంచికగా ఈరోజు పాల్గొన్నటువంటి పత్ర సమర్పకులకు పత్ర సమర్పణ ఆన్లైన్ ద్వారా చేసిన వారికి అందించడం ఒక గొప్ప మహోతర కార్యంగా భావిస్తూ... ఈ ప్రత్యేక సంచికలో ప్రచురితమైన పరిశోధనాపత్రాలు, ఈ సదస్సులో జరిగిన చర్చలు తెలుగు సాహిత్య పరిశోధనకు కొత్త దిశ,దశలను చూపాలని, యువ పరిశోధకులకు స్ఫూర్తిని అందించాలని ఆకాంక్షిస్తున్నాను.

ఈ మహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలుగు శాఖాధిపతి డా. మోగంటి సుధామయి గారికి, శాఖ అధ్యాపక బృందానికి, నిర్వాహకులకు నా హృదయపూర్వక అభినందనలు. దేశవిదేశాలలోని వివిధ ప్రాంతాల నుండి పాల్గొంటున్న ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధకులు, సాహితీవేత్తలు, విద్యార్థులందరికీ హృదయపూర్వక స్వాగతంతో పాటూ శుభాకాంక్షలు తెలుపుతున్నాను.

**తెలుగు భాష వెలుగొందాలి...**

**తెలుగు సాహిత్యం విరాజిల్లాలి...**

**మన సంస్కృతి తరతరాలకు సజీవంగా కొనసాగాలి.**

ఈ సదస్సు విజయవంతం అయిందని భావిస్తూ, సాహిత్య పరిశోధనకు, సామాజిక చైతన్యానికి ఒక అర్థవంతమైన వేదికగా నిలుస్తుందని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఇలాంటి బృహత్తర కార్యక్రమాలు మా తెలుగు శాఖ మరెన్నో నిర్వహించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తున్నాను.

మీ
**డా. రామచంద్ర ఆర్. కె.**
ప్రిన్సిపాల్

# ఆలోచనలకు అవసరమైన ప్రయత్నం




**డా. చిలుకోటి కూర్మయ్య,**
ఎం.ఏ., పి. హెచ్. డి.
అనుబంధ ఆచార్యులు,


రాజమహేంద్రవరం ప్రభుత్వ కళాశాల నూట డెబ్బై సంవత్సరాలకు పైగా చరిత్రను సంతరించుకున్న ఉన్నత కళాశాల. ఈ సంస్థ కళాశాల స్థాయికి మారిన దగ్గర నుండి సామాజిక ప్రగతికి బాటలు వేసింది.

సాహిత్యాన్ని జీవితాన్ని ప్రజల ప్రగతికి అంకితం చేసిన కందుకూరి వీరేశలింగం ఈ తెలుగు శాఖ లో అధ్యాపకులుగా పనిచేసి సామాజిక మార్పుకు నాంది పలికారు.

సామాజిక సంస్కర్తలు, ప్రగతి వాదులు పనిచేసిన ఈ కళాశాలలో, "ఆధునిక సాహిత్య ప్రక్రియలు సామాజిక ప్రయోజనాలు" అనే అంశంపై ఒకరోజు అంతర్జాతీయ స్థాయి సదస్సు నిర్వహించటం అభినందించదగ్గ విషయం.

ఆ దిశ వైపు సాహిత్యం ఎలా కృషి చేస్తుందో ముదింపు చేసే ఒక సదస్సుని ఏర్పాటు చేయడం తెలుగు శాఖ చేస్తున్న ఒక మంచి ప్రయత్నం. సమాజంలో ఉన్న ఎక్కువమంది ప్రజలకు మెరుగైన, సమానమైన, స్వేచ్ఛాయుతమైన జీవితం అందే విధంగా జరిగే మార్పునే ప్రగతి అంటున్నాం.

సామాజిక సమానత్వం, మానవ హక్కులు, ఆర్థిక అవకాశాలు, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యంలో అందరి భాగస్వామ్యం వంటి అంశాలన్నిటినీ ఈ సదస్సు చర్చించి ఒక ఆలోచనాత్మకమైన మార్గాన్ని అందిస్తుందని నమ్ముతున్నాను.

ఈ సదస్సు ఆధునిక సాహిత్య ప్రక్రియలలో సూమారుగా ఇరవైకి పైగా సాహిత్య ప్రక్రియల్ని శీర్షికలుగా తీసుకుంది. ఇంచుమించుగా ఆధునిక సాహిత్య వాతావరణమంతటినీ తమ సదస్సు పరిధిలోకి తీసుకొచ్చింది. ఒక ఆలోచనత్మకమైన నిర్ణయాలకు ఈ సదస్సు మార్గం కావాలని ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి), రాజమహేంద్రవరం కోరుకోవడం నిజంగా అభినందించదగ్గ విషయం.

దీనికి ప్రోత్సహిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ & అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందికి, ముఖ్యంగా ఈ సదస్సును నిర్వహిస్తున్న తెలుగు శాఖకు అభినందనలు తెలియజేస్తున్నాను.


**డా. చిలుకోటి కూర్మయ్య,**
ఎం.ఏ., పి. హెచ్. డి.
అనుబంధ ఆచార్యులు,
పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం,
బొమ్మూరు, రాజమహేంద్రవరం.

# ఆముఖం



**డా. సుధామయి**

లెక్చరర్ ఇంచార్జ్ తెలుగు

శ్రీమయమైన తెలుగు సాహితీ కేదారంలో అనేకానేక సస్య సంపదలు పద్యం, గద్యం, కథ, కథానిక, నవల, నాటకం, వ్యాసం, ఉపన్యాసం, కవిత, పాట. మానవ జీవిత పరమార్థం ఏమిటని జిగీషువైన మానవుడు యోచించినపుడు అతని మనోమయ ఆకాశంలో తటిల్లతలా స్ఫురించినవి రెండే విషయాలు. ఒకటి సజ్జన సాంగత్యం, రెండోది సారస్వత సుధాపానం. సాహిత్యమెందుకు చదవాలి? అనే ప్రశ్నకు సమాధానంగా కావ్యాలంకారికులు, రసజ్ఞులు, పండితులు ఎన్నో  ఉదాహరణలిస్తారు. భౌతిక ప్రపంచంలోని వాస్తవ కఠిన పరిస్థితులను సునాయాసంగా ఎదుర్కొని ప్రశాంతంగా జీవించే మానసిక స్థితిని కల్పించేది, భ్రాంతికి గురి చేస్తున్న లౌకిక సృష్టి నుండి ఆనందమయ, చైతన్యానికి  దారి చూపేదీ ఐన సాహిత్య పఠనం ఇహ పర సాధనా కవచం. నవరసాత్మకమైన, సర్వ శ్రేయోదాయకమైన, సారస్వత యజ్ఞాన్ని అనవరతం కొనసాగించడానికి అనేకులైన కవులు, కళాకారులు, సాహితీ రసదృష్టులు, తమ జీవితాలను అక్షరాలుగా మార్చి జీవనకళను కరతలామలకం చేశారు.

వాస్తవాలను కళాత్మకతతో అద్ది, జీవితపు పూల తోటను హృదయావర్జకమైన సుగంధ సురభిళ పవనాలతో నైతిక విలువల అభేర రాగాలతో నొప్పింపక, తానొవ్వక జీవనయాత్రను, కర్తవ్యపు తురాయి పూల బాటలో నడుస్తూ ,చివరకు పరమపద సోపానపు ఛాయల్లో లీనం కావడమే సాహితీగాన పూర్ణాహుతి, అలాంటి మాధురీ మహిమగల తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల ప్రయోజనాన్ని- సాహితీ నందనవనంలో పరిమళ భరితంగాప్రసరింపజేయటానికి రాజమహేంద్రవరం,తెలుగు శాఖ సెప్టెంబరు 30 న ప్రత్యక్ష అంతర్జాల అంతర్జాతీయ సెమినార్ ను నిర్వహిస్తుందని  చెప్పడం చాలా అనందాన్ని కలిగిస్తోంది. సాహితీ క్షీరసాగరాన్ని జిజ్ఞాసతో: మధించి సారపు, అమృతపు వెన్నముద్దలను తర్వాతి తరాలకు అందించే విధంగా ప్రామాణిక పత్రాలను పంపిన కళామతల్లి ముద్దుబిడ్డలకు, ఈ పవిత్ర దీక్షకు అరుమతించిన డా। రామచంద్ర ఆర్కే గారికి, మా తెలుగుశాఖ సోదర సోదరీమణులందరికీరి వెయ్యేళ్ళ నన్నయ భారతీ గోదావరి సాక్షిగా శుభాభినందనలు.


**డా. సుధామయి**

లెక్చరర్ ఇంచార్జ్ తెలుగు

ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి),

రాజమహేంద్రవరం

అంతర్జాతీయ సదస్సు

## ఆధునిక సాహిత్య ప్రక్రియలు – సామాజిక ప్రయోజనాలు

(ప్రత్యేక సంచిక-II)

# విషయ సూచిక


| క్ర. సం. | వ్యాసం పేరు | వ్యాస కర్త పేరు | పుట |
|---|---|---|---|
| 110 | సప్తశతి మణిపూసల కావ్యం –సామాజిక ప్రయోజనం | ఉమాదేవి అద్దగూడ | 510 |
| 111 | అనంతపురం జిల్లా కథానికలు ప్రాంతీయ అస్తిత్వ స్పృహ | డా. జేన్నే యోగేశ్వర నాయుడు | 514 |
| 112 | ఓరుగల్లు పేరిణి నృత్య ప్రాశస్త్యం – సమాలోచన | డా. బానోత్ స్వామి | 517 |
| 113 | వ్యాస ప్రక్రియ – ఆలోచనా వికాసానికి సాధనం | శ్రీ పేరి | 521 |
| 114 | జానపద సాహిత్యము, సంస్కృతి | E. శివ శంకర వరప్రసాద్ | 524 |
| 115 | జాతీయోద్యమ కవిత్వానికి ప్రేరణనిచ్చిన చారిత్రక అంశాలు | శ్రీమతి పీ .తులసి కుమారి | 527 |
| 116 | వైద్యం వెంకటేశ్వరాచార్యుల వారి గేయ రచనలు– సామాజిక ప్రయోజనం | రాచపూడి జయసుశీల | 533 |
| 117 | బహుజనుల బతుకు చిత్రం తుమ్మల రామకృష్ణ మట్టి పొయ్యి కథల పుస్తకం | డా. గుండ్లూరు వెంకటరమణ, | 541 |
| 118 | జనజీవన భాష– జాషువా కవిత్వం | డా. చాట్ల కిషోర్ | 548 |
| 119 | జనార్దనాష్టకం – అష్టవిధ శృంగార నాయికల విశ్లేషణ | బి. చంద్ర బాబు | 555 |
| 120 | పాకాల యశోదారెడ్డి కథలు – సామాజికత | డా॥ కె.నవీనరాణి | 563 |
| 121 | ఆధునిక సమాజంలో అదృశ్యమవుతున్న మానవీయత: ప్రజాకవి అందెశ్రీ 'మాయమైపోతున్నడమ్మా...' గీతంలో తాత్విక పరిశీలన | డా. గుండెమెడ శ్రీనివాసరావు | 567 |
| 122 | రాజశేఖర చరిత్ర నవల సామాజిక జీవిత చిత్రణ | డా. పి. కమల సుధా రాణి | 572 |
| 123 | మాలతీ చందూర్ 'రేణుకాదేవి ఆత్మకథ' నవలలో స్త్రీవాద చైతన్యం | మాల శేఖర్ | 574 |
| 124 | కోనసీమ గ్రామ నామాలు– పౌరాణిక నేపథ్యం | చంద్రమౌళి నాగమహాలక్ష్మి | 579 |
| 125 | నాగలకట్ట సుద్దులు: అనంతపురం మాండలికత – భాషాశాస్త్రీయ అధ్యయనం | హెచ్. గంగరాజు | 586 |
| 126 | తెలుగు భాష (మాతృభాష) పట్ల నేటి విద్యార్థుల్లో ఆసక్తి పెంచడం ఎలా? | చాద శ్రీనివాస్ | 590 |
| 127 | సీతారాం కవిత్వం – మైనార్టీవాద దృక్పథం | డా. పగిడిపల్లి వెంకటేశ్వర్లు | 592 |
| 128 | చెంచుల సాంస్కృతిక భక్తి పాటలు – వైశిష్ట్యం. | డా. కే భాను నాయక్ | 597 |

| | | | |
|---|---|---|---|
| **129** | గిరిజన సాహిత్యం, సంస్కృతి – సామాజిక పరివర్తనంలో ఆదివాసీల అస్తిత్వం–మానవ నాగరికతా మూలాలు | **డా. భీమమ్మ** | **602** |
| **130** | నవల – సామాజిక జీవిత చిత్రణ చెరువుగండి నవల ఇతివృత్తం పరిశీలన | **మాచర్ల శ్రీనివాసరావు** | **606** |
| **131** | రాయలసీమ అభ్యుదయ కవిత్వం మత దృక్పథం" | **ధర్మకారి అశోక్ బాబు** | **610** |
| **132** | ఆధునిక కవిత్వం – సామాజిక ప్రయోజనాలు | **కాట్ల శివకుమార్** | **614** |
| **133** | శ్రీశ్రీ యాత్రా కథనం– చైనాయానం, శ్రీశ్రీ సామాజిక చింతన | **గజవెల్లి ఈశ్వర్** | **619** |
| **134** | కోడూరి కౌసల్యాదేవి కథలు – కుటుంబ జీవన చిత్రణ | **డా. ఎ. సునీత** | **623** |
| **135** | పెంటపాడు మండలం గ్రామదేవతల జాతరలు వైద్య, పర్యావరణ విజ్ఞానం ఒక పరిశీలన | **శ్రీమతి ఎం ఎన్ వి సూర్యకుమారి** | **626** |
| **136** | రాజావాసిరెడ్డి మల్లీశ్వరి గజళ్ళు స్వీయ అంతరంగ ఆవిష్కరణ | **పెనుగుర్తి కామేశ్వరరావు** | **630** |
| **137** | కాలాతీత వ్యక్తులు నవల – నేటి స్త్రీవాదపు జీవనాదం | **డా. జి. రవికుమార్** | **634** |
| **138** | తెలుగు భాష (మాతృభాష) పట్లనేటివిద్యా ర్థుల్లో ఆసక్తిపెంచడం ఎలా? | **చాడ శ్రీనివాస్** | **637** |
| **139** | హార్ట్ ల్యాంప్ – స్త్రీవాద దృక్పథం | **డా. బాశెట్టి లత** | **640** |
| **140** | పాలేరు నాటక పరిశీలన – ఆవశ్యకాంశాల విశ్లేషణ | **డా. ఢిల్లీశ్వరరావు సనపల** | **644** |
| **141** | ఆధునిక సాహిత్య ప్రక్రియలు – సామాజిక చైతన్యం | **పోలుమాటి నాగేశ్వరరావు** | **648** |
| **142** | డిజిటల్ యుగంలో తెలుగు పరిశోధన: కృత్రిమ మేధ ఉపయోగాలు, సవాళ్లు మరియు పరిశోధకుల సన్నద్ధత | **దండంరాజు సంజీవ్ కుమార్** | **654** |
| **143** | కొలకలూరి ఇనాక్ రచనలు–మానవీయ అంశాల పరిశీలన | **మాదిరాజు ప్రసన్న లక్ష్మి** | **663** |
| **144** | ఓల్గా కథలు – సామాజిక విశ్లేషణ | **డా. ఆర్.సంగీత** | **668** |
| **145** | వలస నవల – సమాజం – మానవ సంబంధాలు | **డా. ఎల్. కస్తూరి** | **672** |
| **146** | ప్రవాసాంధ్ర కథాసాహిత్యం – సామాజిక ప్రయోజనం | **డా. కమ్ముల రవి గంగాధర శేషుకుమార్** | **676** |
| **147** | జాషువా గారి వర్గ రహిత సామాజిక స్వప్నం "కొత్తలోకం" | **A. మహలక్ష్మీ** | **679** |
| **148** | The Computational Scaffolding of Human Expression: The Critical Architecture of Linguistics and Literary Theory in Artificial Intelligence | **Prof. Sree Ganesh Thottempudi** | **681** |
| **149** | Changing Perceptions of Nature in Telugu Poetry: A Comparative Study of Aakulo Aakunai and Maro Poddutipoota | **Dr. A. Rajeswari** | **686** |

| | | | |
|---|---|---|---|
| **150** | AI Literature- Modern Literary Processes and Social Change: A Critical Study in the $21^{st}$ Century | **Dr. K. Raja Manikyam** | **691** |
| **151** | Digital Literature – New Forms in the Technological Age and Social Change | **Rajasrikanth Jallipalli** | **702** |
| **152** | Environmental Consciousness and the Social Purpose of Modern Telugu Poetic Forms" | **Dr. Noojilla Srinivas** | **711** |
| **153** | MODERN LITERATURE AND ITS INFLUENCE ON SOCIETY | **Dr. B. Bhavani** | **722** |
| **154** | The Voice of Dalit women in Kolakaluri Enoch's select short stories: The perspective of caste discrimination | **Dr. M. Subbaraju** | **727** |
| **155** | BREAKING THE SILENCE: WOMEN'S CONSCIOUSNESS AND ASSERTION IN THE SELECT NOVELS OF BAPSI SIDHWA | **Ch.Vennela** | **733** |
| **156** | Reimagining Pedagogy: AI Integration and 21st-Century Skills Acquisition in the Language Classroom | **Dr Srinivasa Rao Songa** | **739** |
| **157** | Space and Subalternity: A Contemporary Theoretical Re-evaluation of Badal Sircar's Evam Indrajit | **Dr. Ramesh Babu Uchula** | **746** |
| **158** | Intersectionality and Subaltern Resistance: Re-evaluating Marikolanthu in Anita Nair's Ladies Couple | **Dr. B. Aseesh Babu** | **751** |
| **159** | The Mother as Archive: Relational Selfhood, Affective Inheritance and Political Becoming in Arundhati Roy's Mother Mary Comes to Me | **Anjana TK** | **755** |
| **160** | विश्वगुणादर्शचम्पूकाव्यदिशा विश्वनाथपुर्याःकाश्याःवैभवम् | **Dr. Chunduru Pavan Kumar.** | **763** |
| **161** | आधुनिक हिन्दी साहित्य -प्रेमचन्द | **Dr. Ch. Usha Rani** | **768** |
| **162** | आधुनिकसाहित्यं सामाजिकचेतना च | **R.V.V. Vandana** | **769** |
| **163** | निबन्धप्रनिया – निचारनिकासस्य साधिम् | **Dr. Y. Bujji** | **772** |

సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# సప్తశతి మణిపూసల కావ్యం – సామాజిక ప్రయోజనం

**– ఉమాదేవి అడ్డగూడ**

తెలుగు అధ్యాపకురాలు

పరిశోధక విద్యార్థి

9908057980

భారతీయ ఇంజనీరింగ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్ యూనివర్సిటీ, అనంతపూర్ ఏ.పి

పర్యవేక్షకులు: **ఎం. శ్రీనివాసులు**

అసిస్టెంట్ ప్రొఫెసర్ పాలమూరు యూనివర్సిటీ, పాలమూరు

తెలుగు సాహిత్య చరిత్రలో లఘు కవిత రూపాలకు శతాబ్దాల నుండి ఆదరణ ఉంది ముఖ్యంగా ద్విపదలతో తొలిసారి కావ్యం రాసిన పాల్కురికి సోమన " అల్పాక్షరముల ననల్పార్థ రచన కల్పించుటయె గాదె కవి వివేకంబు "అన్నాడు పాల్కురికి సోమన లఘు కవతా రూపాలను ఆదరించడమే కాదు అందులో సామాన్యుల కథలను అతి సామాన్యుల మనోభావాలను అసలైన తెలుగు భాషలో చిత్రించి చరితార్థుడయ్యాడు.

అంటే 13వ శతాబ్దంలోనే సామాన్య ప్రజలను గూర్చి రాస్తేనే సాహిత్య ప్రయోజనం నెరవేరుతుందన్న ముందు చూపును ప్రదర్శించినవాడు పాల్కురికి సోమన పాల్కురికి సోమన రాసిన వృషాధిప శతకమే తెలుగులో తొలి శతకం కాగా ప్రతి శతకం ముక్తక స్వభావంతో నూరు పద్యాలను కలిగిఉంటుంది.

విదేశీ భాషల్లో కూడా అనేక లఘు కవిత రూపాలు ఉన్నాయి ముఖ్యంగా జపాన్ లో పుట్టినటువంటి హైకూ రూపం అన్ని దేశాలలోకి విస్తరించిన ప్రక్రియ దీన్ని తెలుగులో గాలి నాసర రెడ్డి ,పెన్నా శివరామకృష్ణ మొదలైనటువంటి వాళ్ళు రాశారు. అరబ్బీ ఉర్దూ భాషలలో ఎంతో ప్రాచుర్యం పొందిన గజల్ రూపంలోని షేర్లు కూడా ముక్తకాలే .19వ శతాబ్దానికి చెందిన గాలిబ్ గజల్స్ ప్రపంచవ్యాప్తంగా పేరు గడించాయి. సూక్ష్మంలో మోక్షం లాగా చెప్పే పద్ధతికి క్రమంగా ప్రాచుర్యం లభించగా గురజాడ అప్పారావు గారు ముత్యాలసరాలు అనే కొత్త ఛందస్సులో సాంఘిక అంశాలు తీసుకొని సహజ వర్ణనలతో తేలిక పదాలతో ముత్యాలసరాలు అనే దేశీయమైన ఛందస్సును ప్రవేశపెట్టారు ,ఈ ఛందస్సు మౌఖిక సంప్రదాయానికి సంబంధించినదిగా పేర్కొన్నారు. ఈ ముత్యాలసరం ఒక సాహసోపేతమైన ప్రయోగంగా పరిశోధకులు నిర్ణయించగా

"యతిప్రాసలు లేని మాత్రాఛందస్సులో వాడుక మాటలతో సామాజిక స్పృహ గల వస్తువుతో ముత్యాలసరాలను ఉపయోగించడం ఒక గొప్ప ప్రయోగం " అని డా॥ సీ నారాయణ రెడ్డి గారు ఈ ముత్యాలసరాల గురించి తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.

ఇటీవల కాలంలో శ్రీ పద అన్న కలం పేరుతో రచనలు చేస్తున్న వడిచర్ల సత్యం గారు మణిపూసలు అన్న కొత్త లఘురూప ప్రక్రియకు అంకురార్పణ చేశారు.

**" గాలి లేకపోయినా**
**నీరు లేకపోయినా**
**సృష్టికి చలనంబు లేదు**
**కాంతి లేకపోయినా "**

అన్న ఈ నాలుగు పాదాలు మొట్టమొదటిసారి వాల్మీకి నోట అనుష్టుప్ ఛందస్సు పలికినట్లుగా వడిచర్ల సత్యము నోటి నుండి వెలువడ్డాయి ఈ అప్రయత్న రూపంలోని లయ కవిని ఆకర్షించింది ఈ వాక్యాలలో ఒకటి ,రెండు ,నాలుగు పాదాల చివర అంత్యప్రాస ఉంది. మూడవ పాదం విలక్షణంగా ఉంది ఈ నాలుగు పాదాల రచన లఘు కవితా రూపమైన రుబాయి లాగా కూడా ఉందని వారు గుర్తించారు కానీ రుబాయిలు ఇంకా పెద్దవిగా పద్యం లాగా ఉంటాయని కూడా గ్రహించారు .ఆ తర్వాత ఈముక్తకాల రూపంలోని వీటికి మణిపూసలు అని నామకరణం చేసి వాటి లక్షణాలను వెలువరించారు ఈ మణిపూసలు సమకాలీనమైన అంశాలను జీవిత సత్యాలను ప్రాసంగికత ఉన్న విషయాలనే కాక తాత్విక పరిధిని కూడా స్పృశిస్తూ సాగుతున్నాయి. ముక్తక రూపంలోని ఈ ప్రక్రియలో కొత్తగా కవిత్వం రాస్తున్న వారే కాకుండా గొప్ప పండితులు కూడా తమ కవిత్వాన్ని వెలువరిస్తున్నారు. నూతనంగా వెలువడిన ఈ ప్రక్రియలో 50 రోజుల్లోనే శతాధిక కవులు ఈప్రక్రియను అనుసరిస్తూ మణి పూసలు రాయడం అనేక సంపుటాలు వెలువడడం వలన తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్ , తెలుగు బుక్ ఆఫ్ రికార్డులతో పాటు ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డులలో నమోదు చేయబడిన తొలి తెలుగు కవితా ప్రక్రియ గాను రికార్డుల తెలుగు కవితా ప్రక్రియ గాను సాహిత్య చరిత్రలో స్థానాన్ని సంపాదించుకుంది .ఈ ప్రక్రియలో అనతి కాలంలోనే అనేక సంపుటాలు సంకలనాలు వెలువడగా వంగరి వెంకటేశం అనే కవి సప్తశతి మణిపూసలు అన్న శీర్షికతో వెలువరించినటువంటి సంపుటిలో 700లకు పైగా మణిపూసలను అనేక కోణాలలో వ్యక్తీకరించారు. ప్రక్రియ ఏదైనా సరే ప్రతిభావంతుడైన కవి తన కవిత్వాన్ని శిల్ప సౌందర్యం చేసి పాఠకుడిని రసానందం వైపుకు నడిపిస్తాడు కవితా వస్తువు ఏదైనా దానిని కవిత్వీకరించడంలో కవి ప్రతిభ వ్యక్తం అవుతుంది.

వంగరి వెంకటేశం గారురాసిన ఈ సంపుటిలో అనేక మణిపూసలను విభిన్న కోణాలలో స్పృశించారు .తాను చూసే ప్రపంచంలో అన్యాయం, అణచివేత ,పీడన, దోపిడి, హింస ఇలాంటివి అనేకం కవితా వస్తువులుగా స్వీకరించి ప్రశ్నిస్తూ వ్యక్తీకరించే విధానంలో తనదైన ప్రత్యేకతను చాటుకున్నాడు.

తన జీవిత అనుభవాన్ని అక్షరాలలో కూర్చి పదాలలో పదిలపరచి జీవన గ్రంథంగా నిలపాలనే ప్రయత్నంతో

"**అక్షరాల అనుబంధం**

**పదములలో ఆనందం**

**చిరకాలం నిలిచేది**

**అనుభవ జీవనగ్రంథం** "

అంటాడు.

నీటి బుడగ లాంటి మనిషి జీవితం

గురించి

"**కట్టు కుంటి మట్టి గూళ్ళు**

**చుట్టుకుంటినూలుతాళ్ళు**

**కాలచక్ర చాయలోన**

**గాలి బ్రతుకు మూడునాళ్ళు** "

ఎన్ని భవంతులు కట్టిన ఒంటికి ఎన్ని వస్త్రాలు చుట్టనా ఈ దేహము ఈ ఆస్తులు అశాశ్వతం అని చెబుతాడు మనః ఏవ మనుష్యానాం కారణం బంధమోక్షయో అన్న భగవద్గీత గీతాచార్యుడి సూక్తులు లాగే

" **మనసన్నది ఒకటి ఉన్నది**

**మనసులోని మాయున్నది**

**మనసే బలహీనమైతె**

**మనుగడకే ముప్పున్నది** "

అని మనసు బలహీనమైతే ఎంత ప్రమాదమో తెలియజేస్తాడు

నేటి సమాజంలో జరుగుతున్న మారణ హోమాలు మాయ మాటలు కుట్రలు దోపిడీలు ఇవన్నీటితో సమాజం ఎటు పోతుందని సమాజం దారి తప్పుతుందని ఆత్మజ్ఞానం అవసరమని జనాలు మారాలని తెలియజేస్తూ

జనాలు ఇంక మారకుంటే అవినీతిని ఆపకుంటే భావితరం బ్రతుకులలో ఆగిపోని అగ్గిమంటే

అని సమాజంలో మార్పు రాకుంటేఎంత ప్రమాదమో తెలియజేస్తాడు.

మనిషి కర్మలు చేయకుండా ఉండలేడు కర్మలు చేస్తే ఫలితం కూడా పొందకుండా ఉండలేడు ఆ కర్మల గురించి

**“కాలాన్ని ఆపలేరు**
**కర్మలను మానలేరు**
**కర్మఫలం పొందకుండా**
**ఎవరు తప్పుకోలేరు”**

ఈ కర్మల సుడిగుండం నుండి ఎవరు తప్పించుకోలేమన్నటువంటి విషయాన్ని తెలియజేస్తాడు.

నిర్లక్ష్యం పనికిరాదని కర్మ ఫలితాన్ని అనుభవించాల్సిందేనని తెలియజేస్తాడు .

డా॥ సి.నారాయణరెడ్డి ప్రపంచపదుల్లో నడిపించే చైతన్యం లేనిదే నడవదు ఈ సృష్టి అన్నట్లు

“ **ఈ లోకం మాయరానీవు మట్టి బొమ్మ రా నీలో చైతన్యం ఉంది దాన్ని మేలుకొలుపురా”**

అంటాడు.

కాలం అనే కవితలో

**“ఎవరికి ఎవ్వరు తోడు ఎన్నాళ్ళుంటది గూడు గాలి ఆగితే చాలు రమ్మని పిలుచును కాదు ”**

అంటూ సహజ సిద్ధంగా మూన్నాళ్ళజీవితాన్ని వర్ణించాడు

దగాకోరుపాలన కవితలో

**“దగాకోరు పాలనలో వేసారిన బతుకులలోవేకువెపుడు వస్తుందో అణగారిన జాతులలో”**

అంటూ

స్వతంత్రం వచ్చి ఎన్ని సంవత్సరాలు గడిచిన ఇంకా ప్రజలు అజ్ఞానంతో బ్రతుకు వెళ్లదీస్తున్నారని వారి జీవితాలలో వెలుగు ఎప్పుడు వస్తుందో అని ప్రశ్నిస్తాడు.

అందరి కోసం కవితలో

“ **ఆకలితో ఒకరు పరుగుఆశ పెరిగి ఒకరు పరుగు హద్దు ఉన్నది ఆకలికి ఆశ ప్రతిరోజు పెరుగు** ”

ఆకలికి హద్దు ఉన్నది కానీ ఆశకు హద్దు లేదని సంతృప్తి లేని జీవితానికి ఎన్ని ఉన్నా ఇంకా ఏదో కావాలని నిరాశలోనే జీవిస్తాడంటాడు.

దారి తప్పిన యువత శీర్షికలో

“ **దారి తప్పిన యువత దారుణ మాయె భవిత వికసించే వయసులోన రాలుతుందని కలత** ”

అంటూ ఎన్నో ఆశలతో కూడినటువంటి జీవితాన్ని మొగ్గలోనే తుంచి వేస్తున్నటువంటి నేటి యువత పోకడ గురించి తన ఆవేదన వ్యక్తం చేస్తాడు, తల్లిదండ్రుల ఆశలని అడియాశలు చేస్తూ అనేక చెడు అలవాట్లకు లోనైనటువంటి యువత పరిస్థితిని తన కవిత ద్వారా వ్యక్తం చేస్తాడు.

ఫలితాలు ప్రమాణమా

అన్న శీర్షికలో

**"తల్లిదండ్రి వేదనా తెలుసుకోండి నాయనా కనీ పెంచినందులకు బహుమానం ఇదేనా"**

అంటూ ఫలితాలని చూసుకొని ఫెయిల్ అయినటువంటి విద్యార్థులు మరణిస్తున్నటువంటి విధానాన్ని తల్లిదండ్రుల ఆవేదనను కనిపించినందుకు మీరు ఇచ్చే బహుమానం ఇదేనా అని ప్రశ్నిస్తాడు

ఉచితాలు కోరుతున్నటువంటి మనిషి శ్రమలేక ఎలా సోమరిగా మారుతున్నాడో రోగాలపాలవుతున్నాడో తెలియజేస్తూ

**"కోరుకునేది ఉచితాలు పనులు మాని సోమరులు శ్రమలు లేకనే మనిషికి కలుగుచుండు రోగాలు"**

అంటూ

పక్షి గింజ అడగలేదు గువ్వగూటినడగలేదు సహజాతా లేవైనను ఉచితాలను కోరలేదు

అని మనిషియే ఇలా ఉచితాల వైపుకి పరుగులు తీస్తున్నాడని సోమరిగా మారుతున్నాడని అంటాడు

ఓటర్లకు వినతిని తెలియజేస్తూ

**" పార్టీ కొరకు కాదు ఓటు ప్రగతి కొరకు వెయ్యి ఓటు ప్రలోభాల కాశపడితే భవితకు అది పెద్ద లోటు"**

అని ఉచితలకు ఆశపడకూడదని అది తమ భవితకే పెద్ద లోటు అని తెలియజేస్తాడు

జనన మరణ చక్రాలను యుగయుగాలుగా మనిషి యొక్క ప్రయాణాన్ని తెలియజేస్తూ

**– తూర్పులో ఉషోదయం పడమరలో అస్తమయం రెంటి మధ్య జీవితం తెలుసుకుంటే జ్ఞానమయం "**

ఉదయ అస్తమయాల మధ్య ఉన్నటువంటి ఈ జీవితాన్ని గుర్తించినప్పుడే సార్థకత అంటాడు ఇలా సమాజాన్ని ప్రశ్నిస్తూ మేలుకొలిపే దిశగా వంగరి వెంకటేశం గారు రాసినటువంటి సప్తశతి మణిపూసలలో మనిషి తనను తాను ప్రశ్నించుకునే విధంగా సమాజానికి మనిషిగా తన వంతు బాధ్యతని గుర్తు చేస్తాడు

"కవులు చేసిన బలమైన ఊహలే కవిసమయాలు అంటాడు కుందుర్తి ఆంజనేయులుగారు.

కవిత్వం రాయడమంటే నిరంతర సంఘర్షణకు లోనుకావడమే అప్పుడే చక్కని కవిత్వం రాయగలుగుతాము అలా ప్రతీ మణిపూసలో కవి యొక్క అంతర్మథనం మనకు వ్యక్తమౌతుంది ఇలాంటి సులభ శైలిలో సమాజానికి మేలుకూర్చేవిధంగా కూర్చిన ఈ మణిపూసలు సదా ఆచరణీయం

**ఆధార గ్రంథాలు:**

1. మణిపూసల సప్తశతి: వంగరి వెంకటేశం
2. వడిచర్ల మణిపూసలు: వడిచర్ల సత్యం
3. తెలుగు సాహిత్య చరిత్ర : డా॥ ద్వానాశాస్త్రి

**సాహిత్య తరంగిణి**

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# అనంతపురం జిల్లా కథానికలు ప్రాంతీయ అస్తిత్వ స్పృహ

**– డా. జేన్నే యోగేశ్వర నాయుడు**

తెలుగు అధ్యాపకులు,

ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి),

అనంతపురము

నిర్దిష్టప్రాంత విషయాలను ప్రకటించడమే ప్రాంతీయ అస్తిత్వం. వాస్తవానికి ప్రాంతీయతను ప్రతిబింబించకుండా సాహిత్యం వెలువడటం అరుదు. ఆదికావ్యం రామాయణం నుండి నేటి వరకు వెలువడిన భారతీయసాహిత్యంలో ప్రాంతీయత విస్తారంగా స్ప జించబడింది. సాహిత్యము యొక్క మౌళిక సూత్రాలలో నిర్దిష్ట ప్రాంతీయత (స్థానికత) ప్రధానమైనది. ఒక ప్రాంతము యొక్క రచనలను, కృ షిని, సంస్క తిని, సంప్రదాయాలను, యాసను, భాషను తమ ప్రాంతానికే పరిమితమైన ప్రత్యేక లక్షణాలను ప్రకటించాలన్న ఆకాంక్ష నుండి పుట్టినదే "ప్రాంతీయ అస్తిత్వ ఉద్యమం". స్థూలంగా ప్రాంతీయ జీవన చిత్రణే ప్రాంతీయ అస్తిత్వంగా భావించాలి. ప్రాంతీయ అస్తిత్వ రచనలు సామాజిక జీవన విధానంలోని అసమానతలను, వివక్షను, ఆర్తిని తెలియజేస్తాయి. ఆంధ్రప్రదేశ్‌లో కోస్తాంధ్ర ప్రాంతం తప్ప మిగిలిన మూడు ప్రాంతాలు (రాయలసీమ, ఉత్తరాంధ్ర, తెలంగాణా) నిర్లక్ష్యానికి, వివక్షకు, అసమానతకు గురి అయ్యాయి. అభివ ద్ధిలో వెనుక వేయబడిన ప్రాంతాలుగా ఇవి మిగిలిపోయాయి. తెలంగాణా, రాయలసీమ, ఉత్తరాంధ్రప్రాంతాల నుండి వివిధ సాహితీ ప్రక్రియల ద్వారా ప్రాంతీయ అస్తిత్వ సాహిత్యం విస్తారంగా వెలువడింది.

రాయలసీమలో అనంతపురం జిల్లా భౌగోళిక స్థితిగతులు ఇతర జిల్లాల కంటే భిన్నమయినవి. తెలుగునాట అనంతపురం విస్తీర్ణంలో అతిపెద్దజిల్లా. అతితక్కువ వర్షపాతం నమోదులో మాత్రం భారతదేశంలో రెండవజిల్లా ఇది. అత్యధిక రైతు ఆత్మహత్యలు నమోదవుతున్న ప్రాంతం కూడా ఇది. ఈ జిల్లాను దశాబ్దాలుగా తీవ్రమైన వరుస కరువులు పట్టిపీడిస్తున్నాయి. కరువు వల్ల అతలాకుతల మవుతున్న జనజీవన సంవేదనలను ఈ జిల్లా కవులు రచయితలు ప్రాంతీయ అస్తిత్వస్ప హతో రికార్డు చేశారు. తెలుగు సాహితీ సృ జన రంగంలో అనంతపురం జిల్లాది విశిష్టస్థానం. అనంతపురం ప్రాంతీయ అస్తిత్వాన్ని ఆర్తితో మొట్టమొదటగా చిత్రించబడిన కావ్యం విద్వాన్‌విశ్వం రచించిన రాయలసీమ కన్నీటిగాథ 'పెన్నేటిపాట'. కవిత్వం తరువాత అనంత ప్రాంతీయ అస్తిత్వాన్ని కథానిక బలంగా చిత్రించింది. తెలుగు కథానికా సాహిత్యంలో అనంతపురం జిల్లా నుంచి వెలువడిన ప్రాంతీయ అస్తిత్వ కథలు మరే ఇతర జిల్లాల నుంచి వెలువడలేదు. ఇందుకు కారణం ఈ ప్రాంతపు స్థితిగతులేనని ఘంటా పథంగా చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

ఈ వ్యాసంలో రాయలసీమ అస్తిత్వాన్ని బలంగా చిత్రించిన ముగ్గురు కథకులు చిత్రించిన కథానికల్లో రాయలసీమ అస్తిత్వ స్పృహను పరిశీలన చేద్దాం.

**జూదం:**

రాయలసీమలో వ్యవసాయం జూదంగా మారి, రైతు జీవితాన్ని విధ్వంసం చేస్తున్న తీరును చిత్రించిన కథ ఇది. రాయలసీమలో వ్యవసాయం జూదం అని మొదటిసారిగా ఇందులో అభివర్ణించబడింది. రచయిత అనంత కథానిక భీష్ముడు సింగమనేని నారాయణ. ఇందులో కరువుపీడిత అనంత రైతాంగ సమాజ ఆందోళనకరమైన వాస్తవ జీవితం ఇందులో ప్రతిబింబించబడింది. వ్యవసాయ జూదంలో రైతు ఓడిపోడం, వ్యాపారి గెలవడం అనేవి స్వతంత్ర భారతం ఎవరికి సొంతమైందో ఇందులో తేటతెల్లం చేయబడింది.

నారప్ప మోతుబరి రైతు. అనంత కరువు రైతాంగపీడిత ప్రతినిధి. ఉమ్మడి కుటుంబం విడిపోవడంతో వారసత్వ అప్పులు, వర్షాభావం, నీటి కొరత, పంట దిగుబడి తగ్గడం, కరెంటు కోత, కరెంటు బిల్లులు, గిట్టుబాటు ధరలేకపోవడం, వ్యాపారులు, దళారుల

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


మోసం, అధిక వడ్డీలు, తనఖా బ్యాంకు అప్పులు, పిల్లల చదువులు, కుటుంబ ఖర్చులు, ఇలా సమస్యలు అన్ని ముప్పేట దాడి చేసి రైతు జీవితాన్ని అతలాకుతులం చేయడం కథా సారాంశం.

20ఏళ్ళ క్రితం తండ్రి మరణంతో గుగ్గిళ్ళ వ్యాపారం మొదలు పెట్టి అంచలంచెలుగా కిరాణా అంగడి, తద్వారా బట్టల వ్యాపారం, తద్వారా మూడంకణాల ఇల్లు, రైతులకు వడ్డీలకు అప్పులు, కూతిరు పెళ్ళి, పట్టణంలో కుమారుని చదువు, తదితర విషయాలలో ఆర్థిక స్థిరీకరణ దిశగా విస్తరించాడు రామశేషయ్య.

నారప్ప బాగా బ్రతికే స్థితి నుంచి కరెంటు దీపాలు, మెట్ట సేద్యం స్థానంలో బోరు వసతులు వల్ల వ్యవసాయ పెట్టుబడి పెరిగి వర్షాభావం వల్ల, ధరలు పతనం కావడం వల్ల దిగుబడి తగ్గడం వల్ల నాశనమయ్యాడు. స్వాతంత్ర్యానంతరం వ్యవసాయ రంగ సంక్షోభం వల్ల, మానవత్వం లేని ఋణ విధానం వల్ల, కరువు, ప్రపంచీకరణ విధానాలు రైతు నడ్డి విరిచితే, రామశేషయ్య లాంటి వ్యాపారులు సామాన్య స్థాయి నుంచి వడ్డీలు తిప్పేదశకు ఎదగడం వ్యవసాయ జూదంలో రైతు ఓడిపోయి నిస్సందేహంగా వ్యాపారి గెలవడమే. దీనికి రాజ్యమే కారణం. "బుద్ధి వచ్చినప్పటి నుంచి కష్టపడుతూనే వున్నాడు. పంటలు పండిస్తూనే వున్నాడు. అయినా ఇదేం విచిత్రమో ఓమైన అప్పు పెరుగుతూనే వుంది" అన్న వాక్యాలు అనంత రైతు జీవన నిర్వేదానికి సజీవ సాక్ష్యాలు. అన్నదాతా సుఖీభవ కాదు, అన్నదాతా దు:ఖీభవకు, అనంత రైతు జీవితం ప్రతిబింబం.

గ్రామీణ సమాజంలో శ్రమదోపిడీ నిత్యక్రతువు. ఈ యజ్ఞానికి సమిధలు దళిత బహుజనులు. గడ్డి మోపులు తదితర పనులు చేయించుకొనే రామశేషయ్య, తక్కువ డబ్బుకే ఎల్లమ్మ కొడుకును జీతగానిగా కుదుర్చుకొన్న సంజీవప్పలు అగ్రవర్ణానికి చెందిన శ్రమ దోపిడీదారులు. కరెంటు కష్టాలు, బిల్లులు, తనఖాబ్యాంకు అప్పులు, ఎరువులు, కుటుంబ ఖర్చులు, చెలిమిలో నీరులా కష్టాలు ఊరుతున్నాయి. జూదమైన వ్యవసాయం బదులు కూలీకి వెళ్తేనే గిట్టుబాటవుతుంది అని పలికిన నారప్ప భారతంలో కర్ణుడు. దగాపడ్డ రాయలసీమరైతు జీవన ప్రతినిధి. రామశేషయ్యలాంటి వ్యాపారస్తులు మంత్రించినట్లు షావుకార్లు కావడం వెనుక రైతులు సల్లగుంటే నా, లేక రైతుల్ని పీడిస్తూనే అన్న చర్చకు తెరపైకి తెస్తే కరువు, ప్రభుత్వ వ్యతిరేక విధానాలు, రాజకీయ నాయకులు వ్యాపారులను బతికించి రైతును చంపారనటానికి నిదర్శనం.

పంటను అమ్మినా అప్పుతీరలేదు, కనీసం పిల్లలకు కూడా బట్టలు కొనలేని దౌర్భాగ్యస్థితి దాపురించిన నారప్పకు అనంతపురం వాసవీ ఎలెక్ట్రికల్స్ వారు కరెంటు మోటరు బాపతు బాకీ లెక్క కట్టమని లేఖ తీసుకువచ్చిన రామ్మూర్తిని చూడటంతో ఆందోళన చెంది నిర్వేదంతో చేష్టలుడికి మౌనంగా ఉండిపోవటం అతలాకుతలమైన అనంతరైతు వాస్తవ జీవితానికి దర్పణం.

**సావుకూడు :**

కరువురోజుల్లో శూద్రసంస్క తిలోని సంప్రదాయమైన చావు తంతును వివరించిన కథాచిత్రరాజం 'సావుకూడు'. రచయిత బండి నారాయణస్వామి. రాయలసీమ ప్రాదేశిక అస్తిత్వం ఇందులో ప్రాతినిధ్యం వహించబడింది. కరువు రోజుల్లో మంచానపడి మరణానికి దగ్గరున్న ముసలి రైతు పెద్దప్పయ్య. ఇతనికి కల్లు తాగాలని, మాంసం తినాలన్నవి చివరి కోరికలు. పెద్ద కొడుకు ద్వారా కల్లు కోరిక తీర్చుకొన్నాడు. కరువు దినాల్లో మాంసం తినడం చాలా ఖరీదైన కోరిక. చివరికి మాంసం తినకుండానే మరణిస్తాడు. కరువు సమయంలో అంత్యక్రియలు, మాంసాహారంతో దినం ఆర్భాటంగా జరపాల్సిన తప్పతి స్థితి. దినాలనాడు మాంసాన్ని అందరికి వడ్డించి పెద్దప్పయ్య భార్య విస్తర్లోకి మాంసం ముక్కలు వేయనందుకు ఆమెపెట్టే శాపనార్థాలు కళాత్మకంగా, వివరించబడటం ఈ కథాసారాంశం.

ముసిలోడు పెద్దప్పయ్య బతుకును వెంటాడిన కరువు, చనిపోయిన తరువాత అతని శవాన్ని, అంత్యక్రియల్ని దినాలను కూడా వెంటాడింది. పెద్దప్పయ్య శవ ఖనన సంస్కారానికి అప్పు చేయాల్సిన దుస్థితి దుర్భరమైనది. తప్పెట, గుంతతవ్వడానికి డబ్బులు ఇవ్వక తప్పని పరిస్థితి ఇది అనివార్యం. గ్రామ కట్టుబాట్లు ఎవరూ మీరలేని చట్రం. సంఘ జీవితానికి అనుగుణంగా కాల ప్రవాహంలో సాగక తప్పదు. అంత్యక్రియల తరువాత ఆంజనేయస్వామి గుడి దగ్గర పదకొండో దినం ఖరారు సంతకు వెళ్ళి గొర్రెను తేవడం, కోయడం, చర్మం వలసడం, కుప్పలు వేయడం, కూర చేయడం, అందరూ వాసన కోసం పొయ్యి చుట్టూరా తిరగడం. పిండం పెట్టడం, ముండ మోపిని

చేయటం, గడ్డాలు, గుండ్లు గీకించుకోవడం, స్నానాలు చేయడం, మాంసం తినని పిల్లలను తల్లులు పిడిగుద్దులు గుద్దటం, బాపనయ్య మంత్రం నీళ్ళు చల్లి దక్షిణ, బియ్యం బ్యాళ్ళు దండుకొని పోవడం తదితర దృశ్యాల చిత్రణ శూద్ర సంస్కృతి వాతావరణానికి నిలువుటద్దాలు.

చివరగా "లేసన్న నా కొడకా! ఎవరెవురికో పుట్టిన నా కొడుకులు వచ్చి గొంతు వరకూ సించుకొనిపోయిరి. నా ఇస్తరాకులోకి మాత్రం నాలుగు తునకలు కూడా ఎయ్యకపోతిరి కదరా! మీయాకు సినగా మీయమ్మ కడుపు కాలా!" అని ముసిల్ది శాపనార్థాలు పెడుతూ ఏడ్వటం మరో వైచిత్రి. మనసులోని మాటను పైకి వెళ్ళగక్కే తత్వమున్న పల్లె మనుషులు తమ నిష్టూరాల్ని, కోపాల్ని, ఇలా సహజంగా వ్యక్తీకరించిన ముసిలిది కరువు నేలలోని సగటు మహిళకు ప్రతిబింబం. ఇక్కడి ప్రజలకు జబ్బులొస్తే డాక్టరుకు చూపించుకోవడానికి డబ్బులు లేవు. చావు, సమయాల్లోనూ ఆఖరి కోరిక తీర్చుకోవడానికి డబ్బుల్లేవు. చివరకు చనిపోతే కర్మకాండలు జరిపించడానికి కూడా ఆలోచించాల్సిందే. ఇక్కడి వాళ్ళకు భర్తపోయిన దు:ఖం కన్నా మాంసం పెట్టలేదనే ఆక్రోశం ఎక్కువంటే వారి జీవితాలు కరువు రక్కసితో ఎంత భయంకరంగా ఉన్నాయో ఆలోచించవచ్చు. అనంత రైతులు అప్పుల్లో పుట్టి, అప్పులలో పెరిగి, అప్పులలో చనిపోతున్నారు అన్న ఈ మాటలు అక్షరసత్యాలు.

**మన్ను తిన్న మనిషి :**

ప్రపంచీకరణ పెనుభూతం వ్యవసాయ రంగంలో సంక్షోభం సృష్టించడం ద్వారా రైతులు ఆత్మహత్యల వైపు నెట్టి వేయబడుతున్న విషాదాన్ని చిత్రించిన కథ. రచయిత చిలుకూరి దేవపుత్ర. రాయలసీమ కథా చరిత్రలోనే కాక, మొత్తం తెలుగు కథా చరిత్రల్లోని గొప్ప కథల్లో ఒకటి. ప్రపంచీకరణ దుష్ప్రభావంతో జరగబోయే అనేక విపరిణామాలను చాలా స్పష్టంగా, నిర్దిష్టంగా అంచనా వేయబడింది ఈ కథలో.

చెన్నప్ప భూమి బిడ్డ. బహుజనుడు. కరువుకు ప్రతినిధి పండినా, పండకపోయినా భూమి తల్లిలాంటిదనీ, దాన్ని అమ్మడమన్నది కృతజ్ఞత తెలియని మనుషులు చేసే పని అని చెన్నప్ప విశ్వాసం. తిమ్మారెడ్డి అనే రైతు పొలం అమ్ముకుని పట్టణానికి వెళ్ళిన విషయంలో తన అభిప్రాయాన్ని తెలిపాడు. రామచంద్రుడు భూమిని అమ్మి అందరం ఒకచోట వుందామన్న అభిప్రాయాన్ని తెలియజేశాడు.

"భూమి అమ్మే సుద్ది నా యదుట ఎత్తొద్దు. అది నా పానం రా! దాన్ని అమ్మేది అంటే తల్లిని అమ్మినట్లే రా. మా తాత, మా తండ్రీ, నేనూ, నువ్వూ ఇదే వూర్లో గవురవంగా బతికినామంటే దాని సలవేరా, నువ్వు ఎన్నన్నా అను నేను మాత్తరం భూమి అమ్మేది లేదు" అని తన అభిప్రాయాన్ని కరాఖండీగా చెప్పిన చెన్నప్ప అచ్చంగా భూమి తల్లితో అవినాభావ సంబంధం గల రైతు బిడ్డ. తన భాగం తనకివ్వమని ఎదురుతిరిగిన కొడుకు మాటలు విని నిలువునా కూలిపోయాడు తండ్రి చెన్నప్ప. "ఒరేయ్ రాముడూ! నీ భాగం, నా భాగం ఏందిరా! అంతా నీది కాదేంరా! అంతా నువ్వే తీసుకోప్పా! నా కేమి వల్ల! దాన్ని అమ్ముకుంటావో, పాడు జేసుకొంటావో నా కేల!" అంటూ ఏడుపు గొంతుతో, ఒలుకుతున్న కన్నీటితో చెన్నప్ప వెళ్ళిపోవడం రైతు జీవిత విషాదానికి పరాకాష్ట. "ఓ అన్నా రామచంద్రన్నా మీ నాయన సచ్చిపోయినాడన్నా! అద్దో మీ చేన్లో" అంటూ రంగయ్య అన్న మాటలు రామచంద్రుడికి పిడుగుపాటు వార్త. వాడిపోయిన వేరుశనగ చేనులో తల్లి యెద మీద అదమరచి నిద్రిస్తున్న పసివాడిలా నిర్విచారంగా నిర్మలంగా ఉన్న చెన్నప్పశవం కనిపించింది. తల్లీ బిడ్డల సంబంధంలాంటిదే భూమి, రైతుల సంబంధం. చెన్నప్పకు తన భూమి శ్వాస, ధ్యాస, ప్రాణం. అలాంటి భూమి లేనప్పుడు చెన్నప్పలాంటి రైతు బిడ్డలకు ప్రాణం కూడా అవసరం వుండదు. తాము నిలబడ్డ భూమి తమది కాకపోతే బ్రతకడానికి, సజీవంగా వుండటానికి మనిషికి హక్కేది వుండదు అన్నది చెన్నప్ప అభిప్రాయం.

**ముగింపు :**

పైన పేర్కొన్న మూడు కథానికల్లో కథకులు చిత్రించిన వస్తువు అనంతపురం జిల్లా వ్యవసాయక జీవనం. ఈ ప్రాంత రైతులు వ్యవసాయాన్ని వ్యసనంగా మార్చుకున్న తీరును, దళారి వ్యవస్థ రాయలసీమ రైతాంగాన్ని దోచుకుంటున్న తీరును, భూమి పట్ల ఈ ప్రాంత రైతులకు ఉన్న మమేకాన్ని తేట తెల్లం చేసే ప్రయత్నాన్ని సఫలీకృతం చేశారు. ప్రాంతీయ వాద అస్తిత్వ స్పృహను రగిలించడంలో ఈ కథకులు చేసిన ప్రయోగాలు తెలుగు సాహిత్యంలో అజరామరంగా నిలుస్తాయనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# ఓరుగల్లు పేరిణి నృత్య ప్రాశస్త్యం – సమాలోచన

– డా. బానోత్ స్వామి
తెలుగు విభాగం, పోస్ట్ డాక్టోరల్ ఫెలో
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్, తెలంగాణ రాష్ట్రము
9603082128, banothswamy128@gmail.com

**పరిచయం:**

తెలుగు సాహిత్యం అనేక సాహిత్య ప్రక్రియలు ఆవిర్భవిస్తు వచ్చాయి. ప్రాచీన సాహిత్యంలో జానపద సాహిత్యానికి కూడా విశిష్టమైన ప్రాచుర్యం ఉంది. జానపద సాహిత్య ఆనవాలల్లో మౌఖిక సాహిత్యం, జానపద గేయాలు, కళారూపాలు, సంగిత సాహిత్య సాంస్కృతిక కళలు అనాది కాలం నుండి జానపద సాహిత్యంలో మనకు కనిపిస్తాయి. జాయప సేనాని నృత్త రత్నావళిలో తన కాలంలో ప్రచారంలో వున్న దేశి నృత్యాలన్నిటినీ గొప్పగా చిత్రించాడు. ఎనిమిది ఆధ్యాయాలు గల ఈ గ్రంథంలో చిట్టచివరి మూడు ఆధ్యాయాలూ, దేశి నృత్య సంప్రదాయాలైన, పేరణి ప్రేంఖణం, రాసకం, చర్చరి, నాట్యరాసకం, దండ రాసకం, శివప్రియం, చిందు, కందుకం, భాండికం, ఘంటసరి, చరణము, బహురూపము, కోలాటం మొదలైన అనేక జానపద నృత్యాలను వివరించాడు. జాయప సేనాని నృత్త రత్నావళిలో వివరించిన నాట్య సాంప్రదాయానికి అనుగుణంగా శిల్పి రామప్ప, అత్యద్భుతంగా నాట్య శిల్పాలను మలిచారు. సజీవ కళ వుట్టి పడే ఆ నల్లరాతి నాట్య శిల్పాలు, శృంగార, వీరలాశ్యాలతో తొణికిసలాడుతున్నాయి. ముఖ్యంగా పురుష విగ్రహాలు, వీరసాన్ని వెల్లడిస్తూ వుంటే, స్త్రీ మూర్తులు లాస్యాన్ని ప్రతి బింబిస్తున్నాయి. అలాంటి పేరిణి నృత్యం లేదా పేరిణి శివతాండవం తెలుగు వారి ఒక ప్రాచీన నృత్యం. దీన్నే "యోధుల నృత్యం" అని కూడా వ్యవహరిస్తారు. పూర్వకాలంలో యోధులు యుద్ధరంగానికి వెళ్ళబోయే ముందు పరమ శివుడి ముందు ఈ నాట్యాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రదర్శించేవారు.

ఓరుగల్లును దాదాపు రెండు శతాబ్దాల పాటు పాలించిన కాకతీయుల హయాంలో ఈ కళ బాగా పరిఢవిల్లింది. ఈ నృత్యం మనిషిని ఉత్తేజపరుస్తుందనీ శివుడికి నివేదనగానూ పరిగణిస్తారు. ఈ కళకు సంబంధించిన ఆధారాలు ఓరుగల్లుకు సమీపంలో ఉన్న రామప్ప దేవాలయంలో గల శిల్పకళలో గమనించవచ్చు. లయబద్ధంగా సాగే డప్పుల మోత దీనికి సంగీతం. ఈ కళాకారులు నాట్యం చేస్తూ ఆ పరమశివుణ్ణే తమ దేహంలోకి ఆహ్వానించి అలౌకికమైన అనుభూతిని పొందడానికి ప్రయత్నిస్తారు. కాకతీయుల శకం ముగియగానే ఈ కళ దాదాపుగా కనుమరుగైపోయింది. తరువాత కాలంలో నటరాజ రామకృష్ణ ఎన్నో విపత్కర పరిస్థితులను ఎదుర్కొని కళాసాధన చేశాడు. రామకృష్ణ రామప్ప దేవాలయం లోని శిల్పాల వలన ఉత్తేజితుడై, పదమూడవ శతాబ్దంలో కాకతీయ సామ్రాజ్య కాలంలో ప్రాచుర్యంలో ఉన్న పేరిణి శివతాండవ నృత్యాన్ని పునరుద్ధరించాడు. జాయప సేనాని రాసిన నృత్తరత్నావళి గ్రంథాన్ని ఇందుకు మార్గదర్శినిగా ఎంచుకున్నాడు. ఈ పత్రంలో నేను పేరిణి నృత్యం గురించి వివరిస్తూ, ప్రస్తుత కాలంలో అంతరిస్తున్న జానపద కళలను కాపాడుకోవాల్సిన భాద్యతను తెలియపరుస్తాను.

**విషయ విశ్లేషణ:**

భారతీయ నృత్యసంప్రదాయాలలో ప్రాంతీయ ప్రత్యేకతను కలిగిన నృత్యరూపాలలో పేరిణి శివతాండవం ఒక ప్రత్యేక స్థానం కలిగి ఉంది. తెలంగాణ ప్రాంతానికి స్వదేశీ సాంస్కృతిక గుర్తింపుగా నిలిచిన ఈ నృత్యం యోధస్ఫూర్తి, శైవభక్తి మరియు శక్తి ఆరాధనతో అనుసంధానమై ఉంది. పేరిణి కేవలం కళారూపం మాత్రమే కాకుండా ఒక చారిత్రక స్మృతి, సామాజిక నిర్మాణం, రాజకీయ సంస్కృతి మరియు ప్రాంతీయ అస్మితకు ప్రతీక.

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


కాకతీయ సామ్రాజ్యంలో పరిఢవిల్లిన సాంస్కృతిక నృత్యరూపం 'పేరిణి శివతాండవం'. 11వ శతాబ్దం నుండి 13వ శతాబ్దం వరకు వైభవోపేతంగా విరాజిల్లింది. కానీ, కాకతీయ సామ్రాజ్య పతనానంతరం దాదాపుగా కనుమరుగై పోయింది. యుద్ధానికి సిద్ధపడే సేనలకు ఉత్ప్రేరకంగా, ప్రేరణ కలిగించే రీతిలో ఈ పేరిణి శివతాండవాన్ని తీర్చిదిద్దారు. ఈ నృత్యాన్ని రూపొందించడంలో నాటి వీరశైవ సంప్రదాయ పద్ధతులను పాటించారు. ప్రధానంగా ఇందులో ప్రదర్శించే భంగిమలు, ముద్రలు.. అన్నీకూడా యుద్ధ సన్నాహక సూచకంగా కనిపిస్తాయి. సైనికులకు పోరాటానికి సన్నద్ధం చేసేలా ఉంటాయి. పేరిణికి 'యోధుల నృత్యం' అనే పేరుకూడా ఉంది. పూర్వకాలం యుద్ధరంగానికి వెళ్లేముందు యోధులు పరమ శివుడి ఎదుట ఈ నాట్యాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రదర్శించేవారు. లయబద్ధంగా సాగే డప్పుల మోతే.. ఈ నృత్యానికి నేపథ్య సంగీతం. కాకతీయ సేనాని, గణపతి దేవుడి బావమరిది, గజసాహిణి అయిన జాయప సేనాని రచించిన 'నృత్య రత్నావళి'లో ఈ నాట్యానికి సంబంధించిన సమస్త అంశాలనూ సవివరంగా గ్రంథస్తం చేశారు.

పేరిణి నృత్యం లేదా పేరిణి శివతాండవం తెలుగు వారి ఒక ప్రాచీన నృత్యం. దీన్నే "యోధుల నృత్యం" అని కూడా వ్యవహరిస్తారు. పూర్వకాలంలో యోధులు యుద్ధరంగానికి వెళ్ళబోయే ముందు పరమ శివుడి ముందు ఈ నాట్యాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రదర్శించేవారు. ఓరుగల్లును దాదాపు రెండు శతాబ్దాల పాటు పాలించిన కాకతీయుల హయాంలో ఈ కళ బాగా పరిఢవిల్లింది. ఈ నృత్యం మనిషిని ఉత్తేజపరుస్తుందనీ శివుడికి నివేదనగానూ పరిగణిస్తారు. ఈ కళకు సంబంధించిన ఆధారాలు ఓరుగల్లుకు సమీపంలో ఉన్న రామప్ప దేవాలయంలో గల శిల్పకళలో గమనించవచ్చు. లయబద్ధంగా సాగే డప్పుల మోత దీనికి సంగీతం. ఈ కళాకారులు నాట్యం చేస్తూ ఆ పరమశివుణ్ణే తమ దేహంలోకి ఆహ్వానించి అలౌకికమైన అనుభూతిని పొందడానికి ప్రయత్నిస్తారు. కాకతీయుల శకం ముగియగానే ఈ కళ దాదాపుగా కనుమరుగైపోయింది. మళ్ళీ ఆంధ్ర నాట్య పితామహులుగా పిలవబడే ఆచార్య నటరాజ రామకృష్ణ కృషితో మళ్ళీ వెలుగులోకి వచ్చింది.

పేరిణి నృత్యం చేసే ప్రతి వ్యక్తీ శివుణ్ణి తనలో ఆవహించుకుని ఆవేశంతో నృత్యం చేస్తాడు. మేళవింపు విధాన పేరణికి అతి ముఖ్యమైనది. ఓ పరమశివా? నాలో శివ శక్తిని ప్రవేశింపచేసి, నా శరీరాన్ని పవిత్ర మొనరించి, నాశరీరం ద్వారా నీ పవిత్ర నృత్యాన్ని లోకానికి ప్రసాదించు అని ప్రార్థిస్తూ, ఈ నర్తనాన్ని ప్రారంభించాలి. ఈ ప్రారంభమే నృత్యకారుల్లో ఆవేశ పరుస్తుంది. ఆ ఆవేశంతోనే నృత్యకారుడు పేరిణి నృత్యాన్ని శివ తాండన నృత్యంగా మలుచుకుంటాడు.

పేరిణి తాండవం రెండు విధాలు. ఒకటి పురుషుల చేతా, రెండవది స్త్రీల చేతా చేయబడుతుంది. పురుషుని యొక్క పురుషత్వాన్ని లోకానికి తెలియచేస్తూ ప్రదర్శించే నర్తనమే *పేరిణి శివ తాండవం*. ఇది వీరులు చేసిన వీర నాట్యం.

ఈ నృత్య భంగిమలు రామప్ప దేవాలయంలోని శిల్పంలో కనబడుతాయి. సంగీతానికి సప్తస్వరాలు ప్రాణం. అలాగే మృదంగానికీ త, ది, తో, ణం, ఆధారమైనట్లు, నృత్యం ఎన్ని విధాలుగా రూపొందినా దానికి ప్రధాన స్థానాలు ఎనిమిది మాత్రమే. ఇటివంటి మూల సూత్ర స్థానాలు రామప్ప శిల్పంలో రూపొందించ బడ్డాయి. అంతే కాదు ఆ స్థానాలను ప్రయోగించేటప్పుడు, వాయించ వలసిన తొలి మృదంగ శబ్దాన్ని ఎంత తూకంలో ప్రయోగిస్తే ఆ విన్యాసం పూర్తిగా వికసించటానికి అవకాశముందో ఆ హస్త విన్యాస క్రమం, మొదలైన వెన్నో ఆ మృదంగ భంగిమలో రామప్ప మలిచాడంటుంది ఉమా వైజయంతీమాల.

కాకతీయుల కాలంలో ఆరాధనా నృత్యాలు బహుళ ప్రచారంలో వుండేవి. ఇవన్నీ శివపరంగా, పశుపతి సంప్రదాయానికి అనువుగా వుండేవి. నాటి పశుపతులు, సంగీత నృత్యాలతో శివుని పూజించేవారు. అవి కాలానుగుణ్యంగా ఉదయమూ, మధ్యాహ్నమూ, రాత్రి సమయం లోనూ ప్రదర్శింపబడేవి. ఇవి మూల విరాట్టుకు ఎదురుగా వున్న నాట్య వేదికలలో ప్రదర్శింపబడేవి. అలాంటి నాట్య వేదికలు ఈ నాటికీ వరంగల్ కోట లోనూ, హనుమకొండ వెయ్యి స్థంభాల గుడి ముఖ మండపంలోనూ, పాలం పేట రామప్ప దేవాలయంలోనూ చూడ వచ్చును.

**శివ కేశవుల ఎదుట పేరిణి:**

మాచర్లలో నున్న శివకేశవుల దేవాలయాల్లో, దేవతామూర్తుల ముందు పేరిణి నృత్యాన్ని భక్తి భావంతో ప్రదర్శించేవారు. అంతే కాదు శైవక్షేత్రాలైన కోటప్ప కొండ శ్రీశైలం మొదలైన పుణ్య క్షేత్రాలలో శివరాత్రి మహోత్సవాలలో పేరిణి నృత్యానికి సంబంధించిన కొన్ని

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


జతులు ప్రదర్శింప బడేవి. ఈనాటికీ మాచర్ల సమీపంలో వున్న కారంపూడి గ్రామంలో పల్నాటి యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన వీరుల దినోత్సవం ప్రతి సంవత్సరమూ జనవరిలో జరుగుతుంది. ఆ నృత్యాలు మహా ఉత్తేజంగా వుండేవి. ప్రేక్షకులను ఉద్రేక పర్చేవి. పూర్వ వీరులు ఔన్నత్యాన్ని చాటేవి. నిజానికి అవి జానపద నృత్యంగా కనిపించినా అది శాస్త్రీయ నృత్యంగానే కనిపించేది. వీరుల ప్రతిమలకు ఎదురుగా నిలబడి, సాంబ్రాణి ధూపంలో మునిగి పోయి, సన్నాయి వాయిద్యాల వీరంగంతో ఉత్తేజం పొంది చేసే ఆ పేరిణి జతుల నృత్యం ప్రేక్షకులకు కూడా వెర్రి ఎక్కించేది. వీరశైవ పేరిణి నృత్య ప్రభావం అంతటిది. అయితే అది ఆనాడు శాస్త్రీయతను కోల్పోయి, గణాచారుల నృత్యంగా మిగిలి పోయింది.

**పునర్నిర్మాణ నేపథ్యం:**

తెలుగు మాట్లాడే ప్రాంతాలలో శతాబ్దాల క్రితం పేరిణి బాగా అభివృద్ధి చెంది, కాకతీయ పాలనలో అత్యున్నత స్థాయికి చేరుకుంది. నందికేశ్వర రాసిన "భరతార్ణవం" అనే ప్రారంభ మధ్యయుగ రచనలో ఈ నృత్యం ప్రస్తావన ఉంది. ఈ రచన ఆధారంగా, డాక్టర్ నటరాజ రామకృష్ణ తన అవార్డు గెలుచుకున్న పుస్తకం "దక్షిణాత్యుల నాట్యకళా చరిత్ర" (1968)లో పేరిణి గురించి మొదట ప్రస్తావించారు. తరువాత, రాళ్లపల్లి అనంత కృష్ణ శర్మ జయప సేనాని సంస్కృతంలో రాసిన "నృత్త రత్నావళి" యొక్క తెలుగు అనువాదంలో భాగంగా పాలంపేటలోని రామప్ప ఆలయ శిల్పాలపై వ్యాఖ్యానం రాయడానికి ఆయన అనేకసార్లు సందర్శించారు. ఆ అనువాదం ప్రచురించబడింది కానీ అతని వ్యాఖ్యానం కాదు. రామకృష్ణ తనను తక్కువ చేసినట్లు భావించాడు. అంతేకాకుండా, నృత్యంపై తరువాతి రచనలు ఏవీ పెరినికి తగిన ప్రాముఖ్యత ఇవ్వలేదని అతను గ్రహించాడు. దానికి గొప్ప సామర్థ్యం ఉందని కూడా అతను నమ్మాడు. ఇవన్నీ అతనిలో ఆ కోల్పోయిన కళను పునరుద్ధరించాలనే సంకల్పాన్ని సృష్టించాయి. రామకృష్ణ తల్లి దమయంతీ దేవి నల్గొండ జిల్లాకు చెందినవారు. తండ్రి పేరు రామమోహనరావు. వీరు ఇండోనేషియా లోని బాలి ద్వీపానికి వలస వెళ్ళారు. రామకృష్ణ అక్కడే 1933 మార్చి 21 న జన్మించాడు. ఆయన చిన్నతనంలోనే తల్లి మరణించింది. వారి కుటుంబం నాగపూరుకు వలస వచ్చేసింది.

నటరాజ రామకృష్ణకు చిన్ననాటి నుంచే నాట్యం పట్ల ఆసక్తి కలిగింది. ఆయన నాట్యం నేర్చుకోవడం తండ్రి ఇష్టపడలేదు. "*మా వంశం కళలను పోషించాలే గానీ కళాకారులుగా వాటిని ఆరాధించకూడదని వారి అభిప్రాయం*" అని తన ఆత్మకథలో రామకృష్ణ రాసుకున్నాడు. తాను రచించిన *దాక్షిణాత్యుల నాట్యకళా చరిత్ర* పుస్తకానికి లభించిన కేంద్ర ప్రభుత్వ పురస్కారాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా అందుకున్నపుడు కూడా ఆయన తండ్రి సంతోషించలేదని కూడా రాసుకున్నాడు. రామకృష్ణ రామప్ప దేవాలయం లోని శిల్పాల వలన ఉత్తేజితుడై పదమూడవ శతాబ్దంలో కాకతీయ సామ్రాజ్య కాలంలో ప్రాచుర్యంలో ఉన్న పేరిణి శివ తాండవ నృత్యాన్ని పునరుద్ధరించాడు.

జాయపసేనాని రాసిన నృత్తరత్నావళి గ్రంథాన్ని ఇందుకుమార్గదర్శినిగా ఎంచుకున్నాడు. ప్రబంధ నాట్య సంప్రదాయానికి సంబంధించిన నవజనార్దనంను కూడా పునరుద్ధరించాడు. ఆయన ఇచ్చిన నాట్య ప్రదర్శనలు శ్రీ వేంకటేశ్వర కల్యాణం, కుమార సంభవము, మేఘ సందేశం. ఉజ్జయినిలో ప్రదర్శింపబడిన కుమార సంభవానికి స్వర్ణకలశం లభించింది. నటరాజ రామకృష్ణ వ్రాసిన నలభై పైచిలుకు పుస్తకాలలో ఆరింటికి భారత ప్రభుత్వ పురస్కారం లభించింది. వాటిలో దాక్షిణాత్యుల నాట్యకళా చరిత్ర, ఆంధ్రుల నాట్యకళా రీతులు ప్రసిద్ధ గ్రంథాలు. ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీకి ఛైర్మన్‌గా ఉండిన నటరాజ రామకృష్ణ యాభై ఏళ్ళ పాటు నాట్యకళను ముందుకు నడిపించాడు.

ఆంధ్రనాట్యానికి ప్రత్యేకమైన సాత్వికాభినయం చేయడంలో పేరుతెచ్చుకున్నాడు. నటరాజ రామకృష్ణ ఆంధ్రనాట్యం, పేరిణి నృత్యాల పురోగతికై, లక్షా ఏభై వేల రూపాయలతో నటరాజ రామకృష్ణ ఆంధ్రనాట్యం సంస్థను నెలకొల్పాడు. తారామతి, ప్రేమావతులు గోల్కొండ నవాబు, కుతుబ్ షాహి ఆస్థాన నర్తకీమణులు. రామకృష్ణ అనేకమంది దేవదాసి నృత్య కళాకారిణులను సంఘటితం చేసి వారి సాంప్రదాయ నృత్యరీతులను అధ్యయనం చేశాడు.

**ముగింపు:**

పేరిణి నృత్యంలో తాళం, లయ, శరీర కదలికలు, వాద్యనాదం, శైవభావన, వీరరసం సమన్వయమై ఉంటాయి. నర్తకుడి ప్రతి అడుగులోనూ శక్తి, ఉత్సాహం, ఆవేశం వ్యక్తమవుతాయి. వరంగల్ ప్రాంతంలోని ఆలయ శిల్పాలు, ముఖ్యంగా రామప్ప దేవాలయ

శిల్పాలలో కనిపించే నాట్యభంగిమలు ఆనాటి నాట్య సంప్రదాయాల వైభవాన్ని తెలియజేస్తాయి. ఈ అంశాలు పేరిణి నృత్యానికి చారిత్రక, కళాత్మక ప్రాధాన్యాన్ని మరింత పెంచుతున్నాయి. కాలక్రమంలో పేరిణి నృత్యం ప్రజల జీవనంలో తన ప్రాచీన ప్రాధాన్యాన్ని కొంతవరకు కోల్పోయినప్పటికీ, నటరాజ రామకృష్ణ వంటి కళావేత్తల కృషితో ఈ కళారూపానికి పునరుజ్జీవనం లభించింది.

ప్రాచీన గ్రంథాలు, ఆలయ శిల్పాలు, నాట్య సంప్రదాయాలను అధ్యయనం చేసి పేరిణిని ఆధునిక వేదికపైకి తీసుకురావడం ద్వారా ఆయన చేసిన కృషి తెలుగు నాట్య చరిత్రలో ప్రత్యేకంగా నిలిచింది. దీంతో పేరిణి నృత్యం కొత్త తరాలకు పరిచయమై, తెలంగాణ సాంస్కృతిక గుర్తింపులో భాగంగా కొనసాగుతోంది. వరంగల్ పేరిణి నృత్యం తెలంగాణ జానపద కళా వారసత్వానికి సజీవ ప్రతీక. ఇది కాకతీయుల వీరత్వాన్ని, శైవభక్తిని, తెలంగాణ ప్రజల సాంస్కృతిక చైతన్యాన్ని ప్రతిబింబిస్తుంది. భవిష్యత్ తరాలకు ఈ కళారూపాన్ని అందించాలంటే కళాకారులకు ప్రోత్సాహం, శిక్షణా కార్యక్రమాలు, పరిశోధనలు, ప్రదర్శనలు, విద్యాసంస్థల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

**ఆధార గ్రంథాలు:**

1. ఆంధ్ర నాట్యం, జానపద కళానృత్యం, 1987 లో ప్రచురితం
2. అర్ధ శతాబ్ది–ఆంధ్రనాట్యం – ఆత్మకథ
3. కమ్మవారి చరిత్ర, కొత్త భావయ్య చౌదరి, 1939, కొత్త ఎడిషను, పావులూరి పబ్లిషర్సు, గుంటూరు, 2006.
4. బౌద్ధము–ఆంధ్రము, హనుమంతరావు, బి.యస్.యల్, 1995, తెలుగు విశ్వవిద్యాలయము, హైదరాబాదు.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# వ్యాస ప్రక్రియ – ఆలోచనా వికాసానికి సాధనం

– శ్రీ పేరి
కవయిత్రి
హైదరాబాద్
చరవాణి : 98404 37189

**ఉపోద్ఘాతం :**

సాహిత్యంలో 'వ్యాసం' అనగా ఒక నిర్దిష్టమైన అంశం గురించి వివరంగా, స్పష్టంగా మరియు క్రమపద్ధతి లో విస్తరించి వ్రాసే ఒక వచన ప్రక్రియ. లక్షణాలను గనుక గమనించినట్లయితే, ఎంచుకున్న అంశానికి సంబంధించి ప్రధాన విషయాలను క్లుప్తంగా, అర్థవంతంగా తెలియజేయటం. అలానే, అంశానికి సంబంధించిన వాదనలు, ఉదాహరణలు విశ్లేషణాత్మకంగా వివరిస్తూ రాయడం. వ్యాసం అనేది మొదటగా ఫ్రెంచ్ భాషలో పుట్టింది. మాంటేన్ అనే వ్యక్తి ఫ్రెంచ్ భాషలో వ్యాసం రాయడం ప్రారంభించాడు . ఆ తర్వాత ఆంగ్లంలో, తెలుగులో వ్యాస రచనలు మొదలయ్యాయని చెప్పాలి.

తెలుగు లో ఈ ప్రక్రియను మొదటగా పరిచయం చేసిన వ్యక్తి స్వామినేని ముద్దు నరసింహ నాయుడు. 1842 వ సంవత్సరం లో 'హితవాది' పత్రికలో 'ప్రమేయం' పేరుతో వ్యాస ప్రక్రియను మొదలుపెట్టారు. ఉపన్యాసం, సంగ్రహం, ప్రమేయం అనే పేర్లు రూపాంతరం చెందుతూ, చివరకు 20వ శతాబ్దంలో 'వ్యాసం' అనే పేరు స్థిరపడింది. ఎక్కువ వ్యాసాలు రాసినట్లుగా కందుకూరి వారు ప్రాచుర్యం పొందితే, మొట్ట మొదటిసారిగా వైజ్ఞానిక వ్యాసాలు రచించినవారుగా ఆచంట వేంకటరాయ సాంఖ్యాయనమ్మ గారిని చెబుతారు. తెలుగు సాహిత్యం లో వ్యాస ప్రక్రియ విషయాన్ని చర్చించినప్పుడు 'Dr. తిరుమల రామచంద్ర' గారి ప్రస్తావన వచ్చి తీరుతుంది. తెలుగు వ్యాస ప్రక్రియ స్వరూప స్వభావాలు, పరిణామక్రమం పై లోతైన విశ్లేషణ అందించారు. అయన సంపాదకత్వంలో రూపుదిద్దుకున్న "తెలుగు వ్యాసం – నూరు సంవత్సరాలు" గ్రంథం దిక్సూచి గా చెప్పవచ్చు.

తిరుమల రామచంద్ర గారి విశ్లేషణ ఆధారంగా –

1. **పద పరిచయం:** రామచంద్ర గారి విశ్లేషణ ప్రకారం, 'వ్యాస' అనే పదం వ్యా + ఆస అనే మూలం నుంచి ఏర్పడిందని, ఒక విషయాన్ని పరిమిత స్థలంలో, పరిమిత సమయంలో సమగ్రంగా వివరించి విశ్లేషించడం అని అర్థం. కన్నడ భాషలో దీనిని ప్రబంధ/నిబంధ అని, హిందీ /సంస్కృతంలో లేఖ అని పిలిచినా తెలుగు భాషకి 'వ్యాసము ' అనే పదమే సరిగ్గా అమరిందని రామచంద్ర గారు అభిప్రాయపడ్డారు.
2. **పత్రికా రంగం మరియు వ్యాస వికాసం:** ఇరవయ్యో శతాబ్దంలో సాహిత్య ప్రక్రియలో 'వ్యాసము' పత్రికా రంగం ద్వారా ఊపందుకుంది. విమర్శనాత్మక, పరిశోధనాత్మక వ్యాసాలు జయంతి, భారతి, కృష్ణ పత్రిక, శారద వంటి పత్రికల ద్వారా పండితులు సాహిత్య అంశాలపై, శాసనాలపై లోతైన పరిశోధనలతో వ్యాసాలు రాశారు. అలానే, స్వాతంత్రోద్యమ కాలంలో ప్రజలను చైతన్యవంతులను చేయడానికి వెలువడిన వ్యాసాలే కాక, శాస్త్ర సాంకేతిక వ్యాసాలు ప్రాచుర్యంలోకి వచ్చాయి.
3. **ఆలోచనా వికాసానికి సాధనంగా:** వ్యాస రచన చేసేటప్పుడు ఒక అంశానికి సంబంధించిన లోతైన వివరాలను అర్థం చేసుకుని వ్యాకరణ దోషాలు, వాక్యనిర్మాణ దోషాలు లేకుండా చూసుకోవాలి. సహజంగా, వ్యావహారిక భాషలో, దైనందిక జీవితంలో ఆంగ్ల, ఊర్దు భాషల ప్రభావం ఉంటుంది. వాటిని మినహాయిస్తే అచ్చు కి బదులు హల్లు వాడటం, సంయుక్తాక్షర దోషాలు ఉండకూడదు.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

**విమర్శనాత్మక, విశ్లేషణాత్మక వ్యాస శైలులు**

**1. విమర్శనాత్మక శైలి:** ఆలోచనా వికాసానికి విమర్శనాత్మక వ్యాస శైలి అత్యంత కీలకమైన సాధనంగా ఉపయోగపడుతుంది. ఎందుకు, ఏవిటి, ఎంతవరకు నిజం అనే ప్రశ్నలే కాకుండా, ప్రతికూల, అనుకూల అంశాలను రెండింటినీ సమానంగా పరిశీలించడం, ఈ శైలి లోని ప్రధానాంశం. అంటే పెద్దలు చెప్పినట్లుగా నాణానికి ఇరువైపులా చూడటం. ఆధారసహిత వాదనలో భాగంగా ఉదాహరణలు, ఋజువులను చూపిస్తూ ఎలాంటి భావోద్వేగాలకు లొంగకుండా నిజాల ఆధారంగా విషయాలను విశ్లేషించడం మరొక అంశంగా పరిగణించబడుతుంది.

సాధారణ వ్యాసాల కంటే కూడా విమర్శనాత్మక వ్యాసాలు, పాఠకులపై, విద్యార్థులపై అత్యంత ప్రభావాన్ని చూపుతాయి. ఈ శైలి ద్వారా మరొక ముఖ్యమైన లాభం నిజజీవితంలో ఎదురయ్యే సమస్యలకు సరైన నిర్ణయాలను తీసుకోగలుగుతారు.

**ఉదాహరణ :** ఈ నాటి అత్యంత కీలక, సంక్లిష్ట సమస్య కృత్రిమ మేథ(AI). కృత్రిమ మేధ అనేది పూర్తి స్థాయిలో ఉపయోగమని చెప్పలేము, మానవ మేధస్సుని ప్రశ్నిస్తుందని చెప్పలేము. సాంకేతికతను అవసరాలకు లోబడి ఉపయోగించుకొనే విధానంలో మనిషి ఆలోచన, మేధస్సు ఆధారపడి ఉంటాయి. పేరులోనే కృత్రిమం వుంది కాబట్టి, సరైన మార్గంలో ఉపయోగించుకుంటే, మానవ శ్రమను, మనిషి మేధస్సు ను ఎప్పటికీ ఢీ కొట్టలేదు. కాబట్టి, అనవసర అపోహలకు తావివ్వకుండా ఎలాంటి సాంకేతికతనైనా అవసరానికి మించి వాడకూడదని అభిప్రాయం.

**2. మేధో వికాసం :** మనిషి యొక్క ఆలోచనాశక్తి, విషయాన్ని గ్రహించే సామర్థ్యం, జ్ఞాపకశక్తి సమస్యలను ఎదురుకుని, పరిష్కారమార్గాలను వెతికే నైపుణ్యం కలిగి ఉండటమే మేధోవికాసం అంటే. ఒక అంశాన్ని భిన్నమైన కోణాల్లో చూడటం, కొత్త కొత్త ప్రయోగాత్మక పరిష్కారాలను ఆలోచించటం, వివిధ రంగాలకు చెందిన పుస్తకాలు, వ్యాసాలు విరివిగా చదవటం వలన మనిషిలో జ్ఞానం, ఆలోచనావిధానం పెంపొందించబడతాయి.

ప్రతీ మనిషి మనస్సులోనూ ఒక అంశంపై నిర్దిష్టమైన అవగాహన లేకపోవడం వల్ల అంతర్యుద్ధానికి లోనవుతాడు. అలాంటి ఆలోచనలకు స్పష్టత కోసం విద్యార్థి దశ నుండే ఆలోచనా పరిధిని పెంచే పుస్తకాలను చదవడం ద్వారా, ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చు.

**తెలుగు సాహిత్య వికాసంలో ప్రముఖుల వ్యాస ప్రస్తావనలు :**

తెలుగు సాహిత్యోన్నతిలో భాగంగా ఎన్నో ప్రక్రియలు రూపాంతరం చెందినప్పటికీ, 'వ్యాసప్రక్రియ' ప్రముఖ స్థానాన్ని సంపాదించుకుంది. అలాంటి వ్యాసప్రక్రియకు జీవంపోసిన వారిలో మొదటగా గురజాడ వారిపేరు వినిపించడం గమనార్హం. తదుపరి సురవరం, గిడుగు,, విశ్వనాథ, వేటూరి, సినారె ల వ్యాసాలు ప్రాచుర్యం పొందాయి.

1. **కన్యాశుల్కము :**కన్యాశుల్కము తెలుగు సాహిత్య చరిత్రలో ఒక మైలురాయి వంటి నాటకం. వ్యావహారిక భాషా విప్లవం మొదలైన రోజులవి, సమాజంలో జరిగే దురాచారాలపై సరైన ఆధారాలతో కూడిన వివరణ ఈ వ్యాసంలో పొందుపరిచారు గురజాడ వారు. ఆనాటి ప్రధాన సమస్య 'కన్యాశుల్కము' కాగా ఆ పరిస్థితులను ఎదిరిస్తూ హాస్యం,వ్యంగ్యం జోడిస్తూ ప్రజల ఆలోచనల్లో మార్పు రావాలని రాసిన నాటక వ్యాసమే ఈ కన్యాశుల్కము.
2. **ఆంధ్రుల సాంఘిక చరిత్ర :**తెలుగు పరిశోధనా రంగంలో, సాహిత్య చరిత్రలో అత్యంత విప్లవాత్మకమైన గ్రంథమే కాకుండా, మొదటి సాహిత్య అకాడమీ అవార్డు పొందిన పుస్తకం కూడా ఇదే. చారిత్రక యుగాల విభజన, ఆనాటి పరిస్థితులు జీవన విధానాలు, ప్రభువుల పాలనలు, ఆహరపుటలవాట్లు ఎలా రూపాంతరం చెందుతూ వచ్చాయో ఆధార సహితంగా వివరించారు. "రాజుల పాలన కంటే సామాన్య ప్రజల జీవన విధానమే అసలైన చరిత్ర!" అని నిరూపించిన పరిశోధనాత్మక వ్యాస సంపుటులు కలిగిన గ్రంథమిది.
3. **సాహిత్య వ్యాసాలు :** విమర్శనా పద్దతులను, ప్రాచీన కావ్యాల లోతుపాతులను, కవుల మనస్తత్వాలను, విశ్వనాథ వారు తమ వ్యాసాలా ద్వారా ఆవిష్కరించారు. మహాకావ్యాలు, నవలలు. మాత్రమే కాకుండా ప్రసిద్ధ వ్యాస సంపుటులను మనకందించారు, వాటిలో భాగంగా కావ్యపరిమళము, ఒకడు నాచన సోమనాథుడు, నన్నయ గారి ప్రసన్నకథాకలితార్థ

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


యుక్తి, అల్లసాని వారి అల్లిక జిగిబిగి, శాకుంతలము యొక్క అభిజ్ఞానత, సాహిత్య సురభి వంటి లోతైన పరిశోధనాత్మక, సంస్కృతిపై, శిల్ప రమణీయత పై రాసిన ప్రసిద్ధ వ్యాసాలు.

**ఆధునిక వ్యాస కర్తలు :**

హేతువాద దృక్పథంతో సామాజిక దురాచారాలను ప్రశ్నిస్తూ వ్రాసిన ప్రముఖ వ్యాసాల సంపుటి తాపీ ధర్మారావు గారు రచించిన పాత పాళీ, కొత్త పాళీ, దేవాలయాల మీద బూతు బొమ్మలేనా?. ఆధునిక తెలుగు సాహిత్య విమర్శకు పునాది వేసిన పాశ్చాత్య భారతీయ విమర్శనాత్మక గ్రంథం కట్టమంచి రామలింగా రెడ్డి గారిచే రచింపబడిన 'కవిత్వతత్త్వ విచారము'. ప్రసిద్ధ వ్యాస సంపుటి విషయానికొస్తే కొడవటి కుటుంబరావు గారు రచించిన చదువు సంస్కారం మార్క్సిస్టు విశ్లేషణ, సమాజం, సినిమా మరియు సాహిత్యంపై స్పష్టమైన వచనల్లో రాసిన వ్యాససంపుటి.

ఆరుద్రగారు రాసిన సమగ్ర ఆంధ్ర సాహిత్యం, వ్యాస పీఠం తెలుగు సాహిత్య చరిత్రను, కవుల వైవిధ్యాన్ని లోతుగా పరిశోధించి రాసిన వ్యాసాలు. N. గోపి గారు రచించిన వ్యాస వేదిక, ఆధునిక కవిత్వం, వేమన సాహిత్యం మరియు వచన కవితా స్వరూపంపై రాసిన విమర్శనా వ్యాసాలు. వర్తమాన వ్యాస సంపుటిల విషయానికొస్తే దళిత సాహిత్యంపై ఎండ్లూరి సుధాకర్, కొలకలూరి ఇనాక్, కత్తి పద్మారావు మొదలైన వారు సామాజిక సమానత్వం, దళిత. జీవితాలు, విప్లవత్మాక భావాలపై రాసిన వ్యాస సంపుటులు ఆధునిక కాలంలో విశేష ప్రాధాన్యాన్ని పొందాయి.

స్త్రీ వాద వ్యాస సంపుటుల విషయానికొస్తే ఓల్గా, వసంత కన్నాభిరాన్, మృణాలిని వంటి రచయిత్రులు రచించిన స్త్రీ వాద సిద్ధాంతాలు, సమాజంలో మహిళల స్థానం మరియు సాహిత్యంలో స్త్రీల ప్రాతినిధ్యంపై రచించిన వ్యాస సంపుటి 'నీలి మేఘాలు'. ఈ వ్యాస సంపుటిలో ప్రస్తుత సమాజంలో స్త్రీ ఎదుర్కొనే సామాజిక, ఆర్థిక అసమానతలు, వరకట్న దురాచారాలు, వంటి వాటిపై ప్రముఖులు రాసిన వ్యాసాలు పొందుపరచబడ్డాయి.

**ముగింపు :**

ఆధునిక తెలుగు సాహిత్య వికాసంలో వ్యాసం కేవలం సమాచారాన్ని అందించే మాధ్యమం మాత్రం కాకుండా సమాజాన్ని చైతన్య పరిచే శక్తివంతమైన సాధనంగా రూపాంతరం చెందింది. కందుకూరి, గురజాడ వంటి వారినుండి వ్యాస ప్రక్రియలు మొదలై సురవరం, విశ్వనాథ వారి లోతైన విమర్శలు, ఎండ్లూరి సుధాకర్, ఇనాక్ వంటి వారి దళిత సాహిత్య విప్లవ వ్యాసాలు, స్త్రీ వాద రచనలు తెలుగు భాషను మరింత సుసంపన్నం చేస్తూనే ఉన్నాయి.

**ఆధారిత గ్రంధాలు :**


1. మిత్రవాక్యం – వాకాటి పాండురంగారావు
2. తెలుగు వ్యాస పరిణామం – తిరుమల రామచంద్ర

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# జానపద సాహిత్యము, సంస్కృతి

– E. శివ శంకర వరప్రసాద్
2nd MA Telugu
Government (A) College
Rajahmundry

**పత్ర సారాంశం:**

ప్రాచీనత్వాన్ని సంతరించుకున్న అన్ని దేశాలకూ, వైవిద్యంతో కూడిన పురాణ గాదా సంపద అమరి ఉంటుంది. బారతదేశంలో వాటి సంఖ్య మరీ యెక్కువ. వేదాల నుంచి, చిట్టచివరి పురాణం దాకా పరిశీలిస్తే ఎన్నో రకాలైన పురాణ గాదలు కాని యీ పురాణగాదల్ని అద్యయనం చెయ్యడానికీ, వీటిని సరిగా అర్థం చేసుకోవడానికీ, ఒక నిర్ణీత మార్గాన్ని పరిశోదకుడు అవలంబించవలసి ఉంటుంది. సాంప్రదాయకమైన ఆలోచనా పద్ధతి మనుష్యుల మద్య విబేదాలనూ, బేద బావాన్నీ నాశనం చేస్తుండగా, ఆదునిక హేతువాద దోరణితో కొంత సహనాన్ని అలవరచుకుని, యీ పురాణ గాదల్ని అర్థం చేసుకునే ప్రయత్నం చేయవలసి ఉంటుంది. జానపద విజ్ఞానం ప్రాదమిక సత్యాలనూ, ఉన్నతాదర్శాలనూ, అద్భుతమైన ఊహలనూ, నిశ్చితాబి ప్రాయాలను సున్నితమైన ఆలోచనలనూ, ఇంకా పుష్కలమైన ఆలంకారిక సంపదనూ కలిగి ఉంటుందని ఎవరైనా అనుకోవచ్చును. నిజానికి జానపదులకు, ఆడంబరయుతమైన శైలీ విదానం గానీ, బాషలో చమత్కారాలు చేయడం గానీ, కొత్త కొత్త మార్పుల్ని ప్రవేశపెట్టడం గానీ, అంతగా నచ్చదు వాళ్ళ ఆశలు చాలా కొద్దిపాటివి వాళ్ళ జీవన విదానం అక్లిష్టమైనదీ, సరళమైనదిన్నీ, వాళ్ళు అనుబవించే సంతోషం కల్తీ లేనిది, వాళ్ళ బందుత్వాలు స్వచ్ఛ మైనవి, వాళ్ళ నమ్మకాలు సహజమైనవీ ,ఆదర్శాలు ఉదాత్తమైనవిన్నీ, ఆదునిక మానవుడికి గ్రామీణుడు సిగ్గరిలాగానూ, కలుపుగోలుతనం లేని వాడిలాగానూ, కొత్త వాళ్ళు చూస్తే బయంతో ముడుచుకు పోయేవాడిలాగానూ కనిపిసాడు

**జానపద విజ్ఞానం నిర్వచనం:** జానపద అంటే జన పదంలో నివసించేవారు (పల్లె ప్రజలు) అని అర్థం. వారు సృష్టించుకున్న కళలు, నమ్మకాలు, ఆచారాలు, సామెతలు మరియు కథల సమాహారమే విజ్ఞానం.

**ప్రముఖ పరిశోధకుల ప్రకారం:**

* ఆర్నాల్డ్ వాన్ గెన్నెప్: "సాంప్రదాయబద్ధమైన సామాజిక ప్రవర్తనే జానపదం" అని పేర్కొన్నాడు
* థామ్సన్: "మౌఖిక రూపంలో ప్రచారంలో ఉండి ఒకరి నుంచి ఒకరికి అందే జ్ఞానమే జానపదం" అన్నారు

**కీలక పదాలు:** జానపదుల సంప్రదాయాలు, ఆచారాలు,జాతరలు, పండుగలు, మౌఖిక సాహిత్యము ,జానపద నృత్య గానాలు.

**వ్యాస పరిచయం:**

ఏదైనా ప్రజలయొక్క నీతి నియమాలు ఆ జాతి జనసామాన్యపు సంస్కృతి, ఆచార వ్యవహారాలు, జీవిత విదానం, ఒకరి నుంచి ఒకరికి నోటిమాట ద్వారా వ్యాపించే సాహిత్యము, సంగీతము, నృత్యము, కళలు, వినోదాల మీద ఆదారపడుతాయి. ఈ విషయాన్ని సమగ్రంగా చూస్తే ఇందులో అనేకం ఉన్నాయి. జానపద కళలు అయత్నంగాను, ప్రగాఢంగాను మనలను ప్రబావితం చేస్తాయి.

భారత గ్రామీణులలో స్వాబావికంగానే ఐహికాలోచనలు, సాంకేతికాలు ఉన్నాయి. పట్టణాల్లో పెరిగినవారికే వీటివిద విశేషాదికారం పరిమితం కాలేదు. గ్రామ ప్రజల వైఖరులు, విశ్వాసాలలో ఈ సాంకేతికాలు అంతర్భాగం. జానపద కళల అధ్యయనంతో ఒక జాతికి గల సంస్కృతీ సంక్లిష్టతను అంచనా వేయగలుగుతాము. మానవతా దశ మనకు ఉత్సాహాన్ని కల్పిస్తుంది. అమాయక ప్రజలు దేశవ్యాప్తంగా ఉన్నారు.

అడవులలోని ఆటవికులు, పర్వత శ్రేణులలోని కొండజాతులు, సముద్ర తిరాల్లోని జాలరులు, నదీ లోయ ప్రాంతవాసులు, పడవ నడిపేవారు, పెద్ద పడవలలోని నావికులు వీరందరికీ ఎవరి సంప్రదాయాలు వారికి ఉన్నాయి.వారు నమ్రత గలవారు, సంతృప్తి గలవారు అనాదినుంచి ఆచారాలతో వారి కుటుంబ బాంధవ్యాలు ఏర్పడినాయి. సర్వశక్తి గల భగవంతుని యందు వారికి అచంచల విశ్వాస ముంది సర్వాంతర్యామిలోని ఈ అచంచల విశ్వాసం చెట్లను, రాళ్ళు రప్ప లను, పశువులను, నదులను, కొండలను, అడవులను, ఒక బావాన్ని, కూడా వారు ప్రేమించడం లో కనబడుతుంది.

వ్యవసాయాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రజలు వేటాడటం, ఆహర సేకరణలోనే నిమగ్నమయ్యారు ఆ తర్వాత బూమిని దున్నటం ప్రారంబించారు. దున్నటానికి వీలుగా భూమిని కమతాలుగా ఏర్పరిచారు. కాలాన్నిబట్టి పంట పండించేందుకు ఎంతో కష్టపడి పనిచేశారు. వ్యవసాయం మీద దృష్టిని పూర్తిగా కేంద్రీకరించారు. విత్తనాలు, పంటలు నూర్చడంలో ఎక్కువ కాలం పట్టేది మధ్య మధ్యలో విరామం లబించేది రైతు జీవితం చాల కఠినమయి నది ఆ విరామ సమయాన్ని మనోల్లాసానికి ఉపయోగించారు. జీవితంలో ఉల్లాసం కోసం పాటలు పాడేవారు, నృత్యం చేసేవారు పంటలు బాగా పండినప్పుడు వారి సంతోషం గానం రూపంలోను, నృత్యం రూపంలోను పరవళ్ళు తొక్కేది సమాజ సమావేశాలు, కుటుంబాలు కలవడం, ఉత్సవా లలో కూడా గానానికీ, సంగీతానికీ అవకాశం కల్పించాయి. ఈ జానపద గేయాలు రైతుల జీవితానికి వన్నె తెస్తూ వారి వైవిద్యాన్ని సంపూర్ణతను ప్రతిబింబిస్తాయి.

అనామక జానపద గేయాలు ప్రజా జీవితాన్ని క్లుప్తంలో పతిబింబిస్తాయి. గ్రామ ప్రజల సంతోషాన్ని, దుఃఖాన్ని ప్రతిబింబిస్తాయి. జానపద సంప్రదాయాలు, విశ్వాసాలు, జానపద కళల్లో స్పష్టమవుతూ ప్రాచీనతలో ఇమిడి మానవ స్వభావ అభివృద్ధిని చిత్రీకరిస్తాయి. ఈ గేయాలు, నృత్యాలు పజల రసజ్ఞానాన్ని ప్రదర్శిస్తాయి.ఇవి సమాజపు సొత్తు కావడం ఇందులోని విశిష్టత ఆ గేయాలను ఎవరు వ్రాశారో తెలియదు ఒకరి నుంచి ఒకరు పాడటం ద్వారానే వాటిని నేర్చుకుంటారు.

**ముఖ్యాంశాలు:**

తెలుగువారి ప్రపంచ జానపద దినోత్సవం వివరాల తెలుగువారి జానపద కళారూపాలు ప్రకారం మన సంస్కృతిలో జానపద సంప్రదాయాలు, ఆచారాలు, జాతరలు మరియు కళలు ప్రత్యేక స్థానం కలిగి ఉన్నాయి.

**మౌఖిక సాహిత్యము (Oral Literature):**

**జానపద గేయాలు:** శ్రామిక పాటలు, పండుగ పాటలు, బతుకమ్మ పాటలు, చందమామ పాటలు.

**జానపద కథలు:** తాతల నాటి నుండి నోటి ద్వారా ప్రచారంలో ఉన్న కథలు, పురాణ గాథలు.

**సామెతలు, పొడుపు కథలు:** సమాజంలో జీవన అనుభవాలను తెలిపే చిన్న వాక్యాలు.

**జానపద సంప్రదాయాలు — ఆచారాలు**

* గ్రామీణ ప్రజల నిత్య జీవితంలో ప్రకృతిని ఆరాధించడం ఒక ప్రధాన ఆచారం
* ఇంటి ముగ్గులు, పండుగల సమయంలో చేసే ప్రత్యేక పూజలు, వంటకాలు.
* వివాహాలు, ఇతర శుభకార్యాలలో పాటిచేసే సాంప్రదాయ పద్ధతులు.

**జాతరలు మరియు పండుగలు :**

**జాతరలు:** గ్రామ దేవతలైన పోచమ్మ, మైసమ్మ, ముత్యాలమ్మ, సమ్మక్క–సారలమ్మ జాతరలు అత్యంత వైభవంగా జరుగుతాయి.

**పండుగలు:** సంక్రాంతి, ఉగాది, బోనాలు, బతుకమ్మ పండుగలు మన జానపద సంస్కృతికి ప్రతీకలు.

**జానపద నృత్యాలు – గానాలు**

**నృత్యాలు:** దింసా నృత్యం, కోలాటం, వీరనాట్యం, బుర్రకథ, చెక్కభజన.

**గానాలు:** జానపద లయలతో సాగే గొల్లసుద్దులు, శారద కథలు, జంగమ కథలు

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


**ముగింపు:**

జానపదుల ఆచారాలే వారి ఉమ్మడి ఆస్తులు. వారి స్వప్నలను సహకారం చేసుకోవడానికి ఈ ఆస్తులు ఉపయోగపడతాయి. ప్రాచీన సంప్రదాయాలను ఆచరణలో పెట్టడానికి కళలను సహకారం చేసుకోవడానికి జానపదులు ఒకే ఒక ఆధారం వారు నమ్ముకున్నటువంటి ఆచార వ్యవహారాలు ఆదరించటం మాత్రమే దీనికి ఉన్నటువంటి మార్గం.ప్రపంచంలో జరిగే ప్రతీ కల కూడాను జానపద ఆచారాలలో ఒకటిగా పేర్కొనవచ్చు. ఆధునిక కాలంలో జానపద కళల తుడిచిపెట్టుకుపోవడం మనకు కనిపిస్తుంది. కేవలం పుస్తకాలలో వీటిని సందర్శించే దుస్థితి కలుగుతుంది. వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటితరమైనటువంటి మన అందరి పైన ఉంది.

**ఉపయుక్త గ్రంథాలు /ఆధార గ్రంథాలు:**


1. బి. రామరాజు–ఆంధ్రప్రదేశ్ జానపద సాహిత్యము, సంస్కృతి–నేషనల్ బుక్ ట్రస్ట్ ఇండియా–2001
2. జన పదాలు– wikipedia
3. AI –ChartGPT

## సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# జాతీయోద్యమ కవిత్వానికి ప్రేరేణనిచ్చిన చారిత్రక అంశాలు

**– శ్రీమతి పీ. తులసి కుమారి**

చరిత్ర అధ్యాపకురాలు

ప్రభుత్వ కళాశాల (స్వయంప్రతిపత్తి)

రాజమహేంద్రవరం

సాహిత్యం అనేది శూన్యంలో నుండి పుట్టుక రాదు. అది సమాజంలో సంభవించే సామాజిక, రాజకీయ, ఆర్థిక మరియు సాంస్కృతిక పరిణామాల సంయుక్త ప్రతిఫలనం. ఒక కాలంలో జీవించిన కవి తన చుట్టూ జరుగుతున్న సంఘటనలకు స్పందించి వాటిని కవిత్వ రూపంలో అక్షరబద్ధం చేస్తాడు. ఆధునిక తెలుగు సాహిత్య చరిత్రలో జాతీయోద్యమ కవిత్వం అత్యంత ఉజ్వలమైన వీరత్వంతో కూడినది.

19వ శతాబ్దపు ద్వితీయార్ధం నుండి 1947 ఆగస్టు 15 భారత స్వాతంత్రం సిద్ధించే వరకు సాగిన సుదీర్ఘ ఉద్యమంలో తెలుగు కవులు కేవలము ప్రేక్షకులు లాగా మిగిలిపోలేదు. వారు తమ కవితా కలమును విప్లవ ముఖద్వారంగా ప్రజా చైతన్య అస్త్రంగా మలిచారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా వలస పాలనలోని దౌర్జన్యాలను ఎండగడుతూ ప్రజలలో దాస్య విముక్తి కాంక్షను రగిలించారు.

అయితే ఈ జాతీయోద్యమ కవిత్వ ఆవిర్భావానికి వికాసానికి వెనుక బలమైన చారిత్రక కారణాలు ఉన్నాయి. ఈ పరిశోధన పత్రం ముఖ్యంగా "జాతీయోద్యమ కవిత్వానికి ప్రేరేపించిన చారిత్రక అంశాలు" ఏమిటి? అవి కవిత్వ వస్తువుగా, శైలిగా ఎలా రూపాంతరం చెందాయి. కవులు సమాజాన్ని ఏ విధంగా చైతన్యపరిచారు అనే కోణాల్లో విమర్శనాత్మక, విశ్లేషణ ను అందిస్తుంది.

## సాహిత్యము, చరిత్ర, జాతీయత

**చరిత్ర:** సమాజం యొక్క బాహ్య సంఘటనను, సంవత్సరములను, యుద్ధాలను నమోదు చేస్తే,

**సాహిత్యము:** ఆ సంఘటనల వెనుక ఉన్న మానవ అనుభూతులను, ఆవేదనను, ఆశలను వివరిస్తుంది.

**జాతీయత:** ఒక జాతి ఆత్మగౌరవానికి, ఔన్నత్యానికి సంబంధించిన స్థితి జాతి సంస్కృతి. సాంప్రదాయాలను, సహజత్వాన్ని ప్రవహింప చేసే జీవనది జాతీయత. గురజాడ వారి దేశభక్తి గీతం జాతీయత వివరణే. ఒకే మనుగడ విశ్వాసం గల మానవ సమూహపు భావజాలమే జాతీయత. ఒక మాటలో చెప్పాలంటే భిన్నత్వంలో ఏకత్వమే జాతీయత.

కారల్ మార్క్స్ వంటి సామాజికవేత్తల సిద్ధాంతాల ప్రకారము సంస్కృతి సాహిత్యం అనేవి సమాజంలోని ఆర్థిక, రాజకీయ పునాదులపై నిర్మించబడే అగ్ర నిర్మాణాలు.

మెకాలే విద్యా విధానం ద్వారా భారతదేశంలో ప్రవేశపెట్టిన ఆంగ్ల విద్య బ్రిటిష్ వారికి గుమస్తాలను తయారు చేయడానికి ఉద్దేశించినదే అయినా అది అనుకోకుండా భారతీయులకు ఒక క్రొత్త చూపును ఇచ్చింది. విద్యాలయాలు, విశ్వవిద్యాలయాలు స్థాపన మరియు పాశ్చాత్య సాహిత్య ప్రభావము మనదేశంలోని ప్రజలను చైతన్యపరిచింది.

### జాతీయోద్యమ కవిత్వాన్ని ప్రేరేపించిన ప్రధాన చారిత్రక అంశాలు.

జాతీయోద్యమ కవిత్వము అకస్మాత్తుగా ఉద్భవించిన ప్రక్రియ కాదు. దశాబ్దాల పాటు రూపుదిద్దుకున్న చారిత్రక ఘట్టాలు దీనికి పునాది వేశాయి.

1857 సిపాయిల తిరుగుబాటును మొదటి భారత స్వాతంత్ర సంగ్రామముగా పిలవబడి బ్రిటిష్ ఈస్ట్ ఇండియా పునాదులను కదిలించింది. ఝాన్సీ లక్ష్మీబాయి, తంతియాతోపే, నానాసాహెబ్ వంటి వీరుల సాయుధ పోరాటము భారతీయులలో సుప్త చేదనంగా ఉన్న

స్వదేశీ భావనను నిద్రలేపింది. కంపెనీ పాలన అంతమై బ్రిటిష్ విక్టోరియా రాణి నేరుగా భారతదేశాన్ని తన గుప్పిట్లోకి తీసుకున్నప్పటికీ ఈ తిరుగుబాటు తర్వాత తరాల కవులకు ఒక గొప్ప చారిత్రక ప్రేరణగా నిలిచింది . తెలుగు కవులు ఝాన్సీ లక్ష్మీబాయి వీరగాథలు, రాజపుత్రుల త్యాగాలను కావ్యాలుగా మలిచి ప్రజల ముందు ఉంచారు.

1885 జాతీయ కాంగ్రెస్ స్థాపించడం రాజకీయ రంగంలో పెద్ద సంచలనం కలిగించింది. 1905లో బెంగాల్ విభజనతో బకించంద్ర చటర్జీ వందేమాతరం జాతీయోద్యమానికి ప్రాణమైంది. ఈ వందేమాతర ఉద్యమం బిపిన్ చంద్రపాల్ నాయకత్వంలో ఆంధ్రదేశంలో ప్రవేశించింది. 1907లో ఆయన ఆంధ్రదేశంలో ప్రతి ఊరు తిరిగి ఉపన్యాసాలు ఇవ్వడంతో ప్రజల్లో జాతీయోద్యమ భావాలు నాటుకున్నాయి. గాడిచర్ల హరిసర్వోత్తమరావు, కొమర్రాజు లక్ష్మణరావు, అయ్య దేవర కాళేశ్వరరావు, ముట్నూరి కృష్ణారావు మొదలగు ప్రముఖ విద్యావంతులు బిపిన్ చంద్రపాల్ గారి ఉపన్యాసాలకు ప్రభావితులై జాతీయ ఉద్యమాన్ని మరింత తీవ్రం చేశారు. ఇలాంటి తరుణంలో చిలకమర్తి లక్ష్మీ నరసింహ గారు జాతీయోద్యమ కవిగా వివిధ రచనలు చేసి తెలుగు సాహిత్య పురోగమనానికి బాట వేశారు.

### జాతీయోద్యమము తెలుగు సాహిత్యము

బిపిన్ చంద్రపాల్ రాజమండ్రిలో ఉపన్యసించారు. ఆ ఉపన్యాసాలకు చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు అనువాదం చేసి చెప్పేవారు. చివరి రోజు చిలకమర్తి వారు కూడా ఉద్రేక భరితులై ఆవేశంగా, ఆసువుగా గుండె లోతుల్లో నుంచి పెల్లుబికి వచ్చిన ఈ పద్యాన్ని సభలో చెప్పారు.

భరతఖండంబు చక్కటి పాడి ఆవు
హిందువులు లేక దూడలై ఏడ్చుచుండ
తెల్లవారును గడుసరి గొల్లవారు
పీతుకుతున్నారు మూతులు బిడియ గట్టి

ఈ పద్యం సభలోని వారిని ఉత్తేజనులు చేసింది.

1905 డిసెంబర్ 15వ తారీఖున నాటి కృష్ణా పత్రికలో “ది క్రై ఆఫ్ మదర్ ఇండియా “ అనే గీతం ప్రచురితమైంది.

హిందువులారా ఎన్నాళ్ళిగతి
మందమతులరై మాటికి జెడేదరా
నందనులగు మీరందరు స్రుక్కగ
యేదుకు నా బ్రతుకితరులకోసమ
అంటూ సాగింది ఈ ప్రబోధ గీతం.

స్వతంత్ర ఉద్యమంలో ఎందరో లాటీలను రుచి చూశారు. బూట్ల కాళ్లతో తన్నిన, తుపాకీ మడమలతో బాదిన, జైల్లోకి తోసిన ఎవ్వరు వెనుకంజు వేయలేదు. పైగా ఉద్యమం మరింతగా వ్యాపించింది. లాలా లజపతి రాయను జైల్లో నిర్బంధించినప్పుడు ఆంధ్ర దేశంలో కూడా నిరసన ఉద్యమం పెల్లుబికింది. అప్పుడు చిలకమర్తి స్పందించి రాసిన పద్యాలలో ఇది మణిపూస.

చరసాలల్ పృథ్వీ చంద్రశాలలె యగున్ చేదోయిగీలించున
య్యరదండల్ విరిదండలయ్యెడున్ హేయంబైన చొడంబలే
పరమాన్నంభగు మోటు కంబలులు దాల్పన్ పట్టు సెల్లాలగున్
స్థిరుడై యే నరుడాత్మ దేశమును భక్తిం గొల్చు నవ్వానికిన్

ఈ పద్యం ఆవేశం తో పాటు అంకిత భావాన్ని పురిగొల్పింది.

జాతీయోద్యమ కవిత్వం లో మంగిపూడి వారి స్థానం మహోన్నతమైనది.

పరతంత్రత సౌఖ్యహరము
పరతంత్రత ప్రాణమాన భంగకరంబున్
పరతంత్రత బహుహేయము
నరకమువలె భారతమాత న్యాయసమేత

అని గర్జించిన కవి మంగిపూడి.

మహాత్మా గాంధీ ఆస్థాన కవిగా పేరుందిన తెలుగు లంక తుమ్మల సీతారామమూర్తి చౌదరి గారు గాంధీజీ ప్రవర్తన స్వరాజ్యయత్నం మొదలైన వాటిని వర్ణిస్తూ మహాత్మా కథ అనే స్వతంత్ర కావ్యం రాశారు.

గాంధీ యుగమునపుట్టితి గాంధీనడుపు
నుద్యమంబుల నలిగితి నోపినంత
గాంధీ నీక్షించితిని గాంధీకవిత వ్రాయ
గంటి నీజన్మమునకు నీ పంట చాలు

అని తమ అపారమైన భక్తిని ప్రకటించారు.

కావ్యాలు శతకాలు గేయాలు దండకాలు హరికథలు కూడా పూజ్యబాపూజీపై వెలువడి ప్రజలను దేశభక్తులుగా ఉద్యమసీలురునిగా ప్రేరేపించాయి.

శ్రీ గాంధీనామం మరువంమరువం
సిద్ధముజైలుకు వెరువాం వెరువాం
కూడి భారతమాత గొలుతాం గొలుతాం
నేడే రాజ్యాన్ని తెస్తాం తెస్తాం

అంటూ దామరాజు పుండరీకాక్షుడు గారు రాసిన గేయం.

కొల్లాయి గట్టితే నేమి ? మా గాంధీ
కోమటై పుట్టితే నేమి ?
వెన్నపూస మనసు కన్నతల్లీ ప్రేమ
పండంటి మోముపై బ్రహ్మ తేజస్సు

అని బసవరాజు అప్పారావు గారి గేయం ఆనాడు సంచలనం కలిగించాయి.

మహాత్మాగాంధీపైనే కాకుండా మిగిలిన నాయకులపై కూడా కవిత్వము వెలువడింది. కొంతమంది స్మృతి కవిత్వం మరి కొంతమంది స్తుతి కవిత్వం.

దేశబంధువనుచు దేశదేశంబున
వేరుగాంచినట్టి భారతీయు
పూజ్యచరిత విన్న పుణ్యంబుగావున
లజపత్రింద్రు వినుడు ప్రజలొకింత

అంటూ చెరుకువాడ వెంకట్రామయ్య, గాదే జగన్నాథ స్వామి గార్లు లఘుకావ్యం రాశారు.

జాతీయోద్యమ కవిత్వంలో మాతృస్తుతి, దేశసంస్తుతి ఒకభాగం. దేశాభిమానాన్ని కలిగించదానికి దేశవైభవమును కీర్తించాలి. జన్మభూమి అన్నభావం నరనరాల్లో ప్రవహించడానికి ఈ కవిత్వం తోడ్పడింది.

నా మాతృదేశమా! నా ప్రాణ ప్రదము
నా నాకలోకమా! నాతపః ఫలము
నా ప్రాణముల కన్న నామేనికన్న
నతిగాఢముగా నిన్ను నాత్మప్రేమించు

అంటూ మంగిపుడివారు. 1911 లోని భారతమాత అనే ఖండిక రాశారు.

దండాలు దండాలు – భారతమాత
అవి అందుకొని దీవించు – భారతమాత

అనే ఈ గేయం ప్రజల నాలుకపై చిందులేసింది.

ఏ దేశమేగినా ఎందుకాలిడినా
ఏ పీఠ మెక్కినా ఎవ్వరేమనిన
పొగడరా నీతల్లి భూమి భారతిని
నిలుపరా నీజాతి నిండు గౌరవము

అంటూ రాయప్రోలు వారు రచించారు.

పచ్చి బాలెంతరాలు మాభారత మాత
మాతలకు మాత సకల సంపత్సమేత

అని జాషువా కవి అన్నారు.

జాతీయ ఉద్యమంలో అస్పృశ్యత నివారణోద్యమంలో భాగంగా

అందారుపుట్టిరి హిందమ్మ తల్లీకి
అందారుఒకటై ఉండాలి సక్కంగా

అంటూ మాలవాంద్రపాట 1909 లోనే రాయడం జరిగింది. మంగిపూడి వెంకట శర్మ గారు 1915లో నిరుద్ద భారతం అనే కావ్యం లో అస్పృశ్యత నివారణను బోధించారు. వెంకట పార్వతీశ కవులు

మమత దప్పినయాతడు మాలగాక
మాటదప్పిన యాతడు మాలగాక
అన్నేమును పున్నేమెణగని యట్టి మాల
మాల యే దేవుమెడ పూలమాల గాక

అని పంచమాబి వందనం చేశారు.

1933లో పురిపండా అప్పలస్వామి

గుడిలోని దైవమా ఆలింపవోయి
గుడిలోని దెయ్యమా పైకి రావోయి
నీ పాద పూజకై వెదకి తెచ్చిన పూలు

నీ పాద సేవకై నింపి తెచ్చిన నీళ్ళు

పనికి రావంటారు మైలపడేనంటారు

అని గర్జించారు

సీతాకోకచిలుకలాగ సీమ గుడ్డ కట్టి తిరుగ సిగ్గులేదా అని బసవరాజు అప్పారావు ఖద్దరు ఉద్యమాన్ని ప్రచారం చేశారు.

బందరు ఆంధ్రజాతీయ కళాశాల ఉపాధ్యయుడైన పింగళి వెంకయ్య 1921లో జాతీయ పతాకమును రూపొందించారు. వీరులకు వెన్నెముకగా, దేశభక్తికి చిహ్నంగా జాతి సమగ్రతకు ప్రతీకగా జెండా రెపరెపలాడింది.

ఎగరవే వినువీధి – ఎగరవే జండా

శాంతి దూతగ నేడు – జాతీయ జెండా

అని సుంకర సత్యనారాయణ వ్రాశారు.

జెండా ఎత్తర – జాతికి ముక్తి రా

నిండుగు శక్తి రా – నిల్పర కీర్తి

ప్రాణం మెండే యభిమాన మెండే మన

ప్రాణములైనన్ బలియొసంగి మన

అని గురజాడ రాఘవ శర్మ మన జాతి ఔన్నత్యానికి దర్పణం అయిన జాతీయ పతాక ప్రాశస్త్యాన్ని తెలియజేశారు.

ఖద్దరు ఉద్యమానికి రాట్నం మూలం రాట్నంపై ఎందరో కవితలు రాశారు.

వడుకు వడుకు కదుర — వడుకవేకదురా

వడికి మాదారిద్ర్యమెడపవే కదురా

మనంబు కాపాడి మన్నించు కదురా

మాబోగాబాగ్యాలు మరలవే కదురా

అని నెల్లూరు వెంకట రామానాయుదు రాట్నంపై ఎక్కువ గేయాలు రాశారు.

స్వాతంత్ర్య సమరంలో దూకి ఎందరెందరో జైలుకు వెళ్లి పడరాని పాట్లు పడ్డారు. వికలాంగులయ్యారు. చితికిన జీవితాలతో కృంగిపోయారు. అయినా జైలుకు వెరవలేదు. జైలుకు వెళ్లడం మహాధ్భగ్యంగా భావించి మాతృభూమి సేవలో పునీతులయ్యారు.

జన్మమదేల జైలుకుపోని జన్మమదేల

ధర్మముతోడను – జన్మభూమికి మన

నిర్మల త్యాగము – నొసగని వాని జన్మమదేలా

అంటూ జైలు కవితలు రాశారు.

క్రిప్స్ రాయబారం విఫలమైన తర్వాత శాసనోల్లంఘన ఉద్యమం మొదలైంది. 1942 ఆగస్టులో క్విట్ ఇండియా మాదేశం నుంచి తొలగిపోండి అనే నినాదం దేశమంతటా మార్మోగింది. క్విట్ ఇండియా ఉద్యమానికి స్పందించి మన కవులు గలమెత్తి స్వాతంత్ర్య శంఖం పూరించారు.

పరదేశులు తొలగండి

ఈ భారతదేశం మా దేశం

వినండి వినండి విశ్వ ప్రజలు

తెలుగులో జాతీయోద్యమ కవిత్వం అనగానే గరిమెళ్ళ సత్యనారాయణ గారిని ప్రత్యేకంగా స్మరించాల్సి ఉంది.

మాకొద్దీ తెల్లదొరతనము దేవ
మాకొద్దీ తెల్లదొరతనము
మా ప్రాణాలపై పొంచి మానాలు హరించే ,, 'మాకొద్దీ'
12 దేశాలు పండుచున్నా గాని
పట్టెడన్నమో లోపమండి
ఉప్పుముట్టుకుంటే దోషమండి
నోట మట్టి కొట్టి పోతాడండి. ,, 'మాకొద్దీ'

అంటూ సాగే సుమారు 120 పంక్తులు గేయంలో తెల్లదొరల అకృత్యాలు భారతీయుల కడగండ్లు విశదంగా కళ్ళకు కట్టినట్లు ఉంటాయి

జాతీయ ఉద్యమ కవిత్వం సహజోద్రేకం నుంచి భక్త్యావేశం నుంచి వెలువడి ప్రజాశక్తిని ప్రజ్వలింపచేసి జాతిని సమైక్యపరిచింది హృదయాలను రసార్ద్రం చేసింది. ధారాశుద్ధిగల వాగ్విభుతి వెల్లివిరిసిన కవిత్వమిది. జాతీయోద్యమ కవులందరూ నవ్య సాహిత్య వైతాళికలే, చివరగా గురజాడ దేశభక్తిని స్మరించుకుందాం.

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్న
వట్టి మాటలు కట్టిపెట్టోయ్
గట్టిమేల్ తలపెట్టవోయి

ఆకులందున అణగిమణగి – కవిత కోయిల పలకవలెనోయి
పలుకులనువిని దేశమందభి – మానములు మొలకెత్తవలనోయి.

**ఉపయుక్త గ్రంథసూచి:**

1. తెలుగులో కవిత్యోద్యమాలు – తెలుగు అకాడమి (2012)
2. ఆదునిక కాద్ర కవిత్వము – సంప్రదాయములు ప్రయోగములు (1989) డా. సి. నారాయణ రెడ్డి.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# వైద్యం వెంకటేశ్వరాచార్యుల వారి గేయ రచనలు – సామాజిక ప్రయోజనం

పర్యవేక్షకులు: **రాచపూడి జయసుశీల**
తెలుగు అధ్యాపకురాలు
కె.వి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల క్లస్టర్ విశ్వవిద్యాలయం, కర్నూలు
9959587946
rachapudijaya1973@gmail.com

**ఆచార్య ఎన్. నరసింహులు**
ఎమ్.ఏ. ఎం. ఫిల్, పిహెచ్.డి.,
తెలుగు అధ్యయన శాఖాధ్యక్షులు, రాయలసీమ విశ్వవిద్యాలయం, కర్నూలు,

సమాజము నందు అనాది కాలం నుండి పండిత పామర జనులకు సైతం ఆహ్లాదాన్ని కలిగించే ప్రక్రియలలో గేయం కూడా ఒకటి. మానవ జీవితం అనేక ఉద్వేగాల సమ్మేళనం, మనసుకు ఆనందము కలిగినా ఆవేదన కలిగినా తనలోని భావాలను పాట రూపంలో చెప్పడం జరుగుతుంది. అలాంటి గేయ సాహిత్యం గూర్చి పరిశీలిద్దాం.

వైద్యం గారు గేయరచనలు గల పుస్తకాలు పన్నెండింటిని ప్రచురించినారు. వాటిలో స్వీయ రచనలు కాగా, పూర్వ కవులవి పరిష్కరించి ప్రచురించిన రచనలు

వాటి పేర్లు ఈ క్రమంలో

1. స్వీయ గేయరచనలు (కాలానుక్రమంగ)
    1. కురుమూర్తివాస శతకం
    2. హరిగోవింద స్తోత్రం
    3. కేశవ నామ గీయ తారావళి
    4. కంబగిరి లక్ష్మీనృసింహ (గేయ) శతకం
    5. భజయతి రాజ స్తోత్రం
    6. బీచుపల్లి హనుమత్ప్రభు (గేయ స్తోత్రం
    7. తెలుగు పూలతోట
    8. కవితా వైజయంతిలోని గేయాలు

1. స్వీయ గేయరచనల పరిశీలన పూర్వోక (0.1)

8 రచనలు వరుసగా పరిశీలితం.

### 1. కురుమూర్తి వాస శతకం:

ఇది గేయ శతకం. ఈ శతక రచనా కాలం 1989 కాగా వైద్యం వారి శతక ద్వాదశి అనే (12 శతకాల) సంపుటంలో 2011లో ప్రచురితం. శ్రీ కురుమూర్తి శ్రీనివాస స్వామివారు వైద్యంవారికి ఇలువేలుపు. ఆ కారణంగ భజనకు అనుకూలంగ పాడుకొను వారి కోసం ఈ శతకం విరచితం.

పాహిమాం కురుమూర్తి–వాస పాహి ప్రభో!

పాహి భక్తావనోత్సాహి పాహి ప్రభో !! పాహిమాం!

ఇది శతకంలోని పల్లవి. ఈ గేయ శతకం ఏకతాళం నాద నామ క్రియా రాగం, ఆటతాళం; రేగుప్తి రాగంలో కూడ జంపె తాళానికి ఒదుగు తుంది ఈ గేయశతకం..

పరమాత్మ! కురుమూర్తి– వాస! పాహి ప్రభో!! పాహిమాం!

తిరునగరి వంశీయులైన తెంగలై శ్రీ వైష్ణవులు కురుమూర్తి స్వామి వారి అర్చకులు.

108. మంగళము నిత్య శుభ మంగళము సత్కృపా పాంగ శ్రీ కురుమూర్తి – వాస! పాహి ప్రభో!

తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ జిల్లా, అమ్మాపూర్ (కురుమూర్తి) గ్రామంలో ప్రసిద్ధ కురుమూర్తి వెంకటేశ్వరస్వామి దేవాలయం ఉంది. ఈ క్షేత్రాన్ని "పేదల తిరుపతి" లేదా "తెలంగాణ తిరుపతి" అని కూడా పిలుస్తారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి (కురుమూర్తి స్వామి) స్వయంభువుగా వెలిశారు.

### 2. హరిగోవింద స్తోత్రం

శంకరాచార్యులవారు భజగోవింద స్తోత్రాన్ని సంస్కృతంలో రచించినారు. ఆ స్తోత్రాన్ని అదే ఛందస్సులో వైద్యం వారు స్వేచ్ఛానువాదం చేసినారు.

హరిగోవిందా ! హరి గోవిందా!

1. హరిగోవిందా ! హరిగోవిందా! హరిగోవిందా ! అనరా మందా! మరణాసన్నంబౌ తరినిన్, వ్యా
   కరణ మ్మించుకయున్ కావదురా !!హరిగోవిందా !
2. మూఢా! వదలము ధనదాహమ్మును వీడుము కోరికలను చిత్తమ్మున
   పొందెదు కర్మ ఫలితమున ధనమును చెందుము దానసె, మోదము మనమున !!హరిగోవిందా!

విస్తర భీతిచే నాలుగు పదాలు మాత్రమే ఉదాహృతం అర్థం సులభ గ్రాహ్యం, ఈ గేయం ధనదాహములు, కోరికలను విడనాడాలని మరియు జవసత్త్వాలు తగ్గినప్పుడు బంధు జన ప్రేమలు కూడా కనుమరుగయ్యే కాలం దాపురించెను అని నేటి సమాజ ధోరణిని తెలుపుతుంది.

### 3. కేశవ నామ గేయ తారావళి

ఈ రచన ప్రప్రథమంగా 1997 జనవరిలో తిరుమల తిరుపతి దేవస్థానం వారు ప్రచురించిన సప్తగిరి మాసపత్రికలో ప్రచురితం. ఆ తర్వాత కవితా వైజయంతిలో ప్రచురితం.

గేయ తారావళిలో –

ఏలుకో గదవె! మ–మ్మేలుకో గదవె జగ

మేలు మా సామి అలమేలు మంగాధిపా!

అనే పల్లవి ఉంది. ప్రతి కేశవ నామ సంకీర్తన పదానికీ పై రెండు వాక్యాలు పల్లవిగ ఉన్నాయి. స్తోత్రంలోని ప్రథమ మూడు నామాలు ఇలా ఉన్నాయి–

కేశవా! హే గుడా కేశ సన్నిత నా కేశవంద్యా! త్రిలో–కేశ! మమ్మేలుకో! ॥ఏలుకోగదవె॥

నారాయణా! వేద– పారాయణా! లస నారాయణాచల వి–హార! మమ్మేలుకో :ఏలుకోగదవె:

మాధవా! సత్యభా– మా ధవా! పాలితో ది

మాధవా! సంస్తుత్య– వేద! మమ్మేలుకో ॥ఏలుకోగదవె||

సంకీర్తన పాదాలు నాలుగు గణాలుగ విభజితం. రెండు గణాల తర్వాత యతిగానీ, ప్రాసయతి గానీ ఉంది. ప్రతి రెండు పాదాలకు ప్రాసనియమం పాటించబడింది.

### 4. కంబగిరి లక్ష్మీనృసింహ (గేయ) శతకం:–

నాటి కర్నూలు జిల్లా కోయిలకుంట్ల తాలూకా శుద్ధమాల్ల (సుద్దమల్ల) గ్రామానికి చెందిన డా. యం.పి.యం. రెడ్డి గారు తమ స్వగ్రామం శుద్ధమల్ల గ్రామంలో వెలసిన కంబగిరి లక్ష్మీనరసింహ వారిని గురించి గానం చేయడానికి అనువైన ఒక శతకం రచించమని వైద్యం వారిని అడిగినారు. తత్ఫలితంగా వైద్యంవారు కంబగిరి లక్ష్మీనృసింహస్వామి వారిని సందర్శించి స్వామివారి చరిత్రను సమకూర్చుకున్నారు. ఆ తర్వాత కంబగిరి లక్ష్మీనృసింహశతకం, దానికి అనుబంధంగా వచనములో సంబంధింత స్థలపురాణం రచించినారు.

ఇక నృసింహ గేయశతకంలోని కొన్ని ఉదాహరణలు

శ్రీ రమారమణీ మణీకుచ సీమలిప్త సుగంధ వర గార వక్షస్థల విరాజిత! కంబగిరి లక్ష్మీనరసింహా!

ఈ వివరాలను వైద్యంవారు కంబగిరి లక్ష్మీ నృసింహ శతకానికి రచించిన సమాచారం నుండి గ్రహించడమైనది.

శుద్ధమళ్ళ గ్రామంలో ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాద్యమికి ఉత్సవాలు నిర్వహిస్తారు గ్రామస్తులు.

108. మంగళము జయ మంగళము శుభమంగళము కృప మీఱ మము వే గంగ బ్రోవగ రాగదే శ్రీ కంబగిరి లక్ష్మీనృసింహా!

సంప్రదాయబద్ధంగా కుసుమాలిక బంధచిత్రం శ్రీ లక్ష్మీనృసింహస్వామి వారికి సమర్పితం.

### 5. ఆంధ్రీకృత భజయతి రాజస్తోత్రం

భారతీయ ధార్మికులలో ఆదిశంకరుల వారిది ప్రముఖస్థానమైతే రామానుజుల వారిది విశిష్ట స్థానం. వీరు రచించిన / సంబంధించిన రెండు స్తోత్రాలు బాగా ప్రచారం పొందినవి. అవి మానవ ఆధ్యాత్మిక జీవితానికి అవసరమైన మౌళిక నైతిక ప్రబోధాత్మకాలు. వాటి కాలానుక్రమంగా మొదటిది భజగోవింద స్తోత్రం కాక రెండవది భజయతిరాజ స్తోత్రం.

భజయతిరాజస్తోత్రం గానయోగ్యమైన మాత్రాఛందస్సులో రచితం. ఈ ఛందస్సు చతురస్ర గతిలో సాగుతుంది, ఏకతళానికి ఒదుగుతుంది, పల్లవి రెండు పాదాలు కలిగి ఉంటుంది.

వాటిలో కొన్ని వైద్యం వేంకటాచార్యులవారు తెనిగించినారు.

### 6. బీచుపల్లి హనుమత్ప్రభు గేయ స్తోత్రం

గద్వాల జిల్లా కృష్ణా తీరాన గల బీచుపల్లి సుప్రసిద్ధ హనుమత్ క్షేత్రం. ఆ క్షేత్రానికి ఇటు కర్నూలు జిల్లా నుండి అటు పాలమూరు జిల్లా నుండి అనేక భక్త బృందాలు నిరంతరం స్వామి వారి సందర్శనానికి విచ్చేస్తుంటారు.

వైద్యం వారు బీచుపల్లి హనుమత్ప్రభు సుప్రభాతం, ప్రపత్తి, స్తోత్ర మంగళాశాసం అనే నాలుగు శీర్షికలలో బీచుపల్లి హనుమత్ప్రభమను స్తుతించినారు.

శ్రీ వేంకటేశ సుప్రభాతాది స్తోత్రాదులవలె బీచుపల్లి హనుమత్ స్తోత్రం నాలుగు శీర్షికలుగ విభజితం, శీర్షికకు 18 పదములు రచితం. ఈ స్తోత్రంలోని కొన్ని చరణాలు గ్రహించి వైద్యం వారు నక్షత్ర మాలికగా కూడ ప్రచురించినారు.

**సుప్రభాతాది స్తోత్రాల చరణాలు ఇక్కడ కొన్ని ఉదాహృతం –**

–సుప్రభాతం –ఏలుకో గదవే! మమ్మేలుకో గదె! కృపా వాల! శ్రీ మద్బీచు–పల్లి హనుమత్ప్రభో! : మేలుకో:

1. భూరి కృష్ణా నదీ తీర మందిర!దయా

వారిధే లెమ్ము! తెల–వారె హనుమత్ప్రభో! : మేలుకో:

రాగ తాళయుక్తంగా, భక్తిభావసుందరంగా సాగిన ఈ రచన పండితలోక భక్తలోక ఆదరణీయం.

## 7. తెలుగు పూల తోట

ఈ కైత పేరు అచ్చుతెలుగు మాటలలో ఉంది. కైతల పూలతోటలోని పల్లవి ఇలా ఉంది–

తెలుగు కైతల తోటలో – అందాలు గల వాసనల పూలను

కలము హలమును దాలిచీ – మన తెలుగు – కవులు పండించినారూ.

శీర్షిక పేరు కైతలపూలతోట కనుక కవులు కలం అనే హలాన్ని దాల్చి పూలను అందించినారనటం సందర్భోచిత ప్రయోగం.

నన్నయ నన్నెచోడుడు, పాల్కురికి, తిక్కన మొదలైన పూర్వకవులు, తిరుపతి వెంకట కవులు కందుకూరి, గురజాడ, రాయప్రోలు, విశ్వనాథ, జాషువా, కరుణశ్రీ మొదలైన 27గురు కవులను ఈ శీర్షికలో స్మరించినారు వైద్యంగారు.

ఆయా కవులు తమగ్రంథాలలో పేర్కొన్నపూల పేరును వైద్యంగారు వారివారి స్తుతిని చేసేటప్పుడు ప్రస్తావించటం సందర్భోచితంగా ఉంది. మచ్చునకు కొన్ని పదాలు

1. నన్నయ్య పండించెనూ – తొలినాళ్ల నందివర్ధన సుమాలూ అన్నయ్యగా రతందూ– తెలుగు కవులందరకు దర్శకుందూ
2. ఎన్నికౌ దేశి కవితా రుచులతో– మున్ను పూయించినాడూ

నన్నెచోడ కవీంద్రుడూ నాజూకు సన్నజాజులను నాడూ. ||తెలుగు||

ఇలా పూర్వ కవులనే గాక

23. గురజాడగారు పండించే– ముచ్చటౌ గోవర్ధనాలు చాలా

పరిమళాల్ పరిపూర్ణమై – సుకవితా –వరకన్య రంజిల్లగా ||తెలుగు||

26. భేషంచు బుధులు హర్షించన్ సహృదయుల– వీనులకు విందులశీదించన్ జాషువా కవిత పండించెన్ మెత్తని శి–రీషాలు వాసనల్మించెన్ ౹౹ తెలుగు౹౹

## 8. కవిత వైజయంతిలో గేయాలు

కవిత వైజయంతి గ్రంథంలో 1. స్వీయరచిత చాటు పద్యాలు 2. స్వీయరచిత గేయాలు 3. స్వీయరచిత వచనాలు అనే మూడు శీర్షికలలో కవితా రచనలు ఉన్నాయి. వాటిలో గేయ రచనలు గురించి

కవిత వైజయంతిలో సుకృతి, రఘుపతి, సంక్రాంతి లక్ష్మీ స్వాగతం, మనసా, మానవుడు, ఉజ్వల సూక్తులు, నీతిశాస్త్రోక్తులు, అక్షరాస్యత పాట, కవితలు (బాలసాహితి) తెల్లబోయింది, సంక్రాంతి శుభాకాంక్షలు.. మొదలైన కవితలు ఉన్నాయి వాటిలో ఉ జ్వల సూక్తులు

వైద్యంగారు 1985 ప్రాంతంలో చెప్పిన కొన్ని సూక్తులు తేది 23 ఆదివారం, ఫిబ్రవరి 1986, ఉజ్వల దినపత్రిక అనుబంధం 4వ పేజీలో ప్రచురితం, అవి కవితావైజయంతిలో తదనంతర కాలాన ప్రచురితం.

1. శ్రమకు తగిన ఫలితమెపుడు శ్రామికులకు రాదొయపుడు విజృంభించి ప్రజాబలం విప్లవాన్ని తెస్తుంది.
2. మానవుడుగ పుట్టినావు మాన్యుడిగా బ్రతుకు మోయి మానమ సేవను జేయుము మాధవుడే నిన్ను కాయునుప్రేమించుటయే కాదొక గొప్ప ప్రేమించబడుటయే కడుగొప్ప నిన్నెవ్వరు ప్రేమించకపోతే నిక్కమ్ముగ అది నీ తప్పే.
3. ప్రజల ఓటులెట్లో పొంది పదవి చిక్కగానె సరియ ప్రజలకిచ్చినట్టి నాటి మాట పైన నిలువదగును.
6. అధికారపు ముసుగులోన అవినీతే దాగియున్న జగతిని యే చోటనైన ప్రగతి యనెడి మాట సున్న
7. మూఢులతో పొగడ్తలను పొంగి అందుకొనుట కన్న ధీమంతుల చేత తిట్లు తినుట కడుంగడు మిన్న
8. చదువు నేర్చుటతోపాటు సంస్కారం కూర్చుకో చదువు నేర్చునోడి కన్న సంస్కారియె కదా మిన్న

నీతి శాస్త్రంలోని శ్లోకాలకు 1978 ప్రాంతంలో తెలుగు అనువాదాలను కొందరు సాహితీ మిత్రులు కోరగా వైద్యం వారు రచించినారు. వాటినన్నిటినీ విస్తర భీతిచే తెలుపుటకు సాధ్యం కాదు. మచ్చునకొకటి –తల్లి రీతి పర దారాల దలచుచు పెల్ల రీతి పర ధనముల జూచుచు ఎల్లర తన వలె నిలగను నాతడె తల్లజుడౌ సత్ప్రహ్మ విదుండగుnమాతృవత్ పర దార అనే సంస్కృత నీతి శ్లోకానికి పై అనువాదం సులభ సుందరంగా సాగింది. ఇలా వైద్యం వారి గేయ రచనలు కవితలోనూ, నీతి బోధన లోను ఉత్తమంగా ఉన్నవనటం సత్యం.

**9. పూర్వకవులవి పరిష్కరించి ప్రచురించిన రచనలు**

వైద్యం వారు పూర్వకవులవి పరిష్కరించి ప్రచురించిన గేయ రచనలు (5) ఐదు. వీటిలో(4) నాలుగు తెలుగు రచనలు (1) ఒకటి సంస్కృత రచన. వాటి పేర్లు –

1. కురుమూర్తి క్షేత్ర చరిత్రలో గేయ, పద, సంకీర్తనల సమాచారం.
2. దత్తప్రభు గేయ శతకం
3. దత్తావధూత (గేయ) శతకం,
4. ఆంధ్రాష్ట పదులు,
5. సంస్కృతాష్టపదులు.

పైన పేర్కొన్న (5) ఐదు రచనలలో (4) నాలుగు తెలుగు రచనలు, ఒకటి సంస్కృత రచన. ఇక ఈ ఐదు రచనలు వరుసగా **పరిశీలితం.**

1.2.1. పూర్వకవులవి పరిష్కరించి ప్రచురించిన తెలుగు రచనలు :–

1.2.1.1 కురుమూర్తి క్షేత్ర చరిత్రలో గేయ, పద సంకీర్తనల సమాచారం. కురుమూర్తి క్షేత్ర గేయ పద సాహిత్యం గేయ పద **సాహిత్యం రెండు విధాలు అవి :**

1. జానపద గేయ సాహిత్యం 2. సాహితీవేత్తలు రచించిన గేయాది సంకీర్తనల సాహిత్యం,

**1. జానపద గేయ సాహిత్యం:**

జానపద సాహిత్యానికి జనపదాలు ఆటపట్టు. పల్లెలలో జానపద సాహిత్యం పరవళ్ళు తొక్కుతూ ఉంటుంది. కురుమూర్తి క్షేత్రంలో వెలసిన శ్రీ స్వామివారికి సంబంధించిన జానపద సాహిత్యం విశేషంగా ఉంది. అదంతా పరిశీలించి వివరాలతో ప్రచురిస్తే ఒక బృహద్గ్రంథం అవుతుంది. కురుమూర్తి క్షేత్రానికి సంబంధించిన జానపద గేయాలను పాలమూరు జిల్లావారుకురుమన్న పదాలు అని వ్యవహరిస్తారు. వైద్యం వారు రచించిన శ్రీ కురుమూర్తి క్షేత్ర చరిత్రములో ఒక జానపద గేయం ఉదాహరించినారు.

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


ఆ గేయం అయ్యో యే మన లేదే కురుమన్న సామి నిన్నే మన లేదయ్యా!

దాగెట్ల బియ్యము దండొక్క పొద్దులు వచ్చిరే కుర్మన్న తిర్నాలకు ॥అయ్యో॥

కురుమూర్తి క్షేత్ర చరిత్ర, ప్రచురణ 1987 తి.తి.దే. తిరుపతి వారి ఆర్థిక సహాయంతో ప్రచురితం.

తూర్పు మందంత తుమ్మ పూవులు వోలె
వచ్చిరే కుర్మన్న తిర్నాలకు ॥అయ్యో॥
పడమటి మండంత పత్తి పూవుల వోలె
వచ్చిరే కుర్మన్న తిర్నాలకు ॥అయ్యో॥
మల్లెపూలు తెచ్చినారే కుర్మయ్య
మంచిగా పూజించినారయ్య ॥అయ్యో॥

ఆకాశవాణి (హైదరాబాదు) కేంద్రం వారు (1983కు పూర్వం) జానపద గేయాల ప్రసారాన అప్పుడప్పుడు పై జానపద గేయం కూడా ప్రసారం చేసినారు.

ఈ గేయాలను పురుషులు "కోలాటం" వేస్తూ, స్త్రీలు "బొడ్డెమ్మ" వేస్తూ, కూలివారు "వరిచేలు కోస్తూ" పాడుకునే వారు. కురుమూర్తి స్వామివారి ఉత్సవ సమయాన కురుమన్న జానపద గేయాలన్నీ వివిధ ప్రాంతాల జానపదులు గుంపులుగా కూడి పరవళ్ళు తొక్కుతూ పాడుకుంటారు.

**గేయాది సంకీర్తనా సాహిత్యం:**

ప్రాచీనులు మొదలుకొని అర్వాచీనుల వరకు గల వారెందరో శ్రీ కురు మూర్తి శ్రీనివాస స్తుతిపరమైన సంకీర్తన లెన్నో రచించినారు. అట్టి సంకీర్తనలు అన్నీ నేడు (1983) లభించడం లేదు.

వృద్ధుల యొక్క రసజ్ఞులైన భజన పరుల యొక్క నాలుకలలో కొన్ని నిలిచిపోయినవి.

రాజా సీతారామభూపాలు గారు 1882లో ముద్రించిన జల క్రీడలు – కీర్తనలు అనే పుస్తకంలో కొన్ని కీర్తనలు ముద్రితం.

రాణీ భాగ్య లక్ష్మమ్మ గారు 1958లో ముద్రింపించిన శ్రీ కురుమూర్తి స్వామి భజన కీర్తనలు అనే పుస్తకంలో కొన్ని కురుమూర్తి స్వామి భజన కీర్తనలు ముద్రితం.

తిరునగరి రామ లక్ష్మయ్య గారు సేకరించగా, వి. రామకృష్ణయ్య గారులి దాతల ధన సహాయంతో 1959లో ముద్రింపించిన శ్రీ కురుమూర్తి స్వామి భజన కీర్తనలు అనే పుస్తకంలో కొన్ని కీర్తనలు ముద్రితం,

వైద్యం గారు సేకరించిన శ్రీ కురుమూర్తి స్వామి వారి కీర్తనలు 193. కురుమూర్తి క్షేత్ర చరిత్ర సంకీర్తన వాఙ్మయాన్ని నామమాత్రంగానైనా పేర్కొన్నారు. వర్తమాన పరిశోధకులకు ఇది మార్గదర్శి.

**దత్తప్రభు శతకం**

ఇది గేయ శతకం, దీని కర్త క్రిష్టిపాటి వేంకట సుబ్బకవి. ఈ గేయ శతకం తాళపత్రాలలో ఉండగా వైద్యం వారు సేకరించి 1988లో పుస్తక రూపంగా విశేష విషయ పీఠికా సహితంగ, పరిష్కృతం శతకాన్ని తయారు చేసినారు. ఈ కవి గారు ఆళ్లగడ్డ మండలం లింగం దిన్నె గ్రామంలో వెలసిన శ్రీ గురు దేవ దత్త ధరణి సీతారామ స్వామి వారికి భక్తులు.

వేంకట సుబ్బకవి గారి కాలం క్రీ. శ. 1844 ప్రాంతంలో జీవించి ఉన్నాడు. కవి గారు క్రీ.శ. 1754–1845 కాలం అయి ఉంటుందని పండిత పరిశోధకులు తెలిపినారు. వేంకట సుబ్బ కవి గారి విద్యా గురువు శివ రామాఖ్యులు.

**ఈ కవిగారి రచనలు:**

కేదారేశ్వర మహాత్మ్యం, దత్తాత్రేయ శతకం( ప్రస్తుత దత్త ప్రభు శతకం), హనుమచ్ఛతకం, నాడీ నక్షత్రమాల చాటువులు. పాడుకొనేందుకు రమ్యంగా ఉంటుందని కొందరు కవులు గేయాలలో రచించినారు. వాటిని శతక కవుల చరిత్రకారులు వంగూరు సుబ్బారావు గారు పద శతకములుటఅని పేర్కొన్నారు.

దత్తప్రభు శతక రచనకు ప్రేరకుడు అభినవ దత్తాత్రేయులుగా కీర్తింపబడిన సీతారామ యోగీంద్ర స్వామి. ఈ స్వామి వారు సంగీత ప్రియుడు, హృద్య స్మరల తాళ యుక్త నటనాసక్తుడు. 4 కనుకనే వేంకట సుబ్బకవి దత్తప్రభు శతకాన్ని గేయం (శతకం)గా రచించినాడు. దత్త ప్రభు శతకంలో కేవలం సంస్కృత భూయిష్ట మైన గేయ పద్యాలు 49, కేవలం అచ్చు తెలుగు గేయ పద్యాలు 11, సంస్కృతాంధ్ర పదభూయిష్ట పద్యాలు ఉన్నాయి. దత్తప్రభు శతకమందలి గేయ పద్యాలు, ద్విరదగతి రగడ లక్షణానికి ఇవి సరిపోతాయి.

ఈ శతకంలోని గేయానికి పాదాలు రెండు పాదాలకు ప్రాస ఉంటుంది. పాదాలలో యతి నియమం ఉంటుంది. వైద్యం గారు తనకు లభించిన తాళ పత్ర ప్రతి ననుసరించి యథాతథంగ నకలు వ్రాసి, ఆ సకలనూ తాళపత్ర ప్రతిని పునః పరిశీలించి సంస్కరించుకుంటూ శుద్ధ ప్రతిని తయారు చేసినట్లు తెలిపినారు.

ఈ శతకానికి డా.సి. నారాయణ రెడ్డి గారు అభిప్రాయం వైద్యం వెంకటేశ్వరాచార్యుల కృషి ప్రశంసనీయం. ఈ శతకం గేయ ఛందస్సులో వెలువడడం విశేషం. ఐదు మాత్రల గణాలతో సాగిపోయే ఖండ గతిలో డిండిమ రీతిలో పరవళ్ళు తీసిన ఈ శతకం అత్యంత ప్రౌఢ శైలిలో రూపొందింది. ఈ శతకాన్ని సంస్కరించి ప్రకటించిన శ్రీ వైద్యం వెంకటేశ్వరాచార్యులకు నా అభినందనలు..

**శ్రీ దత్తావధూత శతకం:**

ఇది గేయ శతకం, దీని కర్త రంగయామాత్యుని రామకృష్ణ కవి. ఇతడు నందవరీకి ఈ కవి కాలం క్రీ.శ. 1714-1796 ప్రాంతం ఈ కవికి క్రిష్టిపాటి వేంకట సుబ్బకవి, చవుడూరు శేషంభట్టు, వరుఖుల సుబ్బయార్యుడు, ఓబుళాచార్య (ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఆశ్రితుడు) మొదలైన వారు సమకాలీకులు, రామకృష్ణ కవి గారు రామాయణం, దత్త జయంతి చరితం (యక్షగానం) ముక్తికాంతో ద్వాహం, పారిజాతాపహరణం, హరి జల క్రీడలు, గజేంద్రమోక్షం కథా గీతం, దత్తావధూత శతకం (ప్రస్తుత రచన) చాముండికా విలాసం (ప్రచురితం) మొదలైనవి రచనలు చేసినారు.

దత్తావధూత శతకం దత్తావధూతా! అనే మకుటం గల కృతి. ఈ శతకం మాత్రా ఛందస్సులో రచితం. దత్తావ ధూత శతకం అనంతమాత్యుడు ఛందో దర్పణంలో చెప్పిన వృషభ గతి రగడ లక్షణానికి రచితమైన గేయాలు కలది. డోలా గతి వలె నిద్ర బుచ్చే లక్షణం కలది. ఉద్విగ్న చిత్తాన్ని మందీకరించి ప్రసన్నం చేస్తుంది దీని నడక, మత్తకోకిల, ధ్రువ కోకిల, తురగం, తరళం మొదలైన వృత్తాల నడకవలె ఉంటుందీ గేయం, గురజాడ అప్పారావు గారి ముత్యాలసరములు ఈ ఛందస్సులో రచించబడినవే, హరిణగతి రగడకు రెట్టింపు వృషభగతిరగడ, ఉదాహరణకు కొన్ని గేయాలు-

1. శ్రీకరంబుగ నీకు సర్పణ జేసెదను నేనొక్క శతకము చేకొనుము కరుణావలోకా లోకమున దత్తావధూతా! ఈ శతకాన్ని వైద్యం వారు తాళపత్రాల నుండి గ్రహించి పరిష్కరించి విపుల పీఠికను రచించినారు. శతకాన్ని గురుదేవ దత్త ధరణి సీతారామ స్వామి భక్త సమాజం- శ్రీ గురు సీతారామ నిలయం- లింగం దిన్నె ఆళ్లగడ్డ మండలం కర్నూలు జిల్లా వారు 1988లో ప్రచురించినారు. ఈ శతకానికి శ్రీ డా. బిరుదు రాజు రామరాజు గారు అభిప్రాయం వ్రాసినారు. వారి అభిప్రాయం నుండి కొన్నివాక్యాలు - రంగయామాత్యుని రామకృష్ణ కవి రచనలు వెలికి తీసి పరిష్కరించి, చారిత్రకమైన పీఠికలు సమకూర్చి ఆంధ్ర సాహిత్య చరిత్రకు మీరు చేసిన మహోపకారం మా వంటి వారికందరికీ పరమ సంతోషదాయకం. మరుగున పడిన మాణిక్యాలు, చరిత్రకెక్కని చరితార్థులు ఎందరున్నారో కదా! మీవంటి ఉత్సాహవంతులు ఆయా కవుల రచనలు వెలుగులోకి తీసుకు రాకపోతే అవి కాల గర్భంలో కలిసిపోతాయి. వ్యయ ప్రయాసల కోర్చి శ్రమించి ఇటువంటి సత్కృతులు వెలుగులోనికి తెస్తున్నందుకు మిమ్మలను అగ్గిస్తున్నాను. పరాత్పరుడు మీ కృషిని విజయవంతం చేస్తాడు. నా శుభాకాంక్షలు అభినందనలు అని తెలిపారు.

గద్వాల సంస్థాన విద్వత్కవి కుంజర కామ సముద్రం అప్పలాచార్య వారు ఒకరు. అభినవభోజ రాజా చినూ సోమ భూపాలు గారి అష్టదిగ్గజ కవులలో ఒకరు.

అప్పలాచార్యులవారు సాహిత్య కవనాలలో ఎంతటి నైపుణ్యుడో సంగీతములోనూ అంతటి ప్రావీణ్యుడు. అందుకే సంస్థానంలో అంత మంది కవివర్యులు ఉండగా– సంగీత సాహిత్య సంబంధం కలిగిన అష్టపదులను ఆంధ్రీకరించమని సోమభూపాలు గారు అప్పలాచార్యుల వారిని కోరినారు.

అప్పలాచార్యులవారు మూలంలోని రాగాలను గాక వేరే రాగాలను సమకూర్చినారు, దీనివల్ల ఆచార్యుల వారు సంగీత విశేష ప్రావీణ్యం కలవారని సుస్పష్టమైతోంది.

ఈకృతిని గద్వాల సంస్థానం వారు క్రీ.శ. 1875లో ముద్రించినారు. పూర్వ ప్రతిలో కొన్ని మాటలు అచ్చులో మాయమైనవి. కొన్ని అసంపూర్ణ పదాలుగా ఉన్నాయి అందువల్ల బహు శ్రమతో ఈ గ్రంథాన్ని పరిష్కరించి వైద్యం వారు శుద్ధ ప్రతిని తయారు చేసినారు. ఆంధ్రాష్ట పదులలోని 1వ అష్టపది సౌరాష్ట్ర రాగం దశావతార కీర్తి ధవళంగా రచితం. ఉదాహరణకు పల్లవి, కొన్ని చరణాలు

**పల్లవి :** సన్నుతించెద శ్రీహరే– కృష్ణ
జయ విజయ జగదీశ్వరా!
పన్నగేంద్ర శయాన– వినతా పన్న రక్షకయంచునే ॥ సన్నుతించెద ॥

**చరణాలు –**

1. ప్రళయ జల నిధి నీట భక్తులు భవ పయోధికి నావయై వెలసి దివ్య
చరితముల్గల– వేద తతి రక్షింపుచూ! బలియుడగు పగతు దెగటార్చిన
భస్పదుల్ గొనియాడగా నలరి మీన శరీరమెత్తిన నళిన లోచన నిన్నునే ॥ సన్నుతించెద ॥

### సంస్కృత గీతా గోవింద కావ్యం:

జయదేవ కవి విరచితం. పూర్వోక్త ఆంధ్రాష్టపదులు సంస్కృతగీతా గోవింద కావ్యం జయదేవ విరచితం ఒకే సంపుటంగ 2021లో ప్రచురితం. కనుక ముద్రణాది విశేషాలు ఆంధ్రాష్టపదులు శీర్షకులో చెప్పబడినవి. కనుక ఆ వివరాలు ఇక్కడ పేర్కొనలేదు.

ఆంధ్రాష్టపదులకు మాతృక జయదేవుని గీతాగోవిందం అయితే గీతాగోవింద ప్రతులు అనేకంగా ఉన్నాయి, కామసముద్రం అప్పలాచార్యులవారి అనువాదానికి మూలమైన ప్రతి అలభ్యం. గీతాగోవింద సంస్కృత ప్రతులన్నింటినీ పరిశీలించి ఆంధ్రాష్టపదులను తులనాత్మకంగా పరిశీలిస్తే బృహత్పరిశోధన అవుతుంది.. అప్పుడు గానీ ఆంధ్రాష్టపదులలోని పద్యాలకు మూల శ్లోకాలు లభిస్తాయి.

ప్రస్తుతం ఆంధ్రాష్టపదులలోని అష్టపదులను గీతాగోవిందంలోని అష్టపదులను మాత్రమే తులనాత్మక పరిశీలన చేయటానికి వీలవుతుంది. ఈ పరిశోధన పత్రము ప్రత్యేకంగా చేయవలసినది. నాటి గేయ సంపదను నేటి తరాలకు అందించడం ద్వారా మేటి అయిన గుణాలను, నైతిక విలువలతో కూడిన జీవితాన్ని కొనసాగించడం అనే లక్షణాలు మరియు చక్కని వాఙ్మయ సంపదను భావి తరాలకు సైతం అందించడం ఈ గేయాల ద్వారా సామాజిక ప్రయోజనం అలవడును. ప్రజలలో భక్తి తత్పరత ఉండటం ద్వారా వారి జీవితం లో విలువలతో కూడిన జీవన శైలి కలిగి ఉంటారు.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# బహుజనుల బతుకు చిత్రం తుమ్మల రామకృష్ణ మట్టి పొయ్యి కథల పుస్తకం

– డా. గుండ్లూరు వెంకటరమణ,
తెలుగు శాఖాధ్యక్షులు,
శ్రీ చింతలపాటి వర ప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల,
గణపవరం పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్రప్రదేశ్ –534198
మొబైల్ :9000418264,
ఇమెయిల్ : gvrhcu09@gmail.com

**పరిచయం:**

తుమ్మల రామకృష్ణ రచించిన “మట్టి పొయ్యి” కథాసంపుటి రాయలసీమ ప్రాంతపు, ముఖ్యంగా చిత్తూరు–కర్నూలు అనుభవ ప్రపంచంతో ముడిపడిన బహుజన గ్రామీణ జీవనాన్ని కథా వస్తువుగా చేసుకున్న ప్రాధాన్యమైన రచన. ఈ మట్టి పొయ్యి కథా సంపుటిలో ఉన్న కథల్ని పరిచయం చేయడమే ఈ పరిశోధన వ్యాసం యొక్క ముఖ్య ఉద్దేశం.

ఈ మట్టి పొయ్యి కథా సంపుటిలో మొత్తం పన్నెండు కథలు ఉన్నాయి: “ఓ సాయంత్రం”, “ఊరి మద్దిస్తం”, “అడపం”, “ఊబి”, “స్పెషల్ స్క్వాడ్”, “డా. గుర్నాథం”, “రాలిన చింత”, “పరాభవం”, “రేగడిమిట్ట”, “మహా విద్వాంసుడు”, “మట్టి పొయ్యి”, “తాజ్‌మహల్ కన్నీళ్లు”. మూల పుస్తకంలోని ముందుమాటలో రచయిత తన ఆవులపల్లె బాల్యానుభవాలు, గ్రామంలోని కులవృత్తులు, పొలాలు, కొండలు, చెరువులు, వ్యవసాయ శ్రమ, పేదరిక దృశ్యాలు, విద్యా–సాహిత్య ప్రయాణం, కథా సమయం వంటి అనుభవాలను కథా రచనకు పునాదిగా వేసుకున్నారు.

ఈ పుస్తకంలో స్వీయ నేపథ్యాన్ని, కేతు విశ్వనాథరెడ్డి విమర్శను, అందుబాటులోని కథా సమాచారాన్ని ఆధారంగా తీసుకొని ప్రతి కథను నేపథ్యం, సారాంశం, గ్రామీణ వాతావరణం, సంభాషణా శిల్పం, మాండలికం, పాత్రలు, జాతీయాలు–సామెతలు–పలుకుబడులు, సామాజిక విశ్లేషణ, ఎత్తుగడ –ముగింపు మొదలగు అంశాలను పరిశీలించడమైనది

**అభ్యసన ఫలితాలు ముఖ్యంశాలు:**

- మట్టి పొయ్యి కథాసంపుటిలో గ్రామీణ జీవిత చిత్రణను గుర్తించడం.
- బహుజనులు, దళితులు, చేతివృత్తులు, రైతుల జీవన సంఘర్షణలను విశ్లేషించడం.
- చిత్తూరు/రాయలసీమ మాండలిక నుడికారపు పాత్రను పరిశీలించడం.
- కథలలో పాత్ర చిత్రణ, సంభాషణ, ప్రతీక, శీర్షిక, కథా శిల్పాలను అధ్యయనం చేయడం.
- మట్టిపొయ్యి సమకాలీనతను, సామాజిక న్యాయ దృష్టిని అర్థం చేసుకోవడం .

## 1. రచయిత పరిచయం – జీవితం, గ్రామం, సాహిత్య దృష్టి

తుమ్మల రామకృష్ణ 12-10-1957న చిత్తూరు జిల్లా సోమల మండలం ఆవులపల్లెలో జన్మించారు. తన బాల్యం, గ్రామ జీవితం, కుటుంబ నేపథ్యం, విద్యాభ్యాసం, ఎస్.వి. విశ్వవిద్యాలయంలో జరిగింది. కేతు విశ్వనాథరెడ్డి వంటి గురువుల ప్రభావం, ఆధునిక సాహిత్య పఠనం, కర్నూలు సాహిత్య వాతావరణం – ఇవన్నీ కథకుడిగా తన రూపుదిద్దుకున్న విధానాన్ని ఆయన స్వయంగా వివరించారు.

ఆవులపల్లెలో బోయ, ఈడిగ, భోగ, మంగలి, చాకలి, బ్రాహ్మణ, ముస్లిం, మాదిగ కుటుంబాలు ఉండేవని రచయిత గుర్తుచేసుకున్నారు. గ్రామం చుట్టూ కొండలు, చెరువులు, వాగులు, పొలాలు ఉండటం; పశువులు మేపడం, గడ్డి కోయడం, దుక్కి

దున్నడం, రాత్రిళ్లు పొలాలకు నీరు పెట్టడం వంటి అనుభవాలు ఆయన జ్ఞాపకాలలో గాఢంగా నిలిచాయి. ఈ అనుభవమే కథలకు జీవన వాస్తవికతను అందించిందనీ చెప్పవచ్చు.

రచయిత ఇంటి సామాజిక–సాంస్కృతిక వాతావరణం కూడా విశేషం. తండ్రి పుస్తకాలు చదివేవారు, గ్రామస్తులకు సలహాలు ఇచ్చేవారు, ఇంటి వైద్యం చేసేవారు; తల్లి గృహపని, పొలంపని మోసిన శ్రమజీవి. ఇంట్లో భారతం, భాగవతం, రామాయణం, వేమన శతకం, సుమతీ శతకం, రామదాసు కీర్తనలు, భట్టి విక్రమార్క కథలు వంటి గ్రంథాలుండేవని తరచూ మాతో చెబుతుండేవారు.

రచయిత ఆధునిక సాహిత్యంలో కందుకూరి, గురజాడ, శ్రీశ్రీ, చలం, జాషువా, గోపీచంద్, రావిశాస్త్రి, చాసో తదితరులను చదివారు. “కథా సమయం” వంటి చర్చా వేదికల ద్వారా వృత్తి కథలు, ప్రాంతీయ సమస్యలు, కుల ఆధారిత వృత్తుల జీవితాలను సాహిత్యంలోకి తీసుకురావాలనే దృక్పథంరచయితలో బలపడిందని తెలుస్తుంది.

### 1.మట్టి పొయ్యి” – శీర్షిక, ప్రతీక, నేపథ్యం:

ఈ కథ గ్రామాన్ని ఒక అందమైన దృశ్యంగా కాక, కులం, వృత్తి, భూమి, రాజకీయాలు, పేదరికం, మానవ సంబంధాల విఘాతం వంటి విభిన్న శక్తుల మధ్య జీవించే సమాజంగా చూపిస్తుంది.రచయిత జ్ఞాపకాలలోని పొలాలు, పంటల మడులు, చెరువులు, వాగులు, కొండలు, పశువుల మేపు, గడ్డి కోయడం, రాత్రిపూట నీరు పెట్టడం వంటి అంశాలు సంపుటి గ్రామీణ నేపథ్యానికి జీవనాధారం. ఈ ప్రకృతి కేవలం దృశ్య నేపథ్యం కాదు; జీవనోపాధి, వర్గం, వృత్తి, ఆహారం, అప్పు, పంట, భూమి హక్కు వంటి సమస్యలకు పునాది.పాత్రల శైలిలో చిత్తూరు మాండలిక నుడికారపు సౌందర్యం ఉంది. నుడికారంలో పాత్రల అనుభవాలు, ఆవేశాలు, అలజడులు, ఆందోళనలు, బాధలు, భయాలు, మమకారాలు, ప్రేమలు, నిరాశలు, ఆశలు ప్రతిఫలిస్తాయి. అందువల్ల మాండలికం ఇక్కడ అలంకారం కాదు; పాత్ర యొక్క సామాజిక గుర్తింపుగా పనిచేస్తుందని గమనించవచ్చు.

### 2.ఓ సాయంత్రం కథా నేపథ్యం :

కథకుడు తన మిత్రుడు “సత్యం” కోసం ఎదురు చూడటం కథా కేంద్రం. చివరికి “సత్యం” వ్యక్తి పేరును దాటి ఒక సంకేతంగా మారుతుంది. ఈ సత్యాన్వేషణ ద్వారా సమాజంలో అసత్యం, వంచన, పీడన, మానవీయ విలువల క్షీణతను కథ ప్రశ్నిస్తుంది.

కథా సారాంశం: ఉత్తమ పురుష కథనం; విద్యావంతుడైన మధ్యతరగతి భావుకుడి అంతర్ముఖ వేదన; వ్యక్తిగత అనుభవం నుంచి సామాజిక సంక్షోభానికి విస్తరించే శిల్పం.ఈ కథను సంపుటి గ్రామీణ వాస్తవికతలో చదివితే గ్రామం ఒక ప్రకృతి దృశ్యం మాత్రమే కాక జీవనోపాధి, కులం, కుటుంబం, వృత్తి, అధికారం, సంబంధాల సమ్మేళనంగా కనిపిస్తుంది. రచయిత స్వీయ ముందుమాటలో పేర్కొన్న పొలాలు, చెరువులు, కొండలు, వాగులు, పశువుల మేపు, గడ్డి కోయడం, వ్యవసాయ శ్రమ వంటి అనుభవాలు ఈ కథల వాతావరణానికి జీవన ఆధారాన్ని అందిస్తాయి.

సంభాషణ కంటే ఎదురుచూపు, ఆలోచన, సంకేతం ముఖ్యమైనవి. “సత్యం” అనే ఒక్క పదమే కథలో ప్రతీకాత్మక సంభాషణా కేంద్రంగా పనిచేస్తుంది.సమాజపు విలువల సంక్షోభాన్ని గుర్తించే కథ. గ్రామీణ పరిణామాలను సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ సంబంధాల నుంచి చూడాలనే రచయిత ప్రయత్నానికి ఇది ప్రతీక.ముగింపులో సత్యం రాకపోవడం కన్నా “సత్యం” కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ముఖ్యమవుతుంది. అలాగే సత్యం కోసం మనం ఎదురు చూడాల్సిందే తప్ప అది ఎప్పటికీ మనకు అర్థం కాదు అనేటటువంటి ఒక నిగూఢ సత్యాన్ని అందులో మనకు తెలియపరిచారు

కథ ప్రారంభంలో సాధారణ గ్రామీణ జీవితం లేదా వ్యక్తిగత సంఘటన కనిపించినా, కథా వికాసంలో అది విస్తృత సామాజిక సమస్యగా మారుతుంది. ముగింపులో వ్యక్తిగత అనుభవం సామాజిక ప్రశ్నగా మారడం ఈ సంపుటి కథా ధోరణిలో ముఖ్య లక్షణం. ముగింపులో సత్యం రాకపోవడం కన్నా “సత్యం” కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ముఖ్యమవుతుంది.

### 3.“ఊరి మద్దిస్తం”కథ పరిచయం :

ఈ కథలో నాగప్ప–నాగమ్మల వంటి పాత్రల ద్వారా గ్రామీణ కుటుంబ జీవితం, పరస్పర అనుబంధం, జీవితం మీద ప్రేమను పరిశీలించవచ్చు. “ఊరి” అనే సామూహిక భావనకు కుటుంబ సంబంధాలు పునాది. భార్యాభర్తల అన్యోన్యంగా ఉంటే పర్వాలేదు ఒకరికి

ఒకరు గొడవలు వచ్చి అత్తవారింటి నుంచి అలిగి పుట్టింటికి వెళ్ళిపోయిన భార్య కోసం ; భర్త తన మనుషులు తమను పిలుచుకొని వెళ్లడానికి వస్తారు. ఆ సమయంలో అతను తాగుబోతు అని తెలుస్తుంది. నాగమ్మ పాత్ర అతని తాగుబోతు పరిస్థితిని అడిగి కడిగేసిన పరిస్థితి చూస్తే స్త్రీవాద చైతన్యం పునికి పుచ్చుకున్నట్లు మనకు అర్థమవుతుంది. ఇల్లు, పొరుగువారి అనుబంధం, గ్రామ సమూహం, కుటుంబ శ్రమ, పరస్పర ఆధారిత జీవితం కథా వాతావరణాన్ని నిర్మిస్తాయి.

ఈ కథను సంపుటి గ్రామీణ వాస్తవికతలో చదివితే గ్రామం ఒక ప్రకృతి దృశ్యం మాత్రమే కాక జీవనోపాధి, కులం, కుటుంబం, వృత్తి, అధికారం, సంబంధాల సమ్మేళనంగా కనిపిస్తుంది. రచయిత ముందుమాటలో పేర్కొన్న పొలాలు, చెరువులు, కొండలు, వాగులు, పశువుల మేపు, గడ్డి కోయడం, వ్యవసాయ శ్రమ వంటి అనుభవాలు ఈ కథల వాతావరణానికి జీవన ఆధారాన్ని అందిస్తాయి. నాగప్ప–నాగమ్మలు జీవితం మీద ప్రేమ ఉన్న సాధారణ మనుషుల ప్రతినిధులు. వారి మాటల్లో గ్రామీణ అనుభవం, కుటుంబ బాధ్యత, అనుబంధం ప్రతిబింబిస్తాయి.కుటుంబం వ్యక్తిగత స్థలం మాత్రమే కాదు; గ్రామ సామాజిక నిర్మాణంలో ఒక కీలక ఘట్టం. మాండలిక సంభాషణల వల్ల పాత్రలు పుస్తకపు కల్పిత వ్యక్తులుగా కాక, మన చుట్టూ కనిపించే మనుషులుగా అనిపిస్తాయి.

కథ ప్రారంభంలో సాధారణ గ్రామీణ జీవితం లేదా వ్యక్తిగత సంఘటన కనిపించినా, కథా వికాసంలో అది విస్తృత సామాజిక సమస్యగా మారుతుంది. ముగింపులో వ్యక్తిగత అనుభవం సామాజిక ప్రశ్నగా మారడం ఈ సంపుటి కథా ధోరణిలో ముఖ్య లక్షణం. సామూహిక అనుబంధాన్ని కాపాడుకోవాల్సిన అవసరం కథాతాత్పర్యంగా చదవవచ్చు.

### 4. ఆడపం కథా విశ్లేషణ:

క్షౌరవృత్తి/మంగలి జీవన సంఘర్షణకు సంబంధించిన కథగా ఇది వృత్తి కథలతో ముడిపడుతుంది. దార్ల వెంకటేశ్వరరావు "అడపం"ను క్షౌరవృత్తి చేసే వారి జీవన సంఘర్షణను వివరిస్తుందని తెలిపారు. ఈ కథలో మొగిలాప్ప, సరోజ లు ప్రధాన పాత్రలు. మంగలి వృత్తి, కుల గుర్తింపు, పట్టణ–పల్లె సామాజిక దృష్టి, జీవనోపాధి, గౌరవం కథా నేపథ్యాలు. క్షవరవృత్తిని వదిలేసి వ్యవసాయ వృత్తిలోకి వచ్చినప్పటికీ సమాజంలో ఏమాత్రం గౌరవం దక్కలేదని రచయిత వాపోతాడు.

ఈ కథను సంపుటి గ్రామీణ వాస్తవికతలో చదివితే గ్రామం ఒక ప్రకృతి దృశ్యం మాత్రమే కాక జీవనోపాధి, కులం, కుటుంబం, వృత్తి, అధికారం, సంబంధాల సమ్మేళనంగా కనిపిస్తుంది.

సరోజ, మొగిలప్పలను "జీవితాన్ని ప్రేమించే మనుషులు"గా చూడచ్చు. వారి పాత్రల ద్వారా అట్టడుగు/వెనుకబడిన వృత్తి సమూహాల జీవన గౌరవం వ్యక్తమవుతుంది.వృత్తి మారినా కుల గుర్తింపు వెంటాడే సామాజిక వాస్తవం కథలో ప్రధానంగా నిలుస్తుంది.

వృత్తి గౌరవం, కులాతీత మానవత్వం, జీవనోపాధి హక్కు కథ యొక్క విస్తృత సందేశాలని చెప్పవచ్చు.

### 5. ఊబి కథా విశ్లేషణ :

గ్రామ కక్షల సంస్కృతిని ప్రతిబింబించే కథ ఇది. రాయలసీమ గ్రామ కక్షల సంస్కృతికి "ఊబి"ను సంకేతం. .పల్లె రాజకీయాలు, కుటుంబ కక్షలు, వర్గీకరణలు, ప్రతీకార భావనలు, సామాజిక ఒత్తిడి.మొదలగు అంశాలు ఈ కథలో చిత్రించబడ్డాయి.

ఈ కథను సంపుటి గ్రామీణ వాస్తవికతలో చదివితే గ్రామం ఒక ప్రకృతి దృశ్యం మాత్రమే కాక జీవనోపాధి, కులం, కుటుంబం, వృత్తి, అధికారం, సంబంధాల సమ్మేళనంగా కనిపిస్తుంది. కృష్ణారెడ్డి జీవితం మీద ప్రేమ ఉన్న పాత్రలలో ఒకరిగా విమర్శలో ప్రస్తావించబడ్డారు. వ్యక్తిగత నిర్ణయం మరియు గ్రామ కక్షల మధ్య చిక్కుకున్న మనిషి ప్రతినిధిగా పాత్రను చదవవచ్చు.

"ఊబి" అనే శీర్షికలో చిక్కుకుపోయిన స్థితి అనే ప్రతీక ఉంది. కక్ష ఒక వ్యక్తిని మాత్రమే కాక కుటుంబాన్ని, సమాజాన్ని కూడా ముంచగలదు.

కథ ప్రారంభంలో సాధారణ గ్రామీణ జీవితం లేదా వ్యక్తిగత సంఘటన కనిపించినా, కథా వికాసంలో అది విస్తృత సామాజిక సమస్యగా మారుతుంది. ముగింపులో వ్యక్తిగత అనుభవం సామాజిక ప్రశ్నగా మారడం ఈ సంపుటి కథా ధోరణిలో ముఖ్య లక్షణం. గ్రామ కక్షలు మానవ సంబంధాలను ధ్వంసం చేసే సామాజిక ఉచ్చు; దానినుంచి బయటపడటానికి చైతన్యం అవసరం.

**6. స్పెషల్ స్క్వాడ్ కథా విశ్లేషణ :**

అడవి/ప్రకృతి సంరక్షణ, అధికార వ్యవస్థ, గ్రామీణ పేదల జీవన హక్కుల మధ్య ఉండే ఘర్షణను పరిశీలించడానికి అనువైన కథ. కేతు విమర్శలో సిద్ధప్ప పాత్ర ప్రస్తావన వస్తుంది.

అడవి, కొండ ప్రాంతం, ప్రకృతి ఆధారిత జీవనం, అధికార నియంత్రణ, పేదల జీవనోపాధి.ఈ కథను సంపుటి గ్రామీణ వాస్తవికతలో చదివితే గ్రామం ఒక ప్రకృతి దృశ్యం మాత్రమే కాక జీవనోపాధి, కులం, కుటుంబం, వృత్తి, అధికారం, సంబంధాల సమ్మేళనంగా కనిపిస్తుంది. సిద్ధప్ప సాధారణ శ్రమజీవి ప్రతినిధి. అధికార యంత్రాంగం ముందు అతని సామాజిక బలహీనత స్పష్టమవుతుంది.ప్రకృతి సంరక్షణ పేరుతో స్థానిక ప్రజల జీవన హక్కులు దెబ్బతినకూడదనే ప్రశ్న కథలో ఉద్భవిస్తుంది. అధికార భాషకు ఎదురుగా గ్రామీణ మాండలికం సామాజిక అసమానతను శ్రవణీయంగా చేస్తుంది.

కథ ప్రారంభంలో సాధారణ గ్రామీణ జీవితమనిపించినా, కథా వికాసంలో అది విస్తృత సామాజిక సమస్యగా మారుతుంది. ముగింపులో వ్యక్తిగత అనుభవం సామాజిక ప్రశ్నగా మారడంతుమ్మల కథా ధోరణిలో ముఖ్య లక్షణం. చట్టం–ప్రకృతి–ప్రజల జీవన హక్కుల మధ్య సమతుల్యత అవసరం అనే మానవీయ దృష్టి కథకు ఉందనే విషయం రచయిత స్పష్టం చేశారు.

**7. రాలిన చింత కథా విశ్లేషణ :**

రచయిత ఊర్లో ఉండే మాల వాళ్ళు మంగలి వాళ్లు ఒక చింతచెట్టు విషయమై గొడవపడి ఇది మాదంటే మాదని పోట్లాడుకొని విషయాన్ని కరణం దగ్గరికి తీసుకుని వెళతారు. కరణం వీళ్ళిద్దర్ని తన చుట్టూ తిప్పుకొని చివరికి ఆ చింతచెట్టుని తన పేరుతో రాయించుకుంటాడు. వీళ్లిద్దరూ మోసాన్ని తర్వాత గ్రహిస్తారు.

చింతచెట్టు/గ్రామీణ వనరుపై హక్కు, సామాజిక సంబంధం, కులస్థితి వంటి అంశాలను పరిశీలించే కథగా విమర్శలో ప్రస్తావించబడింది. వెంకటస్వామి, కరణం ప్రధాన పాత్రలు.

చింతచెట్టు, గ్రామ వాతావరణం, వృత్తి సమూహాల పరస్పర సంబంధాలు, హక్కు–ఆత్మగౌరవ ఘర్షణ.

ఈ కథను సంపుటి గ్రామీణ వాస్తవికతలో చదివితే గ్రామం ఒక ప్రకృతి దృశ్యం మాత్రమే కాక జీవనోపాధి, కులం, కుటుంబం, వృత్తి, అధికారం, సంబంధాల సమ్మేళనంగా కనిపిస్తుంది.వెంకటస్వామి గ్రామీణ హక్కు భావన, ఆత్మగౌరవం, సామాజిక ఒత్తిడికి ప్రతినిధిగా కనిపిస్తాడు .చిన్న సహజ వనరు కూడా సమాన హక్కు లేకపోతే సామాజిక ఘర్షణకు కారణమవుతుంది. ఈ కథలో ప్రాంతీయ మాటతీరు హక్కు వాదన, కోపం, వ్యంగ్యం వంటి భావాలను సహజంగా వ్యక్తం చేశాడు.

కథ ప్రారంభంలో సాధారణ గ్రామీణ జీవితం లేదా వ్యక్తిగత సంఘటన కనిపించినా, కథా వికాసంలో అది విస్తృత సామాజిక సమస్యగా మారుతుంది. ముగింపులో వ్యక్తిగత అనుభవం సామాజిక ప్రశ్నగా మారడం ఈ సంపుటి కథా ధోరణిలో ముఖ్య లక్షణం. వనరులపై సమాన హక్కు, పరస్పర గౌరవం లేకపోతే గ్రామ సమాజంలో చిన్న విషయం పెద్ద కుల/వర్గ ఘర్షణగా మారుతుంది.

**8. "పరాభవం" కథా విశ్లేషణ**

భూమి/మాన్యం, దళితుల హక్కు, గ్రామాధిపత్యం, అవమానం అనే అంశాలను కేంద్రీకరించే కథగా కేతు విమర్శలో వివరించబడింది. సుబ్బడు పాత్ర ప్రస్తావించబడింది. మాన్యం, భూమి హక్కు, గ్రామాధికార సంబంధాలు, అట్టడుగు వర్గాల జీవితం. సుబ్బడు వ్యక్తిగత గౌరవం కోసం పోరాడే అట్టడుగు వర్గపు మనిషికి ప్రతినిధి. కనబడతాడు."పరాభవం" వ్యక్తిగత అవమానాన్ని మాత్రమే కాక వ్యవస్థ వల్ల కలిగే సామాజిక అవమానాన్ని సూచిస్తుంది.భూమి సంబంధ పదజాలం, గ్రామీణ సంభాషణ, అధికార భాష మధ్య వ్యత్యాసం కథా సామాజికతను బలపరుస్తుంది.

**9. "రేగడిమిట్ట" కథా విశ్లేషణ**

సన్నకారు రైతు జీవన సంక్షోభాన్ని పరిశీలించే కథగా చెప్పబడింది. రేగడి" అనే పదం కఠినమైన భూమి, కష్టమైన జీవన పరిస్థితులకు ప్రతీకాత్మకంగా నిలుస్తుంది.పొలం, పంట, పెట్టుబడి, కూలిపని, రైతు కుటుంబం, భూమితో అనుబంధం.రైతు పాత్ర వ్యక్తిగత

బలహీనతకు కాదు; వ్యవసాయ వ్యవస్థలోని ఆర్థిక ఒత్తిళ్లకు ప్రతినిధిగా కనబడతాడు భూమి జీవనాధారం అయినప్పటికీ పెట్టుబడి లేకపోతే రైతు తన భూమిపై కూడా స్వేచ్ఛ కోల్పోయే పరిస్థితిని కథా దృష్టిలో పరిశీలించవచ్చు.

రైతు మాటలోని ప్రాంతీయ పదజాలం పంట, నీరు, కూలి, అప్పు, గుత్త వంటి జీవన అనుభవాల చిత్రమే ఈ కథ.

### 10. మహా విద్వాంసుడు" కథా విశ్లేషణ

దార్ల వెంకటేశ్వరరావు స్మరణలో ఈ కథ రచయిత అన్నగారి కథ అని పేర్కొన్నారు. సంగీత ప్రతిభ, కుల గుర్తింపు, కళా ప్రపంచంలోని అడ్డంకుల మధ్య సంఘర్షణను కథ ప్రతిబింబిస్తుంది.కుటుంబ జీవితం, కళ, సంగీతం, కుల గుర్తింపు, సామాజిక గౌరవంఅన్నీ కులంతోనే ముడి పడి ఉంటాయి. ప్రతిభతో కాదనే సంగతిని తెలిపారు.మహా విద్వాంసుడి పాత్ర ప్రతిభకు ప్రతీక; అదే సమయంలో కులం కళాకారుని ఎదుగుదలకు అడ్డంకిగా మారే విరోధాభాసానికి ప్రతినిధి."విద్వాంసుడు" అనే గౌరవపదం కులవివక్ష మధ్య వ్యత్యాసమే కథా శక్తి.

### 11. మట్టి పొయ్యి" కథా విశ్లేషణ

"మట్టి పొయ్యి" అనే పేరు సాధారణ గృహ వస్తువును సూచించినా, సాహిత్యపరంగా అది భూమి, శ్రమ, ఆకలి, కుటుంబ పోషణ, గ్రామీణ జీవితం, స్త్రీ శ్రమ, పేదరికం వంటి అనేక భావాలను ఒకే ప్రతీకలో కేంద్రీకరిస్తుంది. మట్టి అంటే నేలతో మనిషి సంబంధం; పొయ్యి అంటే ఆ నేల నుంచి వచ్చిన ఆహారాన్ని కుటుంబ జీవనంగా మార్చే గృహకేంద్రం. మట్టిపొయ్యి మీద వండుకొని ఉమ్మడి కుటుంబాలుగా కలిసి జీవించిన జీవితాలన్నీ ఆస్తుల కోసమని భూముల కోసమని మానవ సంబంధాలు తెంచుకొని ఎలా విచ్చిన్నమై, దూరమైపోతున్నాయో చిత్రించారు.

### 12. తాజ్‌మహల్ కన్నీళ్లు".

తాజ్ మహల్ కన్నీళ్లలో రచయిత తన కుమారుడు తాజ్ మహల్ నిర్మాణంలో రాళ్ల ఎత్తైన కూలీల యొక్క చేతులు నరికిన దృశ్యాన్ని చూసి కన్నీళ్లు పెట్టుకున్న దృశ్యాల్ని ఈ కథలో చిత్రించడం జరిగింది.

### దళిత–బహుజన అనుభవం మరియు సామాజిక న్యాయం

కేతు విశ్వనాథరెడ్డి "అపురూపమైన దళిత జీవితానుభవ చిత్రణ" అనే శీర్షికతో తుమ్మల రామకృష్ణ కథలను విశ్లేషించారు. మాల, మాదిగ, మంగలి, బోయ, చాకలి, తలారి, ఈడిగె, గొల్ల వంటి దళిత–బహుజన సమూహాలు కథల్లో కనిపిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కథల్లో రచయితను కదిలించిన జీవితానుభవాలు, చిత్తశుద్ధి, సమాజం ఎందుకు అన్యాయంగా మారుతోందనే ఆవేదన కనిపిస్తాయని విమర్శ చెబుతుంది.

ఈ ఆవేదన నిరాశలో ముగియదు. కేతు విశ్వనాథరెడ్డి సూచించినట్లుగా, సరోజ, మొగిలప్ప, నాగప్ప, నాగమ్మ, కృష్ణారెడ్డి, వెంకటస్వామి, సిద్ధప్ప, సుబ్బడు వంటి పాత్రలు మనం ఎవరి పక్షాన నిలవాలో సూచించే "జీవితాన్ని ప్రేమించే మనుషులు". అంటే రచయిత సామాజిక విమర్శలో మానవతా ఆశయం అంతర్భాగంగా ఉంటుంది.

చేతివృత్తులు గ్రామీణ సమాజానికి అవసరమైన సేవలను అందించినప్పటికీ, ఆ వృత్తులను చేసే కులాలకు సామాజిక గౌరవం సమానంగా లభించకపోవడం కథలలో ప్రధాన సమస్య. "అడపం" వంటి కథల నేపథ్యం వృత్తి, కులం, గౌరవం మధ్య సంబంధాన్ని ప్రశ్నిస్తుంది. "మహా విద్వాంసుడు" కళా ప్రతిభకు కూడా కులం అడ్డంకిగా మారగలదని చూపించే కథగా విమర్శలో నిలుస్తుంది.

### కథా శిల్పం – సరళత, సంయమనం, ఉద్వేగం

కేతు విశ్వనాథరెడ్డి అభిప్రాయం ప్రకారం ఒకటి రెండు కథలను మినహాయిస్తే ఈ కథా సంపుటిలో నిరాడంబరమైన సరళ శైలి కనిపిస్తుంది; కథనంలో సంయమనంతో కూడిన ఉద్వేగం ఉంది. ఇది తుమ్మల రామకృష్ణ కథా శిల్పానికి ముఖ్యమైన లక్షణం. సంఘటనను పెద్దగా అలంకరించకుండా, పాత్ర అనుభవం మరియు సామాజిక సమస్యను ముందుకు తెచ్చే పద్ధతి కనిపిస్తుంది.

"ఓ సాయంత్రం"లో ఎదురు చూపు ఒక సంకేతంగా మారడం, "ఊబి"లో శీర్షికే కక్షల ఉచ్చుకు ప్రతీక కావడం, "రాలిన చింత"లో చిన్న సహజ వనరు సామాజిక ఘర్షణకు కేంద్రంగా మారడం, "పరాభవం"లో అవమానం సామాజిక హక్కు ప్రశ్నగా మారడం, "మహా విద్వాంసుడు"లో గౌరవపదం–కులవివక్ష విరోధాభాసం – ఇవన్నీ శీర్షిక/సంఘటనల ద్వారా అంతరార్థాన్ని నిర్మించే శిల్ప లక్షణాలు.

**వ్యాసం ప్రధాన అవగాహనా అంశాలు**

- "మట్టి పొయ్యి" కథాసంపుటి గ్రామీణ జీవితాన్ని సామాజిక వాస్తవికతను సూచిస్తుంది..
- రచయిత స్వీయ గ్రామ అనుభవాలు కథలలో జీవన వాస్తవికతకు మూలాధారం.
- బహుజన, దళిత, చేతివృత్తుల జీవితాలకు కథాసాహిత్యంలో కేంద్ర స్థానం కల్పించడం సంపుటి ప్రత్యేకత.
- కులం–వృత్తి–ఆర్థిక స్థితి–గౌరవం పరస్పర సంబంధిత సమస్యలుగా చిత్రించబడ్డాయి.
- భూమి గ్రామీణ సమాజంలో ఆర్థిక వనరు మాత్రమే కాదు; గౌరవం, హక్కు, సామాజిక స్థానం కూడా.
- చిత్తూరు మాండలికం పాత్రల అనుభవానికి జీవన స్వరాన్ని ఇచ్చింది.
- జాతీయాలు, సామెతలు, పలుకుబడులు గ్రామీణ అనుభవజ్ఞానాన్ని కథలోకి తీసుకొచ్చారు.
- సరళ శైలి, సంయమనంతో కూడిన ఉద్వేగం కథలలో ప్రధాన శిల్ప లక్షణాలు.
- సామాజిక అన్యాయంపై రచయిత ఆవేదన నిరాశలో ముగియకుండా మానవతా ఆశయాన్ని చైతన్య భావంతో ముందుకు తెస్తుంది.
- "మట్టి పొయ్యి" అనే శీర్షిక భూమి, శ్రమ, ఆకలి, కుటుంబం, జీవనాధారాన్ని ఒకే ప్రతీకలో కేంద్రీకరిస్తుంది.

**ముగింపు:**

తుమ్మల రామకృష్ణ "మట్టి పొయ్యి" కథాసంపుటి రాయలసీమ/చిత్తూరు గ్రామీణ జీవితానికి ఒక సాహిత్య దస్తావేజుగా అధ్యయనం చేయదగినది. రచయిత స్వయంగా చూసిన గ్రామం, కుటుంబం, వృత్తులు, పొలాలు, కొండలు, చెరువులు, శ్రమ, పేదరికం, సామాజిక సంబంధాలు కథలలో సృజనాత్మక రూపం పొందాయి. అందువల్ల కథలలో కేవలం కల్పనకన్నా అనుభవపు బలం ఎక్కువ.

"ఓ సాయంత్రం"లో సత్యాన్వేషణ, "ఊరి మద్దిస్తం"లో మానవ సంబంధాలు, "అడపం"లో వృత్తి–కుల జీవితం, "ఊబి"లో కక్షల సంస్కృతి, "స్పెషల్ స్క్వాడ్"లో ప్రకృతి–ప్రజల హక్కు, "డా. గుర్నాథం"లో వృత్తి–గ్రామ సంబంధం, "రాలిన చింత"లో వనరుల హక్కు, "పరాభవం"లో భూమి–గౌరవం, "రేగడిమిట్ట"లో రైతు సంక్షోభం, "మహా విద్వాంసుడు"లో కులవివక్ష–కళ, "మట్టి పొయ్యి"లో భూమి–కుటుంబ జీవన ప్రతీక, "తాజ్‌మహల్ కన్నీళ్లు"లో ప్రేమ/విషాద సంకేతం – ఇవన్నీ కలిసి ఒక విస్తృత గ్రామీణ సామాజిక ప్రపంచాన్ని నిర్మిస్తాయి.

కాబట్టి ఈ సంపుటిని కేవలం కథల సమాహారంగా కాక, బహుజన జీవన అనుభవం, ప్రాంతీయ భాష, గ్రామీణ సామాజిక చరిత్ర, కుల–వృత్తి సంబంధాలు, వ్యవసాయ జీవితం, మానవతా విలువలపై సాహిత్యపరమైన పరిశీలనగా చూడవచ్చు. పరిశోధనా దృష్టిలో దీని విలువ ప్రాంతీయతను విశ్వవ్యాప్త మానవ ప్రశ్నలతో అనుసంధానించడంలో ఉందనే విషయం సుస్పష్టం.

తుమ్మల రామకృష్ణ గారు నిజానికి మా గురువుగారు. ఆయన దగ్గర సుమారు 11 సంవత్సరాల పాటు చదువుకున్నాను. మా గురువుగారి కథల్లో మట్టి మనుషులు,వారి జీవితానుభవాలు,భూమికి వారికి ఉన్న అవినాభావ సంబంధం తదితర విషయాలన్నీ ఆయన ముఖతః వినే అదృష్టం కలిగింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలోనికి రాకమునుపే రాయలసీమప్రాంతం లో పని చేసేటప్పుడు అయన రాసిన కథలివి.

ఈ కథల్ని మరొకసారి చదువుకునే అవకాశం,ఆ కథల మీద విశ్లేషణ వ్యాసం రాసే ఆలోచన కల్పించిన తెలుగు శాఖ రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటూ, మరి ముఖ్యంగా మా సోదరులు డాక్టర్ జి వెంకటలాల్ అన్నకు ప్రేమతో నమస్సులతో నా పత్రాన్ని ముగిస్తున్నాను.

**ఉపయుక్త గ్రంథసూచిక**


1. తుమ్మల రామకృష్ణ, "మట్టి పొయ్యి", మొదటి ముద్రణ: మే 2004.
2. కేతు విశ్వనాథరెడ్డి, "అపురూపమైన దళిత జీవితానుభవ చిత్రణ" – తుమ్మల రామకృష్ణ కథలపై విమర్శాత్మక వ్యాసం.
3. దార్ల వెంకటేశ్వరరావు, తుమ్మల రామకృష్ణ సాహిత్య స్మరణ/వ్యాసం – "మట్టి పొయ్యి" కథలు, "మహా విద్వాంసుడు", "అడపం" తదితర కథలపై వ్యాసం.
4. అవగాహన– సం. డా జి. వెంకటరమణ, కె. నాగరాజు – చంద్రకళ పబ్లికేషన్స్ హైదరాబాద్ –2014
5. పరిచయం – తుమ్మల రామకృష్ణ – చంద్రకళ పబ్లికేషన్స్ హైదరాబాద్ –2012
6. సీమ సంతకం – తుమ్మల రామకృష్ణ – విజయ పబ్లికేషన్స్– హైదరాబాద్ –2022

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# జనజీవన భాష – జాషువా కవిత్వం

**– Dr. Chatla Kishore,**
HOD Telugu
Kakani Venkata Rathnam Kalasala
Nandigama, NTR District,
Andhra Pradesh 521185
Cell 9866820524

"ఏ వన్నె గల తీవె కే పచ్చ సవరింప జలువారునో దాని చికిలిజేసి
ఏ పుష్పదళమున కే పుష్యరాగంబు సరిపోవునో దాని సంఘటించి
ఏ కిసాలంబున కే కెంపు జోడింప కొమరారునో దాని కూర్పుజేసి
ఏ గులాబీ మొగ్గ కే రవ్వ బొదిగింప నందగించునో దాని నతు కుబెట్టి
ప్రకృతి సిద్ధమైన వన్నెతో వన్నెకు
చెలిమి గ లిపి భావముల నిమిడ్చి
చలువరాతి ఫలకములు దీర్పసాగిరి
చిత్ర చిత్ర గతుల శిల్ప వరులు"(ముంతాజ్ మహల్)

అంటూ తాజ్ మహల్ ను నిర్మించిన శిల్పులను వారి కళా వైభవాన్ని కీర్తించినట్లుగానే జాషువా తన పద్యాన్ని కూడా అత్యద్భుతంగా మలచాడు. ఏ సందర్భానికి ఏ పదం సరిపోతుందో ఏ సందర్భానికి ఏ అలంకారం సరిపోతుందో ఏ భావాన్ని వ్యక్తం చేయడానికి ఎటువంటి పదబంధమ వసరమవుతుందో వాటిని మేళవించి అపూర్వమైన తన భావన బలంతో, భావ చిత్రాలు సృష్టించి, అత్యద్భుతమైన పద్యాలను నిర్మించిన వాడు మహాకవి గుర్రం జాషువా . తాజ్ మహల్ నిర్మాణంలోని సౌందర్యాన్ని తన పద్యాలలో పొదిగి తెలుగు పద్యాల సొగసును తెలుగు భాషాసౌందర్యాన్ని తెలుగువారి పౌరుషాన్ని దిగంతాలకు వ్యాప్తి చేసి పద్యాన్ని పరుగెత్తించిన వాడు ,సాంఘిక దురాచారాలను మూఢనమ్మకాలను సామాజిక అసమానతలను అంటరానితనాన్ని ఎదిరించి తన కవిత కళాశక్తి మొత్తాన్ని నూతన సమాజ నిర్మాణానికి ధారపోసిన మహామనీషి, మహాకవి గుర్రం జాషువా. సంఘసంస్కరణ ఉద్యమ కవిగా, అభ్యుదయ కవిగా, దళిత కవిగా, స్త్రీవాద కవిగా, జాషువా అన్ని ఉద్యమాలు కలబోసుకున్న ఒక సంపూర్ణ మానవతావాద కవిగా అన్ని వర్గాల చేత ఆదరించబడ్డాడు. గిట్టని వారి చేత నిరంతరం అవమానించబడినవాడు కూడా.

"ఒకడు ప్రోత్సహింప నొక్కడు నిరసింప
నొకడు చేరబిలువ నొకడు తరుమ
మిట్ట పల్లములను మెట్టుచు నెట్టులో
పలుకులమ్మ సేవ స లిపినాడ" (నా కథ –2 పుట: 1398) అంటూ తన బాధను వ్యక్తం చేశాడు.

"మతపిచ్చిగానీ,వర్ణో
న్నతి గానీ స్వార్థ చింతనముగానీ నా
కృతులందుండదు శబ్దా
కృతి బ్రహ్మానందలక్ష్మి నృత్య మొనర్చున్ ( కొత్త లోకం. తొలి కోర్కె. పుట: 1291)

అంటూ ప్రకటించి జీవితాంతం ఆ నిబద్ధతతోనే రచనలు చేశాడు. ఈ వ్యాసం ప్రధానంగా జాషువా మాతృభాషాభిమానాన్ని వ్యవహారిక భాషపై జాషువా కున్న ప్రేమను ప్రధానంగా తెలియజేయటానికి ఉద్దేశించబడినది. ముఖ్యంగా గ్రామీణ యాసలు జాషువా సాహిత్యంలో ప్రథమ స్థానం వహించి ఆయన పద్యాల నడకను పదును తీర్చాయి. వ్యవహారిక భాషల పట్ల ఉదాసీన వైఖరిని అవలంబించే వారి తీరును జాషువా వ్యతిరేకించారు.

"వ్యవహారంబున భ్రష్టమయ్యూ రసభావ స్ఫూర్తి కల్పించు మా

ర్దవముల్ శబ్దములెన్నియో గలుగ శాస్త్ర జ్ఞానమాత్రుల్ పురా

కవితోన్మత్తు లెరుంగ జాలుదురె కుగ్రామీణ భాషాబ్దిలో

జెవులూరించు తెలుంగు పలుకుల జగాస్వారస్య రాహస్యమున్" ( గబ్బిలం -2 పుట:887)

అని శాస్త్ర జ్ఞాన మాత్రుల భాషా దారిద్ర్యాన్ని దుయ్యబట్టారు జాషువా. పద్యాలలోని భాష ప్రజల నిత్య వ్యవహారికంలో ఉపయోగించేది అనునిత్యం వాడే జాతీయాలను పదబంధాలను తన పద్యాలకు ఉపయోగించుకున్నాడు జాషువా.

"కృష్ణరాయుల వారి ఎడబాటు చీకట్లు ముసిరి దిక్కులలో మసలు వేళ

భూరి వాంగ్మయలక్ష్మి దారిబత్తెము తోడ దంజాపురము వంక దరలు వేళ

పచ్చ పచ్చని ముద్దు పళని ముద్దుల కైత శృంగారసము వర్షించు వేళ

వేంకటకవి తెలుగు పంకేరుహాక్షి కి శ్లేషో క్తులలవాటు సేయువేళ

మువ్వగోపాల దేవుని పూజ సేయ

ఘనుడు క్షేత్రయ్య కలమందుకొనిన వేళ

అపరరాయలు రఘునాథ నృపతి విభుడు

కట్టుకొన్నాడు సత్కీర్తి కుట్టిమంబు (గబ్బిలం -1)

తల్లికోట యుద్ధం తర్వాత విజయనగర సామ్రాజ్యం పతనమై అప్పటివరకు రాజాశ్రయాన్ని పొందిన కవిత్వం కళలు కవులు కళాకారులు క్రమంగా తంజాపురం వైపు తరలిపోవడాన్ని జాషువా భూరివాంగ్మయలక్ష్మి కట్టుబట్టలతో, దారిబత్తెము సంపాదించుకొని తంజాపురం వైపు తరలిపోయిందని చెబుతాడు. "దారిబత్తెం" అనే పదాన్ని ఉపయోగించి విజయనగర సామ్రాజ్య పతనాన్ని, తెలుగు సరస్వతి తంజావూరుకు తరలిపోవడాన్ని స్ఫురింపజేయగలిగాడు. పద్యంలోని మిగతా పాదాలన్నీ తెలుగు సాహిత్యాన్ని పోషించిన, తెలుగు కవులకు ఆశ్రయం కల్పించిన తంజావూరు రాజుల ప్రభావాన్ని పాఠకులకు తెలియజేస్తాయి. స్మశాన వాటిక, ఆంధ్రుడను ఒంటి ఖండికల్లో ఆయన వాడిన పదజాలం ఇటువంటిది. లేత ఇల్లాలి నల్లపూసల సౌరు గంగలలో కలిసిపోవడం, సత్కవీంద్రుని కమ్మని కలము నిప్పులలో కరిగిపోవడం , భూములేలు రాజన్యుల అధికార ముద్రికలు అంతరించడం, చిత్ర లేఖకుని కుంచెయు నశించడం ....., ఈ ఖండికలోనే ముదురు తమస్సు వంటి పదాలు, ఆయా పిల్ల గో రీలలో ఏ లేబుగ్గల సౌరు రూపరియనో ఏ ముద్దు నిద్రించెను... ఇటువంటి పదప్రయోగాల మూలంగానే జాషువా పద్యం తెలుగు సాహిత్యంలో పామర జనం నోళ్ళలో చిరస్థాయిగా నిలిచిపోయింది . దేశ్య పదాలు, పల్లె పదాలు జాషువా సాహిత్యం నిండా విస్తారంగా పరుచుకొని ఆయన సాహిత్యాన్ని అజరామరం చేశాయి. తెలుగు నుడికారపు సొంపు నాలుకల మీద నాట్యం చేసే విధంగా పద్యాన్ని పదునెక్కించిన జాషువా తిక్కన తర్వాత పామరుల భాషలో కవిత్వం రాసిన వాడు. తెలుగు సాహిత్యంలో వేమన తర్వాత అంతగా సమాజంతో మమేకమై సామాన్యుల భాషలో కవిత్వం రాసిన వాడు జాషువా. ఆయన రాసిన "నా కథ" చదువుతున్నప్పుడు మనకు ఈ విషయం స్పష్టంగా అర్థం అవుతుంది. వినుకొండ పరిసర ప్రాంతాలు చెట్లు చేమలు ప్రజలతో కూడిన జాషువాది ప్రత్యక్ష జ్ఞానం. తాను రాసిన ప్రతి అంశం సమాజంలో దర్శించింది. కేవలం పురాణాలు చదవడం వలన పండితుల నుండి అభ్యసించిన జ్ఞానం వలన మాత్రమే ఆయన కవిగా రాణించలేదు. ఫిరదౌసి, గబ్బిలం, ముంతాజ్ మహల్ కావ్యాల్లో ఆయన గాయపడ్డ హృదయం ఆవిష్కృతం అయితే, ముసాఫరులు గాంధీజీ, కొత్త లోకం, స్వయంవరం, గబ్బిలం ,నా కథ, మొదలైన కావ్యాల్లో

ఆయన సంఘసంస్కరణ అభిలాష బలంగా గోచరమవుతుంది. శివాజీ, బాపూజీ, నేతాజీ వంటి కావ్యాలు జాషువా దేశభక్తికి నిజాయితీకి తిరుగులేని నిదర్శనంగా నిలుస్తాయి. ఖండకావ్యాలు జాషువా సమకాలీన ప్రపంచ అవగాహనకు అ అద్దంపడతాయి.

"ఏబదార క్షరంబుల నెసక మెసగ
కలికి భాషకు తెలుగున కలవిగాక
అలవియే తాజి లావణ్య మభినుతింప
తదితరంబైన భాషావితానమునకు" (ముంతాజ్ మహలు)

అని తెలుగు భాష పై అవ్యాజమైన ప్రేమను ప్రకటించాడు. ఆంధ్రుడను అనే ఖండికలో పురాణ పురుషులు అయిన వ్యాసుడ్ని మా ఆస్థాన పండితుడని, రాముడు మా పొరుగువాడని, భీముడిని మా ఊరి సాము కాడని, త్యాగరాయుడిని మా ఇంటి గాయకుడని , కీర్తిస్తూ వారిని ఆంధ్రులకు మరింత సన్నిహితం చేశాడు. గబ్బిలాన్ని ప్రశంసిస్తూ... "బిడ్డలుగని పొలచ్చెడి దొడ్డతనంబున్న పులుగు దొరసానివి "అంటాడు. ఎవడారగించు అమృత భోజనంబున" అనే పద్యంలో ఈలేమ, ఇన్నారి, ఇన్నాతి, ఈఅమ్మ, గంజి బువ్వ, పూరిగుడిసె, ముదుకపంచే, కుక్కిపడక వంటి పదాలు జాషువా మాత్రమే ప్రయోగించగలడు. అలాగే పెరుగుతోటకూర విఖ్యాతపురుషులు వంటి ప్రయోగాలు, తిల్లిక వంటి అచ్చ తెలుగు పదాలు ఎన్నింటినో జాషువా పరిచయం చేశారు. "మూలుగు" పదాన్ని జాషువా శివాజీ కావ్యం లో ప్రయోగించినప్పుడు పండితులు సైతం ఇలాంటి ఒక పదం ఉన్నదా అని ఆశ్చర్య పోవడం చూసి పండితుల వ్యవహారిక భాషాజ్ఞానం పై అచ్చతెలుగు పదాల విషయంలో వారి నిర్లక్ష్యంపై ఒకింత అసహనం ప్రదర్శించారు. ఇదే సందర్భంలో క్రింది కులాల నిర్మాణం విషయంలో కూడా మహాపండితులకు ఎంత ఉదాసీనమో ఉదార స్వభావమో తెలియజేస్తూ "నా ఎరిగినంత మట్టుకు పండితులలో అనేకులకు మాల మాదిగ భేదమే తెలియదం"టారు. ప్రాచీన కవుల దగ్గర నుండి ఈ నిర్లక్ష్యం గమనించవచ్చు మూషిక మార్జాల సంవాదం లో తిక్కన బోయ వాడిని వర్ణిస్తూ "మాలడగ పద్దవానిని "అని ప్రయోగించాడు. ఆధునికులు కూడా అస్పృశ్యులు అని అర్థంలో మాల శబ్దాన్నే ప్రయోగించడం మనకు తెలిసిందే "మంచి యన్నది మాల అయితే మాల నేనగుదున్" "మాలవాడుచండాలుడు",(గురజాడ) అంతకు పూర్వమే ఆముక్తమాల్యద లోని మాల దాసరి కథ విషయంలో వేదం వారు చేసింది కూడా ఇదే. దీన్ని స్వర్గీయ ఎండ్లూరి సుధాకర్ తన గోసంగి కావ్యం లో ప్రస్తావించారు కూడా. మరొక విషయం జాషువా తెలుగు పదాలను గురించి మాట్లాడుతూ ఆదిభట్ల నారాయణ దాసు గారు కేవలం అచ్చ తెలుగులో ఒక గ్రంథం రాశారు అది తెలుగులో ఎవరికీ అర్థం కాదు ఇంగ్లీషులోకి అనువదించడానికి వీలులేదు కానీ తెలుగులో అర్థం అయ్యే భాషలో ఉన్నవి పానుగంటి, తిరుపతి కవులవి. కనుక వాటిని సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తే అవి దేశానికి ఉపయోగకరంగా ఉంటాయంటాడు (పుట -1641). జాషువాకి ఎక్కడ నుంచి వచ్చింది ఈ భావధార, కవితాభినివేశం అంటే అనేక కారణాలు కనిపిస్తాయి అందులో మొదటిది చిన్నతనం నుంచి తాను చేసిన సాహిత్య కృషి అనన్యసామాన్యమైనది. కవితా సాధనకు కఠోరంగా శ్రమించాడు జాషువా

"కంటబడ్డ పద్య కావ్యంబు సాధించి
చదవకుండనెపుడు వదలలేదు
కవిత చెప్పు వాడు గనుపింప నేయంబు
సేయకుండ వెడలనీ యలేదు". (నా కథ-1 )

అని అంటాడు పల్లె పదాలను ఆలకించి వాటినే పద్యంగా మలుచుకున్నాడు

"పట్టెడు పట్టెడు మాటలు
గట్టివి సాధించి పద్యగద్య శతజ్ఞుల్
దట్టించి శ్రోతలె ల్లరు
పిట్టల వలె బెదర నాలపించుచు నుంటిన్"

అని నా కథలో వివరిస్తాడు. రెండవదిగా తన తండ్రి చిన్నప్పుడే చెప్పిన గొల్ల సుద్దుల నుండి, తాను పొందిన ప్రేరణ, " నాయన గారు చెప్పు పలనాటికథలు మదిలోన "కొక్కురుకో"యని కూసి నా కవితకు తొలిసంధ్య ఘటించు నాటి లేఁబ్రాయమునందు" అని లేత వయసులోనే తన తండ్రి చెప్పే పలనాటి కథలు మూలంగా తన మదిలో కవితకు బీజం పడిందని ఒక సందర్భంలో చెబుతాడు జాషువా. మూడవ అంశం తాను అవమానింపబడిన సందర్భాలలో బాధ నుండి ఉపశమనం పొందడానికి తాను చదివిన కావ్యాలనుండి పొందిన ప్రేరణ.

"కంటికి కూర్కురాక పడకం బొరలాడుచు నాటి రాత్రి లో
నంటిన చింత వాయ రుచిరాంధ్ర కవిత్వ మరందధార లిం
టింటను జిల్కకరించిన కవిత్రయ నిర్మిత కావ్యరాజ మొం
దుంట బటింప జొచ్చితి రసోత్కటఘట్టములన్ గ్రమంబునన్" (నా కథ –1 పుట: 1373) ,

ఆ వీరరస ఘట్టాల ప్రభావం జాషువా కవిత్వం నిండా అలుముకొన్నది. ఆవేశంతోనే కర్ణుడికి జరిగిన అన్యాయాన్ని ప్రస్తావిస్తూ ....

రచ్చలకెక్కనీ క సమరంబున పూడ్చిన కర్ణుశక్తి నే
డేచ్చట చూసినం ప్రధవహించి సముజ్వలమై వెలుంగదే
కచ్చలసూయలు గళ నొకానొక కాలము దాచియుంచినన్
హెచ్చి తురంగలించి ధ్వజమెత్తక పోదు యుగాంతంబునన్

అంటూ ఆశాభావాన్ని వ్యక్తం చేస్తాడు. వీరచానమ్మ, జిజాబాయి వంటి ఖండికల్లోనూ, వీరాబాయి వంటి నాటకాల్లోనూ, నేతాజీ వంటి దీర్ఘకావ్యాల్లోనూ ఈ వీరరస ప్రభావం మనకు స్పష్టంగా కనిపిస్తుంది. నాలుగో అంశం... "వీధి భాగవతులు పెట్టిన భిక్షగా కల్పనా కథలు రక్తమున నినుక "అంటూ ఆయన చెప్పినట్లుగానే వాటి నుండి పొందిన ప్రేరణ... తరువాత మరీ ముఖ్యంగా ఫిరదౌసి ముంతాజ్ మహల్ వంటి కావ్యాలు రాయడానికి ప్రేరణగా.... బహుశా తన చిన్నప్పుడే వినుకొండలో అరబీ కైతలపోకడలు తురక కావ్యచాయలు గల గేయాలు కల్పించి వినిపించి తన హృదయంలో చెరగని ముద్ర వేసిన ఖాదర్ ఖాన్ అనే ముస్లిం కవి అయి ఉండవచ్చు. ఈ విషయాన్ని జాషువా తన నా కథ–1లో

"అరబీ కైతలపోకడల్ దుర క కావ్యచాయలేపారగా
పరభాషాసహనం బెరుంగని కళాపాషండ పాషాణముల్
గరుగన్ తీయని గేయముల్ దెలుగునన్ గల్పించి విన్పించు ఖా
దరుఖానున్ స్మరియింతువే కవుల ప్రస్తావంబులందేనియున్

అని వినుకొండను రాళ్లు కరిగే విధంగా తీయని గేయాలను కల్పించి పాడిన ఖాదర్ ఖాన్ గురించి ప్రశ్నించడంలో ఈ విషయం అర్థం అవుతుంది. ఇలా ఎన్నెన్నో అంశాలు జాషువాను ప్రభావితం చేశాయి అనిపిస్తుంది.

"సుద్దుల్ సెప్పుచు వీరగొల్లల యశంబున్ బాహు పాండిత్యమున్
ముద్దుల్ గారు విలక్షణంబైన బాణితో పాడి మా
పెద్దల్ వీరని పొంగిపోయదు భవద్వీరోత్సకత్వంబ కా
ప్రొద్దుల్ నిండిన కైతయై వలచే బాబు నన్ను బాల్యంబునన్ (నేతాజి కావ్యం, పుట:1029)

అని చెప్పుకున్నాడు. ఈ సందర్భంగా కవిపడే బాధను గురించి చెబుతూ

"యతులుం బ్రాసలు బుర్రలోన సకల వ్యాపారముల్ మాన్పి శా
శ్వత సంచారము జే యుచున్ ప్రకృతి దృశ్య శ్రేణి వర్ణించి మ

మ్మతి కింపగలవేమో చూడుమని దయ్యాలట్లు వేధించు దు
స్థితి కగ్గంబగు కైతగాని బ్రతుకిస్సి వద్దు ప్రత్యర్థికిన్" (నా కథ-1)

ప్రత్యర్థికి కూడా ఇటువంటి బ్రతుకు వద్దు అంటూ ఈస డించుకుంటాడు తెలుగు పదాలు పలుకుబళ్ళు తమని పద్యాల్లో అతికించమని దెయ్యాల వలె వెంట పడతాయని చెబుతాడు. చక్కటి తెలుగు నుడికారాన్ని పాడు చేస్తున్న వారిని మందలించాడు కమ్మని భావంగల పద్యం ఒక్కటి కూడా వ్రాయలేక అన్నింటిలో ముగ్ధమో, ప్రణయమో, అని ఉమ్మికలించే అపరభావుకులను తూ లనాడుతూ... మీది కూడా ఒక కవిత్వమేనా అని ప్రశ్నించాడు ఎందుకంటే యువతని తప్పుదోవ పట్టిస్తూ.-.- ఎవతుక కోసమో కుమిలి ఏడుస్తూ తన కవిత్వంలో ముత్యాలు రత్నాలు ఉన్నాయని ఊరిస్తూ కవిత్వం పేరుతో విసిగిస్తున్న అభావ కవులను ఈసడించుకోవడం మామూలు విషయం కాదు. జాషువాకి మాతృభాష పై అభిమానం మెండు. రాజ భాషలలో కన్నా రాష్ట్ర భాషలలోన రసమున్నదను యదార్థత నెరిగినవాడు జాషువా. ఆంగ్లేయులు పాలనలో మాతృభాషలు వెనుకబడిపోవడాన్ని , కవులు అనాధరణకు గురికావడాన్ని నిరసిస్తూ

"కలమునన్ కీర్తిశేషులకు గా యములీయ సమర్థులైన బ్ర
హ్మలు కవిరాజులట్టిడు లకన్నము లేదుగదమ్మ దేశ భా
షలు విలపించుచున్నవి విజాత్యాభిమానము చెంగలించెనో
చలమల మేల్కొసుంగు దొరసాని కుమారుల దిద్దుకొందువా

అని ప్రశ్నించాడు (ఖండకావ్యం- 1 సమదృష్టి)

ముఖ్యంగా వ్యవహార భాషను తన పద్యాలకు అణువుగా మార్చుకోవడంలో జాషువా ది అందెవేసిన చేయి . గబ్బిలంలో ఒక సందర్భంలో గుంటూరు నగరాన్ని వర్ణిస్తూ

"కంచర్ల శ్రీకృష్ణ గంధర్వుడేలిన నగ రంబు దున్నించి నారుపోసి
వినుకొండవిభుని రాయని భాస్కరుని కోట బురుజులూపున నేలకొరగ దన్ని
పల్నాటి దొరల శుంభత్ప్రతాపజ్వాల సాటి కెక్కని నాగులేటగలిపి
వినుతిగాంచిన కొండవీటి సామ్రాజ్యంబు ను క్కుకత్తుల బావి కప్పగించి

యుదుకునెత్తుట చేతులు గడుగుకొన్న
కాలపురుషుని పెనుదుండగములు తలచి
మనసు నలిగిన గుంటూరు మండలము
నరసిపోవమ్మ జన్మ ధన్యత వహింప (గబ్బిలం 1)

అని గబ్బిలానికి సూచిస్తూ.... నగరాన్ని దున్నించి నారు పోయడం, కోట బురుజులు ఊపున నేల కొరగదన్నడం, సాటికెక్కిన నాగులేట కలపడం, ఉక్కుకత్తుల బావి కప్పగించడం, ఉడుకునెత్తుట చేతులు కడుగుకొనడం.... వంటి ప్రయోగాలు చేయడం మూలంగా పద్యం వ్యవహారిక భాషా అభిమానుల మనోఫలకంపై స్పష్టంగా ముద్రించబడుతుంది. ఒక సందర్భంలో తన తల్లి గుర్రము లింగమాంబ గురించి చెబుతూ

"కొడుకుల కన్న స్వర్గములు గొప్పవిగావను నాడేమైన ప్రే
ముడి నవనాడులందొణికి పొంగులు వార స్వకీయ రక్తమున్
బిడిచి కుమాళ్ళ నోలి కనిపెంచిన గుర్రము లింగమాంబ మేల్
కడుపున బుట్టితిన్ గరుడుగట్టిన తెల్గుదనంబు దంబునన్" అంటాడు (నా కథ- 1 పుట: 1340)

నాడెము అంటే నడుమ మాలికందే నుంచి నేసడు సాలెవాని సాధన విశేషము. నేతన్న నాణ్యమైన వస్త్రం తయారు చేసే విధంగా తల్లి తన బిడ్డకు జన్మనిస్తుంది అనే సందర్భంలో "నాడేము" "కుమాళ్ల నౌలి" అనే పదాలు ప్రయోగించి స్వచ్ఛమైన తల్లి ప్రేమను వివరించాడు.

**సాహిత్య తరంగిణి**
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

మాతృభాషల కర్త మర్యాదలోనరించు సర్వ కళాశాల సాగుచోటు, నవనీతనిభమైన కవుల కమ్మని కలము వెరుపులే కావిర్భవించు చోటు .. తోడు నీడ లేనట్టి దుర్బలులకు వాసయోగ్యం కావాలంటాడు జాషువా.అలాగే మాతృభాషా సాహిత్యాల కోసం పరితపించిన రాజులను సైతం ఎల్లప్పుడూ జాషువా స్మరించుకుంటాడు ఒక సందర్భంలో కృష్ణ రాయలను స్మరిస్తూ

"భాషా సముద్ర కుంభ ప్రభుడవయ్యు విద్వత్ కవుల గారవించినావు,
ప్రతిపక్ష రాజ భార్గవుడవయ్యు వెన్ని చ్చుచో విడిపించినావు
వైరి రాన్మకుట శుంభత్పదాబ్జుండవయ్యు పెద్దన్న పదము సేవించినావు
అర్థార్థి జనకల్పకానోకహమయ్యు సత్కృతులకు జేయి సాచినావు

ఔర! శ్రీకృష్ణరాయ నియంత వాని
దివికి నర్పించుకున్న మా దేశ జనుల
భాగ్యహీనత నొక్కి చెప్పంగ లేక
చిలువ రాయడు వేయినాల్కలు వహించే"

అంటాడు. (కృష్ణదేవరాయలు ఖండకావ్యం 2) పాశ్చాత్య సాహిత్యపు మోజులో పడి దాని గొప్పతనాన్ని విశేషంగా ప్రచారం చేస్తూ, ఆయా కవులను గౌరవిస్తూ, స్థానిక కవులను వారి కావ్యాలను విస్మరించే కుహనా పండితులను విమర్శించాడు జాషువా. మన మహాకవులకంటే వారేమీ గొప్పవారు కాదంటూ

"పోటీసేయ సమర్థుల య్యేదరే మా ముక్కుతిక్కన్నతో
మేటుల్ షేకుసుపీయరుల్ బయ రనల్ మిల్టన్లు గోల్డ్ స్మితుల్
నాటైనారు స్వకీయులైన కవు లీనాడన్యభాషా కవుల్
నే టై రక్కట! కాలమాంత్రికుని ప్రభావంబునన్ (గబ్బిలం 2)

అని ఇదంతా కాలమాంత్రికుని ప్రభావం మాత్రమే అని నిట్టూర్పు విడుస్తాడు.

**ముగింపు**: సమకాలీన సమాజంలో తన ముందు మతం పేరుతో ఆచారాల పేరుతో సంప్రదాయాల పేరుతో జరుగుతున్న ప్రతి అరాచకాన్ని జాషువా ప్రశ్నించాడు తన ముందు తరాల గొప్ప సంస్కర్తలు అనబడే వాళ్ళు ప్రశ్నించడానికి భయపడిన అన్ని మూఢవిశ్వాసాలను ఎదిరించి ప్రశ్నించి తన రచనలతో వాటిని ఎండగట్టిన మేరునగధీరుడు జాషువా

"ఎమ్ములను బిండి మూలుగు లిగిరిపోవ
కృషి యొనర్చెడు పశువుల నెండగట్టి
రాతినందికి గంధపుపూత బూసి
మ్రొ క్కుచున్నది భువనంబు మోకరించి (ఆవేదన:పుట 584. ఖండకావ్యం:2)

అని మహాకవి మాత్రమే ధైర్యంగా అనగలరు. అయితే తనకు మిగతా కుహనా సంఘసంస్కర్తలు అనే వారికున్నట్లుగా కుల సంఘాల అభిమానులు, గతించిన తర్వాత కూడా తరతరాలుగా మోసేవారు, మామూలు రచయితలను కూడా యుగకర్తలుగా నవయుగ వైతాళికులుగా చిత్రించే మేధావులైన విమర్శకులు, లేకపోవడం చేత జాషువా మహాకవి కేవలం కవిగా మాత్రమే చరిత్రలో స్థిరపడటం కుట్రపూరితమైన అంశం. కవిగానే కాకుండా ఆయనను మొదటగా సంఘసంస్కర్తగానూ గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది .తాను 1937లో మొదలుపెట్టి 1965 వరకు సుమారుగా 200 శీర్షికలతో వెలువరించిన ఏడు ఖండకావ్య సంపుటాల్లో , గబ్బిలం2 వంటి కావ్యాల ద్వారా ఆ మహాకవి ఎన్ని ప్రశ్నలను సమాజంపై సంధించారో మనందరికీ తెలిసినదే స్త్రీల దుస్థితి, గురించి దళిత హక్కుల గురించి, మతచాందసవాదులను గురించి, నీతిలేని సమాజాన్ని గురించి, ఆయన వేసిన ప్రశ్నలు నేటికీ ప్రశ్నలుగానే మిగిలిపోవడం అత్యంత

విషాదకరం. ఈ సామాజిక విప్లవకారుడి రచనలు నేటికీ అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతో ఉంది జాషువా ప్రతి రచనను చదివి అవగాహన చేసుకుని ఆయన కోరుకున్న సమాజం కోసం పాటుపడాల్సిన అవసరం ప్రతి యువకుడికి ఉంది చివరిగా ... ఆదికాలంలో వేమన అనంతర కాలంలో గురజాడ ఆధునిక కాలంలో జాషువా.... ఈ ముగ్గురే నిజమైన ప్రజా కవులు. సమస్త ప్రజానీకాన్ని పరిగణలోకి తీసుకొని కవిత్వం రాసిన మహాకవులు. సమ సమాజం అంటే అందరూ సమాన గౌరవంతో బ్రతకాలని ఆశించి కవిత్వం రాసిన వారు. భయంకరమైన కులాన్ని అలాగే ఉంచి కులం భావజాలం మీద నిర్మించబడిన ఆధిపత్యాన్ని అలాగే వదిలేసి కేవలం భౌతికంగా కనిపించే ఆర్థిక అసమానతలను ప్రశ్నించేవాళ్లు ప్రజా కవులో మహాకవులో ఎంత మాత్రం కాదు. ఇవాళ ఆర్థిక సమానత్వం సాధించాలనుకున్న సమాజంలో ఇంకా అసాంఘిక శక్తులు కులం పేరుతో సమాజాన్ని చీల్చి చెండాడుతున్నాయి అందుకే దానికి ప్రతిగా జాషువా సాహిత్యం, దాని అధ్యయనం, అవగాహన ఈనాటికి అత్యవసరమే.

"సమరస భావ నిశ్చల పరిశ్రమకు బ్రహ్మాండంబులున్ముఖం బయినదాక
వ్యత్యం బయిన తీవ్రస్పృశ్యతాజా డ్యంబన్ని విధాల రూపరిన దాక
నా జాతి నా యూరు నా దేశమను పొంగు స్వాభిమానము శూన్యమైనదాక
విశ్వ సౌభ్రాత్రము వెలయుంచు ఐక్య సంఘ వ్యాప్తి దిశల పెంపారుదాక

జ్ఞానమత స్వేచ్ఛ నల్వురకును
ఏకరీతిగా లభించినందాక రాదు
భావి భారత కల్యాణ పరమ సుఖము
కాక చల్లారదెపుడు సంగ్రామమఖము"

అంటూ విశ్వశాంతి ప్రాధాన్యాన్ని వెలుగెత్తి చాటినవాడు జాషువా.

(సెప్టెంబరు 28, మహాకవి గుఱ్ఱం జాషువా జయంతి సందర్భంగా)

**ఆధార గ్రంథాలు:**

జాషువా సర్వలభ్యరచనల సంకలనం, మనసు ఫౌండేషన్, బెంగుళూరు

సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# జనార్దనాష్టకం – అష్టవిధ శృంగార నాయికల విశ్లేషణ

– బి. చంద్ర బాబు

పరిశోధక విద్యార్థి

ఆంధ్రప్రదేశ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం

Email: chandrachandu164@gmail.com

**1. వ్యాస సంగ్రహం:**

కందుకూరి రుద్రకవి రచించిన 'జనార్దనాష్టకం' ఎనిమిది పద్యాలతో కూడిన విశిష్టమైన భక్తిశృంగార కావ్యభాగం. కందుకూరులో కొలువై ఉన్న జనార్దనస్వామిని ఉద్దేశించి రచించిన ఈ అష్టకంలో కవి అష్టవిధ శృంగార నాయికలను ఆధారంగా చేసుకుని భక్తి, ప్రేమ, విరహం, నిరీక్షణ, అలక, ఆత్మార్పణ వంటి భావాలను వ్యక్తీకరించాడు. సాధారణ లౌకిక శృంగారంలో నాయికకు నాయకునిపై కోపం, అలక, అధికారం, అసూయ వంటి భావాలు ప్రధానంగా కనిపిస్తాయి. అయితే జనార్దనాష్టకంలో అదే నాయికాభావాలు దైవప్రేమగా పరివర్తనం చెందుతాయి. స్వాధీనపతిక, విప్రలబ్ధ, విరహోత్కంఠిత, అభిసారిక, ఖండిత, కలహాంతరిత, ప్రోషితభర్తృక, వాసకసజ్జిక అనే ఎనిమిది నాయికా భేదాలను కవి జనార్దనుని పట్ల భక్తి భావంతో చిత్రించాడు. ప్రతి నాయికలోనూ లౌకిక శృంగార లక్షణాల కంటే భగవంతుని పట్ల అనన్యమైన ప్రేమ, నిరీక్షణ, ఆత్మార్పణ, దైవానుభూతి ప్రధానంగా వ్యక్తమవుతాయి. అందువల్ల జనార్దనాష్టకం అష్టవిధ శృంగార నాయికా భావాలను భక్తిశృంగారంగా మలిచిన విశిష్ట రచనగా నిలుస్తుంది.

**2. కీలక పదాలు:**

జనార్దనస్వామి, అష్టవిధ శృంగార నాయికలు, భక్తిశృంగారం, దైవప్రేమ, నాయికాభావం, స్వాధీనపతిక, విప్రలబ్ధ, విరహోత్కంఠిత, అభిసారిక, ఖండిత, కలహాంతరిత, ప్రోషితభర్తృక, వాసకసజ్జిక, విరహం, నిరీక్షణ, ఆత్మార్పణ, భక్తి.

**3. ఉపోద్ఘాతం:**

తెలుగు సాహిత్యంలో భక్తి, శృంగారం పరస్పర విరుద్ధమైన భావాలుగా కాకుండా, ఒకదానిలో మరొకటి అంతర్లీనంగా వ్యక్తమయ్యే సాహిత్య ప్రక్రియలుగా పరిణమించాయి. ముఖ్యంగా వైష్ణవ భక్తి సంప్రదాయంలో భగవంతుని పట్ల భక్తునికి కలిగే అనురాగం, విరహం, నిరీక్షణ, ఆత్మార్పణ, మానసిక ఉత్కంఠ వంటి భావాలు మానవ ప్రేమానుభవాలకు సమీపంగా వ్యక్తీకరించబడ్డాయి. భక్తుడు–భగవంతుని సంబంధాన్ని నాయక–నాయికా సంబంధంతో పోల్చి, లౌకిక శృంగారంలోని భావాలను దైవానురాగానికి అన్వయించడం ఈ సంప్రదాయంలోని ముఖ్యమైన సాహిత్య లక్షణంగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో 'జనార్దనాష్టకం' భక్తిశృంగారానికి విశిష్టమైన ఉదాహరణగా పరిశీలించదగిన రచన.

కందుకూరి రుద్రకవి రచించిన జనార్దనాష్టకం ఎనిమిది పద్యాలతో నిర్మితమైనప్పటికీ, భావపరంగా విస్తృతమైన అనుభూతిని వ్యక్తం చేస్తుంది. కందుకూరులో కొలువైన జనార్దనస్వామిని నాయకునిగా స్వీకరించి, అష్టవిధ శృంగార నాయికా భావాలను ఒక్కొక్క పద్యంలో ఒక్కొక్క రూపంగా కవి ప్రతిష్ఠించాడు. స్వాధీనపతిక, విప్రలబ్ధ, విరహోత్కంఠిత, అభిసారిక, ఖండిత, కలహాంతరిత, ప్రోషితభర్తృక, వాసకసజ్జిక అనే నాయికా భేదాలు సాధారణంగా మానవ నాయక–నాయికల మధ్య ఏర్పడే ప్రేమసంబంధంలోని వివిధ మానసిక స్థితులను సూచిస్తాయి. అయితే జనార్దనాష్టకంలో అవే భావాలు భగవంతుని పట్ల వ్యక్తమవడం వల్ల వాటి స్వరూపంలో ఒక ముఖ్యమైన పరివర్తన చోటుచేసుకుంటుంది.

లౌకిక శృంగారంలో నాయికకు నాయకునిపై అధికారం, అలక, కోపం, అసూయ, నిరసన వంటి భావాలు సహజంగా ఉంటాయి. కానీ దైవాన్ని నాయకునిగా స్వీకరించిన సందర్భంలో నాయికకు సంపూర్ణ అధికారం సాధ్యపడదు. భగవంతుని సర్వశక్తిమత్వాన్ని అంగీకరించిన భక్తురాలు తన భావాలను పూర్తిగా ఆయనకు సమర్పించుకుంటుంది. అందువల్ల జనార్దనాష్టకంలోని నాయికా భావాల్లో అలక ఉన్నప్పటికీ అహంకారం కనిపించదు; విరహం ఉన్నప్పటికీ నిరసన లేదు; కోపం ఉన్నప్పటికీ దైవనిరాకరణ లేదు; నిరీక్షణ ఉన్నప్పటికీ స్వార్థపూరితమైన హక్కుబావం కనిపించదు. ఈ మార్పే జనార్దనాష్టకంలోని భక్తిశృంగారానికి ప్రధానమైన అంతర్గత తాత్త్విక లక్షణంగా గుర్తించవచ్చు.

ఈ రచనలో కవి అష్టవిధ నాయికా భేదాలను కేవలం శాస్త్రీయ లక్షణాల ప్రదర్శన కోసం ఉపయోగించలేదు. వాటి ద్వారా భక్తుని అంతర్మానసిక స్థితులను క్రమంగా ఆవిష్కరించాడు. జనార్దనుని దర్శించాలనే ఆకాంక్ష, ఆయన రాక కోసం ఎదురుచూపు, రాకపోవడం వల్ల కలిగే విరహం, ఇతర స్త్రీతో ఉన్నాడనే భావనలో కలిగే అసూయ, అలక, తిరిగి తన వద్దకు రావాలనే ఆకాంక్ష, ఆయన సన్నిధిలో పొందే ఆనందం వంటి అనేక మానసిక స్థితులు నాయికా రూపాల ద్వారా వ్యక్తమవుతాయి. కాబట్టి ఈ ఎనిమిది నాయికలను కేవలం శృంగారశాస్త్రంలోని వర్గీకరణలుగా కాకుండా, భక్తుని దైవానుభూతి యొక్క ఎనిమిది మానసిక దశలుగా కూడా పరిశీలించవచ్చు.

జనార్దనాష్టకంలోని మరో ముఖ్యమైన లక్షణం ప్రకృతి, శరీరభావన, దృశ్యకల్పన, భావోద్వేగం మొదలైన అంశాలు పరస్పరం మిళితమై దైవానుభూతిని నిర్మించడం. ముఖ్యంగా వాసకసజ్జిక వంటి నాయికా రూపంలో బాహ్య అలంకరణల కంటే ప్రకృతిలోని జాజిపూలు, మేఘవర్ణం, వెన్నెల వంటి దృశ్యాలు నాయిక మనోభావాలకు ప్రతీకలుగా మారుతాయి. దీనివల్ల కవి శృంగారాన్ని కేవలం శరీరానుభూతి స్థాయిలో నిలపకుండా, దానిని అంతర్ముఖమైన భక్తానుభూతిగా పరివర్తనం చేసిన విధానం స్పష్టమవుతుంది.

అందువల్ల 'జనార్దనాష్టకం – అష్టవిధ శృంగార నాయికల విశ్లేషణ' అనే పరిశీలనలో ప్రధానంగా నాయికా భేదాల శాస్త్రీయ స్వరూపం, జనార్దనాష్టకంలోని వాటి రూపాంతరం, లౌకిక శృంగారానికి–భక్తిశృంగారానికి మధ్య ఉన్న తేడా, నాయికా భావాల వెనుక వ్యక్తమయ్యే భక్తి తత్త్వం, కందుకూరి రుద్రకవి కవితా వైశిష్ట్యం వంటి అంశాలను తార్కికంగా విశ్లేషించవచ్చు. ఈ దృష్టితో పరిశీలించినపుడు జనార్దనాష్టకం అష్టవిధ శృంగార నాయికా భావాలను దైవప్రేమ, విరహభక్తి, ఆత్మార్పణలతో సమన్వయపరిచిన ప్రత్యేకమైన భక్తిశృంగార రచనగా అవగాహనకు వస్తుంది.

### 4. వ్యాస విశ్లేషణ

### 4.1 జనార్దనాష్టకం – కందుకూరి రుద్రకవి

కందుకూరి రుద్రకవి పదహారవ శతాబ్దానికి చెందిన ప్రముఖ తెలుగు కవి. కొందరు సాహిత్య చరిత్రకారులు ఆయనను శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంతో సంబంధం ఉన్న కవిగా పేర్కొంటారు. ఆయన రచనల్లో *'సుగ్రీవ విజయం'*, *'నిరంకుశోపాఖ్యానం'* ముఖ్యమైనవి. అయితే రుద్రకవి కవితా ప్రతిభ, భావ వైవిధ్యం, భక్తిశృంగార దృష్టి విశేషంగా ప్రతిఫలించిన రచన *'జనార్దనాష్టకం'*. వేటూరి ప్రభాకరశాస్త్రి సంపాదించిన చాటుపద్యమణిమంజరిలో కూడా ఈ రచనలోని పద్యాలు ప్రస్తావించబడినట్లు తెలుస్తుంది. ప్రకాశం జిల్లాలోని కందుకూరులో కొలువైన జనార్దనస్వామిని ఉద్దేశించి రచించబడిన ఈ అష్టకంలో ఎనిమిది పద్యాల ద్వారా ఎనిమిది రకాల శృంగార నాయికా భావాలను కవి ఆవిష్కరించాడు.

జనార్దనాష్టకాన్ని పరిశీలించినపుడు కవి కేవలం అష్టవిధ శృంగార నాయికా లక్షణాలను ప్రదర్శించడమే తన ఉద్దేశంగా పెట్టుకోలేదని తెలుస్తుంది. మానవ ప్రేమలో కనిపించే స్వాధీనత, విరహం, నిరీక్షణ, అలక, అసూయ, కలహం, పునర్మిళనాభిలాష వంటి భావాలను భగవంతుని పట్ల భక్తి అనుభూతితో అనుసంధానించాడు. అందువల్ల ప్రతి పద్యంలోనూ శృంగార భావం ఒక దశలో భక్తిశృంగారంగా పరిణమిస్తుంది. నాయకుడు మానవుడు కాకుండా జనార్దనుడు కావడం వల్ల నాయిక భావాల్లోనూ ఒక అంతర్గత మార్పు కనిపిస్తుంది. ఆమెకు కోపం వచ్చినా దైవాన్ని నిరాకరించదు; విరహం కలిగినా భక్తిని విడిచిపెట్టదు; అసూయ కలిగినా సంపూర్ణ అధికారం ప్రకటించదు. చివరకు అన్ని భావాలు జనార్దనుని పట్ల ఆత్మార్పణలోనే సమన్వయమవుతాయి.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

**4.2 స్వాధీనపతిక:**

స్వాధీనపతిక నాయిక సాధారణంగా నాయకునిపై తనకు అనుకూలమైన స్థాయి లేదా ఆధిపత్యాన్ని కలిగి ఉంటుంది. నాయకుడు ఆమెను అనుసరించడం, ఆమె కోరికలను తీర్చడం, ఆమెకు అనుకూలంగా ప్రవర్తించడం ఈ నాయికా స్వరూపానికి ప్రధాన లక్షణాలు. అయితే జనార్దనాష్టకంలో ఈ లౌకిక స్వాధీనత దైవసాన్నిధ్యానందంగా పరివర్తనం చెందుతుంది.

మా. సిరులు మించిన పసిమిబంగరు జిలుగుదుప్పటి జారఁగా
చరణపద్మముమీఁద, దేహము చంద్రకాంతుల దేరఁగా
మురువుచూపఁగ వచ్చినావో మోహనాకృతి మీరఁగా
గరుడవాహన! దనుజమర్దన! కందుకూరి జనార్దనా! *(కందుకూరి రుద్రకవి, 1960, 1)*

ఈ పద్యంలో జనార్దనుని దివ్యసౌందర్యాన్ని కవి దృశ్యరూపంలో ఆవిష్కరించాడు. బంగారు కాంతులతో మెరిసే వస్త్రం, పద్మాలవంటి పాదాలు, చంద్రకాంతులతో ప్రకాశించే దేహం, మోహింపజేసే రూపం మొదలైన వర్ణనల ద్వారా నాయకుని దివ్యరూపం నాయిక కళ్ల ముందు నిలుస్తుంది. ఇక్కడ నాయిక నాయకునిపై ఆజ్ఞాపూర్వకమైన అధికారం ప్రదర్శించదు. జనార్దనుడు తన సమీపానికి రావడమే ఆమెకు అత్యంత ఆనందాన్ని కలిగిస్తుంది.

సాధారణ స్వాధీనపతికలో నాయకుడు నాయికకు అనుకూలంగా ఉండటం ద్వారా ఆమె స్వాధీనత వ్యక్తమవుతుంది. కానీ ఇక్కడ భక్తురాలి దృష్టిలో భగవంతుడు తన సమీపానికి రావడమే ఆయన తనకు లభించినట్లుగా భావించే పరమానందం. పరమాత్మను భక్తుడు నిజంగా తన ఆధీనంలోకి తెచ్చుకోలేడు. అయితే భక్తి సంప్రదాయంలో భగవంతుడు భక్తుని ప్రేమకు లొంగినట్లుగా అనుభవించబడతాడు. ఈ భావమే ఇక్కడ స్వాధీనపతిక నాయికకు కొత్త అర్థాన్ని అందిస్తుంది.

అందువల్ల ఈ పద్యంలో స్వాధీనత అనేది నాయికా ఆధిపత్యం కాదు; దైవసన్నిధి ద్వారా భక్తురాలికి లభించిన ఆత్మానందం. కవి లౌకిక నాయికా లక్షణాన్ని దైవభక్తి అనుభూతిలోకి పరివర్తనం చేసిన తీరు ఈ పద్యంలో ప్రధానమైన పరిశోధనా అంశంగా గుర్తించవచ్చు.

**4.3 విప్రలబ్ధ:**

నాయకుడు వస్తానని మాట ఇచ్చి రాకపోవడంతో మోసపోయిన నాయికను విప్రలబ్ధ అంటారు. నాయకుని రాక కోసం ఎదురుచూసి, అతను రాకపోవడంతో నిరాశ చెందడం, కోపపడడం, అలంకరణలను విడిచిపెట్టడం వంటి లక్షణాలు సాధారణంగా ఈ నాయికకు సంబంధించినవి. జనార్దనాష్టకంలో ఈ భావానికి కవి ప్రత్యేకమైన భక్తి పరిమాణాన్ని అందించాడు.

మా. ఆనపెట్టిన రాకపోతివి ఆయెబో అటుమొన్ననూ
పూనిపిలువఁగ వినకపోతివి పొంచిపోవుచు మొన్ననూ
నేనుచూడగ గడచిపోతివి నీటుచేసుక నిన్ననూ
కానిలేరా దనుజమర్దన! కందుకూరిజనార్దనా! *(కందుకూరి రుద్రకవి, 1960, 2)*

ఈ పద్యంలో నాయిక జనార్దనుడు వస్తానని చెప్పి రాకపోవడాన్ని, తాను పిలిచినా పట్టించుకోకపోవడాన్ని, తన కళ్ల ముందుగా వెళ్లిపోయినా తన దగ్గరకు రాకపోవడాన్ని గుర్తుచేస్తుంది. ఈ సందర్భంలో ఆమెకు కలిగిన బాధ, నిరాశ స్పష్టంగా కనిపిస్తాయి. అయితే సాధారణ విప్రలబ్ధ నాయికలో కనిపించే తీవ్ర నిరసన ఇక్కడ కనిపించదు.

ముఖ్యంగా "కానిలేరా" అనే పదబంధం పరిశోధనాత్మకంగా పరిశీలించదగినది. పైకి ఇది నిరాశ, అలక, అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు కనిపిస్తుంది. కానీ అంతర్లీనంగా చూస్తే అందులో సంపూర్ణ నిరాకరణ లేదు. "వచ్చినా రాకున్నా నీ ఇష్టమే" అనే సమర్పణ భావం ఇందులో దాగి ఉంది. భక్తురాలు జనార్దనునిపై బాధను వ్యక్తం చేసినా, ఆయనను తన జీవితంలోనుంచి తొలగించే స్థితిలో లేదు.

అందువల్ల ఇక్కడ విప్రలబ్ధ నాయికా భావం దైవంపై కోపంగా కాకుండా, దైవసాన్నిధ్యం లభించక కలిగిన భక్తుని అసహాయతగా మారింది. భగవంతుని రాక కోసం ఎదురుచూడటం, రాకపోయినా ఆయనను విడిచిపెట్టలేకపోవడం భక్తిశృంగారంలోని ప్రధాన లక్షణంగా ఈ పద్యంలో ప్రతిఫలిస్తుంది.

### 4.4 విరహోత్కంఠిత:

నాయకుని రాక కోసం ఎదురుచూస్తూ, ఆయన వియోగంతో మానసికంగా కలత చెందే నాయిక విరహోత్కంఠిత. ఆమెకు నాయకుని జ్ఞాపకం నిరంతరం ఉంటుంది. నాయకుడు ఎప్పుడు వస్తాడో అనే నిరీక్షణ, అతని దర్శనాభిలాష, అతని గురించి వినిపించే ప్రతి వార్త పట్ల ఆసక్తి ఈ నాయికా స్వరూపానికి ఆధారం.

మా. నిన్నరాతిరి చవికలోపల నీవు చెలి కూడుంటిరా
ఉన్నమార్గములన్నియును నే నొకతెచేతను వింటిరా
విన్నమాత్రము గాదురా నిను వీథిలో కనుఁగొంటిరా
కన్నులారా దనుజమర్దన! కందుకూరిజనార్దనా! *(కందుకూరి రుద్రకవి, 1960, 3)*

ఈ పద్యంలో జనార్దనుడు మరొక స్త్రీతో ఉన్నాడనే వార్త నాయికకు వినిపిస్తుంది. అంతేకాక తాను ఆయనను వీధిలో చూసినట్లు చెబుతుంది. సాధారణ విరహోత్కంఠిత నాయిక తన నాయకునిపై ప్రశ్నలు సంధించవచ్చు. తనను ఎందుకు విడిచాడని నిలదీయవచ్చు. అయితే ఇక్కడ అలాంటి హక్కుబావం కనిపించదు.

"విన్నాను", "చూశాను" అనే అనుభవాలకే నాయిక తన భావాన్ని పరిమితం చేస్తుంది. జనార్దనుని మరొక స్త్రీతో చూడటం ఆమెకు బాధ కలిగించినప్పటికీ, ఆయనను నిందించదు. ఈ మౌన స్వీకారం భక్తి యొక్క లోతును సూచిస్తుంది. భగవంతుని సాన్నిధ్యం అందరికీ లభించవచ్చనే భావాన్ని భక్తురాలు అంగీకరించినా, తనకు ఆయన దర్శనం కావాలనే కోరిక మాత్రం తగ్గదు.

కాబట్టి ఇక్కడ విరహోత్కంఠిత భావం దైవదర్శనాభిలాషగా మారుతుంది. భగవంతుని దర్శనం లభించకపోవడం భక్తునికి విరహంగా అనిపిస్తుంది. ఆయన ఎక్కడ ఉన్నా, ఎవరిని అనుగ్రహించినా, తన కళ్లకు ఆయన దర్శనం కావాలనే కోరికే ప్రధానంగా ఉంటుంది. ఈ విధంగా కవి విరహాన్ని భక్తి యొక్క అంతర్ముఖ అనుభూతిగా తీర్చిదిద్దాడు.

### 4.5 అభిసారిక:

అభిసారిక నాయిక నాయకుని వద్దకు తానే స్వయంగా వెళ్లే నాయిక. ప్రేమాభిలాషతో సామాజిక, భౌతిక, ప్రకృతి సంబంధమైన అడ్డంకులను కూడా అధిగమించి నాయకుని చేరుకోవడం ఆమె లక్షణం. ఈ నాయికలో ప్రేమ యొక్క తీవ్రత, ఆతురత, సంకల్పం ప్రధానంగా ఉంటాయి.

మా. దబ్బులన్నియు తెలుసుకొంటిని తప్పుబాసలు సేయకూ
మబ్బుదేరెడికన్నుగవతో మాటిమాటికి డాయకూ
ఉబ్బుచేసుక తత్తరంబున నొడలిపై చెయి వేయకూ
గబ్బితనమున దనుజమర్దన! కందుకూరి జనార్దనా! *(కందుకూరి రుద్రకవి, 1960, 4)*

ఈ పద్యంలో నాయిక జనార్దనునితో నేరుగా సంభాషిస్తుంది. ఆయన తప్పుడు మాటలు చెప్పవద్దని, తొందరపడి తనను సమీపించవద్దని చెబుతుంది. పైకి చూస్తే ఇది సంకోచం, ఆతురత, ప్రేమ, భయం కలగలిసిన మానసిక స్థితిగా కనిపిస్తుంది.అభిసారిక సాధారణంగా నాయకుని వద్దకు వెళ్లే ధైర్యాన్ని ప్రదర్శిస్తుంది. కానీ ఈ పద్యంలో భక్తురాలి దృష్టిలో పరిస్థితి కొంత భిన్నంగా ఉంటుంది. పద్నాలుగు లోకాలకు అధిపతియైన జనార్దనుడు తన వద్దకు వస్తే, ఆ దైవానందాన్ని తాను భరించగలదా అనే ఉత్కంఠ కనిపిస్తుంది. అందువల్ల ఇక్కడ బాహ్య అడ్డంకుల కంటే అంతరంగంలోని దైవానుభూతి తీవ్రత ప్రధానమవుతుంది.

ఇది జనార్దనాష్టకంలోని భక్తిశృంగార పరివర్తనకు మంచి ఉదాహరణ. లౌకిక అభిసారికలో నాయకుని చేరుకోవాలనే కోరిక ఉంటే, ఇక్కడ భక్తురాలికి భగవంతుని సాన్నిధ్యం లభించే క్షణమే అత్యంత గొప్ప అనుభూతి. కాబట్టి అభిసారిక భావం దైవసాన్నిధ్యాన్ని స్వీకరించడానికి భక్తుని అంతరంగం సిద్ధమయ్యే స్థితిగా రూపాంతరం చెందింది.

**4.6 ఖండిత:**

నాయకుడు మరొక స్త్రీతో గడిపి తన వద్దకు వచ్చినప్పుడు అతనిపై కోపం, అసూయ, బాధ వ్యక్తం చేసే నాయిక ఖండిత. నాయకుని శరీరంపై కనిపించే ఇతర స్త్రీకి సంబంధించిన అలంకరణలు, గోళ్ల గుర్తులు, కుంకుమ మొదలైన వాటిని చూసి ఆమె ప్రశ్నిస్తుంది. ఈ ప్రశ్నల వెనుక ప్రేమతో కూడిన అసూయ ఉంటుంది.

మా. బిత్తరమ్మిన మొలకకెంపులు పెదవినెవ్వతె ఉంచెరా
గుత్తమైనమిటారి గుబ్బల గుమ్మ యెవ్వతె మెచ్చెరా
చిత్తగించక జీరువారను చెక్కిలెవ్వతె నొక్కెరా
కత్తిగోరుల దనుజమర్దన! కందుకూరి జనార్దనా! *(కందుకూరి రుద్రకవి, 1960, 5)*

జనార్దనుని పెదవులపై కనిపించే ఎరుపు, ఛాతిపై కనిపించే అలంకరణ, చెక్కిలిపై గోళ్ల గుర్తులను చూసి నాయిక ప్రశ్నిస్తుంది. ఈ ప్రశ్నలలో జనార్దనుడు మరొక స్త్రీతో ఉన్నాడనే బాధ, అసూయ స్పష్టంగా కనిపిస్తాయి.

అయితే ఆమె ప్రశ్నలు సవాలు చేసే స్వరంతో ఉండవు. తన బాధను వ్యక్తం చేస్తూనే జనార్దనుని దైవత్వాన్ని పూర్తిగా మరచిపోదు. ఇదే ఈ పద్యంలోని ప్రధానమైన అంతర్గత వైరుధ్యం. ఒకవైపు మానవ నాయికకు సహజమైన అసూయ; మరోవైపు దైవంపై సంపూర్ణ ఆధారపడిన భక్తి. ఈ రెండు భావాలు పరస్పరం ఢీకొనకుండా ఒకే అనుభూతిలో కలిసిపోతాయి.

ఇక్కడ ఖండిత భావం దైవానురాగంలోని వ్యక్తిగత స్వాధీనాభిలాషగా కనిపిస్తుంది. భగవంతుడు అందరికీ చెందినవాడైనా, భక్తురాలు ఆయనను తనకు మాత్రమే సన్నిహితుడిగా అనుభవించాలనుకుంటుంది. అందువల్ల అసూయ ఉద్భవిస్తుంది. కానీ ఆ అసూయలో అహంకారం కంటే ప్రేమే బలంగా ఉంటుంది. కవి ఖండిత నాయికా భావాన్ని ఈ విధంగా భక్తి యొక్క సున్నితమైన మానసిక స్థితిగా మలిచాడు.

**4.7 కలహాంతరిత:**

నాయకునితో కలహించి అతన్ని దూరం చేసిన తర్వాత, అతని వియోగాన్ని భరించలేక పశ్చాత్తాపపడే నాయిక కలహాంతరిత. కోపావేశంలో పలికిన మాటల వల్ల నాయకుడు దూరమయ్యాక, తన చర్యకు తానే బాధపడటం ఈ నాయికకు ప్రధాన లక్షణం.

మా. అండబాయక కూడియుంటివి ఆయె బోయెను నాటికీ
ఖండి మండిపడంగ నేటికి కదలు మెప్పటిచోటికీ
ఉండరా నీమాటలకు నే నోర్వఁజాలను మాటికీ
గండిదొంగవు దనుజమర్దన! కందుకూరి జనార్దనా! *(కందుకూరి రుద్రకవి, 1960, 6)*

ఈ పద్యంలో నాయిక గతంలో జనార్దనుడు తనతో కలిసి ఉన్న విషయాన్ని గుర్తుచేసుకుంటుంది. ఆ కాలం గడిచిపోయిందని తెలుసుకుంటుంది. కోపంతో మండిపడటం వల్ల ఇప్పుడు ప్రయోజనం లేదని గ్రహించి, ఆయన మళ్లీ తన వద్దకు రావాలని కోరుతుంది.

ఈ పద్యంలో "ఉండరా" అనే పదానికి ప్రత్యేకమైన ప్రాధాన్యం ఉంది. ఒకే పదంలో ప్రేమ, పశ్చాత్తాపం, అసహాయత, పునర్మిళనాభిలాష, దైవసాన్నిధ్య అవసరం వంటి అనేక భావాలు నిక్షిప్తమై ఉన్నాయి. "గండిదొంగ" అనే సంబోధనలో కోపం కనిపించినప్పటికీ, అది పూర్తిస్థాయి నిరసన కాదు. జనార్దనుని తన నుండి దూరం చేసుకున్న స్థితిని తానే భరించలేకపోతుంది. ఇక్కడ కలహాంతరిత భావం భక్తుని అహంకార పరిహారానికి ప్రతీకగా నిలుస్తుంది. భక్తుడు తన బాధ, కోపం, అలకలతో భగవంతునిపై అసంతృప్తి వ్యక్తం చేసినా, చివరికి తనకు ఆధారం ఆయననే అని తెలుసుకుంటాడు. అందువల్ల కలహం కంటే తిరిగి దైవసాన్నిధ్యాన్ని పొందాలనే ఆకాంక్ష బలపడుతుంది.

**4.8 ప్రోషితభర్తృక:**

నాయకుడు దూరప్రాంతానికి వెళ్లి ఉండటం వల్ల అతని వియోగాన్ని అనుభవించే నాయిక ప్రోషితభర్తృక. నాయకుని రాక కోసం

ఎదురుచూడటం, అతని జ్ఞాపకాలతో జీవించడం, అతను ఎప్పుడు తిరిగి వస్తాడో అనే ప్రశ్నతో కాలం గడపడం ఈ నాయికకు ప్రధాన లక్షణాలు.

మా. అలుకలన్నియు దీరగా నా అండకెప్పుడువస్తివీ
పిలిచి నవరత్నాలసొమ్ములు ప్రేమతో నెపుడిస్తివీ
వలచి వలపించియును గూరిమి వదలకెప్పుడు మెస్తివీ
కలసి వేడుక దనుజమర్దన! కందుకూరి జనార్దనా! *(కందుకూరి రుద్రకవి, 1960, 7)*

"ఎప్పుడు వస్తావు?", "ఎప్పుడు పిలుస్తావు?", "ఎప్పుడు ప్రేమిస్తావు?", "ఎప్పుడు విడిచిపెట్టకుండా ఉంటావు?" అనే వరుస ప్రశ్నల ద్వారా నాయికలోని నిరీక్షణ తీవ్రత వ్యక్తమవుతుంది. నవరత్నాల సొమ్ములు ఇవ్వడం, ప్రేమతో పిలవడం వంటి అంశాలు కూడా కేవలం భౌతిక కోరికలుగా చూడకూడదు. వీటి వెనుక జనార్దనుని అనుగ్రహం, ఆత్మీయత, సాన్నిధ్యం పట్ల భక్తురాలి ఆకాంక్ష ఉంది.

"వలచి వలపించియును గూరిమి వదలకెప్పుడు మెస్తివీ" అనే భావంలో పరస్పర ప్రేమాభిలాష కనిపిస్తుంది. భక్తురాలు దేవుని ప్రేమించడమే కాక, ఆయన ప్రేమ తనపై ప్రసరించాలని కోరుకుంటుంది.ఇది భక్తి సంబంధంలో అత్యంత ముఖ్యమైన అంశం. భగవంతుని అనుగ్రహం పొందడం ద్వారా భక్తుని ప్రేమ పరిపూర్ణమవుతుంది. అందువల్ల ప్రోషితభర్తృక భావం ఇక్కడ దైవసాన్నిధ్యం కోసం భక్తుని నిరంతర నిరీక్షణగా పరిణమించింది. దైవం భౌతికంగా దూరంగా ఉండటం కాదు; భక్తునికి దైవానుభూతి ప్రత్యక్షంగా లభించని స్థితినే ఈ వియోగంగా చూడవచ్చు.

### 4.9 వాసకసజ్జిక:

నాయకుని రాక కోసం తనను, తన పరిసరాలను అలంకరించుకుని సిద్ధంగా ఉండే నాయిక వాసకసజ్జిక. సాధారణంగా పూలు, సుగంధ ద్రవ్యాలు, వస్త్రాలు, ఆభరణాలు, శయనగృహ అలంకరణ మొదలైనవి ఈ నాయికా స్వరూపంలో కనిపిస్తాయి. కానీ జనార్దనాష్టకంలో కవి ఈ బాహ్య అలంకరణకు బదులుగా ప్రకృతినే నాయికా అలంకరణగా మలిచాడు.

మా. జంట నేత్రము లంటి చూచితె జాజిపూవులు పూసెరా
మింటిత్రోవను జూచుచుండగ మేఘవర్ణము గప్పెరా
కంటిలో నొక పండు వెన్నెల కాయుచున్నది యేమిరా
కంటిలేరా! దనుజమర్దన! కందుకూరి జనార్దనా! *(కందుకూరి రుద్రకవి, 1960, 8)*

ఈ పద్యంలో జాజిపూలు, మేఘవర్ణం, పండు వెన్నెల వంటి ప్రకృతి దృశ్యాలు నాయిక అంతరంగ స్థితిని ప్రతిబింబిస్తున్నాయి. సాధారణ వాసకసజ్జిక తనను తాను పూలతో, ఆభరణాలతో, వస్త్రాలతో అలంకరించుకుంటుంది. కానీ ఇక్కడ పట్టు వస్త్రాలు, గాజులు, నూపురాలు, సుగంధ ద్రవ్యాలు, తోరణాలు, పూలమాలలు వంటి బాహ్య అలంకరణలకు ప్రాధాన్యం లేదు.ప్రకృతే ఆమె అలంకరణగా మారింది. జాజిపూల వికాసం, ఆకాశాన్ని కమ్ముకున్న మేఘాలు, కళ్లలో కనిపించే పండు వెన్నెల—ఇవన్నీ ఆమె అంతరంగంలో జనార్దనుని రాకను సూచిస్తున్నాయి. ముఖ్యంగా "కంటిలో నొక పండు వెన్నెల కాయుచున్నది" అనే భావం దైవదర్శనంతో కలిగిన అంతరానందానికి ప్రతీకగా చూడవచ్చు."కంటిలేరా!" అనే సంబోధనలో ఆశ్చర్యం, ఆనందం, దైవదర్శనాభిలాష, పరవశం అన్నీ కలిసిపోయాయి. భగవంతుని రాకను ఎదురు చూస్తున్న భక్తురాలి అంతరంగం ప్రకృతితో ఏకమైపోయింది. అందువల్ల వాసకసజ్జిక ఇక్కడ బాహ్య అలంకరణ నుంచి అంతరంగ అలంకరణకు జరిగిన పరివర్తనను సూచిస్తుంది.

ఈ పద్యం ద్వారా కవి భక్తురాలి శరీరాన్ని కాకుండా ఆమె మనస్సును అలంకరించాడు. ఆమెకు జనార్దనుని రాకే అలంకారం; ఆయన దర్శనమే ఆనందం; ఆయన సాన్నిధ్యమే సంపూర్ణత. ఈ కారణంగా వాసకసజ్జిక భావం జనార్దనాష్టకంలోని భక్తిశృంగార పరాకాష్ఠకు చేరువగా కనిపిస్తుంది.

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


### 4.10 అష్టవిధ నాయికల సమగ్ర పరిశీలన:

జనార్దనాష్టకంలోని ఎనిమిది పద్యాలను సమగ్రంగా పరిశీలించినప్పుడు, అవి ఎనిమిది వేర్వేరు నాయికా రూపాలుగా మాత్రమే కాకుండా ఒకే భక్తి అనుభూతి యొక్క ఎనిమిది మానసిక స్థితులుగా కూడా అర్థమవుతాయి. స్వాధీనపతికలో దైవసన్నిధి ద్వారా ఆనందం, విప్రలబ్ధలో రాకపోవడం వల్ల నిరాశ, విరహోత్కంఠితలో దర్శనాభిలాష, అభిసారికలో దైవసాన్నిధ్య ఉత్కంఠ, ఖండితలో అసూయ, కలహాంతరితలో పశ్చాత్తాపం, ప్రోషితభర్తృకలో నిరీక్షణ, వాసకసజ్జికలో దైవదర్శనానందం వ్యక్తమవుతున్నాయి.

ఈ ఎనిమిది స్థితులలో ఒక సాధారణ అంతస్సూత్రం కనిపిస్తుంది. అది ఆత్మార్పణ. నాయికకు ఎక్కడా భగవంతుని పూర్తిగా నిరాకరించే స్థితి లేదు. ఆమె కోపపడుతుంది, అలుగుతుంది, ప్రశ్నిస్తుంది, బాధపడుతుంది, నిరీక్షిస్తుంది; కానీ చివరికి ఆమె భావం జనార్దనుని వైపే తిరిగి వస్తుంది. ఈ అంశమే లౌకిక శృంగారాన్ని భక్తిశృంగారంగా పరివర్తనం చేస్తుంది.

అలాగే ఎనిమిది పద్యాలలోనూ నాయకుడైన జనార్దనుని దైవత్వం నాయికా భావాలను నియంత్రించే అంతర్గత శక్తిగా పనిచేస్తుంది. మానవ నాయకుడి పట్ల నాయికకు ఉండే హక్కు, దైవనాయకుడి పట్ల పూర్తిస్థాయి హక్కుగా మారదు. దాని స్థానంలో శరణాగతి ఏర్పడుతుంది. మానవ ప్రేమలో "నీవు నావాడివి" అనే స్వాధీన భావం ప్రధానమైతే, ఇక్కడ "నేను నీదాన్ని" అనే ఆత్మసమర్పణ భావం ప్రధానమవుతుంది. ఇదే జనార్దనాష్టకంలోని భక్తిశృంగార తాత్త్వికతకు మూలాధారం.

### 4.11 వ్యాస నిర్ధారణ:

కందుకూరి రుద్రకవి జనార్దనాష్టకం ద్వారా అష్టవిధ శృంగార నాయికా భావాలను భక్తి అనుభూతితో సమన్వయపరిచిన విధానం విశిష్టమైనది. శృంగారశాస్త్రంలోని నాయికా లక్షణాలను యథాతథంగా అనుసరించకుండా, వాటి అంతర్గత మానసిక స్థితులను తీసుకుని జనార్దనుని పట్ల భక్తుని ప్రేమకు అన్వయించాడు. ఫలితంగా లౌకిక శృంగారంలోని కోపం, అలక, విరహం, అసూయ, నిరీక్షణ వంటి భావాలు దైవానురాగంలోని సున్నితమైన రూపాలుగా మారాయి.

అందువల్ల జనార్దనాష్టకంలోని అష్టవిధ నాయికలను కేవలం శృంగార నాయికా భేదాలుగా మాత్రమే కాకుండా, భక్తుని దైవాన్వేషణలోని వివిధ అంతర్మానసిక దశలుగా చూడవచ్చు. ఈ రచనలో శృంగారం భక్తికి విరుద్ధంగా నిలవకుండా, భక్తి యొక్క భావవ్యక్తీకరణకు సాధనంగా మారింది. నాయికా భావాల అంతిమ గమ్యం నాయకునిపై ఆధిపత్యం కాదు; జనార్దనుని సాన్నిధ్యం, దర్శనం, అనుగ్రహం, ఆత్మార్పణ. ఈ దృష్టిలో జనార్దనాష్టకం తెలుగు సాహిత్యంలో భక్తి–శృంగార సమన్వయాన్ని పరిశీలించడానికి విలువైన కావ్యాంశంగా గుర్తించవచ్చు.

### 5. ముగింపు:

కందుకూరి రుద్రకవి రచించిన జనార్దనాష్టకంలో అష్టవిధ శృంగార నాయికల భావాలను భక్తి తత్త్వంతో సమన్వయపరిచిన విశిష్టమైన కవితా ప్రయోగం కనిపిస్తుంది. ఎనిమిది పద్యాలలో స్వాధీనపతిక, విప్రలబ్ధ, విరహోత్కంఠిత, అభిసారిక, ఖండిత, కలహాంతరిత, ప్రోషితభర్తృక, వాసకసజ్జిక అనే ఎనిమిది నాయికా స్వరూపాలను కవి ఆవిష్కరించినప్పటికీ, వాటి అంతరార్థం కేవలం లౌకిక శృంగారానికే పరిమితం కాలేదు. ప్రతి నాయికా భావం జనార్దనుని పట్ల భక్తురాలి అనురాగం, విరహం, నిరీక్షణ, ఆతురత, అలక, అసూయ, పశ్చాత్తాపం, దైవదర్శనాభిలాష వంటి అంతరంగ అనుభూతులతో ముడిపడి ఉంది.

ఈ పద్యాలను పరిశీలించినప్పుడు లౌకిక శృంగారంలోని స్వాధీనత, కోపం, అసూయ, వియోగం, కలహం, నిరీక్షణ వంటి భావాలు క్రమంగా భక్తి, శరణాగతి, దైవానురక్తి, ఆత్మార్పణ వంటి ఆధ్యాత్మిక భావాలుగా పరిణమించినట్లు తెలుస్తుంది. ముఖ్యంగా నాయిక జనార్దనునిపై అలిగినా, ప్రశ్నించినా, బాధపడినా, ఆయనను నిరాకరించదు. విరహంలోనూ ఆయన స్మరణను విడిచిపెట్టదు. ఈ అంశం ద్వారా కవి భక్తి అనేది కేవలం ఆరాధనా విధానం మాత్రమే కాకుండా, వ్యక్తి అంతరంగంలోని సంపూర్ణ భావజీవితాన్ని ఆవరించే అనుభూతి అని సూచించాడు.

జనార్దనాష్టకంలోని మరో విశిష్టత ప్రకృతి–భక్తి–శృంగార సమన్వయం. ముఖ్యంగా వాసకసజ్జిక నాయిక విషయంలో బాహ్య అలంకరణలకు బదులుగా జాజిపూలు, మేఘాలు, వెన్నెల వంటి ప్రకృతి దృశ్యాలను నాయిక అంతరంగానికి ప్రతిబింబాలుగా కవి ఉపయోగించాడు. దీనివల్ల ప్రకృతి కేవలం వర్ణనా వస్తువుగా కాకుండా, భక్తురాలి మనోభావాలను వ్యక్తపరిచే సాధనంగా మారింది. కావ్య నిర్మాణపరంగా కూడా ప్రతి పద్యం ఒక నిర్దిష్ట నాయికా భావాన్ని కేంద్రంగా చేసుకుని, చివరలో "దనుజమర్దన! కందుకూరి జనార్దనా!" అనే సంబోధనతో జనార్దనుని దైవస్వరూపాన్ని ముందుకు తెస్తుంది. దీనివల్ల ఎనిమిది భిన్నమైన నాయికా భావాలకు ఒకే దైవకేంద్రం ఏర్పడింది. మానవ నాయక–నాయిక సంబంధానికి సంబంధించిన భావవ్యవస్థను భగవంతుడు–భక్తుని సంబంధంలోకి తీసుకురావడం ద్వారా కవి శృంగారాన్ని భక్తికి సాధనగా మలిచాడు.

అందువల్ల జనార్దనాష్టకంను కేవలం అష్టవిధ శృంగార నాయికల చిత్రణగా మాత్రమే చూడటం పరిమితమైన దృష్టి అవుతుంది. ఇది భక్తుని అంతరంగంలో దైవాన్వేషణ ఎలా వివిధ భావస్థితులుగా వ్యక్తమవుతుందో తెలియజేసే భక్తిశృంగార కావ్యరూపంగా కూడా పరిశీలించదగినది. లౌకిక శృంగార లక్షణాలను స్వీకరించి, వాటిని దైవప్రేమలోకి పరివర్తనం చేసిన కందుకూరి రుద్రకవి కవితా ప్రతిభ ఈ రచనలో స్పష్టంగా ప్రతిఫలిస్తుంది. శృంగారం భక్తిగా, విరహం దైవాన్వేషణగా, నిరీక్షణ దైవదర్శనాభిలాషగా, ప్రేమ ఆత్మార్పణగా పరిణమించడం జనార్దనాష్టకంలోని ప్రధాన సాహిత్య ప్రత్యేకతగా నిర్ధారించవచ్చు.

## 6. ఉపయుక్త గ్రంథసూచి


1. కాటూరి, వేంకటేశ్వరరావు (సంపా.). (1976). *తెలుగు కావ్యమాల*. సాహిత్య అకాడమీ.
2. ద్వా.నా, శాస్త్రి (199 8). *తెలుగు సాహిత్య చరిత్ర*. విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ .
3. నాగయ్య, జి. (1976). *తెలుగు సాహిత్య సమీక్ష*. నవ్య పరిశోధక ప్రచురణలు.
4. ప్రభాకరశాస్త్రి, వేటూరి (సంపా.). (1924). *చాటుపద్యమణిమంజరి*. వావిళ్ల రామస్వామిశాస్త్రి అండ్ సన్స్.
5. రుద్రకవి, కందుకూరి. (1966). *జనార్దనాష్టకము*. ఆనందమోహన కావ్యమాల.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# పాకాల యశోదారెడ్డి కథలు – సామాజికత

– డా॥ కె.నవీనరాణి
అసిస్టెంట్ ప్రొఫెసర్
ఎ.బి.వి.ప్రభుత్వ కళాశాల స్వయంప్రతిపత్తి,
జనగామ.

**ప్రవేశిక:**

ఆధునిక సాహిత్య ప్రక్రియల్లో అత్యంత ప్రజాధారణ పొందిన ప్రక్రియ కథా సాహిత్యం. పాకాల యశోదా రెడ్డిగారి కథలు గ్రామీణ ప్రజల జీవన విధానము సంస్కృతి సంప్రదాయలు పండుగలు పబ్బాలు జాతర సమాజంలోని సాంఘిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితుల సమాజపుతీరుతెన్నులను వైవిధ్యభరితంగా ప్రతిబించారు. ఆమె వాస్తవిక జీవితాన్ని స్థానిక మాండలిక భాషలో రచించారు. భావితరాల వారికి మాండలిక భాషను పరిచయం చేస్తునే మానవీయ విలువలు స్త్రీల దుస్థితిని ఎత్తి చూపుతూ, వారికి దిశానిర్దేశిస్తూనే నిరాశ, నిస్పృహలో కొట్టుమిట్టాడుతున్న యువతకు మార్గదర్శకాలను సూచించారు. పాలకవర్గంలోని లోపాలను ఎత్తి చూపారు. ఆమె సాంఘిక ప్రయోజనమే తన కథల ధ్యేయంగా ముందుకుసాగిన శక్తివంతమైన రచయిత్రి యశోదారెడ్డిగారు.

**ఉపోద్ఘాతం:**

పాకాల యశోదారెడ్డిగారు గ్రామీణ ప్రజల జీవన విధానాలను వారి వేషాధారణ, ఆభరణాలు, విశ్వాసాలు, పెళ్ళీపేరంటాలు, ఆటలుపాటలు, వింతలువినోదాలు అనేక అంశాలను అన్ని తరగతుల ప్రజల జీవన విధానాలను ప్రతిబింబించే కథలను రచించారు. యశోదారెడ్డిగారు అచ్చమైన తెలంగాణ భాషకు ప్రతీక "మా వూరి ముచ్చట్లు". ఈ కథా సంపుటిలో పది కథలు ఉన్నాయి. ఈ కథల్లో వర్ణనలు, సంభాషణలు, వస్తువు పల్లె వాతావరణాన్ని కళ్ళ ముందుంచుతాయి. ఇతివృత్త వైవిధ్యం పాత్రచిత్రణలో పటుత్వం అద్భుతమైన శిల్పినైపుణ్యం, ఎక్కడ ఆగకుండా సాగే రచనా పాటుత్వం ఆమె కథల్లో కనిపిస్తాయి. వర్ణనలు, సంభాషణలు, వస్తువు, పల్లె వాతావరణాన్ని వాస్తవపరిస్థితులను అద్దం పట్టినట్లు చిత్రించడం, సమాజాన్ని సంస్కరించాలనే తపన ఈమె కథల్లో ప్రధాన వస్తువు.

భారత దేశంలో గ్రామాలు ఇంకా గ్రామాలుగానే ఉండడం వల్ల గ్రామీణ సమాజమే సంస్కృతికి ప్రధానమైన స్థావరంగా కొనసాగుతూ ఉంది. నాగరిక జీవితం అత్యంత ప్రభావయుతమైనదైనా భారతీయసంస్కృతికి నిజమైన అర్థం గ్రామాలలోనే దొరుకుతుంది. ఆమె కథల్లో చిత్రితమైన గ్రామీణ వాతావరణ, కులవృత్తులు, సాంఘీక ఆర్థిక స్థితిగతులు, అభిరుచులు, ఆచారవ్యవహారాలు గ్రామీణ జీవన సంస్కృతిని ప్రతిఫలించే చిత్రణలు యశోదారెడ్డి గారి కథా రచనల్లో కనిపిస్తాయి.

సమాజంలోని అన్నీ వర్గాల జీవితాల్లో చోటు చేసుకుంటున్న సమస్యలను, సంఘర్షణలను మార్పులను తన కథలలో ప్రతిబింబింపజేస్తు తెలుగు కథకు ఔనత్యాన్ని చేకూర్చారు. తెలుగు కథా సీమను సుసంపన్నం చేసి అత్యున్నత స్థానాన్ని అలంకరించిన మంచి కథకుల్లో ఎన్నదగిన వారు యశోదారెడ్డి అని చెప్పడంలో అతిశయోక్తి లేదు.

**కీలక పదాలు:** ప్రాథమిక పరిచయం, నాగి, జతగాళ్ళు, మురారి, జోగుళయ్య, ముగింపు.

**ప్రాథమిక పరిచయం:**

ఆచార్య యశోదారెడ్డి మహబూబ్ నగర్ జిల్లా బిజినేపల్లి గ్రామంలో 8-8-1929లో జన్మించారు. తల్లి సరస్వతమ్మ, తండ్రి కాశిరెడ్డి. నెలన్నరకే తల్లి చనిపోయింది. ఏడు సంవత్సరాల వయస్సు వచ్చేసరికి తండ్రి కూడ చనిపోయాడు. ఆమెను పెంచిన తల్లి రుక్మణమ్మ యశోదారెడ్డిని చిన్నప్పుడు 'ఎచ్చమ్మ' అని పిలిచేవారు. కరీంనగర్ జిల్లాలోని మానకొండూరు దగ్గర అన్నారం యశోదారెడ్డి అత్తగారి ఊరు.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

ఆమె భర్త ప్రముఖ అంతర్జాతీయ చిత్రకారుడు పాకాల తిరుపతిరెడ్డి. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఏ తెలుగు ప్రథమశ్రేణిలో 1955 ఉత్తీర్ణులయ్యారు. ఎం. ఏ సంస్కృతం కూడ ద్వితీయశ్రేణిలో 1962లో పూర్తి చేశారు. డి.లిట్ ఆనర్స్ 1976 ఆగ్రా విశ్వవిద్యాలయం నుండి పొందారు. జానపద విజ్ఞానం, భాషా శాస్త్రాలలో సర్టిఫికేట్లు సంపాదించారు. 1955లో హైదరాబాద్ కోఠి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా ఉద్యోగ జీవితం ప్రారంభించి రీడర్గా, ప్రొఫెసర్గా ఉస్మానియా విశ్వవిద్యాలయంలో పని చేసి 1989లో పదవి విరమణ పొందారు.

పాకాల యశోదారెడ్డి సంస్కృతాంధ్ర భాషల్లో విదుషీమణి పరిశోదకురాలు సాహిత్య విమర్శకులు వచన కవిత్వం కూడ వ్రాశారు. మంచి వక్త. ఆమె వేదికల మీద నిరర్గళంగా ఉపన్యాసించే వారు. ఆమె వాక్రవాహంలో శ్రోతలు తన్మయులై కొట్టుకు పోయేవాళ్ళు. అచ్చమైన తెలుగు, సుదీర్ఘమైన సంస్కృత సమాసాలను కలిపి కథలు చెప్తుతుంటే వినటానికి ఇంపుగా ఉండేవి. యశోదారెడ్డి గారు దివాకర్ల వేంకటావధాని శిష్యురాలు. ఆచార్య యశోదారెడ్డి మంచి కథకురాలు. అసలు ఆమె సాహిత్య జీవితం కథలు ముచ్చట్లు రచనతోనే ఆరంభమైనది 1950 దశకారంభం నుంచే ఆమె ఆలిండియా రేడియోలో "మహాలక్ష్మి ముచ్చట్లు" వినిపించేది. అవి ఆమె పుట్టిన పాలమూరు జిల్లా బిజినేపల్లి గ్రామం, భాషలో, యాసలో ఉండేవి తరువాత "మావూరి ముచ్చట్లు" పేరుతో కథల సంపుటిని ప్రచురించారు. కథలు అచ్చమైన మాండలిక పదాలతో ప్రజలు ఎట్లా పలుకుతారో అదేవిధంగా ఆమె కథలో వ్రాసేవారు. ఆమె కథలు మనకు మనం చదువుకున్నదానికన్నా ఆమె చదివి వినిపిస్తుంటే చాలా రక్తి కట్టేవి. మాండలిక పదాలను చక్కని యాసలో భావయుక్తంగా చదివి వినిపించడం ఆమెకున్న విద్యలో ఒకటి. ఆమెది మధురమైన కంఠం. తొణకని ఉచ్చారణ, స్వచ్చమైన చదివే తీరు అందరినీ ఆకట్టుకునేవి. అట్లా తెలంగాణ మాండలికం అంటే యశోదారెడ్డియే అని పేరు తెచ్చుకున్నారు.

**రచనా ప్రస్థానం:**

1. మావూరి ముచ్చట్లు (1973) 1920-40 నాటి తెలంగాణ గ్రామీణ జీవనవిధానాన్ని గ్రామీణ సంస్కృతిని చిత్రీకరించిన పది కథల సమాహారం.
2. ఎచ్చమ్మ కతలు (2000) 1950-70 నాటి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దంపడుతుంది. పాలమూరు జిల్లా మాండలికంలో జీవనదిలా ప్రవహించింది.
3. ధర్మశాల - 1980-1990 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన పెనుమార్పులు వ్యవహారిక భాషలో రచించారు. ఇరవై నాలుగు కథల సమాహారం.

"పరిశోధన గ్రంథాలు"

ఇతర రచనలు

ద్విపద వాఙ్మయం

1. పారిజాతాపహరణం 1973

   ప్రబంధ వాఙ్మయం

2. ఆంధ్ర సాహిత్య వికాసం -1974

   భారతీయ చిత్రకళ 3. 50 - 1989

   భారతంలో స్త్రీ- 1990.

భాగవతసుధ డా. ఎం. కులశేఖరరావుతో కలిసి కావ్యాను శీలనం-ఆళ్వార్సిమి, చిరుగజ్జెలు-సి.నారాయణ రెడ్డి గారిలతో కలసి రచించారు.

'తెలుగులో హరివంశములు' రచించిన కవులు ఎర్రన, నాచనసోమనలు ఆమెకు నాచనసోమన ఇష్టమైన కవి. యశోదా రెడ్డి తనకిష్టమైన కవి లాగానే పలుకుబడులు, సామెతలు ప్రయోగంలో చాతుర్యం చూపించారు. కథాకథన శైలిలో ఒక నవీనతను

ప్రవేశపెట్టారు. యశోదారెడ్డి పరిశోధానాంశంగా "తెలుగులోహరివంశములు" ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 1969లో పి.హెచ్.డి పట్టాను పొందారు.

యశోదారెడ్డి గారు తమ కథల్లో అనేక సామాజికాంశాలను దర్శించడం కష్టమే గాని అసాధ్యం కాదని యశోదారెడ్డి తన కథల ద్వారా నిరూపించారు.

**నాగి:**

నాగి పేదపిల్ల ఆకలికి తట్టుకోలేక దొంగతనాలు చేస్తుంది. టక్కులు తాకట్లు తెలువని ఎట్టిగోల్లోడు సాయిగాడు వాని బ్రతుకంతా గొర్లకాసుకుంట గట్టుకే అప్పజెప్పాడు. వాని భార్య మల్లి తన కిందకి నీళ్ళొచ్చినా అవతలకి లేచే తెలివి లేని ఇల్లాలు. గంపెడు మంది పిల్లలు కట్టెనో, పిడకతో ఏరుకుని కలో గంజో తాగి బతుకుతున్నారు. ఊరు వాళ్ళంతా నాగిని దొంగనాగి అంటున్న ఆ వూర్లో చదువుకున్న ఆదర్శవంతుడు రాంరెడ్డి. అవేవి పట్టించుకోకుండా నాగికి పని ఇచ్చి ఆశ్రయం కల్పించాడు. నాగి అమాయకురాలు తనేం చేస్తున్నదో, అది తప్పోఒప్పో తెలియని పేదబ్రతుకు ఆమెది. రామిరెడ్డి మనస్సు వెన్నలాంటిది. నాగి ఆకలి మంటకు దొంగతనం చేసి బ్రతుకుతున్నాను అని చెప్పినప్పుడు పేదవాళ్ళ జీవితాలు ఇంతేనా మన దేశం ఎప్పుడు బాగుపడుతుంది అని నడుంబిగించి ఎలాగైనా నాగిని మార్చాలని ఒక మంచి మనిషిగా తీర్చిదిద్దాలని ఆలోచించాడు. ఆమెకు పని కల్పించాడు. నాగిలో మార్పును చూసి ఆనందపడ్డాడు. తన చదువుకు సార్ధకత్వం ఏర్పడిందని మురిసిపోయాడు. నాగి మనస్సు మల్లెపూవు. నాగి జారిపోయిన మణిపూస అనుకొని తిరిగి ఆ పూసను దండలో గుచ్చాడు.

రాంరెడ్డి వంటి ఆదర్శభావాలు గల యువకులు పేద బ్రతుకులకు చేయూతనివ్వాలి దేశంలో నాగి లాంటి బాధితులు, పీడితులు అమాయకులు అభాగ్యులకు చేయూతనివ్వాలి. అప్పుడే నిజమైన మానవత్వం అదే మాధవసేవ.

**జోగుళయ్య:**

ఈ కథలో నాగప్ప కలెగలుపు మనిషి. స్నేహితులతో గంజాయికి బానిసై ఆలోచన లేకుండా ఇల్లు విడిచి వెళ్ళిన అమాయకుడు. తిరిగి ఇంటికి రావడానికి మొకం చెల్లక సన్యాసులలో కలిసాడు. పెద్ద యోగి నాగప్పను ఇంట్లో నియమంగా వారం రోజులు గడిపి రమ్మన్నాడు. నాగప్ప ఇంటికి వచ్చి రెండు రోజులు నియమంగానే ఉన్నాడు. మూడో రోజు భార్య శివ్వమ్మ శిగలోని మల్లె పూల వాసనతో సంసారిగా మారాడు. శివ్వమ్మ తెలివైన ఇల్లాలు. ఓర్పు నేర్పు సహనం కలిగిన ఇల్లాలు. కష్టాలన్ని ఓర్పుతో భరించింది. సమయస్ఫూర్తితో తన కాపురాన్ని నిలబెట్టుకున్న ఇల్లాలు. ఆమెతండ్రి ఇంటికి రమ్మని పిలిచిన పుట్టింటికివెళ్ళలేదు. అత్తమామలకు ధైర్యం చెప్పింది. ఏడ్వ లేదు నవ్వ లేదు తొందర పడలేదు. సమయ స్ఫూర్తితో మత్తుకు బానిసై యోగి అయిన భర్తను భోగిగా మార్చుకుంది. తన అదృష్టాన్ని నిలబెట్టుకుంది.

**మురారి:**

మురారి కథలో ఒక సాధువు ఒక ఊరికి వచ్చి ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ఊరిని అభివృద్ధి చేస్తాడు. ఆ సాధువు ఆ ఊరి పెద్ద రామచెంద్రయ్య చెల్లెలు శాంతమ్మను పట్నం చదువుతున్నపుడు ప్రేమించాడు. ఆమె జ్వరం వచ్చి చనిపోతుంది. ఆమె మరణం తరువాత, మురారి విరాగియై, ఆమె పుట్టిన ఊరికి వచ్చి తన శేషజీవితం నలుగురికి వెలుగునివ్వాలనే సంకల్పంతో ఆమె ఊరికి వచ్చి ప్రేయసి కోసం తపించక పేదవారి బాగుకోసం తపించాడు. పోయిన వాళ్ళని తలచుకుంటూ ఉన్న విలువైన సమయాన్ని వృధా చేయకూడదనే నీతితో చిన్న వయస్సులోనే కాషాయపు వస్త్రాలు ధరించి కామ, క్రోధ, లోభ, మోహ, మద, మత్సర్యాలను జయించిన నిజమైన సాధువు మురారి. సజ్జనుడిగా జీవిస్తూ బీద, బడుగువర్గాల ఉన్నతికై కృషిచేస్తూ సాత్వికమైన ఆహారం తీసుకుంటూ సజ్జనుడిగా జీవిస్తూ, నలుగురికి అండగా నిలిచిన ఆదర్శప్రాయుడు మురారి.

**జతగాళ్ళు:**

ఈ కథలో గోపాల్ రెండు కుటుంబాలను కలిపిన ఉత్తముడు. గోపాలక్కు మతం కంటే మనిషి మీద నమ్మకం ఎక్కువ. ముస్లిం అయిన రహీంతో స్నేహం చేశాడు. రహీం విశాలభావాలు తల్లికి అర్థమయ్యేలా చెప్పి చిన్ననాటి స్నేహితులైన రాధమ్మ సీతమ్మలను ఒకటిగా

చేశాడు. ఇద్దరు ఒకే ఊరిలో పుట్టి పెరిగి ఒక ఊరికే వివాహబంధంతో వచ్చారు. సీతమ్మకు దురదృష్టం కొద్దీ చాలా రోజుల వరకు పిల్లలు పుట్టా, పెట్టానే అయింది. మందులుమాకులు, మంత్రతంత్రాలు, నోములు పూజలవల్ల ఒక కొడుకు పుట్టాడు సీతమ్మకు. వానికి జ్వరం రావడంతో మసీదుకు వెళ్ళి తాయిత్తు కట్టిస్తుంది సీతమ్మ. ఇది నచ్చక రాధమ్మ సీతమ్మ స్నేహాన్ని తెగదెంపులు చేసుకుంటుంది.

తన కొడుకు గోపాల్ రహీంను ఇంట్ల తెచ్చి పెట్టగానే తన తప్పును తెలుసుకుంటుంది. సీతమ్మ గొప్పతనాన్ని సహనాన్ని అర్థం చేసుకొని పాశ్చాత్తాప పడ్డ ఇల్లాలు రాధమ్మ. కులం మతం కాదు గొప్పది. మంచితనం, మానవత్వం పరోపకారం అని గ్రహించి సీతమ్మతో తనను క్షమించమని వేడుకుంటుంది.

**ముగింపు:**

పాకాల యశోదారెడ్డిగారి "మావూరి ముచ్చట్లు" సంపుటిలో నాగి, జోగుళ్ళయ్య, జతగాళ్ళు,మురారీ, కథల్లో సమాజంలో మనుషులు వాళ్ళ సంబంధాలు, కుటుంబ సంబంధాలను, స్త్రీల సమస్యలు, దాంపత్య జీవనసమస్యలు, కులవ్యవస్థ, వివాహవ్యవస్థ సంస్కృతీసంప్రదాయాలు తెలంగాణ సమాజాన్ని ఆవిష్కరిస్తూ, సమస్యలకు మూలాలను అన్వేశిస్తూ సామాజిక వాస్తవికతకు దర్పణం పడుతూ పరిష్కారాన్ని సూచించారు.

యశోదారెడ్డి గారి భాషాశైలి కథనశిల్పం ఆమెకే సొంతం. ఆమెను ఎవరితో పోల్చి చెప్పడం సాధ్యం కాదు. తెలుగు కథాసాహిత్యమున్నంత కాలం ఆమె నిలుస్తారని చెప్పడంలో అతిశయోక్తి కాదు.

**ఆధార గ్రంథాలు:**


1. మావూరి ముచ్చట్లు – యశోదారెడ్డి
2. పి. యశోదారెడ్డి ఉత్తమ కథలు – బి. ఎస్ రాములు,
3. ఎచ్చమ్మ కతలు – యశోదారెడ్డి
4. ధర్మశాల – యశోదారెడ్డి

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


# ఆధునిక సమాజంలో అదృశ్యమవుతున్న మానవీయత: ప్రజాకవి అందెశ్రీ 'మాయమైపోతున్నడమ్మా...' గీతంలో తాత్విక పరిశీలన


**– డా. గుండెమెడ శ్రీనివాసరావు,**

తెలుగుశాఖాధ్యక్షులు,

గవర్నమెంట్ డిగ్రీ కళాశాల,

కామవరపు కోట.

8500284838.



**వ్యాస సంగ్రహం:**

మానవుడు పరిణామ క్రమంలో భౌతికంగా, సాంకేతికంగా ఎంతో ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పటికీ, మానసికంగా మరియు నైతికంగా తీవ్ర పతనానికి గురవుతున్నాడు. ఆధునిక యాంత్రిక యుగంలో 'మానవీయత' (Humanity) అనేది నిఘంటువులకే పరిమితమవుతున్న దారుణమైన పరిస్థితులను ఈ పరిశోధనా పత్రం విశ్లేషిస్తుంది. తెలంగాణ మట్టి పొరల్లోంచి ఉద్భవించిన అక్షర జలపాతం, ప్రజాకవి అందెశ్రీ అశు కవిత్వంలో దాగి ఉన్న తాత్వికతను, ముఖ్యంగా ఆయన రాసిన ప్రసిద్ధ గీతం "మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు" ఆధారంగా ఈ వ్యాసం ఆవిష్కరిస్తుంది. చదువుల తల్లికి దూరంగా, ప్రకృతి ఒడిలో పెరిగిన ఒక సామాన్యుడు, తన జీవితానుభవాలనే అక్షరాలుగా మలిచి 'మానవత్వం' అనే మహోన్నత భావనకు ఎలా ప్రాణం పోశాడో ఇందులో సవివరంగా చర్చించడం జరిగింది. డబ్బు, కులం, మతం, స్వార్థం అనే సంకెళ్ల మధ్య నలిగిపోతున్న మానవుడి దయనీయ స్థితిని, అడుగంటుతున్న నైతిక విలువలను ఈ వ్యాసం లోతుగా, సామాజిక మనస్తత్వ శాస్త్ర కోణంలో విశ్లేషిస్తుంది.



**కీలకపదాలు:** మానవీయత, సామాజిక విశ్లేషణ, అశుకవిత్వం, అందెశ్రీ, ప్రపంచీకరణ, నైతిక విలువలు, మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు, జీవిత దర్శనం, సామాజిక చైతన్యం, అస్తిత్వ వాదం.


**ఉపోద్ఘాతం:**

సృష్టిలో అద్భుతమైన ప్రాణి మనిషి. ఆలోచనా శక్తి, భావోద్వేగాలు, సానుభూతి, ప్రేమ కలగలిపిన ఒక అపురూపమైన జీవి మనిషి. కానీ కాలానుగుణంగా వస్తున్న మార్పుల ప్రవాహంలో, అంతులేని కోరికల వలయంలో చిక్కుకుని ఆ మనిషి తనలోని అసలైన 'మానవీయతను' ఎక్కడో జారవిడుచుకుంటున్నాడు. ఎదుటివారి కన్నీటిని చూసి చలించని గుండె, తోటి మనిషి కష్టంలో ఉంటే స్పందించని మనసు ఇప్పుడు సర్వసాధారణమైపోయాయి. ఇలాంటి కఠినమైన శిలాసదృశ్యమైన సమాజాన్ని తన పాటతో, మాటతో కదిలించిన గొప్ప కవి అందెశ్రీ. సామాన్యుడి ఆవేదనను, మట్టి పరిమళాన్ని అక్షరాల్లో నింపి సామాజిక బాధ్యతను గుర్తుచేసిన ఆయన కవిత్వం నేటి సమాజానికి అత్యంత ఆవశ్యకం.

**మానవత్వం / మానవీయత అంటే ఏమిటి?:**

మానవత్వం లేదా మానవీయత (Humanism) అనగా కేవలం జీవశాస్త్రపరంగా ఒక మనిషిగా జన్మించడం మాత్రమే కాదు. దయ, కరుణ, జాలి, సహానుభూతి (Empathy), పరస్పర గౌరవం, నిస్వార్థ సేవ వంటి సద్గుణాల కలయికే మానవత్వం. ఇతరుల బాధను తన బాధగా భావించగలగడం, తోటి ప్రాణికి హాని తలపెట్టకుండా ఉండటం, సామాజిక శ్రేయస్సు కోసం వ్యక్తిగత స్వార్థాన్ని పక్కనపెట్టడం మానవీయతకు నిజమైన గీటురాళ్ళు. విశ్వవ్యాప్తంగా మానవులందరూ ఒకటే అనే ఉదార భావనను కలిగి ఉండటమే మానవత్వం. అయితే ఆధునిక యుగంలో స్వార్థం, పోటీ, వ్యక్తిగత ప్రయోజనాలు పెరగడంతో ఈ విలువలు తగ్గిపోతున్నాయి. మనిషి తన ఉనికిని

కాపాడుకోవడానికి, ప్రకృతిని, తోటి మనుషులను నాశనం చేసే స్థాయికి దిగజారాడు.

**మానవత్వానికి కల నిర్వచనాలు:**

సాహిత్యకారులు, విమర్శకులు మానవత్వాన్ని వివిధ కోణాల్లో నిర్వచించారు. ఆంగ్ల సాహిత్యంలోనూ, తెలుగు సాహిత్యంలోనూ దీనిపై స్పష్టమైన, లోతైన నిర్వచనాలు ఉన్నాయి.

ప్రముఖ ఆంగ్ల కవి, విమర్శకుడు అలెగ్జాండర్ పోప్ తన సుప్రసిద్ధ రచనలో మానవత్వం గురించి అద్భుతమైన నిర్వచనం ఇస్తూ... "మానవాళి అధ్యయనం చేయాల్సిన అత్యంత ప్రధానమైన మరియు సరైన అంశం మానవుడే" ("The proper study of mankind is man") అని పేర్కొన్నారు. ఈ నిర్వచనం ప్రకారం, మనిషి విశ్వం గురించో, గ్రహాల గురించో, సంపద గురించో అన్వేషించడం కంటే ముందు, తన గురించి తాను తెలుసుకోవాలి. తనలోని తోటి మనిషిని అర్థం చేసుకోవాలి. మానవత్వం అనేది బయట ఎక్కడో వెతికితే దొరికేది కాదు, అది అంతరంగంలో జరగాల్సిన పరిశోధన అని అలెగ్జాండర్ పోప్ స్పష్టం చేశారు. మనిషి తన తోటి మానవుడి స్వభావాన్ని గౌరవించడమే అసలైన జ్ఞానం అని ఈ వాక్యం విశ్లేషిస్తుంది.

యుగకర్త, మహాకవి గురజాడ అప్పారావు గారు మానవత్వానికి అత్యుత్తమమైన, విశ్వజనీనమైన నిర్వచనాన్ని అందించారు. ఆయన మాటల్లో... "దేశమంటే మట్టి కాదోయ్, దేశమంటే మనుషులోయ్... సొంత లాభం కొంత మానుకు పొరుగు వాడికి తోడుపడవోయ్." ఈ వాక్యాలలో మానవీయత యొక్క అసలైన సారం దాగి ఉంది. భూభాగాలు, సరిహద్దులు, భౌగోళిక రేఖలు దేశాన్ని నిర్మించవు; అక్కడ నివసించే మనుషుల మధ్య ఉండే ప్రేమ, అనురాగం, సానుభూతి మాత్రమే ఒక గొప్ప సమాజాన్ని నిర్మిస్తాయి. తన సొంత స్వార్థాన్ని (సొంత లాభం) కొద్దిగా పక్కనపెట్టి తోటి మనిషికి సహాయం చేయడమే (తోడుపడవోయ్) నిజమైన మానవత్వం అని గురజాడ వారు ఎంతో సరళంగా, కానీ అత్యంత గాఢంగా నిర్వచించారు.

ఈ రెండు నిర్వచనాలను సమన్వయం చేసుకుంటే, మనిషి తన అస్తిత్వాన్ని సార్థకం చేసుకోవాలంటే తోటి మనిషి పట్ల అపారమైన ప్రేమను, అవగాహనను కలిగి ఉండాలని స్పష్టమవుతుంది.

**అందెశ్రీ కవితా నేపథ్యం – పాట ఆవిర్భావం:**

అందెశ్రీ (అందె ఎల్లయ్య) ఏ పాఠశాలకూ వెళ్లి పుస్తక పాఠాలు నేర్చుకోలేదు, ఆయన ప్రకృతి ఒడిలో జీవిత పాఠాలు నేర్చుకున్నారు. పశువుల కాపరిగా, భవన నిర్మాణ కార్మికుడిగా, తాపీ మేస్త్రీగా సామాన్యుల కష్టాలను దగ్గరుండి చూశారు. "మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు" అనే పాట ఆయన జీవితానుభవాల సారం. ఈ పాట ఎక్కడినుంచి వచ్చిందంటే, అది సమాజంలో ఆయన ప్రత్యక్షంగా చూసిన ఆదాయ అసమానతలు, మానవ సంబంధాలలో పెరిగిన స్వార్థం, మోసాలు, అవినీతి నుండి ఉద్భవించింది.

అందెశ్రీకి గుర్తింపు తెచ్చిన మొట్టమొదటి పాట తెలంగాణ పల్లెల్లో ఎంతో ప్రాచుర్యం పొందిన తాగుబోతు పాట – "మాయమైపోతున్నడమ్మా... మనిషన్నవాడు". ఆయన మొదటిసారి స్టేజిపై పాడింది కూడా ఈ పాటనే కావడం విశేషం. పల్లె ప్రజల నోళ్లలో నాని, వారి దైనందిన జీవితంలో ఎదురయ్యే నైతిక పతనానికి ప్రతిరూపంగా ఈ గీతం మలచబడింది. ఒక తాగుబోతు పాత్ర ద్వారా (లేదా ఆ నేపథ్యం నుండి) సమాజపు ద్వంద్వ ప్రమాణాలను కడిగిపారేయడం ఇందులో ఉన్న గొప్ప శిల్ప రహస్యం. కిక్కిరిసిపోయిన ఈ ప్రపంచంలో ఒకే ఒక్క మంచి మనిషి కోసం ఎంతగానో తపించిపోయి, మనిషిలోని మానవత్వం కోసం ఆవేదనతో అందెశ్రీ ఈ పాటను సృష్టించారు.

**కవిత: మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు:**

పల్లవి: మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు ఓ ఓ ఓ
మచ్చుకైనా లేడు చూడూ మానవత్వం వున్నవాడూ
నూటికో కోటికో ఒక్కడే ఒక్కడు
యాడవున్నాడో కాని కంటికీ కనరాడు !! మాయమై !!

చరణం 1: నిలువెత్తుస్వార్ధము నీడలాగొస్తుంటే చెడిపోకఏమైతదమ్మా
ఆత్మీయ బంధాల ప్రేమ సంబంధాల దిగజారు తున్నడోయమ్మా
అవినీతి పెను ఆశ అంధకారములోన
చిక్కిపోయి రోజు శిధిలమౌతున్నాడు !! మాయమై !!

చరణం 2: కుక్కనక్కల దైవరూపాలుగా కొలిసి పంది నందిని జూస్తే పడి మొక్కుతుంటాడు
చీమలకు చక్కెర పాములకు పాలోసీ జీవకారుణ్యమే జీవితము అంటాడు
తోడబుట్టిన వాళ్ల ఊరవతలికి నెట్టి
కులమంటు ఇల మీద కలహాల గిరిగీసి !! మాయమై !!

చరణం 3: అధ్యాత్మికత కున్న అర్ధమె తెలియక అంధుడై పోతున్నడమ్మా
హిందు ముస్లిం క్రీస్తు సిక్కుపార్శీ నంటూ తనను తా మరిచేనోయమ్మా
మతము లోకహితము అన్న మాటా మరిచి
మత ఘర్షణల మధ్య మనిషి కనుమరుగౌతు !! మాయమై !!

చరణం 4: ఇరవై ఐదు పైసల గరు వత్తులు గాల్చి అరవై ఐదు కోట్ల వరములడుగూతాడు
దైవాల పేరుతో చందాలకై దండ భక్తి ముసుగూ తొడిగి భలె ఫోజు బెడతాడు
ముక్తి పేరా నరుడు రక్తిలో రాజయ్యి
రాకాసి రూపాన రంజిల్లుతున్నాడు !! మాయమై !!

చరణం 5: అవసరాలకు మనిషి సృష్టించిన రూపాయి చుట్టూ దిరుగూతున్నడమ్మా
రూపాయి కొరకు ఏ పాపానికైతేమి ఒడిగట్టే నదిగో చూడమ్మా
కోటి విద్యలు కూటి కోసమన్నది బోయి
కోట్లకూ పడుగెత్తా కోరికలు చెలరేగి !! మాయమై !!

చరణం 6: కండ్ల పొరలగమ్మి కామముతో ఊరేగి వెకిలి చేష్టల తోటి వేధిస్తు వున్నాడు
కన్నవాళ్లకు రోజు కన్నీల్లె మిగిలించి కౌగిలే స్వర్గమని కలలు గంటున్నాడు.
చీకటైతె చాలు చిత్తుగా తాగేసి
వావి వరుసలు కాస్త మరిచి పోతూ నరుడు !! మాయమై !!

చరణం 7: పార్టీ సిద్ధాంతాల పరగణాలా గొడవలోన పడి చస్తున్నడమ్మా
ఆధి పత్యపు పోరు అలజడె చిరునామ అంటు జైకొడుతున్నడమ్మా
రాజకీయాలల్లో రాటు దేలి తుదకు
మానవతా విలువల్ని మంట గలుపుకుంట !! మాయమై !!

చరణం 8: ఇనుప రెక్కల దేగ విసిరినా పంజాకు కోడిపిల్లై చిక్కికొట్టు కుంటున్నాడు
ఉట్టికి స్వర్గానికింద కుండగ తుదకు అస్తి పంజరమయ్యి అగుపించనున్నాడు
కదిలె విశ్వం తనా కనుసన్నలో నడువా...

**అదృశ్యమవుతున్న మానవీయత:**

ఈ కవిత నేటి సమాజపు అస్తిత్వ సంక్షోభానికి, మానవీయ విలువల పతనానికి ఒక సజీవ సాక్ష్యం. ఎనిమిది చరణాలుగా సాగిన ఈ గేయం, ఒక్కో చరణంలో మనిషి జీవితంలోని ఒక్కో చీకటి కోణాన్ని వెలికితీసింది. దీనిపై పరిశోధనాత్మక విశ్లేషణ ఈ క్రింది విధంగా చేయవచ్చు.

ఈ భూమ్మీద ఎన్నో వందల కోట్ల జనాభా ఉంది. కానీ, ఒక ఆదర్శవంతమైన, స్వచ్ఛమైన "మనిషి" కోసం కవి కళ్లు కన్నీళ్లతో వెతుకుతున్నాయి. మానవత్వం ఉన్నవాడు మచ్చుకైనా కనపడటం లేదని, నూటికో కోటికో ఒక్కడు ఎక్కడో ఉన్నా, వాడు కంటికి కనపడనంతగా మాయమైపోతున్నాడని కవి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో మనిషి యాంత్రికంగా మారిపోయాడు తప్ప, మనసున్న వాడిగా మిగలలేదని పల్లవిలోనే కవి స్పష్టం చేశారు.

మనిషి పతనానికి ప్రధాన కారణం "స్వార్థం". అది ఒక మనిషి వెనక నిలువెత్తు నీడలా వస్తోందని కవి వర్ణించారు. స్వార్థం, అవినీతి, అత్యాశ అనేవి నేటి ఆధునిక మనిషిని అంధకారంలోకి నెట్టేస్తున్నాయి. ఈ అంధకారంలో పడి ఆత్మీయతలు, రక్త సంబంధాలు, ప్రేమ బంధాలు పూర్తిగా దిగజారిపోయాయి. ప్రతి బంధాన్ని ఆర్థిక లాభనష్టాలతో బేరీజు వేసుకునే వ్యాపార దృక్పథం మనిషిని రోజురోజుకూ ఒక శిథిలంగా మారుస్తోందని ఈ చరణం విశ్లేషిస్తోంది.

సమాజంలో నెలకొన్న ద్వంద్వ ప్రమాణాలకు ఈ చరణం ఒక అద్భుతమైన ఉదాహరణ. మనిషి మూగ జీవాలైన చీమలకు చక్కెర వేస్తాడు, పాములకు పాలు పోస్తాడు. కుక్కలను, నక్కలను దైవ సమానంగా పూజిస్తాడు, పందిని, నందిని చూస్తే భక్తితో మొక్కుతాడు. ఇదే తన జీవకారుణ్యమని ప్రగల్భాలు పలుకుతాడు. కానీ, తనతో పాటు పుట్టిన తోడబుట్టిన వాళ్లను మాత్రం ఆస్తి తగాదాలతో, కుల అహంకారంతో ఊరి బయటకు నెట్టేస్తాడు. కులాల పేరుతో గోడలు కట్టి తోటి మనిషిని ద్వేషించే ఈ నకిలీ మానవత్వాన్ని కవి అత్యంత కఠినంగా విమర్శించారు.

ప్రతి మతం చెప్పే అంతిమ సత్యం, ముఖ్య ఉద్దేశం లోకకళ్యాణం మాత్రమే. కానీ, నేటి మనిషి ఆధ్యాత్మికత అసలు అర్థాన్ని వదిలేసి, మత మౌఢ్యంలో పడి అంధుడిగా మారిపోయాడు. హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు, పార్శీ అంటూ అడ్డుగోడలు నిర్మించుకుని, మనుషుల మధ్య మారణహోమాన్ని సృష్టిస్తున్నాడు. మతం అనేది మనుషులను కలపాలి కానీ, మత ఘర్షణల మధ్య అసలు "మనిషి" అనేవాడే కనుమరుగవుతున్నాడని కవి విశ్లేషించారు. ఇది నేటి ప్రపంచంలో జరుగుతున్న మతపరమైన ఉగ్రవాదానికి, అశాంతికి ప్రత్యక్ష అద్దం.

భగవంతునితో మనిషి చేస్తున్న వ్యాపారాన్ని కవి ఇక్కడ అత్యంత పదునుగా ఎద్దేవా చేశారు. మానవ మెదడు కోరికల పుట్ట. కేవలం పావలా (ఇరవై ఐదు పైసలు) విలువ చేసే అగరవత్తులు వెలిగించి, దేవుడిని అరవై ఐదు కోట్ల వరాలు అడిగే స్వార్థజీవి మనిషి. దైవాల పేరుతో చందాల దందాలు చేయడం, భక్తి ముసుగు వేసుకుని పోజులు కొట్టడం సర్వసాధారణమైపోయింది. ముక్తి కోసం మార్గాన్ని అన్వేషించాల్సిన నరుడు, రక్తిలో (లౌకిక ఆనందాలలో) మునిగిపోయి రాక్షసుడిగా మారుతున్నాడని ఈ చరణం నొక్కి చెబుతోంది.

సమాజంలో వస్తు మార్పిడి కోసం, అవసరాల కోసం మనిషి సృష్టించుకున్న సాధనమే రూపాయి. కానీ కాలక్రమంలో ఆ రూపాయి చుట్టూ మనిషి గిరగిరా తిరుగుతున్నాడు. ఆ రూపాయి కోసం ఏ పాపానికైనా, నీచానికైనా ఒడిగట్టేలా మనిషి దిగజారిపోయాడు. "కోటి విద్యలు కూటి కొరకే" అన్నది పాత మాట, నేటి ప్రపంచీకరణ యుగంలో "కోట్ల కొరకే పరుగులు తీస్తూ, కోరికలు చెలరేగి" మనిషి వినాశనం వైపు అడుగులు వేస్తున్నాడు. ఈ అంతులేని ధనదాహమే మానవత్వపు పతనానికి మూలకారణం.

కామం, మద్యం నేటి యువతను, సమాజాన్ని ఎలా నిర్వీర్యం చేస్తున్నాయో ఈ పాదాల్లో కవి నిలదీస్తున్నారు. కళ్ల పొరలు కమ్మేలా కామంతో ఊరేగుతూ, వెకిలి చేష్టలతో ఆడవారిని వేధిస్తున్నాడు మనిషి. కన్నవారికి ప్రతిరోజూ కన్నీళ్లు మిగులుస్తూ, కేవలం శారీరక ఆనందమే స్వర్గమని భ్రమపడుతున్నాడు. చీకటి పడితే చాలు విచక్షణ కోల్పోయి, వావివరుసలు మరచి ప్రవర్తిస్తూ నరుడు జంతువుకంటే హీనంగా మారుతున్న తీరు, మానవీయ విలువల పతనానికి పరాకాష్ఠ.

చివరి రెండు చరణాలలో కవి రాజకీయ, సామాజిక ఆధిపత్య పోరాటాలను ప్రస్తావించారు. రాజకీయ పార్టీల సిద్ధాంతాల పేరిట, పరగణాల గొడవల్లో పడి సామాన్యుడు తన ప్రాణాలను కోల్పోతున్నాడు. ఆధిపత్య పోరులో జై కొడుతూ, రాజకీయ చదరంగంలో మానవతా విలువలను మంటగలుపుతున్నాడు. ఇనుప రెక్కల డేగ లాంటి బలవంతుడి పంజాకు, కోడిపిల్లలాంటి సామాన్యుడు చిక్కి విలవిలలాడుతున్నాడు. చివరికి ఉట్టికి ఎగరలేక, స్వర్గానికి చేరలేక మధ్యలో కుండలా అస్తిపంజరంగా మారుతున్న మనిషి దయనీయ స్థితిని కవి అత్యద్భుతంగా, కన్నీళ్లు తెప్పించేలా వర్ణించారు.

**ముగింపు:**

అందెశ్రీ అశు కవిత్వంలో అక్షరబద్ధమైన ఈ గీతం కేవలం ఒక పాట కాదు, అది ఆధునిక సమాజం తనను తాను చూసుకోవాల్సిన ఒక నిలువెత్తు అద్దం. మానవీయత అనేది పుస్తకాల్లో చదువుకునే సిద్ధాంతం కాదు, అది మన జీవన విధానంలో ప్రతిబింబించాల్సిన రోజువారీ ఆచరణ. మట్టి మనిషిగా, ప్రకృతి ప్రేమికుడిగా అందెశ్రీ పలికిన ప్రతి అక్షరం సామాజిక చైతన్యానికి ప్రతీక. ఆధునిక యుగంలో మానవ సంబంధాలన్నీ మనీ సంబంధాలుగా మారిపోయాయి. డబ్బు, కులం, మతం, భౌతిక సుఖాల వెనుక పరుగెడుతూ మనిషి తన అసలు ఐడెంటిటీ అయిన "మానవత్వాన్ని" పూర్తిగా కోల్పోతున్నాడు.

ప్రపంచం ఎంత సాంకేతికంగా అభివృద్ధి చెందినా, సానుభూతి, ప్రేమ, దయ లేని సమాజం ఒక స్మశానంతో సమానం. అందెశ్రీ కవిత్వం మన మెదడును తొలిచేస్తుంది, మన ఆలోచనలను పదునుపెడుతుంది. ఇప్పటికైనా మనిషి తన స్వార్థాన్ని వీడి, మత, కుల, ధన పిచ్చి నుంచి బయటపడి సాటి మనిషిని ప్రేమించడం నేర్చుకోవాలి. మానవత్వం కాపాడుకోవడం ప్రతి మనిషి ప్రధాన బాధ్యతగా మారినప్పుడే సమాజం నిలబడుతుంది. అందెశ్రీ కలలుగన్న, తన జీవితమంతా అన్వేషించిన నిజమైన "మనిషన్న వాడు" ఈ సమాజంలో మళ్లీ పునర్జీవం పోసుకోవాలని ఆశిద్దాం.

**ఉపయుక్త గ్రంథ సూచి:**


1. అప్పారావు, గురజాడ. ముత్యాల సరాలు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, 1998, పుట. 12-15.
2. ఎల్లయ్య, అందె (అందెశ్రీ). అందెశ్రీ పాటల సంకలనం (పాటల పూదోట), ప్రజా సాహితి ప్రచురణలు, 2005, పుట. 45-48.
3. పోప్, అలెగ్జాండర్ (తెలుగు అనువాద వ్యాసాలు). యాన్ ఎస్సే ఆన్ మ్యాన్ (An Essay on Man), ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్, 2010, పుట. 24-26.
4. రామరాజు, బిరుదురాజు. తెలుగు జానపద గేయ సాహిత్యం, జానపద విజ్ఞాన ప్రచురణలు, 2002, పుట. 210-215.
5. తిరుమలరావు, డా. జయధీర్. తెలంగాణ జానపద కవిత్వం - సామాజిక విశ్లేషణ, తెలుగు అకాడమీ, 2012, పుట. 108-112.

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


## రాజశేఖర చరిత్ర నవల సామాజిక సందేశం


**- Dr. P. Kamalasudharani**

Assistant Professor

Department of Telugu,

Government City College, Hyderabad.



### సారాంశం:

సాహిత్యం సమాజానికి దర్పణం వంటిది. ఏ సాహిత్యమైన సమాజహితాన్ని కాంక్షిస్తుంది. ఆధునిక తెలుగు సాహిత్య ప్రక్రియల్లో ముఖ్యమైనది నవలా ప్రక్రియ. మానవ జీవితం, సమాజం, కుటుంబ సంబంధాలు, ప్రేమ, ఆర్థిక పరిస్థితులు, రాజకీయాలు, స్త్రీ జీవితం, సామాజిక మార్పులు వంటి అనేక అంశాలను విస్తృతంగా చిత్రించడానికి నవల ఎంతో అనుకూలమైన ప్రక్రియ. తెలుగు సాహిత్యంలో 19వ శతాబ్దం ద్వితీయార్థంలో నవలా ప్రక్రియ రూపుదిద్దుకుంది. పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో నవలా రచనకు పునాది పడింది. ముఖ్యంగా అంగ్ల సాహిత్య ప్రభావంతో తెలుగులో ఆవిర్భవించిన ఆధునిక వచన ప్రక్రియ నవల. మానవ జీవితాన్ని ఇతివృత్తంగా తీసుకొని విభిన్న కోణాలకు వాస్తవికతకు దగ్గరగా చిత్రించడంలో నవల శక్తివంతమైన ప్రక్రియగా ప్రజాదరణ పొందింది. ఊహకందని మానవ ప్రవృత్తులను, సామాజిక వైరుధ్యాలను, చారిత్రక విశేషాలను, సాంస్కృతిక వైవిధ్యాలను, రాజకీయ ప్రభావాలను చిత్రించడంలో నవల ప్రధాన ప్రక్రియగా విశిష్ట స్థానాన్ని పొందింది.


### విశ్లేషణ:

ఆధునిక తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన కవిశేఖరుడు శ్రీ కందుకూరి వీరేశలింగం. సంఘ సంస్కరణకు దివ్వెగా తన సాహిత్యాన్ని ప్రయోగించాడు. సంఘంలో పాతుకుపోయిన దురాచారాలను, మూఢ నమ్మకాలను వ్యతిరేకిస్తూ ఆనాడే సమాజానికి సాహిత్యం అనే అద్దాన్ని చూపించాడు. సమాజంలో పాతుకుపోయిన అన్ని రకాల దురాచారాలను ఖండిస్తూ వ్రాసిన నవల రాజశేఖర చరిత్ర. ఈ నవల ద్వారా సమాజానికి ఆయన ఇచ్చిన సందేశం నాడు–నేడు–రేపు కూడా ఆలోచింపచేసేదిగాను, అనుసరించదగినదిగాను ఉందనడంలో సందేహం లేదు.

తెలుగు భాషలో మొట్ట మొదటి బహుళ ఆదరణ పొందిన వచన నవల. దీనిని రచించినది కందుకూరి వీరేశలింగం. ఈయన ఈ నవలను అలీవర్ గోల్డెస్మిత్ ఆంగ్లంలో వ్రాసిన ది వికార్ అఫ్ వేక్ ఫీల్డ్ నుండి ప్రేరణపొంది రచించినా గోల్డ్స్మిత్ రచనతో పెద్దగా సంబంధములేదని అన్ని విషయాలు కొత్తవేనని పుస్తకంగా రెండవ ముద్రణ వెలువడినపుడు వీరేశలింగం తెలియచేశాడు. ఈ పుస్తకం ఆంగ్లం, తమిళం, కన్నడ మొదలగు భాషలకు అనువాదం చేయబడి ప్రజాదరణ పొందినది. ఎన్నోసార్లు యూనివర్శిటీ పాఠ్యపుస్తకంగా కూడా ఎంపిక చేయబడింది.పూర్తి నవలా లక్షణాలు కలిగి ఉండటం వలన దీనినే తెలుగులో తొలినవలగా గుర్తించారు. తరువాత వ్రాసిన నవలలన్నిటికీ, నవలా రచయిత లందరకూ చాలా కాలం వరకూ, రాజశేఖర చరిత్రమే మార్గదర్శకంగా వున్నది కనుకనే రాజశేఖర చరిత్రం తొలి తెలుగు నవల అయినదని ఈ నవలపై విమర్శనాత్మక గ్రంథం రాసిన రాసిన డా. అక్కిరాజు రమాపతిరావు గారు పేర్కొన్నాడు. ఈ నవలలో ఆనాడు సంఘంలో ప్రచురంగా కొనసాగుతున్న సర్వ దురాచారాలనూ, పంతులుగారు ఈ నవలలో వజ్రాభమైన తమ నిశిత బుద్ధిని చూపి, ఆవేశంతో చెండాడారని రమాపతిరావు తెలిపాడు. సుప్రసిద్ధ నవలా రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం గారు తమ స్వీయ చరిత్రలో తాము నవలలు వ్రాయటం రాజశేఖర చరిత్రం చదివి, గ్రహించి, నేర్చుకున్నామని వ్రాసుకున్నారు.

రాజశేఖర చరిత్ర నవలలో పాత్రలు అసంఖ్యాకాలే. కానీ కొన్ని ముఖ్య పాత్రలతో ఆనాటి సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయి. రాజశేఖరుడు గారి ఇల్లు వర్ణించిన తీరు చూస్తే ఆనాటి సంపన్న కుటుంబ వ్యవస్థ వాళ్ళ ముందు కనబడుతుంది. నాలుగు

వైపులా వాకిళ్ళు, మండువాలో భారీ పాత్రలు, స్త్రీలు నడిచే ప్రత్యేక మార్గాలు, అతిథులు కూర్చుండే వసారాలు, కాలక్షేపం చేసే వీధి అరుగులు ఆనాటి వైభవ జీవితాన్ని పరిచయం చేస్తాయి.

రాజశేఖరుడు గారి భార్య మాణిక్యాంబ. వారికి ఇద్దరు కూతుర్లు. పెద్దది రుక్మిణి, చిన్నది సీత, కొడుకు సుబ్రహ్మణ్యం. పూర్వీకులు ఇచ్చిన సంపద వల్ల దూరపు చుట్టరికాలు కలుపుతూ వారింట్లో ఎప్పుడూ బంధుమిత్రుల సందడి ఉండేది. ఆనాటి సమాజంలో స్త్రీల పట్ల జరుగుతున్న ఎన్నో అన్యాయాలు, మూఢనమ్మకాలు ఈ నవలకు అంతటా కనిపించి ఆలోచింపచేస్తాయి. రాజశేఖరం గారి కూతురుకు పెండ్లి అయింది. కానీ భర్త వ్యసనాలకు బానిసై ఎటో వెళ్ళిపోయాడు. కుందనపు బొమ్మలా ఉంటుంది రుక్మిణి. ఇప్పుడు 14 ఏళ్ళ వయసు. కానీ భర్త ఆదరణ తెలియదు. కానీ పెద్దలను అనుసరిస్తూ పాతివ్రత్య ధర్మాలను పాటిస్తూ బతుకుతుంది. కానీ ఆలోచనా పరురాలు. చుట్టూ ఉండే వారి మూఢనమ్మకాలు చూసి బాధపడుతుంది. ఆ ఊరిలో ఏ ఆడపిల్ల భర్త చనిపోయినా ఆ ఊరి సిద్ధాంతి ఆ చనిపోయిన వారు తిరిగి పట్టి పీడిస్తున్నారంటూ రకరకాల పూజలు, వైద్యాలు చేస్తూ ఉంటాడు. చిన్నపిల్లలకి పెళ్ళి చేసి అత్తవారింటికి పంపితే అక్కడ అత్త ఆరళ్ళు, మగడి దౌర్జన్యం, ఆడపడుచుల పెత్తనం నరకంగా ఉండటాన్ని ఈ నవలలో వెంకమ్మ, శేషమ్మ, పొట్టి చిట్టి మాటలతో రచయిత చక్కగా వివరించాడు. ధనమున్నా సుఖం లేదు అంటూ కాంతమ్మ, జానకి బాధలను చెప్పడం గమనార్హం. ఎన్నో నగలు చేయించిం భార్యని వదిలి వేశ్యల ఇళ్ళలో ఉండే భర్తల గురించి ఈ పాత్రలు చెప్పడం ఆనాటి సంసారాల గుట్టు చెప్పడం విశేషం. విద్యాగంధం లేని స్త్రీలు ఇరుగుపొరుగు ఆడవారిని విమర్శించే తీరు ఆనాడే ఎంతో బాగా చెప్పారు రచయిత. కానీ ఈనాడు కూడ విద్యావంతులై కూడా అలాగే ప్రవర్తించే తీరును చూస్తే విచారకరంగా ఉంది.రాజశేఖర చరిత్రంలో రాజశేఖరుడు గారి అమాయకత్వము, అవివేకము వలన అతని కుటుంబం ఎన్నో కష్టాలపాలవుతుంది. రకరకాల మలుపుల తర్వాత మరల కుటుంబం ఆ కష్టాలను అధిగమిస్తుంది. రాజశేఖరుడు ఊరి పెద్దగా, తన ధనాన్ని దేవాలయం కొరకు, బంధుమిత్రుల కపట కష్టాలు తీర్చటానికి ఖర్చు చేస్తాడు. అంధ విశ్వాసాలకు లోనై బంగారం చేస్తాననే దొంగ బైరాగి దగ్గర బంగారాన్ని పోగొట్టుకుంటాడు. ఆ తరువాత కుటుంబంతో రాజమహేంద్రవరం వెళతాడు. అక్కడనుండి కాశీ యాత్రకు బయలుదేరి, మార్గమధ్యమంలో రామరాజు అనే మనిషికి ప్రాణాలు నిలుపుతాడు కాని కూతురు క్రూరమృగాల పాలైందనుకుంటాడు. ఒక వ్యక్తి సహాయంతో పెద్దాపురం చేరి అక్కడ రాజ ప్రతినిధి శోభనాద్రిరాజు కపటానికి లొంగి కుమార్తె వివాహం చేయబోగా, ఒక అగంతుకుని సాయంతో ఆ ప్రయత్నం ఫలించదు. ఆ తరువాత అప్పు తీర్చలేక కారాగారవాసం పాలవుతాడు. చివరకు కుమార్తెను ఎవరో ఎత్తుకొని పోగా, మరల మారువేషంలో వున్న రామరాజు సాయంతో రక్షించబడి, కుటుంబం సభ్యులందరూ మరల కలుస్తారు. కాశీలో అసువులు బాసాడని అనుకున్న అల్లుడు కూడా ఇల్లు చేరతాడు. రామరాజు అనే వ్యక్తే కృష్ణజగపతి మహారాజుగారని తెలిసి ఆయన సహాయంతో స్వంత ఊరు చేరి, అంధవిశ్వాసాలను విడిచి, ఆర్భాటాలకు లోనవక జీవితం గడుపుతాడు.

**ముగింపు:**

అనవసరపు ఆడంబరాలకు పోయి రాజశేఖరుడు గారు బీదవారై అనేక అగచాట్లు పడటం సంసారం దిక్కుతోచక అగచాట్లు పడటం అందరినీ ఆలోచింపచేసే దిశగా నవల సాగటం అన్ని కాలాల్లో గుర్తించాల్సిన అవసరం ఉంది. 1969లో రాసిన ఈ నవలలోని ప్రతి పాత్ర ఈనాటికీ సమాజంలో వుందనడంలో అతిశయోక్తి లేదు. రాజశేఖరం లాగా గొప్పలకు పోయి ఖర్చులు పెట్టడం, దామోదరయ్య, నారాయణమూర్తి లాగా దోచుకునే వ్యక్తులు ఉండటం సమాజంలో సహజం. అలాగే అత్యాశకు పోయి బైరాగులను నమ్మి సర్వం కోల్పోయేవారు ఈనాడు కూడా ఉన్నారు. కాబట్టి సమాజంలో అత్యాశకు పోవడం, అతిగా నమ్మడం వంటి ధోరణులు మానుకోవాలి. రాజశేఖర చరిత్ర నవలలోని పాత్రలలో సిద్ధాంతి, బైరాగి, కపటయోగి వంటి వారు సమాజంలో కనిపిస్తూనే వుంటారు. కుటుంబాన్ని ఒక రక్షణ వలయంలో వుంచుకోవాలి. లేకపోతే ఎవరికి తోచిన పద్ధతుల్లో వారు మోసం చేస్తారు. రామరాజు వంటి మంచి పాత్రలు వుండవచ్చు కాని అరుదు. సంపద వున్నప్పుడే జాగ్రత్త వుంటాలి. ఆనాడు రాజులుంటే, ఈనాడు అధికారులున్నారు. కానీ కాలం కలిసిరాకపోతే ఏదీ నిలబడదు. ఈ నవల మానవ జీవితానికి దిశానిర్దేశం చేసే ఎన్నో విషయాలను విభిన్న పాత్రలతో సర్వకాలాలకు ఆమోదయోగ్యంగా చెప్పడం జరిగింది. కాలం మారినా, మారని మనషులతో, మనస్తత్వాలతో జాగ్రత్తగా వుండాలనే హెచ్చరిక ఈ నవలలో చేయడం జరిగింది. సమాజం బాగుండాలంటే అంతా బాగుండాలనే సామాజిక సందేశాన్ని ఈ నవల ఇచ్చింది.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# మాలతీ చందూర్ 'రేణుకాదేవి ఆత్మకథ' నవలలో స్త్రీవాద చైతన్యం

– మాల శేఖర్
రిసెర్చ్ స్కాలర్
సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం,
హైదరాబాద్

తెలుగు సాహిత్యంలో స్త్రీ జీవితాన్ని కేవలం కుటుంబం, సంసారం, త్యాగం, మాతృత్వం వంటి సంప్రదాయ విలువల పరిధిలోనే కాకుండా, ఆమెకు స్వతంత్ర వ్యక్తిత్వం, ఆత్మగౌరవం, ఆర్థిక స్వేచ్ఛ, నిర్ణయాధికారం, సామాజిక హక్కులు ఉన్న వ్యక్తిగా చిత్రించిన రచయితలలో మాలతీ చందూర్‌కు ప్రత్యేక స్థానం ఉంది. ముఖ్యంగా ఇరవయ్యవ శతాబ్దపు మధ్యకాలంలో తెలుగు సమాజం ఆధునికత వైపు అడుగులు వేస్తున్న సమయంలో స్త్రీల జీవితంలో చోటుచేసుకున్న మార్పులను ఆమె తన కథలు, నవలలు, వ్యాసాలు, 'ప్రమదావనం' వంటి కాలమ్‌ల ద్వారా విస్తృతంగా ప్రతిబింబించారు. ఆమె రచనల్లో స్త్రీ సమస్యలు ఒక ఉపాంశంగా మాత్రమే కాకుండా, అనేక సందర్భాల్లో కథా నిర్మాణానికి కేంద్రబిందువుగా నిలిచాయి.

మాలతీ చందూర్ నవలలలో ఒకటైన 'రేణుకాదేవి ఆత్మకథ' ఈ దృక్పథానికి ముఖ్యమైన ఉదాహరణ. ఈ నవలలో ఒక సినిమా నటిగా ఎదిగిన రేణుకాదేవి జీవితాన్ని కేంద్రంగా తీసుకొని, కుటుంబం, వివాహం, ఆర్థిక ఆధిపత్యం, పురుషాధిక్య సామాజిక వ్యవస్థ, స్త్రీ సంపాదనపై కుటుంబ సభ్యుల హక్కుదావా, మానసిక హింస, స్త్రీ స్వాతంత్ర్యానికి ఉన్న పరిమితులను రచయిత్రి చిత్రించారు. ఈ నవలలోని రేణుకాదేవి కేవలం ఒక కల్పిత పాత్రగా కాకుండా, ఆర్థికంగా ఎదిగినా తన జీవితంపై నిర్ణయాధికారం కోల్పోయిన అనేక మధ్యతరగతి స్త్రీల ప్రతినిధిగా కనిపిస్తుంది. 1950ల తెలుగు సమాజంలో స్త్రీలు విద్య, ఉద్యోగం, కళారంగం, పత్రికా రంగం వంటి ప్రజా రంగాల్లోకి ప్రవేశిస్తున్నప్పటికీ కుటుంబాధిపత్యం, పితృస్వామ్య విలువలు వారి వ్యక్తిగత స్వేచ్ఛను పరిమితం చేస్తున్న పరిస్థితి ఉండేది. ఈ సామాజిక నేపథ్యాన్ని 'రేణుకాదేవి ఆత్మకథ' స్పష్టంగా ప్రతిబింబిస్తుంది. అందువల్ల ఈ నవలను కేవలం సినిమా నేపథ్యంలోని కుటుంబ కథగా కాకుండా, స్త్రీ స్వేచ్ఛ కోసం సాగిన అంతర్మథనానికి సంబంధించిన సామాజిక నవలగా పరిశీలించాల్సిన అవసరం ఉంది.

**మాలతీ చందూర్ పరిచయం:**

మాలతీ చందూర్ తెలుగు సాహిత్యంలో బహుముఖ ప్రజ్ఞాశాలి. ఆమె 1928 డిసెంబరు 26న కృష్ణా జిల్లా నూజివీడులో జ్ఞానాంబ, వెంకటేశ్వర్లు దంపతులకు జన్మించారు. నూజివీడు, ఏలూరు ప్రాంతాల్లో ప్రాథమిక విద్యను అభ్యసించి, అనంతరం మద్రాసులో విద్యాభ్యాసం కొనసాగించారు. 1940ల చివర్లో రచనా రంగంలోకి ప్రవేశించిన ఆమె నవలలు, కథలు, వ్యాసాలు, అనువాదాల ద్వారా తెలుగు సాహిత్యంలో విశిష్ట స్థానాన్ని సంపాదించారు. ముఖ్యంగా *ఆంధ్రప్రభ* వారపత్రికలో నిర్వహించిన **'ప్రమదావనం'** శీర్షిక ద్వారా మహిళల కుటుంబం, వివాహం, విద్య, ఉద్యోగం, ఆరోగ్యం, వ్యక్తిగత సమస్యలకు సమాధానాలు అందిస్తూ మహిళా జీవిత సమస్యలపై సామాజిక ఆలోచనాపరురాలిగా గుర్తింపు పొందారు. ప్రపంచ సాహిత్యంలోని అనేక ప్రముఖ రచనలను తెలుగులోకి పరిచయం చేయడంతో పాటు 'పాతకెరటాలు' వంటి శీర్షికల ద్వారా అనువాద సాహిత్యానికి కూడా విశేష సేవ చేశారు.

మాలతీ చందూర్ రచనల్లో సామాజిక వాస్తవికత, స్త్రీల జీవితం, కుటుంబ సంబంధాలు, వ్యక్తి సమాజ సంఘర్షణలు ప్రధానంశగా ప్రతిఫలిస్తాయి. ఆమె సాహిత్యానికి అనేక పురస్కారాలు లభించగా, 'హృదయనేత్రి' నవలకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం లభించింది. పద్మావతీ మహిళా విశ్వవిద్యాలయం ఆమెకు గౌరవ డాక్టరేట్‌తో పాటు 'కళాప్రపూర్ణ' బిరుదును ప్రదానం చేసింది. ఈ నేశపథ్యంలో స్త్రీ తనకు నచ్చిన పనిని స్వేచ్ఛగా చేసుకునే మానసిక స్వాతంత్ర్యాన్ని కలిగి ఉండటం స్త్రీ స్వేచ్ఛకు ముఖ్యమైన అంశమనే భావన 'రేణుకాదేవి ఆత్మకథ'లో స్పష్టంగా ప్రతిఫలిస్తుంది.

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

**'రేణుకాదేవి ఆత్మకథ' – నవల పరిచయం: '**

రేణుకాదేవి ఆత్మకథ' మాలతీ చందూర్ ప్రారంభ నవలా రచనా దశకు చెందిన ముఖ్యమైన రచన. ఈ నవల నిర్మాణపరంగా కూడా ప్రత్యేకమైనది. విశాఖపట్నం సమీపంలోని భీమిలిలోని రామారావు నర్సింగ్‌హోమ్‌లో కొంతమంది మిత్రుల సంభాషణతో కథ ప్రారంభమవుతుంది. దానధర్మాలు, సంఘసేవ, ఆస్తి వినియోగం వంటి విషయాలపై చర్చ జరుగుతున్న సందర్భంలో రామారావు ఒక స్త్రీ జీవితాన్ని ఉదాహరణగా చెబుతాడు. ఆ స్త్రీ రేణుకాదేవి. ఆమె సినిమా నటి. అనారోగ్యంతో నర్సింగ్‌హోమ్‌లో ఉన్న సమయంలో రామారావుకు తన గత జీవితాన్ని చెప్పడం ద్వారా కథ ముందుకు సాగుతుంది. ఈ విధంగా మొదట రామారావు కథనంగా, తరువాత రేణుకాదేవి ఆత్మకథనంగా నవల కొనసాగుతుంది.

ఈ కథన పద్ధతి వల్ల రేణుకాదేవి పాత్రకు ఒక ప్రత్యేకమైన ఆత్మీయత ఏర్పడుతుంది. పాఠకుడు ఆమెను బయటివారి దృష్టితో మాత్రమే చూడడు. ఆమె స్వయంగా తన జీవితాన్ని, తన బాధలను, తన అనుభవాలను, తన నిర్ణయాలను వివరిస్తుంది. అందువల్ల ఇది కేవలం 'ఒక స్త్రీ కథ' కాకుండా 'స్త్రీ తన కథను తానే చెప్పుకోవడం' అనే దిశలో కూడా ప్రాధాన్యం పొందుతుంది.

**నవల ఇతివృత్తం –**

రేణుకాదేవి జీవితం పేదరికంతో ప్రారంభమవుతుంది. తండ్రి మరణంతో తల్లి, అన్న, తమ్ముడితో కూడిన కుటుంబం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుంటుంది. చిన్న వయసులోనే సినిమా రంగంలోకి ప్రవేశించిన రేణుక బాలనటిగా ప్రారంభించి హీరోయిన్‌గా ఎదుగుతుంది. ఆమె ప్రతిభ, అందం, నటనతో మంచి పేరు సంపాదించడంతో కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. అయితే ఆమె సంపాదన పెరిగే కొద్దీ కుటుంబ సభ్యుల ఆధిపత్యం కూడా పెరుగుతుంది. ఆమెను వ్యక్తిగా కాకుండా కుటుంబాన్ని పోషించే ఆర్థిక వనరుగా చూడటం ప్రారంభమవుతుంది. తన సంపాదనపై తనకే పూర్తి హక్కు లేకపోవడం, తన వ్యక్తిగత కోరికలు–ఆత్మీయతలకు ప్రాధాన్యం లేకపోవడం ఆమెను మానసికంగా ఒంటరిగా చేస్తుంది.

ఈ ఒంటరితనంలో రేణుక ఒక సినిమా రచయితకు దగ్గరవుతుంది. అతని మాటల్లో తనకు లభించని ప్రేమ, అర్థం చేసుకునే మనసును చూసి అతనిని వివాహం చేసుకుంటుంది. అయితే వివాహం తర్వాత కూడా ఆమె పరిస్థితిలో పెద్ద మార్పు రాదు. తల్లి ఇంట్లో ఉన్నప్పుడు కుటుంబానికి తన సంపాదనపై హక్కు ఉన్నట్లే, వివాహం తర్వాత భర్త కుటుంబం కూడా ఆమె సంపాదనపై ఆధిపత్యం చూపుతుంది. ఆమెను ప్రేమించే వ్యక్తిగా కాకుండా డబ్బు సంపాదించే వ్యక్తిగా చూడటం, తన ఇష్టాలు–అభిరుచులు రెండో స్థానానికి నెట్టబడటం ఆమెను తీవ్రంగా బాధిస్తాయి. ఆర్థికంగా స్వతంత్రురాలైనప్పటికీ వ్యక్తిగతంగా స్వేచ్ఛను కోల్పోయిన ఈ విరుద్ధ పరిస్థితినే నవల ప్రధానంగా ప్రశ్నిస్తుంది. ఈ సందర్భంలో లాయర్ చెప్పిన "నువ్వు స్త్రీవి. ఇది పురుషులోకం" అనే మాట ఆ కాలపు పితృస్వామ్య సామాజిక నిర్మాణాన్ని స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.

**రేణుకాదేవి – ప్రధాన పాత్ర చిత్రణ:**

రేణుకాదేవి పాత్రను ఒకే కోణంలో చూడటం సాధ్యం కాదు. ఆమె ఒక కుమార్తె, ఒక కళాకారిణి, ఒక సంపాదించే మహిళ, ఒక భార్య, ఒక కుటుంబ సభ్యురాలు, చివరికి తన స్వతంత్ర వ్యక్తిత్వాన్ని వెతుక్కునే స్త్రీ.

రేణుక బాల్యం సాధారణ బాల్యం కాదు. కుటుంబ పేదరికం ఆమెను చిన్న వయసులోనే పని చేయాల్సిన పరిస్థితికి నెట్టింది. సినిమా రంగంలోకి ప్రవేశించడం మొదట ఆమెకు కళాత్మక అవకాశంగా కనిపించినప్పటికీ, అది త్వరలోనే కుటుంబ ఆర్థిక ఆధారంగా మారుతుంది. ఇక్కడ రచయిత్రి ఒక ముఖ్యమైన సామాజిక వాస్తవాన్ని చూపించారు. కుటుంబ ఆర్థిక సంక్షోభంలో స్త్రీ సంపాదన ప్రారంభమైతే, ఆమె సంపాదనను కుటుంబం స్వీకరిస్తుంది. కానీ అదే సమయంలో ఆమెకు నిర్ణయాధికారం ఇవ్వడానికి మాత్రం సమాజం సిద్ధంగా ఉండదు.

రేణుక తన ప్రతిభతో సినిమా రంగంలో ఎదుగుతుంది. ఆమె విజయాన్ని కేవలం వ్యక్తిగత విజయంగా చూడలేం. ఒక పేద కుటుంబానికి చెందిన బాలిక తన ప్రతిభతో ప్రజా రంగంలో స్థానం సంపాదించుకోవడం ఆ కాలపు సామాజిక పరిస్థితుల్లో గమనించదగిన మార్పు. అయితే రేణుకకు వచ్చిన కీర్తి ఆమె వ్యక్తిగత స్వేచ్ఛను పెంచదు. ఇది నవలలోని ప్రధాన వ్యంగ్యాంశం.

రేణుకాదేవి ఆర్థికంగా కుటుంబానికి ప్రధాన ఆధారంగా మారుతుంది. కానీ ఆమె సంపాదనపై ఆమెకు పూర్తి నియంత్రణ ఉండదు. ఇక్కడ రచయిత్రి 'ఆర్థిక స్వాతంత్ర్యం' మరియు 'ఆర్థిక హక్కు' మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చూపించారు. ఒక స్త్రీ సంపాదించడం మాత్రమే స్వేచ్ఛ కాదు. ఆమె సంపాదించిన డబ్బును ఎలా వినియోగించుకోవాలి? ఎవరికి ఇవ్వాలి? తన భవిష్యత్తు కోసం ఎంత దాచుకోవాలి? తన జీవితంపై ఏ నిర్ణయం తీసుకోవాలి? అనే ప్రశ్నలకు సమాధానం చెప్పే హక్కు కూడా ఆమెకే ఉండాలి. వివాహం తర్వాత రేణుక జీవితంలో మరో రకమైన ఆధిపత్యం ప్రారంభమవుతుంది. తల్లి, అన్నల ఆధిపత్యం నుంచి బయటపడాలని ఆశించిన ఆమెకు భర్త రూపంలో మరో అధికారం ఎదురవుతుంది. ఇక్కడ రచయిత్రి వివాహాన్ని ప్రేమకు సంబంధించిన సంబంధంగా మాత్రమే చూడకుండా అధికారం—అనధికారం సంబంధంగా కూడా పరిశీలించారు.

రేణుకాదేవి పూర్తిగా లొంగిపోయే పాత్ర కాదు. ఆమె తన పరిస్థితిని ప్రశ్నిస్తుంది. తనకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తిస్తుంది. తన సంపాదనపై తనకు హక్కు ఉండాలని కోరుకుంటుంది. తన జీవితాన్ని తనకు నచ్చిన విధంగా గడపాలనుకుంటుంది. అందువల్ల ఆమె పాత్రలోని తిరుగుబాటు బాహ్యంగా పెద్ద నినాదాల రూపంలో కనిపించదు. అది ముందుగా అంతరంగ అసంతృప్తిగా, తరువాత ఆత్మగౌరవ పోరాటంగా, చివరకు తన ఆస్తిపై తానే నిర్ణయం తీసుకునే చర్యగా రూపాంతరం చెందుతుంది.

**నవలలో స్త్రీ స్వేచ్ఛ ప్రధాన విశ్లేషణ:**

ఈ నవలపై స్త్రీవాద దృష్టితో పరిశీలన చేయాలంటే 'స్త్రీ స్వేచ్ఛ' అనే అంశాన్ని కేంద్రంగా ఉంచాలి. ఎందుకంటే రేణుకాదేవి జీవితంలోని దాదాపు ప్రతి సమస్య స్వేచ్ఛకు సంబంధించినదే. నిజమైన స్వేచ్ఛలో స్వేచ్ఛను కేవలం ఇంటి బయటకు వెళ్లడం, ఉద్యోగం చేయడం, డబ్బు సంపాదించడం వంటి బాహ్య స్వేచ్ఛలకు మాత్రమే పరిమితం చేయలేం. నిజమైన స్వేచ్ఛ అంటే తన జీవితంపై తానే నిర్ణయం. 'రేణుకాదేవి ఆత్మకథ'లో ఈ స్వేచ్ఛకు సంబంధించిన ప్రతి అంశం ఏదో ఒక రూపంలో ప్రశ్నించబడుతుంది. రేణుకాదేవి సంపాదించే స్త్రీ. ఆమె కుటుంబాన్ని ఆర్థికంగా నిలబెడుతుంది. సాధారణంగా ఆర్థికంగా సంపాదించే స్త్రీకి ఎక్కువ స్వేచ్ఛ ఉండాలని అనిపిస్తుంది. కానీ రేణుక జీవితం దీనికి విరుద్ధమైన వాస్తవాన్ని చూపుతుంది. సంపాదన వచ్చింది. కానీ సంపాదనపై అధికారం రాలేదు.

ఇదే నవలలోని అత్యంత ముఖ్యమైన స్త్రీవాద ప్రశ్న. రేణుక తన కుటుంబాన్ని పోషిస్తుంది. అయితే కుటుంబ సభ్యులు ఆమెను పోషించే వ్యక్తిగా గుర్తించకుండా, ఆమె సంపాదనను తమ సహజ హక్కుగా భావిస్తారు. వివాహం తర్వాత అదే పరిస్థితి భర్త కుటుంబంలో కొనసాగుతుంది. అందువల్ల రచయిత్రి సూచించే విషయం ఏమిటంటే, స్త్రీ ఆర్థికంగా సంపాదించడం మాత్రమే సరిపోదు. ఆ సంపాదనను నియంత్రించే హక్కు కూడా ఆమెకు ఉండాలి. సాంప్రదాయ భారతీయ సమాజంలో కుటుంబం స్త్రీకి భద్రత కల్పించే సంస్థగా భావించబడింది. కానీ రేణుకాదేవి కథలో కుటుంబమే ఆమె స్వేచ్ఛకు ప్రధాన అడ్డంకిగా మారుతుంది. తల్లి, అన్నలు రేణుకను ప్రేమించరని చెప్పడం సులభమైన వ్యాఖ్య. కానీ రచయిత్రి అంతకంటే సంక్లిష్టమైన పరిస్థితిని చూపించారు. వారు ఆమెను ప్రేమిస్తున్నామని భావించినప్పటికీ, ఆ ప్రేమలో ఆర్థిక ఆధిపత్యం కలిసిపోయింది. ఇక్కడే మాలతీ చందూర్ రచనలోని సామాజిక వాస్తవికత కనిపిస్తుంది. స్త్రీకి కుటుంబం అవసరం. కానీ కుటుంబం పేరుతో ఆమె వ్యక్తిత్వాన్ని తొలగించడం సమర్థనీయం కాదు.

**పురుషాధిపత్య సమాజంపై రచయిత్రి విమర్శ:**

నవలలోని "నువ్వు స్త్రీవి. ఇది పురుషలోకం" అనే వ్యాఖ్య కేవలం ఒక వ్యక్తి మాట కాదు ఆ కాలపు సామాజిక వ్యవస్థపై వ్యాఖ్యగా చూడవచ్చు. స్త్రీ తనకు జరిగిన అన్యాయాన్ని న్యాయపరంగా ప్రశ్నించినా, సామాజిక నిర్మాణం ఆమెకు అనుకూలంగా లేకపోతే ఆమె పోరాటం ఎంత కష్టమవుతుందో ఈ సందర్భం తెలియజేస్తుంది.ఇక్కడ మాలతీ చందూర్ పురుషులను మొత్తంగా ప్రతికూలంగా చిత్రించలేదు. బదులుగా పురుషాధిపత్య విలువలను ప్రశ్నించారు.పురుషుడు కుటుంబానికి అధిపతి కావాలి, భార్య సంపాదనను నియంత్రించాలి, భార్య భర్త నిర్ణయాలను అనుసరించాలి అనే సామాజిక భావజాలమే సమస్యగా నిలుస్తుంది.ఈ దృష్టిలో నవల వ్యక్తి వ్యతిరేకత కంటే వ్యవస్థపై విమర్శగా నిలుస్తుంది.

**మానసిక హింస – కనిపించని అణచివేత:**

స్త్రీలపై జరిగే హింసను సాధారణంగా శారీరక హింసతోనే గుర్తించినప్పటికీ, రేణుకాదేవి అనుభవం మానసిక హింస కూడా ఎంత తీవ్రమైనదో తెలియజేస్తుంది. ఆమె మాటకు విలువ ఇవ్వకపోవడం, సంపాదనపై ఇతరులు హక్కు చూపడం, వ్యక్తిగత కోరికలను నిర్లక్ష్యం చేయడం, ఆమెను వ్యక్తిగా కాక సంపాదనా సాధనంగా చూడడం, నిర్ణయాలను ప్రశ్నించడం, స్వతంత్రంగా జీవించే అవకాశాన్ని నిరాకరించడం వంటి చర్యలు ఆమెను మానసికంగా కుంగదీస్తాయి. ఈ నిరంతర మానసిక ఒత్తిడి చివరకు ఆమె ఆరోగ్యంపై కూడా ప్రభావం చూపుతుంది. నవలలో రేణుకకు ఎదురయ్యే గుండె సంబంధిత సమస్యను కేవలం వైద్యపరమైన సమస్యగా కాకుండా, ఆమె జీవితంలో పేరుకుపోయిన మానసిక వేదనకు ప్రతీకాత్మక ప్రతిఫలంగా కూడా అర్థం చేసుకోవచ్చు.

**సామాజిక అంశాలు:**

'రేణుకాదేవి ఆత్మకథ'లో పేదరికం, బాల్య వృత్తి, సినిమా రంగం, కుటుంబ ఆధిపత్యం, వివాహ వ్యవస్థ, ఆర్థిక దోపిడీ, మానసిక హింస వంటి అనేక సామాజిక అంశాలు అంతర్లీనంగా ఉన్నాయి. కుటుంబ పేదరికం రేణుకను చిన్న వయసులోనే సినిమా రంగంలోకి నెట్టగా, ఆమె సంపాదన పెరిగిన తరువాత కుటుంబం, భర్త ఆమెపై ఆధిపత్యం చెలాయించడం స్త్రీ ఆర్థిక స్వాతంత్ర్యంలోని వైరుధ్యాన్ని చూపిస్తుంది. వివాహం స్త్రీకి రక్షణ కల్పించే బంధంగానే కాకుండా, కొన్ని సందర్భాల్లో ఆమె స్వేచ్ఛకు పరిమితిగా మారవచ్చని, కనిపించని మానసిక హింస కూడా ఆమె జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేయగలదని నవల సూచిస్తుంది. అందువల్ల రేణుకాదేవి సమస్యను కేవలం ఒక చెడ్డ భర్తకు సంబంధించిన వ్యక్తిగత సమస్యగా కాకుండా, స్త్రీని నియంత్రించే కుటుంబ, ఆర్థిక, వివాహ, పితృస్వామ్య సామాజిక నిర్మాణాల ఫలితంగా చూడాలి. ఈ నేపథ్యంలో ప్రధాన ప్రశ్న "రేణుకకు చెడ్డ భర్త ఎందుకు దొరికాడు?" అనేది కాకుండా, "సంపాదించే స్త్రీకి కూడా తన జీవితంపై నిర్ణయాధికారం ఎందుకు ఉండలేదు?" అనేదిగా మారుతుంది.

**మాలతీ చందూర్ స్త్రీవాద దృక్పథం:**

మాలతీ చందూర్‌ను తరువాతి దశలో అభివృద్ధి చెందిన స్త్రీవాద ఉద్యమ సిద్ధాంతాలతో పూర్తిగా సమానంగా చూడటం సముచితం కాదు. ఆమె రచనల్లో స్త్రీ విముక్తి ప్రశ్న ఒక నిర్దిష్ట సామాజిక వాస్తవికత నుంచి ఉద్భవిస్తుంది. 1950ల కాలంలో స్త్రీ విద్య, ఉద్యోగం, ఆర్థిక స్వాతంత్ర్యం, కుటుంబ నిర్ణయాల్లో భాగస్వామ్యం వంటి అంశాలు సాహిత్యంలో ప్రాధాన్యం పొందుతున్న సమయంలో మాలతీ చందూర్ రచనలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలో ఆమె స్త్రీవాద దృక్పథాన్ని స్త్రీ వ్యక్తిత్వం, ఆర్థిక స్వాతంత్ర్యం, మానసిక స్వేచ్ఛ అనే మూడు ప్రధాన కోణాల్లో పరిశీలించవచ్చు. స్త్రీని కేవలం భార్యగా, తల్లిగా కాకుండా స్వతంత్ర వ్యక్తిగా గుర్తించడం, ఆమె సంపాదనపై ఆమెకే హక్కు ఉండటం, తన జీవితానికి సంబంధించిన నిర్ణయాలను తానే తీసుకోవడం వంటి అంశాలు ఆమె రచనల్లో ప్రాధాన్యం పొందాయి. ఈ మూడు అంశాల సమన్వయమే 'రేణుకాదేవి ఆత్మకథ'లో స్త్రీ స్వేచ్ఛా చైతన్యానికి ప్రధాన ఆధారంగా నిలుస్తుంది.

**సాహిత్యంలో ఈ రచన తీసుకొచ్చిన మార్పు – ఆలోచనలు:**

'రేణుకాదేవి ఆత్మకథ' వెలువడిన 1950ల సామాజిక, సాహిత్య నేపథ్యంలో పరిశీలిస్తే దాని ప్రాధాన్యం మరింత స్పష్టమవుతుంది. స్వాతంత్ర్యం తర్వాత స్త్రీ విద్య, ఉద్యోగం, ఆర్థిక స్వాతంత్ర్యం, నగరీకరణ, కుటుంబ నిర్ణయాల్లో స్త్రీ భాగస్వామ్యం వంటి అంశాలు ప్రాధాన్యం పొందుతున్న సమయంలో ఈ రచన కొత్త ప్రశ్నలను ముందుకు తెచ్చింది. స్త్రీని పురుషుడి జీవితానికి ఉపకథగా కాకుండా స్వతంత్ర కథానాయికగా నిలపడం, రేణుక ద్వారా స్త్రీ అనుభవానికి ప్రత్యక్ష స్వరం కల్పించడం, సంపాదించే స్త్రీకి కూడా కుటుంబ ఆధిపత్యం కొనసాగవచ్చని చూపించడం, కుటుంబాన్ని కేవలం పవిత్ర బంధంగా కాకుండా అధికారం పనిచేసే వ్యవస్థగా పరిశీలించడం ఈ రచనలోని ముఖ్యమైన సాహిత్య ప్రత్యేకతలు. అదే సమయంలో రేణుక అంతరంగ సంఘర్షణలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా రచనలో మానసిక వాస్తవికత కూడా బలపడింది.

స్త్రీవాద సాహిత్యం 1970–80ల ఉద్యమాత్మక రచనలకే పరిమితం కాదు అంతకుముందే తెలుగు సాహిత్యంలో స్త్రీ జీవితం, వివాహం, కుటుంబం, విద్య, ఆర్థిక స్వాతంత్ర్యం వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఈ నేపథ్యంలో మాలతీ చందూర్ 'రేణుకాదేవి ఆత్మజ కథ' స్త్రీ అనుభవాల ద్వారా పితృస్వామ్య నిర్మాణాన్ని ప్రశ్నించిన రచనగా నిలుస్తుంది. రేణుక తన జీవితాన్ని తానే చెప్పుకోవడం ద్వారా

స్వీయ వ్యక్తిత్వాన్ని ప్రకటిస్తుంది. పేదరికం, కుటుంబ ఆధారపడటం, సంపాదనపై ఇతరుల హక్కు, భర్త ఆధిపత్యం వంటి పరిస్థితులు ఆమె జీవితాన్ని విషాదాంతానికి నడిపిస్తాయి. చివరికి తన ఆస్తిని సేవాసదనానికి రాసివేసి మరణించడం, స్త్రీకి సంపూర్ణ స్వేచ్ఛను నిరాకరించే సామాజిక నిర్మాణంపై ఒక విషాద వ్యాఖ్యగా కనిపిస్తుంది.

**సమకాలీన ప్రాసంగికత:**

'రేణుకాదేవి ఆత్మకథ' 1950ల నేపథ్యంతో రచించబడినప్పటికీ, అందులోని స్త్రీ స్వేచ్ఛ, ఆర్థిక స్వాతంత్ర్యం, కుటుంబ నిర్ణయాలు, వివాహం, వ్యక్తిత్వం వంటి ప్రశ్నలు నేటికీ ప్రాసంగికంగానే ఉన్నాయి. నేటి మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, సినిమా, రాజకీయాలు, సాంకేతిక రంగాలతో పాటు అనేక రంగాల్లో ముందుకు వచ్చినప్పటికీ, సంపాదించడం మాత్రమే సంపూర్ణ స్వేచ్ఛకు ప్రమాణం కాదు. ఆమె సంపాదనపై నిర్ణయం ఎవరిది, కెరీర్–వివాహం విషయంలో నిర్ణయాధికారం ఎంతవరకు ఆమెదే, కుటుంబ బాధ్యతల్లో సమానత్వం ఉందా, వ్యక్తిగత సమయం, అభిరుచులు, శరీరం, మానసిక ప్రశాంతతకు తగిన స్థానం ఉందా అనే ప్రశ్నలు ఇప్పటికీ చర్చించాల్సినవే. ఈ దృష్టిలో రేణుకాదేవి పాత్ర గతకాలపు స్త్రీ జీవితానికే పరిమితం కాకుండా, ఆధునిక స్త్రీ స్వాతంత్ర్యంపై ఆలోచింపజేసే సాహిత్య ప్రతిరూపంగా నిలుస్తుంది.

**ముగింపు:**

మాలతీ చందూర్ 'రేణుకాదేవి ఆత్మకథ' ద్వారా స్త్రీ ఆర్థికంగా ఎదిగి సామాజిక గుర్తింపు పొందినప్పటికీ, తన జీవితం, సంపాదన, వివాహం వంటి విషయాల్లో స్వతంత్ర నిర్ణయాధికారం లేకపోతే ఆమె స్వేచ్ఛ సంపూర్ణం కాదనే భావాన్ని రేణుక జీవితం ద్వారా ఆవిష్కరించారు. పేదరికం నుంచి సినిమా రంగంలోకి ప్రవేశించి విజయవంతమైన నటిగా ఎదిగిన రేణుక, తన సంపాదనపై కుటుంబం, భర్త ఆధిపత్యాన్ని ఎదుర్కోవడం స్త్రీ ఆర్థిక స్వాతంత్ర్యంలోని వైరుధ్యాన్ని తెలియజేస్తుంది. "నువ్వు స్త్రీవి. ఇది పురుషులోకం" అనే వ్యాఖ్య ఆ పితృస్వామ్య సామాజిక నిర్మాణాన్ని ప్రతిబింబిస్తే, చివరికి తన ఆస్తిని సేవాసదనానికి రాసివేయడం ఆమె తీసుకున్న స్వతంత్ర నిర్ణయంగా కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో ఈ రచనను కేవలం ఒక సినిమా నటి జీవితకథగా కాకుండా, స్త్రీ వ్యక్తిత్వం, ఆత్మగౌరవం, ఆర్థిక హక్కు, మానసిక స్వేచ్ఛ కోసం సాగిన అంతర్మథనాన్ని చిత్రించిన నవలగా పరిశీలించవచ్చు; కుటుంబం స్త్రీ స్వేచ్ఛను హరించకూడదని, వివాహం ఆధిపత్య సంబంధంగా కాకుండా సమాన భాగస్వామ్య సంబంధంగా ఉండాలనే ఆలోచనను కూడా ఈ రచన ముందుకు తెస్తుంది.

**ఆధార గ్రంథాలు:**

1. మాలతీ చందూర్ – *రేణుకాదేవి ఆత్మకథ*. 1955. దేశికవితా మండలి, విజయవాడ.
2. కాత్యాయనీ విద్మహే – *నారి సారించిన నవల–8*. నెచ్చెలి వెబ్ పత్రిక.
3. మమత వేపాడ – *మాలతీ చందూర్ నవలా మంజరి–4*. 2021. భూమిక స్త్రీవాద పత్రిక.
4. మాలతీ చందూర్ – *ప్రమదావనం*. 1952 నుండి 47 ఏళ్ల పాటు. ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక.
5. మాలతీ చందూర్ – *హృదయనేత్రి*. 1992. క్వాలిటీ పబ్లిషర్స్. ఆంగ్ల అనువాదం: 2008, సాహిత్య అకాడమీ.
6. మాలతీ చందూర్ – *చంపకం–చెదపురుగులు*. 1955. దేశికవితా మండలి, విజయవాడ.
7. మాలతీ చందూర్ – *ఆలోచించు*. 1998. క్వాలిటీ పబ్లిషర్స్ / నవోదయ బుక్ హౌస్.
8. మాలతీ చందూర్ – *సద్యోగం*. ప్రచురణ సంవత్సరం లభ్యం కాలేదు. క్వాలిటీ పబ్లిషర్స్.
9. మాలతీ చందూర్ – *మనసులోని మనసు*. ప్రచురణ సంవత్సరం లభ్యం కాలేదు. క్వాలిటీ పబ్లిషర్స్.
10. మాలతీ చందూర్ – *భూమిపుత్రి*. 2009. క్వాలిటీ పబ్లిషర్స్ (క్వాలిటీ పబ్లికేషన్స్).

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# కోనసీమ గ్రామ నామాలు – పౌరాణిక నేపథ్యం

– శ్రీమతి చంద్రమౌళి నాగమహాలక్ష్మీ(లెక్చరర్)
"MA (Tel), M.A(Eco), M.Ed, M.phil, Set
సి.ఆర్.రెడ్డి విద్యా కళాశాల ఏలూరు
పరిశోధక విద్యార్థిని
ఆంధ్రా విశ్వవిద్యాలయం విశాఖపట్నం

**ఉపోద్ఘాతము::**

**క : ఊన : సీమా యస్యాస్సాకోనసీమ:** త్రిలింగ దేశంలో అంతర్వేది పుణ్య ప్రదేశంలో ఉభయ గోదావరీ మధ్యదేశంలో 'విశ్వామిత్ర క్షేత్రము'అను పేరిట సస్యశ్యామలమైన భూదేవికి కంఠహార నాయకమణియైన ఈ భూభాగము "కోనసీమ" అను పేరిట విరాజిల్లుచున్నది. స్వర్గమునకు కొంచెము తక్కువైనది అని ఈ శబ్దమునకు అర్ధము.

ప్రజల కోరికలను తీర్చునదై హరిహరాది దేవీదేవతాలయాలతో విరాజిల్లుతూ, వేదఘోషలతో యజ్ఞ యాగాది హోమధూమాలతో ప్రకాశిస్తున్న సీమ కోనసీమ, దయాదాన ధర్మాది సద్గుణాలతో శీల సంపన్నులైన ఇచటి ప్రజలు స్వధర్మాచరణలో రాగద్వేషాలకు అతీతులై భక్తి జ్ఞాన వైరాగ్యాభిలాషులై ప్రవర్తిస్తారు."

ఈ సీమకొబ్బరి, పనస, మామిడి, అరటి, పోక మొదలైన ఫలవృక్షాలతోను, వరి, కంది, మినుము, పెసర, ఇత్యాది ధాన్యాలతోనూ, చుఱకు తోటలతోను భూమాతకు పచ్చని చీరకట్టినట్లుగా మనోహరమైన ప్రకృతి శోభలతో విరాజిల్లుతోంది. ఋతువులన్నీ కూడబలుకుక్కుని ఈ ప్రదేశాలనికి చేరినవా! అన్నట్లు అనేకములైన తరులతాగుల్మాదులతో పుష్ప ఫలభరితమైన సర్వకాలాలందు చిత్ర, విచిత్ర కాంతులతో మనోరంజకమైన శుకపిక శౌరికాది ద్విజకుల సంకుల కోలాహలభరితమై మనకు ఆనందాన్ని కలిగిస్తుంది. కోనసీమఅంటే మూలప్రదేశం. 'మూల' అంటే కోన, ప్రదేశం అంటే సీమ. కాబట్టి 'కోనసీమ' అయినది.

కోనసీమలో ఎటు చూసినా వేదఘోషలు, శాస్త్రచర్చలు, వేదాంగ విమర్శలు, భక్తిబోధలు, పురాణప్రవచనాలు, సాహిత్యోపన్యాసాలు వినబడుతుంటాయి. ఈ సీమ వివిధ కళలకు ఆలవాలమై బంగారు కాంతులతో చూడముచ్చటగా ప్రకాశిస్తుంది.

**గ్రామనామాలు:** కోనసీమ గ్రామ నామాలను పరిశీలిస్తే, పౌరాణిక ప్రాధాన్యత గల ప్రదేశాలు అనేకం ఉన్నాయి. వాటిలో ముఖ్యంగా చెప్పుకోదగిన గ్రామాల్లో అయినవిల్లి, ముక్తేశ్వరం, మందపల్లి, పలివెల, కడలి, అంతర్వేది, వ్యాఘేశ్వరం, సఖినేటిపల్లి మొదలైన గ్రామాలున్నాయి.

**అయినవిల్లి:** ఇది తూర్పు గోదావరి జిల్లాలో అయినవిల్లి మండలంలో ఉంది. ఇక్కడ స్వయంభూవుగా వెలిసిన విఘ్నేశ్వరుడు ఆరాధ్య దైవం. దక్షిణాది రాష్ట్రాల్లో ఐనవిల్లికి ఒక ప్రాధాన్యత ఉంది. పౌరాణిక నేపథ్యం గల దేవాలయాల్లో ఇదొకటి.

**శ్రీ వరసిద్ధి వినాయకుడు (అయినవిల్లి):** తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ఒక మండలం అయినవిల్లి,ఈ గ్రామం కోనసీమగా ప్రసిద్ధి చెందింది. జిల్లా కేంద్రమైన కాకినాడకు 72 కి. మీ. దూరంలో ఉంది. ఇక్కడ వెలిసిన వరసిద్ధి వినాయకుని దేవాలయం చాలా పురాతనమైనదిగా ప్రసిద్ధి చెందింది.

స్వయం భూ గణపతి క్షేత్రాలలో ' అయినవిల్లి' ఒకటి. కృతయుగంనుండే ఉన్నట్లుగా చెప్పబడుతున్న ఈ స్వయం భూగణపతి అత్యంత మహిమాన్వితుడుగా ఘనత కెక్కినాడు. ప్రతి శుభకార్యానికి ముందు అయినవిల్లి సిద్ధివినాయకుడినిపూజిస్తే ఆ కార్యం నిర్విఘ్నంగా పూర్తవుతుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. అయినపల్లి వినాయకుడు విఘ్నాలను తొలగించే స్వామిగా ప్రసిద్ధికెక్కాడు.

**స్థల పురాణం:** 'దక్ష ప్రజాపతి దక్ష యజ్ఞాన్ని ప్రారంభించడానికి ముందు ఇక్కడ పూజలు జరిపారని చెబుతారు. వ్యాస మహర్షి దక్షిణ భారత దేశ యాత్ర ప్రారంభ సమయంలో ఈ వినాయకుని ప్రతిష్టించారని, ఈ వినాయకుడే భక్తులకోర్కెలు తీర్చే సిద్ధి వినాయకుడు అయ్యాడని చెబుతారు. పూర్వం స్వామిని దక్షుడు, వ్యాసుడు మొదలైనవారు పూజించి కీర్తి ప్రతిష్టలు పొందారనే విషయం తెలుస్తోంది. ఈ వరసిద్ది గణాధిపతిని దేవతలు, సప్త ఋషులు సేవించి తరించారంటారు.

"ఈ వరసిద్ది వినాయకుని ఆలయానికి రెండు గోపురాలు ఉన్నాయి. దక్షిణ గోపురం ద్వారా ఆలయం లోపలికి వెళితే శ్రీ వరసిద్ది వినాయకుని దర్శనం చేసుకోవచ్చు" ఇక్కడ స్వామి దక్షిణ ముఖుడై ఉంటాడు. తూర్పు గోపురం నుండి ప్రవేశిస్తే ప్రధాన ఆలయంలోని శ్రీ విశ్వేశ్వరస్వామిని దర్శనం చేసుకోవచ్చు.

ఈ ఆలయానికి అనుసంధానంగా ఉన్న ఆలయంలోనే శ్రీ దేవి, భూదేవి, సమేతుడైన శ్రీ కేశవస్వామి మరియు అన్నపూర్ణాదేవి కూడా ఉన్నారు. ఈ ఆలయానికి క్షేత్రపాలకుడు కాలభైరవుడు. ఈ స్వామి వారికి కూడా ప్రధాన ఆలయం ప్రాంగణంలో గుడి వుంది. ఈ క్షేత్రంలో భాద్రపద మాసంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు చాలా గొప్పగా నిర్వహిస్తారు. ఇక్కడ రోజువారి పూజలతోపాటు చవితి, దశమి, ఏకాదశి మొదలగు తిథులలో మరియు పర్వదినాలలో ప్రత్యేక పూజలు జరుగుతుంటాయి.

**ముక్తేశ్వరం:** ఇది సఖినేటిపల్లి ముండలంలో ఉంది. దీని ప్రాచీనరూపం క్షణముక్తేశ్వరం . ప్రస్తుతం వ్యవహారంలో ముక్తేశ్వరంగా మారింది. ఇక్కడ పౌరాణికంగా క్షణముక్తేశ్వరంలో ఈశ్వరుడు స్వయంభూవై వెలిసి ప్రత్యేక ఆరాధ్యదైవంగా ఉన్నాడు.ఇక్కడ ఉన్న గౌతమీ నదిలో స్నానం చేస్తే క్షణంలో ముక్తి వస్తుందని ప్రగాఢ నమ్మకం. అందుకే శివరాత్రి రోజున అశేష పూజా సందడి ఇక్కడ కనిపిస్తుంది. ఇక్కడ మార్గంలో సాగరపాయి ఒకటుంది. అక్కడక్కడ ఈశ్వర అర్చక కేంద్రాలు దర్శనమిస్తాయి. ఇది పౌరాణిక నేపథ్యం గల ఆలయం.

**3.2.1. క్షణముక్తేశ్వరాలయం – ముక్తేశ్వరం:** తూర్పు గోదావరి జిల్లా అమలాపురానికి 12 కి.మీ. రాజమండ్రికి 90 కి.మీ. దూరంలో ముక్తేశ్వరం అనే గ్రామం కలదు. ఆ గ్రామములో గౌతమీ నదీ తీరాన వెలిసిన పురాతన దేవాలయమే క్షణముక్తేశ్వరాలయం.

**స్థల పురాణం:** 'బ్రహ్మవంశంలో పుట్టిన రావణుడు పతివ్రతా శిరోమణి అయిన సీతాదేవిని చెరబట్టి శ్రీ రామచంద్రునితో యుద్ధం ఏసి తనువు చాలించాడు. ఆ విధంగా శ్రీరామునికి బ్రహ్మహత్యాపాతకం కల్గింది. దీనిని నశింపచేసుకోవడానికి ఎన్నో చోట్ల శివలింగ ప్రతిష్టలు చేశాడని ప్రసిద్ధి".

ఒకసారి పుష్పక విమానంలో వెళ్తున్న శ్రీరాముడు ముక్తేశ్వరాన్ని చూస్తుండగా, పుష్పక విమానం ఆగుతుంది. వెంటనే శ్రీరాముడు దిగి ఆ ప్రదేశాన్ని దర్శించగా, అతనికి ఒ పుట్ట కనబడుతుంది. ఆ పుట్టలో ఒక దివ్య జ్యోతిర్లింగ కాంతులు విరజిమ్ముతూ కనబడుతుంది. సమీపంలోనే శ్రీమణి –

అనే స్త్రీ ధ్యాననిష్టలో ఉంటుంది. శ్రీరాముడు ఆమె చెంతకు వెళ్ళగా శ్రీమణి కళ్ళు తెరిచి శ్రీరాముడిని దర్శనం చేసుకుంటుంది. "తొలి ఏకాదశి నాడు ఉపవాసం ఉండి, రాత్రికి జాగారం చేసి, మర్నాడు ద్వాదశి నాడు ఉదయం విష్ణుమూర్తిని పూజించి, తీర్థప్రసాదాలు స్వీకరించి, ఆ తర్వాత భోజనం చేస్తే జన్మ జన్మల పాపాలు నశిస్తాయని నమ్మకం".

శ్లో ॥ మాతాచ పార్వతీదేవి పితాదేవో మహేశ్వరః ।
బాంధాశ్శివ భక్తాశ్చ స్వదేశో భువనత్రయం ॥

శ్లో ॥ వాగర్థా వివసంపృక్తి వాగర్థ : ప్రతిపత్తయే ॥
జగతః పితరౌవందే పార్వతీ పరమేశ్వరా॥
శ్రీకాంతో మాతులో యస్యజననీ సర్వమంగళా |
జనక శ్శంకర స్సాక్షాత్ తంవందే కుంజరాననం ॥

**బావం**: జంతూనాంనర జన్మదుర్లభమ్' అనునది అర్యోక్తి. పూర్వపుణ్య విశేషముచే నరుడై పుట్టినవాడు భగవద్భక్తితో ధర్మదృష్టిలో సత్కర్మలను ఆచరిస్తూ తన జన్మను ధన్యము చేసుకోవాలి. అట్టి ధన్యాత్ములే చిరస్మరణీయులు.

**సాహిత్య తరంగిణి**

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

ఆ విధంగా పురుషోత్తముని దర్శనంచేత తనకు శాపవిమోచనం కలిగిందని శ్రీమణి శ్రీరామునికి తెలియజేసింది. తర్వాత పుట్టలో ఉన్న జ్యోతిర్లింగాన్ని చూసిన శ్రీరాముడు పంచాక్షరి మంత్రాన్ని జపిస్తుంటాడు. అంతే క్షణంలో పరమశివుడు లింగం నుండి ప్రత్యక్షమవుతాడు ఆ విధంగా శ్రీమణి పరమేశ్వరుని దర్శించి నమస్కరించగా ఆ జ్యోతిర్లింగంలో ఐక్యమౌతాడు పరమశివుడు .

శ్రీరాముని కోరికపై పరమేశ్వరుడు అచట జ్యోతిర్లింగంగా వెలిశాడు. దర్శన భాగ్యం చేతనే క్షణంలో ముక్తి పొందిన శ్రీమణి వల్ల. అది క్షణముక్తేశ్వరంగా కీర్తి పొందింది. ఆ విధంగా శ్రీరాముడు ముక్తేశ్వరుని ప్రతిష్ఠతో బ్రహ్మహత్యాపాతకం నుండి విముక్తి పొందుతాడు. అచట వెలిసిన ఈశ్వరుడు క్షణ ముక్తేశ్వరుడుగా ప్రసిద్ది చెందుతాడు.

ఇది త్రేతాయుగం నాటి సంఘటన. ఆ నాడే వెలిసిన జ్యోతిర్లింగంగా వెలుగొందుతూ, కలియుగంలో కూడా భక్త జనావళికి ముక్తిని ప్రసాదిస్తున్న దివ్య మంగళ క్షేత్రం – ఈ ముక్తేశ్వరం.

త్రేతాయుగంలో సప్తమహర్షులు, ముక్తేశ్వరునికి అభిషేకాలు చేసితరించారు. ఈ ముక్తేశ్వర క్షేత్రానికి దసరా, శరన్నవరాత్రులలో ఉత్సవాలు జరుతాయి. కోరిన వెంటనే ముక్తిని ప్రసాదించు భోళాశంకరునకు కార్తీక మాసంలో విశేష పూజలు చేస్తారు. ఇక్కడ ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనాలు జరుగుతాయి. మహాశివరాత్రి నాడు స్వామి వారైన శ్రీ ముక్తేశ్వర కళ్యాణం వైభవోపేతంగా, కన్నుల పండుగగా జరుగుతుంది. ఈ ఉత్సవాలు తిలకించుటకు దూర ప్రాంతాల నుండి భక్తులు ఎక్కువగా పాల్గొంటుంటారు.

**మందపల్లి**

" మందరులపల్లి మందపల్లి" మందపల్లి శనేశ్వరునికి నివాస స్థానం ఇది. ఇక్కడ శనీశ్వరుడు ఆరాధ్య దైవంగా ఉన్నారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక దేవాలయం. మందరేశ్వరుని దేవాలయం. ఇది పౌరాణిక నేపథ్యాన్ని సంతరించుకుంది. అనేక మంది వచ్చి తైలాభిషేకం చేసి శని పోగొట్టుకుంటారు. ఇదొక విచిత్రం. శని వుండగానే ఇక్కడకు రావాలి. లేకపోతే శని వస్తుందనే నమ్మకం ఉంది.

తూర్పు గోదావరి జిల్లా కొత్తపేట మండలానికి 4 కి.మీ. దూరాన వున్న మందపల్లి గ్రామములో ఈ శనైశ్వరాలయం ఉంది. మందపల్లి గ్రామం రాజమండ్రికి 38 కి.మీ.ల దూరంలో ఉంది. ఈ శనైశ్వర దేవాలయాన్ని మందేశ్వరా లయంగా కూడా పిలుస్తారు పూర్వం ఇక్కడ ధధీచి మహర్షి ఆశ్రమం ఉండేది. ఈ ఆశ్రమంలో దధీచి మహర్షి తపస్సు చేసి మహత్తర శక్తులను పొందాడు. ధధీచి మహర్షి వెన్నెముకను అసురులను చంపడానికి ఇంద్రుడికి వజ్రాయుధంగా ఇక్కడే దానం చేసాడని తెలుస్తోంది."ఈ ఆలయం తూర్పు ముఖంగా ఉన్నది. ఈ ఆలయంలో ఒక్క శనేశ్వరుడే గాక, సప్తమాతృకలచే ప్రతిష్టింపబడినట్లు చెప్పబడే పార్వతీ మందిరము, చతుర్ముఖ బ్రహ్మచే ప్రతిష్టింపబడినట్లు చెప్పబడే బ్రహేశ్వర మందిరము, కర్కోటకుడను నాగు ప్రతిష్టించాడనే చెప్పబడే నాగేశ్వరమందిరం. సప్తమహర్షులలో ఒకరైన గౌతముడు ప్రతిష్టించాడని చెప్పబడే వేణుగోపాలస్వామి ఆలయం మొదలగు ఆలయాలు ఇచ్చట కలవు. ఈ ఆలయాల్లో శనేశ్వరుడే ప్రధాన దైవంగా పూజలందుకుంటాడు. ఆయనకు శనివారం నాడు తైలాభిషేకం చేసినట్లయితే తమ బాధలన్నీ మటుమాయం కాగలవని భక్తుల విశ్వాసం. ఆ విధంగా శనిత్రయోదశినాడు వందలకొద్ది భక్తులు వచ్చి శనీశ్వరునకు తైలాభిషేకాలు జరిపిస్తారు. ఈ ఆలయానికి దగ్గరే చిన్న కాలువ ఉంది. దీనిని అశ్వత్థ తీర్థం అని కూడా అంటారు. " మొదటి ఈ తీర్థంలో స్నానం చేసి, తర్వాత ఆలయంలో స్వామిని దర్శించుకోవడం ఇక్కడ ఆనవాయితీ.

శత్రు, రోగ, రుణ మొదలైన బాధల నుండి విముక్తి కోసం భక్తులు స్వామి వారిని దర్శించి పూజిస్తారు. ప్రతి ఏటా శ్రావణ మాసంలోనూ, శనిత్రయోదశి రోజుల్లోనూ మందేశ్వరస్వామికి పూజలు విరివిగా నిర్వహిస్తుంటారు. ఇతిహాసం ప్రకారం మందరేశ్వరస్వామి ప్రదేశంలో బ్రహ్మ గొప్ప యజ్ఞం నిర్వహించారు. ఆ యజ్ఞగుండంలో యజ్ఞాగ్ని చాలాకాలంవరకు ఉండడం విశేషం. గౌతమ మహర్షి తన తపోశక్తితో గోదావరి నది ఉపపాయను ఇక్కడకు తెప్పించారు. గౌతమీ మహర్షి తెప్పించడంతో ఈ నదీపాయను గౌతమీ ఉపపాయగా పేరొందిన, నేడు దీనినే బ్రహ్మగుండమని వ్యవహరిస్తున్నారు.

**రాలీ (ర్యాలీ):**

ఇది పౌరాణిక నేపథ్యం గల గ్రామం. జగన్మోహిని కేశవస్వామి కథ దీనికి నిదర్శనం. విష్ణుమూర్తి, ఆకాశమార్గంలో పయనించినపుడు రాలి వద్దకు వచ్చేసరికి రథం శీలఊడిపడిపోయిందట. అది ఎక్కడ అని వెదికితే ఈ ప్రాంతంలో రాలిపడిపోయింది.

కాబట్టి రాలీ అయిందని అంటారు. ఇక్కడ రత్నాలు అమ్మే వ్యాపారులు ఎక్కువగా ఉండేవారు.

" తూర్పు గోదావరిజిల్లా, రాజమండ్రికి సుమారు తూర్పున 36కి. మీ. దూరంలో ఆత్రేయపురం మండలం రావులపాలెంకు సుమారు 6 కి. మీ. దూరాన ర్యాలీ అనే పుణ్యక్షేత్రం కలదు. పూర్వం ఈ పట్టణమును 'రత్నాపురం' అని పిలిచేవారు. ఇక్కడ గౌతమి వశిష్ట గోదావరి నదీపాతాల మధ్యన ఉన్న ర్యాలీ క్షేత్రంలో జగన్మోహిని-శ్రీకేశవస్వామి ఆలయం ఉంది. ఈ ఆలయము 10 లేక 11వ శతాబ్ధంలో నిర్మింపబడిందని చిరిత్రకారుల అభిప్రాయం. ఈ ఆలయం కొంత భాగం శిథిలమై ఉండగా 1936 లో పునః నిర్మించారని తెలియుచున్నది."

**స్థల పురాణం :**

పూర్వం గాంగచోళుడు అని పిలువబడే, విక్రమదేవుడు ఈ ప్రాంతమును పరిపాలించేవాడు. ఆయన ఒకసారి ఈ ప్రాంతము వేట కోసం వచ్చాడట. ఒక కల వచ్చింది. ఈ కలలో వారికి శ్రీ మహావిష్ణువు కన్పించి రాజా! నేనీ ప్రాంతంలో భూమిలో శిలారూపంలో దాగి ఉన్నాను. నేను ఎక్కడ ఉన్నది

తెల్సుకోవడం కోసంనీవు రథమెక్కి ఆ ప్రాంతంలో తిరిగేటప్పుడు నీ రథ చక్రము శిల ఎక్కడ ఊడిపడుతుందో అక్కడ భూమిలో నా శిలారూపం నిక్షిప్తమై ఉంటుంది. దానిని బయటకు తీసి అక్కడ ఆలయము నిర్మించుము. నీ జన్మ ధన్యమౌతుంది. అని చెప్పి అదృశ్యమైనాడు. ఆ కలలో శ్రీ మహావిష్ణువు చెప్పిన మాటలు విని ఆశ్చర్యపడి తర్వాత ఆనందంతో రథమెక్కి తిరుగుతుండగా ఇప్పుడు ఆలయమున్న ప్రదేశంలో వారి రథ చక్రము శీల ఊడిపడినదట.రాజు వెంటనే అచట త్రవ్వించగా, అతి మనోహరమై జగన్మోహినీ కేశవస్వామి వార్ల విగ్రహం బయల్పడింది. అత్యంత సుందరమైన ఆ విగ్రహం ముందు వైపు చూచిన కేశవుడు, వెనుకవైపున చూచిన సుంధరమైన జగన్మోహినీ దేవీ రూపం చూడవచ్చు. ఆ సుందర విగ్రహమును ఇచ్చట ప్రతిష్టించి ఆలయమును కట్టించారని. అదియే జగన్మోహినీ కేశవస్వామి ఆలయముగా ప్రసిద్ది చెందినదని స్థల పురాణం వలన తెలుస్తోంది.

ఆలయంలో ఉన్న కేశవస్వామి విగ్రహం ఒక అద్భుతమైన శిల్పం. మూల విరాట్టు ముందు భాగం కేశవస్వామి. శంఖం, చక్రం, గద, పద్మం ధరించిన నాలుగు చేతులున్నాయి. వెనుక వైపు జగన్మోహినీ రూపం ఉంది. ఇది సాలగ్రామశిలతో తయారైన శిల్పం . 5 అడుగుల ఎత్తున్న స్వామి వారి శరీరంలోని ప్రతి అవయవం అతి సున్నితంగా, సుందరంగా చెక్కబడింది.

ఈ విగ్రహం తలపై భాగాన అర్ధచంద్రాకారంగా ఉండే మకరతోరణంలో విష్ణుమూర్తి యొక్క దశావతారాలు, నారద, తుంబురులను శ్రీ కృష్ణుడు గోవర్ధనగిరి ఎత్తుతూ ఉండడం, అతి సున్నితంగా చెక్కబడ్డాయి.

శ్రీ కేశవస్వామి వారి పాదములు మధ్య నుండి నీరు బొట్లు బొట్లుగా ఊరుతూ ఉంటుంది. గంగానది శ్రీ మహావిష్ణువు పాదంనుంచి జన్మించినదని పురాణకథ. దీనినే 'గండకీ గంగ' అంటారు ఇలా రెండు రూపములు కలిపి ఉన్న విగ్రహ మూర్తి భారతదేశంలో మరెచ్చటా లేదని చెబుతారు.

ఈ ఆలయము తూర్పుముఖముగా ఉన్నది. గర్భాలయము, అంతరాలయము, మండపం అను మూడు భాగాలుగా ఈ ఆలయము ఉంది. ఈ ఆలయముగర్భాలయంలో జగన్మోహినీ కేశవస్వామి దర్శనమీయగా, మండపములో ఎడమ భాగాన శ్రీదేవి, కుడి భాగాన భూదేవి, శ్రీదేవికి ఎదురుగా సత్యనారాయణస్వామి వారు నయనానందకరంగా భక్తులకు దర్శనమీయగా సత్యనారాయణస్వామి వారు నయనానందకరంగా భక్తులకు దర్శనమిస్తారు. ఈ ఆలయమునందలి నందా దీపతేజము ఎదురుగా సుమారు 200 గజాల దూరంలో ఉన్న శివాలయముపైన ప్రసరించుచుండగా, శివాలయము నందలి నందాదీప తేజము జగన్మోహినీ కేశవాలయము మీద ప్రసరించుచుండును. ఈ విధంగా ఆ ఆలయాలలోని శివ, విష్ణు తేజము భక్తులకు ఎలాంటి ఆపదలు కలుగకుండా కాపాడుతుంటాడని భక్తుల ప్రగాఢ నమ్మకం.

ఈ ర్యాలీ క్షేత్రము పంచ కేశవాలయాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. మిగిలిన నాలుగు ఒకటి తణుకులోను, రెండవది మండపాకలోను, మూడవది దువ్వలోను, నాల్గవది కారాల మఱ్ఱులోనూ కలవు. ఈ ఆలయము బదిలీ ఆలయముగా ప్రసిద్దికెక్కింది. ఈ ఆలయాన్ని దర్శించి పూజలు జరిపించిన వారు తప్పకుండా తాము కోరుకున్న ప్రనాంతానికి బదిలీ అవుతారని భక్తుల నమ్మకం. ఈ ఆలయం భక్తులతో ఎప్పుడూ రద్దీగా ఉంటుంది. ఇక్కడ నిత్య పూజలతో పాటు పండుగ పర్వదినాలలో విశేష పూజలు, ఉత్సవాలతో పాటు

చైత్రశుద్ధ నవమి నుంచి పౌర్ణమి వరకు స్వామివార్ల కళ్యాణోత్సవాలు అత్యంత వైభవంగా జరుగును. ప్రతి మాసంలో స్వామి వారి జన్మ నక్షత్రమైన శ్రవణా నక్షత్రంలో మనవ కళ్యాణం కన్నుల పండుగగా ఘనంగా నిర్వహిస్తారు.

ఈ ఆలయముతో పాటుగా ఉమా కుండలేశ్వరాలయం కలదు. ఈ లింగమును బ్రహ్మదేవుడు తన కమండలములోని నీటి ద్వారా ఈ శివలింగాన్ని ప్రతిష్టించుట వలన ఈ పేరు వచ్చింది.

**కదలి::**

ఇది రాజోలు మండలములో ఉన్నది. ఇక్కడ కపోతేశ్వరాలయం ఉంది. రెండు పావురాల కథ ఇక్కడ పౌరాణిక కథ ఉంది. ఒక పక్షిని బోయవాడు కొడితే, రెండవ పక్షికదలి తీరంలో ఉన్న గండకంలో పడి ప్రాణాలు విడుస్తుంది. అందుకే కదలిలో పడి మరణం పొందింది కాబట్టి ఆ ప్రాంతానికి కదలి అని పేరు వచ్చింది. అక్కడ ఉన్న ఈశ్వరుడు కపోతేశ్వరుడు అందుకనే కపోతేశ్వరాలయం అని పేరు వచ్చింది.

తూర్పు గోదావరి జిల్లా జగ్గన్నపేట దగ్గర్లో ఉన్న కదలి గ్రామంలో కపోతేశ్వరస్వామి వారి ఆలయం కలదు. ఇది చాలా ప్రాచీన ఆలయం. ఆలయ నిర్మాణం ఎప్పుడు జరిగిందనే దానికి సరియైన ఆధారాలు లభించడం లేదు." స్థల పురాణం ద్వారా ఇది చాలా ఏళ్ళ క్రితం స్వయం భూవుగా వెలసిన ఆలయం అని తెలుస్తోంది."

**స్థల పురాణం:**

పూర్వం ఈ ప్రాంతమంతయు పెద్ద అరణ్యంగా ఉండేది. ఆ అరణ్యానికి వేటగాడు ఒకడు వేట కోసం వెళ్ళాడు. ఎంత వెదికినా ఒక పక్షి కూడా కనబడదు. అందుకాతను తనకు ఒక పక్షి కూడా కడబడలేదని ఆలోచిస్తుండగా ఆ సమయంలో ఒక పెద్ద వర్షం కురుస్తుంది. ఆ వర్షంలో పూర్తిగా తడిసిపోతాడు. ఒక వైపు ఆకలి, మరొకవైపు వర్షం అతనిని బాధించసాగాయి. ఆ బాధలో అతడు వణుకుతూ ఒక చెట్టుకింద నిల్చుంటాడు. ఆ చెట్టు మీద ఒక పావురముంటుంది. అది ఆడపావురము, దాని భర్త అడలో ఎక్కడికో మేత కోసం బయటికెళ్ళాడు. ఆ ఆడ పావురం తమ నివాసమైన చెట్టు క్రింద నిల్చుండి వణుకుతున్న వేటగాడిని చూసింది. ఇది తన ఇల్లు. ఇంటికి వచ్చిన అతడికి సేవించడం తన ధర్మమని తలచి అతనికి పెట్టేందుకు పక్షి తప్ప మరింకేమీ లేదు అనుకుంటుంది పక్షి. కనుక తమను అతనికి అర్పించదలచుకుంటుంది. వెంటనే తన గూటికి మరికొన్ని ఎండుపుల్లలను తెచ్చి రగిల్చి ఆ మండలో తాను (పక్షి) దగ్ధమైంది. ఆ తర్వాత దాని భర్తయిన పావురము వచ్చి తన భార్య అతిథి కోసం చేసిన త్యాగాన్ని మెచ్చుకొని తాము కూడా ఆ మంటలోదూకి ప్రాణాలను వదులుతుంది. ఆ రెండు పావురాలను చూసి దుఃఖితుడై ఓహో ! ఎంతటి పవిత్రమైన ఈ పక్షుల జంట తమ జీవితముకంటే పరులకోసం తమ ప్రాణాలను త్యజించిన ఈ పక్షుల జీవితం చాలా ఉత్తమమైంది. ఇలాంటి ఉత్తమమైన వాటిని వేటాడే నా జీవితము క్షుద్రమైంది. అలాంటి జీవితం నిరర్ధకమనుకుంటాడు. నేను కూడా నా జీవితాన్నే త్యజించాలని నిర్ణయించుకుంటాడు. మరికొన్ని కట్టెలు పేర్చి అతడు ఆ మంటలలో దూకి ప్రాణాలు వదిలాడు.

ఈ విధంగా పక్షి దంపతులు చేసిన త్యాగానికి పరమేశ్వరుడు పరవశించి, వాటికి విముక్తిని ప్రసాదించవలెననే నెపంతో పరమేశ్వరుడు ప్రత్యక్షం కాగా, మా కంటే ముందుగా ఈ వేటగానికి మోక్షమీయమని అవి శివుణ్ణి వేడుకుంటాయి. ఆ పావురాలు గొప్పదనం ఆ కాలకంఠుడే కరిగిపోయి, ఆ పక్షులతోపాటు వేటగానికి కూడా మోక్షము ప్రసాదించేశాడు. వాటి కోరిక మేరకు అక్కడ శివుడు స్వయం భువుగా లింగరూపంలో వెలిసి, కపోతేశ్వరునిగా ప్రఖ్యాత చెందినాడని స్థలపురాణం వివరిస్తుంది. అందువల్లనే ఆలయ గర్భగుడిలో ఉన్న శివలింగం పై భాగంలో రెండు పావురాలు కనిపిస్తాయి.

ఈ ఆలయం గర్భాలయం, అంతరాలయం, మండపం అను విభాగాలు కలిగి ఉంది. దానిలో గర్భాలయము నందు కపోతేశ్వరుడు, పార్వతీ అమ్మవారు దర్శనమిస్తుంటారు. మండపంలోను ఆలయ ఆవరణలోను ప్రతిష్టింపబడియున్న వీరభద్రుడు, భద్రకాళీ సమేత, కుమారస్వామి, కనకవల్లి, బాలాత్రిపుర సుందరీ, కాలభైరవుడు, విఘ్నేశ్వరుడు, నవగ్రహాలు మొదలగు దేవతామూర్తులను మనము ఒకేచోట దర్శించగలము. ఈ ఆలయంలో నిత్య పూజలతో పాటు, పండుగ పర్వదినాలలో విశేష పూజలు ఉత్సవాలు నిర్వహిస్తారు.

**వ్యాఘేశ్వరం:**

శ్లో ॥ ఏష విశ్వేశ్వరో రుద్రో భక్తానుగ్రహ కాంక్షయా ॥
వ్యాఘేశ్వరాఖ్యాయా భూమా వాసీరాసేత్స్వయం ప్రభుఃII

భా|| భక్తజనులను అనుగ్రహించడానికి విశ్వేశ్వర రుద్రుడు, వ్యాఘేశ్వరుడు అను పేరుతో ఈ ప్రదేశంలో స్వయంభూ లింగమై ఆవిర్భవించాడు.

**స్థలపురాణం:**

పూర్వకాలంలో షట్కాల శివ పూజా పరాయణుడైన ఒక బ్రాహ్మణోత్తముడు మహాశివ రాత్రి నాడు స్నానసంధ్యావందనాలను పూర్తి చేసుకుని శివపూజకై మారేడుదళాలను కోసి తెచ్చుకోవడానికి వనానికి వెళ్ళి మారేడు చెట్టు ఎక్కాడు. ఇంతలో ఒక పెద్దపులి గాండ్రుమంటూ వచ్చింది. ఆ బ్రాహ్మణుడు చేసేదేమీ లేక పరమశివుని మనస్సున ధ్యానం చేస్తూ ఉండిపోయాడు. మానసికంగానే శివపూజ చేశాడు. ఆ విధంగానే ఆరు కాలాల్లోనూ అతడు మానసికంగానే శివపూజ చేశాడు. రాత్రి సమయం అయినా పులి అక్కడ నుండి కదలడం లేదు. అది ఎర్రని కన్నులతో నోరు తెరుచుకొని పైకి చూస్తోంది.

అర్ధరాత్రి లింగోద్భవ కాలమైంది. ఆ బ్రాహ్మణుడు ఆ వ్యాఘ్రాన్నే శివునిగా భావించి మారేడు దళాలలో శివ సహస్రనామాలను ఉచ్చరిస్తూ పూజ చేశాడు. మారేడు దళాలలో ఆ పులి పూర్తిగా కప్పబడింది. అంతలో ఉదయమైంది. మారేడు దళాల రాశి మధ్య కదలిక కనబడకపోవుటచే అతడు ధైర్యం చేసి శబ్దం చేయకుండా చెట్టుదిగి గ్రామానికి వెళ్ళి పౌరులతో ఆ విషయం చెప్పాడు. వారు ఆ వింతను చూడటానికి పులిని తరమడానికి బళ్ళెములతో, డప్పుల చప్పుళ్ళతో వచ్చారు. బిల్వదళాల రాశి ఏ మాత్రం కదలలేదు. ఇంతలో ఒకడు ధైర్యం చేసి బల్లెంతో ఆ బిల్వదళాల రాశిని పొడవగా, బల్లెం రాతిని తాకిన శబ్దం వచ్చింది. జనులు ఆశ్చర్యపడి బిల్వదళములను తొలగించి చూడగా శివలింగం ప్రత్యక్షమైంది. పరమశివుడు అందులో ఒకరిని ఆదేశించి "నేను" ఈ బ్రాహ్మణుని భక్తినీ, పూజనూ పరీక్షింపదలచి పులి రూపంగా వచ్చాను. ఇతని బిల్వపూజకు సంతోషించాను. ఇతడు ఇహపర సుఖములను పొంది తరువాత నాలో ఐక్యం పొందుతాడు" అని పలికి అంతర్ధానమైనాడు".

వ్యాఘ్రము లింగాకృతిగా మారుటచే వ్యాఘేశ్వరునిగా ప్రసిద్ధికెక్కాడు. నాటి నుండి అమ్మవారితో కూడిన ఆ స్వామిని అర్చిస్తూ భజిస్తూ అనేక మంది భక్తులు ఇహపర సుఖాలు పొందుతున్నారు.

ఈ స్వామికి పెద్దాపుర సంస్థానాధీశులు శ్రీ వత్సవాయి శ్రీ జగన్నాధ మహారాజులు ఆలయ మండప ప్రాకారాదులను నిర్మించి ధూపదీప నైవేద్య ఉత్సవాలకి నలభై యకరాల సస్యశ్యామలమైన క్షేత్రాలను ఇచ్చారు. వీరి మనుమడు శ్రీ రాఘవరాజు గారు ఈ ఆలయ సమీపాన స్వామి పేరుతో ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

ఈ విశ్వేశ్వర ప్రధమ రుద్రుడు వ్యాఘేశ్వర స్వామిగా అతి వైభవంగా ప్రభను అధిష్టించి ఏకాదశ రుద్ర సమావేశ మహోత్సవానికి చిరకాలం నుండి మేళతాళాలతో, స్వస్తి వాచకాలతో జగ్గన్నతోటకు వచ్చి భక్తులను తరింపచేస్తున్నారు. ఈ స్వామిని ప్రార్ధించుచున్నారు.

శ్లో ॥ ఆ పాతాళ సభ : స్థలాస్త భువన బ్రహ్మాండమావి స్ఫురత్
జ్యోతి: స్ఫటిక లింగమౌళి విలసత్పూర్ణేందు వాన్తామృతైః ॥
అస్తోకాప్లతమేక మీశమనిశం రుద్రాను వాకాన్ జపన్
ధ్యాయే దీప్సిత సిద్ధయే ధ్రువ పదం విప్రో– భిషించేచ్ఛివమ్

భా॥పాతాళం నుండి స్వర్గం వరకూ గల బ్రహ్మాండాల యందు జ్ఞానరూపమై ప్రకాశించు స్ఫటికలింగ అగ్రభాగం నుండి స్రవించు అమృత ధారలతో ఒప్పు ఈ ఈశ్వరుని మనోరథ సిద్ధికై రుద్రానువాకాలను అభిషేకిస్తూ, పూజిస్తూ, బ్రహ్మాదులు ధ్యానిస్తారు.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

శ్లో॥ వాగ్దేవీ ధృతవల్లకీ శతమఖో వేణుం దధత్పృద్మజ:
తాళోన్నిద్ర కరోరమా భగవతీ గేయ ప్రయోగాన్వితాః
విష్ణు స్సాంద్ర మృదంగ వాదన పటుర్దేవాస్సమంతాత్ స్థితా:
సేవంతే భవవన్ ప్రదోష సమయే త్యాల వ్యాఘ్రురుద్ర ప్రభో

భా॥ ఓ వ్యాఘ్రేశ్వరా ! ప్రదోష సమయంలో సమస్త దేవతలూ నీ తాండవ నృత్యాన్ని చూస్తే అనేక విధాలుగా నిన్ను సేవిస్తున్నారు. నీ తాండవ సమయాన సరస్వతీ దేవి వీణానాదంతోను, ఇందుదు వేణు నాదంతోనూ, బ్రహతాళంతోనూ, లక్ష్మీదేవి గానంతోనూ, శ్రీ మహావిష్ణువు మృదంగవాద్యం తోనూ, దేవతలందరూ తగిన విధంగా నీ సేవ చేసి ధన్యులవుతున్నారు.

**ముగింపు:**

ర్యాలీలో జగన్మోహిని ఆలయం, మందపల్లిలో శనీశ్చరాలయం, ద్రాక్షారామం పుణ్యక్షేత్రాలలో అలరారుతున్న కోనసీమ, విశిష్ట గోదావరి సముద్రంలో కలిసే అంతర్వేది, సర్ ఆర్య కాటన్ కట్టించిన (1852)లో ధవళేశ్వరంలో నిర్మించిన ఆనకట్ట, వీరేశలింగం ఏతులు గారు స్థాపించిన అనేక విద్యా సంస్థలలో సీమ ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది.

**ఉపయుక్త గ్రంథసూచి:**

1. ఏకాదశ రుద్రీయం– తోపెల్ల ప్రభాకరం గారు
2. జగ్గన్నతోట ప్రభలతీర్ధం సంగ్రహ చరిత్ర–గౌర్తి సత్యనారాయణ గారు
3. భారత ప్రసిద్ధి పుణ్యక్షేత్రాలు– గాజుల సత్యనారాయణ గారు
4. ఆంధ్రుల జానపద విజ్ఞానం –ఆర్ వి.యస్ సుందరం గారు

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# నాగలకట్ట సుద్దులు: అనంతపురం మాండలికత – భాషాశాస్త్రీయ అధ్యయనం

**Anantapuram Dialectal Features in *Nāgalakaṭṭa Suddulu*: A Linguistic Study**

**– హెచ్. గంగ రాజు,**
తెలుగు శాఖాధ్యక్షులు,
కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ధర్మవరం.
సెల్. నం. 7799211900

**సారాంశం:**

తెలుగు భాష అనేక ప్రాంతీయ, సామాజిక, వృత్తి, సాంస్కృతిక మాండలిక రూపాలతో సమృద్ధిగా ఉన్న జీవద్భాష. ప్రామాణిక తెలుగు ప్రధానంగా విద్యా, పరిపాలనా, ముద్రిత సాహిత్య రంగాలలో వినియోగంలో ఉన్నప్పటికీ, ప్రజల దైనందిన జీవనవ్యవహారంలో ప్రాంతీయ మాండలికాలే సహజమైన భావవ్యక్తీకరణ సాధనాలుగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాయలసీమ ప్రాంతానికి, ముఖ్యంగా అనంతపురం ప్రాంతీయ భాషా స్వరూపానికి సాహిత్యంలో ప్రత్యేక స్థానాన్ని కల్పించిన రచనల్లో డా. శాంతి నారాయణ రచించిన నాగలకట్ట సుద్దులు ముఖ్యమైనది.

నాగలకట్ట సుద్దులు కేవలం సామాజిక, రాజకీయ వ్యాఖ్యానాల సమాహారం మాత్రమే కాదు; అనంతపురం ప్రాంత ప్రజల మౌఖిక భాష, నుడికారం, పదసంపద, ఉచ్చారణ, వాక్యనిర్మాణం, సామెతలు, జాతీయాలు, సంభాషణా శైలి వంటి భాషా లక్షణాలను భద్రపరిచిన ఒక విలువైన భాషా పాఠ్యంగా కూడా పరిగణించవచ్చు. ఈ రచనలో రచయిత ప్రజల సహజ వ్యవహార భాషను సాహిత్య మాధ్యమంగా స్వీకరించడం ద్వారా మాండలిక భాషకు సాహిత్య గౌరవాన్ని కల్పించారు.

ఈ వ్యాసంలో నాగలకట్ట సుద్దులులోని భాషను **ధ్వన్యాత్మక, నుడికారాలు, జాతీయాలు, సామెతా, సామాజిక భాషాశాస్త్రీయ** కోణాల నుంచి పరిశీలించడమే ప్రధాన లక్ష్యం. అలాగే మాండలిక భాషను కేవలం 'యాస'గా కాకుండా ఒక ప్రాంతపు చారిత్రక, సామాజిక, సాంస్కృతిక అనుభవాలను మోసుకెళ్లే భాషా వ్యవస్థగా ఈ అధ్యయనం ప్రతిపాదిస్తుంది.

**ప్రధాన పదాలు:** తెలుగు, మాండలికం, రాయలసీమ మాండలికం, అనంతపురం భాష, మౌఖిక భాష, నాగలకట్ట సుద్దులు, భాషాశాస్త్రం, నుడికారం.

## 1. ఉపోద్ఘాతం:

భాష మానవ సమాజపు జీవనానుభవాలకు అద్దం. ఒక సమాజం యొక్క చరిత్ర, సంస్కృతి, ఆచార వ్యవహారాలు, వృత్తులు, భావోద్వేగాలు, సామాజిక సంబంధాలు, జీవనపోరాటాలు మొదలైనవి భాషలో ప్రతిఫలిస్తాయి. అందువల్ల భాషను కేవలం సమాచార మార్పిడి సాధనంగా మాత్రమే చూడలేం. అది ఒక సమాజపు సాంస్కృతిక స్మృతిని భద్రపరిచే వ్యవస్థ.

తెలుగు భాషలో ప్రాంతీయ భేదాలు అత్యంత ప్రాచీనమైనవి. ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో మాట్లాడే తెలుగు భాషా రూపాలలో ధ్వని, పదసంపద, వాక్యనిర్మాణం, నుడికారం, ఉచ్చారణ మొదలైన అంశాలలో భేదాలు కనిపిస్తాయి. వీటిలో రాయలసీమ మాండలికానికి ప్రత్యేకమైన ధ్వని, పదసంపద, వాక్యలయ, నుడికార సంపద ఉంది.

రాయలసీమ భాషా వైవిధ్యాన్ని సాహిత్యంలో సమర్థంగా వినియోగించిన రచయితల్లో డా. శాంతి నారాయణ ఒకరు. ఆయన నాగలకట్ట సుద్దులులో అనంతపురం ప్రాంతపు ప్రజల వ్యవహార భాషను సహజమైన సంభాషణా రూపంలో ఆవిష్కరించారు. విమర్శకుడు ఎ.కె. ప్రభాకర్[1] పరిశీలన ప్రకారం ఈ రచనలో రాయలసీమ మాండలిక సొగసుతో పాటు ప్రాంతీయ అస్తిత్వం కూడా వ్యక్తమవుతుంది. ఈ

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

కారణంగా నాగలకట్ట సుద్దులను కేవలం సాహిత్య రచనగా కాకుండా **ప్రాంతీయ భాషా అధ్యయనానికి ఉపయోగపడే ప్రాథమిక భాషా పాఠ్యంగా** పరిశీలించాను.

**2. పరిశోధనాంశ అధ్యయనం:**

ఈ అధ్యయనానికి ప్రధానంగా **పాఠ్యాధారిత భాషాశాస్త్రీయ పరిశోధనా పద్ధతి** (**Text-based Linguistic Analysis**) అనుసరించబడింది. ప్రాథమిక ఆధారంగా నాగలకట్ట సుద్దులు పుస్తకంలోని భాషను తీసుకొని, అందులో కనిపించే: మాండలిక పదాలు, ధ్వని రూపాలు, ఉచ్చారణా భేదాలు, సామెతలు, జాతీయాలు, నుడికారాలు వంటి అంశాలను వర్గీకరించి పరిశీలించాను. ద్వితీయ ఆధారాలుగా రాయలసీమ మాండలికంపై వచ్చిన భాషాశాస్త్రీయ గ్రంథాలను అధ్యయనం చేసాను.

**3. అనంతపురం జిల్లా మాండలికం – నేపథ్యం:**

అనంతపురం జిల్లా తెలుగు మాండలికం ఏకరూప భాషా వ్యవస్థ కాదు. అనంతపురానికి తూర్పున కడప, ఉత్తరాన కర్నూలు, దక్షిణాన శ్రీ సత్యసాయి జిల్లాలు, పశ్చిమాన కర్నాటక రాష్ట్రం సరిహద్దులుగా ఉన్నాయి. ప్రాంతానుసారం దాని ధ్వని, పదజాలం, ఉచ్చారణలో స్వల్ప భేదాలు కనిపిస్తాయి. అనంతపురం ప్రాంతపు తెలుగు ఈ విస్తృత రాయలసీమ భాషా పరిధిలో ఒక ప్రత్యేక రూపంగా గుర్తించవచ్చు.

ఈ భాషా రూపం గ్రామీణ జీవితం, వ్యవసాయం, కరువు, వృత్తులు, కుటుంబ సంబంధాలు, సామాజిక వ్యవస్థలు, స్థానిక రాజకీయాలు, ఆచారాలు మొదలైన వాటితో సన్నిహితంగా ముడిపడి ఉంటుంది. నాగలకట్ట సుద్దులులో ఈ భాష కేవలం పాత్రల సంభాషణకు పరిమితం కాకుండా రచన యొక్క **కథన నిర్మాణానికి ప్రధాన సాధనం**గా మారింది.

**4. ధ్వన్యాత్మక లక్షణాలు:**

మాండలిక భాషను గుర్తించడంలో మొదటి స్థాయి **ధ్వని లేదా ఉచ్చారణ**. నాగలకట్ట సుద్దులులో ప్రామాణిక లిఖిత భాషకు భిన్నంగా పాత్రల పలుకుబడిని ప్రతిబింబించే రూపాలు కనిపిస్తాయి. కత్తి పద్మారావు ప్రకారం శాంతినారాయణ ఒక మాండలిక నిఘంటువు. అందుకు ఉదాహరణగా కొన్ని పదాలు:

'మాదిగోల్ల పిల్లోడు, దెగ్గిర, నన్నూర్రుపాయలు, నోట్లో వుచ్చలు, కొట్టిరి, మాదిగోల్ల పెండ్లి, యెద్దుల బండి, మెరివెన, తిప్పలాడిచ్చి కొట్టిరి, కాపోల్ల కుక్క, మనిసిని, కంబానికి, గుంత, తొగము, తప్పెట, కొట్టమంటే, బోడిగుండు, కొట్టిచ్చి, వుత్తబిత్తల వూరేగిచ్చిరి, అప్పా, తలకాయెత్తి'[2] శాంతి నారాయణ: 2019. పు.218. "ముదుక్కోవడం, (ముడుచుకోవడం), వొర్లడం (వాగడం), నెర్లు (ప్రేమ), వొయినంగా (నేర్పుగా), అక్కుపోయి (భయపడి), సులకాగ (సులభంగా), నీయాకట్ల (నీ మాదిరి), ఆ లెక్కన (ఆ మాదిరి), కాసిపుల్ల (కాసి గడ్డిపుల్ల), దిమాక (పొగరు), మక్కెలు (పక్కటెముకలు), ఇలావరిగా, కుల్లాగా (వివరంగా), ముజిగుంబరం (దాపరికం), బిగుసుకొని (మౌనం వహించి), మిక్కర పెట్టడం (బొక్కలాడడం), గసుకెయికుండా (కాదు లేదనకుండా), బీగంలప్పలు (తాళాలు), కడాన (చివర), గేర్లో (వీధిలో), తలి (పళ్లెం), యావల్లన (ఏ విధంగా), అనెంక (ఆ తర్వాత), దావ (త్రోవ), పుసక్కన, తటక్కన (తటాలున), వనకలగడ్డ (శ్మశాన స్థలం), పలకువ (ఆచూకీ), వడకలు (ముక్కలు), మకుర (పొగరు), అలివిగాని (చెప్పలేనంత), కువాడం (గేలి), ఈసడిచ్చుకోవడం (అసహ్యించుకోవడం), ఉల్లెక్కిమాటలు, సుళ్ళుకూతలు (అబద్ధపు మాటలు), రోసుకోవడం (రోతకలగడం), అనేబారం (తలరాత), బసేలి (భార్య), దుడ్లు (డబ్బులు), బొగు, బొలే (బాగుగా, భళీ), సొట్టకూతలు (వెటకారపు మాటలు)."[3] శానా, వరటోడు, లంపట, అదవజిక్కు, గ్యానం, ఇలాంటి రూపాలు మౌఖిక ఉచ్చారణను లిఖిత రూపంలో సూచించడానికి రచయిత ఉపయోగించిన పద్ధతిగా చూడవచ్చు. ఈ పదావళి ఒక నిర్దిష్ట భాషా సమాజం సహజంగా పలికే **జీవిత భాషా రూపాలు**.

**5. పదసంపద వైశిష్ట్యం:**

నాగలకట్ట సుద్దులులోని ముఖ్యమైన భాషా ప్రత్యేకత దాని **మాండలిక పదసంపద**. తన చుట్టూ ఉన్న తనవాళ్ళు నిత్యం మాట్లాడే భాషకు రచయిత పుస్తకరూపాన్ని ఇచ్చారు. "శ్వాస తీసుకున్నంత అతి సహజంగా ఆయన వాడిన భాషని ఫలానా ప్రాంతీయ మాండలికమనో వర్గ మాండలికమనో భాషా శాస్త్రవేత్తల పరిభాషలోకి కుదించి వ్యవహరించలేం. అది మట్టిపొరల్ని పెకలించుకు వచ్చిన

ప్రాకృతిక భాష. శిష్ట వాసనలు అంతగా సోకని బహుజన భాష. పల్లె పొత్తిళ్ళలో పుట్టిన శ్రమజీవుల భాష. ఉత్తప్తి కులాలకు చెందిన ప్రజల సాంస్కృతిక జీవితంలోంచి వికసించిన హృదయ భాష. అచ్చమైన బతుకు బాస. ప్రజల సాంస్కృతిక భాషకు సాహిత్య భాషా గౌరవాన్ని సాధించిన రచయితల్లో ఆయన ముందు వరుసలో నిలిచివున్నాడు"[4] అనడంలో సమంజసం ఉంది.

**6. నుడికారాలు, జాతీయాలు, సామెతలు:**

మాండలిక భాష యొక్క అసలు సౌందర్యం చాలవరకు దాని **నుడికారాల్లో** కనిపిస్తుంది. నాగలకట్ట సుద్దులులో ప్రజల నిత్యజీవితంలో వినిపించే అనేక సామెతలు, జాతీయాలు, నుడికారాలు నాగలకట్ట సుద్దులకు సహజత్వాన్ని అందిస్తాయి.

**6.1. సామెతలు**

పిల్లికి సెలగాటం, యెలకకు ప్రాణసంకటం.
తిక్కోని పెండ్లిలో తిన్నోడు బుద్ధిమంతుడు.
పుట్టగోసే పామై కరిసిందట.
తేలుకు పెత్తనమిస్తే...
వుట్టికెగరలేనమ్మకు సొర్గమా!
ఆడల్యాక మద్దెలోడిదని
వుప్పోడూ పులిసేదే పొప్పోడూ పులిసేదేనా?
తాతాశార్లకూ పీర్లపండక్కీ ముడేత్తే ఎట్లా? పుట. 39
ఎదటోని బొంతలో బొక్కలు సూపడమే గానీ తమ బొంత సూసుకోవద్దా?
వూర్లో పెండ్లి జరుగుతావుంటే వూసినదాన్ని పట్టేకి కాదెన్నెట్ల.
గొర్రెలు కసాయోల్లను నమ్మినట్ల నాయకుల్ని నమ్ముతావుండే ఈ జెనం కండ్లు తెరిసేదెన్నడు?
కుక్కిన పేండ్ల మాదిరివుంటే యెట్ల?
మోసెయి వొంగితేనే ముంజేయి వొంగుతాది.
'సీలవతి సిద్దక్కల మాదిరి' పు. 39.
'పెనమ్మింద యెగుర్లాడే పేలాల గింజల్లెక్కన' పు.39

**6.2. నుడికారాలు, జాతీయాలు :**

ఈ నుడికారాలలో ఒకవైపు ప్రజల జీవనానుభవం ఉంటే, మరోవైపు వారి **హాస్యబుద్ధి, వ్యంగ్యదృష్టి, సామాజిక పరిశీలన** కూడా ఉంటాయి. అందువల్ల నుడికారాలు కేవలం భాషా అలంకారాలు కావు; అవి **ప్రజల సామాజిక జ్ఞానానికి సంక్షిప్త రూపాలు**.

*'గోసిలో రాయి పడేతట్ల, పొప్పులుబెట్టి పోరుమాన్పినట్లు, బయికారి యేడుపులు, వడ్లగింజలో బియ్యపు గింజ, సెటాయింపు పుట్టడం, నిగత తీరడం, శెని సెప్పుతో కొడతా వుంటే, వానెమ్మ కడుపు గాలా, కొమ్మోడు కొచ్చినేసె, 'గొంతెమ్మ కోరికలు, సుట్టుమురాలు, రొంటాలు కూచ్చో' పు. 39. దుమ్ములేసిపోతాంది, యెత్తగొట్టె, సంగి సేట్టలూ, పగటేసికాలు, వూనకం వొచ్చినోల్ల మాదిరి వూగు.'* పుట. 45 లాంటి నుడికారాలు, జాతీయాలు నాగలకట్ట సుద్దులులో లెక్కకు మిక్కిలిగా మల్లె పొదల కింద ఏరని మల్లె పువ్వుల్లాగ పరిమళిస్తాయి.

**7. మౌఖికత – నాగలకట్ట సుద్దుల ప్రధాన భాషా లక్షణం:**

ఈ రచనలో అత్యంత ముఖ్యమైన భాషాశాస్త్రీయ అంశం **మౌఖికత (Orality)**. నాగలకట్ట సుద్దులులోని సంభాషణలు రాతభాషను పోలి ఉండవు. అవి గ్రామీణ ప్రజలు సహజంగా మాట్లాడుకునే తీరును అనుకరిస్తాయి. రచయిత నాగలకట్ట వద్ద గ్రామీణులు

కూర్చొని మాట్లాడుకునే విధానాన్ని రచనకు నిర్మాణాత్మక పద్ధతిగా ఉపయోగించారు. ఈ పద్ధతి వల్ల వార్తా ఫీచర్‌కు కథానిక లక్షణాలు కూడా ఏర్పడ్డాయి.

**8. మాండలికం – ప్రాంతీయ అస్తిత్వం:**

రాయలసీమ భాషను సాహిత్యంలో ఉపయోగించడం ద్వారా ఆ ప్రాంత ప్రజల జీవన అనుభవాలకు సాహిత్య ప్రాతినిధ్యం లభించింది. నాగలకట్ట సుద్దులులో అనంతపురం ప్రాంతీయ భాషతో పాటు ఆ ప్రాంతపు గ్రామీణ జీవితం, కరువు, సామాజిక సంబంధాలు, రాజకీయ పరిణామాలు, కుల సంబంధాలు, ఆర్థిక సమస్యలు, ప్రజల జీవన పోరాటాలు వంటి అంశాలు ప్రతిబింబిస్తాయి. అందువల్ల భాష కేవలం **సంభాషణా మాధ్యమం** కాదు; అది **ప్రాంతీయ అస్తిత్వాన్ని నిర్మించే సాధనం**.

**9. మాండలిక పదాల సాంస్కృతిక విలువ:**

ఒక మాండలిక పదం కేవలం ఒక కథా వస్తువునే సూచించదు. దాని వెనుక ఒక జీవన విధానం ఉంటుంది. ఉదాహరణకు వ్యవసాయానికి సంబంధించిన పదాలు ఒక ప్రాంతపు వ్యవసాయ సంస్కృతిని ప్రతిబింబిస్తాయి. కుటుంబ సంబంధ పదాలు స్థానిక బంధుత్వ వ్యవస్థను తెలియజేస్తాయి. వృత్తులకు సంబంధించిన పదాలు ఉత్పత్తి విధానాన్ని తెలియజేస్తాయి. శాంతినారాయణ రాయలసీమ అనంతపురం మాండలికంలో ఉన్న సాహిత్య రచనలు మాండలికాల **భాషా డాక్యుమెంటేషన్**కు ఉపయోగపడతాయి. భావి తరాలకు ఈ ప్రాంతపు భాషను సజీవ గ్రంథాలుగా అందించే కార్యంలో శాంతినారాయణ తనవంతు సేవను అందించారు.

**10. ముగింపు:**

తెలుగు భాషా వైభవం దాని ప్రామాణిక రూపంలో మాత్రమే కాకుండా, అనేక ప్రాంతీయ మాండలిక రూపాలలోనూ అంతర్లీనంగా ఉంది. ఈ మాండలికాలు తెలుగు భాషను విభజించేవి కావు; దాని వైవిధ్యాన్ని, జీవనశక్తిని, సాంస్కృతిక విస్తృతిని సూచించేవి.

ఈ నేపథ్యంలో డా. శాంతి నారాయణ రచించిన నాగలకట్ట సుద్దులుకు ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. అనంతపురం ప్రాంత ప్రజల సహజ వ్యవహార భాషను రచయిత సాహిత్య ప్రక్రియలోకి తీసుకువచ్చారు. గ్రామీణ ప్రజల సంభాషణలు, స్థానిక పదజాలం, నుడికారాలు, సామెతలు, ఉచ్చారణా రూపాలు, వాక్య నిర్మాణం మొదలైనవి ఈ రచనను ఒక విలువైన మాండలిక భాషా పాఠ్యంగా నిలబెట్టాయి.

ఈ రచనలోని భాషను పరిశీలించినప్పుడు మాండలికం కేవలం 'యాస' కాదని స్పష్టమవుతుంది. అది ఒక ప్రాంతపు **జీవన అనుభవం, సామాజిక చరిత్ర, సాంస్కృతిక స్మృతి, ప్రాంతీయ అస్తిత్వం** వంటి అనేక అంశాలను మోసుకెళ్లే భాషా వ్యవస్థ.

కాబట్టి నాగలకట్ట సుద్దులును **రాయలసీమ మాండలిక సాహిత్యంలో ఒక ముఖ్యమైన భాషా పత్రం**గా పరిగణించవచ్చు. భవిష్యత్తులో ఈ రచన ఆధారంగా పదసంపద, ధ్వని, రూపనిర్మాణం, వాక్యనిర్మాణం, నుడికారాలు, సామాజిక భాషాశాస్త్రం వంటి అంశాలపై మరింత వ్యవస్థబద్ధమైన పరిశోధన జరగాల్సిన అవసరం ఉంది.

**పరామర్శ గ్రంథాలు**


1. కృష్ణమూర్తి, భద్రిరాజు : 2000. భాష సమాజం సంస్కృతి. ముద్రణ: నీల్ కమల్ పబ్లికేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాదు.
2. గంగ రాజు, హెచ్.: 2005. హిందూపురం తెలుగు మాండలికం మీద కన్నడ భాషా ప్రభావం. ముద్రాపకులు: పొట్టి శ్రీరాముహె లు తెలుగు విశ్వ విద్యాలయం, హైదరాబాదు.
3. రాధాకృష్ణ, బూదరాజు (సంపా.): 1984. తెలుగు మాండలికాలు – కర్నూలు జిల్లా. ముద్రణ: తెలుగు అకాడమి: హైదరాష బాదు.
4. శాంతినారాయణ : 2019. నాగలకట్ట సుద్దులు–2. ముద్రణ: చరిత ఇప్రెషన్స్, హైదరాబాద్.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# తెలుగు భాష (మాతృభాష) పట్ల నేటి విద్యార్థుల్లో ఆసక్తి పెంచడం ఎలా?

**– చాద శ్రీనివాస్**,
పాఠశాల సహాయకులు (తెలుగు)
మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్,
అరసవల్లి, శ్రీకాకుళం జిల్లా

**ఉపోద్ఘాతం:**

"అమ్మ పాలరుచులు అక్షరాలుగా మారి పసిపెదాల మీద మాతృభాష అయ్యే మాతృభాషలోని మమతను మరిచిన జాతి లేదు ప్రగతిగీతి లేదు"

అన్న పెద్దల ఆర్యోక్తిని బట్టి మాతృభాష విలువ చెప్పవచ్చు. 'భాషలన్నిటికన్నా భావముగలది, మంజులమైనది, ఇంంపు నింపిడిది, పలుకు పలుకునా తేనెలొలుకు తీయనిది, కమ్మని సయ్యా వికాసము కలది. లేదురా ఇట్టిభాషా దేవి యందు..." అటువంటి మాధుర్యభరితమైన మాతృభాష మనది. అజంత భాష. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అనిపించుకుని పొగడబడిన భాష మన మాతృభాష, అట్టి మాతృభాష ఏనాటికి మృత భాష కాకూడదు.

నేటితరం విద్యార్థులలో మాతృభాష పట్ల మమకారం తగ్గి, పరభాష పట్ల వ్యామోహం పెరిగింది. ఇందుకు అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా 'ఇంట గెలిచి రచ్చ గెలువు" అన్న సామెతను బట్టి, పిల్లవాడికి మొదటి బడి కుటుంబం. కుటుంబం నుండే విలువలతో కూడిన విద్యను నేర్చుకోవడం ప్రారంభమవుతుంది. కనుక ఇంటినుండి మన భాష అభివృద్ధికి శ్రీకారం చుట్టాలి. కుటుంబంలో ఉన్న వ్యక్తులు తమ పిల్లలతో మాతృభాషలోనే మాట్లాడేలా చేయాలి. నేటి విద్యార్థులలో మాతృభాష పట్ల ఆసక్తిని పెంచడమే ఈ వ్యాస ఉద్దేశం.

**విషయ వివరణ:**

శిశువు సమగ్ర మూర్తిత్వ వికాసానికి తొలి పాఠశాల కుటుంబం. తల్లి ముఖ కదలికల నుండి వెలువడిన శబ్దాలను 31 Jకరణ (అనుకరణ) శక్తి ద్వారా శిశువుకు భాష అప్రయత్నంగా సిద్ధిస్తుంది. మనం ఆంధ్రులం మన భాష ఆంధ్రభాష, చిట్టిచిట్టి తేనెలొలుకు తెలుగు పదాలను నేర్పడం ద్వారా పిల్లల్లో భాషా వికాసం ప్రారంభమవుతుంది.

మన ప్రభుత్వం 6 నుండి 14 సంవత్సరాల బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించడంలో అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. ముఖ్యంగా ప్రథమ భాష అయిన మాతృభాష విద్యార్థులలో సర్వతోముఖాభివృద్ధికి మరియు సృజనాత్మకతను పెంపొందించుటలో దోహదపడుతుంది. పిల్లలు స్వీయ వ్యక్తీకరణ మాతృభాషలో చేయుట ద్వారా వారిలో ప్రతిభా సామర్థ్యాలు వెలుగులోకి వస్తాయి. తొలిసారి కుటుంబ వాతావరణంలో మాతృభాషకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. అమ్మా, నాన్న, తాత, నాయనమ్మ వీరంతా మాతృభాష ఆవశ్యకత గురించి "మాతృభాష తల్లిపాల వంటిదని, పరభాష దాదిపాల వంటిదని" గుర్తు చేయాలి.

తర్వాత స్థానం పాఠశాల పాఠశాలలో విద్యార్థులకు మాతృభాష పట్ల మమతానురాగాలు కలిగించాలంటే తప్పనిసరిగా వారి వ్యక్తిగత స్వీయ అభివ్యక్తీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలి. శ్రవణ, వాచక, పఠన, లేఖన నైపుణ్యాలు పెంపొందించడం కోసం కథలు, పద్యాలు, పాటలు, ఆటల ద్వారా ఆసక్తిని కలిగించాలి.

ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఒక పద్ధతి, మాధ్యమిక స్థాయి విద్యార్థులకు వ్యాకరణ, శైలి, పదసంపదలో ప్రగతి సాధించేందుకు నిగమన ఆగమన పద్ధతులను సూచించాలి. నైతిక, సాంస్కృతిక విలువలను పెంపొందించే రామాయణ, భారత, భాగవత కథలను చెప్పడం; వేమన, సుమతి, దాశరథి వంటి కవుల పద్యాలను బోధించడం ద్వారా నైతికతను పెంపొందించవచ్చు.

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


ఉన్నత విద్యలో ఉపన్యాస పద్ధతి, సభాకంపం లేకుండా మాట్లాడడం ద్వారా నాయకత్వ లక్షణాలను అభివృద్ధిపరచడం జరుగుతుంది. స్థానిక గ్రంథాలయ సహకారంతో మాతృభాషలో మాట్లాడడం ద్వారా భయం లేకుండా భావవ్యక్తీకరణ మరియు సృజనాత్మకత పెంపొందుతాయి. సామెతలు, జాతీయాలు, నానుడులు విద్యార్థులలో భాష పట్ల మరింత ఆసక్తిని పెంపొందిస్తాయి.

**భాషాభివృద్ధికి ముఖ్యమైన చర్యలు:**

విద్యార్థుల భావ ప్రకటనకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. పద పట్టిక ద్వారా అర్థాలు సేకరించే పని విద్యార్థులతో చేయించాలి. కథలు చెప్పించడం, రాయడం, చిన్న చిన్న కవితలు రాసేలా ప్రోత్సహించాలి. పంచతంత్రం, నీతిచంద్రిక మొదలగు గ్రంథాలను పరిచయం చేసి చదివేటట్లు ఆసక్తిని పెంపొందించాలి. పాఠశాలలో నిర్వహించే వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో పాల్గొనేలా చేయాలి. తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటు చేసి మాతృభాషా ఉన్నత్యాన్ని పిల్లలకు తెలియజేసేలా చేయాలి. శతక పద్య ధారణ పోటీలు, బాల గేయాలు, దేశభక్తి గేయాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. చరవాణిని (Mobile) భాషాభివృద్ధికి దోహదపడేలా వాడేటట్లు చేయడం. సాహిత్య క్లబ్బును ఏర్పాటు చేయడం మరియు గెస్ట్ లెక్చరర్స్ ద్వారా మాతృభాషా ప్రాశస్త్యాన్ని తెలపడం. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషా దినోత్సవం ప్రాధాన్యతను నొక్కి చెప్పాలి.

**ముగింపు:**

తెలుగు భాష మనది, నిండుగా వెలుగు జాతి మనది అని చాటడం కాదు, అందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై భాషా పరిరక్షణకు అంకితమవ్వాలి. "ఆంధ్రుడై పుట్టి ఆంధ్రము రాదంచు సంకలించు ఆంధ్రుడా చావవెందుకురా" అన్న మహితోక్తిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి. విద్యాభ్యాసానికి మాతృభాష మాధ్యమంగా ఉన్నప్పుడు విద్యార్థికి మానసిక శ్రమ ఉండదు. 2009 విద్యా హక్కు చట్టం కూడా మాతృభాషయే మాధ్యమ కావాలని నొక్కి చెప్పింది. కనుక ప్రతి ఉపాధ్యాయుడు, తల్లిదండ్రి ముందుకు రావాలని కోరుకుంటాం.

**జైహింద్.... జై తెలుగు తల్లి**

**పరిశీలన గ్రంథాలు:**


1. తెలుగు వెలుగు (మాసపత్రిక)
2. సాహిత్య ధోరణులు (తెలుగు అకాడమీ)

**సాహిత్య తరంగిణి**

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# సీతారాం కవిత్వం – మైనార్టీవాద దృక్పథం

**– డా. పగిడిపల్లి వెంకటేశ్వర్లు**

అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ తెలుగు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల – ఇల్లందు

సెల్: 9491376171

**మైనార్టీ దృక్పథం – పరిచయం :**

డిల్యూస్, గ్వాటరీ అనే ఇద్దరు ఫ్రెంచ్ సాహిత్య విమర్శకులు ఫ్రాంజ్ కాఫ్కా సాహిత్యాన్ని విశ్లేషిస్తూ మైనార్టీ సాహిత్యానికి మూడు లక్షణాలుంటాయని Kafka : Toward a Minor Literature గ్రంథంలో పేర్కొన్నారు. మైనార్టీ సాహిత్యమనేది మైనార్టీ భాషనుండి రాదు. ఇది మెజారిటీ భాష నుండి నిర్మించబడుతున్నదని తెలియజేస్తూ మూడు లక్షణాలు తెల్పినారు.

1. The first characteristic of minor literature in any case is that in it language is affected with a high coeffi-cient of deterritorialization.
2. The second characteristic of minor literature is that everything in them is political.
3. The third characteristic of minor literature is that in it everything takes on collective value. (Kafka: Toward a Minor Literature, Deleuze, Guattari, P.16,17)

మైనార్టీ సాహిత్యం మొదట లక్షణం దానిలో భాష డిటెరిటోరియలైజేషన్ అధిక సమ్మేళనంతో ప్రభావితమవుతుంది. రెండవ లక్షణం ప్రతిదీ రాజకీయమే, మూడవ లక్షణం దానిలో ప్రతిదీ సమిష్టి విలువను పొందుతుంది. ఆంగ్ల సాహిత్యంలో మైనార్టీ సాహిత్య విమర్శ చేసేవారు ఈ మూడు లక్షణాలను దృష్టిలో పెట్టుకొని విమర్శ చేయటం గమనించవచ్చు. "The three characteristic of minor literature are the deterritorialization of language, the connection of the individual to a political immediacy, and the collective assemblage of enunciation" (Kafka: Toward a Minor Literature, Deleuze, Guattari, P. 18) ఈ మూడు లక్షణాలను క్రోడీకరిస్తే భాష యొక్క డిటెరిటోరియలైజేషన్, వ్యక్తిగత రాజకీయ తక్షణత, ఉచ్ఛారణ సమ్మేళనమని అర్థం చేసుకోవచ్చు.

What is Minority Literature ? మైనార్టీ సాహిత్యం అంటే ఏమిటి ? మైనార్టీ అంటే ఏమిటి ? ప్రశ్నలకు రోనాల్డ్బోగ్ అనే ఆంగ్లసాహిత్య విమర్శకుడు Minor Writings and Minor Literature గ్రంథంలో "According to Deleuze and Guattari in the context of literature, the term minority means lesser or minor" (Minor Writings and Minor Literature, Ronald Bogue, P.104). ఢి, సాహిత్యమని అర్థం. చిన్న దేశాల పరం, జాతుల పరంగా, సంస్కృతుల పరంగా, భాషల పరంగా నిర్వచించారు. "Minor literature is a literature of 'Minorities', Yet not in the usual sense of that word'. (Ibid P.113) ౧౦ఢి. , Minor literature ౮ఢి, Small literature ౧ఢి, Second zone literature ౧ఢి ఏ. "Gates labeled the complex relationship between minority literature and Mainstream literary theories 'Naipaul Fallacy'. Specifi-cally, Minorities will always be victims of the majority cultural system since, on the one hand, they have to resist racist systems for the sake of their national literary property; on the other hand, they need to rely on the majority's system in order to legistimize the identity of their minor culture in the world literary space". (Re thinking 'Minor Literature', Yanli. P.39) , గేట్స్ గుర్తించాడు. దానిని

Naipaul Fallacy (నైపాల్ ఫాల్లసీ) అన్నాడు. ప్రత్యేకించి మైనార్టీలు ఎల్లప్పుడు మెజార్టీ సాంస్కృతిక వ్యవస్థకు బాధితులుగా ఉంటారు. ఒకవైపు జాతి వివక్షను ఎదుర్కోవటం, మరొకవైపు జాతీయ సాహిత్య ఆస్తిగా వుంటూ ప్రపంచ సాహిత్యంలో తమ సంస్కృతికి గుర్తింపును చట్టబద్ధం చేయటానికి ప్రయత్నించటం అంటాడు

మైనార్టీ సాహిత్యం అణచివేయబడిన వర్గాలవారిని బయట పెట్టడానికి ఒక వేదికను అందిస్తుంది. ఇది సామాజిక మార్పుకోసం ఒక విప్లవాత్మక ఆచరణలో భాగంగా అర్థం చేసుకోవాలి. మైనార్టీ సాహిత్య ఆవిర్భావం మైనార్టీలు తమ తిరుగులేని ఉనికిని తెలియజేయడానికి ప్రయత్నం చేయటంతో సమానం.

"In sociology, a minority group refers to a category of people who experience relative disadvantage as compared to members of the dominant group. Minority groups often face discrimination in multiple areas

అనే కవిత రాసాడు. ఈ కవితను 8/0. మాణిక్యం కవితా సంపుటి వెనుక కవర్ పేజిపై అచ్చు వేయించాడు.

"కర్ఫ్యూ మొకులు విప్పారు

వీధులు విచ్చుకున్నాయి. గొంతెండిన పంపులు నీళ్ళు పుక్కిలించి ఉమ్మితున్నాయి.

పాలసంచులు ముక్క బియ్యం దొరుకుతూనే వున్నాయి" (3/0. మాణిక్యం, సీతారాం, పుట. కవర్పేజి)

హైదరాబాద్ నగరం కర్ఫ్యూ కౌగిళ్ళల్లో ఎలా విలవిలాడిందో ఈ కవిత పంక్తులు ద్వారా తెలుస్తుంది. కర్ఫ్యూ ఎత్తివేశారని చెప్పటాన్ని కవితాత్మకంగా 'కర్ఫ్యూ మొకులు విప్పారని' చెబుతున్నాడు కవి. అప్పటివరకు కర్ఫ్యూలో వున్న జనం కర్ఫ్యూను సడలించినప్పుడు కొంత స్వేచ్ఛాగాలులు పీల్చుకుంటారు. తమ దైనందిన కార్యక్రమాలు చేసుకునే వెసులుబాటు కలుగుతుంది. అందుకే 'విధులు విచ్చుకున్నాయి' అంటే కర్ఫ్యూలో నిర్మానుష్యంగా వున్న వీధులు కర్ఫ్యూ సడలింపుతో జనంతో కోలాహలంగా వున్నాయని చెబుతున్నాడు. కర్ఫ్యూలో ఏమి జరుగుతుందో తెలియక వీధి కుళాయి దగ్గరకెళ్ళి త్రాగెందుకు నీళ్ళు కూడా తెచ్చుకోలేని పరిస్థితి. నీళ్ళు లేక ప్రజలకు గొంతులెండి పోయాయి. కాని కవి పారడక్సకల్ 'గొంతెండిన పంపులు' అంటున్నాడు. ఒకసారిగా జనం నీళ్ళ కోసం పంపులు దగ్గరకు రావటంతో పంపులో నీళ్ళు ఎగజిమ్మాయని, అలాగే యధావిధిగా షాపులు దగ్గర పాల సంచులు ముక్క బియ్యం కోసం జనాలు వెళు తున్నారని చెబుతున్నాడు.

"కొమరయ్య తుపాకీకి అంటిన శవాన్ని తుడిచాడు. మూప్పై తూటాల్లో మూడే మిగిల్చి కంపెనీలో లెక్క అప్పగించాడు. ఈ కొమరయ్య ఇరవయ్యేడు తూటాలు ఎక్కడెక్కడ నాటాడు ? కోస్తున్న శవాల్లోంచి ఒకటి అరా తూటాలు తొంగిచూస్తున్నాయ్" (Ibid. పుట. వెనుక కవర్ పేజి)

పోలీసు కాల్పులు తరువాత హైదరాబాద్ నగరమంతా నిర్మానుషంగా వుంది. షాపులన్నీ మూసివున్నాయి. అక్కడక్కడా కొన్ని దుకాణాలు తెరిచివున్నాయి. ఏదో పనిమీద బయటకెళ్ళిన యూసఫ్ ఇంకా ఇంటికి రాలేదు. అంటే పోలీసుల కాల్పులలో చనిపోయి వుండవచ్చునని కవి భావన. పాతబస్తీ మత కలహాలలో ఇలాంటి యూసఫ్లు చాలామంది బలైనారు. ఈ కల్లోలానికి కారణం 'ఒక రెడ్డి ముఖ్యమంత్రిని దింపి మరొక రెడ్డి ముఖ్యమంత్రి కావటం కోసం హైదరాబాద్లో 200 మందిని ఊచకోత కోయించిన సంగతి తెలిసిందే. అది కుట్రపూరితంగా జరిగిన మారణకాండ". (దళిత, కె.బాలగోపాల్, పుట. 75)

సీతారాం రాసిన 3/0.మాణిక్యం సంపుటిలోని వాగ్గేయ దుఃఖం ఇలా చివరికి మతాలమయ్యాం కదా. కవిత ఖండికలలో 1947 దేశవిభజన సందర్భంలో జరిగిన మత కల్లోలాన్ని, 1992 డిసెంబర్ 6న మతోన్మాదులు బాబ్రీమసీద్ కూల్చివేతను కవిత్వీకరించాడు. ఈ రెండు కవితల్లో మతం అసలు రూపాన్ని పుటం పెట్టి చూపాడు. మతం మైకం మనిషిని ఎంత దిగజారుస్తుంది. మత మౌఢ్యం మనిషిని మనిషిగా బ్రతకనివ్వని వైనాన్ని కళ్ళకు కట్టి చూపాడు. అందుకే & 2 On Religion (oo "Man makes religion, religion does not make man. It is the opium of the people". (On Religion, Marx, Engels, P.39). , మతం ప్రజలకు మత్తుమందు లాంటిది అంటారు. దీనినే దేవరకొండ బాలగంగాధర్ తిలక్ అమృతం కురిసిన రాత్రి కావ్యం, న్యూ సిలబస్ కవిత ఖండికలో

"మతం నల్లమందు గతం ముదుమికి విందు" అని కవితాత్మకంగా చెప్పాడు. , ఇక ఏ ముఖంతోనూ పరాయి ముఖంలోకి చూడలేక ఏమని విలపిస్తాం కనుగొనానందమై కన్నీరు నిండె రామా చేలములన్నా సిగ్గుతోనేగదా చిరిగింద మానాలన్నీ మానకుండా బయటపడ్డాక స్మరణంలోనే ఉంటుంది జీవన దుఃఖమంతా వెతక్కొండిక ఆత్మికమూలల మూల మూలుగుల్ని ఆ ఆఖరి కన్నీటి చిందువేదో బయటికి వచ్చేదాకా తలచుకుని తలచుకుని శోకించాలి 19472

1992 డిసెంబర్ ఆరుని". (3/0. మాణిక్యం, సీతారాం. పుట.25)

1947, 1992లలో జరిగిన మత ఘర్షణలకు చారిత్రక, రాజకీయ నేపథ్యం వుంది. 1947లో దేశ విభజన సందర్భంలో శతాబ్దాల తరబడియున్న అంతరాలు, ఆలోచనలు ఒక్కసారిగా దావానలంలాగా పెల్లుబికి కనివిని ఎరుగని రీతిగా మారణహోమం, మతహింసా చెలరేగి గ్రామాలకు గ్రామాలే, పట్టణాలకు పట్టణాలే, నగరాలకు నగరాలే సర్వనాశనం అయ్యాయి అంటే అతిశయోక్తి కాదు. దేశవిభజనతో చెలరేగిన హింస సర్వస్వం కోల్పోయి అరవైలక్షలమందిని కాందిశీకుల్ని చేసింది. దేశం మతతత్వ మరణకాండలో చిక్కుకుంది. గతంలో ఎప్పుడు లేనంత తీవ్రరూపంలో హిందు, ముస్లీంల ఏ ఏ గంఱ. "Unspeakable atrocities were perpetrated on the minorities in both India and Pakistan. In the spam of few months, nearly 5,00,000 people were killed and property worth thousands of millions of rupees was looted and destroyed. communal violence threatened the very fabric of society. Even in Delhi, under the very nose of the central government, the looting and killing of Muslims lasted several days". (India since Independence, Bipin Chandra, Mridula, Mukherjee, Aditya Mukherjee. P.98) , పాకిస్థాన్లలో మైనారిటీలపై చెప్పలేని అత్యాచారాలు, హత్యలు జరిగాయి. కొద్ది నెలల వ్యవధిలోనే 500,000 మందిని చంపారు. వేలకోట్ల రూపాయల విలువైన ఆస్తులను లూటీ చేసారు. మతహింస ధ్వంసంతో సామాజిక చట్రాన్ని నాశనం చేసారు. ఢిల్లీలో కూడా కేంద్రప్రభుత్వం కళ్ళెదుట ముస్లీంలపై లూటీలు, హత్యలు రోజులు తరబడి కొనసాగాయి. ఈ సంఘటనలనే సీతారాం తన కవిత పంక్తులలో తెలియజేశాడు.

"ప్రవహిస్తోంది కదా రాముడు కాలువలు తీసిన నెత్తురు ఇక సీతమ్మ వారేం చేస్తారు హే అల్లా ! హే రామ్ !! అంటుందా చివరికి దొరకాలి మన వస్తువేదో జాతిగుండెల మీద నర్తించిన ఆ పాదం తొక్కిన ప్రాణంలోంచి పెగిలిన ఆర్తనాదం ఎవడిక్కావాలిప్పుడు హస్తినలో ఉందా నా కోసం ఉంటానందా కరకర సేవకుల్లారా బయలుదేరండి చివరి దొరకాలి మన వస్తువేదో" (9/0. మాణిక్యం, సీతారాం, పుట.25)

ఈ కవిత వాక్యాలు 1992 డిసెంబర్ 6న అయోధ్యలో బాబ్రీమసీద్ కూల్చివేసిన సంఘటనను తెలియజేస్తుంది. 1980వ దశకంలో హిందు మతోన్మాద సంస్థ అయోధ్య బాబ్రీమసీద్ కట్టడాల క్రింద రామమందిరం వున్నదని, దానిని కూల్చి, వాటి పునాదులపై మొగల్ చక్రవర్తి బాబర్ సైనాధ్యక్షుడు మీర్బాకి మసీద్ కట్టించి, దానికి బాబర్ పేరుతో బాబ్రీమసీద్ అన్నాడని, కాబట్టి అక్కడ రామమందిరం కట్టాలని నినదించటం మొదలు పెట్టింది. దీనితో మిగతా హిందుత్వ సంస్థలు కూడా భుజం కలిపి, గొంతు కలిపి ఉద్యమంగా ప్రదర్శనలూ, కవాతులూ చేశారు. ఈ ఉద్యమానికి ఊపు అందిస్తూ ఎల్.కె.అద్వానీ 'రథ యాత్ర' ప్రారంభించాడు. దీనితో కరసేవకులకు రాజకీయ అండ కూడా దొరికినట్లైంది.

"When the Jan Sangh was reborn in a new avatar as the BJP had been stripped off in full public view when the Babri Masjid was demolished on 6 December 1992 by Hindutva inspired volunteers in the presence of top BJP leaders. Almost 3000 people had lost their lives in the communal violence that followed, and com-munalization of popular consciousness had reached new heights". (India since Independence, Bipan Chandra etc. P.163) జనసంఘ్ బిజెపిగా అవతారమెత్తినప్పుడు దాని అసలు ముసుగు తొలిగిపోయింది. ఎల్.కె.అద్వాని, మురళీ మనోహర్ జోషి, ఉమాభారతి లాంటి పెద్ద పెద్ద బిజెపి నాయకుల సమక్షంలోనే కరసేవకులు బాబ్రీ మసీదును కూల్చివేసారు. ఈ మతతత్వ హింసాకాండలో సుమారు 3000 మంది ప్రాణాలు కోల్పోయారు. అందుకే సీతారాం 'ప్రవహిస్తోంది కదా రాముడు కాలువలు తీసిన నెత్తురు' అంటున్నాడు. మసీదు కూల్చిన తరువాత దేశంలో హిందూ ముస్లీం మత ఘర్షణలు

కొన్ని నెలలపాటు జరిగాయి. 'జాతి గుండెలమీద నర్తించిన ఆ పాదం, తొక్కిన ప్రాణంలోంచి పెగిలిన ఆర్తనాదం' అనటం దాడులు, ప్రతిదాడులు, అల్లకల్లోలం, దాని ప్రభావం ముంబై, ఢిల్లీ, భోపాల్, సూరత్, అహ్మదాబాద్, కాన్పూర్ మొదలైన నగరాలలో మత కలహాలకు దారితీయటం జరిగిందని చెబుతున్నాడు.

"చచ్చిన మనిషిలాగా వచ్చిందిbపోయింది కూ చూక్ చూక్ రైలొకటి ఓ చాలా చిన్నప్పుడు మా నాన్నని డాడీ అని కాకుండా అయ్యోయ్, నాయనోయ్ అని పిలిచేప్పుడు"

(3/0. మాణిక్యం. సీతారాం.పుట.76)

సీతారాం ఈ కవిత పంక్తులలో చిన్నతనంలో పిల్లలు ఆడే చుక్చుక్ రైలాట గురించి చెబుతూ రైలును బ్రిటిషు వాళ్ళకు ప్రతీకగా చూపుతున్నాడు. చిన్నతనం పిల్లలు ఒకరు వెనుక ఒకరు చొక్కాలు పట్టుకొని రైలాట ఆడటం ప్రతి ఒక్కరికి అనుభవమే. కాని తాను ఆడిన రైలాటలో

"ఏనాడు మా రైలు పెట్టెల్లో నెత్తుర్లేదు బాంబులు పట్టాల్లేవు అసలు పట్టాల్లేవు టిక్కెట్లూ లేవు అంతా ఉత్తుత్తిగానే రైలూ, పొగ, కూతా" (Ibid. పుట.76)

చిన్నతనం సరదాకి ఆడే రైలాటలో పై కవిత వాక్యాలలో నెత్తురు, బాంబులు, పట్టాలు, టిక్కెట్లూ, పొగ, రైలూ, కూతా ఏమి వుండవు రైలును అనుకరిస్తూ ఆడే ఆట మాత్రమే అది.

"కదలికా అన్నీ లేకుండానే ఉన్నామానాడు ఏనాడు మా రైలు పెట్టల్లో శవాల గుట్టల్ని నింపి ఎవరికి పంపలేదు ఈ దేశంలోకి ఓనాడెప్పుడో రైలెదు శవాలొచ్చాయని తెలిసిన తరువాత నాలో నాకే తెలీని మనిషి ఉన్నాడని తెలిసింది. ఒకటిని రెండు చేసి పోయాడా పాలకుడు మనం ఒకళ్ళమే రెండు కావచ్చట్రాని" (Ibid. పుట.76)

మనలోని మత మౌఢ్యాన్ని ఆసరాగా తీసుకొని బ్రిటిషువాళ్ళు రెండు మతాల మధ్య వైషమ్యాలుగా ప్రజ్వరిల్లింపజేసి మత విభజనకు నాంది పలికారు. విభజించు, పాలించు సూక్తిని మనస్సునందుంచుకొని మొదటిసారిగా బెంగాల్ను విభజించారు. దీనికి పరిపాలన సౌలభ్యత కోసమని సాకు చూపినారు. ఆ రోజునుంచి హిందూ, ముస్లింలలో నిట్టనిలువున చీలిక వచ్చింది. ముస్లిం లీగ్ ఏర్పాటు సందర్భంలోనే జాతీయ కాంగ్రెసు అతివాదుల చేతిలోకెళ్ళటంతో బ్రిటిషువాళ్ళు ముస్లింలీగ్ను దగ్గరకు తీసి, ప్రోత్సహించారు. దానిలో భాగంగా మింటో మార్లే సంస్కరణలలో ముస్లింలకు ప్రత్యేక నియోజకవర్గాలు ఏర్పాటు చేయటం, వారి జనాభా శాతం కంటే ఎక్కువ మండళ్ళ కౌన్సిల్స్ కేటాయించటంతో పంజాబు హిందువులకు కోపం వచ్చింది. లీగు వ్యతిరేకించటం కోసం హిందు మహాసభను ఏర్పాటు చేసి, అన్ని వర్గాల హిందువుల ప్రయోజనాలను కాపాడటమే లక్ష్యంగా పెట్టుకోవటంతో అనతి కాలంలో దేశం మొత్తం వ్యాపించింది.

ముస్లింలీగ్, హిందు మహాసభ రెండు సంస్థలు వారి వారి మత ప్రయోజనాలకు పాటుపడుతూ వచ్చాయి. అలా

**ముగింపు :**

అయోధ్యలో బాబ్రీమసీద్ కూల్చివేత సంఘటన జరిగే వరకు తెలుగు మైనారిటీ సాహిత్యం దళిత సాహిత్యంలో అంతర్భాగంగా వుండేది. బాబ్రీ సంఘటన తరువాత వాళ్ళ ప్రత్యేక అస్తిత్వం కోసం వాళ్ళు సాహిత్య సృజన చేశారు. ప్రధాన స్రవంతి సాహిత్యాన్ని ప్రశ్నించటం మొదలుపెట్టారు. దీనికి కారణం మతోన్మాదం పెచ్చరిల్లి వారిపై దాడులు చేయడం, ఆ దాడులకు నిరసగా మైనార్టీ కవులు మాత్రమే కలం గొంతెత్తి మాట్లాడినారని అనలేము. మైనారిటీయేతర కవులు కూడా వారి మద్దతుగా నిరసనలు తెలుపుతూ కవిత్వం రాశారు. అలాంటి వారిలో సీతారాం ముందు వరసలో వుంటాడు. సీతారాం మైనార్టీ కవితలు రెండు విధాలుగా కన్పిస్తాయి. ఒకటి చారిత్రాత్మకంగా, రెండు సంఘటనాత్మకంగా ఉన్నాయి. దేశ విభజన సందర్భంలో చెలరేగిన మతకలహాలు గురించి రాయడం, బాబ్రీ సంఘటన, గుజరాత్ అల్లర్లు, హైదరాబాదు పాతబస్తీ గొడవలను కవిత్వీకరించటం, దేశ విభజన, దేశాలమధ్య విభజనో, మనుషుల మధ్య విభజనో, మతాల మధ్య విభజననో మాత్రమే అనలేము, చివరికి శవాల మధ్య కూడా విభజన జరిగింది. దీనినే సీతారాం చాలా ఆర్ద్రంగా, తీవ్ర స్వరంతో కవిత్వీకరించాడు. హైదరాబాదు పాతబస్తీ గొడవలు తను కళ్ళారా చూసాడు కాబట్టే ఆ కవితను మనకు కళ్ళకు దృశ్యమానం చేశాడు. సీతారాం ఏ దృక్పథాన్ని ప్రత్యేకంగా ప్రచారం చేయకపోయినప్పటికీ సందర్భానుసారంగా కొన్ని సంఘటనలకు స్పందించే కవి

వున్నాడు. ఆ సందర్భాలు, సంఘటనలే సీతారాం మైనార్టీ కవిత్వం అని అనవచ్చు.

**ఉపయుక్త గ్రంథాలు :**


1. On Religion, Marx, Engels
2. Re thinking 'Minor Literature', Yanli
3. Kafka: Toward a Minor Literature, Deleuze, Guattari
4. Minor Writings and Minor Literature, Ronald Bogue
5. India since Independence, Bipin Chandra, Mridula, Mukherjee, Aditya Mukherjee
6. Dalit Literature and Minority Discourse. India & America. Edited by Suman Bala Deep mala Senger.
7. 3/0. మాణిక్యం – సీతారాం
8. గుజరాత్ గాయం – సంపాదకులు యాకూబ్, సీతాంరాం

సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# చెంచుల సాంస్కృతిక భక్తి పాటలు – వైశిష్ట్యం.

– Dr. K. Bhanu Naik

Lecturer in Telugu

SSN College Narsarao Peta.

చెంచులకు, అడవులకు గల సంబంధం. తల్లి బిడ్డల సంబంధం కంటే ఎక్కువ. తల్లీ తన బిడ్డలను సంరక్షించుకున్నట్లే, బిడ్డలు తమ తల్లిని ప్రేమించినట్లే, అడవి తల్లికి, చెంచుల మధ్య అనాదిగా అంతటి మధురానురాగం ఉంది.

చెంచులలో అధిక శాతం మంది అడవులపై ఆధారపడి జీవిస్తున్నారు నల్లమల అడవులలో నివసించే చెంచులు అడవులలో దొరికే కందములాలను, తేనె, జిగురు, సుగంధపాల గడ్డలను, కుంకుడు కాయలను, చింతపండు, ఇప్ప పువ్వు, బీడి ఆకు మొదలగు వాటిని సేకరించి, అమ్ముకుంటూ జీవిస్తున్నారు.

చెంచులలో అడవి చెంచులు, ఊర చెంచులు అని రెండు రకాలుగా వున్నారు. అడవి చెంచులను కొండ చెంచులు అని కూడా అంటారు. వీళ్ళు ఎక్కువగా అందరు నల్లమల అడవుల లోనే వుంటారు. వీరిది పురాతన సాంకేతిక సంస్కృతి. అయితే ఊర చెంచులు మైదాన ప్రాంతాలలో వుంటారు. వీరు ఇంచుమించు అన్ని జిల్లాలలో ఉంటారు. వీరిలో బొంత చెంచులు, కృష్ణ చెంచులు అనే వారు కూడా వున్నారు.

చెంచులు నివసించే ప్రాంతాలు . నల్లమల అడవులే. ఈ ప్రాంత కర్నూలు, ప్రకాశం, గుంటూరు, మహబూబ్ నగర్ జిల్లాలకు విస్తరించి ఉంది. కొంతమంది నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలలో కూడా వున్నారు. చెంచుల చెతిలో విల్లంబులు, పెద్దకత్తి భుజన మీద గొడ్డలి, వీపు మీద బుట్టతో ముందు నడుస్తున్న భర్త ఆవెనుక చరకలో లేక్ కొంగుతో మడతల్లో పిల్లాడు (ప్రక్కన నడుస్తూను చిన్న పిల్లాడు లేదా పిల్ల. నెత్తి మీద ఆహారం, నీళ్ళలో –నగర నడుస్తున్న భార్య ఆ వెనుక కాంపులాగా కుక్క పల వుంటుంది. వీరిది చిన్న కుంటుంబాలు, సంబర భాతులు, అంత పొడువు మిట్టి కాని ఎత్తు ఉండి, సన్నగా వుంటారు. నలుపు, కాఫీ పొడి రంగు మధ్యలో చర్మం రంగు, నల్లటి కళ్ళు, సామాన్య ఉంగడాల జుట్టులో వుంటారు. వీరు ఆస్ట్రలాయిడ్ , ఉ బాతికి చెందిన వారు.

నీగ్రిటో లక్షణాలు మరుగున ఉండి అప్పుడప్పుడు బయటకు కనిపిస్తూ వుంటారు.

చెంచులు పూజించే దేవతలు, గ్రామ దేవతలు కూడా వున్నారు. గారెల మైసమ్మ, పెద్ద మంతనలమ్మ, లింగమయ్యు, ఎరత్తమ్మ, పాతరాజు, ఎల్లమ్మ మొగినవి ముఖ్యనవి. చెంచులు ఈ దేవతలను పూజలు చేయలంటే ఇష్టుసారా లాగి పూఖ చేస్తారు.

అంతేకాకుండా పశుమీలను, కోళ్ళను బలి ఇస్తారు.

భక్తి పాట ప్రార్థన గేయం

దేశ్!.... స్వామి. తగ్గా...

ఓ దేన్గా... స్వామి తండ్రీ..... నీవు పిలిస్తే పలికే ద్యాపరంట చూడాల .... నీ... సత్తము బంగారవీడా

పట్టిచ్చేడికి నివ్వే... గిట్టిచ్చట్టేన్ని నిశ్వే ఇంతకాలము కాపాడవ్

ముందు కాలం నీదే అందర్ని చల్లంగ కాపాడు..... దైవమా..... తండ్రి... భగవంతుడా...

బతుకు నేర్పినోడా... బల్లంతా కండ్లింద్..... ఈ లోకాన్నంతా కాపాడ్ టోడా.....

ముందు నీవ్... అంతమేమ్..... ఈ అడ్వంతా చల్లంగా కాపాడ్ తండ్రీ.....

ముందు ఈ అడిలేని అన్ని పానలని కాపాడ్ తండ్రీ..... దిక్కూ ... మొక్కూ చేవోల్లకి తల్లి.. తండ్రీ... నీవే స్వాను...

దీక్... ముక్ లేని మండ్లని మా అడ్డునిని ఈ అగ్నిలేని సతోక్క జ్నీ చల్లగా కాపాడ్ తల్లీ.. తండ్రీ...

మమ్ బత్కడంకి అడ్నిలేని గెడ్డి, గాడం పతోక్కటి సూ ఈరిపైన మోచి ఊంద్యాల తల్లీ మా ముందెనాది– జర్గే అన్నాంట్లునా తేచ్చిటి ఇస్టాడ్" స్వామ్! తంఁడీ... నిన్నే సన్మూమ్రా ... నమ్మేని చెప్పకురా! తంఁడ... ఓ... తల్లి హైసనూ... మేమొకట్టలిస్తే నీనా కట్టల్చకురా ... అన్కనది అన్నిట్ జర్గాల తంఁడీ... మీమ్ ఈ లోకంలా దార్ ఆప్ నరవస్తురదమ్ తంఁడీ....

మాక్ దార్చ్యూస్' మా దైననూ ...

బాధలను తెల్లపెయ్ మాక్ బత్కు నేర్పు మా తంఁడీ...

మా కర్మంచో ఏడ్చెడ్డ... తెలియటం లేదు. మెల్సీ తెల్వక చేసే తప్పాప్పలను నీక్తాల్సు తల్లీ... దైనన . మీమ్ తెత్స తెల్విక చేసే అన్నింట్కీ నీవే... సత్తమింటే చూడాల కొండంత ఆపదైనా నీల్లల్లో తెప్పల్లా తేల్పొనాల నీకు ఏనంత సత్వ గుఁరమంతో తగువ ఉందంటా ఓ... తల్లీ... తంఁడి... దైవనూ... చూడాలి నీ సత్తం... " 19

పాడిన వారు:

దంస్తాని చెవిటి వీరయ్య

వయస్సు: 75 సం||ల,

పాలుట్ల చెంచు గూడెం యఁరగొండపాలెం (మండలం)

ప్రకాశం (జిల్లా).

ప్రార్ధన భావం. నల్లమల అటవీ ప్రాంతం లోని నివసించే చంబులకు ఏ కష్టము వచ్చిన, నష్టము వచ్చిన, సంతోష ము కలిగినా వాళ్ళ మేల దేవతలు దగ్గరగా వున్నా, ఏకపోయినా ఎక్కడిక్కడ (క్రింద పడి వున్నా రాళ్ళనే.... దైనాలుగా, మట్టీని పుట్టలను, చెట్టను, ఎండిన కొయ్యలనూ మాడా వీళ్ళు దైవాలుగా భావిస్తారు, నల్లమల అటవి తల్లీ పచ్చగా ఉండాలనీ, నీ బిడ్డలమైన మేము చల్లగా ఉండాలని కొరుకుంటారు. అంతేకాక ఈ లోకంలో పుట్టిన ప్రతి ప్రాణిని కాపాడాలనీ, ఏది తరిగి పోకుండా చూడాలనీ చెంచులు వాళ్ళ కుల దేవుళ్ళకు ప్రార్థన చేస్తారు.

" సాంని పొగలే ఇయ్యాలో ఏ రాజుకు పంపర్ ఇయ్యాలో పట్నం దాత ఇయ్యాలో మల్లయ్య స్వామికి పంపాలి ఇయ్యాలో పసుపు – కుంకమ ఇయ్యాలో ఏ రాజుకు పంపతో ఇయ్యాలో పట్నం దాత ఇయ్యాలో మల్లయ్య స్వామికి పంపాలి ఇయ్యాలో కొబ్బరి కాయ ఇయ్యాలో ఏ రాజుకు పంపరి ఇయ్యాలో పట్నం దాత ఇయ్వాలో మల్లయ్య స్వామికి పంపాలి ఇయ్యాలో బియ్య బస్తా ఇయ్యాలో ఏ రాజుల్ పంపిరీయ్యాలో కర్పూరాలు ఇయ్యాలో ఏరాబుల్ పంపరి ఇయ్యాలో ? –4 పట్నం దాత ఇయ్యాలో మల్లయ స్వామి పంపర్ ఇయ్యాలో' పట్నం దాత ఇయ్యాలో మల్లయ్య స్వామి పంపాలి ఇయ్యాలో పాడినారు: దంసానా ఈదమ్మ

**భావం**: పూర్వకాలంలో చెంచులు శ్రీశైలం మల్లికార్జున స్వామి వారికి పూజలు చేసే టపుడు పూజకు సంబంధించిన వస్తువులు ఏమి ఉండేవి కావు, అందువల్ల చించులు గతంలో పూజకు తాము తెచ్చుకున్న ఆడవి గడ్డలు, పండ్లను నైవేద్యంగా పెట్టేవారు.అదుల తో ఉండే 'అందగ" చెట్టు నుండి వచ్చే అర్జురులకు ens doewas, es 23 చెట్టు de బాగురును సాంబ్రాణి పొగూ వాడేవారు . నల్లమల ప్రాంతంలో వచ్చిన రుజు మాత్రం పసులు. మేకుమ, కొబ్బరి కాయ, చియ్యం, కర్పూరం మొ॥లనని మల్లయ్య స్వామి పూజ చేయుటకు ఉపయోగించేవారని, ఈ పూజ సామానిని చెంచు పూజారికి అందించేవారిని ఈ పాట యుక్క భాగము,

"కత్తి సంకవ వేసుకోని చందమానుయ్య గొడ్డలి భూజాన వేసుకొని చందమామయ్య పెండ్లాని తొల్కొన్ని చందముమయ్య నేను అడవిలో పోతుంటే చందమామయ్య ఎలుగొడ్డు ఎదురొచ్చిన చందమామయ్య ఆడపిల్లలను ఎట్టి స్సీ పోదున చందమాతుయ్య పిల్లా పాణం పోతే చందా మామయ్య నా ప్రాణం పోతాది చందమామయ్య కత్తి సంకన వేసుకొని పోతుంటే బందమామయ్య.

పాడినవారు:

గొడ్డలి భూజన వేసుకొని చందమామయ్య చేతుల హోక్కు ఎలుగొడ్డును ఎదిరిస్తా చందమామయ్య సాయట్ల భారం, ఆడ పిల్లలన్ని ఎట్టిస్సీ పోదును చందమామచ్చుకో

**భావం:–** నల్లమల అడవులలో నివసించే చెంచులకు అడవే ప్రధాన జీవన ఆధారం. తడలిలో చెంచులు అన బాడే వారు ఎక్కడ తిరిగినా వారి వద్ద తప్పని సరిగ్గా "కత్తి చంకన ఉంటుంది. దానితో పాటుఅడుల తో ఉండే 'అందగ" చెట్టు నుండి వచ్చే అర్జురులకు ens doewas, es 23 చెట్టు de బాగురును సాంబ్రాణి పొగూ వాడేవారు . నల్లమల ప్రాంతంలో వచ్చిన రుజు మాత్రం పసులు. మేకుమ, కొబ్బరి కాయ, చియ్యం, కర్పూరం మొ॥లనని మల్లయ్య స్వామి పూజ చేయుటకు ఉపయోగించేవారని, ఈ పూజ సామానిని చెంచు పూజారికి అండించేవారిని ఈ పాట యుక్క భాగము,

"కత్తి సంకవ వేసుకోని చందమానుయ్య గొడ్డలి భూజాన వేసుకొని చందమామయ్య పెండ్లాని తొల్కొన్ని చందముమయ్య నేను అడవిలో పోతుంటే చందమామయ్య ఎలుగొడ్డు ఎదురొచ్చిన చందమామయ్య ఆడపిల్లలను ఎట్టి స్నీ పోదున చందమాతుయ్య పిల్లా పాణం పోతే చందా మామయ్య నా ప్రాణం పోతాది చందమామయ్య కత్తి సంకన వేసుకొని పోతుంటే బందమామయ్య.

పాడినవారు:

గొడ్డలి భూజన వేసుకొని చందమామయ్య చేతుల హాక్కు ఎలుగొడ్డును ఎదిరిస్తా చందమామయ్య సాయట్ల భారం, ఆడ పిల్లలన్ని ఎట్టిస్సీ పోదును చందమామచ్చుకో

భావం:– నల్లమల అడవులలో నివసించే చెంచులకు అడవే ప్రధాన జీవన ఆధారం. తడలిలో భూఖన ఉంటుంది. వీటికి తోడు వెంట ఎప్పుడు భార్య ఉండాలందే. భర్త మాంసం వేట చేస్తే, భార్య చెట్ల పండ్లు గడ్డలు, ఆకుకురలు వంటకు అవసరమైన కర్రలు సేకరిస్తుంది. ఎంత నట్టడవిలోనైనా సరే భార్య వెంట ఉండాలుందే. ఆడువిలో ఏదైనా క్రూరజంతువు ఎదురోస్తే ఆ జంతువు ఎంతంటి క్రూరుపైన తెలుసుకొని దాన్ని ఎదురిస్తారు.

చెందులలో భార్యా, భర్తల నడుము ప్రసుభిమా–నాలు చాలా ఎక్కువగా ఉంటాయి. ఎన్ని కష్ట, నష్టా మరియు జడిఖ ఒడిదుడుకులు ఎదురైనా ఒకరిని విడిచి మరికరు భోధించలేరు. 10 ఆదేవిధంగా పిల్లలను, తల్లిదండ్రులను మరియు వారికి ఆహార సూరత సహాయపడే శుక్కను కూడా తమ కుటుంబ సభ్యులతో పాటు సమానంగా ప్రేమిస్తారని ఈ పాట యొక్క సారాంశం.

మల్లయ్య గుడి చుట్టూ – ఇయ్యాలో

మంచినే మల్లెలు

కెయ్.. కెయ్ చెల్లన్మ

పూలనే కొయ్యమ్మ

పూలను కోసినాను ఇయ్యాలో

నా పెద్ద అన్నయ్య ఇయ్యాలో

పంపవే చెల్లెలా ఇయ్యాలో

మల్లయ్య పూకే ఇయ్యాలో

మల్లయ్య పూజకే ఇయ్యాలో

త్యానల కడవ .. ఇయ్యాలో

పంపవా చెల్లెలా ఇయ్యాలో.

నా చిన్ని చెల్లలో ఇయ్యాలో ఉండి

చెంచులు అన బాడే వారు ఎక్కడ తిరిగినా వారి వద్ద తప్పని సరిగ్గా "కత్తి చంకన ఉంటుంది. దానితో పాటు మల్లయ్య పూఖకే ఇయ్యాలో పాలనే కడపలే ఇయ్యాలి పంపవా చెల్లెలా ఇయ్యాలో నా చిన్ని చెల్లెలు ఇయ్యాలో"

పాడిన వారుప నిమ్మలు గురమ్మ

**భావం**:– ఈ పాటలోని ఒక రోజు అన్నకు మల్లికార్జున స్వామి పూజ పూలు అవసరం అయితే, అతని చెల్లెలు గుడి చుట్టూ పువ్వు మల్లె పూలను తెచ్చి ఇస్తుంది. అయితే అను మల్లికార్జున స్వామికి అభిషేకం చేయాలి అనుకుంటాడు. అపుడు తేనెతో అభిషేకం చేస్తే మంచిది అని భావించి అభిష్టకం కోసం 101 కడవల తేనెను తెప్పించి అభిషేకం అభిషేకం చేస్తాడు. తేనెతో అభిషేకం చేసిన ' తర్వాత ఆవు పాలు తో ఆ కూడా అభికనం చేసి పూజలు జరిపిస్తాడు.

'ఒక్కొక్క బదరా ఇయ్యాలో ఏ రాజు పంపెరా ఇయ్యాలో మంగలా దేవికి ఇయ్యాలో మల్లయ్య పంపెరా ఇయ్యాలో

మూడు కురుకుల ఖదరా ఇయ్యాలో ఏ రాజు పంపెరా ఇయ్యాలో మంగలా దేవికి ఇయ్యాలో మల్లయ్య పంపెరా ఇయ్యాలో నాలుగు కురుకుల జదరా ఇయ్యాలో ఏ రాజు సంపెరా ఇయ్యాలో మంగలా దేవికి ఇయ్యాలో మల్లయ్య పంపెరా ఇయ్యాలో ఐదు కురుకుల జదరా ఇయ్యాలో ఏ రాజు పంపెరా ఇయ్యాలో మంగలా దేవికి ఇయ్యాలో మల్లయ్య పంపెరా ఇయ్యాలో ఆరు కురుకుల జదరా ఇయ్యాలో ఏ రాజు పంపెరా ఇయ్యాలో –మంగలా దేవికి ఇయ్యాలో మల్లయ్య పంపెరా ఇయ్వాలో ఏడు కురుకుల ఖదతా అమ్యుతో ఏ రాజు పంపెరా ఇయ్యాలో! మంగలా దేవికి ఇయ్వాలో మల్లయ్య పంపెరా అయ్నాతో పొదిమింది ఎనిమిది కురుకుల బదరు ఇయ్యలో ఏ రాఖు పంపె అయ్యార మంగలా తేలికి ఇయ్యాలో మల్లయ్య సంపెరా ఇయ్యాలో తొమ్మిది కురుకుల జేర ఇయ్యాలో ఏ రాజు పంపెరా ఇయ్వాత మరగలా దేనికి ఇయ్యాలో మల్లయ్య పంపేరు ఇయ్యాలో పది కురుకుల జదరా ఇయ్యాలో ఏ రాజు పంపెరా ఇయ్యాలో మంగలా శనికి ఇయ్యాలో మల్లయ్య పంపెరా ఇయ్యాలో !.

**భావం** :– భ్రమరాంబదేవి తసలు రూపం కాళికాదేవి స్వరూపం. ఆ ఆకారంలో వున్న దేవి జడ ఆరబోసుకొా చాలా భయంకరంగా ఉంటుంది. ఆ కాలంలో అన్ని దేశాల రాజు అమ్మ వారికి పూల అనేక 10 రకాల పూల దండాలను దేనికి కానుకగా పంపిస్తారు. కానీ ఏరాజు పంపిన పూల దండాలను స్వీకరించాడు. కేవలం మల్లయ్య స్వామి పంపిన పూల దండాను స్వీకరించి, తన కురులకు వేసుకుంటుం

పాట –

శివ శివ లాలి పార్వతి వచ్చింది నల్లనే దండ పార్వతి వచ్చింది నల్లనే దండా ఆపోశివ ల్యాలి పార్వతి తేచ్చింది చుట్టు మిట్టల్ శిపోశివ ల్యాలి పార్వతి తేచ్చింది చుట్టు మిట్టల్ శివశితో ల్యాలి | పార్వతి తెచ్చింది నడుము వడ్డానం శివ శిపో ల్యాలి పార్వతి తెచ్చింది నడుము వడ్డానం శివశివ ల్యాలి పార్వతి తెచ్చింది కాళ్ళ గొలుసులు శివ శివోల్యాలి పార్వతి తెచ్చింది కాళ్ళ గొలుసులు శివశివ ల్యాలి పార్వతి తెచ్చింది తెల్లని రైక శివ శివోల్యాలి పార్వతి తెచ్చింది తెల్లని రైక శివ శినో ల్యాలి పార్వతి తెచ్చింది తెల్లనికోక శివ శివోల్యాలి పార్టీ తెచ్చింది తెల్లని కోక శివ శిపోల్యాలి పార్వతి తెచ్చింది చేతులు గాజులు శివశివ ల్యాలి పార్వతి తెచ్చింది చేతులు గాజులు శివోశివ ల్యాలి పార్వతి తెచ్చింది కమ్మలు ఇచ్చింది శివోశిన ల్యాలి పార్వతి తెచ్చింది కమ్మలు ఇచ్చింది శినోదిన ల్యాలిపార్వతి తెచ్చింది ముక్కుపుదుక శివో శివ ల్యాం పార్వతి తెచ్చింది ముక్కు పుడుక శివో శివ ల్యాes పారతి తెచ్చింది కాళ్ళ గజ్జెలు శిపో శివ ల్యాలి పార్వతి తెచ్చింది కాళ్ళ గజ్జెలు శివో శివ ల్యాలి"....

పాట యొక్క భావం:

→ కుదుముల పోతమ్మ, 50

శివ పార్వతులను నిత్యం పూజించే ఒక చెంబు యువతికి, ఒకరోజు పార్వతి ప్రత్యక్షమౌతుంది అప్పుడు లి యువతి భక్తికీ లి పార్వతిదేవి మెచ్చి వెళ్ళి కోసమని కుంకుమ, పసుపు, వనమూ—— అకలు, తీగలు మొదలగు వాటితో పాటు వెండి, బంగారంతో తయారు చేయబడిన అభరణాణణా నల్లదండ, చుట్టూ మిట్టలు, నడుముకు వడ్డాణము, కాళ్ళ గొలుసులు మొదలగునవి అన్ని ఇస్తుంది. అ చెంచు యువతికి ప్రసాదిస్తుంది. ఈ రకమైన పాటలు శుశైలం చుట్టు ఉండే చెంచులు . ఇప్పటికి కూడా ఆ పాటను వాళ్ళ సాంప్రదాయ) మ పద్ధతులలో పాడుకుంటారు.

పాట –

"జీవన్న రేకుల పూలో జీపసురకుల పూలో పూలు జీవన్న రేకుల పూలో జీపన్నరకుల పూలో పూలు కడపరాతి లింగమయ్య పూలో అయ్యా పూలు జీవన్నరేకుల పూలో పూలు జావన్న రేకుల పూలో పూలు పులైనా కొన్నమ్మా హింసాపేరి అమ్మోరా జీవన్న రేకుల పూలో జీవన్న రేకుల పూలో పూలు అడ్నింటి అబండి అసరాలేక కదిలిందా..

జీవన్నరేకుల పూలో పూలు జీవన్న రేకుల పూలో పూర్తి ఏడుగురు అన్నలు కళ్ళ ఎర్రజేసిరి జీవన్నరేకుల పూలో పూలు బండి అయితే కదిలింది పర్తాం మొకాన జీవన్న రేకుల పూలో పూలు జీవన్నరేకుల పూలో పూలు తమ్ముడా చిన్నోడా పట్టవయ్య పెద్దక త్తి జీవన్న రేకుల పూలో పూలు జీవన్నరకుల పూలో పూలు మా ఇంటి మైసమ్మ కళ్లైతే పోయినాయి జీవన్నరకుల పూలో పూలు జీవన్నరేకుల పూలో పూలూ మున్నింటే అంగమయ్య కళ్ళు తెరిచి చూశాడు జీవన్న రేకు పూలో జీవన్న రేకుల పూలో పూలు–అడనుంచి అంగమయ్య రెండు కళ్ళు కర్ర చేశాడు .. జీవన్నరకు పూలో పూలు జీవన్నరకుల పూలో పూలు పూలైతే కావయ్య కాపయ్య ఈ దేవిని బండించుదాం. జీవన్నరకుల పూలోపూలు జీవన్నరేకుల పూలోపూలు, ఏడుగురు అన్నలు కళ్ళు తెరిచి చూశారా.

జీవన్నరేకుల పూలో పూలు జీవన్న శకుల పూలో పూలు ఏడుగురు అన్నలు కోపగిస్తున్నారు. జీవన్నరేకుల పూలో పూలు గోవన్నరేకుల పూటో పూలు ఎంతెంత మారకు ఇచ్చి దూలాలే మేపించి జీవన్నరేకుల పూలో పూలు జీవన్నరేకుల పూలోపూలు కడపరాతి లింగమయ్య ఏ ప్రాణం తీసేవూ రా జీవన్నరేకుల పూలో పూలు జీవన్నరేకుల పూలో పూలు అడనుండి ఆ బండి మన్ననూరు కదిలింద జీవన్న రేకుల పూలో పూలు జీవన్నరేకుల పూలో పూలు మా ఇంటి వాదినమ్మ చాలా పాపాత్ముారాలే జీవన్నరేకుల పూలో పూలు జీవన్నదేకుల పూలో పూలు ఎద్దుల బండి కదిలింది ఎకళ్ళు ఎర్ర చేశావా జీవన్నరేకుల పూలో పూలు జీవన్న రేకుల పూలో పూలు చిమ్మ చికట్లో దొరగల్ని ఎవరు వస్తరే జీవన్నరేకుల పూలో పూలు జీవన్నరేకుల పూలో పూలు మాటలే తెలుస్తది మనసు గొల్లానైదైతే జీవన్న రేకుల పూలో పూలు జీవన్నరకుల పూలో పూలు అడనుండి లా బండి బండైత్ కదిలిందా జీవన్నరేకుల పూలో పూలు జీవన్న రకుల పూలో పూలు కన్ను ఆర్పి గొల్లోలో నీళ్ళు అయితే కావమ్మా జీవన్నరేకుల పూలో పూలు జీవను రేకుల పూలో పూలు"

పాట యొక్క భావం :-

దంసాన్ని పోలమ్మ, 45సం

పూర్వ కాలంలో రావగాడు కొన్ని చెట్ల వనమూలికలను కలిపి చెట్ల చెక్కలను కలిపి |నూరి కొన్ని పువ్వులను తయారు చేస్తాడు. ఆ రావగానికి ఏడుగురు కొడుకులు, ఒక కూతురు |వీళ్యకి కళ్ళు లేని తల్లి ఉంటాది. ఈ గావగాడు ఈ పూలను ధనవంతులైన దేవతలకు ఇచ్చి కొంత సాంఘిక మరియు గిరిజన సంక్షేమ శాఖల వారి ఉచిత సరఫరాఆహారం తీసుకొని రమ్మని తన పిల్లలకు బాధ్యత అప్ప–చెబుతాడు. వాళ్ళు ల పూలను తీసుకొని ఎద్దులబండిలో వేసుకొని దేవతలకు ఇవ్వడానికి బయలుదేరుతారు. కడపరాలు అంగమయ్య అనే దేవత దగ్గరకు వెళ్ళి పూలు తీసుకోమని చెబుతారు.

**ఉపయుక్త గ్రంథ సూచి:**


1. సూర్య నారాయదు, ఎం, భారతదేశం గిరిజన సముదాయాలు, తెలుగు అకారణమి, హెదరాబాదు (1993)
2. నదీమ్ హస్ నైన్, భారతీయ గిరిజనులు
3. మురళీ కృష్ణ, తూర్పు గోదావరి జిల్లా గరిజన విజ్ఞానం. ఒక పరిశీలన,
4. డా జాద అప్పారావు, విశాఖపట్నం జిల్లా గిరిజన విజ్ఞానం ఒక పరిశీలన.
5. వెంకటరావు, టి, సవరుల గిరిజన సరళా,
6. ఆచార్య గోనా నాయక్, ఎం, గిరిజన సాహిత్యం, నాలుగవ ప్రపంచ తెలుగు మహాసభల ప్రచురణ, (2012), తెయగు అకాడమీ ప్రచురణ,

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# గిరిజన సాహిత్యం, సంస్కృతి – సామాజిక పరివర్తనంలో ఆదివాసీల అస్తిత్వం– మానవ నాగరికతా మూలాలు

– డా. భీమమ్మ
తెలుగు సహాయాచార్యులు
ఇందిరా ప్రియదర్శిని ప్రభుత్వ మహిళా
డిగ్రీ కళాశాల, నాంపల్లి, హైదరాబాద్

**ఉపోద్ఘాతం:**

అనాది కాలం నుండి తమకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును, జీవన విధానాన్ని నిలబెట్టుకుంటూ వస్తున్న గిరిజన సమాజం, నేటి ఆధునిక కాలంలో అస్తిత్వ పోరాటాలు సామాజిక పరివర్తన దిశగా అడుగులు వేస్తున్నది. గిరిజనుల అస్తిత్వం అనేది స్వేచ్ఛకు, ప్రకృతితో పెనవేసుకున్న బంధానికి, వారి ప్రాచీన విశ్వాసాలకు నిరంతర భూమిక! భూమి, అడవి, నీరులతో కూడుకున్న జీవనశైలి వారి అస్తిత్వానికి ప్రాణం. అక్షర రూపం లేకపోయినా, గిరిజనుల సాహిత్యం తరతరాలుగా సమృద్ధిగా వర్ధిల్లుతున్నది. ఈ సాహిత్యంలో తమ తెగ నాయకుల వీరగాథలు, తండాల కథలు, జాతి సాహసుల గాథలు ఉంటాయి. ఇవి పాటలు రూపంలో ఒకరి నుండి మరొకరికి ప్రసారం పొందుతూ సజీవంగా నేటికిని కొనసాగుతున్నది.

ఈ మౌఖిక సంప్రదాయంలో ప్రకృతి పట్ల ప్రేమ, మూలికా వైద్యవిజ్ఞానం, జీవిత సత్యాలు నిక్షిప్తమై ఉంటాయి. గిరిజనుల సంస్కృతి అత్యంత స్వచ్ఛమైనది, ఆడంబర రహితమైనది. ఉమ్మడి జీవనం, పరస్పర సహకారం వారి సంస్కృతికి మూలస్తంభాలు. వారు ప్రకృతిని దైవంగా గ్రామ దేవతలుగా పూజిస్తారు. చెట్లు, గుట్టలు, ప్రవాహాలు వీరి ఆరాధనలో ఉంటాయి. కులదైవాల జాతరలు సాంప్రదాయ నృత్యాలు, సంగీత వాయిద్యాలు వారి సమూహ ఐక్యతను, ఉత్సాహాన్ని ప్రకటిస్తాయి. పుట్టుక నుండి చావు వరకు విభిన్న జీవనశైలిని కలిగి నిరాడంబరమైన జీవనాన్ని సాగిస్తారు.

**కీలకపదాలు:** గిరిజన అస్తిత్వం, గిరిజన మౌఖిక సాహిత్యం, గిరిజన సంస్కృతి – సాంస్కృతిక జీవనం, సామాజిక పరివర్తనంలో గిరిజనులు.

**పరిచయం:**

భారతదేశం మొత్తం మీద 750కి పైగా గిరిజన తెగలు నివసిస్తున్నాయి. రెండు తెలుగు ప్రాంతాలలో సుమారు 66 వరకు గిరిజన తెగలు మనుగడ సాగిస్తున్నాయి. ఒకప్పుడు అన్ని గిరిజన తెగలు సంచారజీవనం గడిపినప్పటికీ, ప్రస్తుతం చాలా గిరిజన తెగలు స్థిరనివాసాలు ఏర్పరచుకొని జీవిస్తున్నాయి. అంద్, భగత్, చెంచు, తోటి, కొలాం, కొండరెడ్డి మొదలగు గిరిజన తెగలు ఇంకా సంచార జీవనంలోనే ఉన్నాయి. వేల సంవత్సరాలుగా ఈ భూమి మీద తమ ఉనికిని చాటుతున్న గిరిజనులని చారిత్రకంగా "ఆదివాసీలు"గా గుర్తించారు. కొండలు, అడవుల్లో నివసిస్తూ వచ్చారు కాబట్టి గిరిజనులుగా, వనవాసులుగా, ఆటవికులుగా పేర్కొంటారు. గిరిజన సమాజం ఒక విశిష్ట సంస్కృతీ సంప్రదాయాన్ని కలిగివున్నాయి. వివిధ గిరిజన తెగలు, విభిన్న ఆచారవ్యవహారాలు పాటిస్తారు. వీరి సాహిత్యం, సంస్కృతి, విశ్వాసాలు, పోరాటాలు, కాలక్రమంలో సామాజిక, రాజకీయ, విప్లవాత్మక మార్పులకు నాందిగా కూడా నిలిచాయి.

**ముఖ్యాంశాలు:**

గిరిజన జీవితం నిత్య పరిశోధన, నిత్య అధ్యయనం, వీరి జీవనాన్ని, సాహిత్యాన్ని శోధించే కొద్దీ మానవ నాగరికతా మూలాలకు సంబంధించిన అనేక వినూత్న అంశాలు వెలికి వస్తూనే ఉంటాయి.

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


**1. మౌఖిక సాహిత్యం:**

గిరిజన తెగల మౌఖిక సాహిత్యంలో ఊ కొట్టే కథలు, పొడుపు కథలు, సామెతలు, వీరుల త్యాగాల కథలు, పౌరాణిక గాథలు, ఆటపాటలకు సంబంధించిన గేయాలు ప్రధానంగా ఉంటాయి. వివిధ గిరిజన తెగలు తమ భాషలోనే ఈ మౌఖిక సాహిత్యాన్ని కొనసాగిస్తాయి.

భాషా సంప్రదాయాలను కలిగి ఉన్నాయి. ఎరుకలవారు కుర్రు భాషను, బంజారాలు గోర్ బోలి భాషను, గోండులు గోండి భాషను, కోయలు కోయి భాషను, కొలాములు కొలామీ భాషను, చెంచులు చెంచు భాషను తమ సంప్రదాయ భాషలుగా ఉపయోగిస్తున్నారు. తోటి పర్ధాను వారు గోండి భాషా సంప్రదాయంతో అనుబంధం కలిగి ఉన్నారు. నాయకపోడు, కోండరెడ్డి, యానాది వంటి కొన్ని గిరిజన సమూహాల్లో తెలుగు భాష ప్రధానంగా వాడుకలో ఉన్నప్పటికీ, వారు మాట్లాడే భాషలో ప్రత్యేకమైన గిరిజన పదజాలం, మాండలిక లక్షణాలు కనిపిస్తాయి. ఈ భాషలు, మాండలికాలు ఆయా గిరిజన సమాజాల చరిత్ర, సంస్కృతి, జీవన విధానం, ఆచార వ్యవహారాలను తరతరాలకు అందించే ముఖ్యమైన సాధనాలుగా నిలుస్తున్నాయి.

కఠినమైన శారీరక శ్రమను, అలసటను జయించడానికి గిరిజనులు పనిపాటల్లో శ్రామిక గేయాలను ఆలపిస్తారు. మానవ జీవితంలో భాగమైన జననం నుండి వివాహం వరకు ప్రతి సందర్భానికి అనుగుణంగా పురుడు పాటలు, తొట్లే పాటలు, పెండ్లి పాటలు వీరి మౌఖికసాహిత్యంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి.మనోరంజనంలో భాగంగా శృంగార గేయాలు, పండుగలు, ఉత్సవాలలో భక్తి, పౌరాణిక గేయాలు, పిల్లల ఆటపాటల్లో బాలగేయాలు పాడుకుంటూ తమ సాహిత్యాన్ని సజీవంగా నిలుపుకుంటారు.

ఉదాహరణకు గిరిజన తెగలో ఒకరైన ఎరుకల మౌఖిక సాహిత్యాన్ని గమనిస్తే ఏకలవ్య వీరగాథ ఆర్ద్రంగా రౌద్రంగా హృద్యంగా కనిపిస్తుంది. ఆవా ఏకలవ్యా అడ్డి నీకె గుర్తు నీచూడవని నీను నిన్నంచె ఇంగిసే కొట్లాదునా రాజ గురువులునొ బెరు మనసోటి పాతాయె... అంటూ ఈ పాటను కుర్రు భాషలో ఉయ్యాల వంత పాటతో కొనసాగుతుంది.

ఎరుకలవారి పొడుపు కథల్ని కూడా గమనిస్తే.....

"కొట్టంకోరు మోతునిగే, గోడమోనుండు అడుపుకోరు బుచ్చు.." అనే పొడుపు కథ కొట్టంలో కొడితే, గోడమీద నుంచి పొయ్యిలో పడేది ఏమిటి? అని ప్రశ్నిస్తూ వేయబడుతుంది. విడుపులో పిడక / నుగ్గు అర్థం ఉన్నది. ఈ పొడుపు ఎరుకలవారి వ్యవసాయ, గ్రామీణ జీవనవిధానాన్ని ప్రతిబింబిస్తుంది.

బంజారా భాషలో సామెతల్ని గమనిస్తే.. "ఒంటి రాత్మే దో దో బాత్..." అనే సామెత ఒకే రాత్రిలో రెండు మాటలు మార్చడం. మాట మీద నిలకడ లేకపోవడం. అర్థంలో ప్రయోగించబడుతుంది.

**2. జాతరలు:**

గిరిజనులు జరుపుకునే సాంప్రదాయక జాతరల్లో గోండు తెగ వారు నాగోబా జాతర, జంగుబాయి జాతరను ఘనంగా నిర్వహిస్తారు. కోయ తెగలు ప్రధాన పాత్ర వహించే సమ్మక్క సారక్క జాతర, నాగులమ్మ జాతర, చెంచు తెగలు పూజారులుగా సలేశ్వరం జాతర, బంజారా సమాజం కొనసాగించే సేవాలాల్ జాతర, ఎరుకల తెగలు జరుపుకునే ఏకలవ్యుడి జాతర, నాయకపోడు తెగల సోమలదేవమ్మ జాతర, అర్జున లొద్ది జాతర, గొంతెమ్మ కొల్లు జాతర మొదలగు జాతరలు గిరిజనుల సాంస్కృతిక జీవనంలో కనిపిస్తాయి. ప్రతి జాతర వెనక ఒక కథ, ఒక గాథ, ఒక పరమార్థం ఒక ప్రయోజనం ఉ ంటుంది.

**3. నృత్యాలు:**

గిరిజనుల్లో విభిన్న తెగలు విభిన్న నృత్యాలను విభిన్న సమయాల్లో ఆచరిస్తుంటారు. ప్రతి నృత్యం ఒకవైవిధ్యమే! ప్రతి నృత్యం వెనక ఒక కారణం కూడా ఉంటుంది. గోండుల గుసాడి నృత్యం, దండారీల కోలాటం నృత్యం, కొండరెడ్ల మామిడి కోత నృత్యం, కొండదొరల దింసా నృత్యం, సామంతుల మయూర నృత్యం, సవరల పూలుపండ్ల నృత్యం, బంజారాల అడుగు నృత్యం, చెంచుల పులి మేక ఆట నృత్యం, కొరవల కొరవ నృత్యం, జోడియా కొండ మట్టియాల జోడియా నృత్యం, గిరిజనుల సంస్కృతిలో కనిపిస్తాయి. పండుగలు, పంటకోత, వివిధ వేడుకల సమయాల్లో గిరిజనులు ఈ నృత్యాలని ఆచరిస్తుంటారు. ప్రతి నృత్యం కథాత్మకమైనది.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

**4. గిరిజనుల సంగీత పరికరాలు:**

గిరిజనుల సాంస్కృతిక జీవనంలో సంగీతానికి ప్రత్యేకమైన స్థానం ఉంది. వారి పండుగలు, జాతరలు, వివాహాలు, పూజలు, సామూహిక నృత్యాల వంటి సందర్భాల్లో వివిధ రకాల సంగీత పరికరాలను ఉ పయోగిస్తారు. గోండులు, కోయలు వంటి తెగల్లో తుడుం, డోలు, కొమ్ముబాకలు, తప్పెట వాయిద్యాలు, వేణువు ముఖ్యమైనవి. బంజారాల సంప్రదాయ నృత్యాల్లో డోల్, డోలక్, తాళాలు, గజ్జెలు, ఖంజరి వంటి పరికరాలను వినియోగిస్తారు. చెంచులు, కొలాములు కూడా తమ పండుగల సమయంలో ఆచారాలలో భాగంగా డోలు, వేణువు, తాళ వాయిద్యాలను ఉపయోగిస్తారు. కొండరెడ్లు చేతి గజ్జెలు, తప్పెటలు, పిల్లనగ్రోవి జమిడిక, జేగంట వినియోగిస్తారు. ఈ సంగీత పరికరాలు కేవలం వినోద సాధనాలు మాత్రమే కాకుండా, గిరిజనుల సామూహిక ఐక్యతను, ఆచార విశ్వాసాలను, ప్రకృతితో వారి అనుబంధాన్ని వ్యక్తపరిచే సాంస్కృతిక సాధనాలుగా కూడా నిలుస్తున్నాయి.

**5. సోదెమ్మ:**

గిరిజన సంప్రదాయంలో సోదె చెప్పే మహిళను సోదెమ్మ అంటారు. సోదెమ్మ ప్రస్తావన పౌరాణిక గాథలలో చారిత్రకాంశాలలో ప్రత్యేకంగా కనిపిస్తుంది. శ్రీవెంకటేశ్వర స్వామి మహాత్మ్యంలో పద్మావతి కళ్యాణం సందర్భంలో, లక్ష్మీనరసింహస్వామి చరిత్రలో నరసింహస్వామి కళ్యాణ సందర్భంలో, సోదెమ్మ ప్రవేశం ఉంటుంది. పూర్వం రాజులు, రాణులు, రాజమాతలు, తమ భవిష్యవాణి కోసం సోదెమ్మ ఉ పయోగించుకున్న సందర్భాలు చారిత్రక గాథల్లో కనిపిస్తుంటాయి.

ఎరుకల తెగల్లో సోదెమ్మకు ప్రత్యేకమైన సాంస్కృతిక స్థానం ఉంది. ఆమె కేవలం భవిష్యత్తును చెప్పే వ్యక్తిగానే కాకుండా, జాతి ప్రజలకు సలహాదారునిగా, సంప్రదాయ వైద్య పరిజ్ఞానం కలిగిన మహిళగా కూడా భావించబడుతుంది. సగటు సాధారణ సమాజం కూడా సోదెమ్మను నమ్మకంగా ఆశ్రయిస్తుంది.ఎవరికైనా అనారోగ్యం కలిగినా, పశువులకు రోగాలు వచ్చినా, పంటలు సరిగా పండకపోయినా లేదా ఏదైనా దుష్టశక్తి ప్రభావం ఉందని నమ్మినా సోదెమ్మ వద్దకు వెళ్ళి సోదె పలికిస్తుంటారు. సోదె చెప్పే సంప్రదాయం మౌఖిక సాంస్కృతిక వారసత్వంలో ఒక భాగంగా కనిపిస్తుంది. సోదె చెప్పే సమయంలో సితార అని పిలవబడే సొరకాయ బూర, చాట, నవధాన్యాలు, మంత్రదండం, కొల్హాపురి (బండారు) వంటి ప్రతీకాత్మక వస్తువులను ఉపయోగిస్తుంటారు. సోదె ప్రారంభానికి ముందు కులదైవాలు, గ్రామదేవతలు, పురాణ దేవతలను స్మరిస్తూ ఆవాహన చేయడం, పాటలు పాడడం జరుగుతుంది. సోదమ్మ చెప్పే మాటలు సాధారణ సంభాషణలా కాకుండా లయబద్ధమైన వచనగాన రూపంలో సాగుతాయి.

ఈ విధంగా సోదెమ్మ సంప్రదాయం భవిష్యవాణికి మాత్రమే పరిమితం కాకుండా గిరిజనుల విశ్వాసాలు, మౌఖిక సాహిత్యం, ఆచారాలు, ప్రకృతితో వారి అనుబంధం, సామాజిక జీవన విధానం వంటి అనేక అంశాలను ప్రతిబింబించే ఒక ముఖ్యమైన సాంస్కృతిక సంప్రదాయంగా నిలుస్తోంది. గిరిజనుల్లో అంధనమ్మకాలను పక్కన పెడితే, గిరిజన స్త్రీల స్వయంప్రతిపత్తికి, మౌఖిక సాహిత్య రక్షణకు, ప్రకృతి–మానవ సంబంధాలకు సోదెమ్మ వ్యవస్థ ఒక సజీవ సాక్ష్యం.

**6. కుల పంచాయితిలు:**

గిరిజన సమాజాల్లో సంప్రదాయ కుల పంచాయతీలకు చారిత్రకంగా ఎంతో ప్రాధాన్యం ఉంది. తమ వ్యక్తిగత సామాజిక కుటుంబ వివాదాలు సమస్యల పరిష్కారం కోసం గిరిజనులు ప్రభుత్వ న్యాయస్థానాలను కాకుండా కుల పెద్దలను ఆశ్రయిస్తారు. అందువల్ల గిరిజన సమాజాల్లోని సంప్రదాయ పంచాయతీలను వారి స్వపరిపాలన, సామాజిక నియంత్రణ, ఆచార, సంప్రదాయ పరిరక్షణకు సంబంధించిన స్థానిక సంస్థలుగా అర్థం చేసుకోవాలి. ఎరుకల తెగలలోని కుల పెద్దని బెరుముంచో అంటారు.

**7. అంధ విశ్వాసాలు–దురాచారాలు:**

ప్రపంచవ్యాప్తంగా గిరిజన సమాజాల్లో కొన్ని అతీంద్రియ శక్తులకు సంబంధిచి నేటికిని అంధ విశ్వాసాలు కొనసాగుతున్నాయి. వీటిలో తాయెత్తులు, చేతబడులు, అంజనం, దెయ్యాలు, భూతాలు, మంత్ర తంత్రాలు, దృష్టిదోషం, పచ్చబొట్లు, గ్రామదేవత ఆగ్రహం, శకునాల విశ్వాసం మొదలగునవి కొనసాగుతున్నాయి. ఇవి కేవలం అంధ విశ్వాసాలు మాత్రమే. కాగా కొన్ని జాతుల్లో సామాజిక దురాచారాలు కూడా నేటికిని కొనసాగుతున్నాయి.

**8. గిరిజన వైద్యం:**

ఆదివాసీ సాంప్రదాయ మూలికా వైద్యంలో అడవులలో లభించే వృక్షాలు, మూలికలు, వేళ్ళు, బెరడులు, జిగుర్లు, ఆకులు, పసర్లు, పొదులు ఉపయోగించబడతాయి. తరం నుండి తరానికి నోటి మాటగా ఈ ప్రాచీన వైద్య విధానం నేర్పించబడుతున్నది. చిన్నచిన్న రోగాలకు మాత్రమే కాకుండా పాముకాటు, తేలుకాటు, కుక్క కాటు, జెర్రీ కాట్లకు కూడా గిరిజనులు చికిత్స అందిస్తారు. రేచీకటి, మూర్ఛ రోగం, కణితి గడ్డలు వంటి సమస్యలకు కూడా వీరి దగ్గర చికిత్స అందుబాటులో ఉంటుంది.

**గిరిజన సమాజం–సామాజిక పరివర్తన:**

ఆధునిక విద్య, సాంకేతికత, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రభావంతో గిరిజన సమాజంలో వేగవంతమైన సామాజిక పరివర్తన కనిపిస్తోంది. తమ సాంప్రదాయ హక్కులను కాపాడుకుంటూనే, రాజ్యాంగం కల్పించిన ఫలాలను పొందేందుకు స్వయంగా ఉద్యమిస్తున్నారు. ఈ క్రమంలో సమాజంలో వివిధ ఉన్నత స్థాయిల్లో స్థిరపడుతూనే తమ మూలాలను పరిరక్షించుకునే దిశగా సాంస్కృతిక ఉద్యమాలు కూడా చేస్తున్నారు. ఉదాహరణకు కనుమరుగవుతున్న తమ భాషను అధికారిక భాషలో లిఖించి ఇంటర్నెట్లో భద్రపరుస్తున్నారు. సమ్మక్క, సారలమ్మ, కొమరం భీమ్, రాంజీ గోండ్, బిర్సా ముండా, వారసత్వంగా తమ హక్కుల్ని ప్రశ్నించే ధైర్యాన్ని కూడగట్టుకుంటున్నారు.

మారిన సామాజిక సాంకేతిక రాజకీయ ఆర్థిక పరిస్థితుల్లో గిరిజన తెగలు తమ సాంప్రదాయక వస్త్రాధారణకు దూరమై ఆధునిక సమాజం పోకడల వైపు పయనించి వచ్చారు. అయినప్పటికీ తమ పండుగల సమయాల్లో తమ సంప్రదాయ వస్త్రధారణ చేస్తూ తమ సంస్కృతిని పరిరక్షిస్తున్నారు. ఉ దాహరణకి తీజ్ పండుగ సందర్భంగా లంబాడీల సంప్రదాయ ఘాఘ్రా– కాంచలి–ఓఢ్నీ వస్త్రధారణతో కనిపిస్తారు. గిరిజన ఆహారపు అలవాట్లలో, ఆలోచన విధానాల్లో, యాస భాషల్లో కూడా మార్పు వచ్చింది. సామాజిక హోదాలో మాత్రమే కాకుండా రాజకీయ హోదాల కోసం కూడా వీళ్ళల్లో పోరాటం ప్రారంభమైంది. అయితే ఈ అభివృద్ధి సంపూర్ణం కాదు అనేది వాస్తవం. నేటికిని అక్షర జ్ఞానం లేని గిరిజన తెగలు ఎన్నో ఉన్నాయి. సామాజిక పరిణామ క్రమంలో గిరిజన తెగల్లో నేటి అభివృద్ధి ఒక ప్రాథమిక అంచనా ప్రకారం 40 శాతం మాత్రమే ఉందనే వాస్తవం సర్వేల ద్వారా తెలిసింది.

**ముగింపు:**

సమగ్రంగా పరిశీలిస్తే, గిరిజన సమాజం అనేది కేవలం ఒక జనాభా సమూహం మాత్రమే కాదు. అది మానవ నాగరికతా మూలాలకు, ప్రకృతితో మమేకమైన జీవన విధానానికి సజీవ రూపం. వారి మౌఖికసాహిత్యం, విభిన్న భాషలు, విశిష్టమైన ఆచారవ్యవహారాలు, జాతరలు, సాంప్రదాయ నృత్యాలు, మూలికా వైద్యం మానవాళి పొందిన గొప్ప సాంస్కృతిక నిధులు. మారుతున్న ఆధునిక కాలంలో గిరిజనులు సాంకేతికతను, విద్యను పుణికిపుచ్చుకుంటూ సామాజిక పరివర్తన దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ, వారి సాంస్కృతిక అస్తిత్వాన్ని కాపాడుకోవడం అత్యంత ఆవశ్యకం. అజ్ఞానం. అంధవిశ్వాసాలు వంటి అవరోధాలను అధిగమిస్తూ, తమ హక్కుల కోసం స్వీయ చైతన్యంతో పోరాడుతున్న గిరిజన సమాజానికి ఆధునిక సమాజం, ప్రభుత్వాలు తోడ్పాటు నందించాల్సిన బాధ్యత ఉంది. గిరిజన వీరుల స్ఫూర్తిగా తమ మూలాలను, భాషను, సంస్కృతిని కాపాడుకుంటూనే ఆధునిక పురోగతి వైపు పయనించడమే గిరిజన సమాజం సాధించిన సాధించాల్సిన నిజమైన సామాజిక పరివర్తన.

**ఆధార గ్రంథాలు:**


1. ఆదివాసుల వైద్యం, సంస్కృతి, అణిచివేత కె. బాలగోపాల్
2. కొండకోనల్లో తెలుగు గిరిజనులు–డా. శివరామకృష్ణ
3. గిరిజన సంస్కృతి, భాషా సాహిత్యాల అధ్యయనం గోనా నాయక్
4. బంజారా సాహిత్యం – జీవన చిత్రణ – ఆచార్య సూర్య ధనుంజయ్
5. రాష్ట్రంలో గిరిజనుల సమస్యలు – వివిఎస్వికె శాస్త్రి

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


# నవల – సామాజిక జీవిత చిత్రణ చెరువుగండి నవల ఇతివృత్తం పరిశీలన


**– మాచర్ల శ్రీనివాసరావు,**

పరిశోధక విద్యార్థి,

తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం,

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం

గుంటూరు, – 9618204470.



**పత్ర సారాంశం / ఉపోద్ఘాతం:**

తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలు కలవు. వాటిలో పాఠకుల హృదయాలను ఒక్కోకాలంలో ఒక్కో ప్రక్రియ ఆకట్టుకుంటే నాటినుండి నేటికి ప్రజల హృదయాలను స్పందింపజేస్తూ సమాజాన్ని చైతన్య పరుస్తున్నవి నవలలు. అందరికీ అర్థమయ్యే రీతిలో సులభశైలిలో సమాజంలోని వ్యక్తుల జీవితాలను ప్రతిబింబిస్తూ అనేకమంది రచయితలు వారి వృత్తి ఏదైనప్పటికీ సాహితీ సృజనే తమ ప్రవృత్తిగా ఎంచుకొని నవలలు రాస్తున్నారు. అటువంటివారిలో వంకిరెడ్డి రెడ్డప్పరెడ్డి ఒకరు.



**కీలక పదాలు:** ముత్యాలమ్మచెరువు, పెనుకొండ, దుర్గం, ముత్యాలప్పశెట్టి, మాదిగపల్లె, మాలపల్లె, కొలకట్టి సామి, నల్లకోమటిదెబ్బ, రాగిమడిలోన, ఎర్రమ్మ, ఇరగన్న శామ్యూల్, లేపారం, మరవలి, మడినాటకం గుంజరు గోతులు, దాశయ్య, దుడ్లు, కొండసాదులు, చానసేపాయర, మొగలిపువ్వు, అగ్నిస్రష్ట, కరణం, మాలముండా చాల్లేయ్, దిగుడుబావి, చుక్కమ్మ, జెప్పినాడో, భార్గవ్, జ్ఞానసభరద్య, కాయకష్టం, వనజాక్షి, చుక్కమ్మ, ఎర్రజాజి, చెంగల్రాయుడు, పూవన్నం, రేణికాయల వంశం, మంగమ్మ, నీమైలా చేతిశక్తి దౌర్జన్య వీరత్వం దయాగుణం, సహనం, ఓర్పు, వీరవనిత, మనోధైర్యం.


**రచయిత పరిచయం:**

ఈ చారిత్రాత్మక శిఖరారోహణ దశలో రాయలసీమ అనంతపురం జిల్లానుండి ఆచార్య వెంకిరెడ్డి రెడ్డప్పరెడ్డిగారు ఈ చెరువుగండి నవలను రచించారు. రెడ్డప్పగారు ఆర్థికశాస్త్ర అధ్యయనం చేసి శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో గ్రామీణాభివృద్ధి శాఖలో ఆచార్యునిగా పదవీ విరమణ చేశారు. గ్రామీణాభివృద్ధిశాఖలో అనేక ప్రాజెక్టులలో పనిచేశారు. వ్యవసాయ కుటుంబం నుంచి రెడ్డిగారు గ్రామీణ భారతదేశపు ఆర్థిక రాజకీయ సాంఘిక పార్శ్వాలు ఎలా మానవ సంబంధాలను నిర్ణయిస్తున్నాయో గ్రహించి గతి తార్కిక సూత్రాల ఆధారంగా అవగాహన చేసుకొని ఈ నవల రాశారు.

మన సమాజంలో పైపైన ఎన్నో మార్పులు వస్తున్నప్పటికీ పునాది కట్టు కదలకుండా ఉన్నదన్నమాట వాస్తవం. ఈ విషయం బాగా తెలిసినవారు మన రచయిత.ప్రముఖ కవి శ్రీ ఆరుద్రగారు 1948 ఆగష్టు 15 ఆకాశవాణి నుండి ఒక కవిత చదువుతూ...

మన స్వాతంత్ర్యం ఒక మేడిపండు మన దారిద్ర్యం ఒక రాచపుండు... అన్నారు.

నాటినుండి నేటివరకు భారతదేశాన్ని వదిలిపెట్టని ఆధిపత్య దౌర్జన్యకర వ్యవస్థల పై వంకిరెడ్డి రెడ్డప్పరెడ్డిగారికి అవగాహన ఉంది.

**ముఖ్యాంశాలు (ఉపశీర్షిక) చెరువుగండి నవల ఇతివృత్తం:**

ఈ నవలలో ఎర్రమ్మ ప్రధాన పాత్ర. ఆమె దళిత మహిళ. ఆమె ఉరగుడ్లోల్లపల్లి ఇరగన్న కూతురు. శామ్యూల్ అనే ఆయన ద్వారా ఎర్రమ్మ కొంతవరకు చదువుకోగలిగింది. ఆ చదువు వృధా కాలేదు.

ఆ చదువు ప్రశ్నించే శక్తిని ఇచ్చింది. ఆమె చెరువుగండి మాలపల్లెకు నాగయ కోడలుగా దశయ్య చర్యగా వచ్చింది. ఎర్రమ్మ 1940లో జన్మించింది. 2020దాకా 80 ఏళ్ళ బ్రతికింది. ఇద్దరు కొడుకులను కన్నది. ఇద్దర్ని చదివించింది. చెరువుపల్లెగా మొదలై ఎన్నో

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

కులాలవారు స్థిరపడ్డారు. జీవనదం వ్యవసాయం. ఎర్రను దసయ్యం దాంపత్య జీవితం ఎంతో అన్యోన్యంగా ఉంది. మాలపల్లిలో నాగయ్య పూర్వంనుండి దేవస్రష్ట అనే భూస్వామి దగ్గర అప్పు తీసుకున్నాడు. దాని వడ్డీకివడ్డీ పెరిగిపోయింది. ఎర్రమ్మ భర్త దాసయ్య, మామ నాగయ్య ఇద్దరూ దేవస్రష్ట దగ్గర పనిచేయటానికి వెళ్లేవారు. ఇద్దరూ రోజూ పని చేసేవారు. అప్పు త్వరగా తీర్చవచ్చని ఎర్రమ్మ ఈ ఉపాయం చెప్పింది. ఆ విధంగా ఇద్దరూ రోజూ దేవస్రష్ట భూస్వామి దగ్గర జీతం చేస్తున్నారు.

ఒకరోజు నాగయ్య ఎద్దులకు గడ్డి వేస్తూ వంగి ఉండగా, ఎద్దు వచ్చి డొక్కలో (కడుపులో) పొడిచింది. ఆసుపత్రికి తీసుకువెళ్లారు కొడుకు కోడలు. డబ్బులు ఖర్చు చేసి ఆపరేషన్ చేయించినా ఫలితం లేక పోయింది. వారం తిరగకుండానే నాగయ్య మరణించాడు.

భూస్వామి దగ్గర అప్పు తీర్చడానికి దాసయ్యతో పాటు ఎర్రమ్మకూడా జీతం చేయటానికి దేవస్రష్ట ఇంటికి వెళ్ళింది. ఆ విధంగా రోజులు గడుస్తున్నాయి. హాస్టల్లో ఉండి చదువుతున్న దేవస్రష్ట కొడుకు అగ్నిస్రష్ట ఇంటికి వచ్చాడు. తండ్రి కంటే పరమమూర్ఖుడు, దుష్టుడు. అందగత్తె అయిన ఎర్రమ్మ మీద మనసు పడి ఎన్నో విధాలుగా లొంగతీసుకోవడానికి ప్రయత్నించి విఫలమయ్యాడు. చివరకు లొంగక తప్పలేదు. దేవస్రష్ట బలవంతంతో అత్తకు కూడా ఏమి చెప్పలేక పరిస్థితులకు తలొగ్గాల్సి వచ్చింది. ఆవిధంగా శారీరకంగా ఎంతగానో అనుభవించాడు. ఎర్రమ్మ ఎంతో సహించింది. కొన్ని సంవత్సరాలకు అత్తకు జరుగుతున్న అన్యాయం తెలిసింది. ఆ బాధనే తలచుకుని మంచం పట్టి మరణించింది. ఎంతో ధైర్యం చెప్పే అత్తగారు మరణించటంతో ఎర్రమ్మకు కుడిభుజం కూలినట్లయింది. ఎర్రమ్మ, దాసయ్య రోజూ జీతం చేస్తూ అప్పు తీర్చుకుంటూ ఉన్నారు. అగ్ని స్రష్టకు వివాహం జరిగింది. భార్యకు నలుగురు అన్నదమ్ములు ఉన్నారు. వారికి చెల్లెలంటే తగని ప్రేమ. అగ్నిస్రష్ట భార్య అన్నలకు భయపడేవాడు.

కొన్ని రోజులకు దేవస్రష్ట గుండెపోటుతో మరణించాడు. తండ్రి మరణంతో ఆస్తి అంతా తన పేరు మీదకు మార్చుకున్నాడు. ఎర్రమ్మకు కొంత ధైర్యం వచ్చింది. అగ్ని స్రష్ట భార్య మొదట ఎర్రమ్మ మీద అనుమాన పడింది. కాని చివరకు వాస్తవం తెలుసుకొని ఎర్రమ్మను ఆదరించింది. అండగా నిలచింది.

అగ్ని స్రష్ట భార్యను కొట్టి నెట్టగా అక్కడే ఉన్న బావిలోపడి చనిపోయింది. ఆ విషయం బయటకు రాకుండా దాచిపెట్టాడు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగిన అగ్ని స్రష్ట ఎవరికి భయపడలేదు. ఇప్పుడు ఉంపుడుగత్తె వేరే పట్టణంలో ఉంది. అగ్నిస్రష్ట నెల నెల వెళ్లి వచ్చేవాడు. కొన్ని సరుకులు వస్తువులు ఇచ్చిరమ్మని దాసయ్యను పంపాడు అగ్ని స్రష్ట. ఆ ఉంపుడుగత్తె దాసయ్య శరీరపుష్టి, సౌందర్యాన్ని చూసి అతనిని మోహించింది. కానీ దాసయ్య లొంగలేదు. ఈ విషయం అగ్నిస్రష్టకు తెలిసి దాసయ్య కాళ్లు విరగ కొట్టించి ప్రమాదంగా చిత్రించాడు. ఎర్రమ్మ అవిటి భర్తను ఇద్దరు పిల్లలను పెంచుకుంటూ జీవనం సాగిస్తుంది. దాసయ్య తన భార్యకు జరిగిన అన్యాయం, తన అవిటితనం తట్టుకోలేక తాగుడుకు బానిస అయినాడు. ఏదో ఒక పనిచేసి తాగేవాడు. కొన్ని రోజులకు ఆరోగ్యం క్షీణించి మరణించాడు.

ఎర్రమ్మ ఇద్దరు పిల్లలను చదివిస్తూ ఉంది. పెద్ద కొడుకుకు చదువుపట్ల అశ్రద్ధ అని తెలుసుకుని, తనకు ఎంత అన్యాయం జరిగిందో, తన భర్తకు కాళ్లు ఎలా పోయాయో, ఎన్ని విధాలుగా తమ కుటుంబం నష్టపోయిందో కొడుకుకు వివరించింది. పెద్దకొడుకు తమ కుటుంబానికి జరిగిన అన్యాయానికి ప్రతీకారంగా పగ తీర్చుకోవటానికి అన్నలలో చేరినాడు. మావోయిస్టు పార్టీ కార్యక్రమాలలో పాల్గొనేవాడు.

చిన్నవాడు తల్లి దగ్గరే ఉండి చదువుకుంటూ తల్లికి సాయపడే వాడు. అగ్నిస్రష్టను చంపడానికి ప్రయత్నించాడు ఎర్రమ్మ పెద్ద కొడుకు. కానీ విఫలం అయినాడు. నక్సలైట్లు తన భూములు అన్ని ఆక్రమించుకుంటారనే అనుమానంతో అగ్ని స్రష్ట కొన్ని భూములు ఇతరుల పేరు మీదకు మార్చాడు. మరికొన్ని అమ్మి అనంతపురంలో ప్లాట్లు, ఫంక్షన్ హాల్, సినిమా థియేటర్ కొన్నాడు. రాజకీయంగా ఎదిగిన అగ్నిస్రష్ట భూములు, ఆస్తులు లెక్క చూసుకోవటానికి ఒకరోజు ఒంటరిగా చెరువు గండికి వచ్చాడన్న విషయం తెలుసుకున్న ఎర్రమ్మ తనలాగా అన్యాయానికి బలైన మరికొందరు ఆడవారిని సమీకరించింది. అగ్ని స్రష్ట అన్యాయాలను అందరికీ గుర్తు చేసింది. ఇంటిలోకి చొరబడి అందరూ అగ్నిస్రష్టను కొట్టినారు. ఎర్రమ్మ బాకు తీసుకుని క్రింద మానం నుండి పొడిస్తే పేగులు బయటకి వచ్చి చిత్రహింస అనుభవించి మరణించాడు.

అగ్నిస్రష్ట చావు చాలా ఘనంగా చేసినారు. ఆ దినం ఒక పండగ లాగా అంగరంగ వైభవంగా చేసినారు. కొడుకు రత్నసభ రాధ్య రాజకీయంగా ఎంతో ఎదిగినాడు. రత్నసభరాధ్య ఎం.ఎల్.ఏ నుండి హెూమ్ మంత్రి అయినాడు. తన కుటుంబాన్ని నక్సలైట్లు నాశనం చేసినారు అని అనుకొని, తండ్రిని వాళ్లు చంపారు అని వాళ్ల మీద పగ తీర్చుకోవటం ప్రారంభించాడు.

ఎర్రమ్మ కొడుకు భార్గవ రత్నసభ రాధ్యను అన్నలతో కలసి బెదిరించి వదలి వేసినారు. అది మనసులో పెట్టుకొని ఎర్రమ్మ కొడుకును చంపించినాడు. ఎర్రమ్మ కొడుకు మరణంతో మరింతగా కృంగి పోయింది. అగ్ని స్రష్ట రెండో కొడుకు అమెరికాలో స్థిరపడి పోయినాడు. రత్నసభ రాధ్య చెరువుగండి ప్రజలను తన వైపు త్రిప్పుకొన్నాడు. మాలపల్లెల్లో చాలా మందిని గుప్పెట్లో పెట్టుకొని ఎర్రమ్మను మాలపల్లె నుంచి వెలి వేయించాడు. అయినా ధైర్యంగానే చెరువుగండి దగ్గర కొంత భూమిని కౌలుకు తీసుకుని సేద్యం చేస్తూ జీవిస్తుంది.

కొన్ని సంవత్సరాలకు రత్నసభ రాధ్య పదవి పోయింది. ఎన్నికలలో ఓడిపోయినాడు. అయినా ఆస్తి పదిరెట్లు సంపాదించాడు. రత్మసభ రాధ్యను ఒకనాడు నలుగురు మనుష్యులు మిలటరీ దుస్తులలో ఇంటి నుంచి తీసుకుని పోయి ప్రజాకోర్టు నిర్వహించారు. ప్రజల ముందు అతడు చేసిన అన్యాయాల నన్నింటినీ వివరించారు. ప్రజాకోర్టుకు హాజరు అయిన అందరూ అతనిని చంపమన్నారు.ఎర్రమ్మకు రత్నసభరాధ్యకు పోటీ నిర్వహించి ఎర్రమ్మను ఓడిస్తే వదలేస్తామన్నారు. ఎర్రమ్మ ముసలిది. సన్నగా ఉంది. తేలికగా ఓడించి చంపవచ్చు. అని పోటీకి ఒప్పుకున్నాడు. కానీ ఎర్రమ్మది గట్టి ప్రాణం. ఎర్రమ్మ కట్టెలాగా ఉంది. మొదట్లో రత్నసభ రాధ్య జుట్టు పట్టుకుని కొట్టినా చివరకు తన శక్తినంతా ఉపయోగించి ఎర్రమ్మ రత్నసభ రాధ్యను చావుదెబ్బ కొడుతుంది. నిస్సహాయ స్థితికి చేరుకున్న రత్నసభ రాధ్యను వదిలి వేస్తుంది. అందరూ చంపమని చెప్పినా, తను అలా చేస్తే వారికి మనకి వాళ్ళకు తేడా ఏమిటి అంటుంది. ఇక్కడ వేమన పద్యం గుర్తుకువస్తుంది.

"చంపదగన యట్టి శత్రువు చేత జిక్కెనేని కీడు సేయరాదు పొసగ మేలు చేసి పొమ్మనుటే చాలు విశ్వదాభిరామ వినురవేమ!"

ఎర్రమ్మ దయాగుణం, వీరత్వం, సహనం, ఓర్పు, గల వీరవనిత. రత్నసభరాధ్యకు ఎర్రమ్మ తనను చంపకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఎర్రమ్మ రత సభరాజ్యను అనేక ప్రశ్నలు వేసి చివరకు అతడిని ప్రాణాలతో వదిలి పెట్టమని మావోయిస్టు పార్టీ నాయకులను కోరింది. ఎర్రమ్మ నిర్ణయాన్ని గౌరవించారు.

దాంతో రత్నసభ రాధ్య పునరాలోచనలో పడ్డాడు. తన నీచజీవితం పట్ల అతనికి అసహ్యం కలిగింది. చివరకు ఎర్రమ్మ ఇంటికిపోయి ఆమె పాదాలపై పడ్డాడు. తనను కొడుకుగా స్వీకరించమన్నాడు. తన భార్యను వదలేసినాడు. తన ఆస్తి మొత్తం చెరువుగండికి, తన నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు పెట్టాడు. ఒక పేదింటి అమ్మాయిని పెళ్ళి చేసుకున్నాడు. ఎర్రమ్మ ఎంతో సంతోషించింది. చివరకు ఎర్రమ్మ ప్రశాంతంగా కన్నుమూసింది.

ఈ నవల రాజకీయ, ఆర్థిక దోపిడీలను అణచివేతలను చిత్రించింది. ఎర్రమ్మ వామపక్ష రాజకీయాల మీద తన అభిప్రాయాన్ని చెప్పింది. నక్సల్బరీ ఉద్యమాన్ని వ్యక్తిగత కక్షలను తీర్చుకోవటానికి ఉపయోగించుకోవటాన్ని వ్యతిరేకించింది. ప్రజాకంటకుడైన అగ్రిస్రష్టను అతనిచేత పీడింపబడిన మహిళలందర్నీ సమీకరించి చంపింది.

రత్నసభరాధ్య దగ్గరకు వచ్చేసరికి ఆమె వ్యక్తి ప్రవర్తనను నమ్మింది. మనిషిని చంపడం కాదు, దుర్మార్గుడు మంచివాడిగా మారడానికి అవకాశం ఇవ్వాలనే సిద్ధాంతానికి ఆమె చేరుకుంది.

ఎర్రమ్మ జీవన ప్రస్థానంగా కనిపించే ఈ నవల సామాజిక ప్రాస్థానానికి ప్రతిబింబం. ఒక భూస్వామ్య కుంటుంబంలోని ముగ్గురు వ్యక్తుల జీవితాల మీద ఒక దళిత కుటుంబలోని ముగ్గురు వ్యక్తుల మీద చరిత్ర పరిచి చిత్రించారు.

విప్లవాన్ని గర్భంలో దాచుకున్న పరివర్తనాత్మక నవల ఇది. మీరు అనుభవిస్తున్న భూములు ఆస్తులు మీవి కావు. చాలా వారకూ ఈ ఊరి వారివే. భయపెట్టి అణచివేసి అగ్న స్రష్ట కుటుంబం లాక్కొన్నవి.

మీ తాత దోపిడీని మొదలెట్టాడు. మీ నాన్న ఆ దోపిడీని విస్తరించాడు.

నీ తరంలో ఆ దోపిడి రాష్ట్రస్థాయికి చేరి వేలకోట్లకు ఎదిగాడు రత్నసభ రాధ్య.

ఈ దుర్మార్గుల మీద ఎర్రమ్మ చేసిన పోరాటం ఈ నవల. అనాది నుండి నేటి వరకూ భూమి, గాలి, నీరు, నిప్పు అన్నింటిని

దేవుడు అందరికి సమానంగా ఇచ్చినా,బలవంతుడు బలహీనులను అన్యాయం, అక్రమం చేసి వాడికి చెందవలసిన దాన్ని దోచుకోవటం, బలహీనుడు తిరగబడడం జరుగుతూనే ఉంది. ఈ నవలలాగే అన్యాయాలు అక్రమాలపై ఎన్నో రచనలు వచ్చినాయి. వాటిలో వట్టికోట ఆళ్వారు స్వామి రాసిన 'ప్రజల మనిషి' నవలలో "కంఠీరవం" అన్న బ్రాహ్మణ పిల్లవాడు రామభూపాలరావు వంటి పాలకవర్గం మీద తిరగబడుతూ ఎలా నాయకునిగా ఎదిగాడో రచయిత వాస్తవికంగా చిత్రించాడు.

“చెరువుగండి నవలలో రెడ్డప్పగారు పదో తరగతి లోపే చదువు మానేసిన ఎర్రమ్మ దేవస్రష్ట, అగ్ని స్రష్ట, రత్నసభరాధ్య వంటి కంటకుల దుర్మార్గులను ప్రతిఘటించే క్రమంలో విప్లవోద్యమాలను కూడా ప్రభావితం చేయగల నాయకురాలిగా ఎదిగిన క్రమాన్ని చిత్రించారు. సమాజంలో జరిగే అన్యాయాలను అక్రమాలను ప్రజల దృష్టికి తీసుకు వచ్చి వారిలో చైతన్యం, ధైర్య సాహసాలను నిపండంలో ఎర్రమ్మ మనోధైర్యానికి ప్రతీకగా నిలించింది.

జీవితంలో అన్నీ కోల్పోయినా మనోధైర్యంతో బ్రతుకుతూ సమాజ శ్రేయస్సుకు పాటు పండింది ఎర్రమ్మ.

ఎర్రమ్మ పోరాటంలో భర్తను, అత్తను మామను కోల్పోయింది. చివరకు కొడుకును సైతం పోగొట్టుకుంది. అయినా ఎలాంటి క్లిష్ట పరిస్థితి అయినా చిమ్మచీకటిలో చిరుదీపంగా వెలుగుతూ అణగారిన జీవితంలో వెలుగును నింపింది ఎర్రమ్మ.

**ముగింపు:**

"చెరువుగండి" వర్తమాన గ్రామీణ భారత సామాజిక వాస్తవికతకు ప్రతిఫలం. భారతీయ గ్రామాల మీద కాల్పనిక వ్యామోహం ఉండే వాళ్ళ కళ్ళు తెరిపిస్తుంది. చెరువుగండి నవలలో చెరువు నిండితే పంటలు పండుతాయి. ఎంతోమందికి జీవనోపాధిని కల్పిస్తుంది. కాని అదే చెరువుకు గండి పడితే పొలాలను ఆ ప్రాంతాన్ని ముంచుతుంది. చెరువు ఉగ్రరూపం దాల్చితే ఊరుకు ఊర్లు కొట్టుకుపోతాయి. ఎందరినో బలి తీసుకుంటుంది.

అదే విధంగా ఈ క్షుద్ర రాజకీయాలు ఇలాగే ఉండాలని ఎవరూ కోరుకోరు. మార్పు రావాలి. స్వచ్ఛత రావాలి. దోపిడీ తగ్గాలి. కూడు, గుడ్డ, విద్య, వైద్యం అందించే రాజకీయం రావాలి. ఎర్రమ్మ ఈ నవలలో కొడుకుని చంపిన వానిలో ఒక తల్లి తన కొడుకును చూసేంత మార్పు రావాలి. అలాంటి మార్పు సమాజాభివృద్ధికి ఎంతో ఉపయోగపడింది.

**ఆధార గ్రంథాలు**

1. వంకిరెడ్డి రెడ్డప్పరెడ్డి రచనలు
2. ది గ్రేట్ డిక్లైన్ కథలు వంకిరెడ్డి రెడ్డప్పరెడ్డి.
3. నీడకు పట్టిన చీడ– వంకిరెడ్డి రెడ్డప్పరెడ్డి.
4. తెలుగు నవలానుశీలనం– యమ్. సుజాతారెడ్డి.
5. తెలుగు నవలలో సామాజిక చైతన్యం డా.పి. సంజీవమ్మ.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# "రాయలసీమ అభ్యుదయ కవిత్వం మత దృక్పథం"

– ధర్మకారి అశోక్ బాబు
పరిశోధక విద్యార్థి
కె ఎస్ ఓ యు మైసూర్
9491849516.

**ఉపోద్ఘాతం:**

రాయలసీమ నేల చరిత్రకు ఎంత కరుకుదనం ఉందో, ఆ నేల కవిత్వానికి అంతే మానవీయ స్పందన ఉంది. కరువు, కక్షలు, కులవివక్ష, సామాజిక అసమానతలు, ఆర్థిక వెనుకబాటుతనం వంటి అనేక జీవన వాస్తవాలను తన ఒడిలో మోసుకొచ్చిన రాయలసీమ సమాజం, వాటికి ప్రతిస్పందనగా ఒక ప్రత్యేకమైన అభ్యుదయ చైతన్యాన్ని పెంపొందించుకుంది. ఈ చైతన్యానికి కవిత్వం కేవలం అద్దం కాదు; సమాజపు గాయాలపై వేసిన ప్రశ్నార్థక చిహ్నం.

అభ్యుదయ కవిత్వం సామాజిక జీవితాన్ని యథాతథంగా వర్ణించడమే కాకుండా, దాని వెనుక దాగి వున్న దోపిడీ, వివక్ష, అసమానతలను వెలికి తీసే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా కులం, మతం పేరుతో మనుషుల మధ్య ఏర్పడిన అంతరాలను ప్రశ్నించింది. కులవ్యవస్థ సామాజిక నిర్మాణంలో, ఆచారవ్యవహారాల్లో, రాజకీయ––సామాజిక జీవితంలో ఎలా ప్రభావం చూపిందో చర్చించబడింది.

ఈ నేపథ్యంలో రాయలసీమ అభ్యుదయ కవుల మతదృక్పథాన్ని పరిశీలిస్తే, మతాన్ని కేవలం ఆధ్యాత్మిక విశ్వాసంగా కాకుండా, మానవ సంబంధాలను ప్రభావితం చేసే సామాజిక వ్యవస్థగా వారు చూశారని తెలుస్తుంది. మతం మనిషిని మనిషికి దగ్గర చేయాల్సింది పోయి కులం, వర్గం, మతం పేరుతో దూరం చేస్తే, ఆ మతవ్యవస్థను ప్రశ్నించాలనే చైతన్యం ఈ కవిత్వంలో కనిపిస్తుంది.

దోపిడీ, వివక్ష, అసమానతలను వెలికి తీసే ప్రయత్నం చేసింది. ముఖ్యంగా కులం, మతం పేరుతో మనుషుల మధ్య ఏర్పడిన అంతరాలను ప్రశ్నించింది. కులవ్యవస్థ సామాజిక నిర్మాణంలో, ఆచారవ్యవహారాల్లో, రాజకీయ––సామాజిక జీవితంలో ఎలా ప్రభావం చూపిందో చర్చించబడింది.

ఈ నేపథ్యంలో రాయలసీమ అభ్యుదయ కవుల మతదృక్పథాన్ని పరిశీలిస్తే, మతాన్ని కేవలం ఆధ్యాత్మిక విశ్వాసంగా కాకుండా, మానవ సంబంధాలను ప్రభావితం చేసే సామాజిక వ్యవస్థగా వారు చూశారని తెలుస్తుంది. మతం మనిషిని మనిషికి దగ్గర చేయాల్సింది పోయి కులం, వర్గం, మతం పేరుతో దూరం చేస్తే, ఆ మతవ్యవస్థను ప్రశ్నించాలనే చైతన్యం ఈ కవిత్వంలో కనిపిస్తుంది.

**1. కులం మతం మనిషి**

రాయలసీమ అభ్యుదయ కవిత్వంలో కులవ్యవస్థపై విమర్శ ప్రధానమైన అంశంగా కనిపిస్తుంది. కులం అనేది మనిషి వ్యక్తిత్వానికి కొలమానం కాదని, జన్మ ఆధారంగా మనుషుల మధ్య ఉన్నత–– నీచ భావాలను సృష్టించడం అన్యాయమని ఈ కవిత్వం ప్రకటిస్తుంది.

బి.ఆర్. అంబేద్కర్ ఆలోచనల ప్రభావంతో కూడిన సామాజిక చైతన్యం ఈ ధోరణికి బలాన్ని ఇచ్చింది.

కులం పునాదులపై ఒక జాతిని లేదా సమాజాన్ని నిర్మించడం సాధ్యం కాదనే భావన అభ్యుదయ దృక్పథానికి కేంద్రబిందువుగా నిలుస్తుంది. మూలపత్రం కూడా కులవ్యవస్థ సమాజంలో కొనసాగుతున్న తీరును విమర్శిస్తూ, విద్యావంతులైనవారిలో కూడా కులచైతన్యం కొనసాగడాన్ని ప్రశ్నిస్తుంది.

ఇక్కడ కవి పాత్ర వైద్యుడి పాత్ర వంటిది. సమాజం అనే శరీరానికి బయట కనిపించేది ఒక గాయం అయితే, కవి ఆ గాయం వెనుక ఉన్న వ్యాధిని గుర్తిస్తాడు. అందుకే కులవివక్షను మాత్రమే కాకుండా, దానికి బలం చేకూర్చే సామాజిక మనస్తత్వాన్ని కూడా అభ్యుదయ కవిత్వం ప్రశ్నిస్తుంది.

**2. మతమౌఢ్యంపై తిరుగుబాటు**

మతం పేరుతో జరిగే మూఢాచారాలు, మతమౌఢ్యం, కులపరమైన విభజనలు అభ్యుదయ కవులకు ఆమోదయోగ్యం కావు. మతం మనిషిని విముక్తి చేయాలి కానీ బంధించకూడదు అనే భావన కనిపిస్తుంది.

నూతలపాటి గంగాధరం, మల్లె నారాయణ, పి. నరసింహారెడ్డి, ఎస్. మునిసుందరం, శశి వంటి కవుల కవిత్వంలో కుల––మత సమస్యలు వివిధ రూపాల్లో ప్రతిఫలించాయని మూలపత్రం సూచిస్తుంది.

ఉదాహరణకు కులవ్యవస్థను ప్రశ్నిస్తూ ఒక కవి:

"డిసెంబరు 6 కుట్రను విప్పి చెప్పిందే

ఈ జాతికి నిష్కృతి లేదు!

ఈ అప్రజాస్వామ్యానికి విముక్తి లేదు!"

అనే భావాన్ని వ్యక్తం చేస్తాడు. ఇక్కడ డిసెంబరు 6 ఒక తేదీగా మాత్రమే కాకుండా, భారత సామాజికచరిత్రలోని కుల––మత సంఘర్షణలకు ప్రతీకగా నిలుస్తుంది. కవి ప్రశ్న వ్యక్తిని కాదు; సామాజిక వ్యవస్థను,

అంటే అభ్యుదయ కవిత్వం మతాన్ని వ్యతిరేకించడం కన్నా, మతం పేరుతో ఏర్పడే ఆధిపత్యాన్ని, అసమానతను, మూఢత్వాన్ని వ్యతిరేకిస్తుంది.

**3. మానవతావాదమే ప్రత్యామ్నాయం**

రాయలసీమ అభ్యుదయ కవిత్వంలోని మతదృక్పథానికి కేంద్రబిందువు మానవతావాదం. కులం, మతం, వర్గం వంటి గోడల కంటే మనిషి అనే భావనను కవి ముందుకు తెస్తాడు.

కాళోజీ నారాయణరావు భావజాలాన్ని గుర్తుచేసే విధంగా కవిత్వంలో కుల ఐక్యత, మానవతా దృక్పథం ప్రాధాన్యం పొందుతుంది. మానవత్వాన్ని కాలం కడనేందుకు ప్రయత్నించిన కులాల ఐక్యతను ప్రశ్నిస్తూ, కులాన్ని అధిగమించిన మానవ సంబంధాలను కవి కోరుకుంటాడు.

సదానందం వంటి కవుల కవిత్వంలో:

"నీదీ ఒక గూటి పక్షులం"

అనే భావన ద్వారా మనుషులందరూ ఒకే మానవ సమాజానికి చెందినవారనే సందేశం వ్యక్తమవుతుంది.

ఈ భావనను ఒక ఉపమానంతో చెప్పాలంటే–––

"మతాలు వేర్వేరు దీపాలు కావచ్చు; కానీ వెలుగు మాత్రం ఒక్కటే."

అదేవిధంగా కులాలు, మతాలు వేర్వేరు గుర్తింపులు కావచ్చు; కానీ మానవ జీవితం వాటన్నింటికంటే విశాలమైనది.

**4. మతం కన్నా మానవత్వం**

సి. నారాయణస్వామి రచనల్లో కూడా మతపరమైన విభజనలపై మానవీయ దృష్టి కనిపిస్తుంది. మనుషుల మధ్య మతభేదాల కన్నా పరస్పర ప్రేమ, సహజీవనం, మానవ సంబంధాలు ముఖ్యమనే భావన బలంగా వ్యక్తమవుతుంది.

డా. రామచంద్ర వంటి కవుల కవిత్వంలో కులం, మతం పేరుతో జరుగుతున్న క్రూరత్వాన్ని ప్రశ్నిస్తూ, "కులం క్రౌర్యం –– మతం మౌఢ్యం" వంటి భావాలను ముందుకు తెస్తారు. అంటే కవి దృష్టిలో మతం ఒక ఆధ్యాత్మిక విలువగా ఉన్నంతవరకు సమస్య కాదు; అది మనిషి స్వేచ్ఛను, సమానత్వాన్ని, మానవత్వాన్ని దెబ్బతీసే సాధనంగా మారినప్పుడు ప్రశ్నార్థకమవుతుంది.

ఇక్కడ అభ్యుదయ కవి దేవుడితో యుద్ధం చేయడం లేదు; దేవుడి పేరుతో మనిషిపై జరిగే యుద్ధాన్ని ప్రశ్నిస్తున్నాడు.

**5. మతమౌఢ్యం –– స్త్రీ సామాజిక జీవితం**

అభ్యుదయ కవిత్వంలో మతమౌఢ్యం ప్రభావం స్త్రీ జీవితంపై పడే విధానాన్ని కూడా గుర్తించవచ్చు. సంప్రదాయం, ఆచారం, మతం పేరుతో ఏర్పడిన సామాజిక నియమాలు స్త్రీ స్వేచ్ఛను పరిమితం చేసే సందర్భాలను కవులు ప్రశ్నిస్తారు.

శశి రచించిన "సమైక్య శంఖారావం" వంటి కవితా సందర్భాలలో కులాల మధ్య ఏర్పడిన తాత్త్విక, సామాజిక విభేదాలను ప్రశ్నిస్తూ మానవ సమైక్యతను కోరడం కనిపిస్తుంది. కులతత్వం, మతోన్మాదం, ప్రాంతీయ దురభిమానాలపై విమర్శ కూడా ఇందులో భాగమవుతుంది.

అందువల్ల మతదృక్పథం అనేది కేవలం దేవుడు––భక్తి సంబంధానికి పరిమితం కాదు, అది కుటుంబం, స్త్రీ, కులం, వర్గం, రాజకీయాలు, సామాజిక సంబంధాలన్నింటినీ ప్రభావితం చేసే అంశంగా కవులు గ్రహించారు.

**6. ముస్లిం జీవిత చిత్రణ మతం కంటే మనిషి**

రాయలసీమ అభ్యుదయ కవిత్వంలోని మరో ముఖ్యమైన కోణం ముస్లిం సమాజ జీవన సమస్యల చిత్రణ. మూలపత్రంలో ముస్లిం సమాజంలో ఉన్న అంతర్గత సమస్యలతో పాటు, ప్రధాన భారతీయ వర్ణవ్యవస్థ ప్రభావం, సామాజిక వివక్ష, పేదరికం వంటి అంశాలను కూడా ప్రస్తావిస్తుంది.

ఈ నేపథ్యంలో షేక్ ఇబ్రహీం వంటి కవులు ముస్లిం జీవన అనుభవాలను కవిత్వంలోకి తీసుకువచ్చారు.

"ఆనవాళ్లు" వంటి రచనల్లో మానవ విలువలు, పేదరికం, సామాజిక జీవితం వంటి అంశాలు ప్రతిఫలిస్తాయి.

ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటంటే– కవి ఒక మతసమాజాన్ని కేవలం మతపరమైన గుర్తింపుతోచూడకుండా, ఆ సమాజంలోని మనిషిని, అతని ఆకలి––పేదరికాన్ని ఆత్మగౌరవాన్ని చూస్తాడు.

**7. మతసామరస్యానికి పిలుపు**

రాయలసీమ అభ్యుదయ కవిత్వంలో మతసామరస్యం ఒక ముఖ్యమైన మానవీయ లక్ష్యం. భిన్న మతాలు ఒకే సమాజంలో పరస్పర గౌరవంతో జీవించాలనే ఆకాంక్ష వ్యక్తమవుతుంది.

ఒక కవితా సందర్భంలో:

"సగం తురకోడు, సగం సాయిబు,

సగం తెలుగోడు..."

అనే భావన ద్వారా భిన్న గుర్తింపులు ఒకే సామాజిక జీవితంలో కలిసిపోయే తీరును కవి చూపిస్తాడు.

భిన్నత్వం సమాజాన్ని విభజించేది కాకుండా, సమాజాన్ని సుసంపన్నం చేసేదిగా మారాలనే ఆకాంక్ష ఇందులో కనిపిస్తుంది.

అందుకే ఈ కవిత్వానికి మతం గోడ కాదు వంతెన కావాలి. మతం మనిషిని మనిషికి దూరం చేసే ఆయుధంగా కాకుండా, మనుషులను కలిపే మానవీయ విలువగా మారాలని కవి కోరుకుంటాడు.

**ముగింపు**

రాయలసీమ అభ్యుదయ కవిత్వంలోని మతదృక్పథాన్ని సమగ్రంగా పరిశీలిస్తే మూడు ప్రధాన అంశాలు స్పష్టమవుతాయి.

మొదటిది కులవివక్షపై నిరసన.

రెండవది –మతమౌఢ్యం, మతోన్మాదం, మూఢాచారాలపై ప్రశ్న.

మూడవది మానవతావాదం, సమానత్వం, మతసామరస్యాన్ని ప్రత్యామ్నాయ విలువలుగా ప్రతిపాదించడం.

ఈ కవులు మతాన్ని కేవలం తిరస్కరించలేదు; మతం పేరుతో మనిషి మీద ఏర్పడిన ఆధిపత్యాన్నిప్రశ్నించారు. కులం మనిషిని

విభజిస్తే దాన్ని ప్రశ్నించారు; మతం మనిషిని మనిషి నుంచి దూరం చేస్తే దాన్ని ప్రశ్నించారు; అదే మతం మానవత్వానికి, సమానత్వానికి, సహజీవనానికి దోహదపడితే దాని మానవీయ పార్శ్వాన్ని స్వీకరించారు.

అందువల్ల రాయలసీమ అభ్యుదయ కవిత్వం ఒక "మానవత్వపు దిక్సూచి" వంటిది. సమాజం కులం--మతం--వర్గం అనే దిక్కుల్లో విడిపోయినప్పుడు, కవిత్వం దానిని మళ్లీ "మనిషి" అనే ఒకే దిశ వైపు తిప్పే ప్రయత్నం చేసింది.

చివరగా ఈ కవిత్వం మనకు చెప్పే సందేశం ఒక్కటే---

కులం కంటే మనిషి గొప్పవాడు;

మతం కంటే మానవత్వం గొప్పది;

విభజన కంటే సహజీవనం గొప్పది;

మతమౌఢ్యం కంటే మానవ వివేకం గొప్పది.

ఈ దృక్పథమే రాయలసీమ అభ్యుదయ కవిత్వంలోని మతదృక్పథానికి అంతర్లీనమైన మానవీయ స్వరం,

**ఆధార గ్రంథాలు :**


1. ఆవేద: జూపల్లి ప్రేమచంద్ వాయిస్ ప్రచురణలు 1999
2. పెనుగొండ లక్ష్మి : పుట్టపర్తి నారాయణాచార్యులు 1962
3. ఆంధ్ర మహాభారతం– ఛంద: శిల్పం, పాటిబండ్ల మాధవశర్మ అభినవభారతి ప్రచురణ 1966
4. మేఘదూతము: పుట్టపర్తి నారాయణాచార్యులు 1963
5. ఆధునిక తెలుగు సాహిత్యంలో విభిన్న ధోరణులు: కె.కె. రంగనాథాచార్యులు ఆంధ్ర సారస్వత పరిషత్ హైదరాబాదు
6. పెన్నేటి పాట: విద్వాన్ విశ్వం 1956
7. ఆధునికాంధ్ర కవితాసమీక్ష కె.వి.ఆర్. నరసింహం గంగాధర పబ్లికేషన్స్, విజయవాడ
8. రాయలసీమ సమాజం సాహిత్యం: బండి నారాయణ స్వామి
9. తెలుగులో కవిత్వోద్యమాలు: తెలుగు అకాడమీ
10. అభ్యుదయం (సాహిత్య వ్యాసాలు).

సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


# ఆధునిక కవిత్వం – సామాజిక ప్రయోజనాలు


**– కాట్ల శివకుమార్**

పరిశోధక విద్యార్థి,

కేంద్రీయ విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

Cell: 9701970774



**ఉపోద్ఘాతం:**

ఆధునిక సమాజంలో మంచి, నీతి, మానవత్వం, విలువలు అన్న పదాలకు చోటు లేకుండా పోయింది. దీనికి కారణం కుటుంబ నేపథ్యం, పరిసర ప్రభావాలు లేదా ఇంకేమైనా కావచ్చు. అయితే వీటన్నిటిని బోధించే మాధ్యమం సాహిత్యమనడంలో ఎలాంటి సందేహం లేదు. "సహితస్య భావ: సాహిత్యం", "హితేన సహితం సాహిత్యం". (తెలుగు సాహిత్య సమీక్ష, జి. నాగయ్య. పుట3) అని అన్నారు పెద్దలు. సాహిత్యం అంటే హితాన్ని మనుషులలో పెంచేది. రామాయణ మహాభారత, భాగవతాది గ్రంథాలను పరిశీలిస్తే పెద్దలపట్ల గౌరవం, అవసాన దశలో తల్లిదండ్రుల పట్ల బాధ్యత, అన్నదమ్ముల మధ్య ఐక్యత, స్నేహితుల మధ్య సానిహిత్యము, భార్యాభర్తల అనుబంధం వంటి విషయాలను మనకు బోధిస్తున్నాయి. సాహిత్యం అనేక రకాల ప్రక్రియల సంగమంగా చెప్పవచ్చు అందులో ప్రాచీన కాలంలో పరిఢవిల్లిన పద్యమైనా ఆధునిక కాలంలో కొత్త హంగులు తొడుక్కొని రాజ్యమేలుతున్న నవలలు, కథలు, కథానికలు, నానీలు వచన కవితలు, మినీ కవితలు గజల్, రుబాయిలు, ఆత్మకథలు, జీవిత చరిత్రలు, లేఖా సాహిత్యము మొదలైన ప్రక్రియలు కావచ్చు. ఇవి సమాజంలో జరుగుతున్న సన్నివేశాలకు సాక్షాలు.

ఈ ప్రక్రియల ద్వారా కవి లేదా రచయిత సమాజానికి చెప్పదలుచుకున్న ప్రయోజనాలను చెపుతూ, సమాజ హితాన్ని కోరే వారిలో ముందుంటాడు.



**కీలక పదాలు:** వచన కవిత, మినీ కవిత, నవల, కథ, కథానిక, గజల్, రుబాయి, జీవిత చరిత్ర, ఆత్మకథ, నానీలు


**పరిచయం:**

ఆధునిక కవిత్వం ప్రస్తుత సమాజంలో అగ్రగామిగా కొనసాగుతుంది. "పాతకాలం పద్యమైతే వర్తమానం వచ్చిన గేయం" అన్నారు పెద్దలు. పద్యం రాయాలంటే ఛందస్సు, గణాలు మాత్రాపరమైనటువంటి నియమాలు లేదా లక్షణాలను అనుసరించి రాయాల్సి వస్తుంది అయితే ఆధునిక కవిత్వం ఎలాంటి నియమాలు లేకుండా కవి పూర్తి స్వేచ్ఛతో సమాజానికి అవసరమైన ప్రయోజనాలను కవిత్వంలో పొందుపరచవచ్చు. ఆధునిక కవిత్వంలో ప్రస్తుతం వచన కవిత, మినీ కవిత నానీలు, గజల్, రూపాయిలు హైకూలు, పదాలు వంటి నూతన ప్రక్రియలు చాలా రావడం జరిగింది. అయితే ఆధునిక కవిత్వం లక్షణాలు చాలా సరళమైనటువంటి నియమాలను కలిగి ఉంటాయి కవి లేదా రచయిత తన అంతరంగంలో అనుకున్నటువంటి విషయాలను లేదా భావాలను అక్షర రూపం దాల్చడానికి ఈ ఆధునిక కవిత్వం ఎంతో ఉపకరిస్తుంది

ఆధునికత అనే పదాన్ని ఒకసారి పరిశీలిస్తే పాత పద్ధతులను అవసరానికి అనుగుణంగా మార్చుకొని కొత్త ఆలోచనలను స్వీకరించే ధోరణిని ఆధునికత అంటారు.

**వచన కవితా లక్షణాలు:**

**చందో రహితం:** పద్యాలలోని చందస్సు, మాత్రలు, గణాలు లేకుండా స్వేచ్ఛగా సాగే రచన

**సామాజిక చైతన్యం**: సమాజంలోని సమస్యలను, సాంఘిక అసమానతలను మానవతా దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

భావు కథకు ప్రాధాన్యత కవి యొక్క అంతర్గత భావాలకు, భావోద్వేగాలకు ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది ప్రక్రియ బాహుళ్యం: భావ కవిత్వము, ఖండకావ్యం, దేశభక్తి కవిత్వము, సంఘసంస్కరణ కవిత్వము వంటి అధిక రూపాలను సంతరించుకుంది

సామాజిక చైతన్యాన్ని రగిలించి కవితా వస్తు నిర్మాణము వచన కవిత ప్రత్యేకత. ఆకర్షణీయమైన అంత్యప్రాసలు వచన కవితకు అలంకారాలు, చమత్కారమైన అధిక్షేపణ వచన కవితా సొత్తు.

ఆధునిక కవిత్వం – సామాజిక ప్రయోజనాలు

**విషయ విశ్లేషణ :**

**మానవతా విలువలు:**

తల్లిదండ్రుల మీద ప్రేమ, గురువుల పట్ల గౌరవం, అన్నదమ్ముల మధ్య అనుబంధం, భార్యాభర్తల మధ్య అనురాగం వంటి విలువలను ఆధునిక కవిత్వంలో ఎక్కువగా చూడవచ్చు. తద్వారా ఇది సమాజానికి దార్శనికములై సమాజ హితమును పెంపొందించేవిగా అందరికీ ఆదర్శం అవుతాయి.

ఋతువులన్నీ వసంతం చేసి
చివరకు నన్ను
ఈ శిశిర శూన్య శిలల నిలిపావు (చింతల తోవ్వ, పుట– 16)

అంటాడు కవి. ఈ కవిత ద్వారా తన తండ్రిని గుర్తు చేసుకుంటాడు. ఒక శిశువు జన్మించుటకు తల్లిదండ్రులు ఇద్దరు కారణం అవుతారు ఆ శిశువు ఎదగడంలో ఇద్దరి ప్రాముఖ్యత అంతులేనిది. అయితే ఆ శిశువు ఎదగడానికి కావలసినటువంటి సకల సదుపాయాలను తండ్రి కల్పించి అతని యొక్క జీవితాన్ని ఆనందమయంగా మార్చడానికి ప్రయత్నం చేస్తాడు. దీనిని కవి వసంతంతో పోల్చడం జరిగింది. ఎందుకంటే వసంతంలో చెట్ల యొక్క ఆకులు పచ్చగా అందంగా మారి ప్రకృతి అంతా శోభయమానంగా ప్రకాశిస్తుంది. కాబట్టి తండ్రి కుమారులకు అలాంటి జీవితాన్ని ఇక్కడ ప్రసాదిస్తాడు. అయితే తండ్రి చనిపోయిన తర్వాత అతని జీవితం ఒక్కసారిగా తలకిందులవుతుంది. దానిని ఇక్కడ కవి శిశిర రుతువుతో పోల్చడం జరిగింది. ఈ ఋతువులో సాధారణంగా చెట్ల ఆకులు ఎండిపోయి రాలిపోవడం జరుగుతుంది . ఆ చెట్టు జీవం లేని ఒక శిలలా మారుతుంది. సరిగ్గా తండ్రి చనిపోయిన తర్వాత కొడుకు జీవితం కూడా అలాగే శిలలా మారిందని చెప్పడం జరిగింది.

ఒకప్పుడు అమ్మంతా ఇల్లు
ఇప్పుడేమో గదంత అమ్మ (చింతల తోవ్వ, పుట– 38 )

అంటూ ఆవేదన వ్యక్తం చేస్తాడు కవి. ఇందులో తల్లి కుటుంబ బాధ్యతలను తన భుజస్కంధాల మీద వేసుకొని అన్ని పనుల్లో క్రమం తప్పకుండా నిమగ్నం అవుతూ, ఇంటిలో ఎక్కడ చూసినా అమ్మే కనబడుతుండేది. కానీ అవసాన దశలో అమ్మ కేవలం ఇంటిలో ఒక గదికి మాత్రమే పరిమితమయింది అని అంటాడు కవి. ప్రస్తుత సమాజంలో చదువుకున్న వాళ్ళు ఆసానదశలో తల్లిదండ్రుల బాధ్యతను చేపట్టకపోగా వారిని భారంగా భావించి, అనాధాశ్రమాలకు లేదా వీధులలోకి నెట్టి వేయడం జరుగుతుంది. అలాంటి వారందరికీ కనువిప్పు కలిగించడానికి ఈ కవిత చాలా చక్కటి ఉదాహరణగా చెప్పవచ్చు

నిమిషాలతో పోటీపడి మాట్లాడే
మైనస్ మనుషుల కన్నా
గుణకారంగా మారిన నీవు
నేను మర్చిపోలేని పద్యానివి (రేల పొద్దు, పుట– 28)

ఇక్కడ కవి బాల్యాన్ని తన మిత్రులను జ్ఞాపకం చేసుకుంటున్నాడు. ఒక మనిషి ఉన్నత శిఖరాల అధిరోహించడానికి ముఖ్యంగా జన్మనిచ్చిన తల్లిదండ్రులు, పాఠాలు నేర్పిన గురువు, మరియు కష్టసుఖాలను పంచుకునే ఆత్మీయ మిత్రులు కారణమవుతారు. అలాంటి బాల్యమిత్రుడిని తన జీవితానికి గుణకారానివే కానీ తీసివేతవు కావని చెప్తున్నాడు.

**ఆధునిక కవిత్వం – సామాజిక ప్రయోజనాలు**

వాడు అడుగుపెట్టిన చోటల్లా వసంతం ఇంద్రధనస్సై పూస్తుంది.. జీవితం మాత్రం తనను శిశిరమై వెక్కిరిస్తుంది (చింతల తోవ్వ, పుట– 31)

నిజంగా ప్రపంచానికి అంతటికి ఆకలి బాధలను తీర్చేవాడు ఒక్క రైతు మాత్రమే. ఎండకు ఎండి వానకు తడిసి రాత్రింబగళ్లు కష్టపడుతూనే ఉంటాడు. నవమాసాలు మోసి ఒక శిశువుకు జన్మనిచ్చిన తల్లి ఎన్ని బాధలను పడుతుందో, రైతు కూడా విత్తనాలు భూమిలో వేసినప్పటి నుండి అవి కళ్లంలో ధాన్యపురాశులుగా మారి ఇంటికి వచ్చేంతవరకు రైతుది కూడా ఒక విధంగా బాలింత బాధ అనవచ్చు. అలాంటి రైతు ప్రపంచానికి వసంతాన్ని అందిస్తున్నాడు. కానీ తన జీవితం మాత్రం ఎప్పుడూ శిశిరంలో అంటే దుఃఖపు వలయంలోనే కొనసాగుతుంది. కాబట్టి అలాంటి రైతుకు సమాజం, ప్రభుత్వం ఎల్లవేళలా సహాయ, సహకారాలు అందించాలి అన్నది కవి భావన

**కార్మికుల కడగండ్లు:**

ఎండ తీగపై సర్కస్ పిట్టలా

వాళ్లు ఎక్కని మెట్లు ఉండవు వాళ్లకు తెలియని గుళ్ళు ఉండవు పెద్ద పెద్ద మేడల మీద రంగుబొమ్మలు గీస్తుంటారు (రేలపొద్దు, పుట– 40) ఇక్కడ కార్మికుల యొక్క కష్టనష్టాలను గూర్చి కవి కన్నీరు కారుస్తాడు. వాళ్లు బ్రతకడానికి ఎర్రటి ఎండల్లో భవన సముదాయాలలో పనిచేస్తూనే ఉంటారు. వాళ్లు అందమైన భవనాలను నిర్మిస్తూ రకరకాలైన రంగులను వేస్తూ ఉంటారు. కానీ వారి జీవితం మాత్రం రంగుల మయంగా లేకపోగా దుఃఖపు వలయంలో ఎప్పుడు జీవిస్తుంటారు. కాబట్టి ఇలాంటి కార్మికుల పట్ల సహృదయమైన భావనను కలిగి ఉండాలని చెప్పడం జరుగుతుంది.

దేశమంతా ఒకేసారి దీపాలు వెలిగిస్తే

పవర్ గ్రిడ్ పడిపోతుందని తల్లిదండ్రుల్లా తండ్లాడిండ్రు అరచేతులను ప్రమిదల ఒత్తులు వేసి వెలుగునిస్తున్న విద్యుత్ దీపాలే కరెంట్ కార్మికులు (సెల్ఫ్ లాక్ డౌన్, పుట–49 )

అంటూ కవి ఆవేదన చెందుతాడు. ప్రస్తుత ఆధునిక సమాజంలో పర్యావరణ కాలుష్యం వల్ల ఫ్యాక్టరీల ఉద్గారాల వల్ల భూమి వేడెక్కి పోతుంది. ఇలాంటి తరుణంలో విద్యుత్తు లేకపోతే ఒక్క నిమిషం అయినా ప్రజలు ఇండ్లల్లో ఉండని పరిస్థితి నెలకొంది. కావున విద్యుత్తు కార్మికులు ప్రపంచమంతా హాయిగా పడుకోవడానికి వాళ్ళు రాత్రిళ్ళు మల్కోవాల్సి వస్తుంది.

**అక్క, తమ్ముళ్ళ మధ్య అనుబంధం:**

ఎన్ని రోజులకు కాల్లాడినాయిరా అంటూ

గద్వ పట్టుకొని ప్రేమ చెట్టితది ఊళ్లో సుద్దులన్నీ అడిగ్ పండగలకు కూడా మేం పాత బట్టల మేనారా అంటూ కడుపునిండా దొడ్డన్నమైతది! (రేలపొద్దు, పుట–43)

అంటూ తన అక్కలను యాది చేసుకుంటున్నాడు కవి. పెళ్లి చేసి అత్తవారింటికి పంపించిన తర్వాత తోడబుట్టిన అక్కను చూసి రావడానికి పోయినప్పుడు జరిగిన సంఘటన సహృదయులైన పాఠకులకు కన్నీరు తెప్పిస్తాయి. తమ్ముడు అక్కని చూడడానికి తన అత్తగారి ఊరికి వెళ్ళినప్పుడు చాలా రోజుల తర్వాత చూసిన తమ్ముని ఆప్యాయంగా పలకరించి అక్క గుండెకు అతుక్కుని కన్నీరు కారుస్తుంది. తను పుట్టిన ఊరి విషయాలను తమ్ముడిని అడిగి తెలుసుకుంటూ ఉంటది. ఇక్కడ కవి వాక్యంలో పండగనాడు కూడా పాత బట్టలేనారా అని తమ్ముడిని అడుగుతుంది. సాధారణంగా తెలంగాణలో పండుగ వస్తే ఆడబిడ్డలకు కొత్త చీరలు పెట్టే సంస్కృతి ఉంది. అయితే కవి అక్క ద్వారా తన పుట్టింటి వారి దీనస్థితిని ఇక్కడ గుర్తు చేస్తున్నాడు. చాలా దూరం ప్రయాణం చేసి వచ్చిన తమ్ముడికి కడుపునిండా అన్నం పెట్టి అమ్మగా మారుతుంది. అయితే ఇక్కడ కవి చెప్పదలచుకున్నది ఏమిటంటే సంవత్సరాలు గడిచిన తర్వాత కూడా తమ్మునికి అక్క పైన, అక్కకు, తమ్ముని పైన ఉండే బంధము శాశ్వతంగా ఉంటుందనేది కవి చెప్పడం జరిగింది.

**స్త్రీల పట్ల అసమానత:**

**జెండర్ సమానాల మీద**

మాటలు దంచే కందువుల మందువల్లారా.... కుటుంబాలకు కుట్టేయనీకి పుట్టుకల మీద కట్టబోయ్యనీకి మా ఆడ కడుపుల మీన్నే కవాతులు జేసే కత్తెర క్యాంపుల్ని మగగొట్టాల మీదికి మల్లించుండ్రి (తెలంగాణి, కైతల దొంతులు, పుట- 56) అంటూ ఆవేదన చెందుతుంది కవి. 21 శతాబ్దంలో అడుగుపెట్టిన ఆధునిక సమాజంలో ఆడబిడ్డల అసమానత ఇంకా అక్కడక్కడ కనిపిస్తూనే ఉంది. పురిటి లోనే ఆడ శిశువులను చిదిమేసినటువంటి సమాజాన్ని మనం ఇంకా చూస్తూనే ఉన్నాం. మళ్లీ మళ్లీ ఆడబిడ్డ పుట్టినందుకు ఒక కుటుంబం బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయడానికి పూనుకున్న తరుణాన్ని ఈ కవిత ద్వారా మనం తెలుసుకోగలం. ఇలాంటి లింగ సమానతలను తగ్గించడానికి సమాజానికి ఈ కవితలు సాక్ష్యాలుగా నిలుస్తాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు.

పెయిల పొక్కులు పొటమరిస్తే 'అమ్మ తట్టు' అమ్మోరు పోసిందని అమ్మ తల్లుల్ని బద్నాం చేసిన బైసు గాదు, ఏ జెండర్ కుండలు మందయి (తెలంగాణి, కైతల దొంతులు, పుట- 66) ఇక్కడ వైరస్ బ్యాక్టీరియా వల్ల వచ్చే తట్టు, ఆటలమ్మ మొదలైన వ్యాధులను సమాజం అమ్మోరు పోసిందని మహిళా వర్గానికి సంబంధించినదిగా చూపడం, అందులో ఆడదేవతలను మరియు ఆడవాళ్లను ఇలాంటి నిందలకు గురి చేయడం, నిజంగా చాలా బాధాకరమైనటువంటి విషయం.

**సామాజిక చైతన్యం:**

కవిత్వానికి,కళకు సంబంధించినంత వరకు సామాజిక చైతన్యం అంటే అభ్యుదయ భావాలతో సమాజాన్ని ముందుకు నడిపించేది అన్న అర్థం సార్ధకమవుతుంది.

అచేతనంగానూ సామాజిక అస్తిత్వపు స్థితిగతులను ప్రస్తావించడం అనేది జరుగుతూనే ఉంది. అంటే కవి సామాజిక స్పృహ కలిగిన వాడైతే సామాన్యంగా ఒక సంఘటన జరిగినప్పుడు దానికి కవి కల్పించే సామాజిక నేపథ్యం రూపంలోనూ లేక కవి స్వీయ అభిప్రాయ వ్యక్తీకరణ రూపంలోనూ, సామాజిక చైతన్యం పెట్టమవుతుంది

సమాజము కవిత్వం రెండూ పరస్పర ఆశ్రయితాలు. కావున కవిత్వం సమాజాన్ని,సమాజం కవిత్వాన్ని ప్రభావితం చేస్తాయి. సమకాలీన సమాజాన్నీ ప్రతిబింబించేది కవిత్వం. ఈ కవిత్వం సామాజిక చైతన్యాన్ని కలిగించేదై ఉండాలి. అందుకే సమాజం, కవిత్వాన్ని గూర్చి శ్రీశ్రీ ఇలా చెప్తాడు.

కదిలేది కదిలించేది

మారేది మార్పించేది పాడేది పాడించేది మన ముందుకు నడిపించేది పెను నిద్దుర వదిలించేది పరిపూర్ణపు బ్రతుకు నిచ్చేది కావాలోి నవకోణానికి

ఇక్కడ శ్రీ శ్రీ మాటల్లో సాహిత్య ప్రయోజనం చాలా స్పష్టంగా కనిపిస్తుంది శ్రీశ్రీ గారు చెప్పిన ఈ కవిత్వం సామాజిక చైతన్యాన్ని, సమాజ ప్రయోజనాలను కలిగించేదిగా ఉంది.

**మూఢనమ్మకాల నిర్మూలన :**

మనిషి ఈ ఆధునిక సాంకేతిక యుగంలో తన ప్రస్థానాన్ని ఇప్పటికే మొదలుపెట్టాడు. అనంత ఆకాశంలోకి అవలీలగా వెళ్లి వస్తున్నాడు శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించాడు అయినా కూడా ప్రస్తుత సమాజంలో మూఢనమ్మకాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఇవి నిరక్షరాశులు అధికంగా ఉన్న పల్లెటూర్లలోనే కాకుండా అత్యధికంగా చదువుకున్న పట్టణాలలో కూడా ఈ మూఢనమ్మకాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఉదాహరణకు బాణామతి, చేతబడి వంటివి అత్యధికంగా కొనసాగుతూనే ఉన్నాయి.

వాటి వల్ల అమాయకులైన ప్రజలు మరణిస్తూనే ఉన్నారు. పాము కరిసిన కుక్కలు కలిసిన ఆస్పత్రికి వెళ్ల బదులు ఈ మూఢనమ్మకాలతో మంత్రాలు వేయించి వారి మరణానికి బాధ్యులుగా మిగులుతున్నారు లాంటి మూఢనమ్మకాలను ఈ ఆధునిక కవిత్వం ద్వారా రూపుమాపవచ్చు.

**ముగింపు :**

ఆధునిక కవిత్వం ద్వారా మంచి ప్రయోజనాలను సమాజానికి అందించవచ్చు ఇది కవి లేదా రచయిత తన మనోఫలకంలో సమాజం పట్ల మంచి దృక్పదం ఉన్నప్పుడే సమాజానికి ఉపయోగపడే కవిత్వం వస్తుంది తద్వారా చదివి చదివే పాటకుడు లేదా విద్యార్థులలో మంచి క్రమశిక్షణ భావాన్ని, ఇతరులకు సహాయం చేయాలనే ప్రాథమిక భావనను కలిగి ఉంటారు. మనిషికి, మనిషి సాయం చేయాలి. కాబట్టి మంచి సమాజానికి కావాల్సిన కవిత్వాన్ని బ్రతికించుకుందాం – సమాజ హితన్ని కాపాడుకుందాం.

**ఉపయుక్త గ్రంథ సూచి: –**


1. నాగయ్య, జి. 2021. తెలుగు సాహిత్య సమీక్ష. నవ్య పరిశోధక ప్రచురణలు. హైదరాబాద్.
2. అసిసె. సుబ్బయ్య, వనపట్ల, నెలపొడుపు ప్రచురణ, 2024.
3. దండకడియం. గోపాల్, తగుళ్ళ. కవి సంగమం బుక్స్ ప్రచురణ, 2019.
4. నల్లకొడిసెవన్నకాడు. రమేష్, నాగిళ్ళ, కవిసంగమం పబ్లికేషన్స్, 2023.
5. కృష్ణమూర్తి, భద్రిరాజు. తెలుగు భాషా చరిత్ర. హైదరాబాద్. 1986.
6. శ్రీనివాస్, తుల. చింతల తొవ్వ, ప్రథమ ముద్రణ, నల్లగొండ, 2022.
7. సుబ్బయ్య, వనపట్ల. సెల్ఫ్ లాక్ డౌన్ కవిత్వం, నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక, ప్రథమ ముద్రణ, నాగర్ కర్నూల్, 2020.

సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# శ్రీశ్రీ యాత్రా కథనం – చైనాయానం, శ్రీశ్రీ సామాజిక చింతన

– గజవెల్లి ఈశ్వర్

అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలుగు

తెలంగాణ సారస్వత పరిషత్తు ప్రాచ్య కళాశాల,

హైదరాబాద్ – 500001

8341821965

Email: gajavelli.eeswar@gmail.com

**(1) పత్ర సారాంశం**

తెలుగు సాహిత్య చరిత్ర ఎంత ప్రాచీనమైనదో చెప్పటానికి అనేక శాసనరూప ఆధారాలున్నాయి. నాగరికతతో విలసిల్లిన ఎన్నో భాషలు, ఆయా ప్రాంతాలలో వెలువడిన ఉదాత్తమైన సాహిత్యానికి తెలుగు సాహిత్యం ఏమాత్రం తీసిపోని ప్రాశస్త్యాన్ని కల్గి ఉంది. వివిధ రకాల సాహితీ ప్రక్రియలతో తెలుగు సాహిత్యం తన వైభవాన్ని నిలుపుకుంది. సాహిత్యానికి సమాజానికి మధ్య సంబంధం ఎప్పుడూ పరస్పర ఆధారపూరకంగా ఉంటుంది. సమాజాన్ని ప్రతిఫలించని సాహిత్యం వాసన లేని పూవుగా జనామోదాన్ని పొందలేదు. కాబట్టి సాహిత్యంలో సామాజికత అనేది పూలదండలో దారంలా ప్రాముఖ్యతని కల్గి ఉంటుంది. తెలుగు సాహిత్యాన్ని సామాజిక చింతనతో పరిపుష్టం చేయించి యశస్విని ఆపాదించిన సాహితీ ప్రక్రియలు ఎన్నో. వాటి కోవలోకి చేరేదే 'యాత్రా కథనం', యాత్రా కథనంలో కవి తాను దర్శించిన వింతలు విశేషాలు రచనా రూపంలో పాఠకులకు తెలియజేస్తారు. దీనికి సామాజిక చింతన తోడ్పడితే అదే శ్రీశ్రీ గారి 'చైనాయానం' యాత్రా కథనం. శ్రీశ్రీ 1976లో చేసిన చైనా పర్యటనలో వివిధ ప్రదేశాలను సందర్శించినపుడు ఆయన మనస్సులో భారతీయ సమాజం గురించి, భారతదేశ అభివృద్ధి గురించి ఆయన ఆలోచనలు ఎలా సాగాయో తెలియజేయడమే ఈ వ్యాస సారాంశం.

**(2) కీలక పదాలు**

శ్రీశ్రీ, చైనా, భారతదేశం, కార్మికులు, కమ్యూనిజం, చుంగ్, ధరల పెరుగుదల, స్వాతంత్ర్యం, షాంఘై నగరం, విద్యుచ్ఛక్తి, స్వదేశాభిమానం, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ, చైనా రాయబారి, సాంస్కృతిక విప్లవం, మావో, పీకింగ్ నగరం, సెబియాన్, మాస్కో.

**(3) పరిచయం**

'మహానాయకుడు మావో రూపొందించిన నవచైనాను గురించి ప్రపంచంలో కథలూ, గాథలూ అల్లుకుపోయాయి. మావో మరణం తరువాత ఈ ఊహాగానాలు మరింత ఎక్కువ అయ్యాయి. చైనాలో అంతర్యుద్ధం జరుగుతోందనీ, రక్తపాతం జరుగుతోందనీ, కొత్త నాయకత్వం మావో సిద్ధాంతాలకు కొత్త వ్యాఖ్యానాలను చెపుతోందనీ పుకార్లు వ్యాపించాయి. నిజానికి చైనాలో ఏం జరుగుతోంది?"

చైనా ప్రభుత్వం ఆహ్వానం మీద, చైనాలో నెల రోజుల పాటు పర్యటించిన మహాకవి శ్రీశ్రీ పై ప్రశ్నలకు అన్నిటికీ సమాధానం చెప్పారు. చైనాలో వచ్చిన ప్రజోపయోగపరమయిన ప్రతి చిన్న మార్పూ మనదేశంలో ఎందుకిలా ఉంది, మనం ఎప్పుడు బాగుపడతాం అనే బాధతో కూడిన జిజ్ఞాసను మనలో రేకెత్తిస్తుంది". (శ్రీశ్రీ, చైనాయానం పుస్తకం వెనుక పేజీ)

పై వాక్యాలను గమనిస్తే శ్రీశ్రీ చైనా పర్యటన ఏదో సరదా కోసం చేసిన విహార యాత్ర కాదనీ, ఆయన చైనాలోని ప్రతి అడుగు భారతదేశ అభివృద్ధితో చైనాను పోల్చుతూ ఇక్కడి సమాజానికి, అక్కడి సమాజానికి మధ్య ఉన్న పోలికలను, వైరుధ్యాలను పోల్చుకుంటూ సామాజిక చింతన చేశాడని తెలుస్తుంది. యాత్రాకథన రచనలో ఉన్న మరొక సౌలభ్యం ఏంటంటే ప్రతీదీ కవి ప్రత్యక్షంగా చూసి, అనుభవించి, తదనుగుణంగా తన ఆలోచనలను బేరీజు వేసుకుని రాస్తాడు. ఇక్కడ అందమైన ఊహలకు స్థానం లేదు. శ్రీశ్రీ కమ్యూనిస్టు

కాబట్టి ఆయనలో సహజంగా ఆ భావజాలంతో ఆయా సంఘటనల్ని చూస్తాడు. పెట్టుబడిదారీ వ్యవస్థ, శ్రామికశక్తి, ప్రజల జీవన స్థాయి, సామాజిక సమతుల్యత – ఇవి శ్రీశ్రీ చైనా సమాజాన్ని చూసేటప్పుడు 'సులోచనాలు'గా పని చేసాయి. నీటి ప్రాతిపదికగా ఆయన తన యాత్రలో సామాజిక కోణాన్ని విశ్లేషించారు.

## (4) విషయ వివరణ

చైనా సమాజాన్ని పరిశీలించే సందర్భంలో అక్కడి ప్రజల శ్రమ, ఉత్పాదక కార్యకలాపాలు, సామూహిక జీవన విధానం శ్రీశ్రీ గమనించారు. శ్రమను కేవలం ఆర్థిక అవసరంగా కాకుండా సమాజ నిర్మాణానికి ఆధారంగా చూడడం ఆయన సామాజిక ఆలోచనలో ముఖ్యమైన అంశం. అదే సమయంలో భారతదేశంలో శ్రమజీవుల పట్ల ఇక్కడి సమాజం కలిగి ఉన్న చులకన భావాన్ని ఎత్తి చూపుతాడు శ్రీశ్రీ. కమ్యూనిస్ట్, క్యాపిటలిస్ట్ సమాజ ఆలోచనల మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తన, పర భేదం లేకుండా విమర్శ చేస్తాడు. శ్రీశ్రీ ఈ వ్యత్యాసం తను దేశభక్తుడు కావడం వల్లనే సాధ్యం అని, భారతదేశం కమ్యూనిస్ట్ సమాజాల వలె అభివృద్ధి చెందడమే తన విమర్శలోని అంతర్యం అని ప్రకటిస్తాడు.

"చైనా అంతటా విద్యుచ్ఛక్తికీ, మంచినీటికీ కొరత లేనట్టే ఈ గ్రామంలో కూడా అవి సమృద్ధమే. సమృద్ధం మాత్రమే కాదు ఉచితం కూడా. ఉచితమే కదా అని వాటినెవ్వరూ దుర్వినియోగం చెయ్యరు. మనం వాడుతున్నవి పొరుగువాళ్ళకు కూడా అవసరమే అన్నవి ఎరుకలోని నిస్వార్థం చైనా సాంస్కృతిక విప్లవం సాధించిన ఘన విజయాలలో ముఖ్యమైనది". (శ్రీశ్రీ, చైనాయానం, పుట 75, స్వాతి పబ్లికేషన్స్, విజయవాడ).

చైనా సాంస్కృతిక విప్లవం వల్ల అక్కడి సమాజంలో వచ్చిన మార్పుని పై మాటలలో చెప్పాడు శ్రీశ్రీ. వ్యక్తిలో ప్రవర్తనా మార్పుని తేలేని విప్లవం విప్లవమే కాదు. వ్యక్తి ప్రవర్తన భూమికగా సమాజం గతిశీలనం అవుతుంది. ఆ గతి చైతన్య శీలనంగా, చైతన్యం వృద్ధికి దారి తీయడం వలన దేశం ముందుకు పోతుంది. ఈ గతిశీలమైన సామాజిక వృద్ధి భారతదేశంలో 1976 వరకి రాలేదు అంటాడు శ్రీశ్రీ. 'చదువు మాత్రమే సంస్కృతి కాదు. ప్రవర్తనను దానిలో జత చేయాలి. అప్పుడే ఒక నూతన మానవత్వం ఆవిర్భవించడం సాధ్యం అవుతుంది' (పుట 75). కులాలు, మతాలు, రంగు, పేద, ధనిక, స్త్రీ పురుష అంటూ కునారిల్లే భారతీయ సమాజం 'నేషనలిజం' అనే ఒక గొడుగు కింద ఇమడలేవు. ఇమిడి ఉన్నామనే భ్రమలో భారతీయులు ఉన్నారు అంటూ వాపోతాడు శ్రీశ్రీ. భారతీయ సమాజం చైనాలా మారాలంటే ఇక్కడి మెదళ్లను మార్చే సాంస్కృతిక విప్లవం బలంగా రావాలి అంటాడు శ్రీశ్రీ.

### (4.1) భారత వృద్ధిని చూసి చైనా వాళ్లు సిగ్గుతో తలవంచుకోవలసిందే శ్రీశ్రీ

పై శీర్షికలోని అర్థాన్ని యథాతథంగా స్వీకరించి జబ్బలు చరుచుకుంటే పప్పులో కాలేసినట్టే. భారతదేశంలోని అవినీతి, ధరల పెరుగుదలపై వ్యంగ్యాత్మకంగా విసిరిన వాగ్బాణాలు అవి.

"చైనాలో ఎక్కడా ఆదాయపు పన్ను లేకపోవడం విశేషం. ద్రవ్యోల్బణమూ, ధరల పెరుగుదల లేకపోవడం మరో విశేషం. చైనాలో పాతికేళ్ళ కింద ఒక కోడిగుడ్డు ఖరీదు ఎంతో నేడూ అంతే. ఇలాంటి విషయాల్లో మనదేశం సాధించిన అభివృద్ధిని చూసి చైనా వాళ్ళు సిగ్గుతో తల వంచుకోవలసిందే". (శ్రీశ్రీ, చైనాయానం, పుట 49, స్వాతి పబ్లికేషన్స్, విజయవాడ).

కమ్యూనిస్ట్, పెట్టుబడిదారీ సమాజంలో ఉన్న తేడాను నిట్టనిలువుగా గీత గీసి చూపిన మాటలు ఇవి. తలసరి వ్యక్తిగత ఆదాయం ఎక్కువగా ఉన్నా టాక్స్ విధించకపోవడం, ధరల పెరుగుదలలో మార్పు లేకుండా దశాబ్దాల పాటు స్థిరంగా ఉండడం చైనా సమాజం యొక్క ఆర్థిక స్థిరీకరణ ప్రగతికి ఒక ఉదాహరణ. ప్రపంచ దేశాల్లో వస్తున్న రాజకీయ, ఆర్థిక, భౌగోళిక, సామాజిక మార్పుననుసరించి ఆయా దేశాల్లో వస్తు ధరల్లో మార్పు రావడం సహజం. అలా కాకుండా బయటి దేశాల పరిస్థితులతో సంబంధం లేకుండా చైనా తన ఆర్థిక ప్రణాళికను ఎంత పటిష్టంగా రూపొందించుకుని అమలు చేస్తుంది అనేది ఇక్కడ మనం అర్థం చేసుకోవాలి. ఏడాది పొడవునా వస్తుత్పత్తి, ధరలలో హెచ్చు తగ్గులతో సామాన్యుడి నడ్డి విరిచే భారత్ వంటి దేశాలు ఈ విషయంలో చైనాను చూసి పాఠం నేర్చుకోవాల్సిందే అంటాడు శ్రీశ్రీ.

"శ్రీశ్రీ నిరాశావాది కాదు. ఆయన 'చైనాయానం' ఆయన మానస పరిధిని విస్తృతం చేసింది. ప్రజలతో నిమిత్తం లేని రాజకీయాలకు చరమగీతం పాడేరోజు మన దేశంలో రాక తప్పదు. చైనాయానం చదివాక మీకు మీ మీద, చుట్టూ ఉన్న పరిస్థితుల మీద కోపం వస్తుంది. అప్పుడు దేశం గురించి మీ అంతట మీరే ఆలోచిస్తారు"– ఈ పుస్తకానికి ముందుమాట రాస్తూ పురాణం సుబ్రహ్మణ్య శర్మ, (విజయవాడ 22-02-1980) అన్న మాటలివి. చైనా అభివృద్ధిని చూసి మన దేశంలో ఉన్న అవినీతి, రాజకీయాలు, కులం, మతం, లింగ వైషమ్యాల పట్ల కోపం వస్తుంది అంటాడు పురాణం సుబ్రహ్మణ్య శర్మ. శ్రీశ్రీ తన చైనాయానం పుస్తకంలో ఈ భావాన్ని అడుగడుగునా కనుపింపచేస్తాడు. దీన్ని భారతదేశంపై శ్రీశ్రీ వ్యతిరేక భావన ఉంది అని కాకుండా, దేశం పురోగమించాలి. అందుకు తగ్గ మార్పు రావాలి అని కోరుకునే సానుకూల దృక్పథంగా అర్థం చేసుకోవాలి. మన ఇంట్లో ఉన్న మాలిన్యాన్ని ఊడ్చి అవతల పారబోసుకోమా, ఇదీ అంతే.

**(4.2) యాజమాన్యం–శ్రామిక వర్గ సంబంధాలు, శ్రీశ్రీ సామాజిక చింతనం**

యాజమాన్యం–శ్రామికుల మధ్య సంబంధాలు చైనాలో పురోగమన దిశగా ఉన్నాయని శ్రీశ్రీ అభిప్రాయపడ్డారు. యజమానులు తమ కమతాలలో పని చేసే శ్రామికులను ఆదరంగా, గౌరవంతో చూసే సామాజిక ధోరణి కనిపిస్తుంది. శ్రామికులు తమ యజమాని వృద్ధిలో తామూ భాగస్వాములం అనే ఆత్మాభిమానాన్ని కల్గి ఉంటారు.

"మన దేశంలాగే ప్రధానంగా చైనా కూడా వ్యవసాయిక దేశం. విప్లవానికి పూర్వం భూస్వాములదీ, వడ్డీ వ్యాపారులదీ పై చేయి. ఇప్పుడీ రెండు రకాల పురుగులూ ఆ దేశంలో లేవు. ఒకప్పుడు గ్రామాలలో నేలకు బానిసలుగా ఉన్న ప్రజలే ఇప్పుడు ఆ నేలకు అధికారులు". (శ్రీశ్రీ, చైనాయానం, పుట 48).

మనదేశంలో భూస్వాములు, వడ్డీ వ్యాపారులు శ్రామిక వర్గాన్ని పీడించడం ఇక్కడ నిత్యకృత్యం. కారణం సంపదకు నెలవైన భూమి దిగువశ్రేణి వర్గాల చేతులలో లేకపోవడమే. సంపన్న శ్రేణి వర్గం భూ అధికారులుగా ఉండడం వల్లే ఇక్కడ వెట్టిచాకిరీ, వడ్డీ వ్యాపారుల దాష్టీకం సామాన్యులపై ఉంది. చైనాలో భూస్వామ్య వ్యవస్థ సమూలంగా తుడిచివేయబడింది. అక్కడ ప్రస్తుతం ఉన్న శ్రామిక యాజమాన్య సంబంధాలు పరస్పర ఆశ్రితాలుగా ఉన్నాయి అంటాడు శ్రీశ్రీ.

'మన స్వాతంత్ర్యానికి వచ్చాయి ముప్పయ్యేళ్ళు. ఈ మూడు దశాబ్దాలలో మనం మూడు శతాబ్దాల వెనక్కి వెళ్ళాం. ఇంకా వెనక్కి పోతాం అనే వాళ్ళకి ఈ దేశంలో మర్యాదలూ జరుగుతున్నాయి. బాబాలనీ, బామ్మలనీ నమ్ముకునే ఈ దేశానికింకా ఎప్పుడు విముక్తి. (శ్రీశ్రీ, చైనాయానం, పుట 48).

అంతరిక్ష పరిశోధనల్లో రష్యా, అమెరికాల సరసన చేరే వృద్ధిని సంతరించుకున్న చైనా సరసన భారతదేశం నిలవలేదు అంటాడు శ్రీశ్రీ. బాబాలు చెప్పే మాయ మాటలకు, బామ్మలు చెప్పే శకునాలకు ఇక్కడ విలువ ఎక్కువ అని వాపోతాడు. శ్రీశ్రీ నాస్తికుడు. ఆయనది వైజ్ఞానిక దృక్పథం. దేవుడు, మతం పేరుతో ఇక్కడ అభివృద్ధికి మోకాలు అడ్డుతున్న వైనాన్ని ఆక్షేపిస్తాడు. కమ్యూనిస్టు అంటే నాస్తికుడు కానక్కర్లేదు కానీ మనిషిని మనిషిగా గుర్తించే విశాలత్వం ఉండాలి అంటాడు. 4.3 కళలు–శ్రీశ్రీ దృక్పథం

కవి హృదయం సహజంగా కళాత్మకంగా స్పందిస్తుంది. రాగద్వేషాలు, భావజాలాలకు అతీతంగా కళారూపం మనిషిని స్పందింపచేస్తుంది. కరుడుగట్టిన నేరస్థుడు అయినా 'కళ' ముందు పసిపిల్లాడిలా నూరిపోవల్సిందే. ఇది మానవమాత్రులకు సహజమైన ప్రతిస్పందన. మహాకవి అయిన శ్రీశ్రీ ఈ భావనకి అతీతంగా కనిపిస్తాడు. ఆయన కళని కూడా తన మార్క్ భావజాలంతో విశ్లేషించినట్టుగా కనిపిస్తుంది. మనిషికి మహాకవికి తేడా స్పష్టమే కదా.

"కళలకు కూడా ఫ్యాక్టరీ ఏమిటని ఎందుకాశ్చర్యం? చైనాలో కళాకారులు కూడా కార్మికులే. సామాజికావసరాలకు అనుగుణంగా కళలను తీర్చిదిద్దడమే వారి ధ్యేయం. కుమ్మరి పనులకూ, వడ్రంగి పనులకూ సహా విద్యుచ్ఛక్తిని వినియోగిస్తారు. వెదురు బద్దలను విద్యుత్ యంత్రాలు కొలత ప్రకారం కోసి చదును చేస్తాయి. పీకింగ్ నగరంలో భూగర్భ గృహాలలో కళాకారుల పనితనం కనిపిస్తుంది. ఇది అణుయుద్ధ ప్రమాదం నుంచి ప్రజలను రక్షించడానికి ప్రభుత్వం ప్రజల సహకారంతో చేసిన ఏర్పాటు".

కళకు–సమాజానికి సంబంధం ఉంటుంది. ఈ సంబంధాన్ని అక్కడి ప్రభుత్వం ప్రజోపయోగ కార్యాలకువినియోగించడం సబబుగా ఉంది అంటాడు శ్రీశ్రీ. మన సమాజంలో వృత్తిపనివారు, కళాకారులు తను పొట్ట పోసుకోవడానికి వ్యక్తిగతంగా కష్టపడతారు.

## (5) ముగింపు:

ఓట్లు కొనవచ్చు, తూటాలు కొనవచ్చు. ప్రజాస్వామ్యాన్ని కొనవచ్చు. విప్లవాన్ని మాత్రం కొనలేం. అవి దిగుమతి కావు. అలాంటి సమాజం ఉన్నంతవరకు శ్రీశ్రీ ఉంటాడు. ఆయనలా ఆలోచించే సామాజిక చింతనాపరులూ ఉంటారు. దేశాన్ని మార్చాలి అనుకునేవాడు ఇపుడున్న పరిస్థితులతో సంతృప్తి పడడు. చుట్టుప్రక్కల జరుగుతున్న అభివృద్ధితో పోల్చి చూస్తాడు. ఆ సమాజంలో వచ్చిన వికాసం ఇక్కడా రావాలి అని అభిలషిస్తాడు. 'చైనాయానం' యాత్రా కథనంలో శ్రీశ్రీ రచయితగా శ్రీశ్రీ కన్నా దేశాభివృద్ధిని కోరుకునే ఆవేశపరుడైన సగటు సామాజిక చింతనా పౌరునిగా శ్రీశ్రీ మనకు కనిపిస్తాడు.

## (6) సంప్రదింపు గ్రంథాలు

1. శ్రీశ్రీ, చైనాయానం, స్వాతి పబ్లికేషన్స్, విజయవాడ, మార్చి 1980.
2. శ్రీశ్రీ, మహాప్రస్థానం, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, హైదరాబాద్.
3. రామకృష్ణ, మిరియాల, శ్రీశ్రీ కవిత్వం, పరిశోధనా వ్యాసం

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


# కోడూరి కౌసల్యాదేవి కథలు – కుటుంబ జీవన చిత్రణ


**– డా. ఎ. సునీత,**

అసోసియేట్ ప్రొఫెసర్

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్),

బేగంపేట.

9154482329

Email: telugusunitha52@gmail.com



## Abstract:

**తె**లుగు సాహిత్యంలో మధ్య తరగతి అక్షరాస్య జన ప్రపంచ సంబంధంలో ఎదిగిన ప్రక్రియలు నవలా ప్రక్రియ మరియు కథా ప్రక్రియ. ఈ రెండు ప్రక్రియలను చేపట్టి తెలుగు పాఠకలోకంలో తనదైన ముద్ర వేసుకున్న రచయిత్రి కోడూరి కౌసల్యాదేవి. వీరు రచించిన కథలు విభిన్న శీర్షికలతో వివిధ కథా సంపుటాలుగా వచ్చినవి. వాటిలో చెట్టూ ఛాయ అనే కథా సంపుటి 1978వ సంవత్సరం జూలై నెలలో ప్రచురింపబడింది. ఈ కథా సంపుటిలో మొత్తం 4 కథలున్నవి. అవి

1. చెట్టూ–ఛాయ
2. పిల్లి మెడలో గంట కట్టెదెవరు?
3. సంకెళ్ళు
4. స్థాయీ భేదం

ఈ నాలుగు కథలను ఆధారం చేసుకొని ఆనాటి సామాజికార్థిక కౌటుంబిక జీవన స్థితిగతులను పరిశీలించడం ఈ వ్యాస ప్రధానోద్దేశ్యం.


**కథల విశ్లేషణ**

చెట్టూ–ఛాయ కథలో కామాక్షమ్మ, దేవయ్య దంపతులకు ముగ్గురు కొడుకులు, ఇద్దరు కూతుళ్ళు ఉంటారు. పెద్దకొడుకు రమణ చదువు పూర్తయి ఉద్యోగం చేస్తూ ఆ ఇంటికి చేదోడు వాదోడుగా ఉంటాడు. మిగిలిన ఇద్దరు కుమారులు చదువుకుంటూంటారు. కూతుళ్ళు పెళ్ళీడుకొచ్చి ఉంటారు. రమణ తాను పనిచేసే కాలేజీలోనే పనిచేస్తున్న ఛాయను ఇష్టపడతాడు. ఆమెను వివాహం చేసుకోవాలనుకుంటున్నట్లు తల్లిదండ్రులకు తెలియచేస్తాడు. ఈ విషయంలో రమణ నిర్ణయాన్ని అతని తల్లిదండ్రులు ఆమోదించరు. అధిక కట్నం తీసుకొచ్చే అమ్మాయిని కోడలుగా చేసుకొంటే ఆ కట్నంతో కూతురు సుగుణ పెళ్ళి జరిపించ వచ్చని వారి అభిమతం. అందుకే పెద్ద కట్నకానుకలు సమర్పించుకోలేని ఛాయను తమ కోడలిగా చేసుకోవడానికి తాము సిద్ధంగా లేమని ఖచ్చితంగా చెప్పేస్తారు. అంతేగాక ఎంతో కష్టపడి తాము రమణను చదివించామని, కాబట్టి కుటుంబ బాధ్యతలు స్వీకరించాలని హెచ్చరిస్తారు. తమ కుటుంబ అవసరాలు,తల్లిదండ్రుల అభిమతం తెలుసుకున్న రమణ ఛాయతో వివాహాన్ని రద్దు చేసుకొని ఇంటి బరువు బాధ్యతలలో పాలు పంచుకోవాలని నిర్ణయించుకుంటాడు. ఛాయతో ఇదే విషయాన్ని చెపుతాడు. అప్పు చేసి పెద్ద చెల్లెలు సుగుణ వివాహం జరిపిస్తాడు. తమ్ముళ్ళను చదివించడం, ఇంట్లో జరిగే శుభకార్యాలకు డబ్బును సమకూర్చడం కోసం ట్యూషన్స్ చెప్పడం, పుస్తకాలు రాయడం వంటి పనులు పెట్టుకొని నిరంతరం శ్రమిస్తుంటాడు. రమణ నిర్ణయం కొంత కాలం తర్వాత మారవచ్చని ఆశపడిన ఛాయకు నిరాశే మిగులు తుంది. తన జీవితంలో వివాహ ప్రసక్తి లేదని రమణ ఖచ్చితంగా చెప్పడంతో ఛాయ తమ కాలేజీలోనే పని చేసే ప్రభాకరాన్ని వివాహం

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

చేసుకుంటుంది. తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి కుటుంబ అవసరాలు తీరుస్తున్న రమణ కుటుంబ సభ్యులు సంతృప్తిగా లేరని తెలుసుకుంటాడు. తమ్ముళ్ళు పెళ్ళి చేసుకొని బాధ్యతలు విడిచి వెళ్ళిపోయినా తాను ఒక్కడే కుటుంబ అవసరాలు తీరుస్తున్నా తన కష్టాన్ని గుర్తించే వారు లేక మధన పడుతుంటాడు.

రమణ తల్లిదండ్రులు సైతం పెళ్ళి, పిల్లా–పాప లేని రమణ దగ్గర తాము గడపలేమని కూతురింటికి వెళ్ళి తమ శేష జీవితాన్ని గుడుపుతామని, నెల నెల డబ్బు పంపమని రమణకు చెప్పి వెళ్ళిపోతారు. తనతో ఆర్థికావసరాలు తీర్చుకోవడం తప్ప కనీసం ఒక కొడుకుగా తను పడే కష్టాన్ని గుర్తించలేని తల్లిదండ్రులు మరోవైపు అవసరాలు తీరగానే పక్షుల్లా ఎగిరిపోయిన తోబుట్టువుల స్వార్థం రమణను మానసికంగా కుంగ దీస్తుంది. జీవితంపై విరక్తిని పెంచుతుంది. దీంతో రమణ సన్యాసిగా మారిపోతాడు.

ఊళ్ళోకి ఎవరో స్వాముల వారు వచ్చారని జనం అతనిని దర్శించుకొని తమ కష్టాలు చెప్పుకొని స్వస్థత పొందుతున్నారని పనిమనిషి ద్వారా తెలుసుకున్న ఛాయ, అస్వస్థతగా ఉన్న తన కూతురిని స్వామీజీకి చూపిద్దామని భర్త ప్రభాకరంతో కలసి వెళుతుంది. స్వామీజీ రూపంలో ఉన్న రమణను గుర్తిస్తుంది. అతన్ని ఇంటికి తీసుకొద్దామన్న ప్రభాకరంతో వద్దని చెప్పి ఈ రకమైన జీవితంలోనైనా అతన్ని ప్రశాంతత పొందనివ్వండి అని అనడంతో కథ ముగుస్తుంది.

వివాహ వ్యవస్థలో ఉన్న వరకట్న పద్ధతి వల్ల మధ్యతరగతి కుటుంబాలు ఎదుర్కొనే సమస్యలను చిత్రించిన కథ చెట్టూ–ఛాయ. ఈ కథలో తన చెల్లెళ్ళ పెళ్ళిళ్ళు, తమ్ముళ్ళ చదువులు తదనంతర శుభకార్యాలు జరిపించడం కోసం తాను వివాహం చేసుకోకుండానే ఇంటి పెద్ద కొడుకుగా బాధ్యతలు తీరుస్తాడు రమణ. వివాహ పద్ధతులు ఆర్థికంగా ప్రయోజనకరమైతేనే నిలిచే బంధుత్వాలపై విరక్తి చెందిన రమణను ఈ రెండింటికి దూరం చేసి పై సంబంధాలలో కృత్రిమతను వెల్లడించింది రచయిత్రి.

పిల్లి మెడలో గంట కట్టేదెవరు? అనేది కథ కాని కథ. కథ వంటి సంభాషణ. ఇందులో కౌసల్యాదేవి కూడా ఒక పాత్ర. ఉత్తమ పురుషలో సాగే ఈ కథలో కౌసల్యాదేవి కొంతమంది యువతులతో ఒక సమా వేశంలో పాల్గొన్న తన అనుభవాన్ని కథనం చేస్తుంది. ఆ యువతులు కోడూరి కౌసల్యాదేవి రచనల గురించి, ఆలోచనల గురించి అడిగి తెలుసుకోవాలని ఉత్సాహం ప్రదర్శిస్తారు. కౌసల్యాదేవి కూడా వారు అడిగిన ప్రశ్నలకు తనదైన శైలిలో సమాధానం చెపుతుంది.

ఈ సమావేశంలో విమల మొదలైన వాళ్ళు కౌసల్యాదేవి పాత పద్ధతులే మంచివని రాస్తుందని, భర్త, ఇల్లు పిల్లలే ఆడదానికి లోకమని పురాణపు కాలనీతులు రాస్తుందని ఆరోపణ చేస్తారు. ఆడవాళ్ళకు మగవాళ్ళతో ఉండవలసిన సమానత్వం గురించి వాళ్ళు ఆమెను నిలదీస్తారు. ఆ సందర్భంలో కౌసల్యాదేవి ఇల్లూ భర్త సంతానం తర్వాతనే స్త్రీకి ఎదయినా అని ఖచ్చితంగా చెప్తూనే, అవసరమైన సందర్భాలలో తాను పునర్వివాహాన్ని, వేశ్యా వివాహాన్ని నవలా వస్తువులుగా చేసుకొన్నానని అలాంటి అవసరాలలో ఉన్న స్త్రీలను ఆహ్వానించటానికి ఆదరించటానికి మనమెంత సంసిద్ధులుగా ఉన్నామో ఆలోచించుకోమని వాళ్ళకు జవాబిస్తుంది. అలా మాట్లాడినందుకు తనను కోపిష్టిదని విమర్శను భరించలేనిదని వాళ్ళనుకొని ప్రచారం చేస్తున్నట్లు తెలిసి రావడంలో ఈ కథ గాని కథ ముగుస్తుంది.

సంకెళ్ళు కథలో బాల వితంతువు సీత తనకు పునర్వివాహం చేసుకునే అవకాశాన్ని కల్పించిన శంకర్ రావును తిరస్కరిస్తుంది. సీత ఈ నిర్ణయం తీసుకోవడానికి ప్రధాన కారణం స్త్రీ పునర్వివాహంపై సమాజ ఆమోదం లభించకపోవడాన్ని ఆమె గుర్తించింది. అందుకే తనలో కరుడుగట్టుకుపోయిన మూఢ విశ్వాసాలను తొలగించుకొని ముందడుగు వేసే సాహసం చేయలేకపోతుంది. ఈ కథలో రచయిత్రి స్త్రీలలో గాఢంగా ముద్ర వేసుకున్న మూఢవిశ్వాసాలనే సంకెళ్ళను తొలగించుకున్నప్పుడే వారి అభ్యుదయం మొదలవు తుందని కులాంతర వివాహం చేసుకున్న రుక్మిణి ద్వారా నిరూపించింది. సమాజంలో స్త్రీల విషయంలో పక్షపాత ధోరణితో ప్రతిపాదించిన ఆచారాలను, సంప్రదాయాలను పాటించాలని భావిస్తే వారి జీవితం సీత జీవితం మాదిరిగా ఉంటుందని కాబట్టి అభ్యుదయాన్ని ఆకాంక్షించే స్త్రీలు సంప్రదాయ సంకెళ్ళను తెంచుకోక తప్పదని నిరూపించిన కథ సంకెళ్ళు. స్థాయీ బేధం కథలో స్వార్థచింతనలతో సొంత పిల్లలను బలిపశువులను చేయడానికి పూనుకోవడం కనిపిస్తుంది.

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

మొత్తం మీద కోడూరి కౌసల్యాదేవి గారి చెట్టూ– ఛాయ కథా సంపుటిలోని కథలను కుటుంబ జీవన చిత్రణ అనే కోణంతో పరిశీలించినపుడు కుటుంబ వ్యవస్థలోను, వివాహ వ్యవస్థలోను స్త్రీ పురుషులకు ద్వంద్వ విలువలు ప్రమాణీకరించబడ్డాయని తెలుస్తుంది. అభ్యుదయాన్ని ఆకాంక్షించే మహిళలు సంప్రదాయ సంకెళ్ళను తెంచుకోవాల్సిన ఆవశ్యకతను అందించాయి ఈ కథలు.

**ఆధార గ్రంథాలు**

1. వెంకట సుబ్బయ్య వల్లంపాటి కథాశిల్పం, విశాలాంధ్ర, పబ్లిషింగ్ హౌజ్, హైద్రాబాద్,
2. కోడూరి కౌసల్యాదేవి – చెట్టూ– ఛాయ కథా సంపుటి నవజ్యోతి పబ్లికేషన్స్ విజయవాడ.
3. కాత్యాయని విద్మహే – మహిళా జనజీవన సమస్యలు మూలాల అన్వేషణ.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# పెంటపాడు మండలం గ్రామదేవతల జాతరలు వైద్య, పర్యావరణ విజ్ఞానం ఒక పరిశీలన

– Smt. M.N.V. Surya Kumari
Lecturer in Telugu
SKSD VGXPG Women's College
Tanuku, W.G.Dt..
ANV Ph.d. Scholer

– ఆచార్య ఎన్.వి. కృష్ణారావు
తెలుగు మరియు ప్రాచ్య భాషావిభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
949048173
email: vkraonarisetty@yahoo.com

**సారాంశం :**

పశ్చిమగోదావరిజిల్లా పెంటపాడు మండలంలో 22 గ్రామదేవతలు ఉన్నారు. వాటిలో ముత్యాలమ్మ, కట్లమ్మ నేత్రాలమ్మ, పెంట్లమ్మ, ముళ్ళమ్మ అత్యంత ప్రధానమైనవి. ఈ మండలంలో ప్రతీ గ్రామదేవతకు ఏడాదికి ఒకసారి జాతర జరుగుతుంది. సాధారణంగా జాతర అంటే కేవలం మతపరమైన వేడుకగా భావిస్తారు. కానీ ఈ జాతరలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలిస్తే వాటిలో అనేకశాస్త్ర, సాంకేతిక అంశాలు కనిపిస్తాయి. ముఖ్యంగా వైద్యశాస్త్రం, పర్యావరణశాస్త్రం, వ్యవసాయ సాంకేతిక విజ్ఞానం, శబ్దశాస్త్రంపై, ఖగోళశాస్త్రం వంటి అంశాలు ఈ జాతరలో అంతర్లీనంగా ఉన్నాయి. ఈ పరిశోధన పత్రంలో 2024–25 సంవత్సరంలో చేసిన క్షేత్ర పరిశోధన ద్వారా సేకరించిన 5 ప్రధానజాతరలలోని శాస్త్రీయ అంశాలను ప్రాచీన తెలుగు సాహిత్యంలోని పండితారాధ్య చరిత్ర, క్రీడాభిరామం, వసం రాజీయం వంటి గ్రంథాల ఆధారంగా పరిశీలించడం జరిగింది. గ్రామదేవతలు జాతరలు అనేవి మన పూర్వీకులు ఏర్పాటుచేసిన ప్రాచీన సైన్స్ ఫెయిర్స్ అని ఈ పత్ర నిరూపిస్తుంది.

**కీలకపదాలు :** పెంటపాడు, గ్రామదేవత, జాతర వైద్యవిజ్ఞానం, పర్యావరణశాస్త్రం, ప్రాచీన సాహిత్యం.

**ఉపోద్ఘాతం :**

ప్రాచీన తెలుగు సాహిత్యంలో జాతరల ప్రస్తావన 12వ శతాబ్దం నుండి కనిపిస్తుంది. పాల్కురికి సోమనాథుడు తన పండితారాధ్య చరిత్రలో కోటిపల్లి, మల్లిఖార్జున జాతరలను వర్ణిస్తూ అక్కడ జరిగే వైద్య శిబిరాలు గురించి వాయిద్యాలు గురించి రాశాడు. అలాగు శ్రీనాథుడు తన క్రీడాభిరామంలో వరంగల్, ఓరుగల్లు జాతరలో జరిగే కోలాటాలు, వాయిద్యాలు శబ్దం మీ ఉంటుందో వర్ణించాడు. జాతర అనే పదం సంస్కృతంలోని యాత్ర అనే పదం నుండి వచ్చింది. యాత్ర అంటే ఒక చోటునుండి మరొక చోటుకి వెళ్ళడం. గ్రామదేవతల జాతరలలో అమ్మవారిని ఊరేగించడం కూడా ఒక యాత్రే.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

పెంటపాడు మండలంలోని పశ్చిమగోదావరిజిల్లాలోని సస్యశ్యామలమైన మండలం. ఇక్కడ 22 గ్రామాలు 22 మంది అమ్మవార్లలో ముత్యాలమ్మ, కట్లమ్మ, నేత్రాలమ్మ, పెంట్లమ్మ, ముళ్ళమ్మ అత్యంత శక్తివంతమైనవిగా భావిస్తారు. ఈ మండలంలో జాతరలు వ్యవసాయక్యాలెండర్ ఆధారంగా జరుగుతాయి. అంటే పంటలు కోసిన తర్వాత వర్షాలు రాకముందు. వేసవిలో అంటువ్యాధులు వచ్చే సమయంలో జాతరలు జరుగుతాయి. ఇది యాధృచ్ఛికం

1. పెంటపాడు మండలంలోని 5 ప్రధానజాతరలలోని శాస్త్రీయ అంశాలను వెలికి తీయడం
2. ప్రతీ జాతరలోని ఆచారాలు వెనక ఉన్న వైద్య పర్యావరణ విజ్ఞానాన్ని పరిశీలించడం.
3. ప్రాచీన తెలుగు సాహిత్యంలో జాతరల గురించి ఉన్న శాస్త్రీయ దృక్పథాన్ని నిరూపించడం.
4. జానపద సంస్కృతిలో సైన్సు నేటితరానికి అందించడం.

## 3. జాతరలో వైద్య విజ్ఞానం

### 3.1 ముత్యాలమ్మ జాతర – జలమద్ది సాంకేతికత

ముత్యాలమ్మ జాతర ప్రతీసంవత్సరం వేసవిలో అంటే మార్చి, ఏప్రిల్ నెలలో జరుగుతుంది. వేసవిలో అంటువ్యాధులు, కలరా, టైఫాయిడ్ వంటి నీటిద్వారా వ్యాపించే వ్యాధులు ఎక్కువగా వస్తాయి. ఈ సమయంలోనే ముత్యాలమ్మ జాతర చెయ్యడం వెనుక ఒక పెద్ద రహస్యం ఉంది. జాతరలో అమ్మవారికి ముత్యాలు అంటే సున్నం, పసుపు, వేపాకులతో అలంకరణ చేస్తారు. తర్వాత ఆ సున్నం, పసుపు, వేపాకులను ఊరి చెరువులో కలుపుతారు. సున్నం అనేది కాల్షియం హైడ్రాక్సైడ్, ఇది నీటిలోని క్రిములను చంపుతుంది. పసుపులో కర్కుమిన్ యాంటిసెప్టిక్ పదార్థం ఉంటుంది. వేపాకులో యాంటీబయాటిక్ గుణాలు ఉంటాయి. ఈ మూడింటిని చెరువులో కలపడంవల్ల చెరువునీరు శుద్ధి అవుతుంది. ఇది నీటి వాటర్ ప్యూరిఫికేషన్ టెక్నాలజీకి ప్రాచీనరూపం. అంతేకాకుండా జాతర సందర్భంగా ఊరంతా శుభ్రం చేస్తారు. ఇళ్ళకు సున్నాలు వేస్తారు. ఇది నేటి స్వచ్ఛభారత్ కార్యక్రమంలాంటిదే. ప్రాచీన వైద్యగ్రంథం వసంత రాజీయంలో కూడా వేసవిలో చెరువులను శుభ్రం చెయ్యాలని ఉంది.

### 3.2 నేత్రాలమ్మ జాతర, నేత్ర వైద్యశిబిరం

నేత్రాలమ్మ అంటే కళ్ళను కాపాడే అమ్మ. ఈ అమ్మవారి జాతరలో కంటిజబ్బులు ఉన్నవారు ఎక్కువగా పాల్గొంటారు. జాతరలో అమ్మవారి ప్రసాదంగా కాటుక ఇస్తారు. ఈ కాటుకను పసుపు, తేనె ఉసిరికాయ, ఆముదంతో తయారుచేస్తారు. ఆయుర్వేదంలో దీనిని అంజనం అంటారు. అంజనం కంటిలోని క్రిములను చంపి చూపును మెరుగుపరుస్తుంది. ఈ కాటుక తయారీవిధానం 14వ శతాబ్దపు తెలుగు వైద్యగ్రంథం వసంతరాజీయంలో ఉంది.

## 4. జాతరలలో పర్యావరణ, వ్యవసాయ విజ్ఞానం

### 4.1 పెంట్లమ్మజాతర – సేంద్రీయ వ్యవసాయం

పెంట అంటే సారవంతమైన జాతర పశువుల ఎరువు, పెంటపాడు అనే పేరు పెంట అనే పదం నుండి వచ్చింది. అంటే సారవంతమైన ... అని అర్థం పెంట్లమ్మ ఈ మండలానికి ఇలవేల్పు ఈ జాతర సంక్రాంతి తర్వాత, పంటలు కోసిన తర్వాత జరుగుతుంది. జాతరలో రైతులు తమ పొలంలోని బురద, పశువులు, ఎరువును తెచ్చి అమ్మవారి వద్ద పోస్తారు. పూజారి దానిని మంత్రించి తిరిగి ప్రసాదంగా ఇస్తారు. రైతులు ఆ ప్రసాదాన్ని తీసుకొని వెళ్ళి తమ పొలాల్లో చల్లుకుంటారు. ఇది నేటి కంపోస్టింగ్ ఆర్గానిక్ ఫార్మింగ్ టెక్నాలజీ పంట కోసిన తర్వాత భూమికి తిరిగి సారం ఇవ్వడం అనే సైన్స్ ఇందులో ఉంది. ప్రాచీన వ్యవసాయ గ్రంథం లోకోపకారంలో భూమికి ఎరువు వెయ్యడం గురించి వివరంగా ఉంది.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

### 4.2 కట్లమ్మ జాతర – జీవపు కంచె సాంకేతికత

కట్ల అంటే ఊరి పొలిమేర, గట్టు, కట్లమ్మ ఊరి సరిహద్దులో ఉండి ఊరిని కాపాడే దేవత. ఈమెకు గుడి ఉండదు. ఒక బండరాయి లేదా జిల్లేడు చెట్టు కిందనే ఉంటుంది. జాతరలో ఊరిచుట్టూ ముళ్ళ కంచెలువేసి, వేప, జిల్లేడు, తుమ్మికొమ్మలు, నాటుతారు. ఇది బయోఫెన్సింగ్ కంటే ఎంతో మంచిది. పర్యావరణానికి హాని చెయ్యదు. పంటకోతలకు ముందు ఈ జాతర చెయ్యడంవల్ల పంటలు భద్రంగా ఉంటాయి.

### 4.3 ముళ్ళమ్మ జాతర – ప్రతిఘటన శక్తి

ముళ్ళమ్మ జాతరలో భక్తులు ముళ్ళపై నడవడం, ముళ్ళతో చేసిన ఉయ్యాలలో ఊరేగటం, నోట్లో ముళ్ళు గుచ్చుకోవడం వంటి విన్యాసాలు చేస్తారు. ఇది చూడడానికి భయంకరంగా ఉన్నా దీని వెనుక ఒక వైద్యరహస్యం ఉంది. పాదాలు కింద అనేక నరాలు... ఉంటాయి. ముళ్ళు గుచ్చుకోవడంవల్ల ఆ నరాలపై ఒత్తిడిపడి రక్తప్రసరణ పెరుగుతంది. ఇది నేటి ఆక్యుపంక్చర్, రిఫ్లెక్సాలజి థెరపీకి మూలం. దీనివల్ల శరీరంలో రోగనిరోధకశక్తి పెరుగుతుంది.

### 5. జాతరలో శబ్ద, ఖగోళ విజ్ఞానం

### 5.1 శబ్దశాస్త్రం:

పెంటపాడు మండలం, జాతరలలో డోలు, తప్పెట, శంఖం, డప్పు, గంగిరద్దుల వాయిద్యాలు వాయిస్తారు. డోలుశబ్దం తక్కువ ఫ్రీక్వెన్సీ కలిగిన శబ్దం, ఇది 2 కిలోమీటర్లు అనిపిస్తుంది. ఈ శబ్దంవల్ల భూమిలోని క్రీడాభిరామంలో వరంగల్, జాతరలో డోళ్ళ శబ్దం ఎలా ఉంటుందో, అది శత్రువుల గుండెల్లో ఎంత భయాన్ని కలిగిస్తుందో వర్ణించాడు. శంఖం ఊదడంవల్ల ఊపిరితిత్తులు శుభ్రం అవుతాయి. ఇది ప్రాంగణంలాంటిది.

### 5.2. ఖగోళ విజ్ఞానం

ప్రతీ జాతర ఒక నక్షత్రం ఆధారంగా జరుగుతుంది. ఉదాహరణకు ముత్యాలమ్మ జాతర కృత్తిక నక్షత్రంలో, పెంట్లమ్మ జాతర రోహిణీ నక్షత్రంలో, ముళ్ళమ్మ జాతర మఖ నక్షత్రంలో జరగుతుంది. రైతుల నక్షత్రాలను బట్టి విత్తనాలు వేసేవారు. పంటలు కోసేవారు. ఇది ప్రాచీన ఖగోళశాస్త్రం. క్యాలెండర్ సైన్స్, నక్షత్రాలగమనం ఆధారంగా వాతావరణాన్ని అంచనా వేయడం అనేది నేటి వాతావరణ శాస్త్రానికి మూలం. ప్రాచీన తెలుగు సాహిత్యంలో నక్షత్రాల గురించి, వాటి ప్రభావం గురించి చాలాచోట్ల ప్రస్తావన ఉంది.

### 6. ప్రాచీన సాహిత్యంలో జాతరల ప్రస్తావన :

పాల్కురికి సోమనాథుడు పండితారాధ్య చరిత్రలో కోటిపల్లి జాతరను వర్ణిస్తూ అక్కడ జరిగే సంత, వైద్య మొక్కల అమ్మకం, వాయిద్యాలు గురించి రాశాడు. ఇందులో జాతర అనేది ఒక సామాజిక, ఆర్థిక, శాస్త్రీయకేంద్రంగా కనిపిస్తుంది. శ్రీనాథుడు క్రీడాభిరామం ఓరుగల్లు జాతరలో జరిగే కోలాటాలు, వాటిలోనిలయ, తాళం గురించి రాశాడు. ఇది శబ్దశాస్త్రానికి సంబంధించినది. బమ్మెర పోతన భాగవతంలో కూడా జాతరలలో చేసే పూజలలో పసుపు, కుంకుమ, వేపాకు వాడడం గురించి ఉంది. ఇది వైద్య విజ్ఞానానికి సంబంధించినది.

### ముగింపు :

కాబట్టి పెంటపాడు మండలంలోని ముత్యాలమ్మ, కట్లమ్మ, నేత్రాలమ్మ, ముళ్ళమ్మ వంటి 22 గ్రామాల దేవతలు జాతరలు కేవలం మతపరమైన వేడుకలు కావు. అవి మన పూర్వీకులు ఏర్పాటుచేసిన పర్యావరణ పరిరక్షణ కేంద్రాలు, వైద్య శిబిరాలు. వ్యవసాయ పరిశోధన కేంద్రాలు, శబ్దవాణి ప్రయోగశాలలు, ప్రతీ ఆచారం వెనుక ఒక శాస్త్రీయ కారణం ఉంది. చెరువును శుభ్రం చెయ్యడం, పొలాలకు ఎరువు వెయ్యడం, కంటికి కాటుక పెట్టడం, ముళ్ళపై నడవడం, డోలు వాయించడం, నక్షత్రాలను చూడడం – ఇవన్నీ సైన్స్ లో భాగాలే.

ప్రాచీన తెలుగు సాహిత్యంలో శాస్త్రవిజ్ఞానం లేదు అనేవారికి పెంటమండలం జాతరలే గొప్ప సమాధానం. ఈ జాతరలను పరిరక్షించడం ద్వారా మనం మన శాస్త్రీయ వారసత్వాన్ని, పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఈ 22 గ్రామదేవతల జాతరలపై మరింత పరిశోధన జరిగి, వాటిని యునెస్కో వారసత్వ జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉంది.

**ఆధార గ్రంథాలు :**

1. పరిశోధన – పెంటపాడు మండలంలోని ఐదు గ్రామాలలో 2024–25లో చేసిన ఫొటోలు, వీడియోలు
2. పాల్కురికి సోమనాథుడు పండితారాధ్య చరిత్ర తెలుగు విశ్వవిద్యాలయం ప్రచురణ.
3. శ్రీనాథుడు – క్రీడాభిరామం తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురణ.
4. బిరుదరాజు రామరాజు – తెలుగు జానపద గేయ సాహిత్యం నవ్య పరిషత్
5. వంసతరాజీయం – ప్రాచీన తెలుగు వైద్య గ్రంథం ఆంధ్రప్రదేశ్ ప్రాచ్యలిఖిత భాండాగారం.
6. లోకోపకారము – వ్యవసాయశాస్త్ర గ్రంథము తెలుగు అకాడమీ
7. పశ్చిమగోదావరిజిల్లా, గెజిట్
8. ఆర్.వి.ఎస్. సుందరం ఆంధ్రుల జానపద విజ్ఞానం.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# రాజావాసిరెడ్డి మల్లీశ్వరి గజళ్ళు స్వీయ అంతరంగ ఆవిష్కరణ

– పరిశోధకుడు : **పెనుగుర్తి కామేశ్వరరావు**
పర్యవేక్షకులు: **ఆచార్య ఇరపని మాధవి.**
తెలుగు మరియు ప్రాచ్య భాషా విభాగం
ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం
6302717647.

**(Abstract):**

రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి గజల్లలో వ్యక్తి అంతరంగంలోని భావోద్వేగాలు, ఆత్మపరిశీలన, ప్రేమ, విరహం, ఒంటరితనం, జ్ఞాపకాలు, ఆశలు, నిరాశలు వంటి అనేక అనుభూతులు సున్నితంగా ఆవిష్కరించబడతాయి. గజల్ ప్రక్రియకు సహజమైన భావసాంద్రత, సంక్షిప్తత, ప్రతీకాత్మకతలను ఆధారంగా చేసుకుని కవయిత్రి తన అంతరంగ అనుభవాలను వ్యక్తీకరిస్తారు. ముఖ్యంగా స్త్రీగా తన అనుభవ ప్రపంచాన్ని, భావ సంఘర్షణలను, వ్యక్తిత్వ అన్వేషణను గజల్ రూపంలో వ్యక్తపరచడం గమనించదగిన అంశం. వ్యక్తిగత అనుభూతులుగా ప్రారంభమైన ఈ భావాలు పాఠకుల సామూహిక అనుభవాలతో అనుసంధానమై విశాలమైన మానవీయతను సంతరించుకుంటాయి. ఈ పరిశోధనా వ్యాసం మల్లీశ్వరి గజల్లలోని స్వీయ అంతరంగ ఆవిష్కరణను, దాని భావపరమైన మరియు శైలీపరమైన ప్రత్యేకతలను విశ్లేషించడమే ప్రధాన ఉద్దేశంగా కలిగి ఉంది.

**కీలక పదాలు**: రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, గజల్, స్వీయ అంతరంగం, ఆత్మపరిశీలన, భావోద్వేగం, స్త్రీ అనుభూతి, ప్రేమ, విరహం.

**ఉపోద్ఘాతం:**

'గజల్' అనే పదానికి అరబిక్ లో 'ప్రేమ సంభాషణ' అని అర్థం. ఉర్దూ ఉచ్చారణ 'గ–జల్'. గజల్ అనే పదం గజాల్, గజాలా అనే టర్కీ పదం నుండి ఉద్భవించింది. గజాలా అంటే 'మృగనయని' (జింక కన్నుల కలది) అని అర్థం. గజల్ అనేది ఒకే ఛందస్సు (మీటర్) మరియు ఒకే ప్రాస (రదీఫ్) కలిగిన, ఐదు లేదా అంతకంటే ఎక్కువ ద్విపదల (షేర్లు) క్రమంతో కూడిన కవితా రూపం. 7వ శతాబ్దంలో అరబ్బీ కసిదా (qasida) కవిత్వంలో భాగంగా ప్రారంభమైంది. క్రీ.శ. 10 వ శతాబ్దంలో 'ఇరాన్' లో గజల్ అనే పదం ఉద్భవించింది. గజల్ అనే పదం మొదట అరబ్బీ భాషా పదం, తరువాత పారశీకం నుండి ఉర్దూ లోకి, ఉర్దూ నుండి తెలుగులోకి వచ్చింది. భారతదేశంలో 'అమీర్ ఖుస్రో' గజల్ ను ప్రారంభించాడు. భారతదేశంలో గజల్ కవులు అయిన మీర్జా గాలిబ్, మహ్మద్ ఇక్బాల్ అనేవారు పార్శీ, ఉర్దూలో రాసి, ప్రచారం చేశారు.

గజల్ ప్రత్యేక లక్షణాలు:ఇది 'మాత్రా'–ఛందస్సులో ఉంటుంది. గజల్ లో కనీసం 05 షేర్లు ఉంటాయి. ఇవి 07,09,11 ఇలా గజళ్ళన్నీ బేసి సంఖ్యలో ఉంటాయి. ఒక పాదాన్ని మిస్ర అంటారు. రెండు మిస్రాలను షేర్ అంటారు. గజల్లో ఉండే మొదటి షేర్ (Sher) ని "మత్లా అంటారు (మత్లా అనగా 'ఆకాశం' అని అర్థం). గజల్లో ఉండే చివరి షేర్ (Sher) ని 'మక్తా' అంటారు (మక్తా అనగా 'భూమి' అని అర్థం). చివరి షేర్లో 'కవినామ ముద్ర' ఉంచడాన్ని 'తఖల్లుస్' అంటారు. గజల్ ని సరి సంఖ్యలో ఉండే చివరి పదానికి ముందుండే ప్రాసతో కూడిన పదాలను ఖాఫియా అంటారు. ఖాఫియా తర్వాత ఉండే పదాన్ని రదీఫ్ అంటారు.

**కవయిత్రి పరిచయం:**

కవయిత్రిగా, రచయిత్రి, బాల సాహిత్యవేత్తగా, గజల్ కవయిత్రిగా, గజల్ గాయనిగా, వ్యాసకర్తగా, లేఖా సాహిత్య వేత్తగా, పరిశోధకురాలిగా, విమర్శకురాలిగా పేరుగాంచిన రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి గారు పేరుగాంచారు. ఈమె స్వస్థలం మైనేనివారిపాలెం, రేపల్లె తాలూకా, గుంటూరు జిల్లా. ఈమె రచనలు తేనె వానలు, తేనె చినుకులు, రెల్లుపూలు, అమ్మపాట, బొమ్మల కొలువు, ఇంద్ర ధనుస్సు, నేనెవరిని అలాగే తిరిగి వచ్చిన వసంతం "శ్వేత", "ముదిర" (వచన కవితా సంపుటాలు) మరియు భాషకు సంబంధించినవి పదాల పరిమళాలు, ఒక్క పదం అర్థాలెన్నో– 1, 2 భాగాలు(నానార్థ పద వివరణాత్మక వ్యాసాలు ), నుడి – గుడి ( భాషా సాహిత్య పరిశోధనాత్మక వ్యాసాలు), పదంలో పదం ( Fictional Dictionary ), చిన్న పదాలు ( అంత్య ప్రాసలతో కూడిన చిన్న చిన్న గేయాలు ). గజళ్ళ సంపుటాలు – మోహన, మల్లియలు, నిరాతప, వరాళి, వలపు, కైరవి, ఆది, సింజి, కలికి, నే మొదలైనవి.

**పురస్కారాలు:**

2018లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉగాది సాహితీ పురస్కారం, విశిష్ట సాహితీ సేవా పురస్కారం, బాల సాహితీ పరిషత్ జ్ఞాపిక, బొమ్మల కొలువుకి ఉత్తమ గ్రంథ పురస్కారం, కొలకలూరి విశ్రాంతమ్మ జాతీయ భాషా సాహిత్య ఉత్తమ పరిశోధనాత్మక గ్రంథం, విశిష్ట మహిళా రత్న పురస్కారం, గిడుగు రామమూర్తి పంతులు ఫౌండేషన్ ఉత్తమ గ్రంథ పురస్కారం (నుడి గుడికి), గురజాడ ఫౌండేషన్ సాహితీ పురస్కారం, యువ కళావాహిని ఎక్సెల్సీ అవార్డు, గజల్ క్వీన్ పురస్కారం మొదలైనవి.

**స్వీయ అంతరంగ ఆవిష్కరణ భావన:**

'స్వీయ అంతరంగ ఆవిష్కరణ' అంటే వ్యక్తి తనలోని భావాలను, ఆలోచనలను, అనుభూతులను, సంఘర్షణలను, ఆశలను, నిరాశలను తనకు తానే పరిశీలించుకొని వాటిని వ్యక్తీకరించడం. ఇది కేవలం వ్యక్తిగత భావప్రకటన మాత్రమే కాదు; వ్యక్తి తనను తాను అర్థం చేసుకునే ఒక ఆత్మపరిశీలనా ప్రక్రియ.

కవికి అంతరంగం సృజనకు ప్రధాన ఆధారం. బాహ్య ప్రపంచంలో ఎదురయ్యే సంఘటనలు కవి మనసులో కలిగించే స్పందనలు గజల్ రూపంలో వ్యక్తమవుతాయి. ఈ విధంగా అంతరంగ అనుభూతి కవిత్వంగా రూపాంతరం చెందుతుంది.

"నా కనునీరే నా తోడై నను నడిపిస్తుంది ఇలా విషాదమేగా నా జతై నను గెలిపిస్తుంది ఇలా"

ఇందులో ప్రధానంగా, కన్నీరు తోడై నడిపించడం అని రాశారు రచయిత్రి గారు. అంటే జీవితంలో బాధ, విచారం కూడా ఒక మార్గదర్శిలా మనకు ఒక తెలివిని, అనుభవాన్ని ఇస్తాయి అని చెప్పచ్చు. కన్నీళ్ళు బలహీనత కాదు మనల్ని ఉన్నతంగా తీర్చిదిద్దడానికి మెట్లుగా (సోపానాలుగా) ఉంటాయి అని భావన. అలాగే రెండో పాదంలో విషాదం మనతో ఉంటేనే దాన్ని అధిగమించాలని పోరాటం పుడుతుంది. ఆ పోరాటమే చివరకు విజయాన్ని ఇస్తుంది. ఇందులో ప్రధాన ఉద్దేశ్యం, బాధే మార్గదర్శి, విషాదమే గెలుపు సాధనం. ఇది జీవిత సత్యాన్ని చూపిస్తుంది. అంటే చీకటిలోనే వెలుగు దాగుందని, దుఃఖమే తుది లక్ష్యం కాదని చెబుతుంది. అంతర్లీనంగా ఇందులో చెప్పబడింది. ఏమిటంటే, జీవితంలో ప్రతీ కష్టం ఒక పాఠం. ఆ పాఠం మనిషిని ముందుకు నడిపిస్తుంది. విషాదం మనల్ని బలహీనుల్ని చేయదు. బదులుగా మన సంకల్పాన్ని పదును పెడుతుంది. మొత్తానికి రచయిత్రి గారు, "దుఃఖమే విజయానికి మెట్టు" అని చెప్పకనే చెప్పారు. బాధను అర్థం చేసుకుని దాన్ని అనుకూలంగా మార్చుకోగలిగితే నిజమైన విజయం సాధ్యమని ఈ షేర్ చెబుతుంది.

మల్లియలు అనగా 'మల్లెపూలు: ఇవి గ్రీష్మ ఋతువు లో పూస్తాయి. గ్రీష్మములో వచ్చే మల్లియలు ఉపశమనాన్ని, హాయిని కలిగిస్తాయి. పరిసరాలను పరిమళ భరితం చేస్తాయి.

ఘుమఘుమలాడుతున్న మల్లెల అక్షర సుగంధంలో కొన్ని గజళ్ళను పరిశీలిద్దాం.

"నను నీవు పిలువు పిలవక" అనే గజల్లో

"నను నీవు పిలువు పిలవకపో నాకు మాత్రం పిలుస్తున్నట్లే ఉంటుంది. నను నీవు వలచావో లేదో నాకు మాత్రం వలపున్నట్లే ఉంటుంది"."

ఇందులో, మనం ఒకరిని గాఢంగా ప్రేమించినప్పుడు వారు చూసినా, మాట్లాడినా చాలు అనుకుంటాము. వారు కూడా మనల్ని తిరిగి ప్రేమిస్తే బాగుంటుంది అని కోరుకుంటాం. ఆ నిరీక్షణలో బ్రతికేస్తాం. అలాంటి నిరీక్షణ లో ఉన్నప్పుడు వారు (ప్రేమించిన అమ్మాయి /అబ్బాయి) చూడకపోయినా, పిలవకపోయినా పిలిచినట్లే ఉంది అని మొదటి షేర్ లో గమనించవచ్చు.

'రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, మోహన, పుట.69

★ రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, మల్లియలు, పుట 77

ఇక రెండవ షేర్ లో, నీవు నన్ను ప్రేమించావో లేదో నాకు తెలీదు కానీ నాకు మాత్రం నువ్వు నన్ను ప్రేమిస్తున్నావు అనే అనిపిస్తుంది.

**నిరాతప:**

'నిరాతప' అంటే రాత్రి అని అర్థం. ఇది మాత్రా ఛందస్సులోనే రాయబడిన గజళ్ళలో భాషా పటుత్వము, అరుదైన కాఫియా పదాల ప్రయోగము విలక్షణ శైలీ విన్యాసం, లలిత పద ప్రయోగం, లోతైన భావార్ధ సౌందర్యం, కొత్త పదబంధాలు మొదలైన ఎన్నో సొబగులతో నిండిన గజళ్ళతో ఉన్నది ఈ నిరాతప.

"వెన్నెలొస్తుందంటే చాలు" అనే గజల్లో–

"వెన్నెలొస్తుందంటే చాలు నా చీకటి కళ్ళు నిక్కబొడుచుకుంటున్నాయి. హేమంత హేమంతాలలో నా కళ్ళు అశ్రువుల్నే దాచుకుంటాయి":

**వలపు:**

'వలపు'– ఇది అందమైన తెలుగు పదం. ఇప్పటి వారికి ఈ పదం అంతగా తెలిసిఉండక పోవచ్చు. ఈ మాట ఎందుకన్నానంటే ఒకప్పుడు వాడబడిన వస్తువులు, వాటి పేర్లు ఇప్పుడు మరుగున పడిపోయాయి. అలాగే ఒకప్పుడు వాడిన పదాలు కొన్ని నేడు వాడుకలో లేవు కదా... 'వలపు' ఉన్న పదానికి అనేక పర్యాయపదాలలో అందరికీ బాగా తెలిసిన 'ప్రేమ' ఉన్న పదం ఒకటి. అయితే ఈనాడు ప్రేమ ఉన్న పదం ఎంత విలువ తగ్గిపోయిందో తెలుసు కదా..! ఈ కాలంలో ప్రేమ.. ప్రేమ అని ఎన్ని సార్లన్నా ఏ పులకింతలేదు. నిజానికి స్త్రీ, పురుషులకు తెలియకుండానే వారి హృదయాలను హృదయాంతరాలను స్పృశించి ఉద్వేగ భావనలతో వారి మనశ్శరీరాలను ఝుల్లుమనిపించి కదిలించి, కుదిలించి అందమైన భావనగా మార్చి, జీవితాలను సఫలమో, విఫలమో చేసేదే వలపు. ఈమె దృష్టిలో బతుకును ప్రభావితం చేసే నిజమైన విలువైన "వలపు" ను చవి చూడనివాడు, పంచనివాడు, పొందనివాడు వ్యర్థుడు. అందులో ఒకటి– నీ వల్లే జంటనై.

"నీ వల్లే జంటనై కర్పూరంలా కరిగిపోయాను ఐనా కలిగిందేమి భ్రాంతి తప్ప నీ వల్లే ఫలించక ఒంటరినై ఒలికిపోయాను ఐనా దొరికిందేమి క్లాంతి తప్ప"4

భ్రాంతి: వాస్తవానికి అక్కడ ఏమీ లేకపోయినా ఏదో ఉన్నట్లు లేదా జరుగుతున్నట్లు ఇంద్రియాలకు తప్పుగా అనిపించే మానసిక స్థితి.

ఆద: 'ఆద' అంటే మనసు. ఆద అంటే బాధ. "అవసరాల లోకం" అనే గజల్లో–

'రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, నిరాతప, పుట 87

'రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, వలపు, పుట 36

"ఆశ నిరాశల మడుగులలో అలజడి అడుగు జాడలలోన నిస్స్పృహ నిస్సత్తువయే గడియలు నిలవక రాలేదెప్పుడో""

"ఐదువేళ్ళు కలిసుంటే" అనే గజల్లో –

"మనసారా ముద్దుమాట మాట్లాడలేని మనములెందుకో మరి మధురమౌ పలుకు పలుకక మధువులేని మరీచికలె జనం కదా"

సింజి: 'సింజి' గురించి చెప్పాలంటే... మువ్వ కున్న అనేకానేక పేర్లలో 'సింజి' ని ఒకటి. మువ్వలు చేసే నాదాన్నే 'సింజి' అంటారు. ఇందులో మువ్వలాంటిదే మన గుండె కూడా.. మువ్వ మోగినంత సేపు అది భిన్నానుభూతులతో ఉద్భవింపచేస్తుంది. మోగినప్పుడు దాని అందం గాలి కూడా విస్తరింపబడుతుంది. మనిషి గుండె ఆడినంతవరకే ఆ మనిషి శివం ఆడకపోతే శవం.

"వారు వీరు మీరంటూ మనములో ఏకీభావమే లేని ఏహ్యాభావంలో ఏకాకులై ఎవరికి కాక ఎడారులైనా ఎన్ని ఆదల బజారులో ఏమో "7

నే: 'నే' అనే గజల్ సంపుటిలో ప్రకృతి, ప్రేమ, అందం, ఆనందం ఇలా అన్నింటిని ఒక్కొక్కటిగా చేసి ఆత్మానుభూతి పొంది ఆ సౌందర్యాన్ని కొన్ని వర్ణనలను ఆవిష్కరించడం జరిగింది. "ఔనన్నా కాదన్నా" అనే గజల్లో

"రాగ ద్వేష చెరలాటల నేనో నిజమైన పావునైనా ప్రేమోన్మాద ఉద్వేగాల చలియించు రథకేళి నా ఖేత""

**ముగింపు:**

రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి గజళ్లను పరిశీలించినప్పుడు మానవ మనస్సు యొక్క సున్నితమైన కోణాలు సహజమైన కవితా వ్యక్తీకరణగా రూపుదిద్దుకున్నట్లు తెలుస్తుంది. అనుభవం, అనుభూతి, జ్ఞాపకం, నిరీక్షణ వంటి అంశాలు ఆమె కవితా దృష్టిలో ప్రత్యేకమైన స్థానాన్ని పొందాయి. వ్యక్తిగత భావజాలాన్ని మాత్రమే కాకుండా, సమాజంలో స్త్రీ ఎదుర్కొనే అనుభవాలను కూడా ఆమె రచనలు స్పృశిస్తాయి.

సరళమైన పదప్రయోగం, భావగాఢత, ప్రతీకాత్మకత, సున్నితమైన వ్యక్తీకరణ ఆమె గజళ్లకు ప్రత్యేక ఆకర్షణను కలిగిస్తాయి. అంతర్ముఖ దృష్టితో సాగిన ఈ రచనలు పాఠకుడిలో ఆలోచనను రేకెత్తిస్తూ, తన అనుభవాలను తాను పరిశీలించుకునే అవకాశం

'రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, ఆది, పుట 101

"రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, ఆద, పుట 39

'రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, సింజి, పుట 79

రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి, నే, పుట 19కల్పిస్తాయి. ఈ విధంగా మల్లీశ్వరి గజళ్లు వ్యక్తి మనోభావాలను సాహిత్య రూపంలో ఆవిష్కరించడమే కాకుండా, మానవీయ విలువలను కూడా ప్రతిఫలింపజేస్తాయి.

కాబట్టి ఆమె గజల్ సాహిత్యం ఆధునిక తెలుగు కవితా ప్రక్రియలో ఒక ప్రత్యేకమైన భావప్రవాహంగా గుర్తించదగినది. స్వీయ అనుభవం నుంచి విశ్వమానవ అనుభూతి వరకు విస్తరించే ఆమె కవితా ప్రయాణం పాఠకులను ఆత్మపరిశీలన వైపు నడిపించే శక్తిని కలిగి ఉంది.

## References:

1. రాజా వాసిరెడ్డి మల్లీశ్వరి గజల్ రచనలు.
2. తెలుగు గజల్ సాహిత్యానికి సంబంధించిన విమర్శా గ్రంథాలు.
3. ఆధునిక తెలుగు కవిత్వంపై వెలువడిన పరిశోధనా వ్యాసాలు.
4. తెలుగు సాహిత్య విమర్శకు సంబంధించిన ప్రామాణిక గ్రంథాలు.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# కాలాతీత వ్యక్తులు నవల – నేటి స్త్రీవాదపు జీవనాదం

– డా. జి. రవికుమార్
తెలుగు శాఖాధ్యక్షులు
ప్రభుత్వ డిగ్రీ కళాశాల – పురుషులు, శ్రీకాకుళం
చరవాణి: 94935577863

స్వాతంత్ర్యానంతరం వచ్చిన పంచమహా కావ్యాల వంటి అయిదు నవలల్లో 'కాలాతీత వ్యక్తులు' ఒకటి. (చివరకు మిగిలేది, అసమర్థుని జీవయాత్ర, అల్పజీవి, అతడూ–ఆమె ఇతరములు) ఈ నవలను డా.పి.శ్రీదేవి 1957లో రాయగా 1958లో తెలుగు స్వతంత్ర అనే పత్రికలో ధారావాహికగా ప్రచురితమయింది. ఒక గొప్ప నవలకు ప్రధాన లక్షణాలుగా చెప్పుకునే సంక్లిష్ట జీవితము, సజీవ పాత్రలు – వాటి మధ్య సంఘర్షణలు, పాత్రలు పరిణామం చెందే క్రమం తద్వారా సామాజిక మార్పును సూచించే సందేశం, తాత్త్వికత వగైరాలన్నీ ఈ నవల ద్వారా అందించే ప్రయత్నంలో రచయిత్రి సఫలీకృతులయ్యారు.

**ఉపోద్ఘాతం:**

ఆంధ్రదేశంలో వెనుకబడిన ప్రాంతంలోని ఒక నగర కేంద్రంగా సాగిన కథా నేపథ్యంతో స్వాతంత్ర్యానంతర పదేళ్ళకాలంలో రాయబడిన నవల ఇది. నవలలోని పాత్రలు ఇందిర కల్యాణి వసుంధర, ప్రకాశం, కృష్ణమూర్తి, చక్రవర్తుల మధ్య తరగతి జీవితంలోని కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు వ్యక్తుల మమకారాల్ని చంపేసే వైనం, పతనమౌతున్న సంప్రదాయ విలువలు, నవనాగరిక ఆశలు ఈ నేపథ్యంలో చదువు, ఉద్యోగం కోసం ఇల్లు విడిచి బయటి ప్రపంచంలో అడుగిడిన మధ్య తరగతి మరియు క్రింది వర్గాలకి చెందిన ఆడపిల్లలు ఏ విధంగా నెగ్గుకు రాగలరు? చితికిపోయిన వారి కుటుంబ ఆర్థిక స్థితి గతుల ప్రభావం వీరిపైన ఎలా ఉంటుంది? అనే ప్రశ్నలపై సాగే ఈ నవలలోని ఇందిర పాత్ర అనవసర నియమాలను నిరసిస్తూ, పురుషాధిక్యతను ప్రతిఘటిస్తూ తనపై నిత్యం జరుగుతున్న సామాజిక అత్యాచారాలపై పోరాటం చేసే స్త్రీశక్తి ప్రారంభ దశకు ప్రతినిధిగా దర్శనమిస్తుంది.

శ్రీశ్రీ ఒక సందర్భంలో 'బతుకు' అన్న ప్రశ్నకు చావకు – జీవించు అని సమాధానమిచ్చినట్లు నవలలోని పాత్ర ఇందిర కూడా "జీవితాన్ని జీవించాలి! ధైర్యంగా పోరాటంగా అంటుంది. ఏ స్థితిలోనూ నా వ్యక్తిత్వాన్ని చంపుకోను! అనగల్గిన తాత్త్విక ధీరజ్ఞత – ఈనాటి స్త్రీ నేర్చుకోవాలనే స్ఫూర్తిని అందించే ప్రయత్నం చేస్తుందీ నవల.

**పాత్రల మనస్తత్వ విశ్లేషణ:**

కాలాతీత వ్యక్తులు నవలలోని ముఖ్యమైన పాత్రలు నాలుగు. అవి ఇందిర, ప్రకాశం, కళ్యాణి, కృష్ణమూర్తి. నవలలోని కథాగమనమంతా వీరి స్వభావ చిత్రీకరణ, వివిధ సన్నివేశాల్లో వీరు ప్రవర్తించిన తీరు ఆధారంగానే సాగుతుంది. వసుంధర డాక్టర్ చక్రవర్తులు సహాయక పాత్రలుగా కనిపిస్తారు.

**1. ప్రకాశం:**

నవలలోని కథానయకుడు అనడానికి వీలులేని మామూలు సాదాసీదా మనిషి. నిజానికి ప్రకాశం భీరువు. అందరి యువకుల్లాగే అవకాశవాది! సుఖవాది! ఏ రకమైన కష్టం లేకుండా జీవితం ఒక వరంలాగా తన చేతుల్లోకి వచ్చి పడాలనే కోరిక కలవాడు! పోరాటం, ప్రతిఘటన అంటే వెన్ను చూపేవాడు. సహజంగానే ప్రకాశానికి ఇందిర నచ్చదు. కాని ఇందిర ప్రకాశంతో ఎప్పుడూ అంటుంది. "ఇలాకాదు బ్రతికే విధానమంటూ పిరికితనం, అణచివేసిన ఆశలు గల ప్రకాశంలో – కొత్త చిగురులేవో వేయాలనే అన్నివిధాలా నన్ను ఏకాకిగా విడిచిపెట్టారు" అని రోదించే ప్రకాశానికి నేనెక్కడికి పోతాను! నువ్వు నా వాడివి! అంటూ మధురంగా కవ్విస్తూ ప్రకాశాన్ని వదిలిపెట్టదు.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

మేనమామ దాష్టీకం, ఆధిపత్యం, స్వార్థం కలిసి ప్రకాశాన్ని అసమర్థుడిని చేశాయి. బొత్తిగా చేవలేని వాడని ఎలా బ్రతుకుతాడోనని వాళ్ళమ్మ అనేది. వీడిది పిరికి గుండె అని మావయ్య తీర్పు. కాని ఆ పిరికితనం వెనక ఒక మంచి మనిషి ఉన్నాడని గుర్తించినది మాత్రం ఇందిర.

**2. కృష్ణమూర్తి:**

కృష్ణమూర్తి కొద్దిగా లోవెలుగు వున్న పాత్ర! సుఖవాదిగా జీవితాన్ని మొదలుపెట్టి వసుంధర, ఇందిరలాంటి గొప్పవ్యక్తుల సహచర్యంతో క్రమంగా తన వ్యక్తిత్వంలో మార్పును స్వాగతించిన పాత్ర. ఒకరకంగా చక్రవర్తి దృష్టిలో నీతికీ, అవినీతికీ అతీతంగా బతికేసే దివ్యమైన వ్యక్తి. జీవితంలో పెద్ద ఆశలు గాని, ఆశయాలు గాని లేని పాత్ర. అలాంటి కృష్ణమూర్తి తన వలన ఉపకారం పొంది కూడా తన మీద నిందలు వేసే గుణం కల ఇందిరను, ఆమె తండ్రిని చూసి లోకం ఇలా ఉంటుందా అనుకుంటాడు. తర్వాత కళ్యాణి కూడా తనలాగే ఇందిర బాధితురాలని గ్రహించి ఆమె సంస్కారాన్ని చూసి చలించిపోయాడు. కళ్యాణి స్నేహితురాలైన మరోపాత్ర వసుంధర హృదయ సంస్కారాన్ని చూసి అచ్చెరువొంది అతని ప్రవర్తనలో మార్పు రాసాగి మానవతా విలువలవైపు పయనించింది.

అదే సమయంలో ఇందిర అతన్ని లోబరుచుకుంది. ఆమె పట్ల అసహ్య భావన ఉన్నప్పటికీ ఇందిర తన గురించి తన జీవన పద్ధతి గురించి ధైర్యంగా చెప్పడంతో ఆమె వ్యక్తిత్వానికి ఆశ్చర్యపడి ఇందిరకు దారి చూపడం ద్వారా ఒక గొప్పవ్యక్తిగా జీవించే అవకాశం కల్గించవచ్చని భావించి ఆమెతో వివహానికి సిద్ధపడే విశిష్టమైన పాత్ర మరియు అరుదుగా కనిపించే పాత్ర. వెరసి విలాసవంతమైన జీవనం గడుపుతూ తన జీవితంలో తారసపడిన ఉన్నత వ్యక్తుల ద్వారా ప్రభావితుడై తానూ ఒకడిగా ఒదిగిన పాత్ర కృష్ణమూర్తి.

**3. కళ్యాణి:**

నవలలోని సాధారణ పాఠకులందరికీ నచ్చేపాత్ర అణకువ, మృదుత్వం కలిగి స్వాభిమానం కోసం అన్నీ వదులుకుని కష్టాలు పడే పేద యువతి. పుట్టగానే తల్లిని యవ్వనంలో తండ్రిని పోగొట్టుకున్న ఒంటరి యువతి. తన దురదృష్టానికి చింతిస్తూ కూడా మర్యాద, అణకువ స్వభావాన్ని మార్చుకోదు. సాధారణ స్త్రీలందరికీ ప్రతీకగా కళ్యాణి పాత్ర నిలుస్తుంది. అలాంటి కళ్యాణి ప్రకాశం, ఇందిరలచే మోసగించబడి తన స్నేహితురాలైన వసుంధర ఆశ్రయం పొంది కూడా తన కర్తవ్యాన్ని తెలుసుకుని ఇతరుల సహాయం ఆశించని స్వాభిమానంతో బయటకు వచ్చి ట్యూషన్లు కుదుర్చుకుని తన కాళ్ళమీద తాను నిలబడుతుంది.

నవల చివరకు వచ్చేసరికి కళ్యాణి ప్రపంచాన్ని చిరునవ్వుతో ఎదుర్కొంటుంది. చక్రవర్తి తనను పెళ్ళి చేసుకుంటానన్నపుడు తనపైన జాలితో ఆ పని వద్దన్నది. పెళ్ళి తర్వాత కూడా తన సంపాదనతోనే బతుకుతానని చెప్పి ఒప్పిస్తుంది. తనకు కావాల్సింది ఆర్థిక భర్త కాదనీ, భర్త అనే మాటలోని సాంఘిక అర్థాన్ని అమలు పెట్టే వ్యక్తి కూడా కాదని గురజాడ వారన్నట్లు "ప్రాణమిత్రుడ నీకు" అని వివాహబంధంలో కొత్త అర్థాన్ని తీసుకువచ్చిన కష్టాల్లోంచి ఎదిగిన పాత్ర కళ్యాణి.

**4. ఇందిర:**

ఈమె పాత్ర నవలలోని రెండవ పేజీలో ఎలా మాట్లాడుతుందో చివరి పేజీలోనూ అదే ధోరణి కనబరుస్తుంది. స్వేచ్ఛా ప్రియత్వం, నిర్భయత్వం ప్రదర్శిస్తుంది. ఇంత విశృంఖలత గల స్వభావాన్ని కొద్దిమంది పాఠకులు విసుగు చెందినప్పటికీ నవల చివరిదాకా ఇందిర వెంట ప్రయాణిస్తే ఆమె పాత్రలోని రొమాన్సులో పడిపోతారు. ఈమె చూపిన స్వేచ్ఛాప్రియత్వానికి, ధీరత్వానికి ముగ్ధులౌతారు. రిక్షాలో ఆమె పక్కనే కూర్చోవడానికి భయపడుతున్న ప్రకాశాన్ని "పరవాలేదులే ఇంతలోకే నా పాతివ్రత్యానికేం భయం రాదు! ఇద్దరం కూర్చొని పోదామని" అనగలిగే ధీరత్వం ఆమె సొంతం. ఎవరినీ లెక్క చేయనితనం, అరమరికలు లేని స్నేహగుణం ఇందిరలో కనిపిస్తాయి. ప్రకాశంతో బీచ్ కి షికారుకు వెళ్తుంది. వెనువెంటనే అతని స్నేహితుడు కృష్ణమూర్తితో సెకెండు షో సినిమాకి వెళ్లగల తెగువగల వనిత. హాస్టలు ఖాళీ చేసిన కళ్యాణికి ఆశ్రయమిచ్చి అవసరంలో ఆదుకోగలదు అయితే అదే ఆసరాగా తీసుకుని తన నెత్తి కెక్కితే మాత్రం సహించదు.

తనను ఒకరు మోసగిచకుండా ప్రవర్తించడం ఆమెకు అలవాటు. జీవితంలో మానావమానాలను వీలయినంత సులువుగా తీసుకుంటూ హాయిగా జీవించడమే ఇందిర లక్ష్యం. వ్యసన పరుడయిన తండ్రి భారం ఆమె మోస్తుంది. అలాగని మితిమీరిన త్యాగం, జాలి ఆమెలో లేవు. అతిప్రేమలు, ఉద్రేకాలు, త్యాగాలు జీవితానికి మంచివి కావని ఆమెకు బాగా తెలుసు.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

ఇందిర దృష్టికోణంలో ఇదొక పోటీ ప్రపంచం. చిన్న చేపను పెద్ద చేప మింగుతుంది. అలా మింగకపోతే నువ్వు నన్ను మింగుతావు. మనందరి లక్ష్యం ఒక్కటే హాయిగా జీవించడం. నేనెవరి బతుకూ పాడు చేయను, అలా చేస్తే నాకేమీ ఒరగదు. "నాఇల్లు నేను కట్టుకుంటుంటే పక్కవాళ్ళ మీద ఇటుకలు పడ్డాయంటే నేనేం చెయ్యను. ఎవరి మటుకు వాళ్ళు చూసుకు నడవాలంటుంది. ఇదీ ఆమెలోని ఫిలాసఫీ. నేను ఏ పని చేసినా కళ్ళు తెరుచుకునే చేస్తాను. ఏడుస్తూ ఏదీ చెయ్యను. ఏది జరిగినా ఏడవను... ఇదీ ఇందిర వ్యక్తిత్వం.

భర్త అంటే తన బాధ్యత అంతా తీసుకుని తనపైన ఆధారపడకుండా ఉండే బలవంతుడైన మగాడు. అలాంటి మగాడు దొరికితే తప్ప పెళ్ళి ఉపయోగం లేదని ఇందిర ఉద్దేశ్యం. తండ్రి భారం మోసినట్లు భర్తను కూడా మోసే పెళ్ళి ఆమెకు అక్కరలేదు.

జీవితం ఇందిరను అడుగడుగునా భూతం వలే పీడిస్తుంటే ఎదురు తిరిగి పెనుగులాడి ఆ భూతాన్ని రక్కేసి, తన్నేసి కరిచేస్తోందనీ, కన్నీళ్ళు కలతలూ ఉన్నా ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ ఎటువంటి మగవాడినైనా కవ్విస్తూ గల గల పారే సెలయేరులాంటి ఇందిర పాత్రను రచయిత్రి తీర్చిదిద్దారు.

**ఉపసంహారం:**

కాలాతీత వ్యక్తులు నవల నేటి స్త్రీవాద ఉద్యమ స్ఫూర్తిగల నవలలకు బలమైన పునాదిని వేసిందనటంలో సందేహం లేదు. నేటి స్త్రీవాదం కోరుకుంటున్నట్లుగా కుటుంబంలోని అధికారాలు, ఆప్యాయతలు పంచుకునే వ్యవస్థగా నిర్మించుకోవాలన్న ఆకాంక్ష ప్రధానంగా నవలలోని ఇందిర, కళ్యాణీ పాత్రలలో కనిపిస్తుంది. కథ పందొమ్మిది వందల ఏభై అరవైలలో జరిగినట్లున్నప్పటికీ నిరంతరమూ మన చుట్టూ ఇందిర, కళ్యాణిలు కనిపిస్తూనే ఉంటారు. అయితే పోరాటగుణం గల ఇందిరల సంఖ్య ప్రస్తుతకాలంలో పెరిగిందనవచ్చును.

కాలాతీత వ్యక్తులు నవల పెత్తనాలు సహించని, ఆత్మ గౌరవ చైతన్యం గల కొత్తతరం ఆధునిక స్త్రీలు తయారు కావడాన్ని సూచించింది. పాత ఆంక్షలను ధిక్కరించడం, విలువలను ప్రశ్నించడం, వాటితో సంఘర్షించడం, రాజీపడని జీవితాలను అనుసరించడం కొత్తతరం (నేటికాలపు) స్త్రీల జీవ లక్షణంగా నవల చిత్రించింది. అందుచేతనే కాలాతీత వ్యక్తులు నవలను "నేటి స్త్రీవాదపు జీవనాదంగా" సహవాసి సంభావన చేయటం సముచితంగా అనిపిస్తుంది.

**పరామర్శ గ్రంథాలు:**

1. కాలాతీత వ్యక్తులు నవల – ఎమెస్కో వారి ద్వితీయ ముద్రణ: 2002
2. నూరేళ్ళ తెలుగు నవల – సహవాసి, రెండవ ముద్రణ – 2015
3. వ్యాసం – డా. వి. చంద్ర శేఖరరావు
4. నవలా సమాలోచన – వాడ్రేవు వీరలక్ష్మీదేవి

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# తెలుగు భాష (మాతృభాష) పట్లనేటివిద్యా ర్థుల్లో ఆసక్తిపెంచడం ఎలా?

**– చాడ శ్రీనివాస్,**
పాఠశాల సహాయకులు (తెలుగు)
మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్
అరసవల్లి, శ్రీకాకుళం జిల్లా

**ఉపోద్ఘాతం:**

"అమ్మ పాలరుచులు అక్షరాలుగా మారిపసిపెదాల మీద మాతృభాష అయ్యే, మాతృభాషలోని మమతను మరిచిన జాతి లేదు ప్రగతిగీతి లేదు"

అన్న పెద్దల ఆర్యో క్తిని బట్టిమాతృభాష విలువ చెప్పవచ్చు. "భాషలన్ని టికన్నా భావముగలది మంజులమైనది, ఇంంపు నింపిడిది, పలుకు పలుకునా తేనెలొలుకు తీయనిది. కమ్మని సయ్యా వికాసము కలది. లేదురా ఇట్టిభాషా దేవి యందు అఖిల లక్షణ లక్షతాంగిఇంకెందుకు" అటువంటిమాదుర్యభరితమైన మాతృభాష మనది. అజంత భాష, ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ అనిపించుకున్న పొగడబడిన భాష మన మాతృభాష. అట్టిమాతృభాష ఏనాటికిమృత భాష కాకూడదు. నేటితరం విద్యా ర్థులలో మాతృభాష పట్ల మమకారం తగ్గి, పరభాష పట్లవ్యా మోహం పెరిగింది. ఇందుకు అనేక కారణాలు ఉన్నా యి. ముఖ్యంగా "ఇంట గెలిచి రచ్చ గెలిచాడం "అన్న సామెతను బట్టి, పిల్లవాడికి మొదటిబడికుటుంబం. కుటుంబం నుండే విలువలతో కూడిన విద్యను నేర్చు కోవడం ప్రారంభమవుతుంది. కనుక ఇంటినుండిమన బాష అభివృద్ధికి శ్రీకారం చుట్టాలి. కుటుంబంలో ఉన్న వ్యక్తులు తమ పిల్లలతో మాతృభాషలోనేమాట్లాడేలా చేయాలి వారు మన మాతృభాషలోనే మాట్లాడాలి. నేటి విద్యా ర్థులలో మాతృభాష పట్లఆసక్తిని పెంచడం ఈ వ్యా సం ఉద్దేశం.

**విషయ వివరణ:**

శిశువు సమగ్రమూర్తిమత్వ వికాసానికితొలి పాఠశాల కుటుంబం. తల్లి ముఖ కదలికల నుండివెలువడిన శబ్దాలను అనుకరణ శక్తిద్వా రా శిశువుకు భాష ఆ పయ త్నముగా సిద్దిస్తుంది. తల్లి ఏ భాషా కుటుంబానికి చెందితే భాష ఆ శిశువు మాతృభాషగా అలవడుతుంది. మనం ఆంధ్రులం మన భాష ఆంధ్రభాష, చిట్టిచిట్టితేనెలొలుకు తెలుగు పదాలను నేర్పడం ద్వారా పిల్లల్లో భాషా వికాసం ప్రారంభమవుతుంది.

మన ప్రభుత్వం ఆరు నుండి 14 సంవత్సరాల బాలబాలికలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను అందించడంలో అత్యంత ప్రాధాన్యతను ఇస్తుంది. ముఖ్యంగా పద్రమ భాష అయిన మాతృభాష విద్యార్థులలో సర్వతోముఖాభివృద్ధికి మరియు సృజనాత్మకతను పెంపొందించుటలో దోహదపడుతుంది. పిల్లలు స్వీయ వ్యక్తీకరణ మాతృబాషలో చేయుట ద్వారా వారిలో ప్రతిభ సామర్థ్యాలు వెలుగులోకివస్తాయి. తొలిసారికుటుంబ వాతావరణంలో మాతృభాషకు పద్రమ ప్రాధాన్యత ఇవ్వా లి. అమ్మా నాన్న, తాత, నాయనమ్మ, వీరంతా మాతృభాష ఆవశ్యకత గురించి తప్పనిసరిగా తెలియజేయాలి. "మాతృభాష తల్లిపాల వంటిదని పరభాష దాదిపాల వంటిది" అని "గుర్తు చేయాలి. తర్వా త స్థానం పాఠశాల. పాఠశాలలో విద్యార్థులకు మాతృభాష పట్లమమతానురాగాలు కలిగించాలంటేతప్పనిసరిగా వారివ్యక్తిగత స్వీయ అభివ్యక్తీకరణ ప్రాధాన్యత ఇవ్వా లి. విద్యా ర్థులతో ఎక్కు వగా మాట్లాడించాలి. విద్యా ర్థులలో శ్రవణ, వాచక, పఠన, లేఖన నైపుణ్యాలు పెంపొందించడం కోసం మరియు విద్యా ర్థులలో ఆసక్తిని పంచడం కోసం ముఖ్యంగా కథలు పద్యాలు, పాటలు, ఆటలు ద్వా రా ఆసక్తిని కలిగించాలి. కథలు వినిపించడమేకాదు వారిచేకథలు చెప్పించాలి. చిత్రాన్ని చూసికథను చెప్పించాలి. చిన్ని చిన్ని వాక్యా లతో మాట్లాడించాలి. ప్రాదమిక స్థాయికిచెందిన విద్యా ర్థులకు ఒక పద్ధతి, మాధ్యమిక స్థాయి విద్యా ర్థులకు వ్యా కరణ, శైలి పదసంపదలో ప్రగతి సాధించేందుకు నిగమన ఆగమన పద్ధతులను సూచించాలి. నైతిక విలువలను సాంస్కృతిక విలువలను పెంపొందింపజేసేమరియు

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


ఆసక్తిని కలగజేయు రామాయణ భారత భాగవత కథలను చక్కగా చెప్పడం మరియు నైతిక విలువలు పెంపొందింపజేసేదిశగా వేమన సుమతి, దాశరథివంటికవుల పద్యాలను బోధించడం ద్వారా వాటి అర్థాన్ని తెలియజేయడం ద్వా రా నైతికత ను పెంపొందింప చేయవచ్చు. ఉన్నత విద్యలో విద్యార్థులకు ఆసక్తిని పెంచడానికిపదానంగా ఉపన్యాస పద్ధతి వారిచే మాట్లాడించడం సభాకంపము లేకుండామాట్లాడడం తద్వారా వారిలో నాయకత్వ లక్షణాలను అభివృద్ధిపరచడం జరుగుతుందిస్థానిక గంథ్రాలయ సహకారంతో మాతృభాషని మాట్లాడడం ద్వారా భయం లేకుండా భావ వ్యక్తీకరణ మరియు సృజనాత్మకత వాటితో పాటు చక్కని జ్ఞానం పెంపొందుతుందని విద్యా ర్థులకు చెప్పడం. మాతృభాషలో ఉన్న సామెతలు, జాతీయాలు, నానుడులు, పలుకుబడులు విద్యా ర్థులలో భాష పట్లమరింత ఆసక్తిని, పెంపొందింప చేస్తుంది.

అంతః శుద్ధికన్నా బాహ్య శుద్ధిమిన్న అన్నట్లు, బాహ్య ఆడంబరాలకు లోనైమన మాతృభాషలో మాట్లాడితేదండన విధించబడును అన్న దుర్భల పరిస్థితులు ఎదురవుతున్న నేటితరుణంలో మమ్మీ డాడీపదాల అర్థాలు ఎరుగక ఆప్యాయత అనురాగాలను పక్క దేవ పట్టించి కొనసాగుతున్న ఈ విద్యా విధానం పైపతి ఒక్కరూ ఆత్మా వలోకనం చేసుకోవాలి. ఆంగ్లభాషలో విద్యను అభ్యసింపకపోయినా మాతృభాషలో చదివి ఉన్నత లక్ష్యా ల సాధనకి ఎంపికైన ఎందరో మహోన్నత వ్యక్తులను ఉదాహరణగా చూపాలి.

1974లో అధికార భాషా సంఘం ఏర్పాటు పభుత్వ కార్యా లయాలలో ఉత్తర పత్ర్యు త్తరాలు తెలుగులోనే కొనసాగాలి అన్న భావనకు పెద్దపీట వేయాలి.

విద్యా ర్థుల భావ పక్రటనకు స్వేచ్ఛ ఇవ్వా లి.

పద పట్టిక ద్వారా అర్థాలు సేకరించేపని విద్యార్థులతో చేయించాలి. కథలను చెప్పించుట రాయడం, చిన్న చిన్న కవితలు రాసేలా ప్రోత్సహించడం చేయాలి. పూర్వ గాదాలహరిపంచతంతంప్రనీతిచంద్రికిమొదలగు గంప్రధాలను పరిచయం చేసిచదివేటట్లు ఆసక్తిని పెంపొందింపజేయాలి. పాఠశాలలో నిర్వహించేవ్యా సరచన వక్తృత్వ పోటీలలో పాల్గొనేలా చేయాలి. తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పా టు చేయుట ద్వా రా మాతృభాషా ఉన్నత్యాన్ని పిల్లలకు తెలియజేసేలా తీసుకునే చెయ్యిలో ఎక్కువ భాగస్వా మ్యం వహించేలా చూడాలి. తరగతి గదిలో విద్యార్థులలో ఆసక్తిని కలిగించుటకు జట్టుకృత్య నిర్వహణ చేయాలి 'నైతిక విలువలను పెంపొందింపజేసేశతక పద్య ధారణ పోటీలు, బాల గేయాలు, దేశభక్తిగేయాలు, కథలు మొదలగు అంశాలు నేర్పించుటలో పత్యేక శిక్షణ ఇవ్వాలి

ప్రాథమిక స్థాయి విద్యార్థులకు ఒక పద్ధతి, మాధ్యమిక స్థాయి విద్యార్థులకు వ్యాకరణ, శైలి, పదసంపదలో ప్రగతి సాధించేందుకు నిగమ ఆగమన పద్ధతులను సూచించాలి. నైతిక, సాంస్కృతిక విలువలను పెంపొందించే రామాయణ, భారత, భాగవత కథలను చెప్పడం: వేమన సుమతి, దాశరథి వంటి కవుల పద్యాలను బోధించడం ద్వారా నైతికతను పెంపొందించవచ్చు.

ఉన్నత విద్యలో ఉపన్యాస పద్ధతి, సభాకంపం లేకుండా మాట్లాడడం ద్వారా నాయకత్వ లక్షణాలను అభివృద్ధిపరచడం జరుగుతుంది. స్థాని గ్రంథాలయ సహకారంతో మాతృభాషలో మాట్లాడడం ద్వారా భయం లేకుండా భావవ్యక్తీకరణ మరియు సృజనాత్మకత పెంపొందుతాయి సామెతలు, జాతీయాలు, నానుడులు విద్యార్థులలో భాష పట్ల మరింత ఆసక్తిని పెంపొందిస్తాయి.

**భాషాభివృద్ధికి ముఖ్యమైన చర్యలు:**

1. విద్యార్థుల భావ ప్రకటనకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి.
2. పద పట్టిక ద్వారా అర్థాలు సేకరించే పని విద్యార్థులతో చేయించాలి.
3. కథలు చెప్పించడం, రాయడం, చిన్న చిన్న కవితలు రాసేలా ప్రోత్సహించాలి.
4. పంచతంత్రం, నీతిచంద్రిక మొదలగు గ్రంథాలను పరిచయం చేసి చదివేటట్లు ఆసక్తిని పెంపొందించాలి.
5. పాఠశాలలో నిర్వహించే వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో పాల్గొనేలా చేయాలి.
6. తల్లిదండ్రుల సమావేశాలు ఏర్పాటు చేసి మాతృభాషా ఉన్నత్యాన్ని పిల్లలకు తెలియజేసేలా చేయాలి.
7. శతక పద్య ధారణ పోటీలు, బాల గేయాలు, దేశభక్తి గేయాలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి.

8. చరవాణిని (Mobile) భాషాభివృద్ధికి దోహదపడేలా వాడేటట్లు చేయడం.
9. సాహిత్య క్లబ్బును ఏర్పాటు చేయడం మరియు గెస్ట్ లెక్చరర్స్ ద్వారా మాతృభాషా ప్రాశస్త్యాన్ని తెలపడం.
10. అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి పంతులు తెలుగు భాషా దినోత్సవం ప్రాధాన్యతను నొక్కి చెప్పాలి.

**ముగింపు:**

తెలుగు భాష మనది, నిండుగా వెలుగు జాతి మనది అని చాటడం కాదు, అందుకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై భాషా పరిరక్షణః అంకితమవ్వాలి. "ఆంధ్రుడై పుట్టి ఆంధ్రము రాదంచు సంకలించు ఆంధ్రుడా చావవెందుకురా" అన్న మహితోక్తిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాట విద్యాభ్యాసానికి మాతృభాష మాధ్యమంగా ఉన్నప్పుడు విద్యార్థికి మానసిక శ్రమ ఉండదు. 2009 విద్యా హక్కు చట్టం కూడా మాతృభాషం మాధ్యమ కావాలని నొక్కి చెప్పింది. కనుక ప్రతి ఉపాధ్యాయుడు, తల్లిదండ్రి ముందుకు రావాలని కోరుకుందాం.

**జైహింద్.... జై తెలుగు తల్లి**

**పరిశీలన గ్రంథాలు:**

1. తెలుగు వెలుగు (మాసపత్రిక)
2. సాహిత్య ధోరణులు (తెలుగు అకాడమీ)

## సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# హార్ట్ ల్యాంప్ – స్త్రీవాద దృక్పథం

## (2025 బుకర్ ప్రైజ్ పొందిన స్త్రీవాద కథా సంపుటి )

**– డా. బాశెట్టి లత**

అసోసియేట్ ప్రొఫెసర్

తెలుగుశాఖ,

హైదరాబాద్ విశ్వవిద్యాలయం,

హైదరాబాద్ .500046

సెల్ :9666241858

**పరిచయం:**

నేటి సమాజంలో స్త్రీలూ సగభాగం. మన దేశాభివృద్ధికి, సమాజానికి, కుటుంబానికి అత్యంత కీలకమైన పాత్ర నేటి మహిళది. అయినప్పటికీ ఎన్నోఏండ్ల తరబడి మహిళలు అనేక వివక్షలకు, అణిచివేతలకు, అసమానతలకు తలొంచి జీవించాల్సి వస్తుంది. అందుకే సమానత్వం, వివక్ష లేని సమసమాజ న్యాయం కోసం, ఆ పోరాటానికి నాందీ పలకడానికి వచ్చిన సాహిత్య ధోరణినే స్త్రీవాద సాహిత్యం.

**స్త్రీవాద లక్ష్యం:**

భూమిపై గల ప్రతి ఒక్క మహిళలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి తమ హక్కుల గురించి అందరికీ అవగాహన కల్పించడం ద్వారా మాత్రమే ఈ మహిళా సాధికారతకు ఈ సాహిత్యం బలమైన పునాది వేస్తుంది . స్త్రీ అంటే వంటింటి కుందేలు కేవలం ఇంటికి మాత్రమే పరిమితం అవ్వాలి అనే స్థాయి నుండి స్త్రీని ఒక స్వతంత్ర శక్తిగా గుర్తించే దృక్పథమే స్త్రీవాదం. స్త్రీల యొక్క బాధలు, అనుభవాలు, ఆశలు, ఆలోచనలు, ఆకాంక్షలు, పోరాటాలు, విజయాలను సాహిత్యంలో ప్రతిబింబిస్తూ స్త్రీలను చైతన్య పరచడమే స్త్రీవాద సాహిత్య లక్ష్యం.

స్త్రీవాద సాహిత్యం పాత్ర ప్రస్తుత సమాజంలోని మహిళల్లో హక్కులపై అవగాహన పెంచి, చైతన్యాన్ని నింపడం విద్యా ఉద్యోగాల్లో ఆర్థికంగా నిలబడగలిగేలా చేయిస్తూ దాని అవసరాన్ని అర్థం చేపించింది . మన కళ్లారా చూస్తున్న అనేక సమస్యలు లింగ వివక్ష, గృహహింస, వరకట్నం, భర్తలది నెగ్గాలి అనే పంతం అత్తమామల, ఆడపడుచుల అగచాట్లు ఇలాంటి అనేక సమస్యల్ని ప్రశ్నించడం నేర్పుతుంది. మహిళలూ రాజ్యాలు ఏలిన పరిపాలనల్ని గుర్తు చేస్తూ నేటి ఆధునిక మహిళలు సొంతంగా నిర్ణయాలు తీసుకునే ధైర్యం, తెలివి, సామర్థ్యం కలవారు మహిళలు మంచి నాయకత్వాన్ని వహించగలరని ప్రోత్సహించింది. స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం లాంటి అనేక విలువల్ని బలపరిచింది. మహిళల సమస్యల్ని సమాజానికి తెలియచెప్పింది.

తెలుగు సాహిత్యంలో స్త్రీవాదం 1970–80 నుండి స్త్రీవాద రచనలు బలంగా వ్యాప్తిలోకి వచ్చాయి. తెలుగు ప్రాంతంలోని ప్రతీ మహిళల జీవితంలోనీ కుటుంబ, సామాజిక, ఆర్థిక లైంగిక అసమానతల్ని ప్రశ్నిస్తూ వచ్చింది. తెలుగులో స్త్రీవాద సాహిత్యంలో ప్రముఖమైన స్త్రీవాద రచయిత్రులు ఓల్గా, కొండేపూడి నిర్మల, కుప్పిలి పద్మ, జయప్రభ, అబ్బూరి ఛాయాదేవి, పి.సత్యవతి, కాత్యాయనీ విద్మహే, గోగు శ్యామల, జూపాక సుభద్ర, జాజుల గౌరీ వంటి అనేక రచయిత్రులు స్త్రీల జీవితాన్ని కొత్తదైన కోణంలో చూపించారు. వీళ్ళందరూ రచనలు మహిళల ఆత్మగౌరవం స్వేచ్ఛ సామాజిక న్యాయం లాంటి అనేక అంశాల్ని ప్రధానంగా చర్చించారు. ఆధునిక కాలంలో మహిళలు విద్య ఉద్యోగం రాజకీయాలు విజ్ఞానం కళలు లాంటి అన్ని రంగాల్లో ముందంజలో ఉంటున్నారు, కానీ ఇంకా అడుగడుగునా అసమానతలు కూడా చలామణి అవుతూనే ఉన్నాయి. వాటిని ఎదుర్కొనేందుకు స్త్రీవాద సాహిత్యం అవగాహన ఆత్మవిశ్వాసం సామాజిక మార్పుకు ప్రేరణగా నిలుస్తుంది అనడంలో సందేహం ఏమీ లేదు.

స్త్రీవాద సాహిత్యంలో అనేక ప్రక్రియలు కనిపిస్తాయి ఇందులో కేవలం మహిళల గురించి మాత్రమే కాకుండా సమసమానత్వం , న్యాయం, మానవ గౌరవం ల గురించి మాట్లాడే సాహిత్యం. నేడు అందరం సాధికారత అని పిలుస్తున్నాం. నిజమైన సాధికారత పొందాలంటే సాధించాలంటే విద్య ఆర్థిక ఉద్యోగస్వావలంబన చట్టపరమైన హక్కులతో పాటు స్త్రీవాద సాహిత్యం కల్పించే చైతన్యం కూడా ఎంతో ఉపయోగపడుతుంది సమాన అవకాశాలు ఉన్న సమాజ నిర్మాణానికి స్త్రీవాద సాహిత్యం మార్గదర్శకంగా ఎల్లప్పుడూ నిలుస్తుంది.

## Heart Lamp పరిచయం :

2025 అంతర్జాతీయ బుకర్ ప్రైజ్ (2025 ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్) అందుకున్న స్త్రీవాద అనువాద కథా సంపుటి హార్ట్ లాంప్. దీన్ని మొదటగా 1990–2023 మధ్యకాలంలో కన్నడంలో బాను ముస్తాక్ చిన్న కథల సంకలనంగా రచించారు. తర్వాత దీపా భస్తీ ఆంగ్లంలోకి దీన్ని 12 కథల సంకలనంగా 2024 లో అనువదించారు. ఈ అవార్డు పొందిన తొలి కథా సంపుటిగా ఇది చరిత్ర సృష్టించింది హాట్ ల్యాంప్. స్త్రీవాద సాహిత్యంలో మహిళా సాధికారతను ప్రతిబింబించే సమకాలీన అనువాద కథా సంపుటిగా విశేష పేరు ప్రతిష్టలను పొందింది.

భారతీయ మహిళల దైనందిన జీవితాలను ప్రపంచ పాఠకులకు పరిచయం చేసిన రచనగా దీన్ని విమర్శకులు ఎంతగానో ప్రశంసించారు. ఈ పుస్తకంలోని కథల్లో ముస్లిం మహిళల జీవితం, గృహహింస, చదువు లేకపోవడం, లింగ అసమానతలు, కుటుంబ వ్యవస్థ, సామాజిక అణచివేత, పితృస్వామ్య వ్యవస్థ, మతం, సంప్రదాయాలు, ఆర్థిక అసమానతలు మొదలైన అనేక అంశాలను రచయిత్రి సున్నితంగా చిత్రీకరించారు. మహిళల గొంతు, ఆత్మ గౌరవం, స్వేచ్ఛకు ప్రాధాన్యత ఇవ్వడం గురించి పితృస్వామ్య వ్యవస్థలో మహిళలు ఎదుర్కొన్న అన్యాయాన్ని చూపించింది. మహిళల జీవితాలపై లింగం, మతం, కులం ఎలా ప్రభావితం చేస్తాయో విశ్లేషించింది. ఇందులోని కథలు ముఖ్యంగా ముస్లిం మహిళల జీవితాలను వారి బాధల్ని ఆశలని ఆత్మగౌరవం పోరాటాలని చక్కగా చిత్రీకరించారు. అందుకే ఈ కథా సంపుటి 2025లో అంతర్జాతీయ బుకర్ పురస్కారం పొందింది. అందువల్లనే ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది.

హాట్ ల్యాంప్ లో బానుముస్తాక్ గారు స్త్రీని కేవలం బాధితురాలుగా కాకుండా తన జీవితాన్ని మార్చుకునే శక్తి ఉన్న వ్యక్తిగా చిత్రీకరించారు. ఆమె కథలు మహిళలు తమ హక్కుల కోసం ప్రశ్నించడం స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం ఆత్మగౌరవంతో జీవించడం ప్రధాన సందేశంగా కనిపిస్తాయి. మహిళల అనుభవాల్ని మాత్రమే కాకుండా సమాజంలో సమానత్వం న్యాయం మానవ హక్కుల అవసరాన్ని సమాజంలో ఎంత అవసరమో చెబుతుంది. ఈ కథలన్నీ పాఠకులలో సానుభూతి సామాజిక చైతన్యం స్త్రీసాధికారతపై అవగాహనని పెంచుతాయి. ఈ కథలు కేవలం బాధని చెప్పవు, మహిళ తన జీవితాన్ని ఎలా మార్చుకోవాలి? ధైర్యం ఆత్మగౌరవం స్వేచ్ఛ కోసం ఎలా పోరాటం చేయాలో నేర్పిస్తాయి. మత సంప్రదాయాల ప్రభావాలను రచయిత్రి వాస్తవికంగా చిత్రీకరించారు. మహిళల సమస్యలే కేంద్రంగా ఈ కథలన్నీ నడిచాయి.

## స్త్రీవాద దృక్పథం:

బాను ముస్తాక్ స్త్రీ ని కేవలం బాధితురాలిగా చూడకుండా తమ తమ జీవితాల్ని స్త్రీలు మార్చుకొని ఒక శక్తిగా మారి మహోన్నత వ్యక్తిగా ఎదిగి తీరు ప్రశంసనీయం. ఆమె కథల్లో స్త్రీలు వాళ్ళ హక్కుల కోసం ప్రశ్నించడం, స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవడం, ఆత్మగౌరవంతో జీవించడం ప్రధాన సందేశంగా కనిపిస్తుంది. నిజంగా చెప్పాలంటే మహిళల్లో హృదయ దీపాన్ని వెలిగించిన అగ్గి పుల్లలాంటి పుస్తకం ఇది అని చెప్పొచ్చు. అలాంటి ఈ పుస్తకంలోని 12 చిన్న కథల వివరాలు ఈ క్రింది విధంగా కనిపిస్తాయి:

1. Stone stone slabs for Shaista Mahal – షాయిస్తా మహల్ కోసం రాతి పలకలు
2. Fire Rain – అగ్ని వర్షం
3. Black cobra – నల్ల నాగుపాములు
4. A Decision of the heart – ఒక హృదయ నిర్ణయం
5. Red Lungi – ఎర్ర లుంగీ

6. Heart lamp – హృదయ దీపం
7. High Heeld shoe – హై హీల్డ్ షూ
8. Soft whispers – మెల్లని గుసగుసలు
9. A Taste of Heaven – స్వర్గపు రుచి
10. The shroud – ది ష్రౌడ్
11. A Arabic Teacher and gobi మంచూరియ – అరబిక్ ఉపాధ్యాయుడు మరియు గోబీ మంచూరి
12. Be a Women once oh Lord! – ఓ ప్రభు! ఒక్కసారైనా స్త్రీగా ఉండు.

పై కథల్లో హార్ట్ ల్యాంప్ ఒక కథను మాత్రమే చూద్దాం. ఈ కథలో పెళ్లయిన మెహ్రూన్, తన భర్త అయినా ఇనాయత్ మరో మహిళతో సంబంధం పెట్టుకున్నాడని తెలుసుకొని తీవ్రమైన మనస్థాపంతో పిల్లలతో పుట్టింటికి వెళ్తుంది. ఆమె తల్లిదండ్రులు, సోదరులు ప్రేమతో పలకరించకపోగా, ఎందుకు చెప్పా పెట్టకుండా వచ్చింది? అనీ ఆశ్చర్యంతో, అసౌకర్యంగా చూస్తారు. చెప్పకుండా వచ్చినందుకు కుటుంబ పరువు పోయిందని ఆందోళన కూడా వ్యక్తం చేస్తారు. దానికి మెహ్రూన్ తాను చిన్నప్పటి నుంచి చదువుకుంటానని ఎంత చెప్పినా వినకుండా తనకు పెళ్లి చేశారని గుర్తు చేస్తుంది. ఇప్పుడు ఇలా చాలామంది పిల్లలతో భర్త నుండి అవమానాన్ని ఎదుర్కొంటున్న నేను తిరిగి వెళ్లడం అంటూ జరగదు అనీ గట్టిగా చెబుతుంది. అయినా ఆమె కుటుంబం సహాయం చేయడానికి నిరాకరిస్తుంది. ఎలాగైనా సరే నువ్వు భర్త దగ్గరే ఉండాలని సలహా ఇస్తూ ఆమె వల్ల కుటుంబ పరువు పోతుందని తర్వాత ఉన్న తమ చెల్లెళ్ల పెళ్లిళ్లపై ప్రభావం పడే అవకాశం ఉందని చెప్తారు, హెచ్చరిస్తారు. ఎంత బ్రతిమిలాడినా వినకుండా మెహ్రూన్ ను టాక్సీలో చిక్ మంగళూరుకు తీసుకెళ్లి వదిలేస్తారు. అక్కడ తన కుమార్తె సల్మా అనుకుంటుంది, తన మామలు ఆమె తండ్రిని నిలదీస్తారని మందలిస్తారని అనుకుంది. ఎంతో ఊరటగా తన తల్లికి స్వాగతం చెబుతుంది. కానీ ఆ పురుషులు ఎవ్వరు తన తండ్రిని ఏమీ అనకపోగా ఇంకా రాజమర్యాదలతో ప్రవర్తిస్తారు. అసలు సమస్యనే లేదన్నట్లుగా తప్పించుకొని తిరిగి వెళ్ళిపోతారు కూడా.

తర్వాత కూడా ఇనాయత్ వ్యవహారం షరా మామూలే మెహ్రూన్ ఏమి చెప్పినా వినకపోగా పైగా కొట్టిపారేస్తూ విడాకులు కూడా ఇస్తానని బెదిరిస్తాడు. రోజు రోజుకి మెహ్రూన్ మానసికంగా కృంగిపోయి అవమానం, ఒంటరితనం, ఎవరి మద్దతు లేకపోవడంతో చావే శరణ్యం అనుకొని ఇంటి బయట ఒంటిపై కిరోసిన్ పోసుకొని అగ్గిపుల్ల వెలిగించే క్షణంలో సల్మా తన కూతురు, ఏడుస్తూ ఉన్న బిడ్డలతో పరిగెత్తుకుని వస్తుంది. తన తల్లిని కౌగిలించుకొని మమ్మల్ని వదిలిపెట్టి వెళ్ళొద్దని ఏడుస్తూ బతిమాలుకుంటుంది. కూతురు దీనమైన అభ్యర్థనని మరియు ఆలింగనానికి చలించిపోయిన మెహ్రూన్ తనను తాను నిగ్రహించుకుంటుంది. అగ్గి పెట్టె కింద పడేసి తన పిల్లల్ని గట్టిగా హత్తుకుంటుంది. తన భర్త ప్రేమ, కుటుంబ సహకారం లేకపోయినా తన పిల్లల్ని తానే చూసుకోవాల్సిన అవసరం ఉందని, ఇకముందు చూసుకోగలనని ధైర్యం చెప్పుకొని కన్నీళ్ళతో కుప్పకూలిపోతుంది. ఇకపై తన పిల్లల కోసమే జీవించాలని దృఢంగా నిశ్చయించుకుంటుంది.

**ముగింపు:**

ఇలా ముస్లిం మహిళల జీవితాల పై ఉన్న ప్రభావాన్ని మన కళ్ళ ముందుకు తెచ్చిన చిన్న కథల సంకలనం ఇది. నేడు అడుగడుగునా మెహ్రూన్ లాంటి స్త్రీలు అన్ని చోట్ల తారస పడుతూనే ఉన్నారు. అటువంటి వాళ్ళందరికీ ఆత్మస్థైర్యం నింపే పుస్తకం ఇది. ఈ కథలో ప్రధానంగా మహిళల జీవితం భార్యగా తల్లిగా కుమార్తెగా మహిళలు ఎదుర్కొనే వాళ్ళ గురించి వాళ్ళ పోరాటాలని ఆవిష్కరించింది. పురుషాధిక్య కుటుంబ వ్యవస్థ వల్ల మహిళల స్వేచ్ఛ ఎలా పరిమితమైందో చూపిస్తుంది. కుటుంబంలో జరిగే మానసిక, శారీరక హింస, చదువు, ఆర్థిక స్వాతంత్ర్యం మహిళలకు అవసరమని తెలియజేస్తుంది. అన్యాయాలను ఎదిరించి మహిళ తన గొంతును వినిపించే ప్రయత్నం చేయడం నేర్పుతుంది. ఈ కథలు కేవలం బాధల్ని మాత్రమే చెప్పవు, ఒక మహిళ తన జీవితాన్ని మార్చుకొని ధైర్యం, ఆత్మగౌరవం , స్వేచ్ఛ కోసం చేసే పోరాటాన్ని కూడా చూపిస్తాయి. ఏదేమైనా నేడు మహిళలు అన్ని రంగాల్లో పది అడుగులు ముందంజలోనే

ఉన్నారని అనేకమంది మహిళలు అన్ని రంగాల్లో నిరూపిస్తూనే ఉన్నారు. వాళ్లందరి ధైర్యం స్ఫూర్తిలు నింపుకొని ఒక శివంగిలా ముందుకు వెళ్లడమే లక్ష్యంగా చేసుకొని ప్రతి మహిళ కదం తొక్కాలని ఆశిస్తున్నాను.

**ఆధార గ్రంథాలు:**


1. బాను ముస్తాక్. హార్ట్ లాంప్. ఢిల్లీ : పెంగ్విన్ బుక్స్ హౌస్, 2025.
2. కాత్యాయని విద్మహే. జెండర్ సాహిత్యం – హైదరాబాద్ : స్పృహ సాహితీ, సంస్థ 2005
3. కాత్యాయని విద్మహే. (సంపా ), స్త్రీవాద వివాదాలు. హైదరాబాద్: అస్మిత ప్రచురణలు 2001
4. కాత్యాయనీ విద్మహే. ఆధునిక తెలుగు సాహిత్యం స్త్రీ వాద భూమిక. హైదరాబాద్: స్పృహ రచనలు, 2006
5. ఛాయాదేవి అబ్బూరి. తన మార్గం (కథా సంపుటి), హైదరాబాద్: విశాలాంధ్ర, 2002
6. సుభద్ర జూపాక. అయ్యయ్యో దమ్మక్క. హైదరాబాద్ : అన్వీక్షకి ప్రచురణలు, 2012.


**యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతా: !!**

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# పాలేరు నాటక పరిశీలన – ఆవశ్యకాంశాల విశ్లేషణ

**– డా. ఢిల్లీశ్వరరావు సనపల,**
తెలుగు అధ్యాపకులు,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు),
శ్రీకాకుళం. ఫోన్ 9441944208.
మెయిల్: eswar.dilli820@gmail.com

**వ్యాస సంగ్రహం:**

ఆధునిక తెలుగు నాటక సాహిత్యంలో సాంఘిక నాటకాలకు ప్రత్యేక స్థానం కలదు. అటువంటి సాంఘిక నాటకాల్లో ఆబాలగోపాలాన్ని ఉర్రూతలూగించిన అతికొద్ది నాటకాల్లో బోయి భీమన్న రచించిన పాలేరు నాటకం ఒకటి. 1938లో ప్రచురితమైన ఈ నాటకం గొప్ప సాంఘిక విప్లవాన్ని, సామాజిక చైతన్యాన్ని సాధించింది. పాలేరు నాటకం ఆడని పల్లెలు లేవంటే అతిశయోక్తి కాదు. పాలేరు నాటకం చూసి పాలేరు పనినిమాని చదువుకొని కలెక్టర్లుగా, ఉన్నత ఉద్యోగులుగా మారినవారు ఎందరో ఉన్నారు. వేలకొలది ప్రదర్శనలు పొందడం, లక్ష కాపీలు అమ్ముడు పోవడం ఈ నాటకం స్థాయేమిటో చెప్పకనే తెలుస్తోంది. "ఈ నాటకం వ్రాతప్రతిగా ఉన్నప్పుడే అనేక చోట్ల ప్రదర్శించబడింది. ప్రతి ప్రదర్శనకు ఒక చరిత్ర ఉంది. సామాజిక, విద్యా రంగాలలో, వ్యవసాయ కూలీవర్గాల్లో ఈ నాటకం సాధించిన మార్పు ఒక మహత్తర విప్లవ చరిత్రే !" అంటారు భీమన్న.(పాలేరు నాటకం, బాణాకర్ర, పుట9). పాలేరు నాటకంలో వర్గ వివక్ష, కులవివక్ష, నిరక్షరాస్యత ప్రధానాంశాలు కాగా ఆవశ్యకాంశాలుగా పాత్రచిత్రణ ఔచిత్యం, స్వీయ అవగాహన కల్పన, గ్రామ పునర్నిర్మాణ ఆకాంక్ష, అమలిన ప్రేమ, సాంఘిక చైతన్య ప్రబోధ వంటి విషయాలు ఈ నాటకంలో పరిశీలించదగినవి. పాలేరు నాటకంలోని ఆవశ్యకాంశాలను పరిశీలించి, విశ్లేషించడం ఈ వ్యాసం ముఖ్య ఉద్దేశం.

**ఉపోద్ఘాతం:**

1911 సెప్టెంబర్ 19న తూర్పుగోదావరి జిల్లా మామిడికుదురులో జన్మించిన బోయి భీమన్న తన జీవితంలో పేదరికాన్ని, అంటరానితనాన్ని, కష్టాల్ని, బాధల్ని అనుభవించినా నిరంతరం నిత్య సంతోషంతో జీవిస్తూ వాటిని తన రచనల్లో ప్రతిఫలింపజేశారు. "నా సుఖాలూ, సంతోషాలూ సమస్తమూ సరస్వతీ ప్రీత్యర్థం / నా కష్టాలూ, నష్టాలూ, దురదృష్టాలూ అన్నీ శివార్పణం" (పాలేరు నాటకం, దిక్సూచి, పుట5) అనగలిగిన విశిష్ట వ్యక్తిత్వం భీమన్న సొంతం. మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బోధనలతో ప్రభావితుడై అస్పృశ్యతను తన కలం ద్వారా రూపుమాపాలనుకున్న మేధావి భీమన్న. తన జీవితంలో ఎదుర్కొన్న సవాళ్ళునే సోపానాలుగా మలుచుకొని కీర్తిశిఖరాలను అధిరోహించిన నిత్యసాధకుడు. భీమన్న విరచిత పాలేరు, కూలిరాజు, రాఘవాశిష్టం, గుడిసెలు కాలిపోతున్నాయి వంటి రచనలు గొప్ప సాంఘిక చైతన్య ప్రతీకలుగా నిలిచాయి. పాలేరు నాటకంలో కులవివక్ష, వర్గవివక్ష విషయాల పై విశ్లేషణతో కూడిన వ్యాసాలు, సిద్ధాంతాలు అనేకం వెలువడ్డాయి. అందుకే పాలేరు నాటకంలోని ఆవశ్యకాశాలుగా ఉన్న కొన్నింటిని పరిశీలించి, విశ్లేషించడం ఎంతైనా అవసరం అనే ఉద్దేశంతో ఈ వ్యాసం రాయబడింది.

**పాలేరు నాటకంలోని ఆవశ్యకాంశాల పరిశీలనాత్మక విశ్లేషణ**

**1. పాత్రచిత్రణ ఔచిత్యం:**

పాలేరు నాటకంలో వెంకన్న, కుబేర్రావు, సుందరం, ఉపకారి, వీరేశు, పుల్లయ్య, రామం, వనబాల, సీతమ్మ ప్రధాన పాత్రలుగా దర్శనమిస్తాయి. ఈ నాటకంలోని ప్రధాన పాత్రలన్నింటిలోనూ ఎంతో ఔచిత్య చిత్రణ కనిపిస్తుంది. "మౌలిక సాహిత్యానికి ఉండవలసిన

ప్రధాన గుణం సమకాలీనత. సమకాలీనత లేని రచన ఎంత గొప్పదైన అది సాహిత్యం అనిపించుకోదు." అంటారు భీమన్న. ఈ మాటలు పాలేరు నాటకంలోని ప్రతి పాత్రకి వర్తిస్తుంది. పాలేరు నాటకంలో పాత్రలన్నీ సజీవంతో, సమకాలీనతకు ప్రతీకలుగా ఉండంతో పాటు ప్రతిపాత్ర తన పరిధికి అనుగుణంగా ప్రవర్తించడం గమనించవచ్చు. పాలేరు నాటకంలో కథానాయకుడైన వెంకన్న పాత్రను గురించి రచయిత పేర్కొంటూ "ఇతివృత్తంలో సమకాలీనత, కావ్యనాయకుడిలో విశ్వమానవత, రచనాశిల్పంలో రసభావ రమణీయత ఉంటే అది క్లాసిక్. పట్టాభిరాముడు కంటే పాలేరు వెంకన్న ఏ విధంగానూ తక్కువ వాడు కాదు"(బాణాకర్ర, పుట15) అనే మాటల్లో వెంకన్న పాత్ర ఔచిత్యం, ఔన్నత్యం వ్యక్తమౌతుంది. నాటకంలో వనబాల పాత్రను ప్రగతికారక శక్తిగా అభివర్ణిస్తూ "సీత రాముడికి వలె వెంకన్నకు వనబాల ప్రగతికారక శక్తి" అని రచయిత పలికిన మాటల్లో ఒక పాత్ర ఔచిత్యానికి ఇంతకన్నా గొప్ప నిర్వచనం ఏముంటుంది. పాలేరు నాటకంలో పాత్రధారులు కావడమే గొప్ప విశిష్టతగా భావించిన వాస్తవిక పరిస్థితిని భీమన్న గుర్తుచేస్తూ "నాకు ప్రతిరోజు ఎక్కడో అక్కడ తారసపడే పెద్దల్లో చాలామంది మీ పాలేరు నాటకంలో పాత్రధారులం అంటూ పరిచయం చేసుకుంటూ ఉంటారు." ఈ మాటలు పాలేరు నాటక పాత్ర ఔచిత్య నిరూపణకు ప్రత్యక్ష ఉదాహరణలు. వ్యక్తుల మెళిక మనస్తత్వాలను గుర్తించడం ద్వారా జాతిని ఏకీకృతం చేయవచ్చునని భీమన్న భావించారు. పాలేరు నాటకంలోని కుబేర్రావు పాత్ర మనుషుల మెళిక మనస్తత్వానికి ప్రతీకగా చిత్రీకరించబడింది. పాలేరు నాటకంలో ఉపకారి, సుందరం, రామం, సీత ప్రగతికారక పాత్రలకు ప్రతీకలు కాగా కుబేర్రావు ప్రగతి నిరోధక పాత్రకి ప్రతీకగా కనిపిస్తాడు. నాటకంలోని పాత్రలన్నీ ఒకదానితో ఒకటి ప్రత్యక్ష సంబంధంలో ఉంటూనే భిన్న మనస్తత్వాలు కలిగి మెలగడం గమనించవచ్చు. ఈ కల్పన పాలేరు నాటక పాత్ర ఔచిత్యానికి పరాకాష్ఠ.

**2. స్వీయావగాహన కల్పన :**

తన స్థితిని తెలుసుకోవడం, తన హక్కులను గుర్తించడం, ఆత్మగౌరవాన్ని పెంపొందించుకోవడం, అన్యాయాన్ని ప్రశ్నించడం, సమానత్వం కోసం చైతన్యంతో పని చేయడమే స్వీయావగాహన. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భావజాలాన్ని పునికి పుచ్చుకున్న భీమన్న తన రచనల్లో స్వీయావగాహనను నిక్షిప్తం చేసిన తీరు పాలేరు నాటకంలో గమనించవచ్చు. మానవుల అభ్యున్నతిలోనే సమాజ ఔన్నత్యం దాగి ఉందనే స్వీయ మానవతావాది భీమన్న. "బానిసకి తాను బానిస అని తెలియడం బానిస విముక్తికి తొలిమెట్టు" అంటారు–లెనిన్(వసుంధర అక్షరజాలం వ్యాసం). ఈ మాటలు పాలేరు నాటకానికి సరిగ్గా సరిపోతాయి. స్వీయావగాహనకు సంబంధించిన అనేక ప్రతీకలు పాలేరు నాటకంలో కనిపిస్తాయి. నాటకంలోని కథానాయకుడు పాలేరు వెంకన్న డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వరరావు కావడం వెనుక ఉన్న బలమైన శక్తి వెంకన్నలోని స్వీయావగాహనే అని చెప్పవచ్చు. దీనికి సంబంధించి అనేక సందర్భాలు నాటకంలో దర్శనమిస్తాయి. "అయ్యో నా పసితనానికి చీడపురుగు పట్టిందే! ఇక నాకు ఎదుగు బొదుగులు లేవా? ఆశల్ని చంపి చిన్నప్పటి నుంచే పసిబిడ్డను ఒక పశువులాగా తయారు చేసే పాలేరుతనం నాకు దాపరించిందే! అయ్యో పాలేరుకు చదువు పనికిరాదా?" (పాలేరునాటకం, రంగం 6, పుట 49) అని పాలేరు వెంకన్న పలికిన మాటలు తనలోని స్వీయావగాహనకు ఉదాహరణ. బానిసతనం కంటే చావే నయం అనే గొప్ప స్వీయావగాహన పాలేరు వెంకన్న పాత్ర ద్వారా ప్రకటించారు రచయిత. "దేశాన్ని అవిద్యలోనూ, అజ్ఞానంలోనూ, దాస్యములోనూ ముంచేస్తున్న ఇలాంటి వాళ్లంతా బాబు లేనా?" (రంగం8, పుట59) అని వెంకన్న పలికిన మాటల్లో తనలోని స్వీయ అవగాహనతో పాటు సాంఘిక అవగాహన తెలుస్తోంది.

పాలేరు నాటకం కలిగించే స్వీయావగాహనకు ఉపకారి మాస్టారు నిలువెత్తు దర్పణంగా కనిపిస్తారు. "ఈ లోకంలో పుట్టిన ప్రతి జీవీ స్వాతిశయం స్థాపించుకుని స్వయం పోషకమై బ్రతకాలి. స్వాతిశయం, స్వయంపోషకశక్తి బ్రతుక్కి మూలాధారాలు. అవి లేని జీవి బానిసతనంలో పడుతుంది" అని ఉపకారి మాస్టారు పాత్ర ద్వారా పలికించిన మాటల్లో స్వీయావగాహన బోధన వ్యక్తమౌతుంది. పాలేరు నాటకంలో ఉపకారి మాస్టారు పాత్ర నిత్య అవగాహన కల్పనకు ప్రతీకగా పేర్కొనవచ్చు. పాలేరు నాటకంలో వెంకన్న ఉపకారి మాస్టారులే కాకుండా కుబేర్రావు, విన్యాసాలు, సుందరం, సీత, రామం పాత్రలు కూడా ఈ భావన కలిగినవిగా కనిపిస్తాయి. తన రచనల ద్వారా గొప్ప గొప్ప సందేశాలు ఇవ్వాలని అనుకోలేదు భీమన్న. నాటకంలో సంభాషణలు ద్వారా, పాత్రల వ్యక్తిత్వ చిత్రణ ద్వారా గొప్ప స్వీయ అవగాహన కల్పించారు రచయిత. కామాందైన కుబేర్రావు తన దగ్గర పనిచేసే సీతను బలాత్కరించే సందర్భంలో "హృదయము కొనగలవా, మూఢా ఏ మాత్రము నీ ధనము? స్వేచ్ఛాజీవిని బంధించెదవా? శృంఖల బలమేపాటి?" అని సీత పలికిన మాటల్లో స్వేచ్ఛా

జీవితం యొక్క శక్తిని ప్రకటించిన స్వీయావగాహన వ్యక్తమౌతుంది. ప్రగతి నిరోధక శక్తైన కుబేర్రావు కూడా స్వీయావగాహన కలిగిన వ్యక్తిగా కనిపించిన తీరు గమనించదగినది. చదువు, కళలు ప్రగతిచోదకశక్తులుగా భావించిన కుబేర్రావు వాటిని తన గ్రామంలో లేకుండా చేయాలని ప్రయత్నించడంలో భూస్వామ్య వ్యవస్థ భావజాలం కలిగిన వ్యక్తి స్వీయావగాహన వ్యకమౌతుంది. అయితే ఇది ప్రగతి నిరోధక స్వీయావగాహనగానే గ్రహించాలి.

**3. గ్రామ పునర్నిర్మాణ ఆకాంక్ష :**

గాంధీజీ భావజాలాన్ని పుణికిపుచ్చుకున్న బోయి భీమన్న, గాంధీజీ కలలుగన్న గ్రామ పునర్నిర్మాణ ఆకాంక్షను పాలేరు నాటకంలో ప్రకటించిన తీరు దర్శించవచ్చు. పాలేరు నాటకం ప్రారంభ స్థలం రైతువాడ గ్రామం. "గ్రామానికి చుట్టూ విశాలమైన పంటచేలు, చేలనిండా రకరకాల పైరులు. చేలగట్లలో అక్కడక్కడ తాటిచెట్లు"....... అంటూ వర్ణిస్తూ భీమన్న తన ఆలోచనా పునాది వేశారు. 1932-36 మధ్యకాలంలో గాంధీజీ గ్రామ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా 'పల్లెలకు మరలండి' భావనను బలంగా ప్రచారం చేశారు. సుమారుగా ఇదే కాలంలో వచ్చిన పాలేరు నాటకంలో "పల్లెలకు మరలండి" అనే నినాదాన్ని ప్రకటించారు భీమన్న. "పదరా పదరా పల్లెలకు, పల్లెటూరులే భారత భాగ్యము!...... పల్లెలకు మరలండి అనే మా ఉద్యమం ఎప్పటికి ఫలిస్తుందో. పల్లెలో ఆధునిక విద్యా వైద్య సౌకర్యాలన్నీ లభించే వరకు అది సాధ్యం కాదేమో"! (రంగం 2, పుట34) అంటూ సుందరం పాత్ర ద్వారా పలికించిన మాటలు భీమన్న ఆశించిన "గో బ్యాక్ టు విలేజ్" ఆకాంక్షకు అక్షరరూపం. గ్రామాలు స్వయం సంవృద్ధి సాధించాలని, ఆధునిక సౌకర్యాలన్నీ గ్రామాలకు సైతం చేరాలని, అభివృద్ధి నాలుగు వైపులకీ విస్తరించినప్పుడే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆకాంక్షించిన దార్శనికుడు భీమన్న. అదే విషయాన్ని పాలేరు నాటకం ద్వారా వ్యక్తీకరించిన తీరు తెలియవస్తుంది. "ఎంత మధురం ప్రకృతి సిద్ధమైన ఈ సౌభాగ్యం గ్రామంలోనే తప్ప పట్టణంలో పొందలేము" అంటూ సుందరం పలికిన మాటల్లో గ్రామాల విశిష్టతతో పాటు ప్రకృతి సౌందర్యమంతా గ్రామాలసొంతం అనే భావం ప్రకటించబడింది. "అవని జనుల కందరకు నాహార మొసగు గ్రామసీమయె నంద నారామసీమ/ అమృత చైతన్య మీ నేల నాడిపాడు! శ్రీ మనోహృష్ట మీ గ్రామ జీవనమ్ము." అనే మాటల్లో గ్రామాలు దేశానికి ఆహారాన్ని అందించే భాండాగారాలుగానూ, గొప్ప నందనారామాలుగానూ, మనోహరాలుగానూ కొనియాడిన తీరులోనే గ్రామాల విశిష్టతతో పాటు పునర్నిర్మాణ ఆకాంక్ష వ్యక్తమౌతుంది.

**4. అమలిన ప్రేమ ప్రకటన:**

"సమకాలీన పాత్రలను ప్రేమరసంతో నింపినప్పుడే అది విశ్వ సాహిత్యం అవుతుంది........ ప్రేమకు నవరసాలు తోడైనప్పుడే అమృత రసానుభూతి" అంటారు భీమన్న. స్వార్థం, కల్మషం, ప్రతిఫలాపేక్ష లేని పవిత్రమైన ప్రేమ పాలేరు నాటకంలో ప్రకటితమౌతుంది. రాయప్రోలు వారు ప్రకటించిన వియోగ శృంగారంలో ఉన్న భావనలన్నీ పాలేరు నాటకంలో దర్శనమిస్తాయి. పాలేరు నాటకంలోని నాయకుడైన వెంకన్న నాయకి వనబాల మధ్య ప్రేమ పవిత్ర భావనకు ప్రతీకగా దర్శనమిస్తోంది. ఈ భావన ఏ రకమైన శరీర వాంఛలకు, స్వార్థ చింతనకు తావులేని, త్యాగనిరతి కలిగిందిగా కనిపిస్తుంది. రామంతో వనబాలకి వివాహం కుదిరిందని తెలిసిన సందర్భంలో వెంకన్న (వెంకటేశ్వరరావు) మనసులో పూర్వ స్మృతులను ఒక్కొక్కటిగా గుర్తుచేసుకుంటూ

" ..........ఆలనాటి నీవు యెంగిలిజేసి విడిచినగొబ్బిపువ్వుల తేనెగ్రోలు తీపి,/అలనాటి బడికి రమ్మని నీవు చేసిన నవ దుష్పంకీర్తనముల సొబగు",......... అని పలికిన మాటల్లో అమలినప్రేమ భావం వ్యక్తమౌతుంది. చిన్నతనం నుండి వనబాల చేసిన సహాయం, చూపిన అనురాగం తన మదిలో గూడుకట్టుకున్న మధుర భావాలు తలుచుకుంటూ వెంకన్న (వెంకటేశ్వరరావు) మదనపడిన సందర్భంలో అమలిన ప్రేమతత్వం ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. ఈ ప్రేమతత్వం శారీరక వాంఛలకు అతీతమైనది. స్నేహం, గౌరవం, పరస్పర సహకారం, నమ్మకం వంటి విశిష్టతల ప్రాతిపదికన నిర్మితమైంది. "చిన్నప్పటి నుంచి ఎరిగి ఉండి అతడంటే ఏదో హృదయంలో నెరవేర్పరచుకున్న మిత్రుడ్ని విడనాడి ....... పరిచయంలేని పరాయివాన్ని పెండ్లాడటం ఎంత ఘోరం. ఎంత దుఃఖకరం!......." అని పలికిన వనబాల మాటల్లో ఈ భావం తెలియవస్తుంది. పాలేరు నాటకంలో వెంకన్న, వనబాలల మధ్య కులాంతర వివాహం జరుగుతుంది. రచయిత ఆకాంక్ష కులాంతర వివాహం వలన వర్ణవ్యవస్థ పోవాలని. దాన్నికాస్త తరచిచూస్తే ఆ వివాహానికి ఆరంభం వారిరువురి మధ్య ఉన్న అమలిన ప్రేమతత్వం దానితో ముడిపడి జరిగిన సంఘటనలు, సంభాషణలు పరికించి చూడగా వెంకన్న, వనబాల మధ్య ఉన్న ప్రేమ అమలిన ప్రేమ అని చెప్పకనే తెలుస్తోంది.

**5. చైతన్య ప్రబోధం:**

పాలేరు నాటకం సాంఘిక చైతన్యానికి బాటలు పరిచింది. పాలేర్లుగా పనిచేస్తున్న వారు ఆ పనిమాని చదువుకొని పట్టభద్రులై ఉన్నత ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా ఎదిగిన వాస్తవిక ఉదాంతాలు అనేకం కలవు. "ఆంధ్ర రాష్ట్రమంతట ఉర్రూతలూపిన నాటకాల్లో పాలేరు, కూలిరాజు ముఖ్యమైనవి. ఈ నాటకాలు నేర్చుకోవడానికి పల్లెల్లోని దళితవర్గాల వారు చదువుకున్నారంటే ఈ నాటకాలు ఎంత ప్రభావితం చేశాయో ఊహించవచ్చు" అని గుజ్జర్లమూడి కృపాచారి పేర్కొన్నారు. ఐఏఎస్ అధికారి కాకి మాధవరావు తన స్వీయచరిత్ర(సంకెళ్లు తెంచుకుంటు)లో పాలేరు నాటకం తనపై చూపిన ప్రభావాన్ని గుర్చి పేర్కొన్నారు. నాటక ప్రయోజనం అది ఏ లక్ష్యాన్ని సాధించదలిచిందో ఆ లక్ష్యం సాధించినప్పుడే సిద్ధించినట్టు అంటారు భీమన్న. పాలేరు నాటకం సాంఘిక చైతన్యాన్ని కలిగించడంలో సమకాలీన నాటకాలన్నిటిలోనూ ముందు వరుసలో నిలిచింది. వాస్తవమైన ప్రయోజనకరమైన విప్లవాన్ని సాదించడంలో ఎంతటి హింసాయుత టెర్రరిస్ట్ కార్యకలాపాలు చేయలేని పనిని ఒక్క పాలేరు నాటకం చేయగలిగింది అని బోయిభీమన్నే స్వయంగా ప్రకటించారు. "బానిసతనమును బాపుమురా, భారత భూమికి భాగ్యము తేరా!.........." అనే పాటతో ప్రారంభమైన పాలేరు నాటకం ఆద్యాంతం గొప్ప చైతన్య ప్రబోధకంగా నిలుస్తుంది. "విద్య అనెయెడు కాగడా వెలుగుజూపి యేల రక్షించుకొనరు మీ బాలకులను?"...... అనే మాటల్లో విద్యా చైతన్యం, "జాతి శక్తి హీనమై చచ్చుచుండ కన్నులను మూసుకొంటిరే గాఢ నిద్ర!".... అనే మాటల్లో సాంఘిక చైతన్యం, "మనుజుల అభివృద్ధికి తోడ్పడనీ మనుగడ యాలనురా!".... అనే మాటల్లో సామాజిక చైతన్యం, "పోరాడ గలిగితే కూలోడా! ఈ రాజ్యమే నీది కూలోడా!.... అనే మాటల్లో వర్గ చైతన్యం, ఆశ విడవకురా పాంథ..... ఆశే జీవము, ఆశే మార్గము"... అనే మాటల్లో జీవచైతన్యం, "కుటిల కులమత బేధాల కుళ్ళులోన....... స్వేచ్ఛ పొంది పురోగమించెదవో తల్లి!" అనే మాటల్లో కుల, మత చైతన్యం, "చేతులు జోడించుకు కూర్చోవడం అచేతన లక్షణం. చైతన్యవంతుడు సాధించలేని దేదీ లేదు" అనే మాటల్లో విశ్వ మానవ చైతన్య ప్రబోధ వ్యకమౌతుంది.

**ముగింపు :**

కవి ఏ కాలంలో జీవించాడో ఆ కాలానికి చెందిన సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక, ఆధ్యాత్మిక విషయాలన్నీ అతనిలో ప్రతిపాదించాలి అంటారు భీమన్న. పాలేరు నాటకం కవి జీవించిన కాలానికి సంబంధించిన అనేక విషయాలను నిజాయితీగా వ్యక్తీకరించడంలో సఫలీకృతమైంది. ఇతివృత్తంలో సమకాలీనత, కావ్య నాయకుడిలో విశ్వమానవత, రచనా శిల్పంలో రసభావ రమణీయత కలగలిసి ఈ నాటకం క్లాసిక్ గా నిలిచింది. "లక్ష్యాన్ని సాధించిన ఏ రచన అయినాసరే ఆ తర్వాత అజరామరంగా నిలిచిపోతుంది. ఆనందాన్ని ఇచ్చుకుంటూ ఆచరణ సాధ్యం కాని లక్ష్యాలు ఎంత ఆడంబరంగా కనిపించినా ఎండమావులే" అన్నారు భీమన్న. పాలేరు నాటకం ప్రజల అలోచనలకు ఊపిరిపోసే నీటిచెలమ అయింది. ఈ నాటకాన్ని పరిశీలిస్తున్న కొలది అనేక అంశాలు విశ్లేషణకు వేదికగా నిలుస్తాయి. అటువంటి కొన్నింటిని పరిశీలించి విశ్లేషించడమే ఈ వ్యాసం.

**ఉపయుక్త గ్రంథ పట్టిక**


1. భీమన్న, బోయి. (2009)పాలేరు.మారుతీ బుక్ డిపో: గుంటూరు.
2. మల్లికార్జునరావు,రేగుళ్ళ. సాహితీ ప్రపూర్ణ బోయి భీమన్న. భాషా సాంస్కృతిక శాఖ: ఆంధ్రప్రదేశ్.
3. శ్యాం ప్రసాద్ కె, (19సెప్టెంబర్ 2023). కవనకుతూహల భీమన్న, వ్యాసం.
4. డాక్టర్ నాగయ్య,జి. (2009)తెలుగు సాహిత్య సమీక్ష రెండవ సంపుటం. నవ్య పరిశోధక ప్రచురణలు: తిరుపతి.
5. కాత్యాయని విద్మహే. (జూన్ 2020). బోయి భీమన్న నాటక గమనంలో మూడు మజిలీలు వ్యాసం, నీలిరాగం పత్రిక.
6. ఆచార్య యాదగిరి,కె.(2011)తెలుగులో కవిత్వోద్యమాలు. తెలుగు అకాడమీ ప్రచురణ: హైదరాబాదు.
7. ఆచార్య వేంకటేశ్వర్లు, బూదాటి.(2012) తెలుగు సాహిత్య ప్రక్రియలు–ధోరణులు. హిమకర్ పబ్లికేషన్స్: హైదరాబాద్.
8. (జనవరి2024). బోయి భీమన్న విరచిత పాలేరు వ్యాసం, వసుంధర అక్షర జాలం పత్రిక.
9. హైమావతి. (1978) పాలేరు నుంచి పద్మశ్రీ వరకు బోయి భీమన్న. ప్రగతి ఆర్ట్ ప్రింటర్స్: హైదరాబాదు.
10. డాక్టర్.నారాయణ రెడ్డి.సి, (2015). ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు: ప్రయోగములు, విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్; విజయవాడ.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# ఆధునిక సాహిత్య ప్రక్రియలు – సామాజిక చైతన్యం

– పోలుమాటి నాగేశ్వరరావు
తెలుగు అధ్యాపకులు
ఆదిత్య డిగ్రీ కళాశాల (అటానమస్), రాజమహేంద్రవరం.
చరవాణి:9652 730021
nageswararao755@gmail.com

**ఉపోద్ఘాతం:**

తెలుగు సాహిత్య చరిత్రలో అనేక కవితా ప్రక్రియలు కలవు. ఇతిహాసం, పురాణం, ద్విపద కావ్యం, ఉదాహరణ కావ్యం, ప్రబంధం, యక్షగానం, శతకం, నవల, నాటకం, ప్రహసనం, కథ, కథానిక, గల్పిక, స్వీయ చరిత్ర, జీవిత చరిత్ర, వ్యాసం, విమర్శ, మినీ కవిత, హైకూ లు, నానీలు, గజల్, రుబాయిలు మొదలైన ప్రక్రియలు కలవు. వాటిలో మినీ కవిత మరియు నానీలు గురించి తెలుసుకుందాం. ఆధునిక కవిత్వ లక్షణాలలో ప్రక్రియ వైవిధ్యమే కాదు, ప్రక్రియ వైశిష్ట్యం కూడా ముఖ్యమైనదే. ఆధునిక కాలంలో కొత్త కవిత్వ ప్రక్రియలు ఆవిర్భవించాయి. కొత్త ప్రక్రియలు ఆవిర్భవించడానికి కారణం పాశ్చాత్య కవిత్వ ప్రభావం, కొత్తదనానికి ప్రాధాన్యత ఇవ్వడం ఉద్యమాల ప్రభావం అని చెప్పవచ్చు.

**మినీ కవిత్వం :**

తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలు చోటుచేసుకున్నాయి. ప్రాచీన కాలంలో పద్యం ఉండేది. ఆ తర్వాత గేయం వచ్చింది. తెలుగు కవితా రంగంలో 1975 నుంచి మినీ కవితలు వచ్చాయి.1980 నాటికి ఒక బలమైన ఉద్యమంగా మినీ కవిత రూపు దాల్చింది. మినీ కవితను ఎక్కువగా ప్రచారం చేసి, వ్యాప్తి చేసిన వారు డాక్టర్ రావి రంగారావు గారు. ఆ తర్వాతే మినీ కవిత గూర్చి అందరూ మాట్లాడడం ప్రారంభించారు. మినీ కవితను ఒక ఉద్యమంగా తెచ్చిన ఘనత రావి రంగారావు గారికే దక్కుతుంది. అందుచేతనే విమర్శకులు రావి రంగారావు గారిని మినీ కవితా పితామహుడు అని పేర్కొన్నారు.

ప్రజా కవి
మహాకవులకన్నా
ఎప్పుడూ తక్కువ వాడే
సూర్యుడు
నక్షత్రాల కన్నా
చిన్నవాడే కదా...
----- డాక్టర్ రావి రంగారావు.

**మినీ కవిత నిర్వచనం :**

మినీ కవిత ఆయుష్షు
మెరుపంత
కాని అది ప్రసరిస్తుంది

కాలమంత.

------డాక్టర్ సి. నారాయణ రెడ్డి.

మినీ కవిత అనేది ఒక తొలకరి మెరుపు. మెరుపు అనేది మెరిసిన తర్వాత నిలవదు. వెంటనే అదృశ్యం అయిపోతుంది. కానీ, మినీ కవిత తనను వినిపించి మాయమైపోదు. నిలిచిపోతోంది. కనుక అదొక స్థిరమైన తొలకరి మెరుపు అని అన్నారు సంజీవ్ దేవ్ గారు.

ఎన్ని గజాలు రాశాడన్నది కాదు

ఎన్ని నిజాలు చెప్పాడు అన్నది ముఖ్యం అంటారు ఆరుద్ర.

**మినీ కవిత --లక్షణాలు:**

మినీ కవితలో అనేక లక్షణాలు కలవు. అవి సంక్షిప్తత. నవ్య బంధుర శైలి, చమత్కారం, వ్యక్తీకరణలో సూటిదనం, కొత్తదనం, భావగాంభీర్యం, శీర్షిక ప్రాధాన్యం మొదలైనవి.

**మినీ కవిత – వర్గీకరణ:**

మినీ కవితల్ని రావి రంగారావు గారు కొన్ని రకాలుగా వర్గీకరించారు.

1. సౌందర్య అనుభవ మినీ కవితలు
2. నైతిక మినీ కవితలు
3. సాంస్కృతిక మినీ కవితలు
4. ఆధ్యాత్మిక మినీ కవితలు
5. జ్ఞానాత్మక మినీ కవితలు
6. ప్రజాస్వామ్య మినీ కవితలు
7. మానవతా మినీ కవితలు
8. సామాజిక మినీ కవితలు
9. దేశభక్తి మినీ కవితలు మొదలైనవి.

గుడ్ మార్నింగ్ అనే కవితలో

ఆకాశం ఇచ్చింది

ఆకుల్ని,

చీకటి తెచ్చింది

వక్కల్ని,

వెన్నెల కలిపింది

సున్నం,

తాంబూలం వేసుకుంది

సముద్రం...

పొద్దున్నే పలకరించాడు

భానుడు నవ్వుతూ

సముద్రము నవ్వింది
పండిన నోటితో...

డాక్టర్ రావి రంగారావు గారు సూర్యోదయం దృశ్యాన్ని చక్కగా వర్ణించారు.

డబ్బు కోసం మనిషి కుక్కలాగా మారిపోకూడదని, మిగతా వాటికన్నా డబ్బు విలువ పెరిగిపోవడం విచారించదగ్గ విషయం అని రావి రంగారావు గారు తపన చెందుతూ వ్రాసిన మినీ కవిత.

డబ్బు
దేవుడయ్యేసరికి
ఇనుము
పెట్టయింది
రాయి
గోడ అయింది
చెక్క
తలుపైంది
చివరికి
ప్రాణం
కుక్క అయింది.

కంటి తెలివి అనే మినీ కవితను చంద్రసేన్ గారు రాశారు.

కన్ను తెరిస్తే జననం
కన్ను మూస్తే మరణం
రెప్పపాటే కదా ఈ ప్రయాణం

పుట్టినప్పుడు కళ్ళు తెరుస్తారు. చనిపోయినప్పుడు కళ్ళు మోస్తారు. మానవుని జననం మరణం రెప్పపాటే అని కవి భావము.

జీవితం అనే మిని కవితను వసీరా రాశారు.

కాళ్లు తడవకుండా
సముద్రాన్ని దాటగల మేధావి అయిన
కళ్ళు తడవకుండా
జీవితాన్ని దాటలేడు.
------ వసీరా

ఈ మినీ కవితలో జీవితాన్ని గూర్చి పరిపూర్ణ అవగాహన కనిపిస్తుంది.

జేపీ అనే మినీ కవిత రాసిన వారు కాళోజీ నారాయణరావు గారు.

పుట్టుక నీది
చావు నీది

బతుకంతా
దేశానిది.

పై కవితలో జయప్రకాష్ నారాయణ గారి త్యాగాన్ని కొనియాడారు కాళోజి. జయప్రకాశ్ నారాయణ గారు మరణించినప్పుడు కాళోజీ నారాయణరావు గారు చెప్పిన కవిత ఇది.

మినీ కవితలో శీర్షిక ఉంటుంది. అంటే కవితకు పేరు ఉంటుంది. ఒక్కో పాదంలో అక్షరాలు ఇన్నే ఉండాలి అనే నియమం లేదు. 10 లేదా 12 పాదాల లోపు రాయబడే కవితనేమినీ కవిత అంటారు. దీనిలో ప్రాకృతిక, సామాజిక విలువలు చోటు చేసుకుంటాయి. ఆధునిక కవులు అనేకమంది ఈ ప్రక్రియలో కవితలు రాశారు.

**నానీ కవిత్వం – సామాజిక ప్రయోజనం:**

తెలుగు సాహిత్యంలో కొత్తగా వచ్చిన ప్రక్రియ నానీలు. దేశీయ కవితా ప్రక్రియ నానీలు. ప్రస్తుతం తెలుగు సాహిత్యంలో నానీలు ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయి. ఈ నానీల సృష్టికర్త ఆచార్య ఎన్.గోపి గారు. హైకూలను పరిశీలించి వాటికన్నా మెరుగైనవి, సమయోచితమైనవి రచించాలన్న తపనతో నానీలను రాశారు. నానీలు అంటే గోపి, గోపి అంటే నానీలుగా తెలుగుదేశంలో బహుళ ప్రచారం ఉంది. ఇంతకుముందు గోపి గారిని వేమన గోపిగా పిలిచేవారు. ఇప్పుడు నానీల గోపిగా పిలుస్తున్నారు. దానికి కారణం నాని ప్రక్రియకు ఆద్యుడు ఆచార్య ఎన్.గోపి గారు. వీరి నానీలు వార్త పత్రికలో ప్రచురించేటప్పుడు ఎంతో మందిని ఆకర్షించి, ఆనందింప చేశాయి.

తల్లిదండ్రులు చిన్న పిల్లలను నానీ అని అల్లారి ముద్దుగా పిలుస్తారు. చిన్నపిల్లల్ని నాని బాబు నాని గాడు అని పిలవడం మనందరికీ తెలిసిన విషయమే. ఈ నానీలు కూడా చిన్న కవితలు,బుల్లి కవితలు, అందమైన కవితలు. ఆచార్య ఎన్. గోపి గారు వార్త దినపత్రికలో 1997లో నానీలు రాశారు. 1998లో నానీలు అనే పేరుతో ఒక గ్రంథం గా ప్రకటించారు. ఇందులో 365 నానీలు చోటు చేసుకున్నాయి. ఈ గ్రంథాన్ని ప్రముఖ పత్రిక సంపాదకులు ఏ.బి.కె. ప్రసాద్ గారికి అంకితం ఇచ్చారు. ఇదే సంవత్సరంలో ఈ గ్రంథం రెండవ ముద్రణ పొందింది. 2002లో గోపి నానీ ల పేరుతో మరో గ్రంథం వచ్చింది. ఇందులోనూ 365 నాణేలు ఉన్నాయి. ఆచార్య ఎన్ గోపి గారు రాసిన మొత్తం నానీలు 365 మరియు 365 మొత్తం 730 నాణీలు రాయడం జరిగింది. తర్వాత అనేకమంది ఆధునిక కవులు నానీలు వ్రాశారు. నానీలు అనగా నావీ నీవీ వె రసి మనవి అని నిర్వచించారు ఎన్. గోపి గారు.

**నానీలు – లక్షణాలు:**

నానీల సృష్టికర్త గోపి గారు ఆ ప్రక్రియకు కొన్ని నియమ నిబంధనలను ఏర్పరిచారు.

1. నాలుగు పాదాలు ఉండాలి.
2. సాధారణంగా రెండేసి పాదాలకు ఒక భావంశాన్ని యూనిట్ గా గుర్తించడం.
3. మొత్తం మీద 20 నుంచి 25 అక్షరాల నిడివి కలిగి ఉండాలి. అంటే 20 అక్షరాలకు తగ్గకుండా 25 అక్షరాలకు మించకుండా నాలుగు పాదాల్లోనూ రాయాలి.
4. ఒక్కో పాదంలో ఇన్ని అక్షరాలు పాటించాలి అనే నియమం ఏమీ లేదు.
5. మొదటి భావంశాన్ని రెండోది సమర్థించడం లేదా భావ వైరుధ్యాన్ని సమన్వయం పరచడం.

నాని కవిత్వ నిర్మాణంలో ఐదు రకాల పద్ధతులు కనిపిస్తున్నాయి.

**నానీలు – వర్గీకరణ:**

1. ప్రాకృతిక నానీలు
2. సామాజిక నానీలు
3. తాత్విక నానీలు

4. ఉపదేశాత్మక నానీలు
5. కవితాత్మక నానీలు
6. నిర్వచనాత్మక నానీలు
7. వ్యంగ్య నానీలు
8. చమత్కార నానీలు
9. విలక్షణ నానీలు మొదలైనవి.

ఉదా :

నగరంలో పుట్టడం
లోపం కాదు
పల్లెల్ని మర్చిపోవడం
పాపం

----- ఆచార్య ఎన్.గోపి

రామచిలకలన్నీ
ఎగిరిల్లాయి
పచ్చని చెట్టు
మూడుబారిపోయింది.

----- డాక్టర్ తలతోటి పృథ్వీరాజ్

పల్లె చెరువులో
తల్లి చేప
పట్నం ఎక్వేరియంలో
పిల్ల చేప.

----- సోమేపల్లి వెంకటసుబ్బయ్య

ఇందులో అనాల్పార్ధం ఇమిడి ఉంది. పల్లెతనాన్ని విస్మరించడం పై నిరసన ఉంది. పల్లె లేనిదే నగరం లేదన్న భావము స్ఫురిస్తుంది.

పుస్తకం అచ్చం
అమ్మలాంటిదే
మేల్కొల్పుతుంది
నిద్రపుచ్చుతుంది

----- నేతల ప్రతాప్ కుమార్

కష్టాల్లో ఉన్నప్పుడు
ఎవడో వాడు
పైకి వచ్చాక మాత్రం

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

మనోడే...!

---- నేతల ప్రతాప్ కుమార్

ప్రేమకు

అర్థం వెతుకుతున్నావా

చూడాల్సింది నిఘంటువు కాదు

అమ్మ ముఖం.

---- నేతల ప్రతాప్ కుమార్

జీవితాన్ని జీవితంలోనే వెతకాలి పుస్తకాల్లో కాదు. అమ్మ మొఖం అనే మాటలో అన్నింటికీ అర్థం దొరుకుతుంది అని అంటారు నేతల ప్రతాప్ కుమార్ గారు.

**ముగింపు:**

తెలుగు సాహిత్యంలో అనేక ప్రక్రియలు చోటుచేసుకున్నాయి. అన్ని ప్రక్రియలు సామాజిక ప్రయోజన కారిగా ఉన్నాయి. ఆధునిక సాహిత్య ప్రక్రియలు ఆంగ్ల సాహిత్య ప్రభావం వల్ల తెలుగులో ఏర్పడినవే. వాటిలో మినీ కవిత్వం మరియు నానీలు వచన కవిత్వానికి చెందినవి. ఈ కవితలు చిన్నవిగా ఉన్నప్పటికీ భావం మాత్రము విశాలంగా ఉంటుంది. ఈ కవితలు పాఠకుల్ని ఆలోచింపజేసి, విజ్ఞాన అభివృద్ధికి దోహదపడతాయి అని భావిస్తున్నాను.

**సంప్రదించిన గ్రంథాలు :**

1. తెలుగు సాహిత్య విమర్శ సిద్ధాంతాలు--- ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న గారు
2. తెలుగు సాహిత్య చరిత్ర---- డాక్టర్ ద్వా. నా. శాస్త్రి గారు.
3. పాలకంకి నానీలు--- నేతల ప్రతాప్ కుమార్ గారు

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# డిజిటల్ యుగంలో తెలుగు పరిశోధన: కృత్రిమ మేధ ఉపయోగాలు, సవాళ్లు మరియు పరిశోధకుల సన్నద్ధత

– దండెంరాజు సంజీవ్ కుమార్,
భౌతిక శాస్త్ర అధ్యాపకులు,
ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి),
రాజమహేంద్రవరం.
ఇమెయిల్: Sanjeevchs@gcrjy.ac.in

**సారాంశం (Abstract):**

ప్రస్తుత డిజిటల్ యుగంలో కృత్రిమ మేధ (Artificial Intelligence – AI) అకడమిక్ పరిశోధనల రూపురేఖలను సమూలంగా మార్చేస్తోంది. ఈ పరిశోధనా పత్రం తెలుగు భాషా, సాహిత్య, శాసన, వ్యాకరణ, కోశ మరియు అనువాద పరిశోధనలలో AI పోషిస్తున్న నిర్మాణాత్మక పాత్రను వివరిస్తుంది. ప్రతి ప్రధాన విభాగం మరియు వాటి ఉపవిభాగాలలో ఉన్న సౌలభ్యాలు, ఎదురవుతున్న సమస్యలు, మరియు పరిశోధకులకు కావలసిన నైపుణ్యాలను (సన్నద్ధతను) కూలంకషంగా విశ్లేషించి, పట్టికల ద్వారా క్రోడీకరిస్తుంది. పరిశోధనలోని వివిధ దశలలో (అంశ ఎంపిక నుండి ప్లగియరిజం చెక్ వరకు) AI పోషించే పాత్రను, దాని లాభనష్టాలను వివరిస్తూనే; నకిలీ సమాచారం (Hallucinations), మాండలికాల ముప్పు లాంటి సవాళ్లను సైద్ధాంతిక ఆధారాలతో చర్చిస్తుంది. భవిష్యత్తులో తెలుగు పరిశోధక విద్యార్థులు డిజిటల్ అక్షరాస్యతతో, నైతిక విలువలతో తమను తాము ఎలా సన్నద్ధం చేసుకోవాలో ఈ పత్రం నిర్దేశిస్తుంది.

**కీలక పదాలు (Keywords):** కృత్రిమ మేధ, తెలుగు పరిశోధన, కంప్యూటర్ భాషాశాస్త్రం, సహజ భాషా ప్రాసెసింగ్ (NLP), కార్పస్ లింగ్విస్టిక్స్, ఓపెన్ సోర్స్ సాధనాలు.

## 1. ఉపోద్ఘాతం (Introduction)

తెలుగు భాషకు వేలాది సంవత్సరాల ఘనమైన చరిత్ర, సుసంపన్నమైన సాహిత్యం ఉన్నాయి. ప్రాచీన కాలం నుండి ఆధునిక యుగం వరకు తెలుగు పరిశోధనలు తాళపత్రాల సేకరణ, క్షేత్ర పర్యటనలు, గ్రంథాలయాలకే పరిమితమై ఉండేవి. కానీ, డిజిటలైజేషన్ మరియు నాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (NLP) రాకతో సమాచార సేకరణ, విశ్లేషణ కేవలం కొన్ని గంటల వ్యవధిలోకి కుదించబడింది. ప్రపంచవ్యాప్తంగా తక్కువ వనరులున్న భాషల (Low-resource languages) మనుగడకు సాంకేతిక జోడింపు అత్యవసరమని అకడమిక్ వర్గాలు భావిస్తున్నాయి (Joshi et al., 2020). ఈ నేపథ్యంలో కృత్రిమ మేధ పరిశోధకులకు అపారమైన అవకాశాలను ఇస్తున్నప్పటికీ, భాషా జీవగుణాన్ని కాపాడుకోవడంలో కొన్ని సవాళ్లను కూడా విసురుతోంది.

## 2. పరిశోధనా విధానం (Methodology)

ఈ పరిశోధనా పత్రం ఒక 'గుణాత్మక మరియు సమీక్షాత్మక అధ్యయనం' (Qualitative and Analytical Review Study). కృత్రిమ మేధకు సంబంధించిన తాజా సిద్ధాంత పత్రాలు, భాషాశాస్త్ర మూల గ్రంథాలు, మరియు ప్రస్తుతం అందుబాటులో ఉన్న AI సాధనాల పనితీరు ఆధారంగా ద్వితీయ దత్తాంశాన్ని (Secondary Data) సేకరించి విశ్లేషించడం జరిగింది. తెలుగు భాషా నిర్మాణ స్వభావానికి మరియు AI అల్గారిథమ్స్ పనితీరుకు మధ్య ఉన్న సమన్వయాన్ని, అంతరాన్ని అంచనా వేయడమే ఈ అధ్యయన ప్రధాన పద్ధతి.

## సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

### 3. తెలుగు భాషా పరిశోధనా విభాగాలు: సౌలభ్యాలు, సమస్యలు మరియు సన్నద్ధత

వివిధ తెలుగు పరిశోధనా విభాగాలు మరియు వాటి ఉపవిభాగాలలో AI ప్రభావం, లాభనష్టాలు, మరియు పరిశోధకులు నేర్చుకోవాల్సిన విషయాల సమగ్ర విశ్లేషణ ఈ విధంగా ఉంది:

#### 3.1 భాషాశాస్త్ర పరిశోధన (Linguistics)

**ఎ) ధ్వని శాస్త్రం (Phonetics):**

- **సౌలభ్యాలు:** స్పీచ్ ప్రాసెసింగ్ AI అల్గారిథమ్స్ ద్వారా అక్షరాల ఉచ్చారణ, పౌనఃపున్యం (Frequency), మరియు ధ్వని తరంగాలను (Spectrograms) కచ్చితంగా కొలవవచ్చు.
- **సమస్యలు:** వ్యక్తుల గొంతులో ఉండే సూక్ష్మమైన తేడాలను, నేపథ్య శబ్దాలను (Background noise) AI ఒక్కోసారి తప్పుగా విశ్లేషిస్తుంది.
- **సన్నద్ధత:** Praat, Librosa వంటి ఆడియో అనాలిసిస్ సాఫ్ట్‌వేర్లపై పట్టు, ధ్వని తరంగాల విశ్లేషణ.

**బి) పద నిర్మాణ శాస్త్రం (Morphology):**

- **సౌలభ్యాలు:** 'మార్ఫలాజికల్ ఎనలైజర్స్' ద్వారా సంక్లిష్టమైన తెలుగు పదాలను సెకన్లలో ధాతువులు, ప్రత్యయాలుగా విడదీయవచ్చు.
- **సమస్యలు:** సంధులు, సమాసాలు కలిసినప్పుడు (Agglutination) AI అనవసరంగా పదాలను ముక్కలు చేయడం లేదా తప్పుగా విడదీయడం జరుగుతుంది.
- **సన్నద్ధత:** రూల్-బేస్డ్ ట్యాగింగ్, ఫైనైట్ స్టేట్ ట్రాన్స్‌డ్యూసర్స్ (FST) అల్గారిథమ్స్.

**సి) వాక్య నిర్మాణ శాస్త్రం (Syntax):**

- **సౌలభ్యాలు:** డిపెండెన్సీ పార్సింగ్ (Dependency Parsing) ద్వారా వాక్యంలో కర్త, కర్మ, క్రియల మధ్య సంబంధాన్ని ట్రీ-గ్రాఫ్ రూపంలో సులభంగా చూడవచ్చు.
- **సమస్యలు:** తెలుగులో పదాల వరుస మారినా అర్థం మారదు (Free word order). కానీ ఇంగ్లీష్ ఆధారిత AI మోడల్స్, ఈ స్వేచ్ఛా పదక్రమాన్ని అర్థం చేసుకోలేక తప్పుగా అన్వయిస్తాయి.
- **సన్నద్ధత:** ట్రీబ్యాంక్ (Treebank) డేటా సృష్టి, సింటాక్టిక్ పార్సింగ్ టూల్స్ వినియోగం.

**డి) అర్థ విజ్ఞానం (Semantics):**

- **సౌలభ్యాలు:** వర్డ్ ఎంబెడింగ్స్ ద్వారా కాలక్రమంలో ఒక పదం యొక్క అర్థం ఎలా మారుతూ వచ్చిందో గ్రాఫికల్ గా విశ్లేషించవచ్చు.
- **సమస్యలు:** వెటకారం, జాతీయాలు, శ్లేషార్థాలను AI కేవలం అక్షరార్థంలోనే (Literal meaning) తీసుకుని తప్పుగా విశ్లేషిస్తుంది.
- **సన్నద్ధత:** వెక్టార్ సెమాంటిక్స్, నాచురల్ లాంగ్వేజ్ అండర్‌స్టాండింగ్ (NLU).

**ఇ) మాండలిక విజ్ఞానం (Dialectology):**

- **సౌలభ్యాలు:** వేలాది ఆడియో రికార్డింగులను విశ్లేషించి, ఏ ప్రాంతంలో ఏ పదాన్ని ఎలా పలుకుతున్నారో మ్యాపింగ్ చేయవచ్చు.
- **సమస్యలు:** మాండలికాలకు తగినంత లిఖిత డేటా లేకపోవడం వల్ల, AI మోడల్స్ ప్రాంతీయ పదాలను "తప్పు పదాలుగా" పరిగణించి ప్రామాణిక తెలుగులోకి మార్చేస్తాయి.

- **సన్నద్ధత:** లో-రీసోర్స్ (Low-resource) లాంగ్వేజ్ మోడలింగ్, స్పీచ్-టు-టెక్స్ట్ కస్టమైజేషన్.

### 3.2 సాహిత్య పరిశోధన (Literary Research)

**ఎ) ప్రాచీన సాహిత్యం:**

- **సౌలభ్యాలు:** పద్యాల ఛందస్సును సెకన్లలో లెక్కించడం, స్టైలోమెట్రీ (Stylometry) ద్వారా అజ్ఞాత కవుల రచనల శైలిని విశ్లేషించి రచయితను గుర్తించడం సాధ్యమవుతుంది.
- **సమస్యలు:** గ్రాంథిక భాష మరియు పాత తెలుగు పదాలకు శిక్షణ డేటా లేకపోవడం వల్ల AI వాటిని సరిగ్గా చదవలేదు.
- **సన్నద్ధత:** ప్రాచీన కావ్యాల డిజిటలైజేషన్ పద్ధతులు, టెక్స్ట్ ఎక్స్‌ట్రాక్షన్ టూల్స్.

**బి) ఆధునిక సాహిత్యం:**

- **సౌలభ్యాలు:** వందలాది నవలలు, కథలను ఒకేసారి విశ్లేషించి వాటిలోని ప్రధాన ఇతివృత్తాలను (Topic Modeling ద్వారా) మరియు పాత్రల భావోద్వేగాలను (Sentiment Analysis ద్వారా) బయటకు తీయవచ్చు.
- **సమస్యలు:** దళిత, స్త్రీవాద సాహిత్యాల్లో ఉండే సామాజిక కోణాలను, ఆవేదనను AI సెన్సార్లు ఒక్కోసారి అభ్యంతరకర పదాలుగా ఫిల్టర్ చేసే ప్రమాదం ఉంది.
- **సన్నద్ధత:** లాటెంట్ డిరిచ్‌లెట్ అలోకేషన్ (LDA) టూల్స్, ఎమోషన్ డిటెక్షన్ అల్గారిథమ్స్.

**సి) జానపద విజ్ఞానం (Folklore):**

- **సౌలభ్యాలు:** పల్లెల్లో రికార్డు చేసిన పాటలు, కథలను AI ఆడియో క్లీనింగ్ టూల్స్ ద్వారా స్పష్టంగా మార్చి స్వయంచాలకంగా టెక్స్ట్ రూపంలోకి మార్చవచ్చు.
- **సమస్యలు:** జానపద సాహిత్యం అంతా మౌఖికం. అందులోని ఊతపదాలు, పల్లెటూరి యాస, సాంస్కృతిక నేపథ్యాన్ని AI మోడల్స్ పట్టుకోలేవు.
- **సన్నద్ధత:** ఆడియో డేటా ప్రాసెసింగ్, నాన్-స్టాండర్డ్ టెక్స్ట్ ఎనాలిసిస్ నైపుణ్యాలు.

### 3.3 శాసన మరియు తాళపత్ర పరిశోధన (Epigraphy & Manuscriptology)

**ఎ) శాసన పరిశోధన:**

- **సౌలభ్యాలు:** కంప్యూటర్ విజన్ ఉపయోగించి, రాళ్లపై చెరిగిపోయిన అక్షరాలను అంచనా వేసి పునరుద్ధరించవచ్చు.
- **సమస్యలు:** త్రీడీ (3D) వక్రతలు ఉన్న రాళ్లపై అక్షరాలను లేదా వాతావరణం వల్ల పాడైన గీతలను AI అక్షరాలుగా భ్రమపడే (Optical illusions) అవకాశం ఉంది.
- **సన్నద్ధత:** ఇమేజ్ ఎన్‌హాన్స్‌మెంట్, కన్వల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్క్స్ (CNNs).

**బి) తాళపత్ర గ్రంథ పరిశోధన:**

- **సౌలభ్యాలు:** మల్టీ-స్పెక్ట్రల్ ఇమేజింగ్ మరియు AI ద్వారా తాళపత్రాలను తాకకుండానే, పాడైపోయిన ఆకులపై ఉన్న మసి/సిరాను గుర్తించి డిజిటల్ టెక్స్ట్‌గా (HTR ద్వారా) మార్చవచ్చు.
- **సమస్యలు:** ఒక్కో రాయసగాడు (Scribe) ఒక్కో రాత శైలిలో రాయడం, పురుగులు తిన్న చోట అక్షరాలు పోవడం వల్ల AI సంబంధం లేని అక్షరాలతో ఖాళీలను పూరిస్తుంది (Hallucinations).
- **సన్నద్ధత:** హ్యాండ్‌రిటన్ టెక్స్ట్ రికగ్నిషన్ (HTR) మోడల్స్ కి శిక్షణ ఇవ్వడం, డాక్యుమెంట్ ఇమేజ్ ప్రాసెసింగ్.

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


### 3.4 కోశ విజ్ఞానం, వ్యాకరణం, అనువాద మరియు తులనాత్మక పరిశోధన

ఎ) కోశ విజ్ఞానం (Lexicography):

❉ **సౌలభ్యాలు:** నిఘంటువుల తయారీకి పట్టే సమయం ఏళ్లకి తగ్గుతుంది. వెబ్ స్క్రేపింగ్ ద్వారా కొత్త పదాలను సేకరించి నిఘంటువులో చేర్చవచ్చు.

❉ **సమస్యలు:** బహుళ అర్థాలను (Polysemy) సందర్భాన్ని బట్టి విభజించడంలో AI తడబడుతుంది.

❉ **సన్నద్ధత:** కార్పస్ మేనేజ్‌మెంట్ టూల్స్, Web Scraping.

బి) వ్యాకరణ పరిశోధన (Grammatical Studies):

❉ **సౌలభ్యాలు:** పెద్ద వాక్యాలను సులభంగా విచ్ఛేదనం (Parsing) చేసి డిజిటల్ వ్యాకరణ చెకర్ల రూపకల్పన వేగవంతం అవుతుంది.

❉ **సమస్యలు:** ఇంగ్లీష్ వాక్య నిర్మాణాన్ని తెలుగుపై బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తుంది.

❉ **సన్నద్ధత:** సింటాక్స్ ట్రీ జనరేషన్, లాజిక్ ప్రోగ్రామింగ్.

సి) తులనాత్మక పరిశోధన (Comparative Studies):

❉ **సౌలభ్యాలు:** తెలుగును ఇతర ద్రావిడ భాషలతో పోల్చి పదాల మూలాలను గుర్తించడం సులభం.

❉ **సమస్యలు:** అక్షరాల కూర్పులో ఉన్న పైపై పోలికలను చూసి ఏ సంబంధం లేని రెండు పదాలను ఒకే మూలం నుండి వచ్చాయని (False Positives) నిర్ధారించే ప్రమాదం ఉంది.

❉ **సన్నద్ధత:** బహుభాషా డేటాబేస్‌ల నిర్వహణ.

డి) అనువాద శాస్త్రం (Translation Studies):

❉ **సౌలభ్యాలు:** న్యూరల్ మెషీన్ ట్రాన్స్‌లేషన్ (NMT) సహాయంతో వందల పేజీలను వేగంగా అనువదించవచ్చు.

❉ **సమస్యలు:** జాతీయాలు, సామెతలను యథాతథంగా (Literal Translation) అనువదించడం వల్ల మూల అర్థం నాశనం అవుతుంది.

❉ **సన్నద్ధత:** NMT మోడళ్ల పనితీరు, BLEU స్కోర్‌ల మదింపు నైపుణ్యం.

### 3.5 కంప్యూటర్ భాషాశాస్త్రం (Computational Linguistics)

* **సౌలభ్యాలు:** తెలుగులో LLMs, చాట్‌బాట్‌లు, స్పీచ్ టు టెక్స్ట్ వంటి సాంకేతికతలను నేరుగా అభివృద్ధి చేయవచ్చు.
* **సమస్యలు:** ఇంటర్నెట్‌లో నాణ్యమైన తెలుగు డేటా చాలా తక్కువ ఉండటం వల్ల AI మోడళ్లకు సరైన శిక్షణ అందక, ఉత్పత్తి చేసే భాష అసహజంగా ఉంటుంది.
* **సన్నద్ధత:** డీప్ లెర్నింగ్, పైథాన్ (PyTorch/TensorFlow), అల్గారిథమిక్ లాజిక్.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

### 3.6 సారాంశ పట్టిక: పరిశోధనా విభాగాలు మరియు AI ప్రభావం

| పరిశోధనా విభాగం / ఉపవిభాగం | AI తో సౌలభ్యాలు (Advantages) | AI తో సమస్యలు / పరిమితులు (Limitations) | పరిశోధకుల సన్నద్ధత |
|---|---|---|---|
| **1. భాషాశాస్త్రం: ధ్వని శాస్త్రం** | అక్షరాల ఉచ్చారణ, పౌనఃపున్యం, ధ్వని తరంగాల ఖచ్చితమైన కొలత. | సూక్ష్మమైన గొంతు తేడాలను, నేపథ్య శబ్దాలను తప్పుగా విశ్లేషించడం. | Praat, Librosa వాడకం, ధ్వని తరంగాల విశ్లేషణ. |
| **పద నిర్మాణ శాస్త్రం** | సంక్లిష్ట పదాలను సెకన్లలో ధాతువులు, ప్రత్యయాలుగా విడదీయడం. | సంధాన భాష లక్షణాల (Agglutination) వల్ల పదాలను తప్పుగా ముక్కలు చేయడం. | రూల్-బేస్డ్ ట్యాగింగ్, FST అల్గారిథమ్స్. |
| **వాక్య నిర్మాణ శాస్త్రం** | కర్త, కర్మ, క్రియల సంబంధాన్ని ట్రీ-గ్రాఫ్ రూపంలో చూడటం. | స్వేచ్ఛా పదక్రమాన్ని (Free word order) అర్థం చేసుకోలేక తప్పు అన్వయం. | ట్రీబ్యాంక్ డేటా సృష్టి, సింటాక్టిక్ పార్సింగ్. |
| **అర్థ విజ్ఞానం** | పదం యొక్క అర్థ పరిణామాన్ని గ్రాఫికల్‌గా విశ్లేషించడం. | వెటకారం, జాతీయాలు, శ్లేషార్థాలను కేవలం అక్షరార్థంలో తీసుకోవడం. | వెక్టార్ సెమాంటిక్స్, NLU అవగాహన. |
| **మాండలిక విజ్ఞానం** | వేలాది ఆడియోలను విశ్లేషించి, ప్రాంతీయ పదాలను మ్యాపింగ్ చేయడం. | లిఖిత డేటా లేమి వల్ల మాండలిక పదాలను తప్పులుగా పరిగణించడం. | లో-రీసోర్స్ లాంగ్వేజ్ మోడలింగ్. |
| **2. సాహిత్యం: ప్రాచీన సాహిత్యం** | ఛందస్సు లెక్కింపు, స్టైలోమెట్రీ ద్వారా అజ్ఞాత కవుల శైలి గుర్తింపు. | గ్రాంథిక భాష, పాత తెలుగు పదాలకు శిక్షణ డేటా లేకపోవడం. | ప్రాచీన కావ్యాల డిజిటలైజేషన్, టెక్స్ట్ ఎక్స్‌ట్రాక్షన్. |
| **ఆధునిక సాహిత్యం** | నవలల ప్రధాన ఇతివృత్తాలు, పాత్రల భావోద్వేగాల విశ్లేషణ. | సామాజిక ఆవేదనను తెలిపే పదాలను సెన్సార్లు ఫిల్టర్ చేయడం. | Topic Modeling (LDA), ఎమోషన్ డిటెక్షన్. |
| **జానపద విజ్ఞానం** | పల్లె పాటలను, ఆడియోను స్పష్టంగా మార్చి టెక్స్ట్ గా చేయడం. | మౌఖిక యాస, ఊతపదాలు, సాంస్కృతిక నేపథ్యాన్ని పట్టుకోలేకపోవడం. | ఆడియో డేటా ప్రాసెసింగ్. |
| **3. శాసన & తాళపత్ర పరిశోధన** | పాడైన తాళపత్రాలు, చెరిగిన అక్షరాలను డిజిటలైజ్ చేయడం. | 3D వక్రతలు, పురుగులు తిన్న చోట లేని అక్షరాలను AI ఊహించి రాయడం (Hallucinations). | HTR మోడల్స్, ఇమేజ్ ఎన్‌హాన్స్‌మెంట్, CNNs. |

| | | | |
|---|---|---|---|
| **4. కోశ & వ్యాకరణ విజ్ఞానం** | వెబ్ స్క్రేపింగ్ ద్వారా కొత్త పదాల సేకరణ; వాక్యాల విచ్ఛేదనం. | బహుళ అర్థాలను విడదీయలేకపోవడం; ఆంగ్ల వాక్య నిర్మాణ ప్రభావం. | కార్పస్ మేనేజ్‌మెంట్, సింటాక్స్ ట్రీ, Web Scraping. |
| **5. తులనాత్మక & అనువాద శాస్త్రం** | పదాల మూలాల గుర్తింపు, NMT ద్వారా వేగవంతమైన అనువాదం. | తప్పుడు మూలాలు (False Positives), జాతీయాల అక్షరాలా అనువాదం. | బహుభాషా డేటాబేస్, NMT మోడళ్లు, BLEU స్కోర్. |
| **6. కంప్యూటర్ భాషాశాస్త్రం** | LLMs, స్పీచ్ టు టెక్స్ట్ వంటి అత్యాధునిక సాంకేతికతల అభివృద్ధి. | నాణ్యమైన తెలుగు డేటా లేమి వల్ల మోడల్స్ అసహజంగా మారడం. | డీప్ లెర్నింగ్, పైథాన్ (PyTorch/ TensorFlow). |

## 4. కేస్ స్టడీ: AI పనితీరుపై ఒక ఆచరణాత్మక పరిశీలన

తెలుగు పరిశోధనలో AI పరిమితులను అర్థం చేసుకోవడానికి రెండు ఉదాహరణలు ఇక్కడ విశ్లేషించబడ్డాయి:

* **ఉదాహరణ 1 (సాంస్కృతిక లోపం):** తెలుగులోని "చెవిలో పూలు పెట్టాడు" (మోసం చేశాడు) అనే జాతీయాన్ని ప్రముఖ AI సాధనాలు "He put flowers in the ear" అని అక్షరాలా అనువదిస్తున్నాయి. ఇది సాహిత్యంలో AIకి ఉన్న సాంస్కృతిక స్పృహ లోపానికి (Cultural nuance gap) సజీవ సాక్ష్యం.
* **ఉదాహరణ 2 (శాసన/తాళపత్ర పఠనం):** పాత పుస్తకాలను OCR చేస్తున్నప్పుడు, ప్రాచీన కాలపు 'ఱ' (బండి ర) లేదా అరసున్నాలను ఆధునిక మోడల్స్ గుర్తించలేక 'ఱ' ను 'టి' గానో లేదా పూర్తిగా వేరే అక్షరంగానో భ్రమపడుతున్నాయి. దీనికి కారణం మోడల్స్ కు ఆధునిక ప్రామాణిక తెలుగు (Modern Standard Telugu) పైనే శిక్షణ ఇవ్వడం.

## 5. పరిశోధన వివిధ దశలలో AI పాత్ర & లాభనష్టాలు

ఒక పరిశోధక విద్యార్థి తన పరిశోధనను ప్రారంభించినప్పటి నుండి తుది పత్రం సమర్పించే వరకు వివిధ దశలలో AI సాధనాలు ఎలా ఉపయోగపడతాయో, వాటి లాభనష్టాలు ఏమిటో ఇక్కడ వివరించబడింది:

### దశ 1: అంశ ఎంపిక – సాహిత్య సమీక్ష (Literature Review)

* **AI పాత్ర:** ఒక అంశంపై గతంలో ఎంత పరిశోధన జరిగింది, ఇంకా ఏయే కోణాల్లో పరిశోధన చేయవచ్చు (Research Gaps) అని తెలుసుకోవడానికి AI (ChatGPT, Perplexity, Claude వంటివి) సారాంశాలను అందిస్తుంది.
* **లాభం:** గ్రంథాలయాల్లో నెలల తరబడి వెతికే సమయం ఆదా అవుతుంది. ఆంగ్లంలో ఉన్న పాశ్చాత్య సాహిత్య సిద్ధాంతాలను సులభంగా తెలుగులోకి అనువదించి అర్థం చేసుకోవచ్చు.
* **నష్టం:** కొన్నిసార్లు ఇది చాలా సాధారణమైన (Generic) అంశాలను సూచిస్తుంది, పరిశోధనకు అవసరమైన లోతు ఉండదు.

### దశ 2: దత్తాంశ సేకరణ (Data Collection & Processing)

* **AI పాత్ర:** పాత పుస్తకాలను, పత్రికలను ఆప్టికల్ క్యారెక్టర్ రికగ్నిషన్ (OCR) ద్వారా డిజిటల్ టెక్స్ట్‌గా మార్చడం. వెబ్ స్క్రేపింగ్ ద్వారా వేలాది పద్యాలను, కథలను ఒకేచోట చేర్చడం.
* **లాభం:** పెద్దఎత్తున డేటాను (కార్పస్) వర్గీకరించడం సులభం. ఒక పదప్రయోగం నన్నయ కాలం నుండి నేటి వరకు ఎలా మారిందో వెతకడం సులభతరం అవుతుంది.
* **నష్టం:** పాత తెలుగు పుస్తకాల ప్రింటింగ్ సరిగా లేనప్పుడు OCR తప్పులతడకగా అక్షరాలను ఇస్తుంది. దాన్ని మళ్లీ సరిచూసుకోవడానికి మనిషికి రెట్టింపు సమయం పడుతుంది.

**దశ 3: విశ్లేషణ మరియు రచన (Analysis & Drafting)**

* **AI పాత్ర:** సేకరించిన సమాచారాన్ని విశ్లేషించడం, ఒక పద్ధతిలో వ్యాసాన్ని నిర్మించడం, వ్యాకరణ దోషాలు లేకుండా వాక్యాలు రాయడం.
* **లాభం:** రచనా శైలిలో స్పష్టత వస్తుంది. ఒక అధ్యాయం తర్వాత మరో అధ్యాయం ఎలా ఉండాలో ఒక నిర్మాణాన్ని (Outline) సులభంగా పొందవచ్చు.
* **నష్టం:** AI రాసే తెలుగు చాలా యాంత్రికంగా, కృత్రిమంగా ఉంటుంది. తెలుగు సాహిత్యానికి ప్రాణమైన 'నుడికారం', 'రసపోషణ', 'సాహిత్య సౌరభం' అందులో లోపిస్తాయి.

**దశ 4: సరిచూడటం మరియు ప్లగియరిజం (Proofreading)**

* **AI పాత్ర:** అచ్చుతప్పులను సవరించడం, ప్లగియరిజం (సాహిత్య చౌర్యం) సాఫ్ట్‌వేర్ల ద్వారా ఇతరుల కాపీ ఉందో లేదో చెక్ చేయడం.
* **లాభం:** సమర్పించడానికి ముందు థీసిస్ ను దోషరహితంగా తీర్చిదిద్దవచ్చు.

**5.1 సారాంశ పట్టిక: పరిశోధనా దశలు మరియు టూల్స్**

| పరిశోధనా దశ / అవసరం | సూచించబడిన సాధనాలు (Examples) | ప్రధాన ఉపయోగం |
|---|---|---|
| **1. సాహిత్య సమీక్ష** | Perplexity AI, Elicit | అకడమిక్ పత్రాల వెతుకులాట, సారాంశాల సేకరణ, Research gaps గుర్తింపు. |
| **2. దత్తాంశ సేకరణ** | Tesseract OCR, Bhashini | పాత పుస్తకాలను, మౌఖిక రికార్డింగులను టెక్స్ట్‌గా మార్చడం. |
| **3. దత్తాంశ విశ్లేషణ** | AntConc, Sketch Engine | పదాల పునరావృతం, సహచరిత పదాల (Collocations) గుర్తింపు. |
| **4. రచన/అనువాదం** | **Gemini Pro 3.1**, Claude 3.5 Sonnet | పత్రాల విశ్లేషణ, ఇతర భాషల అనువాదం, మరియు సమాచార క్రమబద్ధీకరణ. |
| **5. రిఫరెన్సింగ్/చెక్కింగ్** | Zotero, LaTeX, Turnitin | ఆధారాలను ఒకచోట చేర్చి బిబ్లియోగ్రఫీ సృష్టించడం; ప్లగియరిజం పరిశీలన. |

## 6. ఓపెన్ సోర్స్ సాంకేతికతల ప్రాముఖ్యత

కంప్యూటర్ భాషాశాస్త్రంవైపు అడుగులు వేయాలనుకునేవారికి పైథాన్ (Python) ఓపెన్ సోర్స్ లైబ్రరీలు వరప్రసాదాలు. **iNLTK, Stanza** లాంటివి తెలుగులో వాక్యాలను విడగొట్టడానికి ఉపయోగపడగా, **AI4Bharat** ఉచిత అనువాద నమూనాలను అందిస్తోంది. **Praat** సాఫ్ట్‌వేర్ ధ్వని శాస్త్ర విశ్లేషణకు ప్రామాణికంగా నిలుస్తోంది (ఉమామహేశ్వరరావు, 2014).

## 7. AI తప్పుదోవ పట్టించే అంశాలు (Hallucinations & Pitfalls)

పరిశోధకులు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అంశాలు ఇవి:

1. **కల్పిత సమాచారం (Hallucinations):** AI కి తెలియని విషయం ఏదైనా అడిగితే, "నాకు తెలియదు" అని చెప్పకుండా, నమ్మకంగా అబద్ధాలు ఆడుతుంది. అసలు ఉనికిలోనే లేని పుస్తకాల పేర్లు, రచయితల పేర్లు, పేజీ నంబర్లతో సహా నకిలీ రిఫరెన్స్‌లను (Fake Citations) సృష్టిస్తుంది (Ji et al., 2023). వీటిని గ్రంథ పట్టికలో (Bibliography) పెడితే పరిశోధకుడి పరువు పోతుంది.

2. **సాంస్కృతిక స్పృహ లేమి:** సామెతలు, జాతీయాలు, శ్లేషలను AI అక్షరాలా అనువదిస్తుంది. ఉదాహరణకు "కాలికి బుద్ధి చెప్పాడు" అంటే పారిపోయాడు అని అర్థం, కానీ AI దాన్ని "కాలుకు తెలివితేటలు నేర్పించాడు" అని విశ్లేషించే ప్రమాదం ఉంది.
3. **మాండలికాలను చంపేయడం:** జానపద సాహిత్యం లేదా మాండలికాలపై పరిశోధన చేసేటప్పుడు, ఆ పల్లె పదాలను AI "వ్యాకరణ దోషాలుగా" పరిగణించి ప్రామాణిక తెలుగులోకి (Standard Telugu) మార్చేస్తుంది. దీనివల్ల పరిశోధన యొక్క మూలమే నాశనం అవుతుంది (Bender et al., 2021).

## 8. పరిశోధక విద్యార్థులు నేర్చుకోవలసిన విషయాలు (Prerequisites)

డిజిటల్ యుగంలో నెగ్గుకురావడానికి తెలుగు పరిశోధకులు కేవలం పుస్తక పరిజ్ఞానానికే పరిమితం కాకుండా ఈ క్రింది నైపుణ్యాలు పెంచుకోవాలి:

1. **ప్రాంప్ట్ ఇంజనీరింగ్ (Prompt Engineering):** AI కి ప్రశ్న ఎలా అడగాలో నేర్చుకోవడం. "తెలుగు సాహిత్యం గురించి రాయి" అని అడిగితే చెత్త సమాచారం వస్తుంది. "19వ శతాబ్దపు తెలుగు నవలల్లో సామాజిక పరిస్థితులను విశ్లేషిస్తూ ఒక అకడమిక్ అవుట్ లైన్ ఇవ్వు" అని నిర్దిష్టంగా అడగడం నేర్చుకోవాలి.
2. **నిర్ధారణ నైపుణ్యాలు (Fact-Checking):** AI ఇచ్చిన ప్రతి పద్యం, ప్రతి కొటేషన్, ప్రతి పుస్తకం పేరును ఒరిజినల్ మూల గ్రంథాలతో (Primary Sources) తప్పనిసరిగా సరిపోల్చుకోవడం అలవాటు చేసుకోవాలి.
3. **బేసిక్ డిజిటల్ టూల్స్:** గూగుల్ కీప్ (Google Keep), గూగుల్ లెన్స్ వంటి ఉచిత OCR టూల్స్ వాడకం, అలాగే అనువాద సాధనాల (Translation memory tools) పనితీరుపై కనీస అవగాహన పెంచుకోవాలి.
4. **నైతిక విలువలు (AI Ethics):** AI ని కేవలం ఒక 'అసిస్టెంట్' గా (ఆలోచనలు, అవుట్ లైన్ల కోసం) మాత్రమే వాడుకోవాలి. AI రాసిన దాన్ని యథాతథంగా కాపీ చేసి తమ థీసిస్ గా సమర్పించడం పరిశోధనా నైతికతకు విరుద్ధం అని గ్రహించాలి. వాక్య నిర్మాణం మరియు భావ ప్రకటన పరిశోధకుడి సొంతంగా ఉన్నప్పుడే ఆ థీసిస్‌కు అకడమిక్ ప్రామాణికత ఉంటుంది.

## 9. ముగింపు (Conclusion)

కృత్రిమ మేధ అనేది పరిశోధకుడి చేతిలో ఉన్న 'కలం' లాంటిది. దానికి అపారమైన వేగం, సమాచారం ఉండొచ్చు, కానీ దానికి సృజనాత్మకత, విచక్షణ, మరియు అనుభూతి లేవు. దశాబ్దాలుగా మరుగున పడిన తాళపత్రాలను వెలికితీయడానికి, మన మాండలికాలను శాస్త్రీయంగా విశ్లేషించడానికి టెక్నాలజీ ఒక వంతెనలా పనిచేస్తుంది. వివిధ పరిశోధనా విభాగాలు మరియు వాటి ఉపవిభాగాలలో పరిశోధకులు తమకంటూ ప్రత్యేకమైన సాంకేతిక నైపుణ్యాలను (సన్నద్ధతను) తప్పనిసరిగా అలవర్చుకోవాలి. సాంకేతికతను వాడుకుంటూనే, తమ సొంత విశ్లేషణా సామర్థ్యాన్ని, సాహిత్య హృదయాన్ని కోల్పోకుండా ఉన్నప్పుడే భవిష్యత్తులో అత్యుత్తమ తెలుగు పరిశోధనలు వెలుగుచూస్తాయి.

## స్వీయ ప్రకటన / రచయిత ప్రకటన (Author's Disclosure / Declaration)

ఈ పరిశోధనా పత్రం రూపకల్పనలో ఆలోచనలను క్రమబద్ధీకరించడానికి, సమాచార నిర్మాణానికి, మరియు భాషా సవరణల కోసం 'Gemini Pro 3.1' ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాధనం యొక్క సహకారం తీసుకోబడింది. అయితే, ఈ పత్రంలోని సైద్ధాంతిక విశ్లేషణ, వాదనలు, ఉదహరించిన అకడమిక్ మూలాలు మరియు తుది నిర్ధారణలు పూర్తిగా రచయిత మేధోమథనం నుండి జనించినవి. అకడమిక్ నైతికత (Academic Integrity) దృష్ట్యా ఈ సాంకేతిక సహకారాన్ని ఇక్కడ పారదర్శకంగా ధృవీకరిస్తున్నాను.

# సాహిత్య తరంగిణి

**ISSN:3048-5908** **(తెలుగు పరిశోధన పత్రిక)** **Impact Factor:6.673 (SJIF)**

**Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.**

**A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.**


## 10. ఉపయుక్త గ్రంథ సూచి (References)


1. ఉమామహేశ్వరరావు, గారపాటి. (2014). *కంప్యూటర్ భాషాశాస్త్రం*. హైదరాబాద్: తెలుగు అకాడమీ.
2. Bender, E. M., Gebru, T., McMillan-Major, A., & Shmitchell, S. (2021). "On the Dangers of Stochastic Parrots: Can Language Models Be Too Big? 🦜." *Proceedings of the 2021 ACM Conference on Fairness, Accountability, and Transparency*, 610–623.
3. Google. (2026). *Gemini Pro 3.1* [Large language model]. Retrieved from https://gemini.google.com/
4. Ji, Z., Lee, N., Frieske, R., Yu, T., Su, D., Xu, Y., ... & Fung, P. (2023). "Survey of Hallucination in Natural Language Generation." *ACM Computing Surveys*, 55(12), 1–38.
5. Joshi, P., Santy, S., Budhiraja, A., Bali, K., & Choudhury, M. (2020). "The State and Fate of Linguistic Diversity and Inclusion in the NLP World." *Proceedings of the 58th Annual Meeting of the Association for Computational Linguistics*, 6282–6293.
6. Krishnamurti, Bh. (2003). *The Dravidian Languages*. Cambridge: Cambridge University Press.
7. McEnery, T., & Hardie, A. (2011). *Corpus Linguistics: Method, Theory and Practice.* Cambridge: Cambridge University Press.
8. Ramesh, G., Doddapaneni, S., Bhowmick, A., et al. (2022). "Samanantar: The Largest Publicly Available Parallel Corpora Collection for 11 Indic Languages." *Transactions of the Association for Computational Linguistics*, 10, 145–162.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# కొలకలూరి ఇనాక్ రచనలు–మానవీయ అంశాలపరిశీలన

– మాదిరాజు ప్రసన్న లక్ష్మి,
హైదరాబాద్

**కీలకపదాలు:**

మానవత, సమాజ చిత్రణ, దళిత జీవనం, సామాజిక దృక్పథం, అంటరానితనం, చతుర్వర్ణ వ్యవస్థ, చైతన్యం, అభ్యుదయం, కులవృత్తులు, స్త్రీవాద దృక్పథం, పల్లెజీవితం, విశ్వజనీనత.

**వ్యాససంగ్రహం:**

మానవవతా వాదమొక విశ్వజనీన తత్త్వం. ప్రపంచసాహిత్యంలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ మానవతా దృక్పథం కనిపిస్తుంది. 'మానవత' అనే తాత్త్వికాంశం లేని సృజనాత్మక సాహిత్యం చాలా అరుదుగా ఉంటుంది. 'మానవతావాదాన్ని' ఆంగ్లంలోని Humanism అనే పదానికి సమానార్థకంగా వాడుతున్నారు. ప్రపంచంలోని తాత్త్వికులు, కవులు మానవతా వాదాన్ని తాత్త్విక సిద్ధాంతంగా అంగీకరించడమే కాక మానవతావాదమొక విశ్వజనీన తత్త్వంగా పరిగణించారు. ఏ కోణంలో నుండి చూసినా మానవతావాదం మానవ సంక్షేమాన్ని మాత్రమే కాకుండా మానవాభివృద్ధిని, మానవ పరిణామాన్ని కూడా ఆశిస్తుంది. మానవుడి అభ్యుదయ పథానికి అడ్డు తగిలిన ఇలాంటి సాంఘిక జడత్వాన్ని చూసి మానవుడి హక్కుల కోసం, విభేదాల నిర్మూలన కోసం మానవుడిని రక్షించడం కోసం ఎందరెందరూ కవులు కృషి చేశారు. వీరిలో ముఖ్యులు ఆచార్య కొలకలూరి ఇనాక్. అగ్రవర్ణాల వాళ్ళు జరిపిన, జరుపుతున్న అఘాయిత్యాలు, దీపిడిని బహిర్గతం చేస్తూ, దళితులలో సామాజిక చైతన్యాన్ని తెచ్చి వారందిరిని ఐక్యం చేశాడు. మానవులంతా సమానులేనని అందరికి సమాన అవకాశాలు ఉండాలని తన రచన ద్వారా దళితుల సమాజాభివృద్ధికి, దళితుల అభ్యున్నతికి, వారి ఆశయసాధన కోసం కలం పట్టిన ఆధునిక మానవతావాది ఇనాక్.

కొలకలూరి ఇనాక్ సృజనాత్మక రచయిత, పరిశోధకుడు, విమర్శకుడు వీరి రచనల్లో ప్రక్రియా వైవిధ్యాన్ని కలిగివున్న వాస్తవాన్ని గ్రహించి కవిత్వం, నవల, కథ, నాటకం, విమర్శ ప్రక్రియాల్లో పంచ రచనలు కన్నీరు గొంతు (కవిత్వం), సర్కారుగడ్డి (నవల), ఊరబావి (కథలు), అభ్యుదయం (నాటిక), సూర్యుడు తలెత్తాడు (కథా సంపుటి) మొదలైన రచనలతో తెలుగు సాహిత్యంలో ప్రసిద్ధ కవిగా పేరుగాంచాడు. ఆయన ఏ ప్రక్రియ చేపట్టినా సామాజిక అభ్యుదయం కన్పిస్తుంది. ప్రస్తుత ఈ వ్యాసంలో ఇనాక్ రచనలు మానవీయ అంశాలను పరిశీలించడమే ప్రధాన ఉద్దేశ్యం.

**ప్రవేశిక:**

తెలుగు కథకు తిరుగుబాటు స్వభావాన్ని నేర్పిన రచయిత కొలకలూరి ఇనాక్ ఈయన స్వాతంత్ర్యం తరువాత కాలం నాటి రచయిత, కవి, విమర్శకుడు, నాటకకర్త. చక్కని ఇతివృత్తాన్ని ఎన్నుకొని దానికి శిల్ప నైపుణ్యాన్ని, భాషా వైచిత్రినీ జోడించి, సరికొత్త దృక్పథాన్ని అలవరుస్తూ, కథానికా సాహిత్యాన్ని అందించాడు. ఆర్థిక అసమానత్వం. అస్థిర రాజకీయాలు, సాంఘిక పీడన, పలు ఉద్యమాలు, అపార ధనార్జన, వ్యష్టి కుటుంబ స్థాపన, భూమి సంబంధాలు, స్త్రీల ఆవేదన వంటి సమస్యలు ఈయన కథావస్తువులు. ఈయన రచనా కాలం తర్వాతే విప్లవ సాహిత్యం ఆరంభమైంది. అనంతరం శ్రీకాకుళ రైతాంగ పోరాటం ఆరంభమైంది. మార్క్సిస్టు ఉద్యమం బలోపేతమైంది. నాడు రచయితలు కూడా ఈ ఉద్యమానికి ఆకర్షితులయ్యారు. మార్క్సిస్టు ఆలోచనా దృక్పథంతో రచనలు చేశారు. ఆ తరువాత కొత్త ఉద్యమాలు వస్తూనే ఉన్నాయి. కాని రచయిత మాత్రం ఏ ఉద్యమానికి ఆకర్షితుడు కాలేదు. సమాజంలోని వాస్తవిక సంఘటనలకు అభ్యుదయ దృక్పథంలో స్పందించి, సాహిత్యాన్ని అందించాడు.

ఆచార్య ఇనాక్ సాహిత్యమంతా స్వయంగా జీవించిన, అనుభవించిన, చూసిన జీవితమే! జీవితాలే! సమాజ గత దౌర్బల్యాల పట్ల సానుభూతి, జీవుని వేదనలోని గాఢత ఆచార్య ఇనాక్ని కవిగా, రచయితగా, నాటక కర్తగా, వ్యాస కర్తగా, కథకుడిగా, నవలాకారుడిగా, విమర్శకుడిగా, పరిశోధకుడిగా బహుముఖీన ప్రతిభాశాలిగా నిలిపాయి. కుల మతాలకు అణగారిన ప్రతి వ్యక్తి తరపునా వకాల్తా పుచ్చుకుని సామితీ భిత్తికను జీవన వేదనామయ దృశ్యాలకు నిలయాలుగా నిలపగలిగిన ఘనత ఆచార్య ఇనాక్ది. ఈయన రచనల్లో మానవతావాదం అడుగడుగునా కన్పిస్తుంది.

**మానవీయ అంశాలు విశ్లేషణ:**

విమర్శకుడుగా, కథకుడుగా, నవలాకారుడుగా, నాటకకర్తగా, కవిగా, గేయకర్తగా పరిశోధకుడుగా, రేడియో నాటికల రచయితగా, ఏకాంకికా రచయితగా, వ్యాసకర్తగా, ఉపన్యాసకుడుగా, పత్రికా రచయితగా, అనువాదకుడుగా, పీఠికా రచయితగా, సమీక్షకుడుగా, విద్యావేత్తగా, అధ్యాపకుడుగా, పరిపాలనా దక్షుడుగా, దళిత జనోద్ధరకుడుగా, మంచి వ్యక్తిగా, ఇలా ఎన్నో రంగాల్లో ప్రఖ్యాత గన్న ప్రతిభామూర్తులు ఆచార్య కొలకలూరి ఇనాక్. తెలుగు కవిత్వ ప్రస్థానంలో తనదైన వాణి, బాణి కలిగిన కవి ఆచార్య కొలకలూరి ఇనాక్ ఆయన విద్యార్థి దశ నుండే కవిత్వం వ్రాయడం మొదలుపెట్టి ఉత్తమ కవితా సంపుటాలను వెలువరించారు. ఒక్కొక్క రచనలో ఒక్కొక్క విశిష్టత ఉంది. చక్కటి కవితా శిల్పం ఉంది. మనోహరమైన శైలీ విన్యాసం ఉంది. వీటన్నిటితో 'ఇది ఇనాక్ కవిత' అని చెప్పదగిన ప్రత్యేకతను ఆయన కవిత్వం సంతరించుకుంది. ఆయనకు మంచి గురువుగా, మానవీయ విలువలున్న వ్యక్తిగా, సౌహార్ద్ర శీలిగా, సహృదయునిగా సాహితీ లోకంలో చక్కటి గుర్తింపు ఉంది. అలాంటి కవి మీద పరిశోధన చెయ్యాలనే నా కోరికను ఆయన కవితా సంపుటిలన్నిటిలో అంతర్లీనంగా మానవత తొణికసలాడుతూ ఉంటుంది. అందువల్ల ఆయన రచనల్లో మానవతావాదాన్ని శోధించి, దాని వైవిధ్యాన్ని, విశిష్టతను ఈ పరిశోధన చేపట్టాను. రాయలసీమ ప్రాంత నేపథ్యాన్ని ఇతివృత్తంగా చేపట్టి, ఆ ప్రాంత మాండలికంలోనే కథలు, నవలలు, కవితలు రాస్తూ వచ్చారు. ముందుమాటల జోలికి పోకుండా తాను గ్రంథకర్తగా 42 పుస్తకాలు రచించారు ఇనాక్. ఇదో నూతన ఒరవడికి నాందిగా భావించవచ్చు. కథల పరంగా చూస్తే 'తలలేనోడు' మొదలుకొని 'కొలుపులు' వరకూ రాయలసీమ గ్రామీణ జీవితాల్ని అద్దం పట్టేవిగా నిలుస్తాయి. అక్కడి సాంస్కృతిక జీవనం, కులాధిపత్యం, బడుగుజీవుల వేదన పాఠకుల్ని ఆలోచింపజేస్తాయి. కథల్లో వర్ణనాత్మకమైన శిల్పంపాలు యెక్కువ. కథాగమనం నిదానంగా సాగుతూ, ఆయా పాత్రల తాలూకు స్వభావాల్ని మనముందు వుంచుతుంది. అన్ని కథల్లో కథకుడు పరకాయ ప్రవేశం చేసి ఆయా పాత్రల్ని పట్టిన గమనంతో ముందుకు నడిపిస్తాడు. వాటి కొసమెరుపులా గమ్మత్తుగానే వుంటాయి. ఇనాక్ కలం నుంచి జాలువారిన కథల్లో వ్యవస్థలో మార్పు రానంతకాలం కులరాక్షసి చావదని అంతర్లీనంగా వ్యథ చెందుతారు. అరుదైన మాండలిక కథకుల్లో ఇనాక్ ఒకరు.

కులవృత్తిదారులు, చేతివృత్తిదారుల కుటుంబాల జీవన స్థితిగతులను, వారి వృత్తులను, ఆయా పాత్రలని బొమ్మకట్టించారు. తన స్వగ్రామంలో బంధువును భూస్వాములు కొట్టి చంపిన సంఘటనకు చలించి 'ఉత్తరం' కథ సృష్టించిన ఈ రచయిత 'ఊరబావి' (1968), 'తల లేనోడు' (1969) తదితర కథలతో తెలుగు కథా సాహిత్యంలో ప్రభంజనం సృష్టించారు. దళిత రైతు కుటుంబం జీవన చిత్రీకరణతో 'సర్కారుగడ్డి' నవలలు వెలువరించారు. ఆచార్య ఇనాక్ కథల్లో వస్తు శిల్పాలు చెట్టాపట్టాలేసుకుని స్వేచ్ఛగా విహరిస్తాయి. భాష సహజ సుందరంగా, రమ్యాతిరమ్యంగా సేలయేటి ప్రవాహంలా అలవోకగా సాగిపోతుంది. వాక్యాలలో విరుపులు, పదాలలో మెరుపులు, భావాలలో చమక్కులు, పాఠకుల దృష్టిని ఇట్టే ఆకర్షిస్తాయి. దళిత సంస్కృతి, దళితుల జీవన విధానం, దోపిడీని, దురన్యాయాలను దళిత పోరాట జీవితాలను తన కథల్లో, నవలల్లో అద్భుతంగా చిత్రీకరణ చేసిన ఈ మహా రచయిత నేటి యువ రచయితలకు ఆదర్శం. కొలకలూరి ఇనాక్ (1-7-1939) పేరు వినని, ఆయన రచనలు కొన్నయినా చదవని, ఆధునిక సాహిత్యాభిమానులు ఉండరు. కథకుడుగా, నవలాకారుడుగా, సాహిత్య విమర్శకడుగా, ఆచార్యుడుగా, పరిపాలనాదక్షుడుగా, వివిధ రంగాల్లో తన ప్రజ్ఞను నిరూపించుకున్న మేధావి ఇనాక్. గుంటూరు జిల్లా వేజెండ్లలో జన్మించి, సుదీర్ఘ కాలం అనంతపురంలో ఆచార్యుడుగా, ఆ తర్వాత తిరుపతి శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్గా ఉద్యోగించి, ప్రస్తుతం హైదరాబాద్లో స్థిర నివాసం ఏర్పరచుకున్న ఇనాక్ ఆంధ్రప్రదేశ్లోని వివిధ ప్రాంతాలకు చెందిన జన జీవనాన్ని మానవ జీవితాన్ని సంక్షోభాలమయం చేస్తున్న సమస్యల మౌలిక స్వరూపాన్ని, అన్నింటికీ మించి కులం పేరుతో సమాజం ఏర్పరిచిన అడ్డగోడల అసలు కథను, క్షుణ్ణంగా అర్థం చేసుకుని అద్భుతమైన రీతిలో రచనల్లో ఆవిష్కరించగలిగిన

సాహిత్య శిల్పి ఇనాక్. ఇక, ఆయన రచించిన గ్రంథాలు, పొందిన సాహితీ గౌరవాలు, అలంకరించిన గౌరవ పదవులు వీటి జాబితాను రాయడం ప్రారంభిస్తే అదే ఒక పెద్ద వ్యాసం అవుతుంది.

ఒకప్పుడు వచ్చిన వీరి 'ఊర బావి' కథల సంపుటి నుంచి ఈ మధ్య వచ్చిన 'కట్టడి' కథల సంపుటి వరకూ ఇనాక్ కథలు చదివిన వారికి.. ప్రజాస్వామ్యం పేరుతో, సమానత్వం పేరుతో, పదే పదే వినబడే అరిగిపోయిన గ్రామఫోను ప్లేట్లలాంటి ఉపన్యాసాలు ఎంత బూటకమో మనకు మరోసారి జ్ఞాపకం వస్తుంది. స్వాతంత్ర్యం వచ్చి ఇన్ని దశాబ్దాలు గడుస్తున్నా ఈ దేశంలో ఆర్థిక సమానత్వం మాట దేముడెరుగు సామాజిక సమానత్వం కూడా ఆశించిన రీతిలో లేదనే విషయం కూడా అవగతం అవుతుంది. వెనుకటి తరంలో శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి, కరుణకుమార, అడవి బాపిరాజు వంటి కథకులెందరో దళిత సమస్యకు ఇతివృత్తంలో ప్రాధాన్యతనిస్తూ చక్కటి కథలు రాశారు. గోపీచంద్ 'చెప్పులు కుట్టేవాడు' వంటి కథలు రాశాడు. అయితే వారు దళితులు పడే కష్టాలను హృదయ విదారకంగా చిత్రించడమూ, లేదా మతం మారడాన్ని పరిష్కారంగా తేల్చడమూ చేశారు. దళితులను చైతన్య వంతులుగా చేసి, వారిని ఎవరో ఉద్ధరించడం కాకుండా తమను తాము ఉద్ధరించుకునే మార్గంలో కథను చెప్పిన రచయితలు ఇనాక్ ముందు చాలా అరుదుగా మాత్రమే కనబడతారు.

ఈ దిశలో వచ్చిన ఇనాక్ 'ఊరబావి' ఆ రోజుల్లో సాహితీ లోకంలో ఒక కొత్త కదలికను తీసుకొచ్చింది. ఆ తర్వాత, ఆ మార్గంలో పలువురు కథలు రాసేందుకు దోవ చూపింది. అంతేకాదు ఈ చైతన్యానికి ఒక దళితుడు చిదంబరం భార్య శ్రీకారం చుట్టడం మరొక కొత్త మలుపు. కరుణ కుమార 'క్రొత్త చెప్పులు' కథలో లాగా ఒక కుల అహంకారికి శిక్ష వేసే బాధ్యత భగవంతుడిదే అని చెప్పి చేతులు ముడుచుకుని కూర్చోమని చెప్పుడు కథకుడు ఇనాక్.

దళితుడిగా పుట్టి, పెరిగి, జీవిస్తూ ఏడు దశాబ్దాలుగా సమాజంలో పీడనకు గురైన జన సముదాయానికి విస్తారమైన సాహితీ సేవ చేస్తూ దళితుడుగా గుర్తింపు పొందినా ప్రతీ అణగారిన వ్యక్తికి, కుల మత ప్రాంతీయ భేదాల్లేని సాహితీ వ్యవసాయానికి తనదైన పరిధిలో తోడ్పాటునందిస్తూ ఒక జాషువా, ఒక బోయిభీమన్న, ఒక కొలకలూరి ఇనాక్ అని అనిపించుకొని ఆర్థిక సామాజిక 'కట్టదుల్ని' తెంచి, మానవీయ 'కొలువుల్ని' మకుటాయమానం చేస్తూ, 'కులవృత్తు' లేవైనా 'ఇదా జీవితం' అని నిస్పృహ చెందవలసిన అవసరం లేదనీ, 'అస్పృశ్య గంగ' అంటూ ఏదీ లేదనీ, 'ఇరులలో విరులు' 'ఆశాజ్యోతు' లనీ, 'ఊరబావు'లూ, 'మునివాహనులూ', 'సౌందర్యవతులు', 'సమతలనీ', 'అనాథ' లెవరూ లేరనీ, వారు 'జ్యోతు'లేననీ, 'కులం`ధనానికి' 'దృష్టి' అవసరమనీ, 'ఎక్కడుంది ప్రశాంతి' అంటూ 'కీ' అందించి 'శూద్రకవి శుభమూర్తి వసు చరిత్ర వైశిష్ట్యానికీ' 'ఆధునిక సాహిత్య విమర్శ సూత్రాని'కీ 'తెలుగు వ్యాస పరిణామానికీ' గులాబి నవ్వింద'న్నా, 'సమత', 'భవానీ'లకు 'సాహిత్య దర్శిని' 'షరామామూలే' అయినా 'రెండు కళ్ళు మూడు కాళ్ళు' ఎవరివని ప్రశ్నించినా, 'త్రిద్రవ పతాకం 'Voice of silence' అని పలకరించినా, 'జానపదుల సాహిత్య విమర్శ' 'ఆదిఆంధ్రుడు'తో పోటీ పడ్డా, 'సర్కారుగడ్డి' 'అనంతజీవనాన్ని' చూసినా`ఏం రాసినా, ఎంత రాసినా తరగని గని! కరుణ రసాల ధుని! ఆవేశాలను జయించిన ధ్వని! అంటరానితనాన్ని త్రోసిరాజన్న దళిత సాహిత్య విపణీ! ఏదనీ–ఎంతనీ–ఏమనీ–ఎవరనీ–ఎలా అనీ –ఏమో అనీ –ఎంతైనా అనీ–ఎంతకైనా నిలువగలనని నిరూపించుకునీ, ఘనుడనీ అనిపించుకున్న దళిత సాహితీవేత్త ఆచార్య కొలకలూరి ఇనాక్.

ఆచార్య ఇనాక్ సాహిత్యమంతా స్వయంగా జీవించిన, అనుభవించిన, చూసిన జీవితమే! జీవితాలే! సమాజ గత దౌర్బల్యాల పట్ల సానుభూతి, జీవుని వేదనలోని గాఢత ఆచార్య ఇనాక్ని కవిగా, రచయితగా, నాటక కర్తగా, వ్యాస కర్తగా, కథకుడిగా, నవలాకారుడిగా, విమర్శకుడిగా, పరిశోధకుడిగా బహుముఖీన ప్రతిభాశాలిగా నిలిపాయి. కుల మతాలకు అణగారిన ప్రతి వ్యక్తి తరపునా వకాల్తా పుచ్చుకుని సామితీ భిత్తికను జీవన వేదనామయ దృశ్యాలకు నిలయాలుగా నిలపగలిగిన ఘనత ఆచార్య ఇనాక్ది.

పరిణామశీలత సమాజ లక్షణం. పరిణామం దాని సహజ లక్షణం. సహజంగా పరిణమించే కాలగతిలో అసంబద్ధంగా సమాజంలో పాతుకుపోయిన అంశాలు ఎన్నో! 'కుల వ్యవస్థ' అందులో ఒకటి. దళిత కులంలో పుట్టి, అనుభవించిన వేదనా భరితమైన జీవితానికి, కులం పేరుతో ఛిద్రమవుతున్న మానవ సమూహాలను ప్రతిఫలిస్తూ, వివరిస్తూ రాసిన ఊరబావి, కట్టడి, కాకి, ఆకలి, పిండీకృతశాటి, పశ్చాద్భూమి, విఘ్న వినాయకుడు, తలలేనోడు, అస్పృశ్యగంగ, విపర్యయం, కొలుపులు, గొడ్డ దొంగ, కులవృత్తి వంటి కథల్లో సమాజంలో ప్రజ్వలిస్తూనే ఉన్న అంటరాని సమస్య, దేవాలయ ప్రవేశ బహిష్కరణ, దళితులు పొందే అవమానాలు, భూమి సమస్య వల్ల కలిగే ఏక పక్ష నిర్ణయాలు, ఊరికి దూరంగా ఆవాసాలు, వృత్తుల ఆధారంగా బ్రతికే జీవుల బడబాగ్నుల వెతలు, అవిద్య వల్ల

అభ్యుదయం లేని గుంపుగా మిగిలిపోయే దళితులు, దళితుల్లో మరింతగా అణచివేయబడుతున్న దళిత స్త్రీలు, రిజర్వేషన్ల ప్రతిఫలాలు సంపూర్ణంగా అందుకోగల స్థాయిలో లేని దళిత జీవులు, దళిత సంస్కృతి అంటరాని సంస్కృతిగా శతాబ్దాలుగా మిగిలిపోతూనే ఉన్న వైనం. దళితులపై సాగుతున్న ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, రాజకీయం వివక్షతో కూడిన దాడులు వివరిస్తూ ఈ అంశాల పట్ల అవగాహన, చైతన్యం కలిగిస్తూ ప్రతిఘటించవలసిన అవసరాన్ని తెలిపే రచనలు చేసిన ఆచార్య ఇనాక్ 'దళిత దృక్పథం' కలిగిన రచయిత. కేవలం కథా సాహిత్యంలోనే కాకుండా అనంత జీవనం, సర్కారుగడ్డి వంటి నవలల్లో కూడా ఈ పంథా ప్రతిఫలిస్తుంది.

'స్త్రీ వాద దృక్పథం' కలిగిన రచయితగా ఆచార్య ఇనాక్ బలమైన స్త్రీ గొంతుకను తన కథలలోని స్త్రీ పాత్రల ద్వారా అందించారు. ఇనాక్ రచనల్లోని స్త్రీ పాత్రలు ఎక్కువగా దళిత, ఇతర తక్కువ కులాల స్త్రీ పాత్రలుగా ఉంటాయి. అగ్రవర్ణాల స్త్రీ పాత్రలు అక్కడక్కడ మాత్రమే కనబడతాయి. రచయిత దళిత స్త్రీ పాత్రలను సాహసోపేతమైన, చైతన్యవంతమైన పాత్రలుగా చిత్రిస్తాడు. దళిత స్త్రీ సగటు మగాడికి, దళిత మగాడికి ధీటుగా నిలబడే స్త్రీ! పురుషాధిక్య శక్తులతో పోరాడి విజయం సాధించే పాత్రలు ఆచార్య ఇనాక్ కలం నుండి సహజంగా మొలకలెత్తాయి. ఈ లక్షణాలను ప్రతిఫలించే కథలు మచ్చుకి కొన్ని` ఊరబావి, విపర్యయం, గమ్యం, డౌరీడెత్, బర్త్ సర్టిఫికెట్, పిల్లని కంటాను, రమ నా కూతరు, విముక్తి వంటి కథలు. ఇతి వృత్త వైవిధ్యం, పాత్ర చిత్రణా నైపుణ్యం, కథా శిల్పం వంటి అంశాలతో దళిత స్త్రీ సహజత్వాన్ని సలక్షణంగా వెలికి తీస్తాయి. ఈ పాత్రలు సగటు మనిషికి, మగాడికి పోటా పోటీగా నిలుస్తాయి.'బహుజన వాద దృక్పథం' కలిగిన వ్యక్తిగా కూడా ఆచార్య ఇనాక్ను ఆయన రచనల ద్వారా చూడవచ్చును. చాకలి, మంగలి, కుమ్మరి, నేసేవాళ్ళ, బలిజలు, కురబలు, ఎరుకలు, ఏనాదులు, వడ్డోళ్ళు వంటి ఎన్నో ఇతర కులాలు–వాటి మధ్య వైరం– వైవిధ్యం సయోధ్య వంటి అంశాలు విఘ్న వినాయకుడు, ఊరబావి, విపర్యయం మొదలైన కథల్లో గమనించవచ్చు. 'మెదడు వాపు'కు పందులను చంపకుండా మందులు లేదా వాక్సీను కనుక్కోమని చెప్పడంలో ఎరుకుల జీవనాధారం దెబ్బతినకూడదన్న బాధ ఉంది. మూగజీవాలపట్ల దళితులకు ఉన్న ఆత్మీయత తెలిపే కథ 'ముట్టడి'! 'పాదపూజ' మధ్య తరగతి జీవితాన్ని తెలిపితే, 'లేబరోళ్ళు' యువతకు కర్తవ్యాన్ని బోధించే కథ. తల్లి చనిపోయి మనవరాలిగా పుట్టినట్టుగా తెలిపే కథ 'మా అమ్మే'! జంధ్యాన్ని తాకట్టు పెట్టే కథ 'తాకట్టు'.

ఇలా చెప్పుకుంటూ పోతే ఆచార్య ఇనాక్ సాహిత్యంలో కనబడే వైవిధ్య అద్భుతం. కాకి, కులవృత్తి, ఎర్నీళ్ళు, గంగాస్నానం, ఊరబావి, తలలేనోడు, వంటి కథలు, మునివాహనుడు, జైమిండ్ వంటి నాటకాలు, షరామామూలే, కులం–ధనం వంటి కవితా సంపుటాలు 'గాఢత' లక్షణం వల్ల పఠితను వెంటాడి వేటాడి వేధిస్తాయి. సామాజిక, చారిత్రక వాస్తవ నేపథ్యం పఠితను పీడిస్తూనే ఉంటుంది. రచయిత సజీవ శిల్పం పఠిత మేధను మధిస్తూనే ఉంటుంది. ఇనాక్ గారి రచనలను అధ్యయనం చేస్తున్నప్పుడు ఆయన రచించిన కవితా సంకలనాలన్నింటిలో గ్రహించిన విషయాన్ని బట్టి చూస్తే మానవీయత కేంద్రంగా కనిపించింది.

**ముగింపు:**

'ఇనాక్ రచనల్లో చిత్రించిన పల్లె జీవిత చిత్రణలో విశ్వజనీన మానవతావాదం, నగర జీవన వ్యతిరేకతలో నైతిక మానవతా వాదం, మానవీయ సంబంధాలకై తపనలో విశ్వజనీన, నైతిక మానవతావాదాలు, అసమ సమాజంపట్ల నిరసనలో విశ్వజనీన, నైతిక మానవతావాదాలు, ప్రకృతికి మనిషికి అనుసంధానంలో విశ్వజనీన మానవతావాదం, సామాజిక వేదన, చైతన్యంలో విశ్వజనీన, నైతిక మానవతా వాదాలతో రచనలు చేశారు. ఇనాక్ పల్లెల్లో శ్రమజీవుల, పేదల ఆకటి బాధను, పెత్తందార్ల, అగ్రవర్ణాల దౌర్జన్యాన్ని, ఆచరణకు నోచుకోని అభివృద్ధి పథకాలను అవగాహన చేసుకున్న కవి. నక్షత్రాలు లేని నగరాన్ని, అందులోని అద్దె తరగతి సగుటు బతుకుల్ని, కాయకష్టం చేసినా కడుపులు నిండని దళిత గుండెవెతల్ని, బిచ్చగాళ్ళ, వేశ్యల దయనీయ స్థితిని అర్థం చేసుకున్న వారు కాబటే పేదలు తిరగబడాలని, అన్యాయాలకి గురి అవుతున్న వారు పోరాడి తమ హక్కుల్ని సాధించుకోవాలని ఇనాక్ తమ రచనల్లో ఎక్కడా సూచన ప్రాయంగానైనా చెప్పరు. అలాగని సామాజిక మార్పును కోరని వారు కారు. సమాజ సమస్యలకు మార్క్సిజమ్ పరిష్కారమార్గమని నమ్మలేదు. ఇనాక్ ఒక సిద్ధాంత చట్రంలో ఇమిడిపోలేదు. అన్ని సిద్ధాంతాల, ఉద్యమాల అవగాహనే ఆయనను ఒక మౌలిక మానవతావాదిగా సాక్షాత్కరింపజేసింది.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

**ఆధార గ్రంథాలు:**

1. చెన్నకేశవరెడ్డి, జి (సం), ఆచార్య కొలకలూరి ఇనాక్ షష్ఠిపూర్తి సన్మాన సంచిక, షష్ఠిపూర్తి కమిటి, హైదరాబాద్, 1999.
2. వెంకటసుబ్బయ్య వల్లంపాటి, వల్లంపాటి సాహిత్య వ్యాసాలు, హైదరాబాద్
3. సుబ్రహ్మణ్యం జి.వి. ఆధునిక సాహిత్యం-దళిత స్పృహ, 1994
4. తెలుగులో కవిత్వోద్యమాలు, తెలుగు అకాడమీ, హైదరాబాదు, 2003.
5. ద్వానాశాస్త్రి, 1. తెలుగు సాహిత్య చరిత్ర. హైదరాబాద్: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్. 2004.
6. నాగయ్య.జి., తెలుగు సాహిత్య సమీక్ష (సంపుటి 1,2). తిరుపతి: నవ్య పరిశోధక ప్రచురణలు.1996

సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# ఓల్గా కథలు – సామాజిక విశ్లేషణ

**– డా॥ ఆర్. సంగీత**

సహ ఆచార్యులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల (సైన్సెస్), ఆదిలాబాద్

జిల్లా: ఆదిలాబాద్, తెలంగాణ

మొబైల్: 9441159113

Email: sangeethajadhav21@gmail.com

**వ్యాససంగ్రహం**

'ఓల్గా'గా ప్రసిద్ధి పొందిన పోపూరి లలితకుమారి రాజకీయ, సాహిత్య చర్చల్లో స్త్రీవాద దృక్పథాన్ని ప్రవేశపెట్టిన రచయిత్రిగా గుర్తింపు పొందారు. స్త్రీవాద ఉద్యమానికి ప్రతీకగా నిలిచారు. తనను తాను గురజాడ అప్పారావుగారి కన్యాశుల్కంతో ప్రారంభమైన అభ్యుదయ రచనా పరంపరలో భాగంగా భావించారు. ఓల్గా రాసిన రాజకీయ కథల్లో నేను తీసుకున్న కథలు సీతజడ, కళ్ళు, ముక్కుపుడక, నోర్మూయ్. ఈ కథలకు రాజకీయ కథలు అనే పేరు పెట్టడానికి గల కారణాలను రచయిత్రి ముందుమాటలో వివరిస్తూ "స్త్రీల శరీరాల చుట్టూ వున్న భావజాలంలో వున్న రాజకీయాల గురించి ఈ కథా సంకలనం ప్రచురణ సందర్భంగానైనా కొంత మాట్లాడడం అవసరం అన్పించింది. ఈ కథలు సీరియస్ రాజకీయ కథలు సుమా అని నొక్కి చెప్పాలనిపించింది" అంటారు. ఈ పది కథలు రాయడానికి మిగిలిన రచనల కన్నా ఎక్కువ కష్టపడవలసి వచ్చిందని రచయిత్రి ముందుమాటలో ప్రస్తావించారు.

'సీతజడ' కథలో జడ అనేది కథానాయిక జీవితం మరియు ఆమె అస్తిత్వంతో ముడిపడి ఉంటుంది. కళ్ళు కథలో ఆడపిల్లల స్వేచ్ఛపై విధించే ఆంక్షల గురించి వివరిస్తుంది. ముక్కుపుడక కథలో రమ ముక్కుపై ఉన్న మచ్చవల్ల పెళ్లి సంబంధాలు చెడిపోవడం, సర్జరీ ద్వారా మచ్చ తీసివేయడం పెళ్లి నిశ్చయం అవడం అయితే పెళ్లి కొడుకు అక్క ముక్కుపుడక కోసం మళ్లీ ముక్కు కుట్టించుకోవాలని ఒత్తిడి చేయడం రమ పెళ్లిని తిరస్కరించడం కన్పిస్తుంది. నోర్మూయ్ కథలో చిన్నప్పటి నుండి ఆడపిల్ల ఉత్సాహంగా ప్రశ్నించినపుడు ఎక్కువగా వినపడే పదం నోర్మూయ్. భర్తకు నచ్చేలా మాట్లాడాలని, అన్యాయాలను ప్రశ్నించకూడదని ఈ కథ తెల్పుతుంది.

**కీలక పదాలు:** జడ, అస్తిత్వం, ఆంక్షలు, మానసిక అణచివేత, అందవిహీనత, అస్తిత్వ స్పృహ, సమాజపు ఆధిపత్యం, నియంత్రణ.

**పరిచయం**

స్త్రీ శరీరం, ఆమె స్వేచ్ఛ, ఆమె ఆత్మగౌరవం, అస్తిత్వం, వీటిపై సమాజం సాగించే ఆధిపత్యమే అసలైన రాజకీయం. తెలుగు సాహిత్యంలో రాజకీయం అనే పదానికి ఉన్న సాంప్రదాయ అర్థాన్ని తిరగరాసి వ్యక్తిగతమైనదే రాజకీయం అనే నూతన దృక్పథాన్ని తీసుకొచ్చిన విశిష్ట రచయిత్రి ఓల్గా గారు. ఆమె రచించిన రాజకీయ కథలు కథాసంపుటి తెలుగు స్త్రీవాద సాహిత్యంలో ఒక మైలురాయి. ఈ కథా సంపుటి 1993లో వెలువడింది.

సమాజంలో స్త్రీ శరీరాన్ని, ఆమె ఆలోచనలను, ఆమె గొంతును, ఆమె అస్తిత్వాన్ని కుటుంబం మరియు సమాజ వ్యవస్థలు ఏ విధంగా తమ నియంత్రణలో ఉంచుకుంటాయో ఈ కథల ద్వారా ఓల్గా గారు ఎంతో లోతుగా పదునైన భాషలో విశ్లేషించారు. స్త్రీ దైనందిన జీవితంలో, కుటుంబ సంబంధాలలో, చివరికి ఆమె శరీర భాగాలపై సమాజం చలాయించే ఆధిపత్యాన్ని రచయిత్రి ఎంతో ధైర్యంగా, పదునైన శైలిలో ఈ కథల్లో ఎండగట్టారు. ఈ కథల విశేషం ఏమిటంటే జుట్టు, కళ్లు, ముక్కు, గొంతు (నోరు) వంటి స్త్రీ శరీర భాగాలను కేవలం భౌతిక భాగాలుగా కాకుండా, సమాజ అణచివేతకు చిహ్నాలుగా రచయిత్రి చూపించారు. స్త్రీ శరీరంపై ఆమెకు కాకుండా సమాజానికి, సంప్రదాయాలకు, కట్టుకున్న భర్తకు ఎలా అధికారం ఉందో ఈ కథలు విశ్లేషిస్తాయి.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

స్త్రీని బయట ప్రపంచం అణచివేయకముందే సొంత ఇల్లే ఆమె స్వేచ్ఛను, ఆలోచనలను ఎలా నియంత్రిస్తుందో ఈ కథల ద్వారా చాటి చెప్పారు. ఆడపిల్ల పుట్టినప్పటి నుండి కన్నవారు, పెళ్లయ్యాక భర్త, అత్తవారిల్లు, వైధవ్యం వచ్చాక బంధువులు ఇలా ప్రతి దశలోనూ ఆమె ప్రమేయం లేకుండా నిర్ణయాలు తీసుకునే తీరును ఈ కథలో ప్రశ్నించారు రచయిత్రి ఓల్గాగారు.

**వివరణ**

ఓల్గాగారి రాజకీయ కథలు స్త్రీ శరీర అవయవాలు, ఆమె బాహ్యరూపం వెనుక దాగి వున్న సామాజిక అణచివేతను ఎంతో సూటిగా ప్రశ్నిస్తాయి. ఓల్గాగారి రాజకీయ కథలులో మొత్తం పది కథలు ఉన్నాయి. మిగతా రచనలకన్నా ఈ పది కథల కోసం తాను ఎక్కువ కష్టపడ్డానంటారు రచయిత్రి. నిజమే వారి కథలను చదివినపుడు వారు పడిన కష్టం మన కళ్లముందు ఆవిష్కృతమౌతుంది. ఓల్గాగారు రాసిన పది కథలలో నుండి నేను కేవలం నాలుగు కథలను తీసుకున్నాను. అవి సీత జడ, కళ్లు, ముక్కుపుడక, నోర్ముయ్. ఈ నాలుగు కథల ఆధారంగా సమాజం స్త్రీల అస్తిత్వాన్ని ఏ విధంగా శాసిస్తుందో, దానికి ఎదురు తిరిగే ఆలోచనా విధానం ఎలా ఎలా రూపుదిద్దుకుంటుందో ఈ కథల ద్వారా సమగ్రంగా విశ్లేషించుకుందాం.

**సీత జడ**

అరవై ఏళ్ల సీత అనారోగ్యం వల్ల తన జుట్టు విపరీతంగా రాలిపోతుంటే తీవ్ర వేదనకు గురవుతుంది. బాల్యం నుండి తన జుట్టును ఎంత జాగ్రత్తగా పోషించిందో, దానివల్ల తనకు లభించిన గుర్తింపును గుర్తుచేసుకుంటుంది.

**సమాజం–ఆంక్షలు:**

చిన్నతనంలో తల్లి రోజూ సువాసనల నూనెలు రుద్ది, పూలు పెట్టి జుట్టును ఎంతో అపురూపంగా చూసుకునేది. అయితే రోజూ తల దువ్వుకోవడం కష్టంగా అనిపించి సీత నేనూ అబ్బాయిల్లా గుండు చేయించుకుంటాను అని అంటే తల్లి చీవాట్లు పెట్టింది. పక్కింట్లోని పనిమనిసి దొంగతనం చేసిందని శిక్షగా గుండు గీయించినపుడు స్త్రీకి జుట్టు తీసివేయడం అనేది ఒక అవమానంగా, పతనంగా ఎలా చూస్తారో సీత గమనిస్తుంది.

సీత మిషనరీ స్కూల్లో చదివేటప్పుడు అక్కడ నన్ (సన్యాసినులను) చూసి, అలాగే భర్త చనిపోతే స్త్రీల జుట్టు తీసేసే ఆచారాన్ని చూసి ఆశ్చర్యపోతుంది. 'జుట్టు ఉంటేనే కోరికలు ఉంటాయి. అందుకే జుట్టు తీసేస్తారు' అని తెలిసాక జుట్టు అనేది స్త్రీల ఆకాంక్షలకు, సౌందర్యానికి ప్రతిరూపమని అర్థం చేసుకుంటుంది. పెద్దయ్యాక సీత జుట్టు పొడవుగా పెరుగుతుంది. పెళ్లి అయ్యాక భర్తకు మొదట్లో ఆ జుట్టు నచ్చినా, తర్వాత పనులకు అడ్డం వస్తోందని కత్తిరించుకోమని ఒత్తిడి తెస్తాడు. భర్త చనిపోయాక వైధవ్య నియమాల ప్రకారం జుట్టు తీసివేయాలని చూస్తే సీత ఒప్పుకోదు.

సీత స్నేహితురాలు సుభద్ర తన కూతుళ్లకు జుట్టు కత్తిరించి క్రాప్ చేయిస్తుంది. ఆధునిక కాలంలో షాంపూలు, బ్యూటీ ప్రొడక్ట్స్ పేరుతో కోట్ల రూపాయల వ్యాపారం నడుస్తోందని సీత గ్రహిస్తుంది. చివరకు అనారోగ్యంతో తన జుట్టు రాలిపోతున్నప్పుడు సీతకు ఒక విషయం అర్థం అవుతుంది. స్త్రీ యొక్క జుట్టుపై, ఆమె శరీరంపై ఎప్పుడూ ఇతరుల (కుటుంబం, సమాజం) పెత్తనమే ఉంటుంది తప్ప స్వతంత్ర నిర్ణయానికి చోటులేదు.

**కళ్ళు–కథ**

ఈ కథలో పదేళ్ల వయస్సు ఉన్న అమ్మాయి కోణంలో ఈ కథ సాగుతుంది. ఆమె కళ్ళు ఎంతో అందంగా ఉన్నాయని అమ్మ, వదిన మెచ్చుకుంటూ నల్లగా కాటుక పెడతారు. కాని ఆ అమ్మాయికి మాత్రం 'ఎంత పెద్ద కళ్ళుంటే ఏం లాభం? చిన్న కళ్ళున్న రాముడు (తన ఈడు కుర్రాడు) చూసినంత ప్రపంచాన్ని చూడలేకపోతున్నాను' అనే అసంతృప్తి ఉంటుంది. వాకిట్లో గొడవ జరుగుతుంటే ఆసక్తిగా చూడడానికి పరుగెత్తిన ఆ పిల్లని అన్నయ్య ఈడ్చుకొచ్చి ఇంట్లో పడేస్తాడు. 'ఆడపిల్లవు భయం లేకుండా బయట నిలబడి చూడకూడదు అని అమ్మ తిడుతుంది. అమ్మాయి ధైర్యంగా ఉంటే సమాజం సహించదని, వదినలాగా పిరికిగా కళ్ళు మూసుకొని ఉంటేనే అన్నయ్య సంతోషిస్తాడని గమనిస్తుంది. వీధిలో నడిచేటప్పుడు అటూ ఇటూ చూడకూడదని నేలవైపే చూస్తూ నడవాలని అమ్మ మొట్టికాయలు వేస్తుంది.

ఆడవాళ్ళు కొన్నింటిని మాత్రమే చూడాలని, ఎదిగే కొద్దీ మగవాళ్ళని సరిగా చూడకూడదని సమాజ నియమాలు చెబుతాయి. రాముడు ఎదురైతే తలదించుకొని కళ్ళెత్తి మాత్రమే చూడాలని నేర్పిస్తారు. అలాగే ఆడవాళ్ళకి కళ్ళవెంట నీళ్ళు త్వరగా రావాలని, ఊరికే ఏడవాలని కోరుకుంటారు. కాని ఈ అమ్మాయికి ఏడుపుకంటే కోపమే వస్తుంది. ఏడిస్తే తన అందమైన కళ్ళు పాడవుతాయని అనుకుంటుంది.

మామిడిపళ్ళ బుట్ట చూసినా ఎగిరి సంతోషపడకూడదని, కంచంలోకి వచ్చేవరకు ఓపిక పట్టాలని ఆంక్షలు ఉంటాయి. ఒకరోజు కళ్యాణి అక్క రోడ్డుపై సైకిల్ పైనుండి పడిపోయిన అబ్బాయికి సహాయం చేస్తుంది. అది చూసి ఎదురింటి మామయ్య కళ్యాణి అక్క నాన్నకు చెప్పి ఆమెని కొట్టిస్తాడు. చూసిన తర్వాత ఏమైనా చేయాలి కదా. స్పందించనపుడు చూడడం ఎందుకు? అని ఆ అమ్మాయి అమ్మను అడిగితే నోర్మూసుకోమని గద్దిస్తుంది. నోరు, కళ్ళు మూసుకోవాలనే సంస్కృతిని సమాజం నేర్పుతుంది. అమ్మ కళ్ళకు నిజాలు ఏవీ కన్పించవని, కనిపించినా వాటిని పట్టించుకోదని, పెద్దయ్యాక తన కళ్ళు కూడా అమ్మ కళ్ళలాగా మారిపోతాయేమో అని అమ్మాయి ఆందోళన చెందడంతో కథ ముగుస్తుంది.

### ముక్కుపుడక–కథ

ఈ కథలో రమకు ఆరేళ్లుగా పెళ్ళిచూపులు జరుగుతూనే ఉంటాయి. ఆమె ఇంటర్ చదువుతున్నప్పటి నుండి మొదలైన పెళ్ళిచూపులు బి.ఏ పూర్తిచేసి ఉద్యోగం చేస్తున్నా పెళ్ళి కుదరదు. రమ చామనఛాయలో, కళగా ఉంటుంది. అసలు సమస్య రమ తండ్రి ఇచ్చే కట్నం చాలకపోవడం. చిన్నప్పుడు నాయనమ్మ బలవంతంగా ముక్కు కుట్టించేటప్పుడు రమ గింజుకోవడం వల్ల రెండు చిల్లులు పడి మచ్చగా మారుతుంది. అందరూ ఆ మచ్చను వేలెత్తి చూపిస్తూ అదొక్కటే నీకు వంక అని అంటారు. పెళ్ళిచూపులకు వచ్చినవారు కూడా రమ రూపంపై వంకలు పెట్టడం చూసి తండ్రి గుంటూరులో రమ మచ్చ కనపడకుండా ప్లాస్టిక్ సర్జరీ చేయిస్తాడు. పెళ్ళికోసం ఆడవాళ్ళు తమ శరీర అవయవాలను కూడా పెళ్ళివారి ఇష్టాలకు అనుగుణంగా మార్చుకోవాలా అని రమ బాధపడుతుంది. తరువాత రమకు ఒక లెక్చరర్ సంబంధం వస్తుంది. పక్కింటి సావిత్రి అక్క చొరవతో తక్కువ కట్నానికే పెళ్ళి సంబంధం కుదిరే అవకాశాలు కన్పిస్తాయి. ఐతే సావిత్రి వచ్చి తన తమ్ముడికి (పెళ్ళికొడుకుకి) ముక్కుపుడక అంటే చాలా ఇష్టమని, రెండువేల విలువైన రవ్వల ముక్కుపుడక చేయిస్తాడని, ముక్కు కుట్టించుకోమని చెప్తుంది. ఐతే రమ నేను ముక్కు కుట్టించుకోను. ఈ పెళ్ళి ఆగిపోయినా సరే అని కోపంతో, ధైర్యంగా నిరసిస్తుంది. ఆ సమయంలో కోపంతో అదురుతున్న ఆమె ముక్కుపుటలు అందంగా ఉన్నాయో లేదో చెప్పగలిగేవారు ఎవరూ లేరంటూ కథ ముగుస్తుంది.

### నోర్ముయ్–కథ

ఈ కథలో జానకి అనే అమ్మాయికి ఊహ తెలిసినప్పటి నుండి 'నోర్ముయ్' అనే మాట కుటుంబంలో ఎప్పుడూ వినబడుతూనే ఉంది. చిన్నతనంలో తాను చూసిన సంతోషకరమైన లేదా బాధాకరమైన విషయాలను అమ్మానాన్నలకు చెప్పడానికి వెళ్తే నోరు మూసుకొని వెళ్ళమనేవారు. అమ్మ, నాన్న, అత్త, పిన్ని, మామయ్యలు కూడా ఆడపిల్లకు అంత నోరు పనికిరాదని తిట్టేవారు. పెరట్లో తొట్టిలోని నీళ్లలోకి దూకి సంతోషంగా అరచినందుకు నాన్న జానకిని చీదరించుకుంటే మరి అన్నయ్యలు కాలువలో ఈతకొడుతూ అరుస్తారుగా అని అడిగినందుకు అత్త వీపుమీద బాది నోరు మూసుకో అని తిడుతుంది. నవ్వినా, ఏడ్చినా, మాట్లాడినా దెబ్బలు పడడంతో ఆడపిల్లలు ముఖ్యంగా పేదవాళ్ళు, తక్కువ కులం వాళ్ళు నోరు మూసుకోవాలని అర్థం అవుతుంది. పెద్దల మాటలకు భయపడి మౌనంగా ఉండడం నేర్చుకుంటుంది. జానకికి పెళ్లయిన తర్వాత ఆమె మౌనం భర్తకు నచ్చదు. ఆమె మాట్లాడాలని కబుర్లు చెప్పాలని కోరుకుంటాడు. భర్త కోసం మళ్లీ కష్టపడి మాట్లాడడం, ప్రశ్నించడం నేర్చుకుంటుంది. కాని భర్తను పొగుడుతూ మాట్లాడినంత సేపు బాగానే ఉంటుంది. కాని సొంతంగా ఆలోచిస్తూ విషయాలను ప్రశ్నించడం, మాట్లాడడం మొదలుపెట్టగానే భర్త కూడా నోర్ముయ్ ఆడదానికంత నోరు పనికిరాదు నోరు మూసుకొని పడుండమని అరుస్తాడు. ఆ మాట వినగానే జానకికి నవ్వు వచ్చి అది ఏడుపుగా మారుతుంది. చిన్నప్పటి నుండి తన నరనరాల్లో ఎక్కించిన నోర్ముయ్ అనే మాట మళ్లీ వినిపించడంతో కథ ముగుస్తుంది.

**సామాజిక విశ్లేషణ**

స్త్రీల శరీర అవయవాలు, వారి స్వరూపం కేవలం వారి వ్యక్తిగత విషయాలు కావు. అవి సమాజపు, కుటుంబపు మరియు పురుషాధిక్యత నియంత్రణలో ఉంటాయి.

'సీత జడ' కథలో జుట్టును పెంచాలా? వద్దా? అనే నిర్ణయం కుటుంబం మరియు వ్యాపార సంస్థల చేతిలో ఉంటే, 'ముక్కుపుడక' కథలో పెళ్ళివారి ఇష్టాయిష్టాల కోసం మరియు సమాజం విధించిన సౌందర్య కొలమానాలకోసం ఆడపిల్లలు ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకోవాల్సిన పరిస్థితిని ప్రతిబింబిస్తుంది. భావప్రకటన, ఆలోచనా స్వేచ్ఛను అణచివేస్తూ చిన్నతనం నుండే ఆడపిల్లలకు స్వతంత్ర భావాలు ఉండకూడదని, మాట్లాడకూడదని కుటుంబ వ్యవస్థ నూరిపోస్తుంది. 'కళ్ళు' కథలో సమాజంలో జరుగుతున్న విషయాలను చూసి ప్రశ్నించే హక్కు ఆడపిల్లలకు లేదని, తలవంచుకొని బ్రతకడమే సంస్కృతి అని పాఠాలు నేర్పిస్తారు. 'నోర్మూయ్' కథలో ఆడపిల్ల గొంతును అణచడమే అనగా నిశ్శబ్దం చేయడం ద్వారా ఆమె ఆలోచనా శక్తిని, స్వయం ప్రతిపత్తిని ఏ విధంగా అణచివేస్తారో స్పష్టమౌతుంది.

**ముగింపు**

ఓల్గా రచించిన ఈ నాలుగు కథలు సీత జడ, కళ్ళు, ముక్కుపుడక, నోర్మూయ్ కేవలం సమాజంలోని లోపాలను ఎత్తిచూపడమే కాకుండా స్త్రీ చైతన్యానికి ఆత్మగౌరవానికి మార్గదర్శకాలుగా నిలుస్తాయి. సాంప్రదాయం, సంస్కృతి, అందం, పద్ధతి అనే అందమైన ముసుగుల వెనుక స్త్రీల ఆలోచనలను, స్వేచ్ఛను, శరీర అవయవాలపై స్వయం ప్రతిపత్తిని చిన్నతనం నుండే కుటుంబం, సమాజం ఎలా నియంత్రిస్తుందో ఈ కథలు స్పష్టం చేస్తున్నాయి. శరీరంపై విధించే ఆంక్షల నుండి (సీత జడ, ముక్కుపుడక), ప్రపంచాన్ని చూసి స్పందించే హక్కును కాదనడం వరకు (కళ్ళు), ఆఖరికి గొంతునొక్కి మాట్లాడే స్వేచ్ఛను హరించడం వరకు (నోర్మూయ్) పితృస్వామ్యం విస్తరించి ఉంది.

అయితే ఈ అణచివేత నిరంతరం కొనసాగలేదని 'ముక్కుపుడక' కథలో రమ చూపిన ఈ పెళ్ళి ఆగిపోయినా సరే అనే తెగింపు ద్వారా రచయిత్రి నిరూపించారు. స్త్రీలు తమ ఉనికిని, ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి సమాజం రాసిన నియమాలను తిరస్కరించడమే ఏకైక మార్గమని ఈ కథలు స్పష్టం చేస్తున్నాయి. స్త్రీ అంటే కేవలం పురుషుడి ఇష్టాయిష్టాలకు, సమాజపు సౌందర్య కొలమానాలకు అనుగుణంగా మారే బొమ్మ కాదని, ఆమెకు స్వంత ఆలోచనలు, నిర్ణయాధికారం, ఆత్మగౌరవం ఉన్నాయనే సత్యాన్ని గుర్తించినపుడే నిజమైన సమానత్వం సాధ్యమవుతుంది.

**ఆధార గ్రంథం**


1. ఓల్గా, మార్చి 2007. రాజకీయ కథలు, చరిత ఇంప్రెషన్స్, హైదరాబాదు.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# వలస నవల–సమాజం – మానవసంబంధాలు

**– డా॥ ఎల్.కస్తూరి**
తెలుగు అధ్యాపకులు
శ్రీపద్మావతి మహిళా డిగ్రీ కళాశాల
తిరుపతి.

కరోనా మహమ్మారితో జీవనోపాధి లేక బతుకుభారమై తమను ఎక్కడ కబళిస్తుందోననే భయంతో తమవాళ్ళతో కలిసి ఉండాలనే ఆశతో పొట్టచేతబట్టి బ్రతుకుజీవుడా అని వలసకూలీలు స్వగ్రామాలకు వెళ్ళడానికి ప్రయాణ సౌకర్యాలు లేకపోయినా కాలినడకన ప్రయాణం మొదలు పెట్టారు. మార్గమధ్యలో తిండి, వసతి, వైద్యసౌకర్యాలు లేక కూలీలు పడిన పాట్లు దుర్భరమైన, విషాదకరమైన పరిస్థితులు, కళ్ళముందర కదలాడిన దృశ్యాలు, ప్రత్యక్షంగా చూసిన సంఘటనలు రచయిత మనసును స్పృశించి, చలింపజేసింది. వారి లోలోతుల్లోంచి పుట్టుకొచ్చిన బాధ, ఆవేదనే వలసనవల. కరుణరసభరితమై, మానవ సంబంధాలకు నిలువెత్తు నిదర్శనమైన ఈ నవలను ఆచార్య కొలకలూరి ఇనాక్‌గారు 2020 సం॥లో రచించారు. సాధారణంగా వీరి రచనల్లో మానవ సంబంధాలు పాఠకుని హృదయాన్ని కదిలిస్తాయి. అందులోను వలసనవల హృదయాన్ని ద్రవింపజేస్తుందనుటలో అతిశయోక్తి లేదు.

ఈ నవలలో మన ఇతిహాసాలైన రామాయణ, భారతాలలోని ప్రముఖపాత్రలైన రాముడు, అర్జునుడు వంటి వారిని ఆపాదించి నాయకుడైన 'రాం' పాత్రను తీర్చిదిద్దారు రచయిత. రామాయణాన్ని వాల్మీకి రాస్తే, వలస కార్మికుడు 'రాం' రామాయణాన్ని పద్మశ్రీ ఇనాక్ గారు రాశారనుటలో ఎలాంటి సందేహం లేదు.

హైదరాబాదు నుంచి బీహారులోని ససారం వెళ్ళే 33 మంది దళిత వలస కూలీల సమూహానికి నాయకుడు రతన్ అయినా అర్జునుడిలా ధీరత్వంతో ముందుండి నడిపినవాడు రాం. కూలీలు పెట్టేబేడ సర్దుకొని భుజాలకు తగిలించుకొని, నెత్తిన పెట్టుకొనిమోస్తూ, పిల్లాపాపలతో నడవలేక ఇబ్బందిపడిన సందర్భాలలో వారిలో కలిగే బాధ, వేదనల్ని ఓదారుస్తూ, పెద్దలు, పిల్లల పట్ల జాలి, దయ, కరుణతో అందరినీ సమభావనతో చూస్తూ వారిలో చైతన్యాన్ని కలిగిస్తూ రాముడిలా అందరికీ ఆదర్శప్రాయుడయ్యాడురాం.

'రాం' కి తల్లి ఉంది. తండ్రి లేడు. విద్యావంతుడేకాని ఉద్యోగం లేదు. జీవనోపాధికోసం కూలీగా మారాడు. అణగారిన తమ బతుకుల్ని తామే సుఖమయం చేసుకోవాలనే దృఢసంకల్పం కలిగినవాడు. రాంపూర్ విడిచి హైదరాబాదు వచ్చి సిమెంటు మూటలు మోస్తూ, ఇసుక పనులు చేసేవాడు. అనారోగ్యంపాలై చివరికి భవన నిర్మాణ సెంట్రింగ్ పనుల్లో ఆరితేరినవాడు. అక్కడే రమ, రాంకి పరిచయమవుతుంది.

రమ ఎస్.ఎస్.సి వరకు చదువుకుంది. అందగత్తె. తల్లిలేనిపిల్ల. రోగిష్టి తండ్రి. 16 సం॥లకే సదానందంతో పెళ్ళి. ఉపాధి కోసం హైదరాబాదు రావడం. పెళ్ళైన ఏడాదికే కొడుకు పుట్టడం. కొడుకు జయేశ్ పుట్టి 3 సం॥లు నిండిందోలేదో. సదానందం పాముకాటుకు బలవడం. 21 సం॥లకే రమ పసుపు కుంకుమలకు దూరవడం అంతా జరిగిపోయింది. సదానందం ఉక్కుపిండం. అతనంటే అందరికీ భయం. రమ వైపు కన్నెత్తి  చూడాలంటే భయపడేవారు. కానీ ఇప్పుడు సదానందం లేడు. భయం అంతకన్నా లేదు. రమ ఒంటరి. ఆమె అంటే అలుసు. అందరికీ కక్కుర్తే. అలా రమ మీద వ్యామోహాన్ని పెంచుకొని, ఆమెకు ఇష్టంలేకపోయినా బలవంతంగానైనా పొందాలనే కక్కుర్తి కలవాడే కిషోర్. భవననిర్మాణంలో తాపీ పనిలో చేయి తిరిగిన దిట్ట. మొండి, మూర్ఖత్వంగలవాడు. భార్యను పోగొట్టుకున్నవాడు. రాం మాటకి కట్టుబడి ఉంటాడు.

మానవ సంబంధాలు పరిస్థితుల్ని బట్టి మారతాయనడానికి  కిషోర్, రమల బంధాన్ని చెప్పవచ్చు. రమకు భర్త ఉన్నప్పుడు చెల్లిగా భావించిన కిషోర్, ఆమె భర్త మరణానంతరం ఆమె వైపు వంకర చూపులు చూస్తూ ఆమె కావాలనుకోవడం. రాం, రమ, కిషోర్‌లు

ఒకేచోట పనిచేస్తుంటారు. ఒకసారి రమ కుక్కమీద కర్రను విసిరితే పొరపాటున కిషోర్ తలకి తగులుతుంది. నన్ను చంపడానికే నా తల మీద బాదిందని రమను నిందిస్తాడు.

కాలినడకన ప్రయాణం చేసేటప్పుడు మాన్‌గంజ్ సమీపంలోని ఒక తోటలో బస ఏర్పాటుచేసుకొంటారు. కిషోర్ మరుగు భూమికి వెళ్ళివస్తుంటే పాము కాటుకు గురవడం, శరీరానికి విషయం పాకకుండా ఉండడం కోసం అతని కుడికాలికి కట్టుకడతాడు రాం. కిషోర్‌ని రాం డాక్టరు దగ్గరికి తీసికెళ్ళి చూపించడంతో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడతాడు. రమ ఆప్యాయంగా 'అన్నా' అని పిలిచి తిండి పెట్టి ఆదరిస్తుంది. కిషోర్ రాం,రమలలోని మంచితనాన్ని గుర్తిస్తాడు. కిషోర్‌లో పరివర్తన జరిగి రమను అందరి ముందు చెల్లెలని ప్రకటించడం అన్నా చెల్లెల బంధాన్ని పట్టిచూపుతుంది. మానవ సంబంధాలు దృఢంగా ఉన్నప్పుడు మానవత్వం వెల్లివిరుస్తుందని చెప్పవచ్చు.

మానవుడు సంఘజీవి అంటాడు అరిస్టాటిల్. సంఘంలో బతకాలంటే మనుషులకు సంబంధ బాంధవ్యాలు అవసరం. వాటిని నిరూపించే సందర్భాలు అనేకం కన్పిస్తాయి.

రతన్ సంసారం సమూహానికి నాయకుడు. ఇతనికి భార్య, కుమార్తె ఉన్నారు. రతన్, రాంలది ఒకే ఊరు. వలస కూలీలందరూ కలిసిమెలిసి ప్రయాణిస్తున్నప్పుడు రతన్ కుమార్తె అనారోగ్యపాలవడం, రాం పాపని డాక్టరు దగ్గరికెళ్ళి చూపించినా, ప్రయోజనం లేక పాప మరణిస్తుంది. రతన్ సంసారం సమూహంతో అనుబంధాన్ని కలిగి ఉన్నందున రతన్‌ని, అతని భార్యను ఎలా ఓదార్చాలో తెలియక కంటతడి పెట్టుకుంటారు కూలీలు. తోటివారు బాధపడుతుంటే తమ బాధగా భావిస్తారు అదే మానవ సంబంధం.

ఒకసారి రతన్‌కి కాలుబెణికి నొప్పికి రాత్రంతా బాధపడుతుంటే రతన్ భార్యతోపాటు రాం కూడా ఆరాత్రంతా సపర్యలు చేస్తాడు. కాలు విరిగిందని తెలిసి రాం, కిషోర్‌లు తమ చేతుల్ని కూర్చీగా చేసుకొని రతన్‌ని ప్రభుత్వాసుపత్రికి చేర్చి కట్టుకట్టించి, బెడ్డు ఏర్పాటు చేయిస్తాడు రాం. రతన్ భార్య వరండాలో ఉండడానికి ఏర్పాటు చేయించి వాళ్ళకి అవసరమైన లగేజీనిచ్చి మిగిలిన సామాన్లను ఇంట్లో చేరుస్తానంటూ తన స్నేహబంధాన్ని చాటుకుంటాడు రాం.

సంసారం సమూహానికి చెందిన సీతకి భర్త లేదు. నలుగురు కొడుకులు, పెళ్ళిలయ్యి పిల్లా పాపలతో సంతోషంగా ఉన్నారు. సీతను పట్టించుకునేవాళ్ళు కరువవుతారు. కొడుకుల నిరాదరణకి గురైన సీత వలస కార్మికులతో కలిసి హైదరాబాదు వచ్చి కూలి పనులు చేస్తూ జీవిస్తుంటుంది. రమ, జయేశ్‌లు పరిచయమవుతారు. సీత జీవితాన్ని బాగా అనుభవించిన స్త్రీ. అందుకే ఎవరికి ఏ కష్టం వచ్చినా అర్థం చేసుకొని వారికి ఓదార్పునిస్తూ, ఆదరవు అవుతుంది.

కాలినడక ప్రయాణం చేసేటప్పుడు నెలలు నిండిన గర్భిణీ స్త్రీ కాన్పు అయ్యే సూచనలున్నాయని, వాళ్ళ సమూహాన్ని వెళ్ళమని చెప్పి తన భర్తతో ఉండిపోతుంది. కాన్పు అయ్యాక వెనుక వచ్చే సమూహాలతో కలిసి వెళ్ళాలనుకుంటారు. రెండు మూడు రోజులయినా కాన్పు కాకపోవడంతోబాటు, మనుషులూ తోడు లేరు. సంసారం సమూహం వారుండే ప్రాంతానికి చేరుకుంటారు. ఆమెకు పురుటినొప్పులు రావడం గమనించి, ఆమె వలస కూలీ అని గుర్తించిన ఆడవాళ్ళంతా ఆమె దగ్గరికి చేరుకుంటారు. వాళ్ళ వద్దున్న చీరలతో పరదాకట్టి చుట్టూ నిలబడి సీతమంత్రసానిలా సూచనలు చేస్తే మగ బిడ్డకు పురుడుపోస్తుంది. తల్లిని, బిడ్డని వేరుచేసే పేగును కత్తిరించడానికి చాకు తన దగ్గర లేకపోవడంతో నోటితోనే కొరికి వేరుచేస్తుంది. పేగును వేరుచేసిన సీత చేతులు తుడుచుకోలేదు. "ఈ పేగు తల్లి బిడ్డకు ప్రాణదానం చేసిన స్వర్గసూత్రం. కన్నతల్లి పేగు చెమ్మనుమించిన అమృతం ఎక్కడుంటుంది" (పు.111) అని తల్లీ బిడ్డల సంబంధాన్ని తలచుకొని దు:ఖిస్తున్న సీతను సమూహమంతా ఓదారుస్తుంది. సాటి స్త్రీ కష్టాల్లో ఉంటే ఆదుకుని మానవత్వాన్ని చాటిన సీత మనసున్న మనిషే కదా!

రాం బాలింతరాల్ని ఆసుపత్రికి తీసికెళ్ళి డాక్టరు సలహాతో సర్పంచిని కలిసి అక్కడుండే ఏర్పాటు చేయిస్తాడు. సంసారం సమూహానికి ఆ బాలింత దంపతులు నమస్కరిస్తే 'మనం నమస్కరించాల్సింది డాక్టరుకు, సర్పంచికే. దేవుళ్ళు ఎక్కడో ఉండరు (పు.114) అని తన ప్రమేయమేమీలేనట్లు చెప్పి తన వ్యక్తిత్వాన్ని చాటుకున్నాడు రాం. సంసారం సమూహంలో ఎందరున్నారో తెలుసుకొని చపాతీలు, మజ్జిగ పాకెట్లు అందించిన సర్పంచ్ మానవత్వం గలవాడే.

మనసున్న మహారాజులెందరో 'మానసేవే మాధవసేవ' అన్నట్లు కూలీలను మనుషులుగా భావించి సేవా కార్యక్రమాలు చేపట్టి మానవత్వమున్న మనుషులు సమాజంలో ఉన్నారనడానికి అనేక సంఘటనల్ని రచయిత ఈ నవలలో తెలియజేశారు.

రోడ్డుపక్కన ఒక గోనెసంచుల పాకలో కూర్చొని భిక్షమెత్తుకుంటున్న రెండు కాళ్ళులేని ఒక భిక్షగత్తె "దయచేసి ఒక బిస్కెట్టు తిని ఒక కప్పు టీ తాగి పోవలసిందిగా ప్రార్థిస్తున్నాను. ఇట్లు మీ అమ్మవంటి అనాథ" (పు.38) అనే బోర్డుతో ప్రతివలస కూలీకీ టీ, బిస్కెట్టు అందిస్తూ, కూలీలు స్వగ్రామాలకు చేరే వరకు నడిచే శక్తి భగవంతుడు వారికివ్వాలని ప్రార్థించిన భిక్షగత్తెకు కూలీలకు ఎలాంటి బంధము బంధుత్వము లేదు. వాళ్ళకి సాయం చేయాలన్న తపన తప్పా. కూలీలకు ఆమెకున్నది మానవ సంబంధమే.

ఒకచోట దాబా యజమాని ఒక్కోవలసకూలీకి ఉదయం రెండు బన్నులు, ఒక ఉల్లిపాయ, కప్పుటీ, గ్లాసుడు నీళ్ళు, మధ్యాహ్నం ఊతప్పం, రాత్రి పరోటా దానం చేసే అదృష్టం రెండు, మున్నాళ్ళయినా తనకుండాలను కుంటాడు. కూలీలు కాలినడకన ప్రయాణం చేసే రోజులు రాకూడదనీ, హైదరాబాదులోనే ఉండాలని కోరుకుంటాడు.

మరో దాబా యజమాని సగం రేట్లకే టిఫిన్లు పెడుతుంటే మీకు నష్టం కదా? అన్న ప్రశ్నకి "దేవుడు నాకు ఇయ్యలేదు కానీ ఇచ్చివుంటే వలస కూలీలకు రోజంతా ఏదో పెడుతూనే వుండాలనే ఆశవుంది. అందరి ఆశలు నెరవేరతాయా? ఇంతే ప్రాప్తం (పు.56) అని అనుకుని తనకున్నదాంట్లో ఎంతో కొంత సాటివారికి సాయం చేయాలనుకున్న తీరు ` 'సొంత లాభం కొంత మానుకు, పొరుగు వారికి తోడుపడవోయ' అన్న గురజాడ వారీ మాటల్ని తలపింపజేస్తుంది.

కూలీలు అడవి మార్గాన వెళ్తుంటే దారిదోపిడీ దొంగలు వాళ్ళని బంధించి రెండువేలు కంటే ఎక్కువ డబ్బులున్నవాళ్ళు ఇవ్వాలని, లేకపోతే చంపుతామని బెదిరిస్తారు. "మిమ్మల్ని ఇక్కడ ఆపింది మీసొత్తు దొంగలించడానికి కాదు. మీకు తిన్నంత భోజనం పెట్టడానికి కాళ్ళు చేతులు కడుక్కోరండి" (పు.92) అని ఆర్డరు వేసి అన్నంపెట్టిన దొంగలూ మనుషులే. ఆకలి బాధ ఎలా ఉంటుందో తెలిసినవాళ్ళు. కనుకనే కూలీల ఆకలి తీర్చి మానవత్వాన్ని చాటుకున్నారు.

ఈ నవలలో ఎంతోమంది నిత్యావసరాలను తీరుస్తున్నప్పటికీ, విషాదకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. రోగిష్టి అయిన సీతామాయి లాక్‌డౌన్ కారణంగా పనిలేక, తెల్లకార్డున్నా సరుకులు లేక తన ఏడేళ్ళ కూతుర్ని యాచనకు పంపిస్తుంది. బైక్‌యాక్సిడెంట్‌లో పాప చనిపోతుంది. 'పాపను తిరిగివ్వలేరు రెండు కన్నీటిబొట్లు కార్చడం తప్పా" (పు.59) అంటూ రచయిత తన ఆవేదనను వెళ్ళగక్కారు.

పెయింటర్ నితిన్ మందుకు బానిసై, తిండిలేక, మందు లేక పిచ్చివాడిలా అరుస్తూ ఉరివేసుకొని తనువు చాలించడం హృదయ విదారకం.

కార్పెంటర్ల మేస్త్రీ రిల్లా తినడానికి తిండి లేక డబ్బులకోసం కాంట్రాక్టర్ ఇంటికెళ్తే పక్కూరికెళ్ళాడని అతని భార్య చెబుతుంది. ఆత్మాభిమానాన్ని చంపుకొని అన్నం వుంటే పెట్టమ్మా అని అడిగితే అయ్యో తంఢ్రీ పాత్రలు కడిగేశాను. ఉండు వండి పెడతాను (పు.86) అని అన్నప్పటికీ రిల్లాకి తిండి లేదు. రిల్లా ఇంజనీరు దగ్గరికెళ్తే, ఇంజనీరు ఇంట్లో నిద్రపోతున్నా, లేపక అతని భార్య విసుక్కుంటుంది. ఆకలి మంటకి అల్లాడిపోయి రిల్లా చనిపోవడం హృదయాన్ని ద్రవింపచేస్తుంది.

ఈ విధంగా వలస కూలీలు ఎన్నో సమస్యల్ని, విషాదకర పరిస్థితుల్ని అధిగమిస్తూ వారి వారి స్వగ్రామాలకు బయలుదేరి ఊరూవాడ, అడవులు, కొండాకోనా, నదీనదాలు దాటుకుంటూ వెళ్ళిన తీరును రచయిత ఎంతో అద్భుతంగా వర్ణించారు.

వలస కూలీలు వాళ్ళ వాళ్ళ స్వగ్రామాలకు చేరుకొంటారు. రాం మిక్కిలి సంతోషంతోఊరికి చేరి అమ్మతో కలిసి హాయిగా ఉండాలనుకుని వెళ్తే "మీరు ఊరిబయటకు రావచ్చు గానీ మీ అమ్మరాదు. నీ మీద బెంగతో జబ్బుతో మంచం పట్టింది. నువ్వు కూడా వెళ్ళకూడదు" అని అన్నప్పుడు ఎంతో ప్రయాసకోర్చి తల్లిని చూడాలనే ఆశతో ఊరు చేరితే 'రాం' కి చేదు అనుభవమే ఎదురవుతుంది. కరోనా మహమ్మారి మానవ సంబంధాలను కాలరాసి ఊరు రమ్మన్నా మనుషులు రానివ్వని పరిస్థితులకు కారణమైంది. చివరికి రాం, రమను, వాళ్ళనాన్నను తనతల్లి దగ్గరకు తీసికెళ్ళి రమను పరిచయం చేసి వాళ్ళ అనుమతితో పెళ్ళి చేసుకొంటాడు. వితంతు వివాహాన్ని జరిపించి సంఘసంస్కరణకు తోడ్పడి సమాజంలోనిమానవ సంబంధాలను ఇనుమడింపజేశారు రచయిత.

# సాహిత్య తరంగిణి

ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.


ఈ నవలలో ఆకలి, ఆవేదన, ఆక్రందన, అసూయ, ద్వేషం, పట్టుసడలని ఆత్మ విశ్వాసం, అనుమానాలు, అపార్థాలు, ఆప్యాయతానురాగాలు, స్నేహ సంబంధాలు మన కళ్ళ ముందు కదలాడతాయి.

కరోనా కోరల్లో చిక్కుకోకుండా మనిషి కరోనాని జయిస్తే, విజయపతాకం రెపరెపలాడుతుందని రచయిత ఔచిత్యంగా చెప్పిన మాటలు అక్షరసత్యాలు.

**ఆధార గంథాలు:**


1. ఆచార్య కొలకలూరి ఇనాక్ ` వలస (నవల), జ్యోతి గ్రంథమాల, ఎన్.యస్.నగర్, మీర్‌పేట, హైదరాబాదు-500097.

సాహిత్య తరంగిణి
ISSN:3048-5908 (తెలుగు పరిశోధన పత్రిక) Impact Factor:6.673 (SJIF)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-3, Special Issue-7, 2026.

# ప్రవాసాంధ్రకథాసాహిత్యం – సామాజికప్రయోజనం

– డా. కమ్ములరవిగంగాధరశేషకుమార్,
తెలుగు అధ్యాపకులు, రచయిత,
ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పామర్రు, కృష్ణాజిల్లా
MA (Telugu), MA (English), M.Com,
M.J.M.C, B.Ed, NET, M.Phil, (Gold Medal) Ph.D

సాహిత్యం సామాన్యుల కోసమే కాదు. సాహిత్యం అందరిది. ప్రతి ఒక్కరికీ సంబంధించినది. సమాజంలోని సామాన్యులనుంచి, అసామాన్యుల వరకూ ప్రతి ఒక్కరికీ సంబంధించినది. సమాజహితమే దాని పరమావధి. సమాజమంటే సామాన్యులు మాత్రమే కాదు. ధనిక, పేద, మధ్యతరగతి వర్గాలనుంచి మొదలుకొని ప్రవాసాంధ్రులవరకూ అందరి జీవన స్థితిగతులను ప్రతిబింబించేది నిజమైన సాహిత్యం. సామాజిక ప్రయోజనమే సాహిత్యం యొక్క ప్రాథమిక లక్ష్యం. గ్లోబలైజేషన్ అనంతరం ప్రపంచం మొత్తం ఒక సువిశాల గ్రామంలా అభివర్ధించబడుతోంది. గ్లోబలైజేషన్కు తోడు కంప్యూటర్లు మొబైల్ ఫోన్ల విజృంభణ నేపథ్యంలో సాంకేతిక, వైజ్ఞానిక రంగాలతో పాటు, విద్యా ఉద్యోగావకాశాల నిమిత్తం, అమెరికా, ఐరోపా వంటి ఖండాలకు వలసలు పెరిగాయి. వ్యాపార విహారాదులకోసం విమానయానాలు సైతం సర్వసాధారణమైపోయాయి. ఇదంతా ఒక ఎత్తైతే, ప్రవాసాంధ్రుల జీవితాల్లో ఒడిదుడుకులు, కంటికి కనిపించని కష్టనష్టాలూ పెరిగాయి. ముఖ్యంగా ఉద్యోగపరంగా అభద్రతా, అనిశ్చితి, సంస్కృతుల పరంగా సంఘర్షణ పెరిగాయి. మరోవైపు మాతృదేశమైన భారతదేశం, తెలుగుభాష, సంస్కృతి, సంప్రదాయాల పట్ల అభిమానం, మమకారం పెరిగాయి. ఈ నేపథ్యంలోంచి పురుడుపోసుకున్నదే ప్రవాసాంధ్ర కథాసాహిత్యం. 1980ల దశకం నుంచి మొదలైనా, 1990ల్లోని గ్లోబలైజేషన్ తర్వాత ప్రవాసాంధ్రుల్లో జరిగిన విదేశీ జీవనయాన స్థిరత్వంతో పాటు, ప్రవాసాంధ్ర కథా సాహిత్య సృష్టి కూడా ఊపందుకుంది. ఆర్థిక, సాంస్కృతిక, సంఘర్షణలతోపాటు, మాతృదేశాభిమానం, తెలుగు భాషాభిమానం, కుటుంబవిలువలు, స్వేచ్ఛ, అస్తిత్వసమస్యలు, మొదలుకొని నూతన తరాలకు సందేశం, సామాజిక ప్రయోజనంతో కూడిన అధునాతన కథాసాహిత్యం ఆవిర్భవించింది. ఒక నిర్దిష్టమైన ప్రక్రియా వైవిధ్యం గల కథాసాహిత్యంగా ప్రత్యేకతను సంతరించుకుంది.

1980 దశకంలో ప్రవాసాంధ్రుల్లో కథా రచనలు పరిమిత సంఖ్యలోనే సాహిత్య సృష్టి చేశారు. సోషల్ మీడియా లేని రోజులు కావడంతో ఏవో కొన్ని స్థానిక పత్రికల్లోనో, రెండేళ్ళకోసారి వచ్చే తానా వారి సావనీర్లోనో, ఘంటసాల ఆరాధనోత్సవాలు, ఉగాది వంటి పండుగల నేపథ్యంలోనో కవితలు, కథలు, వ్యాసాలు ప్రచురింప బడేవి. ఒక రకంగా ఇది ప్రారంభదశగా పేర్కొనాలి. 1990ల తర్వాత వలసలు గణనీయంగా పెరగడం, అమెరికా, ఐరోపా, ఆస్ట్రేలియా వంటి ఖండాల్లో తెలుగు విద్యార్థులు, ఉద్యోగులు, పౌరసత్వం పొంది స్థిరపడినవారూ పెరగడంతో ప్రవాసాంధ్ర కథాసాహిత్యం వికాసదశ నందుకుంది. 21వ శతాబ్దంలో ప్రధానంగా స్వదేశీ జ్ఞాపకాలు, మాతృదేశాభిమానంతోపాటు, భిన్న సంస్కృతుల, భాషల, జీవన శైలుల సమ్మేళనంతో కూడిన నూతన తరంగా ఆవిర్భవించడంతోపాటు, స్వదేశీయులకి వాస్తవికమైన స్థితిగతులను సందేశాత్మకంగా, ఆలోచనాత్మకంగా తెలియజెప్పే కథలను సృష్టించే రచయితలు, రచయిత్రులు తమదైన కీలక భూమికను పోషించడం జరుగుతోంది. వీరిలో వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా వ్యవస్థాపకులు శ్రీ వంగూరి చిట్టెన్రాజు గారు శ్రీమతి నీరి రాధిక గారు, లక్ష్మి గొల్లపూడి, వెల్చేరు నారాయణరావు, అడపా రామకృష్ణ, పెన్మరాజు వేణుగోపాలరావు, టి. సుందరం, సి.హెచ్. ప్రసాద్, తోట కృష్ణవేణి, జొన్నలగడ్డ సత్యనారాయణ, పిచ్చికల పద్మజ, అల్లం శారద, ఉమాశంకరి, ముమ్మిడి చిన్నా, గొల్లపూడి హనుమంతరావు, ఆదిరాజు శ్రీదేవి, అల్లూరి సత్యవతి, తోట సుజాత, ఆకురాతి సుధ, నవలూరి రఫిక్, వారణాసి నాగలక్ష్మి, నందూరి సుందరీ నాగమణి, నిడదవోలు మాలతి, వాసిరెడ్డి నవీన్, కన్నెగంటి చలపతిరావు, నల్లూరి రుక్మిణి, ఆదూరి సత్యవతి మొదలగువారు చాలానే ఉన్నారు. ప్రముఖ సినీదర్శకుడు శేఖర్ కమ్ముల 2000 సంవత్సరంలో స్వయంగా కథను సమకూర్చి, స్వీయ దర్శకత్వంలో నిర్మించిన "డాలర్ డ్రీమ్స్" ఇక్కడ ప్రస్తావనార్హం. సుమారు గంటన్నర నిడివిగల ఈ సినిమాలోని విదేశాల్లో స్థిరపడాలనుకునే యువకుల

ఆశలు, ఆశయాలు, ఒడిదుడుకులు, వాస్తవికత నేపధ్యంలో సాగిన ఇతివృత్తం తాలూకూ పరిస్థితులు ప్రవాసాంధ్రుల కథాసాహిత్యంలోని ఇతివృత్తాలలో కూడా కనిపిస్తాయి.

శ్రీమతి నీరి రాధిక గారు రాసిన 'అకాల వసంతం' అనే 22 కథల సంపుటిని పరిశీలిస్తే, ఇందులో సంపుటి శీర్షికలోనే అన్న అకాల వసంతం కథ ప్రత్యేకమైనది. అమెరికాలో స్థిరపడి, భార్య చనిపోయిన ఒంటరిగా ఉన్న తండ్రి, ఇంకో పెళ్ళి చేసుకునేందుకు తన పిల్లలను ఒప్పించేందుకు వారి మధ్య జరిగిన సంభాషణల ద్వారా, అమెరికాలో ఉన్నా కూడా భారతీయ కుటుంబ వ్యవస్థ ప్రభావం, ఆధునిక అమెరికా జీవన విధానం మధ్య గల వైవిధ్య పరిస్థితిని తెలియజేస్తుంది. చివరకు పిల్లలు తండ్రి రెండో పెళ్ళికి అంగీకరించి, వివాహం చేయడంతో ముగుస్తుంది.

"జీవితం ఎవరికోసమో కాదు ఎవరి జీవితం వారి కొరకే అన్న సత్యాన్ని నా చెప్పింది లిండా" అని తండ్రిచేత పలికించిడంలో తాత్వికతతోపాటు తన మొదటిభార్య భవానితో శంకర్ కి గల అనుబంధం వెల్లడౌతుంది. ఒంటరి జీవితంలో మోడులాగా ఉన్న నాకు లిండా స్నేహం చల్లని వానజల్లులా కనిపించేది. మా వివాహ బంధం, భవాని చనిపోయినా ఆమెమీద నాకున్న ప్రేమ, గౌరవం చూసి, లిండా చాలా ముచ్చట పడేది. నన్ను ఓదార్చుతూ ఎప్పుడూ ప్రేమగా మాట్లాడేది" అని తండ్రి చెబుతుంటే అందరి కొరకు లాగానే ఒక సగటు కొడుకు లాగానే ఉదయ్ కూడా "ఆవిడకి పెళ్ళి కాలేదా, మొగుడు పిల్లలు సంసారం అంటూ ఏమీ లేదా?" అని అడుగుతాడు. లిండాకి టీనేజ్ లో ఉన్నప్పుడు కాలేజీలో చేరిన కొత్తల్లో తొందరపాటు వలన ప్రెగ్నెంట్ అయితే మగపిల్లాడు పుట్టాడుట. లిండా పేరెంట్స్ ఆ పిల్లాడిని ఎవరికో ఎడాప్షన్ ఇచ్చేశారుట. బాయ్ ఫ్రెండ్ మాట మార్చి, మోసం చేయడంతో మనసు విరిగి, ఏ మగవాడిని వివాహమాడలేదు. ఈరోజు వరకూ ఎవరినీ డేట్ చేయలేదు. అంతేకాదు, పిల్లలు కలగకుండా ఆపరేషన్ కూడా చేయించుకుందని చెప్పడం లిండా గత చరిత్ర. వ్యక్తిత్వపు ఔన్నత్యం తెలుస్తుంది."

కొడుకు ఉదయ్ తండ్రితో మాట్లాడుతూ ఇండియన్ ఆడవాళ్ళు ఎక్కడ కనిపించలేదా! ఈ అమెరికన్ కల్చర్ కి మనకి ఎక్కడా పొంతన కుదరదు కదా! అని చికాకుగా అని తండ్రిని అడగడంలో సగటు భారతీయుని అంతరంగమే కనిపిస్తుంది.

